# 2023 మార్చి 31తో ముగిసిన సంవత్సరానికి

# రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై

# భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ నివేదిక

SUPREME AUDIT INSTITUTION OF INDIA

लोकहितार्थ सत्यनिष्ठा

**Dedicated to Truth in Public Interest**

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

***2024లో 2వ నివేదిక***

# విషయసూచిక


| | సంబంధిత | |
|---|---|---|
| | పేరా | పేరా |
| *ముందుమాట* | | vi |
| *కార్య సంగ్రహం* | | ix |
| **అధ్యాయం – 1 అవలోకనం** | | |
| రాష్ట్ర స్వరూపం | 1.1 | 1 |
| రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై ఆడిట్ నివేదికకు ప్రాతిపదిక, విధానం | 1.2 | 3 |
| ప్రభుత్వ పద్దుల కూర్పు – అవలోకనం | 1.3 | 4 |
| ఆర్థిక స్థితిగతుల స్థూల చిత్రం | 1.4 | 7 |
| ప్రభుత్వ ఆస్తులు, చెల్లింపు బాధ్యతల స్థూల చిత్రం | 1.5 | 8 |
| ద్రవ్య నిల్వ: లోటు,మొత్తం ఋణ అంశాలలో లక్ష్య సాధన | 1.6 | 9 |
| తనిఖీ అనంతరం మొత్తం బకాయి ఉన్న ఋణాలు/అప్పులు | 1.7 | 18 |
| సారాంశం | 1.8 | 20 |
| **అధ్యాయం – 2 రాష్ట్ర ఆర్థిక స్థితిగతులు** | | |
| పరిచయం | 2.1 | 21 |
| 2021-22 తో పోలిస్తే 2022-23 సంవత్సరంలో కీలకమైన ఆర్థిక సూచికలలో వచ్చిన ముఖ్యమైన మార్పులు | 2.2 | 21 |
| వనరుల లభ్యత, వినియోగం | 2.3 | 22 |
| రాష్ట్ర ఆదాయ వనరులు | 2.4 | 23 |
| వనరుల వినియోగం | 2.5 | 37 |
| ప్రజా పద్దు | 2.6 | 61 |
| ఋణాల నిర్వహణ | 2.7 | 69 |
| హామీలు - ఆకస్మిక చెల్లింపు బాధ్యతలు | 2.8 | 85 |
| నగదు నిల్వల నిర్వహణ | 2.9 | 86 |
| ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య నిల్వల పంపకం | 2.10 | 89 |
| సారాంశం | 2.11 | 89 |
| సిఫార్సులు | 2.12 | 90 |
| **అధ్యాయం – 3 బడ్జెట్ నిర్వహణ** | | |
| పరిచయం | 3.1 | 91 |
| బడ్జెట్ తయారీ ప్రక్రియ | 3.2 | 91 |
| ఆర్థిక జవాబుదారీతనం, బడ్జెట్ సమీక్ష | 3.3 | 93 |

| | సంబంధిత | |
|---|---|---|
| | పేరా | పేరా |
| వినిమయ పద్దులు | 3.4 | 95 |
| బడ్జెటులో కేటాయించిన నిధుల వినియోగం | 3.5 | 99 |
| బడ్జెట్ లోని వ్యత్యాసానికి అసంపూర్తి వివరణ ఇవ్వకపోవడం /పాక్షిక వివరణ ఇవ్వడం | 3.6 | 109 |
| బడ్జెటు, అకౌంటింగు ప్రక్రియ సమగ్రతపై వ్యాఖ్యలు | 3.7 | 110 |
| అనుబంధ బడ్జెట్, అవకాశ వ్యయం | 3.8 | 112 |
| పునః కేటాయింపులు | 3.9 | 114 |
| అధిక వ్యయం, వాటి క్రమబద్ధీకరణ | 3.10 | 117 |
| ఎంచుకున్న గ్రాంట్ల సమీక్ష | 3.11 | 118 |
| ముఖ్యమైన విధాన కార్యక్రమాలు | 3.12 | 120 |
| సారాంశం | 3.13 | 121 |
| సిఫార్సులు | 3.14 | 122 |
| **అధ్యాయం – 4 పద్దుల నాణ్యత, ఆర్థిక అంశాల నివేదన పద్ధతులు** | | |
| పరిచయం | 4.1 | 123 |
| వడ్డీ చెల్లించాల్సిన డిపాజిట్లు/రిజర్వు నిధులకు వడ్డీ విడుదల చేయకపోవడం | 4.2 | 123 |
| చెల్లించవలసిన రాష్ట్ర బకాయిలు | 4.3 | 125 |
| పథకాల అమలు సంస్థలకు నేరుగా నిధులు బదలాయించడం | 4.4 | 125 |
| సంక్షిప్త కంటింజెంట్ (ఏసీ) బిల్లులు | 4.5 | 126 |
| వినియోగ ధ్రువపత్రాలు | 4.6 | 127 |
| వ్యక్తిగత డిపాజిట్ ఖాతాలు | 4.7 | 128 |
| ఓమ్ని బస్ చిన్న పద్దు 800 వినియోగం | 4.8 | 130 |
| అనామతు, జమల నిల్వలు | 4.9 | 134 |
| భారత ప్రభుత్వ అకౌంటింగ్ ప్రమాణాల అమలు | 4.10 | 137 |
| స్వయంపాలక సంస్థల వార్షిక పద్దుల పమర్పణ | 4.11 | 138 |
| ప్రభుత్వ రంగ సంస్థల వార్షిక పద్దుల సమర్పణ | 4.12 | 139 |
| స్థానిక నిధుల డిపాజిట్లు | 4.13 | 139 |
| పద్దుల నాణ్యత -సకాలంలో సమర్పించుట | 4.14 | 141 |
| ఆడిట్ నివేదికల మీద తదుపరి చర్యలు | 4.15 | 141 |
| సారాంశం | 4.16 | 142 |
| సిఫార్సులు | 4.17 | 142 |
| **అధ్యాయం – 5 రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల సామాన్య ప్రయోజనాత్మక ఆర్థిక నివేదిక** | | |
| పరిచయం | 5.1 | 145 |
| రాష్ట్ర పీఎస్‌యుల సంఖ్య, వాటి పద్దుల స్థితిగతులు | 5.2 | 146 |

| | సంబంధిత | |
|---|---|---|
| | పేరా | పేరా |
| రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు పీఎస్‌యుల తోడ్పాటు | 5.3 | 148 |
| ప్రభుత్వ కంపెనీలు, శాసనబద్ధ సంస్థలలో పెట్టుబడి, బడ్జెటరీ సహాయం | 5.4 | 149 |
| ప్రభుత్వ రంగ సంస్థల నుండి రాబడులు | 5.5 | 154 |
| సీఏజీ యొక్క పర్యవేక్షణ పాత్ర | 5.6 | 163 |
| సీఏజీ పర్యవేక్షణ పాత్ర యొక్క ఫలితాలు | 5.7 | 167 |
| సారాంశం | 5.8 | 172 |
| సిఫార్సులు | 5.9 | 172 |

## అనుబంధాలు



| క్రమసంఖ్య | అనుబంధం పేరు | పేజీ |
|---|---|---|
| 1.1 | ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్వరూపం | 177 |
| 1.2 | రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక స్థితిగతులకు సంబంధించిన కాలక్రమానుగత సమాచారం | 178 |
| 2.1 | ఎస్ఎన్ఏలలో ₹ 50 కోట్లు మరియు అంతకు మించి ఎక్కువ ఖర్చు చేయని నిల్వ ఉన్న పథకాలు | 181 |
| 2.2 | 2023 మార్చి 31 నాటికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణా మధ్య నిల్వల పంపకం పరిస్థితి - సంక్షిప్తంగా | 182 |
| 3.1 | అనుబంధ బడ్జెట్ లో వినియోగించని గ్రాంట్ల వివరాలు (₹ ఒక కోటి అంతకు మించి) | 183 |
| 3.2 | అనుబంధ కేటాయింపులు అనవసరమని తేలిన సందర్భాలు (₹ ఒక కోటి అంతకుమించి) | 186 |
| 3.3 | అనుబంధ కేటాయింపులు సరిపోలేదని తేలిన సందర్భాలు (₹ ఒక కోటి అంతకు మించి) | 188 |
| 3.4 | పునః కేటాయింపులు అనవసరమని తేలిన సందర్భాలు (₹ ఒక కోటి అంతకుమించి) | 188 |
| 3.5 | పునః కేటాయింపులు అధికమని తేలిన సందర్భాలు (₹ ఒక కోటి అంతకుమించి) | 189 |
| 3.6 | పునః కేటాయింపు సరిపోలేదని తేలిన సందర్భాలు (₹ ఒక కోటి అంతకుమించి) | 189 |
| 3.7 | ముందుగా ఊహించని మిగుళ్ళను సరెండరు చేయని సందర్భాలు (₹ ఒక కోటి లేదా అంతకు మించి) | 190 |
| 3.8 | 2022-23 సంవత్సరంలో అధిక వ్యయం | 191 |
| 3.9 | గత సంవత్సరాల్లో కేటాయింపులకు మించి చేసిన ఖర్చుల్లో అవసరమయ్యే క్రమబద్ధీకరణ | 192 |
| 3.10 | 2014-15 నుండి 2022-23 సంవత్సరాలకు సంబంధించిన అధిక వ్యయాలపై వివరణాత్మక నివేదికలు (ఈఎన్ లు) సమర్పించని అనుబంధం మొత్తం | 195 |
| 3.11 | 50 శాతం కంటే ఎక్కువ మిగుళ్ళు ఉన్న పథకాల వివరాలు – వెనుకబడిన తరగతుల సంక్షేమం | 196 |
| 4.1 | స్వయం పాలక సంస్థల పద్దుల సమర్పణ, వాటి ఆడిట్ పరిస్థితి (సిఏజీ(డీపీసీ) చట్టం1971,లోని 19, 20 వ సెక్షన్) | 197 |
| 4.2 | ఆడిట్ కు పద్దులు సమర్పించని సంస్థలు/అథారిటీల వివరాలు (సిఏజీ (డీపీసీ) చట్టం 1971, లోని 14, 15 సెక్షన్) | 200 |
| 4.3 | ఆడిట్ కు పద్దులు సమర్పించని ప్రభుత్వ రంగ సంస్థల వివరాలు | 207 |
| 5.1 | 2023 సెప్టెంబర్ 30 నాటికి సీ అండ్ ఏజీ పరిధిలో ఉన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రంగ సంస్థలు (పీఎస్‌యులు) మరియు వాటి వార్షిక లెక్కల పరిస్థితి | 213 |
| 5.2 | 2023 మార్చి 31, నాటికి ఋణాత్మక నికర విలువ కలిగి ఉన్న ప్రభుత్వ రంగ సంస్థల పట్టిక | 219 |
| 5.3 | ఋణాత్మక నికర విలువ కలిగిన ఎనిమిది పీఎస్‌యుల యొక్క రశీదులు మరియు వ్యయాన్ని చూపే ప్రకటన | 221 |
| 5.4 | 2023 మార్చి 31 నాటికి గడిచిన మూడు సంవత్సరములలో రాష్ట్ర పీఎస్‌యులలో మూలధన వినియోగం మీద రాబడుల (ఆర్ఓసీఈ) వివరాలు | 223 |
| 5.5 | 2023 మార్చి 31తో ముగిసిన మూడు సంవత్సరములలో రాష్ట్ర పీఎస్‌యులలో ఈక్విటీపై రాబడి (ఆర్ఓఈ) వివరాలు | 225 |
| 5.6 | చట్టబద్దమైన ఆడిటర్లు తమ నివేదికను సవరించిన పీఎస్ యూల/కార్పొరేషన్ల జాబితా వివరాలు | 227 |
| 5.7 | నిర్వహణ లేఖలు జారీ చేయబడిన పీఎస్‌యు ల జాబితా వివరాలు | 227 |

| క్రమసంఖ్య | అనుబంధం పేరు | పేజీ |
|---|---|---|
| 6.1 | పారిభాషిక పదాలకు వివరణ | 230 |
| 6.2 | సంగ్రహీకృత మరియు సంక్షిప్త పదాలు | 231 |

# ముందుమాట

భారత రాజ్యాంగంలోని 151వ అధికరణ ప్రకారం రాష్ట్ర శాసనసభలో ప్రవేశపెట్టడం కొరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నరుకు సమర్పించే నిమిత్తం ఈ నివేదికను రూపొందించడం జరిగింది.

**ఈ నివేదికలోని అధ్యాయం 1** లో ఈ నివేదికకు ప్రాతిపదిక, విధానం, కూర్పు, ప్రభుత్వ పద్దుల కూర్పు, బడ్జెటరీ ప్రక్రియలు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ద్రవ్య బాధ్యత, బడ్జెటు నిర్వహణ (ఏపీఎఫ్ఆర్‌బీఎమ్) చట్టం లక్ష్యాల పాటింపు రెవెన్యూ మిగులు/లోటు, ద్రవ్య మిగులు/లోటు వంటి కీలక ద్రవ్య కొలమానాల సరళి, ద్రవ్య సంస్కరణల తీరుగా ఉంటాయి.

ఈ నివేదికలోని **అధ్యాయం 2, 3** లలో 2023 మార్చి 31తో ముగిసిన సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పద్దులు, వినియోగ పద్దులను పరీక్షించగా వెల్లడించిన విషయాలపై ఆడిట్ కనుగొన్న అంశాలు ఉంటాయి. అవసరమైన చోట ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుండి సమాచారం పొందడమైనది.

**అధ్యాయం 4** పద్దుల నాణ్యత ఆర్థిక అంశాల నివేదిక పద్ధతులు ప్రస్తుత సంవత్సరంలో వివిధ ఆర్థిక నియమాలు పద్ధతులు నిర్దేశాలను రాష్ట్ర ప్రభుత్వం అనుసరించడంపై ఒక అవలోకనాన్ని, పరిస్థితిని తెలియజేస్తుంది.

**అధ్యాయం 5** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల ఆర్థిక పనితీరును మరియు చట్టబద్ధమైన ఆడిటర్ల పనితీరును పర్యవేక్షించడం, ప్రభుత్వరంగ సంస్థల (పీఎస్‌యూ) ఖాతాల అనుబంధ ఆడిట్‌ను పర్యవేక్షించడం ద్వారా కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా (సీఏజీ) యొక్క పర్యవేక్షణ పాత్ర ఫలితాలను చర్చిస్తుంది. కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ (విధులు, అధికారాలు మరియు సేవా షరతులు) చట్టం 1971 (సవరించినట్లు) లోని సెక్షన్ 19ఏ నిబంధనల ప్రకారం ఆంధ్రప్రదేశ్ శాసనసభ ముందు ఉంచడం కోసం ప్రభుత్వ కంపెనీ లేదా కార్పొరేషన్ యొక్క ఖాతాలకు సంబంధించిన ఆడిట్ నివేదికలు ప్రభుత్వానికి సమర్పించబడ్డాయి.

వివిధ ప్రభుత్వ శాఖలలో ఆడిట్ సమీక్ష నియమాల పాటింపుపై ఆడిట్ కనుగొన్న అంశాలు, చట్టబద్ధ సంస్థలు, బోర్డులు, ప్రభుత్వ కంపెనీల ఆడిట్‌లో వెల్లడైన పరిశీలనలు రెవెన్యూ రాబడులపై పరిశీలనలను కలిగిన నివేదికలను విడిగా సమర్పించడం జరుగుతుంది.

భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ జారీ చేసిన ఆడిటింగ్ ప్రమాణాలకు అనుగుణంగా ఆడిట్ నిర్వహించబడింది.

ఈ తెలుగు నివేదికలో ఏవైనా సందేహాలుంటే, అనువాదానికి మూలాధారమైన ఆంగ్ల నివేదికను అధికారికంగా తీసుకోగలరు.

# కార్య సంగ్రహం

## *నివేదిక గురించి*

*భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ యొక్క ఈ నివేదిక 2022-23 సంవత్సరంలోని రాష్ట్ర ఆర్థికాంశాలకు సంబంధించినది. ఇది ఆర్థిక అంశాలు, బడ్జెట్ నిర్వహణ, పద్దుల నాణ్యత, ఆర్థిక అంశాల నివేదన పద్ధతులు, రాష్ట్ర ఆర్థికాంశాలకు సంబంధించిన ఇతర విషయాల అవలోకనాన్ని అందిస్తుంది.*

*ఈ కార్యసంగ్రహం నివేదికలోని విషయాలను ప్రధానంగా చూపుతుంది, ముఖ్యమైన గణాంకాలు, అంశాలను పటాల ద్వారా, ఆర్థిక స్థిరత్వం, బడ్జెట్ ఉద్దేశానికి అనుగుణంగా పనితీరు, రాబడి, వ్యయాల అంచనా, వ్యత్యాసాలకు కారణాలు మరియు దాని ప్రభావంపై అంతర్ దృష్టిని అందిస్తుంది.*

రాష్ట్ర స్థూల జాతీయోత్పత్తి (ప్రస్తుత ధరల ప్రకారం) 2018-19 లో ₹ 8,73,721 కోట్ల నుండి 2022-23 లో ₹ 13,17,728 కోట్లకు పెరిగి సగటు వార్షిక వృద్ధి రేటు 11.01 శాతంగా ఉంది.

2021-22 సంవత్సరంతో పోలిస్తే జీఎస్‌డీపీలో 16.22 శాతం వృద్ధి నమోదైంది. రెవెన్యూ రాబడులు 4.79 శాతం పెరిగాయి, జీఎస్‌డీపీలో రెవెన్యూ రాబడుల శాతం 2021-22లో 13.28 శాతం ఉండగా 2022-23లో ఇది 11.97 శాతానికి తగ్గింది. ఈ కాలంలో పన్నుల ద్వారా ఆదాయం 9.25 శాతం, రాష్ట్ర సొంత పన్నుల ద్వారా ఆదాయం 9.93 శాతం మేర పెరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మొత్తం వ్యయం (రెవెన్యూ వ్యయం, మూలధన వ్యయం, ఋణాలు, అడ్వాన్సులు) 2021-22లో ₹ 1,77,674 కోట్ల నుండి 2022-23 లో ₹ 2,10,272 కోట్లకు 18.35 శాతం మేర పెరిగింది. ఇందులో రెవెన్యూ వ్యయం 2021-22 తో పోలిస్తే 26.45 శాతం పెరిగింది. రెవెన్యూ లోటు ₹ 8,611 కోట్ల నుంచి ₹ 43,487 కోట్లకు పెరిగి 2021-22 కంటే 405.02 శాతం పెరుగుదలను నమోదు చేసింది. మునుపటి సంవత్సరంతో పోల్చితే తప్పనిసరి వ్యయం ₹ 15,451 కోట్లు పెరగడం, స్థానిక సంస్థలు, ఇతర సంస్థలకు ఇచ్చే ఆర్థిక సహాయం ₹ 14,208 కోట్ల మేర పెరగడం, ₹ 8,315 కోట్ల మేర సబ్సిడీలు పెరగడం రెవెన్యూ లోటు పెరగడానికి గల ప్రధాన కారణాలు. ద్రవ్య లోటు 2021-22లో ₹ 25,013 కోట్ల నుండి 2022-23 ₹ 52,508 కోట్లకు 109.92 శాతం మేర పెరిగింది.

### *రాబడి వ్యయ అసమతుల్యత*

రాబడులు, వ్యయాల మధ్య నిరంతర అసమతుల్యత పెరుగుతున్న ఆర్థిక ఒత్తిడిని సూచిస్తుంది. రాష్ట్ర స్వంత పన్ను రాబడి, పన్నేతర ఆదాయం, కేంద్ర పన్నులలో రాష్ట్రాల వాటా, కేంద్ర ప్రభుత్వం నుండి సహాయం, నగదు బదిలీలు, ఋణేతర మూలధన రాబడులు వంటి వివిధ రకాల రాబడులను రాష్ట్రం కలిగి ఉంది. రాష్ట్ర ప్రభుత్వ వ్యయంలో రెవెన్యూ వ్యయంతో పాటు మూలధన వ్యయం (ఆస్తుల సృష్టి, ఋణాలు, అడ్వాన్సులు, పెట్టుబడులు మొదలైనవి) ఉంటాయి.

2018-19 నుండి 2022-23 వరకు, రెవెన్యూ రాబడులు సగటు వార్షిక వృద్ధి రేటు 8.91 శాతంతో ₹ 1,14,671 కోట్ల నుండి ₹ 1,57,768 కోట్లకు పెరిగాయి. ఈ కాలంలో మూలధన రాబడులు కూడా ₹ 98,257 కోట్ల నుండి ₹ 1,86,020 కోట్లకు పెరిగాయి. 2018-19 నుండి 2022-23 వరకు 50 శాతం కంటే ఎక్కువ వాటాతో రాష్ట్ర స్వంత రాబడి (పన్ను, పన్నేతర) రెవెన్యూ రాబడికి ప్రధాన కారకం. రెవెన్యూ రాబడులలో గ్రాంట్స్-ఇన్-ఎయిడ్ వాటా 2018-19లో 16.97 శాతం ఉండగా ఇది 2022-23 లో 22.91 శాతానికి పెరిగింది. ఈ సంవత్సరంలో కేంద్ర ప్రాయోజిత పథకాల కోసం రాష్ట్ర ప్రభుత్వం

₹ 18,037 కోట్లను కేంద్ర వాటాగా పొందింది.

ప్రస్తుత సేవల స్థాయిని కొనసాగించడానికి, పాత బకాయిల/బాధ్యతల చెల్లింపునకు రెవెన్యూ వ్యయం చేయడం జరుగుతుంది. అందుకని, ఇది రాష్ట్ర మౌలిక సదుపాయాలు, సేవా నెట్‌వర్క్‌కు అదనపు విస్తరణలు చేకూర్చదు . 2018-19, 2022-23 మధ్య, రెవెన్యూ వ్యయం ₹ 1,28,570 కోట్ల (జీఎస్‌డీపీలో 14.72 శాతం) నుండి ₹2,01,255 కోట్లకు (జీఎస్‌డీపీలో 15.27 శాతం) పెరిగింది. ఇది స్థిరంగా ఈ కాలంలో మొత్తం వ్యయంలో గణనీయమైన భాగాన్ని (85 నుండి 95 శాతం) నమోదు చేస్తూ, సగటు వార్షిక రేటు 12.17 శాతం లో పెరుగుతోంది.

### *రాబడికి మించిన ఖర్చుల ఫలితం*

రెవెన్యూ రాబడులు, రెవెన్యూ వ్యయాల మధ్య అంతరం రెవెన్యూ లోటుకు దారి తీస్తుంది. 2018-19 సంవత్సరంలో రాష్ట్ర రెవెన్యూ లోటు ₹ 13,899 కోట్లు (జీఎస్‌డీపీలో 1.59 శాతం) ఉండగా ప్రస్తుత సంవత్సరానికి ₹ 43,487 కోట్లకు (జీఎస్‌డీపీలో 3.30 శాతం) పెరిగింది.

రాష్ట్ర ప్రభుత్వం కేవలం మూలధన ఖాతా క్రింద ₹ 7,244 కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. ఇది 2022-23 సంవత్సరంలోని మొత్తం వ్యయంలో 3.45 శాతం. మొత్తం ఋణాల్లో మూలధన వ్యయం కేవలం 4.43 శాతం మాత్రమే. అందువల్ల, ఋణంగా తీసుకున్న నిధులు మూలధన సృష్టి/ అభివృద్ధి కార్యకలాపాలకు బదులుగా ప్రధానంగా ప్రస్తుత వినియోగం, తీసుకున్న ఋణాలను తిరిగి చెల్లించడానికి ఉపయోగించడం జరుగుతుంది.

రాష్ట్రం మొత్తం వ్యయం, మొత్తం ఋణేతర రాబడుల మధ్య అంతరం ద్రవ్య లోటుకు దారి తీస్తుంది. 2018-19లో రాష్ట్ర ద్రవ్య లోటు ₹ 35,467 కోట్ల ( జీఎస్‌డీపీలో 4.06 శాతం) నుండి 2022-23లో ₹ 52,508 కోట్లకు (జీఎస్‌డీపీలో 3.98 శాతం) పెరిగింది.

రెవెన్యూ వ్యయం కింద, తప్పనిసరి వ్యయ పరిమాణం అత్యధిక వాటాను కలిగి ఉంది. వనరులపై తప్పనిసరి ఖర్చు ప్రాథమిక భాధ్యత కలిగి ఉంటుంది. తప్పనిసరి వ్యయంలో వడ్డీ చెల్లింపులు, జీతాలు, వేతనాలు, పెన్షన్‌లపై ఖర్చులు ఉంటాయి. 2018-19 (51 శాతం ) మరియు 2022-23లో (51 శాతం) తో వడ్డీ చెల్లింపులు, జీతాలు, పెన్షన్‌లపై తప్పనిసరి వ్యయం మొత్తం రెవెన్యూ వ్యయంలో 51-54 శాతంగా ఉంది. తప్పనిసరి వ్యయం సగటు వార్షిక రేటు పెరుగుదల 11.60 శాతంగా ఉంది, అంటే 2018-19లో ₹ 65,873 కోట్ల నుండి 2022-23లో ₹ 1,01,943 కోట్లకు పెరిగింది, 2021-22 కంటే 17.86 శాతం పెరుగుదల ( ₹ 86,492 కోట్లు) నమోదైంది.

2018-19 నుండి 2022-23 ల మధ్య వెసులుబాటు లేని వ్యయం తగ్గుదల ధోరణిని కనపరుస్తూ 6.11 శాతం నుండి 4.37 శాతానికి తగ్గింది. వెసులుబాటు లేని వ్యయం 2021-22లో ₹ 8,332 కోట్ల నుండి 2022-23 నాటికి ₹ 8,798 కోట్లకు పెరిగి 5.59 శాతం వృద్ధిని నమోదు చేసింది. 2018-19 ( ₹ 7,860 కోట్లు) నుండి 2022-23(₹ 8,798 కోట్లు) వరకు వెసులుబాటు లేని వ్యయం సగటు వార్షిక పెరుగుదల రేటు 3.70 శాతంగా ఉంది.

స్థూలంగా పరిశీలిస్తే, 2022-23లో తప్పనిసరి మరియు వెసులుబాటు లేని వ్యయం ₹ 1,10,741 కోట్లు; రెవెన్యూ వ్యయంలో 55 శాతం. తప్పనిసరి వ్యయం పెరుగుతున్న ధోరణి వలన, ఇతర ప్రాధాన్యతా రంగాలకు, మూలధన సృష్టికి ప్రభుత్వానికి ఎక్కువ వెసులుబాటు ఉండదు.

### వెసులుబాటు గల వ్యయంలో ప్రధాన భాగంగా రాయితీలు

వెసులుబాటు గల వ్యయంలో, సబ్సిడీలు పెరుగుతున్న ధోరణి కనపరిచింది. ఇది 2018-19లో ₹ 2,352 కోట్ల నుండి 2022-23 లో ₹ 23,004 కోట్ల కు పెరిగింది అంటే, మొత్తం రాబడి వ్యయంలో 2018-19లో 1.83 శాతం నుండి 2022-23లో 11.43 శాతానికి పెరిగింది. ఈ కాలంలో మొత్తం సబ్సిడీలలో 43 శాతం నుండి 88 శాతం వరకు విద్యుత్ రాయితీలు గణనీయమైన భాగాన్ని కలిగి ఉన్నాయి. ఇది కాకుండా, 2022-23 సంవత్సరంలోఅంతర్నిహిత సబ్సిడీలపై రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు ₹ 3.31 కోట్లు.

### మూలధన వ్యయం

మూలధన వ్యయం రాష్ట్ర ప్రభుత్వ మొత్తం వ్యయంలో 3.45 శాతంగా ఉంది. ఇది జీఎస్‌డీపీ నిష్పత్తిలో, 2022-23లో 0.55 శాతంతో మూలధన వ్యయం ఐదేళ్ల కనిష్ట స్థాయిలో ఉంది. 2022-23 బడ్జెట్ (₹ 30,680 కోట్లు) పోలిస్తే, వాస్తవ మూలధన వ్యయం అంచనా మొత్తంలో 23.61 శాతం మాత్రమే. గత సంవత్సరంతో పోలిస్తే మూలధన వ్యయం 55.76 శాతం తగ్గింది, 2018-19 నుండి 2022-23 సంవత్సరానికి 63.74 శాతం తగ్గింది.

ఆమోదించిన ప్రాజెక్ట్‌ల కోసం 31 మార్చి 2023న లేదా అంతకు ముందు నిధులను వినియోగించుకోవాలనే షరతుతో భారత ప్రభుత్వం ₹ 6,105.56 కోట్ల మొత్తాన్ని వడ్డీ లేని ఋణం రూపంలో విడుదల చేసింది. అయితే, రాష్ట్ర ప్రభుత్వం వినియోగ వివరాలను అందించనందున, ఆడిట్ సదరు వ్యయాన్ని ధ్రువపరచలేకపోయింది లేదా ఉద్దేశించిన ప్రయోజనాల కోసం నిధుల వినియోగాన్ని నిర్ధారించలేకపోయింది.

మూలధన వ్యయానికై భారత ప్రభుత్వం నుండి గణనీయంగా నిధులు పొందినప్పటికీ మొత్తం వ్యయంలో మూలధన వ్యయ శాతం సాధారణ కేటగిరీ రాష్ట్రాలతో (13.48 శాతం) పోలిస్తే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మూలధన వ్యయం (మొత్తం వ్యయంలో 3.45 శాతం) తక్కువగా ఉన్నది. ఇది దీర్ఘకాలంలో ఆర్థిక వృద్ధిపై క్యాస్కేడింగ్ ప్రభావంతో భౌతిక మూలధన నిర్మాణాన్ని ప్రభావితం చూపుతుంది.

### బడ్జెటేతర ఋణాలు

31 మార్చి 2023 నాటికి, రాష్ట్ర ప్రభుత్వం, ప్రభుత్వ రంగ సంస్థలు, పారా-స్టేటల్స్ ద్వారా ₹ 1,28,048 కోట్ల బడ్జెటేతర ఋణాలను సేకరించింది, ఇవి రాష్ట్ర సంచిత నిధిలోకి తీసుకోలేదు కానీ బడ్జెట్ ద్వారా తిరిగి చెల్లించాలి. 2022-23లో, రాష్ట్ర ప్రభుత్వం బడ్జెటేతర ఋణాల చెల్లింపుల కోసం ₹ 15,499 కోట్ల సహాయం/గ్రాంట్‌లను అందించింది. ఇది ప్రభుత్వం తీసుకున్న ఋణాల తిరిగి చెల్లింపునకు వాటిపై చెల్లించే వడ్డీలపై అదనంగా చేసిన ఖర్చు.

### పూచీకత్తుల రూపంలో ఆకస్మిక బాధ్యతలు

2022-23 సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం ₹ 20,872 కోట్ల ఋణాలపై హామీలను ఇచ్చింది. 2022-23 సంవత్సరానికి ₹ 2,015 కోట్ల హామీల పై కమీషను రావలసి ఉండగా ఎటువంటి కమీషను వసూలు కాలేదు.

### ఏకీకృత నోడల్ ఏజెన్సీకి నిధులు

ప్రతి కేంద్ర ప్రాయోజిత పథకం అమలు మరియు నిధుల బదిలీ కోసం భారత ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం ఏకీకృత నోడల్ ఏజెన్సీ వ్యవస్థను ప్రవేశపెట్టాయి. భారత ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం యొక్క వాటాలు ప్రభుత్వ ఖాతా వెలుపల ఉన్న ఏకీకృత నోడల్ ఏజెన్సీ బ్యాంక్ ఖాతాకు బదిలీ చేస్తారు. పిఎఫ్ఎమ్ఎస్ పోర్టల్‌లో అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం,

2022-23 లో ₹ 21,003.24 కోట్లు ( భారత ₹ 14,755.53 కోట్ల వాటా మరియు రాష్ట్ర ప్రభుత్వం యొక్క ₹ 6,247.71 కోట్ల వాటా) ఏకీకృత నోడల్ ఏజెన్సీలకు బదిలీ చేయబడింది. పిఎఫ్ఎమ్ఎస్ పోర్టల్ లో అందుబాటులో ఉన్న డేటా ప్రకారం, 2023 మార్చి 31 నాటికి ఏకీకృత నోడల్ ఏజెన్సీల బ్యాంక్ ఖాతాల్లో ₹2,040.63 కోట్లు ఖర్చు చేయలేదు. ఏకీకృత నోడల్ ఏజెన్సీల నుండి వివరణాత్మక వోచర్‌లు, వాస్తవ వ్యయాన్ని నిర్ధారించిన పత్రాలు అకౌంటెంట్ జనరల్ (ఏ&ఈ) ఆంధ్రప్రదేశ్ కార్యాలయానికి సమర్పించలేదు.

### ఆర్థిక స్థిరత్వం

ఆర్థిక స్థిరత్వం లోటు, చెల్లించాల్సిన బకాయిలు, ఋణాల స్థాయి, బడ్జెటేతర ఋణాలు, హామీలు, రాయితీలు మొదలైన స్థూల ఆర్థిక పరామితుల ప్రాతిపదికగా పరిశీలించబడుతుంది. రాబడి, వ్యయాల అసమతుల్యతకు సంబంధించి, ముఖ్యమైన వాటిలో ఒకటి తప్పనిసరి మరియు వెసులుబాటు లేని వ్యయం అనగా జీతాలు, వేతనాలు, పెన్షన్ చెల్లింపులు, వడ్డీలు మొదలైన వాటితో పాటు కేంద్ర ప్రాయోజిత పథకాలు, రిజర్వ్ నిధులకు బదిలీ, స్థానిక సంస్థలకు బదిలీ చేయడం వంటి వెసులుబాటు లేని వ్యయాన్ని కలిగి ఉన్నాయి.

### ఎఫ్ఆర్‌బిఎమ్ ఆపేక్షలు మరియు ఆర్థిక పరామితుల నియమపాలన

ఎఫ్ఆర్‌బిఎమ్ చట్టం / నియమాలు నిర్దిష్ట పరామితులను నిర్దేశిస్తాయి, వీటిలో రెవెన్యూ లోటు, ఆర్థిక లోటు, స్థూల రాష్ట్ర జాతీయోత్పత్తిలో ఉండవలసిన ఋణ శాతం, అదే విధంగా మునుపటి సంవత్సరం రెవెన్యూ రాబడులలో హామీల శాతం (దీనికి పరామితి ఆధారంగా మార్పు అవసరం కావచ్చు) ప్రధానమైనవి. 2022-23లో, జీఎస్‌డీపీలో రెవెన్యూ లోటు 3.30 శాతం పరిమితికి గాను 3.30 శాతం ఉంది; ద్రవ్య లోటు 4.50 శాతం పరిమితికి గాను 3.98 శాతం ఉంది; రాష్ట్ర బకాయిల పరిమితి 36.30 శాతానికి గాను 32.17 శాతం, 180 శాతం నిర్దేశిత పరిమితికి గాను ఇచ్చిన హామీలు 92.24 శాతంగా ఉన్నాయి.

ఇంకా, బడ్జెటేతర ఋణాల పరిమాణాన్ని బకాయిలలో భాగంగా చేర్చినట్లయితే, ప్రభుత్వం యొక్క మొత్తం బకాయిలు (ప్రజా ఋణం, పబ్లిక్ ఖాతా బకాయిలు కలిపి) జీఎస్‌డీపీలో 41.89 శాతంగా ఉంది. ఆర్థిక పోకడల ప్రకారం చూస్తే, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పై భారం ఉందని తెలుస్తోంది.

ఋణ స్థిరీకరణ విశ్లేషణ ప్రకారం, 2018-19 నుండి 2022-23 మధ్య కాలంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఋణం సగటున ఏటా 16.52 శాతం చొప్పున పెరుగుతోంది. జీఎస్‌డీపీలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఋణం నిష్పత్తి 2018-19లో 22.15 శాతం నుండి 2022-23లో 27.05 శాతానికి పెరిగింది , ఇది సమీప భవిష్యత్తులో ఋణ స్థిరీకరణ సాధ్యం కాదని సూచిస్తుంది.

కోవిడ్ సంవత్సరాల్లో (2019-20 మరియు 2020-21) డోమర్ అంతరం (g-r) ఋణాత్మకంగా ఉంది. అయితే, కోవిడ్ తర్వాత సంవత్సరాల్లో, జీఎస్‌డీపీలో అధిక వృద్ధి కారణంగా డోమర్ అంతరం ధనాత్మకంగా మారింది. కోవిడ్ అనంతర సంవత్సరాల్లో ధనాత్మక డోమర్ అంతరం అధిక వృద్ధి రేటు, కోవిడ్ కారణంగా మునుపటి సంవత్సరంలో పోల్చడానికి బేస్ తక్కువగా ఉండడం కారణాలుగా సూచించవచ్చు. ఇంకా, 2022-23లో, డోమర్ అంతరం మునుపటి సంవత్సరం కంటే 9.11 నుండి 7.81కి తగ్గుదలను చూపింది.

ఇంకా, 2018-19 నుండి 2020-21 వరకు ప్రాథమిక లోటు పెరుగుతున్న ధోరణిని కూడా నమోదు చేసింది. 2021-22లో, ప్రాథమిక లోటు తక్కువగానే ఉంది కానీ 2022-23లో భారీగా పెరిగింది. అందువల్ల, 2021-22, 2022-23లో డోమర్ అంతరంను మాత్రమే గమనించడం ద్వారా బలమైన ఆర్థిక వృద్ధి (జీ-ఆర్>0గా వ్యక్తీకరించబడిన) ధోరణులను సాధారణ

రీతిలో ధ్రువపరచడం సాధ్యం కాదు. ఇంకా, 2018-2023 కాలంలో తీసుకున్న ప్రజా ఋణాన్ని 68.51 శాతం నుండి 83.40 శాతం వరకు గణనీయంగా ఋణాల తిరిగి చెల్లించడానికి వినియోగించడం జరిగింది. ఆ విధంగా, రాష్ట్ర ఋణాల చెల్లింపు 2021-23 నుండి జీ-ఆర్>0 గా వ్యక్తీకరించబడిన ఆర్థిక వృద్ధి మీద మాత్రమే ఆధార పడదని రూఢీ అవుతోంది.

*పైన చర్చించిన విశ్లేషణలు, ఫలితాల ప్రకారం, పెరుగుతున్న బకాయిల సరళి (ఋణాలు, హామీలు, బడ్జెటేతర ఋణాలు మొదలైనవి) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక స్థితి ఋణ స్థిరీకరణ, ఋణ నిలకడ లక్ష్యానికి ప్రమాదాన్ని కలిగిస్తుంది.*

## బడ్జెట్ నిర్వహణ

### మొత్తం వ్యయ అవుట్టర్న్

బడ్జెట్ ఉద్దేశం, బడ్జెట్ అమలు పరంగా బడ్జెట్ నిర్వహణ అంచనా వేయడానికి మొత్తం వ్యయ అవుట్టర్న్ అదనపు మిగుళ్ళు పరంగా వాస్తవానికి ఆమోదించబడిన మొత్తాన్ని ప్రతిబింబిస్తుంది. రెవెన్యూ విభాగంలో బడ్జెట్ అంచనాలతో పోలిస్తే అవుట్‌టర్న్‌లో విచలనం (-) 3.67 శాతం గా ఉంది. దీనికి 26 గ్రాంట్‌లలో 0 మరియు ± 25 శాతం మధ్య, ఏడు గ్రాంట్‌లలో ±25 శాతం నుండి ± 50 శాతం మధ్య, ఆరు గ్రాంట్‌లలో ± 50 శాతం నుండి ± 100 శాతం మధ్య 25 గ్రాంట్‌లలో 100కి సమానం లేదా అంతకంటే ఎక్కువ జరగడం కారణం.

మూలధన విభాగంలో, (బీఈ) బడ్జెట్ వ్యయంతో పోలిస్తే అవుట్‌టర్న్ (ఉత్పాదన)లో విచలనం (-) 69.87 శాతంగా ఉంది. ఇది రెండు గ్రాంట్‌లలో 0 మరియు ± 25 శాతం మధ్య, మూడు గ్రాంట్‌లలో ±25 శాతం నుండి ± 50 శాతం మధ్య, 23 గ్రాంట్‌లలో ± 50 శాతం నుండి ± 100 శాతం మధ్య, ఆరు గ్రాంట్‌లలో 100కి సమానం లేదా అంతకంటే ఎక్కువ విచలనం కారణంగా జరిగింది. ఏదేమైనప్పటికీ, మూలధన విభాగంలో ఒక గ్రాంటుకు సంబంధించి ఎటువంటి కేటాయింపులు చేయలేదు.

### వ్యయ కూర్పు అవుట్టర్న్

మొత్తం వ్యయం లోని అంతరానికి ప్రధాన బడ్జెట్ కేటగిరీలలో బడ్జెట్ పునః కేటాయింపులు ఏ మేరకు దోహదపడ్డాయో, ఈ బడ్జెట్ నిర్వహణ అనేది దృష్టి పెడుతుంది. ఈ కొలమానం తుది బడ్జెట్, వాస్తవ వ్యయానికి మధ్య ఎంత వ్యత్యాసం ఉందో సూచిస్తుంది. రెవెన్యూ విభాగంలో, (ఆర్‌ఈ) సవరించిన అంచనాతో పోలిస్తే అవుట్‌టర్న్ (ఉత్పాదన)లో విచలనం (-) 3.76 శాతం. దీనికి 31 గ్రాంట్‌లలో 0 మరియు ± 25 శాతం మధ్య, ఆరు గ్రాంట్‌లలో ±25 శాతం నుండి ± 50 శాతం మధ్య, ఒక గ్రాంట్‌లో ± 50 శాతం నుండి ± 100 శాతం మధ్య, రెండు గ్రాంట్‌లలో 100కి సమానం లేదా అంతకంటే ఎక్కువ విచలనం కారణం.

మూలధన విభాగంలో, (ఆర్‌ఈ) సవరించిన అంచనాతో పోలిస్తే అవుట్‌టర్న్ (ఉత్పాదన)లో విచలనం (-) 74.38 శాతం. ఇది 14 గ్రాంట్‌లలో 0 మరియు ± 25 శాతం మధ్య, ఏడు గ్రాంట్‌లలో ±25 శాతం నుండి ± 50 శాతం మధ్య, ఎనిమిది గ్రాంట్‌లలో ± 50 శాతం నుండి ± 100 శాతం మధ్య మరియు 100కి సమానం లేదా అంతకంటే ఎక్కువ విచలనం కారణంగా జరిగింది. మూడు గ్రాంట్లలో శాతం

2022-23 సంవత్సరంలో 48 కేసుల్లో ( ఒక్కో కేసులో ₹ ఒక కోటి కంటే ఎక్కువ) అసలు కేటాయింపులకు కూడా ఖర్చు రాకపోవడంతో ₹ 18,198.66 కోట్ల అనుబంధ కేటాయింపులు అనవసరమని తేలింది.

### మిగుళ్ళు

2022-23లో భారీ మిగుళ్ళు ఉన్నాయి, ప్రధానంగా రాష్ట్ర కార్పొరేషన్‌ల ద్వారా రాష్ట్ర వ్యయాన్ని చేయడం వలన 97

గ్రాంట్‌లు/అప్రోప్రియేషన్‌లలో 46 బడ్జెట్ కేటాయింపులలో 50 శాతం, అంత కంటే తక్కువ వ్యయాన్ని చేయడడం జరిగింది.

*మొత్తం బడ్జెట్ అంచనా ప్రకారం, వాస్తవ వ్యయం, వాస్తవ బడ్జెట్‌ల మధ్య అలాగే వాస్తవ వ్యయం, తుది బడ్జెట్ మధ్య వ్యత్యాసాలు వరుసగా 12 శాతం, 25 శాతం ఉన్నప్పటికీ , 50 శాతం, 100 శాతం వరకు కూడా వ్యత్యాసాలు ఉన్నాయి. వివిధ గ్రాంట్లు. అంతేకాకుండా, అనేక సందర్భాల్లో, అసలు గ్రాంట్‌కు ఖర్చు కూడా లేని అనుబంధ గ్రాంట్లు ఉన్నట్లు కూడా గమనించబడింది. అటువంటి ఉల్లంఘనలను ఎదుర్కోవటానికి విశ్వసనీయ బడ్జెట్ అభ్యాసం అవసరం.*

### *పద్దులలో తప్పుగా వర్గీకరించడం*

ఏడు పథకాలలో ₹ 713.14 కోట్లను తప్పుడు పద్దుల కింద వర్గీకరించినట్లు గమనించడమైనది.

### *గ్రాంట్లు/అప్రోప్రియేషన్‌ల కంటే అదనపు రెగ్యులరైజేషన్*

రాజ్యాంగంలోని అధికరణం 204 మరియు 205 (1) (బి) ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన మొత్తం కంటే అధిక వ్యయం చేసిన గ్రాంట్‌లు/అప్రోప్రియేషన్‌లను రాష్ట్ర శాసనసభచే క్రమబద్ధీకరించాలి. 2022-23లో క్రమబద్ధీకరణ అవసరమయ్యే మూడు గ్రాంట్ల కింద ₹ 4,027.42 కోట్ల అదనపు వ్యయం జరిగినట్లు గమనించడమైంది. ఇంకా, 2004-05 నుండి 2021-22కి సంబంధించి ₹ 3,55,554.43 కోట్ల అదనపు చెల్లింపులు ఇంకా క్రమబద్ధీకరించాల్సి ఉంది.

### *పద్దుల నాణ్యత ఆర్థికాంశాల నివేదన*

నియమపాలనకు సంబంధించి లోటుపాట్లు, లావాదేవీలు, వాస్తవ వ్యయాన్ని నిర్ధారించే అకౌంటింగ్ రికార్డులు లేదా సర్దుబాటు రికార్డుల రసీదులో జాప్యానికి సంబంధించిన అంశాలు పద్దుల నాణ్యత, ఆర్థికాంశాల నివేదిక సూచిస్తుంది. ఇది పద్దులకు సంబంధించిన సమస్యలను, ప్రభుత్వ ఖాతాల వెలుపల నిధులను ఉంచుట, బకాయిలను విడుదల చేయకపోవటం లేదా పూర్తిగా చెల్లించకపోవడం, లావాదేవీలను తప్పుగా వర్గీకరించడం, సమాచార అంతరాలను వంటి అంశాలను కూడా ప్రముఖంగా ప్రస్తావిస్తుంది.

### *భారత ప్రభుత్వ అకౌంటింగ్ ప్రమాణాల నియమపాలన*

భారత ప్రభుత్వ అకౌంటింగ్ ప్రమాణాలకు అనుగుణంగా, హామీలు, గ్రాంట్స్-ఇన్-ఎయిడ్ వర్గీకరణ, ప్రభుత్వం ఇచ్చిన ఋణాలు, అడ్వాన్స్‌లకు సంబంధించి అన్ని భారత ప్రభుత్వ అకౌంటింగ్ ప్రమాణాలను రాష్ట్ర ప్రభుత్వం పాటించలేదు:.

### *షరతులతో కూడిన గ్రాంట్లకు సంబంధించిన వినియోగ ధృవ పత్రాలు*

2023 మార్చి చివరి వరకు రాష్ట్ర ప్రభుత్వం నుండి మహాగణకులు పర్యవేక్షించాల్సిన వినియోగ పత్రాలకు సంబంధిత ప్రభుత్వ ఉత్తర్వులు/ఆంక్షలు అందకపోవడం వలన వినియోగ ధృవ పత్రాల స్థితిని నిర్ధారించలేకపోవడం జరిగింది.

### *సంక్షిప్త కంటింజెంట్ (ఏసీ) బిల్లులకు అనుగుణంగా వివరణాత్మక కంటింజెంట్ (డీసీసీ బిల్లులు) బిల్లుల*

అదేవిధంగా, 31 మార్చి 2023 నాటికి సంక్షిప్త కంటింజెంట్ (ఏసీ) బిల్లుల ద్వారా డ్రా చేసిన అడ్వాన్స్ నిధులకు వివరణాత్మక కంటింజెంట్ (డీసీసీ) బిల్లులను సమర్పించాల్సిన అవసరం ఉన్నప్పటికీ, ₹ 1,313.91 కోట్ల మేర 887 ఏసీ బిల్లులకు సమర్పించాల్సిన డీసీసీ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. అందులో 2021-22 సంవత్సరం వరకూ ₹ 1,135.83 కోట్లకు సమర్పించాల్సిన 539 ఏసీ బిల్లులు సంబంధించినవిగా ఉన్నాయి.

### *జిల్లా పరిషత్ ప్రావిడెంట్ ఫండ్స్ ఖాతాలపై వడ్డీని కేటాయించకపోవడం*

జిల్లా పరిషత్ ఉద్యోగుల జిల్లా పరిషత్ ప్రావిడెంట్ నిధిపై వడ్డీకి సంబంధించిన బకాయిలను ప్రభుత్వం కాలానుగుణంగా లేదా బడ్జెట్ అంచనాలలో తగిన కేటాయింపులు చేయడం ద్వారా విడుదల చేయడం లేదు, రెవెన్యూ వ్యయం/రెవెన్యూ లోటును తక్కువ చేసి చూపడం పాటు భవిష్యత్ సంవత్సరాల్లో నిబద్ధతతో కూడిన బకాయిగా పేరుకుపోతుంది.

*పద్దుల కూర్పు, ఆర్థికాంశాల నివేదనలో నియంత్రణ, జవాబుదారీతనాన్ని నిర్ధారించడానికి ప్రస్తుత నియమాలు, నిబంధనలను పాటించడం ఉద్దేశించబడినవి. నియమపాలన లేకపోవడం ఉల్లంఘనలు పద్దుల కూర్పు, ఆర్థికాంశాల నివేదన ప్రతికూలంగా ప్రభావితం చేస్తాయి. షరతులతో కూడిన గ్రాంట్‌లకు యూసీలను సకాలంలో సమర్పించకపోవడం; ఏసీ బిల్లులకు ప్రతిగా డీసీసీ బిల్లులను సమర్పించకపోవడం; భారత ప్రభుత్వ అకౌంటింగ్ ప్రమాణాలను పాటించకపోవడం; ప్రభుత్వ ఖాతాల వెలుపల మిగిలి ఉన్న నిధులు, ఏకీకృత నోడల్ ఏజెన్సీల నుండి ఖర్చుల వివరాలను అందించకపోవడం వలన ఖాతాల నాణ్యతపై ప్రతికూల ప్రభావం చూపింది.*

### *రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల పనితీరు*

2023 మార్చి 31 నాటికి, ఆంధ్రప్రదేశ్‌లో 124 రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు ఉన్నాయి, వీటిలో మూడు చట్టబద్ధమైన కార్పొరేషన్‌లు 118 ప్రభుత్వ కంపెనీలు (21 క్రియా రహిత ప్రభుత్వ సంస్థలతో సహా) మూడు ప్రభుత్వ నియంత్రణలో ఉన్న ఇతర కంపెనీలు కంట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా ఆడిట్ పరిధిలో ఉన్నాయి. 103 క్రియా శీల రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలలో, 342 పద్దులను సమర్పించాల్సిన 90 రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు ఆర్థిక కార్యకలాపాల నివేదికల సమర్పణకు సంబంధించి నిర్దేశిత సమయపాలన పాటించలేదని ఆడిట్ గుర్తించింది. క్రియాశీలంగా ఉన్న 14 రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు ఆర్జించిన ₹ 2,786.83 కోట్ల మొత్తం లాభంలో, 97.66 శాతం ఏడు రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు ద్వారా ఆర్జించడమైంది. కార్యకలాపాలు నిర్వహించే ఐదు రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా ఏర్పడిన ₹ 1,251.63 కోట్ల మొత్తం నష్టంలో, ₹ 1,227.55 కోట్ల నష్టం ఒక రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ ద్వారా సంభవించింది. రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల ఆర్థిక నివేదికలపై 2022 అక్టోబర్ నుండి 2023 సెప్టెంబర్ వరకు జారీ చేసిన సీఏజీ వ్యాఖ్యల ఆర్థిక ప్రభావం లాభదాయకతపై ₹ 139.32 కోట్లు మరియు ఆర్థిక స్థితిపై ₹ 1,207.66 కోట్లుగా ఉంది.

*రాష్ట్ర ప్రభుత్వం వారి ఆర్థిక నివేదికలను సకాలంలో సమర్పించేలా రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల యాజమాన్యాలను ఆదేశించాలి. పద్దుల సంకలనం పూర్తి కానప్పుడు, అటువంటి రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలలో ప్రభుత్వ పెట్టుబడులు రాష్ట్ర శాసనసభ పర్యవేక్షణకు లోబడి ఉండవు. రాష్ట్ర ప్రభుత్వం నష్టాలలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలలో నష్టాల కారణాలను కూడా విశ్లేషించాలసియుంది, వాటి కార్యకలాపాలను సమర్థవంతంగా, లాభదాయకంగా చేయడానికి చర్యలు ప్రారంభించాల్సియుంది.*

## 1.1 రాష్ట్ర స్వరూపం

ఆంధ్రప్రదేశ్ భౌగోళిక విస్తీర్ణ (1,62,968 చదరపు కిలోమీటర్ల) పరంగా దేశంలో 8వ పెద్ద రాష్ట్రంగా ఉంది. రాష్ట్రం 974 కిలోమీటర్ల పొడవైన తీరప్రాంతాన్ని కలిగి ఉంది. జనాభా పరంగా, 2011 జనాభా లెక్కల ప్రకారం, దేశం మొత్తం జనాభాలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జనాభా 4.08 శాతం (4.94 కోట్లు)గా ఉంది. రాష్ట్రానికి సంబంధించిన సాధారణ సమాచారం ***అనుబంధం 1.1***లో ఇవ్వడమైనది.

### 1.1.1 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థూల జాతీయోత్పత్తి

రాష్ట్ర స్థూల జాతీయోత్పత్తి (జీఎస్‌డీపీ) అంటే నిర్దిష్టమైన కాల వ్యవధిలో రాష్ట్ర సరిహద్దుల లోపల ఉత్పత్తి అయిన వస్తు సేవల విలువ. అయితే రాష్ట్ర సమ్మిళిత స్థూల విలువ (జీఎస్‌వీఏ) అనేది జీఎస్‌డీపీకి వస్తువులు, సేవలపై పన్నులను మినహాయించి, సబ్సిడీలను కలపడం ద్వారా లెక్కించడం జరుగుతుంది. ఒక నిర్ణీత కాల వ్యవధిలో జరిగిన ఆర్థికాభివృద్ధి స్థాయిలో వచ్చిన మార్పులను జీఎస్‌డీపీ వృద్ధి సూచిస్తుంది. కనుక ఇది ఒక ముఖ్యమైన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ సూచిక.

ఆర్థిక వ్యవస్థలోని మార్పులని గ్రహించడానికి జీఎస్‌డీపీలోని వివిధ రంగాల వాటాలలో మార్పులు కూడా ముఖ్యమైనవి. ఆర్థిక కార్యకలాపాలను సాధారణంగా, ప్రాథమిక, ద్వితీయ, తృతీయ రంగాలుగా వర్గీకరించారు. వాటిని వ్యవసాయం, పరిశ్రమలు, సేవలు, వరుసగా ప్రాతినిధ్యం వహిస్తాయి.

ప్రస్తుత ధరల (ఆధార సంవత్సరం 2011-12) ప్రకారం స్థూల జాతీయోత్పత్తి (జీడీపీ), రాష్ట్ర స్థూల జాతీయోత్పత్తి వృద్ధి సరళి **పట్టిక 1.1**లో ఇవ్వడమైనది; 2018-19 నుండి 2022-23 మధ్య కాలంలో జీఎస్‌డీపీ సరళి, వృద్ధి రేట్లను జీఎస్‌వీఏతో పోలుస్తూ జీఎస్‌డీపీలో వివిధ రంగాల వృద్ధిని ***పటం 1.1*** మరియు ***1.2*** లలో చూపడమైనది.

**పట్టిక 1.1: జీడీపీతో పోలిస్తే జీఎస్ డీపీ సరళి (ప్రస్తుత ధరల ప్రకారం)**

| సంవత్సరం | 2018-19 | 2019-20 (టీఆర్ఇ) | 2020-21 (ఎస్ఆర్ఇ) | 2021-22 (ఎఫ్ఆర్ఇ) | 2022-23 (ఎస్ఏఇ)/(పిఇ) |
|---|---|---|---|---|---|
| **భారతదేశం** | | | | | |
| **జీడీపీ (2011-12 క్రమము/వరుస) (₹ కోట్లలో)** | 1,88,99,668 | 2,01,03,593 | 1,98,29,927 | 2,34,71,012 | 2,72,40,712 |
| **స్థూల సమ్మిళిత విలువ (₹ కోట్లలో)** | 1,71,75,128 | 1,83,81,117 | 1,81,88,780 | 2,14,38,883 | 2,47,42,871 |
| **గతసంవత్సరం కంటే జీడీపీ వృద్ధి రేటు (శాతంలో)** | 10.59 | 6.37 | -1.36 | 18.36 | 16.06 |
| **గత సంవత్సరం కంటే జీవీఏ వృద్ధి రేటు (శాతంలో)** | 10.77 | 7.02 | -1.05 | 17.87 | 15.41 |
| **తలసరి జీడీపీ (₹ లో)** | 1,42,424 | 1,49,915 | 1,46,301 | 1,71,498 | 1,96,983 |
| **ఆంధ్రప్రదేశ్** | | | | | |
| **జీఎస్‌డీపీ (2011-12 శ్రేణి) (₹ కోట్లలో)** | 8,73,721 | 9,25,839 | 9,56,788 | 11,33,837 | 13,17,728 |
| **రాష్ట్ర స్థూల సమ్మిళిత విలువ (₹ కోట్లలో)** | 7,98,176 | 8,62,848 | 8,85,575 | 10,40,187 | 12,14,961 |
| **గత సంవత్సరం కంటే జీఎస్‌డీపీ వృద్ధి రేటు (శాతంలో)** | **11.14** | **5.97** | **3.34** | **18.50** | **16.22** |
| **గత సంవత్సరం కంటే జీఎస్‌వీఏ వృద్ధి రేటు (శాతంలో)** | 10.05 | 8.10 | 2.63 | 17.46 | 16.80 |
| **తలసరి జీఎస్‌డీపీ (₹ లో)** | 1,70,180 | 1,79,280 | 1,84,189 | 2,16,998 | 2,48,258 |

***మూలం:*** *గణాంకాలు, కార్యక్రమ అమలు మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం (ఎమ్ఓఎస్‌పీఐ); టీఆర్ఈ: మూడవ సవరించిన అంచనాలు; ఎస్ఆర్ఈ: రెండవ సవరించిన అంచనాలు; ఎఫ్ఆర్ఈ: మొదటి సవరించిన అంచనాలు; ఎస్ఏఈ: రెండవ ముందస్తు అంచనాలు పీఈ: ముందస్తు అంచనాలు;*

స్థూల రాష్ట్ర జాతీయోత్పత్తి 2022-23 లో (జీఎస్‌డీపీ) ప్రస్తుత ధరల ప్రకారం ₹ 13,17,728 కోట్లు, ప్రస్తుత ధరల ప్రకారం 2022-23లో జీడీపీ ₹ 2,72,40,712 కోట్లు. ఇంకా, 2022-23 సంవత్సరానికి రాష్ట్ర తలసరి జీఎస్‌డీపీ ₹2,48,258 కాగా, తలసరి జీడీపీ ₹ 1,96,983 కోట్లు. 2018-19 నుండి 2022-23 మధ్య కాలంలో రాష్ట్ర తలసరి జీఎస్‌డీపీ సంయోజిత వార్షిక వృద్ధి రేటు (సీఏజీఆర్) (9.90 శాతం) అదే కాలంలో దేశ తలసరి జీడీపీ సీఏజీఆర్ (8.45 శాతం)తో పోలిస్తే ఎక్కువగా ఉంది. 2018-19 లో తలసరి జీడీపీ కంటే 19.49 శాతం ఎక్కువగా ఉన్న రాష్ట్ర తలసరి జీఎస్‌డీపీ శాతం 2022-23 చివరినాటికి తలసరి జీడీపీ కంటే 26.03 శాతానికి పెరగడమే ఇందుకు నిదర్శనం.

భారత ప్రభుత్వం, ఐఎమ్ఎఫ్, ప్రపంచ బ్యాంకు వంటి అంతర్జాతీయ సంస్థలు ఆర్థిక విశ్లేషణ కోసం స్థూల సమ్మిళిత విలువ (జీవీఏ)ను ఉపయోగిస్తున్నాయి. పన్నులు, సబ్సిడీల ప్రభావాన్ని విస్మరించినందున జీవీఏను జీడీపీతో పోలిస్తే ఆర్థిక వృద్ధికి మెరుగైన సూచికగా పరిగణిస్తారు. జీడీపీ ఆర్థిక వ్యవస్థలోని డిమాండు స్థితిగతులను ప్రతిబింబిస్తూ ఆర్థిక వ్యవస్థలో వ్యక్తిగత వినియోగ వ్యయం, ప్రభుత్వ వినియోగ వ్యయం, స్థూల స్థిర మూలధన నిర్మాణం లేదా పెట్టుబడి వ్యయంతో సహా ఆర్థిక వ్యవస్థలో చేసే వివిధ వ్యయాల మొత్తంగా కూడా లెక్కిస్తారు. రెండు చర్యలూ నికర పన్నుల మదింపులో తేడాను కలిగి ఉంటాయి. దీని ఫలితంగా జీడీపీలో పన్నులను చేర్చడం వాస్తవ ఉత్పత్తికి భిన్నంగా ఉండవచ్చు. విధాన రూపకర్తల దృక్కోణం నుండి మెరుగైన విశ్లేషణ, విధానాలను చేయడం కోసం జీవీఏ, జీఎస్‌వీఏ డేటాను పోల్చడం చాలా ముఖ్యం.

2018-19 నుండి 2022-23 మధ్య కాలంలో జీఎస్‌డీపీ, జీఎస్‌వీఏ సరళి దిగువ ***పటం 1.1***లో చూపించడమైనది:

**పటం 1.1: జీఎస్‌డీపీ - జీఎస్‌వీఏల వృద్ధి రేటు (2018-19 నుండి 2022-23)**




***మూలం:*** *గణాంకాలు, కార్యక్రమ అమలు మంత్రిత్వ శాఖ (ఎమ్ఓఎస్‌పీఐ)*

జీఎస్‌డీపీలో వివిధ రంగాల వారీ వృద్ధి రేటు ***పటం 1.2***లో చూపడమైంది:

**పటం 1.2: జీఎస్‌డీపీలో రంగాల వారీ వృద్ధి**




***మూలం:*** *గణాంకాలు మరియు కార్యక్రమ అమలు మంత్రిత్వ శాఖ, (ఎమ్ఓఎస్‌పీఐ)*

2022-23లో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం జీఎస్‌డీపీ వృద్ధి రేటు 16.22 శాతం ఉంది. వాణిజ్యం, హోటళ్లు, రవాణా, స్థిరాస్తి కార్యకలాపాల వల్ల ప్రధానంగా సేవల రంగంలో వృద్ధి జరిగింది. వ్యవసాయం, చేపల పెంపకం, పంటలు & పశు సంపద క్రింద పెరిగిన కార్యకలాపాల కారణంగా వ్యవసాయం & అనుబంధ రంగ వృద్ధి రేటు స్వల్పంగా పెరిగింది. అయితే, కోవిడ్-19 తర్వాత విద్యుత్, గ్యాస్ నీటి సరఫరా ఇతర వినియోగ సేవల క్రింద కార్యకలాపాల కారణంగా పారిశ్రామిక రంగం వృద్ధిని నమోదు చేసినప్పటికీ, నిర్మాణం రంగం, మైనింగ్ & క్వారీయింగ్, తయారీకి సంబంధించి, గత సంవత్సరంతో పోలిస్తే వృద్ధి రేటు గణనీయంగా తగ్గింది.

## 1.2 రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై ఆడిట్ నివేదికకు ప్రాతిపదిక, విధానం

భారత రాజ్యాంగంలోని 151 (2) అధికరణం ప్రకారం, రాష్ట్ర పద్దులకు సంబంధించిన భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ (సీఏజీ) నివేదికలను రాష్ట్ర గవర్నరుకు సమర్పించాలి. రాష్ట్ర గవర్నరు వాటిని శాసనసభలో ప్రవేశ పెట్టేలా చేస్తారు. రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై ఆడిట్ నివేదికను తయారుచేసి, భారత రాజ్యాంగంలోని 151 (2) అధికరణం ప్రకారం సమర్పించడం జరుగుతుంది.

ఖజానాధికారులు సమర్పించే సంకలనం చేసిన పద్దులు, ప్రాథమిక, అనుబంధ పద్దులు, పద్దులను నిర్వహించే బాధ్యత ఉన్న రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలు, శాఖలు, రిజర్వు బ్యాంకు అందజేసిన నివేదికల ఆధారంగా ప్రతి సంవత్సరం ప్రధాన మహాగణకులు (ఏ&ఇ), రాష్ట్ర ఆర్థిక పద్దులు, వినిమయ పద్దులను తయారు చేస్తారు. ఈ వార్షిక పద్దులను ప్రధాన మహాగణకులు (ఆడిట్) స్వతంత్రంగా ఆడిటు నిర్వహించగా, సీఏజీ ధ్రువీకరించడం జరుగుతుంది.

రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై నివేదికలో రాష్ట్ర ఆర్థిక పద్దులు, వినియోగ పద్దుల నుండి ముఖ్యమైన సమాచారాన్ని తీసుకోవడమైనది. ఇతర మూలాలను క్రింద పేర్కొనడమైంది:

- రాష్ట్ర బడ్జెట్: ద్రవ్య పారామితులు కేటాయింపుల ప్రాథమ్యాలను ఉజ్జాయింపులకు ప్రతిగా మదింపు చేయడంతో పాటుగా బడ్జెట్ అమలు ప్రభావశీలతను, సంబంధిత నియమాలు, నిర్దేశిత పద్ధతుల పాటింపును మూల్యాంకనం చేయడం కోసం;
- ప్రధాన మహాగణకులు (ఆడిట్) కార్యాలయం నిర్వహించిన ఆడిట్ తాలూకు ఫలితాలు;
- ప్రభుత్వ శాఖల అధికారులు, ఖజానాధికారుల వద్ద ఉండే ఇతర సమాచారం (అకౌంటింగ్ సమాచారంతో పాటు ఎమ్ఐఎస్); మరియు
- గణాంకాలు, కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖ (ఎమ్ఓఎస్‌పీఐ) నుంచి సంగ్రహించిన రాష్ట్ర స్థూల జాతీయోత్పత్తి, రాష్ట్రానికి సంబంధించిన ఇతర గణాంకాలు.

పద్నాల్గవ, పదిహేనవ ఆర్థిక సంఘాల సిఫార్సులు, కాలానుగుణంగా సవరించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక బాధ్యత, బడ్జెటు నిర్వహణ (ఏపీఎఫ్ఆర్‌బీఎమ్) చట్టం, దీనిని అమలు చేయడంలోని మెరుగైన పద్ధతులు, భారత ప్రభుత్వ మార్గదర్శకాలను కూడా పరిగణనలోకి తీసుకుని విశ్లేషించడమైనది. 2023 ఆగష్టులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ఆర్థిక శాఖతో ఆరంభ సమావేశాన్ని నిర్వహించి, రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై నివేదిక తయారీలో అనుసరించే ఆడిట్ విధివిధానాలను వివరించడం జరిగింది. 2024, ఫిబ్రవరిలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ఆర్థిక శాఖతో ముసాయిదా ఆడిట్ ఫలితాలు చర్చించడమైనది, ప్రభుత్వ స్పందనలు తదనుగుణంగా నివేదికలో పొందుపరచడం జరిగినది.

## 1.3 ప్రభుత్వ పద్దుల కూర్పు- అవలోకనం

ప్రభుత్వ పద్దులు మూడు భాగాల్లో ఉంటాయి:

**1. రాష్ట్ర సంచిత నిధి (భారత రాజ్యాంగంలోని 266 (1) వ అధికరణం)**

ఈ నిధిలో రాష్ట్ర ప్రభుత్వానికి అందిన అన్ని రాబడులు, రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న అన్ని ఋణాలు (మార్కెట్ నుంచి తీసుకున్న ఋణాలు, బాండ్లు, కేంద్ర ప్రభుత్వం నుంచి తీసుకున్న ఋణాలు, ఆర్థిక సంస్థల నుంచి తీసుకున్న ఋణాలు, జాతీయ చిన్న మొత్తాల పొదుపు నిధికి జారీ చేసిన ప్రత్యేక హామీ పత్రాలు మొదలైనవి), భారతీయ రిజర్వు బ్యాంకు అందించిన చేబదుళ్లు (వేస్ అండ్ మీన్స్ అడ్వాన్సులు.), ఇంకా ఋణాల వసూళ్ల రూపంలో రాష్ట్ర ప్రభుత్వం అందుకున్న అన్ని నగదులు కలిసి ఉంటాయి. భారత రాజ్యాంగంలో నిర్దేశించిన ప్రయోజనాల కొరకు, నిర్దేశించిన పద్దులలో చట్టానికి అనుగుణంగానే తప్ప ఇతరత్రా ఈ నిధి నుంచి ధనాన్ని వినియోగించరాదు. రాష్ట్ర సంచిత నిధి నుంచి నేరుగా ఖర్చు చేయగలిగే వెసులుబాటు ఉన్న కొన్ని రకాల ఖర్చులు (ఉదాహరణకు రాజ్యాంగబద్ధమైన అధికారుల జీతాలు, ఋణాల తిరిగి చెల్లింపు వంటివి) రాష్ట్ర సంచిత నిధికి ఛార్జ్ చేయబడతాయి. వీటికి శాసనసభలో (ఛార్జ్డ్ వ్యయం) ఓటింగు అవసరం ఉండదు. మిగతా అన్ని ఖర్చులకు ('ఓటెడ్ వ్యయం') శాసనసభ ఓటు చేస్తుంది.

**2. రాష్ట్ర అత్యవసర నిధి (భారత రాజ్యాంగంలోని 267 (2) వ అధికరణం)**

రాష్ట్ర శాసనసభ చట్టం ద్వారా ఏర్పాటైన ఈ నిధి క్రింద అడ్వాన్సు రొఖ్ఖంగా, ముందుగా ఊహించని ఖర్చులకు రాష్ట్ర శాసనసభ ఆమోదం పొందేలోగా సదరు ఖర్చుల కొరకు అడ్వాన్సుల రూపేణా చెల్లించేందుకు వెసులుబాటు కల్పిస్తూ గవర్నరు ఆధీనంలో ఉంచడం జరుగుతుంది. తరువాత సంబంధిత ప్రధాన పద్దుకు ఖర్చు వ్రాయడం ద్వారా రాష్ట్ర సంచిత నిధి నుంచి ఈ నిధికి తిరిగి భర్తీ చేయడం జరుగుతుంది.

**3. రాష్ట్ర ప్రజా పద్దు (భారత రాజ్యాంగంలోని 266 (2) వ అధికరణం)**

పైన పేర్కొన్న నిధులే కాకుండా, ప్రభుత్వం ఒక బ్యాంకరుగా లేక ధర్మకర్తగా వ్యవహరిస్తూ, ప్రభుత్వం తరఫున లేదా ప్రభుత్వంచే అందుకున్న ఇతర ప్రజా ధనాన్ని ప్రజా పద్దుకు జమచేయడం జరుగుతుంది. ప్రజా పద్దులో చిన్న మొత్తాల పొదుపు, భవిష్య నిధులు, ధరావతులు (వడ్డీతో కూడినవి, వడ్డీ లేనివి), అడ్వాన్సులు, రిజర్వు నిధులు (వడ్డీతో కూడినవి, వడ్డీ లేనివి), జమలు, అనామతు పద్దులు (పద్దుల్లో వర్గీకరణ ఖరారు చేయాల్సిన వాటి కోసం ఉపయోగించే రెండు తాత్కాలిక పద్దులు) కలిసి ఉంటాయి. ప్రభుత్వం వద్ద ఉన్న నికర నగదు నిల్వను కూడా ప్రజా పద్దులలో చేర్చడం జరుగుతుంది. ప్రజా పద్దులోని లావాదేవీలకు శాసనసభ ఓటింగు ఉండదు.

**బడ్జెట్ పత్రం:** భారత రాజ్యాంగం (202 అధికరణం) ప్రకారం ప్రతి ఆర్థిక సంవత్సరం ప్రభుత్వ రాబడి, ఖర్చుల అంచనాల వివరాలను రాష్ట్ర శాసన సభ లేదా సభల ముందు సమర్పించవలసిన అవశ్యకత ఉంది. ఈ 'వార్షిక ఆర్థిక నివేదిక' బడ్జెట్ పత్రంలో ముఖ్యమైనది. దీనితో పాటు, బడ్జెటులో రెవెన్యూ పద్దు క్రింద ఖర్చును, ఇతర ఖర్చులను విడిగా చూపించాలి.

**రెవెన్యూ రాబడి**లో పన్నుల నుంచి రాబడి, పన్నేతర రాబడి, కేంద్ర పన్నులు/సుంకాలలో వాటా, భారత ప్రభుత్వం నుండి గ్రాంట్లు ఉంటాయి.

**రెవెన్యూ వ్యయంలో** భౌతిక లేదా ఆర్థికపరమైన ఆస్తుల పై అయ్యే వ్యయం కాక అన్ని ప్రభుత్వ ఖర్చులు ఉంటాయి. ఇవి ప్రభుత్వ శాఖల సాధారణ నిర్వహణ కోసం చేసే ఖర్చులు, వివిధ సేవలు, ప్రభుత్వం తీసుకున్న అప్పుల మీద వడ్డీ చెల్లింపులు, వివిధ సంస్థలకు ఇచ్చిన గ్రాంట్లు (వీటిలో కొన్ని గ్రాంట్లు ఆస్తుల కల్పన కోసం ఇచ్చినవి కూడా అయి

ఉండవచ్చు) వంటి వాటికి సంబంధించిన ఖర్చులు ఉంటాయి.

**మూలధన రాబడుల్లో** ఈ క్రిందివి ఉంటాయి:

**ఋణ రాబడులు:** మార్కెట్ నుంచి తీసుకున్న ఋణాలు, బాండ్లు, ఆర్థిక సంస్థల నుంచి తీసుకున్న ఋణాలు, చేబదుళ్ల (వేస్ అండ్ మీన్స్ అడ్వాన్సుల) క్రింద నికర లావాదేవీలు, కేంద్ర ప్రభుత్వం నుండి ఋణాలు, అడ్వాన్సులు వంటివి;

**ఋణేతర రాబడి:** పెట్టుబడుల ఉపసంహరణ ద్వారా సంక్రమించిన నిధులు, వసూలైన ఋణాలు, అడ్వాన్సులు;

**మూలధన వ్యయం** అంటే భూ సేకరణ, భవనాలు, యంత్రాలు, పరికరాలు, వాటాల్లో పెట్టుబడి, ప్రభుత్వ రంగ సంస్థలకు, ఇతరులకు ప్రభుత్వం ఇచ్చిన ఋణాలు, అడ్వాన్సులు వంటి ఖర్చులు ఉంటాయి.

ప్రభుత్వ విధానంలో అకౌంటింగు వర్గీకరణ వ్యవస్థ క్రింద పేర్కొన్న విధంగా అటు క్రియాపరమైనదిగానూ, ఇటు ఆర్థికపరమైనదిగానూ ఉంటుంది:

| | లావాదేవి లక్షణం | వర్గీకరణ |
|---|---|---|
| **కంట్రోలర్ జనరల్ ఆఫ్ అకౌంట్స్ ద్వారా కేంద్రం, రాష్ట్రాల కొరకు పెద్ద పద్దులు, చిన్న పద్దులుగా ప్రామాణీకరించబడిన జాబితాలోని అంశాలు** | విధి- విద్య, ఆరోగ్యం మొదలైనవి/ శాఖ | గ్రాంట్ల క్రింద ప్రధాన పద్దు (4-అంకెలు) |
| | ఉప విధి | ఉప ప్రధాన పద్దు (2-అంకెలు) |
| | కార్యక్రమం | చిన్న పద్దు (3-అంకెలు) |
| **రాష్ట్రాలకు వెసులుబాటు ఉన్నవి** | పథకం | ఉప పద్దు (2- అంకెలు) |
| | ఉప పథకం | వివరణాత్మపద్దు (3-అంకెలు) |
| | ఖర్చు తాలూకు ఆర్థికపరమైన స్వభావం/ కార్యకలాపం | ప్రయోజనపు (ఆబ్జెక్ట్) పద్దు - జీతాలు, చిన్న పనులు మొదలైనవి (3-అంకెలు) |

విధుల వర్గీకరణ శాఖ, విధులు, పథకం లేదా కార్యకలాపానికి సంబంధించి చేసే ఖర్చుల ఉద్దేశాన్ని తెలియజేస్తుంది. ఆర్థిక వర్గీకరణ ఈ చెల్లింపులను రాబడి, మూలధనం, ఋణం మొదలైనవిగా వ్యవస్థీకరించడంలో సహాయపడుతుంది. 4-అంకెల ప్రధాన పద్దుల మొదటి అంకెలో నిక్షిప్తమైన నంబరింగ్ లాజిక్ ద్వారా ఆర్థిక వర్గీకరణ సాధ్యపడుతుంది. ఉదాహరణకు, 0, 1 రెవెన్యూ రాబడులను; 2 , 3 రెవెన్యూ వ్యయాన్ని; 4, 5 మూలధన వ్యయం, మొదలైనవి సూచిస్తాయి. ఆర్థిక వర్గీకరణ కూడా కొన్ని ప్రయోజనపు పద్దుల స్వాభావిక నిర్వచనం, వితరణ ద్వారా సాధ్యమౌతుంది. ఉదాహరణకు, సాధారణంగా "జీతం" ప్రయోజనపు పద్దు అనేది రెవెన్యూ వ్యయం,"నిర్మాణం" అనేది మూలధన వ్యయం.' ప్రయోజనపు పద్దు' అనేది బడ్జెట్ పత్రాలలో కేటాయింపులకు ప్రాథమిక యూనిట్ గా ఉంటుంది.

ప్రభుత్వ పద్దుల కూర్పును **పటం *1.3*** లో ఇవ్వడమైనది:

**పటం 1.3: ప్రభుత్వ పద్దుల కూర్పును సూచించే పటం**




**ప్రజా ఋణం మరియు ప్రజా బాధ్యత** : ఈ నివేదికలో, 'ప్రజా ఋణం' మార్కెట్ ఋణాలు, సంస్థాగత ఋణాలు, జాతీయ చిన్న మొత్తాల పొదుపు నిధి (ఎన్ఎస్ఎస్ఎఫ్)కి జారీ చేయబడిన ప్రత్యేక సెక్యూరిటీలు, కేంద్ర ప్రభుత్వం ద్వారా ఇవ్వబడిన ఋణాలు మొదలైనవాటిని కలిగి ఉంటుంది. ఈ ప్రయోజనం కోసం, ప్రధాన పద్దులు 6003 మరియు 6004 - ప్రజా ఋణభారాన్ని పరిగణనలోకి తీసుకున్నారు.

ఇంకా, ప్రజా పద్దు క్రింద చిన్న మొత్తాల పొదుపు, భవిష్య నిధులు మొదలైనవి, 'రిజర్వు నిధులు', 'డిపాజిట్లు, అడ్వాన్సుల'కు సంబంధించిన లావాదేవీలు ఉంటాయి. ఇవి, అందుకున్న మొత్తాలను తిరిగి చెల్లించడానికి లేదా తిరిగి పొందే హక్కును కలిగి ఉన్న మొత్తాల చెల్లింపునకు గల బాధ్యత ప్రభుత్వం మీద ఉంటుంది. పబ్లిక్ ఖాతా క్రింద ' జమచేయడం', 'అనామతు'కి సంబంధించిన లావాదేవీలు, కేవలం ఖజానాలు, కరెన్సీ చెస్ట్‌ల మధ్య నగదు చెల్లింపులు, వివిధ అకౌంటింగ్

సర్కిళ్ల మధ్య బదిలీ లావాదేవీల వంటి సర్దుబాటు పద్దులను కలిగి ఉంటుంది.

ఈ నివేదికలో, ప్రజా ఋణ బాధ్యత (పబ్లిక్ లయబిలిటీ) లెక్కించడానికి ప్రధాన పద్దులు 6003, 6004లతో పాటు చిన్న మొత్తాల పొదుపు, భవిష్య నిధులు, ' రిజర్వు నిధులు', ' డిపాజిట్లు, అడ్వాన్సుల'కు సంబంధించిన ప్రధాన పద్దులు 8001 నుండి 8554 లలోని లావాదేవీలను కూడా పరిగణిస్తారు.

**బడ్జెట్ ప్రక్రియ**

భారత రాజ్యాంగంలోని 202 అధికరణం ప్రకారం, బడ్జెట్ ప్రక్రియలో భాగంగా, **వార్షిక ఆర్థిక నివేదిక (ఏఎఫ్ఎస్)** రూపంలో 2022-23 సంవత్సరానికి అంచనా వేసిన రాష్ట్ర రాబడి, ఖర్చుల వివరాలను గవర్నరు రాష్ట్ర శాసనసభ ముందు ప్రవేశపెట్టే ఏర్పాటు చేయడం జరిగింది.

అధికరణం 203 ప్రకారం, రాష్ట్ర ప్రభుత్వం ఈ వార్షిక ఆర్థిక నివేదికను 40 గ్రాంట్లు/అప్రోపియేషన్ల కొరకు, డిమాండ్ల రూపంలో (2022 మార్చి)లో శాసనసభకు సమర్పించడం జరిగింది. ఈ డిమాండ్లు ఆమోదం పొందిన తర్వాత, అవసరమైన మొత్తాలను సంచిత నిధి నుంచి వినియోగించడం కోసం అధికరణం 204 ప్రకారం శాసనసభ వినిమయ బిల్లును ఆమోదించింది.

## 1.4 ఆర్థిక స్థితిగతుల స్థూల చిత్రం

2021-22 సంవత్సరపు వాస్తవాలతో, 2022-23 సంవత్సరపు బడ్జెట్ అంచనాలు, జీఎస్‌డీపీల తో పోలిస్తే వాస్తవ ఆర్థిక స్థితిని **పట్టిక 1.2** చూపుతోంది. రాష్ట్ర ఆర్థిక స్థితిగతుల సమాచారాన్ని ***అనుబంధం 1.2***లో ఇవ్వడం జరిగింది.

**పట్టిక 1.2: రాష్ట్ర ఆర్థిక స్థితిగతుల స్థూల చిత్రం**

**(₹ కోట్లలో)**

| క్రమ. సంఖ్య | అంశము | 2021-22 | 2022-23 | | జీ.ఎస్.డీ.పీ లో |
|---|---|---|---|---|---|
| | | | బడ్జెట్ | వాస్తవాలు (బడ్జెట్ | వాస్తవాలు |
| | | వాస్తవాలు | అంచనాలు | అంచనాలతో శాతంలో) | (శాతంలో) |
| 1 | పన్ను రాబడి | 1,06,365 | 1,24,100 | 1,16,202 (93.64) | 8.82 |
| | ఎ. సొంత పన్ను రాబడులు | 70,979 | 91,050 | 78,026 (85.70) | 5.92 |
| | బి. కేంద్ర పన్నులు / సుంకాలలో వాటా | 35,386 | 33,050 | 38,177 (115.51) | 2.90 |
| 2 | పన్నేతర రాబడులు | 5,017 | 11,092 | 5,417 (48.83) | 0.41 |
| 3 | కేంద్రం నుండి సహాయక గ్రాంట్లు | 39,170 | 56,033 | 36,149 (64.51) | 2.74 |
| 4 | **రెవెన్యూ రాబడులు (1+2+3)** | **1,50,552** | **1,91,225** | **1,57,768 (82.50)** | **11.97** |
| 5 | ఋణాలు - అడ్వాన్సుల వసూళ్ళు | 2,110 | 37 | -4 (-10.81) | 0 |
| 6 | ఇతర రాబడులు | (-)1 | 0 | 0 | 0 |
| 7 | తీసుకున్న ఋణాలు, ఇతర చెల్లింపు బాధ్యతలు (#) | 25,013 | 48,724 | 52,508 (107.77) | 3.98 |
| 8 | **మూలధన రాబడులు (5+6+7)** | **27,122** | **48,761** | **52,504 (107.68)** | **3.98** |
| 9 | **మొత్తం రాబడులు (4+8)** | **1,77,674** | **2,39,986** | **2,10,272 (87.62)** | **15.96** |
| 10 | **రెవెన్యూ వ్యయం, ఇందులో -** | **1,59,163** | **2,08,261** | **2,01,255 (96.64)** | **15.27** |
| 11 | వడ్డీ చెల్లింపులు | 22,165 | 21,340 | 25,492 (119.46) | 1.93 |
| 12 | **మూలధన వ్యయం, ఇందులో** | **18,511** | **31,725** | **9,017 (28.42)** | **0.68** |
| 13 | మూలధన పరివ్యయం | 16,373 | 30,680 | 7,244 (23.61) | 0.55 |
| 14 | ఋణాలు మరియు అడ్వాన్సులు | 2,138 | 1,045 | 1,773 (169.67) | 0.13 |

| క్రమ. సంఖ్య | అంశము | 2021-22 వాస్తవాలు | 2022-23 బడ్జెట్ అంచనాలు | 2022-23 వాస్తవాలు (బడ్జెట్ అంచనాలతో శాతంలో) | జీ.ఎస్.డీ.పీ లో వాస్తవాలు (శాతంలో) |
|---|---|---|---|---|---|
| 15 | అంతర్-రాష్ట్ర సర్దుబాట్లు | 0 | 0 | 0 | 0 |
| 16 | మొత్తం వ్యయం (10+12+15) | 1,77,674 | 2,39,986 | 2,10,272 (87.62) | 15.96 |
| 17 | రెవెన్యూ లోటు (4-10) | (-)8,611 | (-)17,036 | (-)43,487 (255.27) | 3.30 |
| 18 | ద్రవ్య లోటు {(4+5+6)-16} | (-)25,013 | (-)48,724 | (-)52,508 (107.77) | 3.98 |
| 19 | ప్రాథమిక లోటు (11-18) | (-)2,848 | (-)27,384 | (-)27,016 (98.66) | 2.05 |

#తీసుకున్న ఋణాలు, ఇతర చెల్లింపు బాధ్యతలు: ప్రజా ఋణం నికరం (వసూళ్లు - చెల్లింపులు) + ఆగంతుక ఖర్చుల నిధి నికరం + ప్రజా పద్దు నికరం (వసూళ్లు - చెల్లింపులు) + ప్రారంభ, ముగింపు నగదు నిల్వల నికరం.

## 1.5 ప్రభుత్వ ఆస్తులు, చెల్లింపు బాధ్యతల స్థూల చిత్రం

ఆర్థికపరమైన ప్రభుత్వ బాధ్యతలను, పెట్టిన ఖర్చు ద్వారా ఏర్పడిన ఆస్తులను ప్రభుత్వ పద్దులలో పొందుపరచడం జరుగుతుంది. ప్రభుత్వం చెల్లింపు బాధ్యతల్లో ముఖ్యంగా అంతర్గత ఋణాలు, భారత ప్రభుత్వం నుంచి తీసుకున్న ఋణాలు, అడ్వాన్సులు, ఇంకా పబ్లిక్ ఖాతా, రిజర్వు నిధులు ద్వారా రాబడులు వంటివి ఉంటాయి. మరోవైపు ఆస్తుల క్రింద మూలధన పరివ్యయం, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఋణాలు, అడ్వాన్సులు, ఇంకా నగదు నిల్వలు ఉంటాయి.

ప్రభుత్వం ఆస్తులు, చెల్లింపు బాధ్యతల స్థితిని సంక్షిప్తంగా **పట్టిక 1.3** లో చూపటం జరిగింది:

**పట్టిక 1.3: సంక్షిప్తంగా రాష్ట్ర ఆస్తులు, చెల్లింపు బాధ్యతల పరిస్థితి**

| చెల్లింపు బాధ్యతలు | | | | | ఆస్తులు | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | 2021-22 (₹ కోట్లలో) | 2022-23 (₹ కోట్లలో) | పెరుగుదల/ తగ్గుదల (శాతంలో) | | | 2021-22 (₹ కోట్లలో) | 2022-23 (₹ కోట్లలో) | పెరుగుదల/ తగ్గుదల (శాతంలో) |
| **రాష్ట్ర సంచిత నిధి** | | | | | | | | | |
| ఎ | అంతర్గత ఋణం | 2,91,951 | 3,37,530 | 15.61 | ఎ | స్థూల మూలధన పరివ్యయం | 2,68,242 | 2,75,486 | 2.70 |
| బి | భారత ప్రభుత్వం నుండి ఋణాలు, అడ్వాన్సులు[1] | 17,672 | 24,508 | 38.68 | బి | ఋణాలు, అడ్వాన్సులు | 33,449 | 35,226 | 5.31 |
| **ఆకస్మిక ఖర్చుల నిధి** | | 49 | 50 | 2.04 | **ఆకస్మిక ఖర్చుల నిధి** | | 0 | 0 | 0 |
| **పబ్లిక్ ఖాతా** | | | | | | | | | |
| ఎ | చిన్న మొత్తాల పొదుపు, భవిష్య నిధి వంటివి., | 26,990 | 28,277 | 4.77 | ఎ | అడ్వాన్సులు | 31 | 31 | 0 |
| బి | డిపాజిట్లు | 36,856 | 32,763 | (-)11.11 | బి | జమలు | 623 | 643 | 3.21 |
| సి | రిజర్వు నిధులు | 15,198 | 17852 | 17.46 | సి | అనామతు, ఇతరాలు | 236 | 236 | 0 |
| డి | అనామతు, ఇతరాలు | 1,048 | 1311 | 25.10 | | | | | |

[1] ఇందులో జీఎస్‌టీ పరిహారం కొరతకు బదులుగా బ్యాక్ టు బ్యాక్ ఋణంగా పొందిన ₹ 5,583.19 కోట్లు మొత్తం ఇమిడి ఉంది. ఈ మొత్తం రాష్ట్ర వనరులపై తిరిగి చెల్లించవలసిన బాధ్యత లేకుండా జీఎస్‌టీ పరిహార నిధిలో సేకరించిన సెస్సు నుండి తిరిగి చెల్లింపబడుతుంది

| చెల్లింపు బాధ్యతలు | | | | ఆస్తులు | | | |
|---|---|---|---|---|---|---|---|
| | 2021-22 (₹ కోట్లలో) | 2022-23 (₹ కోట్లలో) | పెరుగుదల/ తగ్గుదల (శాతంలో) | | 2021-22 (₹ కోట్లలో) | 2022-23 (₹ కోట్లలో) | పెరుగుదల/ తగ్గుదల (శాతంలో) |
| | | | | నగదునిల్వ (ప్రత్యేకించిన మొత్తాలలోని పెట్టుబడిని కలుపుకొని) | 12,326 | 12,325 | (-) 0.01 |
| | | | | మొత్తం | 3,14,907 | 3,23,947 | 2.87 |
| | | | | రెవెన్యూ పద్దులో లోటు | 74,857 | 1,18,344 | 58.09 |
| మొత్తం | 3,89,764 | 4,42,292 | 13.48 | మొత్తం | 3,89,764 | 4,42,291 | 13.48 |

**మూలం**: *సంబంధిత సంవత్సరాల ఆర్థిక పద్దులు*

## 1.6 ద్రవ్య నిల్వ: లోటు, మొత్తం ఋణ అంశాలలో లక్ష్య సాధన

ప్రభుత్వం రాబడి ద్వారా సేకరించిన దానికంటే ఎక్కువ ఖర్చు చేసినప్పుడు, అది లోటును సూచిస్తుంది. ప్రభుత్వ లోటును సూచించేందుకు అనేక విధాలు ఉన్నాయి.

లోటును భర్తీ చేయడం కోసం ఋణాలు తీసుకోవడం ప్రభుత్వ ఋణాల పెరుగుదలకు దారి తీస్తుంది. లోటు, ఋణం అనే అంశాలు దగ్గర సంబంధం కలిగి ఉంటాయి. లోటులను ఋణాల నిల్వకు తోడయ్యే ప్రవాహంగా భావించవచ్చు. ప్రభుత్వం ప్రతి సంవత్సరం అప్పులు చేస్తూనే ఉంటే, అప్పులు పేరుకుపోవడానికి దారి తీసి, వడ్డీ రూపంలో మరింత ఎక్కువ చెల్లించవలసి ఉంటుంది. ఈ వడ్డీ చెల్లింపులే ఋణానికి దోహదం చేస్తాయి.

ఋణాలు తీసుకోవడం వల్ల ప్రభుత్వం భవిష్యత్ తరాలపై వినియోగాన్ని తగ్గించే భారాన్ని మోపుతుంది. ఎందుకంటే, ఇది ప్రస్తుతం బాండ్లను జారీ చేయడం ద్వారా ఋణాలు తీసుకుంటుంది. అయితే దాదాపు ఇరవై సంవత్సరాల తర్వాత పన్నులు పెంచడం లేదా వ్యయాన్ని తగ్గించడం ద్వారా బాండ్లను చెల్లించాలని నిర్ణయించుకోవచ్చు. అలాగే, ప్రభుత్వం ప్రజల నుంచి ఋణాలు తీసుకోవడం వల్ల ప్రైవేట్ రంగానికి అందుబాటులో ఉండే మిగులు తగ్గుతుంది. ఇది మూలధన నిర్మాణం, వృద్ధిని తగ్గించగా, ఋణాలు భవిష్యత్తు తరాలపై 'భారమౌతాయి.

అయినప్పటికీ, ప్రభుత్వ లోటు ఉత్పత్తిని పెంచే లక్ష్యాన్ని సాధించినట్లైతే, మరింత ఆదాయం, మరింత మిగులు ఏర్పడతాయి. ఈ సందర్భంలో, ప్రభుత్వం, పరిశ్రమ రెండూ ఎక్కువ ఋణాలు పొందవచ్చు. అలాగే, ప్రభుత్వం మౌలిక సదుపాయాలపై పెట్టుబడి పెడితే, అటువంటి పెట్టుబడులపై వచ్చే రాబడి వడ్డీ రేటు కంటే ఎక్కువగా ఉంటుంది. భవిష్యత్ తరాలకు మేలు జరుగుతుంది. ఉత్పత్తి పెరుగుదల ద్వారా అసలు ఋణాన్ని చెల్లించవచ్చు. అటువంటి అప్పును భారంగా భావించకూడదు. ఋణ వృద్ధిని మొత్తం ఆర్థిక వ్యవస్థ (రాష్ట్ర జీడీపీ) వృద్ధిని బట్టి అంచనా వేయాలి.

పన్నులు పెంచడం లేదా ఖర్చు తగ్గించడం ద్వారా ప్రభుత్వ లోటును తగ్గించవచ్చు. అయితే, ప్రభుత్వ వ్యయాలను తగ్గించడంపై ప్రధానంగా దృష్టి పెట్టాలి. కార్యక్రమాల మెరుగైన ప్రణాళిక, మెరుగైన పరిపాలన ద్వారా ప్రభుత్వ కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా దీనిని సాధించవచ్చు.

రెవెన్యూ లోటును రూపుమాపడం, ద్రవ్య లోటును తగ్గించడం, మొత్తం బకాయి ఉన్న అప్పులను అమోదిత స్థాయికి తగ్గించడం, ఋణ బాధ్యతల నిర్వహణను మెరుగుపరచడం, మధ్యకాలిక ద్రవ్య విధానం ద్వారా పారదర్శకతను పెంపొందించడం ద్వారా ద్రవ్య నిర్వహణ వివేచనాత్మకంగా జరిగేలా చూడాలన్న ఉద్దేశంతో కేంద్ర, ఆంధ్రప్రదేశ్

ప్రభుత్వాలు ద్రవ్య బాధ్యత, బడ్జెటు నిర్వహణ (ఎఫ్ఆర్‌బీఎమ్) చట్టాన్ని ఆమోదించాయి. ఈ నేపథ్యంలో, ద్రవ్యపరమైన చర్యలు, ఋణ స్థాయిలకు సంబంధించి రాష్ట్రానికి పరిమాణాత్మక లక్ష్యాలను ఈ చట్టం నిర్దేశిస్తుంది.

### 1.6.1 ఆంధ్రప్రదేశ్ ఎఫ్ఆర్‌బీఎమ్ చట్ట సవరణ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎఫ్ఆర్‌బీఎమ్ చట్టాన్ని 2005 అక్టోబర్‌లో రూపొందించింది. ఎఫ్ఆర్‌బీఎమ్ చట్టాన్ని సవరించి, నిర్దేశించిన ద్రవ్య పరామితుల లక్ష్యాలను కాలక్రమేణా సవరించడమైనది. 2021 డిసెంబర్ సవరణ ద్వారా, రాష్ట్ర ప్రభుత్వం 2021-22 నుండి 2025-26 వరకు గల సంవత్సరాలకు సంబంధించిన ఆర్థిక లక్ష్యాలు/అంచనాలను సవరించింది.

### 1.6.2 కీలక ద్రవ్య పరామితుల విషయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎఫ్ఆర్‌బీఎమ్ లక్ష్యాలు

ఏపీఎఫ్ఆర్‌బీఎమ్ చట్టంలోని సెక్షన్ 2 (l) మొత్తం ఋణ బాధ్యతలను "రాష్ట్ర సంచిత నిధిలోని బకాయిలు, రాష్ట్ర ప్రజా పద్దు క్రింద బకాయిలు, ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రత్యేక ప్రయోజన వాహనాలు, ఇతర సమానమైన సాధనాల ద్వారా ఋణాలు, రాష్ట్ర బడ్జెట్‌ల నుండి అసలు మరియు/లేదా వడ్డీని అందించే హామీలతో సహా" అని స్పష్టంగా నిర్వచించింది. అయినప్పటికీ, పై నిర్వచనానికి విరుద్ధంగా, రాష్ట్ర ప్రభుత్వం జీఎస్‌డీపీలో మొత్తం ఋణ బాధ్యతల లక్ష్య శాతాన్ని ప్రభుత్వ హామీలను మినహాయించి, నిర్దేశించడమైనది.

ఏపీఎఫ్ఆర్‌బీఎమ్ చట్టం 2021 లోని ప్రధాన ద్రవ్య పరామితుల నియమపాలనను **పట్టిక 1.4** లో చూపడమైనది.

**పట్టిక 1.4: ఎఫ్ఆర్ బీఎమ్ చట్టంలోని నిబంధనల పాటింపు**

| ఆర్థిక పరామితులు | సవరించిన ఎఫ్ఆర్‌బీఎమ్ చట్టంలో అంచనా వేసిన ద్రవ్యపరమైన లక్ష్యాలు | సాధించిన లక్ష్యాలు (₹ కోట్లలో) | | | | |
|---|---|---|---|---|---|---|
| | | 2018-19 | 2019-20 | 2020-21 | 2021-22 | 2022-23 |
| రెవెన్యూ లోటు (-) / మిగులు (+) (జీఎస్‌డీపీలో శాతంగా) | జీఎస్‌డీపీలో 2018-19 నుండి 2019-20 వరకు 2.5 శాతం ; 2020-21 సంవత్సరానికి 4.5 శాతం; 2021-22 సంవత్సరానికి 3.6 శాతం; 2022-23 సంవత్సరానికి 3.3 శాతం | -13,899 (-1.59) | -26,441 (-2.86) | -35,541 (-3.71) | -8,611 (-0.76) | -43,487 (-3.30) |
| | | ✓ | ✗ | ✓ | ✓ | ✓ |
| ద్రవ్య లోటు (-)/ మిగులు (+) (జీఎస్‌డీపీ శాతంగా) | జీఎస్‌డీపీలో 2018-19 నుండి 2021-22 వరకు ఐదు శాతం. 2022-23 సంవత్సరానికి 4.5 శాతం | -35,467 (-4.06) | -39,687 (-4.29) | -55,168 (-5.77) | -25,013 (-2.21) | -52,508 (-3.98) |
| | | ✓ | ✓ | ✗ | ✓ | ✓ |
| జీఎస్‌డీపీకి ప్రభుత్వ హామీలను మినహాయించి మొత్తం బాకీ ఉన్న బాధ్యతల నిష్పత్తి (శాతంలో) | 2018-19 నుండి 2020-21 వరకు జీఎస్‌డీపీలో 35 శాతం; 2021-22 సంవత్సరానికి జీఎస్‌డీపీలో 35.60 శాతం; 2022-23 సంవత్సరానికి జీఎస్‌డీపీలో 36.3 శాతం | 29.47 | 32.60 | 36.40 | 32.85 | 32.17 |
| | | ✓ | ✓ | ✗ | ✓ | ✓ |
| బడ్జెటేతర ఋణాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాత మొత్తం బకాయి ఉన్న అప్పులకు, జీఎస్‌డీపీకి (శాతంలో) గల నిష్పత్తి | | అందుబాటులో లేదు | 40.98 | 48.12 | 43.30 | 41.89 |

***మూలం**: ఆర్థిక పద్దులు, రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చిన సమాచారం : ఏపీఎఫ్ఆర్‌బీఎమ్ చట్టం 2021*

***గమనిక**: రాష్ట్ర వనరులపై ఎలాంటి చెల్లింపు భాధ్యత లేకుండా పరిహార నిధిలో సేకరించిన సెస్ నుండి చెల్లింపబడుతుండడం వలన, జీఎస్‌టీ పరిహారానికి బదులుగా చెల్లించాల్సిన బ్యాక్ టు బ్యాక్ ఋణంగా స్వీకరించిన ₹ 5,583.19 కోట్లు (2020-21: ₹ 2,311 కోట్లు మరియు 2021-22: ₹3,272.19 కోట్లు) మొత్తం బకాయిల నుండి మినహాయించబడింది.*

రాష్ట్ర ప్రభుత్వ మధ్యకాలిక ద్రవ్య విధాన వివరణ పత్రం (ఎమ్‌టీఎఫ్‌పీఎస్)లో నిర్దేశించబడిన లక్ష్యాలతో ప్రధాన ద్రవ్య పరామితుల పోలికను **పట్టిక 1.5** లో చూపడమైనది.

**పట్టిక 1.5: 2022-23లో ఎమ్‌టీఎఫ్‌పీఎస్ లోని అంచనాలతో వాస్తవ గణాంకాల పోలిక**

**(₹ కోట్లలో)**

| క్రమ సంఖ్య | ద్రవ్య అస్థిరతలు | ఎమ్‌టీఎఫ్‌పీఎస్ ప్రకారం ప్రతిపాదించిన అంచనా | వాస్తవాలు (2022-23) | వ్యత్యాసం (శాతంలో) |
|---|---|---|---|---|
| 1 | సొంత పన్ను రాబడులు | 84,389 | 78,026 | (-) 7.54 |
| 2 | పన్నేతర రాబడులు | 6,511 | 5,417 | (-) 16.80 |
| 3 | కేంద్ర పన్నుల వాటాలు | 38,177 | 38,177 | 0.00 |
| 4 | భారత ప్రభుత్వం నుండి పొందే సహాయక గ్రాంట్లు | 47,371 | 36,149 | (-) 23.69 |
| 5 | రెవెన్యూ రాబడులు (1+2+3+4) | 1,76,448 | 1,57,768 | (-) 10.59 |
| 6 | రెవెన్యూ వ్యయం | 2,05,556 | 2,01,255 | (-) 2.09 |
| 7 | రెవెన్యూ లోటు (-)/మిగులు (+) (5-6) | (-) 29,108 | (-) 43,487 | 49.40 |
| 8 | ద్రవ్య లోటు (-)/మిగులు (+) | (-) 47,717 | (-) 52,508 | 10.04 |
| 9 | ద్రవ్యలోటు జీఎస్‌డీపీ నిష్పత్తి (శాతం) | 3.62 | 3.98 | 9.94 |
| 10 | జీఎస్‌డీపీలో మొత్తం బకాయిల నిష్పత్తి (శాతం) | 32.35 | 32.17 | (-) 0.56 |
| 11 | ప్రస్తుత ధరలలో జీఎస్‌డీపీ వృద్ధి రేటు (శాతం) | 16.22 | 16.22 | 0.00 |

***మూలం**: 2022-23కి సంబంధించిన ఆర్థిక పద్దులు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఎమ్‌టీఎఫ్‌పీఎస్; **గమనిక**:2022-23కి సంబంధించి సవరించిన అంచనాల ఆధారంగా 2022-23 సంబంధించిన ఎమ్‌టీఎఫ్‌పీఎస్, 2023-24 బడ్జెట్ సమావేశాల్లో చట్ట సభల ముందు ప్రవేశ పెట్టడం జరిగింది;*

2022-23 సంవత్సరానికి సంబంధించి సవరించిన బడ్జెట్ అంచనాల ఆధారంగా ఎమ్‌టీఎఫ్‌పీఎస్‌ను తయారు చేశారు. అందువలన, పై పరామితుల వాస్తవ విలువలు ఎమ్‌టీఎఫ్‌పీఎస్‌లో చూపించిన అంచనాలకు దగ్గరగా ఉన్నాయి. (పన్నేయేతర ఆదాయం, భారత ప్రభుత్వం నుండి గ్రాంట్స్-ఇన్-ఎయిడ్, రెవెన్యూ లోటు మినహా). ఐతే, **పట్టిక 1.2**లో చూపిన విధంగా ద్రవ్య పరామితులకు బడ్జెట్ అంచనాలకు మధ్య భారీ వ్యత్యాసాలు ఉన్నాయి.

*రాష్ట్ర బడ్జెట్‌ల నుండి అసలు మరియు/లేదా వడ్డీని చెల్లించాల్సిన గ్యారంటీల నుండి ఉత్పన్నమయ్యే బకాయిలను కేంద్ర ప్రభుత్వానికి వెల్లడించినట్లు రాష్ట్ర ప్రభుత్వం బదులిచ్చింది. భారత ప్రభుత్వం రాజ్యాంగంలోని ఆర్టికల్ 293(3) ప్రకారం 2022-23 సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నికర ఋణ గరిష్ఠ పరిమితిని నిర్ణయించి, అటువంటి ఋణ బాధ్యతను కూడా పరిగణిస్తూ బహిరంగ మార్కెట్ ఋణాలకు సమ్మతించిందని అందువల్ల, మొత్తం ఋణ బాధ్యతల నిర్వచనంలో ఎటువంటి వైరుధ్యం లేదని బదులిచ్చింది.*

2021 డిసెంబర్‌లో సవరించిన ఏపీఎఫ్ఆర్‌బీఎమ్ చట్టం ప్రకారం, జీఎస్‌డీపీలో మొత్తం ఋణ బకాయిల నిష్పత్తి లక్ష్యాలను నిర్దేశించడంలో గ్యారెంటీల ద్వారా ఉత్పన్నమయ్యే ఋణ బాధ్యతల్ని మినహాయించినందున, రాష్ట్ర ప్రభుత్వం యొక్క సమాధానం ఆమోదయోగ్యం కాదు.

అంతేకాక, రాష్ట్ర బడ్జెట్‌ల నుండి అసలు మరియు/లేదా వడ్డీని చెల్లించాల్సిన గ్యారెంటీల నుండి ఉత్పన్నమయ్యే బకాయిలను పరిగణనలోకి తీసుకోవడం ద్వారా నికర ఋణ గరిష్ఠ పరిమితిని నిర్ణయించబడిందని రాష్ట్ర ప్రభుత్వం పైన పేర్కొన్న ప్రత్యుత్తరంలో అంగీకరించింది. ఈ నేపథ్యంలో, రాష్ట్ర జీఎస్‌డీపీకి మొత్తం ఋణ బకాయిల బాధ్యత యొక్క లక్ష్యాలను నిర్దేశించడంలో రాష్ట్ర బడ్జెట్‌ల నుండి అసలు మరియు/లేదా వడ్డీని చెల్లించాల్సిన హామీల నుండి

ఉత్పన్నమయ్యే బాధ్యతలను మినహాయించిన ఏపీఎఫ్ఆర్బీఎమ్ చట్ట సవరణ రాష్ట్ర ఋణ బకాయిల బాధ్యతలను తక్కువగా నివేదించడానికి దారితీస్తూ, రాష్ట్ర ఆర్థిక వ్యవహారాలపై శాసనసభ పర్యవేక్షణ కొరవడేందుకు దారి తీస్తుంది.

ఏపీఎఫ్ఆర్బీఎమ్ చట్టంలోని సెక్షన్ 2 (l) ప్రకారం మొత్తం బకాయిలు అంటే "రాష్ట్ర సంచిత నిధిలోని బకాయిలు, రాష్ట్ర ప్రజా పద్దు క్రింద బకాయిలు, ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రత్యేక ప్రయోజన వాహనాలు, ఇతర సమానమైన సాధనాల ద్వారా ఋణాలు, రాష్ట్ర బడ్జెట్ల నుండి అసలు మరియు/లేదా వడ్డీని అందించే హామీలతో సహా". ఈ బాధ్యతలను పరిగణనలోకి తీసుకుంటే, జీఎస్డీపీకి మొత్తం ఋణ బకాయిల బాధ్యతల నిష్పత్తి ఏపీఎఫ్ఆర్బీఎమ్ చట్టం కింద నిర్ణయించిన పరిమితి కంటే ఎక్కువగా ఉంది. ఇంకా, ఏపీఎఫ్ఆర్బీఎమ్ చట్టం సెక్షన్ 10(3) (ఆర్థిక పారదర్శకత కోసం చర్యలు) ప్రకారం, రాష్ట్ర ప్రభుత్వం బేషరతుగా, గణనీయంగా ఏదైనా ప్రత్యేక చట్టపరమైన సంస్థ అసలు మొత్తాన్ని తిరిగి చెల్లించడం లేదా వడ్డీని చెల్లించడానికి నిర్ణయించుకున్నప్పుడు, అటువంటి ఋణాలను రాష్ట్రం యొక్క ఋణాలుగా ప్రతిబింబించాలి.

అందువల్ల, ఏపీఎఫ్ఆర్బీఎమ్ చట్టంలోని సెక్షన్ 2(l) అలాగే ఎఫ్ఆర్బీఎమ్ చట్టంలోని సెక్షన్ 10(3) (ఆర్థిక పారదర్శకత కోసం చర్యలు) లో నిర్వచించిన "బాధ్యతలు" నిర్వచనానికి అనుగుణంగా, రాష్ట్ర బడ్జెట్ల నుండి అసలు మరియు/లేదా వడ్డీని చెల్లించే హామీల నుండి ఉత్పన్నమయ్యే బాధ్యతలను పరిగణనలోకి తీసుకుని ఏపీఎఫ్ఆర్బీఎమ్ చట్టం లోని జీఎస్డీపీలో ఋణ బకాయిల నిష్పత్తి లక్ష్యాలను సవరించాలని సిఫార్సు చేయడమైనది.

### *1.6.2.1 రాష్ట్ర ప్రభుత్వ ఋణ చెల్లింపు బాధ్యతలు*

సవరించబడిన ఏపీఎఫ్ఆర్బీఎమ్ చట్ట లక్ష్యాల ప్రకారం ఋణ చెల్లింపు బాధ్యతలు, జీఎస్డీపీలో వాటి నిష్పత్తి వివరాలు ***పటం 1.4***లో ఇవ్వడమైంది.

**పటం 1.4: ఋణ చెల్లింపు బాధ్యతలు మరియు ఏపీఎఫ్ఆర్ బీఎమ్ చట్టంలో లక్ష్యాలతో పోలిక**




***మూలం:*** *ఆర్థిక పద్దులు.* ***గమనిక:*** *రాష్ట్ర వనరులపై ఎలాంటి చెల్లింపు భాద్యత లేకుండా పరిహార నిధిలో సేకరించిన సెస్ నుండి చెల్లింపబడుతుండడం వలన, జీఎస్టీ పరిహారానికి బదులుగా చెల్లించాల్సిన బ్యాక్ టు బ్యాక్ ఋణంగా స్వీకరించిన ₹ 5,583.19 కోట్లు (2020-21: ₹ 2,311 కోట్లు మరియు 2021-22: ₹ 3,272.19 కోట్లు) మొత్తం బకాయిల నుండి మినహాయించబడింది.*

2018-19 సంవత్సరంలో మొత్తం ఋణ చెల్లింపు బాధ్యతలు ₹ 2,57,510 కోట్లు ఉండగా 2022-23 నాటికి ₹ 4,23,943 కోట్లకు పెరిగాయి (పెరుగుదల 64.63 శాతం).

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజా ఋణం (అంతర్గత ఋణం మరియు భారత ప్రభుత్వం నుండి ఋణాలు మరియు

అడ్వాన్సులు కలుపుకొని) 2014 జూన్ 01 నాటికి ₹ 1,66,522 కోట్లుగా ఉన్నాయి. 2014 జూన్ 02 నుండి రాష్ట్ర విభజనానంతరం, జనాభా ప్రాతిపదికన (ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల మధ్య 58.32:41.68 నిష్పత్తిలో) ఋణాన్ని విభజించగా, అవశేష ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మొత్తం ఋణంలో ₹ 97,124 కోట్ల మేర ఋణాన్ని కేటాయించారు. 2023 మార్చి నాటికి ప్రజా ఋణం ₹ 3,56,455 కోట్లకు పెరిగి 2014-15 సంవత్సరంతో పోలిస్తే 267 శాతం మేర పెరిగిందని తెలుస్తోంది.

2022-23 సంవత్సరంలో రాష్ట్ర మొత్తం ఋణ బకాయిలు-జీఎస్‌డీపీకి 32.17 శాతంగా నిర్దేశించుకున్న లక్ష్యం (36.30 శాతం) లోపే ఉన్నాయి. అయితే, రాష్ట్రం యొక్క బడ్జెటేతర ఋణాలను (₹ 1,28,048 కోట్లు) కూడా పరిగణించినపుడు, మొత్తం రాష్ట్ర ఋణాలు జీఎస్‌డీపీలో 41.89 శాతంతో లక్ష్యాన్ని మించి ఉన్నాయి.

2023 ఏప్రిల్ లో [2], రాష్ట్ర ప్రభుత్వం 2022-23 సంవత్సరాంతానికి భారత ప్రభుత్వానికి ₹ 35,114 కోట్ల బడ్జెటేతర ఋణాలను వెల్లడించింది. అయితే, రాష్ట్రం అందించిన సమాచారం ప్రకారం వాస్తవ ఓబిబికి ₹ 92,934 కోట్లు తేడా ఉన్నట్టు గమనించడమైనది.

*ప్రభుత్వ హామీలు, కార్పొరేషన్ల ఋణాలను మినహాయించి జీఎస్‌డీపీకి మొత్తం ఋణ బకాయి బాధ్యతల నిష్పత్తి 32.17 శాతంగా ఉన్నదని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. ఇది ఏపీఎఫ్ఆర్‌బీఎమ్ లక్ష్యం 36.30 శాతంలోపే ఉంది. ప్రభుత్వ హామీతో కొన్ని కార్పొరేషన్‌లు పొందిన ఋణాలను కార్పొరేషన్‌లు తమ సొంత వనరులతో అందిస్తున్నాయి. కాబట్టి, ఈ ఋణాలు రాష్ట్ర ప్రభుత్వ ఋణ బాధ్యతలుగా పరిగణించబడవు. అటువంటి కార్పొరేషన్ల బాధ్యతలు మినహాయించబడినట్లయితే, రాష్ట్ర ప్రభుత్వం మొత్తం తిరిగి చెల్లించే పీఎస్‌యూల ఋణాలతో సహా జీఎస్‌డీపీకి మొత్తం బకాయి బాధ్యతల నిష్పత్తి ఏపీఎఫ్ఆర్‌బీఎమ్ లక్ష్యం 36.30 శాతంలోపు ఉంటుందని పేర్కొంది.*

ఏపీఎఫ్ఆర్‌బీఎమ్ చట్టంలోని సెక్షన్ 2 (l) ప్రకారం మొత్తం బకాయిలు"రాష్ట్ర సంచిత నిధిలోని బకాయిలు, రాష్ట్ర ప్రజా పద్దు క్రింద బకాయిలు, ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రత్యేక ప్రయోజన వాహనాలు, ఇతర సమానమైన సాధనాల ద్వారా ఋణాలు, రాష్ట్ర బడ్జెట్‌ల నుండి అసలు /లేదా వడ్డీని అందించే హామీలతో సహా" అన్ని స్పష్టంగా నిర్వచించినందున రాష్ట్ర ప్రభుత్వ సమాధానం ఆమోదయోగ్యం కాదు. సీఎఫ్ఎమ్ఎస్ ఓచర్ల డేటా, వార్షిక ఖాతాలు, పీఎస్‌యూలు అందించిన సమాచారం, బడ్జెట్ పత్రాలు, కాలానుగుణంగా జారీ చేయబడిన ప్రభుత్వ ఉత్తర్వులు, ప్రభుత్వం ఇచ్చే హామీ పత్రాల నుండి బడ్జెటేతర ఋణాల ఖాతాలో బాధ్యతలు, 2023 మార్చి 31 నాటికి ₹1,28,048 కోట్లుగా ఉన్నాయని గమనించడమైనది. రాష్ట్ర బడ్జెటేతర ఋణాలు (ఓబిబిలు) (₹ 1,28,048 కోట్లు), పెండింగ్‌లో ఉన్న చెల్లింపుల వల్ల ఉత్పన్నమయ్యే బాధ్యతలను పరిగణనలోకి తీసుకున్న తర్వాత, రాష్ట్రం యొక్క మొత్తం బకాయిలు ₹ 5,79,621 కోట్లుగా ఉన్నాయి. ఇది జీఎస్‌డీపీలో 43.99 శాతంగా ఉండి 2023 మార్చి 31 చివరి నాటికి ఏపీఎఫ్ఆర్‌బీఎమ్ చట్టంలో నిర్దేశించిన లక్ష్యం కంటే 7.69 శాతం ఎక్కువగా ఉంది.

### 1.6.3 మిగుళ్ళ / లోటు సరళి

2018-19 నుండి 2022-23 మధ్య కాలంలో రాష్ట్ర మిగులు/లోటుల సరళి, జీఎస్‌డీపీలో వాటి నిష్పత్తి వివరాలను ***పటం 1.5, 1.6*** లలో చూపడమైనది.

[2] 2023 ఏప్రిల్ 17 తేది లేఖ సం.ఫిన్01-బియుజిటి0డిఎస్ఎమ్/2/2023-సిడిఎమ్ (సి.నెం.2035604)

**పటం 1.5: ద్రవ్య పరామితుల సరళి**




**పటం 1.6: : జీఎస్ డీపీతో పోలిస్తే ద్రవ్య పరామితులు**




***మూలం**: ఆయా సంవత్సరాల ఆర్థిక పద్దులు;*

రాష్ట్ర రెవెన్యూ లోటు గత సంవత్సరం కంటే 405.02 శాతం మేర భారీగా పెరిగి 2018-19 నుండి 2022-23 అయిదేళ్ళ కాలానికి అత్యధికంగా ఉన్నది. ఈ పెరుగుదల ప్రధానంగా నిబద్ధ వ్యయం ₹ 15,451 కోట్లు, స్థానిక సంస్థలు మరియు ఇతర సంస్థలకు ₹ 14,208 కోట్ల ఆర్థిక సహాయం మరియు ₹ 8,315 కోట్ల సబ్సిడీలు పెరగడం వల్ల జరిగింది.

అదే విధంగా, గత ఏడాదితో పోల్చితే 2022-23 సంవత్సరంలో రాష్ట్ర ద్రవ్య మరియు ప్రాథమిక లోటులు వరుసగా 109.92 శాతం మరియు 848.60 శాతం పెరిగాయి.

2022-23 సంవత్సరానికి, 1.5, 1.6 పటాల్లో చూపినట్లుగా, గత సంవత్సరంతో పోలిస్తే అన్ని లోటులు అత్యధికంగా నమోదయ్యి, రాష్ట్ర వనరులు, వ్యయాల మధ్య అంతరం పెరిగింది.

*గత సంవత్సరంతో పోల్చితే రెవెన్యూ లోటు మరియు ద్రవ్య లోటు ఎక్కువగా ఉన్నప్పటికీ, 2022-23లో ఏపీఎఫ్ఆర్‌బీఎమ్ చట్టం పరిమితుల్లోనే ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం బదులిచ్చింది.*

పేరా 1.6.5లో పేర్కొన్న విధంగా రిజర్వ్ నిధులు మరియు డిపాజిట్లపై వడ్డీని కేటాయించకపోవడం, ఎన్‌పీఎస్ రాష్ట్ర ప్రభుత్వ వాటా తక్కువగా విడుదల చేయడం, భారత ప్రభుత్వం నుండి వచ్చిన కేంద్ర వాటా, రాష్ట్ర వాటాను ఎస్ఎన్ఏకి స్వల్పంగా విడుదల చేయడం, ఏపీఆర్‌డీసీకి రోడ్డు అభివృద్ధి పన్నును తక్కువగా విడుదల చేయడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ లోటును, ద్రవ్య లోటును ₹ 3,118.38 కోట్లు, ₹ 2,405.21 కోట్లు తక్కువగా పేర్కొంది.

పైన పేర్కొన్న మొత్తాలను సంబంధిత ఖాతాలు/నిధులకు బదిలీ చేసినట్లయితే, రెవెన్యూ లోటు ఏపీఎఫ్ఆర్‌బీఎమ్ చట్టం ప్రకారం నిర్ణయించిన పరిమితి కంటే 0.24 శాతం మించి ఉండేది.

**పటం *1.5*** లో చూపిన లోటులకి సంబంధించిన ఆడిట్ పరిశీలనలను ఈ క్రింది పేరాలలో వివరించడమైంది:

### *1.6.3.1 రెవెన్యూ లోటు*

ఆర్థిక సంఘం, రాష్ట్ర ప్రభుత్వ అంచనాల ఆధారంగా, రాష్ట్ర రాబళ్ళు, వ్యయాలు, వివిధ రాష్ట్రాల ద్రవ్య సామర్థ్యాలు, ఖర్చుల అవసరాలను పరిగణనలోకి తీసుకుని పోస్ట్ డెవొల్యూషన్ (వికేంద్రీకరణానంతర) రెవెన్యూ లోటు గ్రాంటును (పీడీఆర్ డీజీ) మంజూరు చేసింది.

పద్నాల్గవ ఆర్థిక సంఘం, పోస్ట్ డెవోల్యూషన్ రెవెన్యూ లోటును నిర్ధారించి, 2015-20 మధ్య కాలానికి ₹ 22,112 కోట్ల రెవెన్యూ లోటు గ్రాంటును మంజూరు చేసింది. పదిహేనవ ఆర్థిక సంఘం అంచనా వేసిన రెవెన్యూ లోటును తొలగించడానికి 2020-21 సంవత్సరానికి ₹ 5,897 కోట్లు మరియు 2021-26 కాలానికి ₹ 30,497 కోట్ల రెవెన్యూ లోటు గ్రాంట్‌ను మంజూరు చేసింది.

2015-16 నుండి 2022-23 సంవత్సరాలకు రాష్ట్ర ప్రభుత్వం పొందిన పీడీఆర్‌డీజీ మరియు రెవెన్యూ లోటు వివరాలు **పట్టిక 1.6** లో ఇవ్వడమైనది.

**పట్టిక 1.6: 2015-23 మధ్య సంవత్సరాలకు సంబంధించిన రెవెన్యూ లోటు లక్ష్యాలు - వాస్తవ రెవెన్యూ లోటు**

**(₹ కోట్లలో)**

| సంవత్సరం | స్థూల ఆర్థిక రూపురేఖల వివరణ పత్రంలో వేసిన రెవెన్యూ లోటు అంచనాలు | పద్నాల్గవ మరియు పదిహేనవ ఆర్థిక సంఘం అంచనా వేసిన రెవెన్యూ లోటు | పద్నాల్గవ మరియు పదిహేనవ ఆర్థిక సంఘం సిఫారసుల ప్రకారం అందిన పీడీఆర్‌డీజీ | రెవెన్యూ లోటు (సంక్రమణానంతర గ్రాంట్ అందక ముందు) | రెవెన్యూ లోటు (సంక్రమణానంతర గ్రాంట్ అందిన తరువాత) |
|---|---|---|---|---|---|
| **పద్నాల్గవ ఆర్థిక సంఘం కాలం** | | | | | |
| **2015-16** | 4,140 | 6,609 | 6,609 | 13,911 | 7,302 |
| **2016-17** | 4,598 | 4,930 | 4,930 | 22,161 | 17231* |
| **2017-18** | 4,018 | 4,430 | 4,430 | 20,582 | 16,152 |
| **2018-19** | 11,654 | 3,644 | 3,644 | 17,543 | 13,899 |
| **2019-20** | 26,647 | 2,499 | 2,499 | 28,940 | 26,441 |
| **పదిహేనవ ఆర్థిక సంఘం కాలం** | | | | | |
| **2020-21** | 34,927 | 5,897 | 5,897 | 41,438 | 35,541 |
| **2021-22** | 19,546 | 17,257 | 17,257 | 25,868 | 8,611 |
| **2022-23** | 29,108 | 10,549 | 10,549 | 54,036 | 43,487 |

*__మూలం__: ఆయా సంవత్సరాల ఆర్థిక పద్దులు, పద్నాల్గవ మరియు పదిహేనవ ఆర్థిక సంఘం నివేదికలు; స్థూల ఆర్థిక రూపురేఖల వివరణ పత్రం (ఎమ్ఈఎఫ్ఎస్). 2016-17 సంవత్సరాలలో ఉదయ్ పథకాన్ని అమలు పరచడం కొరకు చేసిన ₹ 8,256 కోట్ల వ్యయంతో కలుపుకొని.*

కేంద్ర ప్రభుత్వం నుండి పీడీఆర్‌డీజీ గ్రాంట్లు పొందినప్పటికీ 2015-23 మధ్య కాలంలో రాష్ట్రం రెవెన్యూ లోటును అదుపు చేయలేకపోయిందని **పట్టిక 1.6** సూచిస్తోంది.

2021-22 సంవత్సరంలో మొత్తం రెవెన్యూ రాబడులలో (టిఆర్ఆర్)[3] 5.72 శాతం ఉన్న రెవెన్యూ లోటు, 2022-23 సంవత్సరంలో 27.56 శాతానికి పెరిగింది, 2022-23లో రాష్ట్ర ప్రభుత్వం తన బడ్జెటులో అంచనాలతో (₹17,036 కోట్లు) పోల్చినప్పుడు రెవెన్యూ లోటు అధికంగా ఉంది.

---

3 2021-22లో మొత్తం రెవెన్యూ రాబడులలో రెవెన్యూ లోటు = (₹ 8611 కోట్లు /₹ 150552 కోట్లు)*100 = 5.72 శాతం
2022-23లో మొత్తం రెవెన్యూ రాబడులలో రెవెన్యూ లోటు =(₹ 43487 కోట్లు /₹ 157768 కోట్లు)*100 = 27.56 శాతం

*రాష్ట్ర విభజన ఆర్థిక ప్రభావాన్ని పద్నాల్గవ ఆర్థిక సంఘం సరిగ్గా అంచనా వేయలేకపోయిందని రాష్ట్ర ప్రభుత్వం సమాధానం ఇచ్చింది. అదేవిధంగా, కోవిడ్-19 యొక్క ఆర్థిక ప్రభావాన్ని పదిహేనవ ఆర్థిక సంఘం ఊహించలేకపోయింది. అందువల్ల పద్నాల్గవ ఆర్థిక సంఘం, పదిహేనవ ఆర్థిక సంఘం ద్వారా లోటుల అంచనా వాస్తవానికి కంటే భిన్నంగా ఉన్నాయి. ఫలితంగా, విభజన తర్వాత రెవెన్యూ లోటు గ్రాంట్ అందినప్పటికీ, 2015 నుండి 2023 వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రెవెన్యూ లోటులో ఉంది. అయినప్పటికీ, రాష్ట్రం ఏపీఎఫ్ఆర్‌బీఎమ్ చట్టం కింద నిర్దేశించిన ద్రవ్య లోటు లక్ష్యాలకు కట్టుబడి ఉన్నదని తెలిపింది.*

ఆర్థిక సంఘం సాధారణంగా ఈ సంవత్సరాల్లో నాటికి రాష్ట్ర ప్రభుత్వం అందించిన అంచనాల ఆధారంగా పీడీఆర్‌డీజీని సిఫార్సు చేస్తుంది. నిబద్ధ వ్యయం పెరుగుదల, వైఎస్ఆర్ ఆసరా, అమ్మ ఒడి, వైఎస్ఆర్ చేయూత వంటి కొత్త సంక్షేమ పథకాలకు వ్యయం పెరగడం వల్ల గత ఐదేళ్లలో రెవెన్యూ వ్యయం సగటున 10.67 శాతం పెరిగింది. అయితే రెవెన్యూ రాబడులు సగటున 8.47 శాతం పెరుగుతున్నాయి. ఇది ఆదాయ అంతరాన్ని సృష్టిస్తోంది. ఇంకా, 2022-23 సంవత్సరానికి, రాష్ట్రం యొక్క వాస్తవ ఆదాయం (సొంత పన్ను, పన్నేతర) ఆర్థిక సంఘ అంచనాల కంటే 6.46 శాతం తక్కువగా ఉంది. అయితే రాష్ట్ర బడ్జెట్ అంచనాల కంటే 18.31 శాతం తక్కువగా ఉంది. ఇది రాష్ట్ర బడ్జెట్ అంచనాల కంటే, ఆర్థిక సంఘం అంచనాలకు దగ్గరగా ఉన్నదని సూచిస్తోంది. అందువల్ల, ఈ విషయంలో రాష్ట్రం యొక్క సమాధానం ఆమోదయోగ్యం కాదు, ప్రభుత్వ ఋణంపై భారాన్ని తగ్గించడానికి రెవెన్యూ వ్యయాన్ని నియంత్రించాలని సిఫార్సు చేయడమైంది. ఎందుకంటే, ఋణంలో ఎక్కువ భాగం రెవెన్యూ వ్యయం కోసం ఉపయోగించబడుతోంది.

### 1.6.4 ద్రవ్య లోటులోని భాగాలు –నిధులు సమకూర్చిన తీరు

ద్రవ్యలోటులోని భాగాలు, ద్రవ్యలోటుకు నిధులు సమకూర్చిన తీరును **పట్టిక 1.7** లో చూపడమైనది.

**పట్టిక 1.7: ద్రవ్య లోటులోని భాగాలు, నిధులు సమకూర్చిన తీరు**

**(₹ కోట్లలో)**

| వివరాలు | 2018-19 | 2019-20 | 2020-21 | 2021-22 | 2022-23 | | |
|---|---|---|---|---|---|---|---|
| | | | | | రాబడులు | చెల్లింపులు | నికరం |
| **ద్రవ్య లోటులోని అంశాలు (1 నుండి 4)** | **(-)35,467** | **(-)39,687** | **(-)55,168** | **(-)25,013** | **1,57,764** | **2,10,272** | **(-)52,508** |
| 1. రెవెన్యూ లోటు | (-)13,899 | (-)26,441 | (-)35,541 | (-)8,611 | 1,57,768 | 2,01,255 | (-)43,487 |
| 2. నికర మూలధన వ్యయం | (-)19,976 | (-)12,242 | (-)18,975 | (-)16,374 | 0 | 7,244 | (-)7,244 |
| 3. నికర ఋణాలు, అడ్వాన్సులు | (-)1,566 | (-)1,001 | (-)652 | (-)28 | (-)4 | 1,773 | (-)1,777 |
| 4. నికర అంతర్రాష్ట్ర సర్దుబాట్లు | (-)26 | (-)3 | 0 | 0 | 0 | 0 | 0 |
| **ద్రవ్య లోటును భర్తీ చేసిన తీరు** | | | | | | | |
| **ఎ. నికర ప్రజా ఋణాలు#** | **24,706** | **33,062** | **43,700** | **39,364** | **1,86,023** | **1,33,609** | **52,414** |
| **బి. నికర ప్రజా పద్దు** | **12,628** | **12,929** | **7,268** | **(-)12,515** | **95,046** | **94,954** | **92** |
| చిన్న మొత్తాల పొదుపు, పీఎఫ్, వగైరాలు | 2,221 | 1,015 | 6,531 | 3,714 | 5,946 | 4,659 | 1,287 |
| రిజర్వు నిధులు | 2,181 | 1,957 | 497 | 1,699 | 3,308 | 653 | 2,655 |
| డిపాజిట్లు, అడ్వాన్సులు | 10,160 | 8,970 | (-)1,235 | (-) 16,478 | 85,508 | 89,600 | (-)4,092 |
| అనామతు, ఇతరాలు | (-)69 | 1,043 | 1,484 | (-) 1,446 | 280 | 18 | 262 |
| జమలు | (-)1,865 | (-)57 | (-)9 | (-) 4 | 4 | 24 | (-)20 |
| **సి. ఆగంతుక నిధి** | **0** | **0** | **0** | **(-)1** | **1** | **0** | **(-)1** |

| వివరాలు | 2018-19 | 2019-20 | 2020-21 | 2021-22 | 2022-23 | | |
|---|---|---|---|---|---|---|---|
| | | | | | రాబడులు | చెల్లింపులు | నికరం |
| డి. నగదు నిల్వలలో పెరుగుదల (+)/ తగ్గుదల (-) | (-)1,867 | (-)6,304 | 4,200 | (-)1,835 | 12,326 | 12,325 | 1 |
| మొత్తం (ఏ నుండి డి) | 35,467 | 39,687 | 55,168 | 25,013 | - | - | 52,508 |

***మూలం:*** *సంబంధిత సంవత్సరాల ఆర్థిక పద్దులు. #ఇందులో మార్కెట్ ఋణాలు, ఎల్ఐసీ, జీఐసీ, నాబార్డ్, ఎన్సీడీసీ, ఎన్ఎస్ఎస్ఎఫ్ నుండి తీసుకున్న ఋణాలు, వేస్ & మీన్స్ అడ్వాన్సులు ఉంటాయి.*

రెవెన్యూ వ్యయాన్ని చేయడానికి ఋణాల నిధులను వినియోగించడం వలన ఏ విధమైన ఆస్తులు సృష్టించబడకుండా రాబోయే సంవత్సరాలకు ఋణ భారాన్ని సృష్టించినట్లవుతుంది. 2022-23 సంవత్సరంలో, ఋణం తీసుకున్న నిధులలో 83 శాతం రెవెన్యూ పద్దులలోని ద్రవ్య లోటుకు వినియోగించడం జరిగింది.

*అన్యాయంగా, సహేతుకంకాని, అశాస్త్రీయంగా జరిగిన రాష్ట్ర విభజన కారణంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ నిర్మాణాత్మక లోటును ఎదుర్కొందని రాష్ట్ర ప్రభుత్వం సమాధానం ఇచ్చింది. ఇతర పేరుకుపోయిన ఋణ బాధ్యతలను చెల్లించడానికి తీసుకున్న నిధులలో కొంత భాగాన్ని ఉపయోగించవలసి వస్తుంది అని రాష్ట్ర ప్రభుత్వం సమాధానం ఇచ్చింది. చారిత్రాత్మక అన్యాయాన్ని సరిదిద్దేందుకు ప్రత్యేక కేటగిరీ హోదా, పారిశ్రామిక ప్రోత్సాహకాలు తదితర విభజన సమయంలో రాష్ట్రానికి ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చడానికి భారత ప్రభుత్వంతో నిరంతరాయంగా ప్రయత్నిస్తోందని తెలిపింది. ఇంకా హామీలు అమలయ్యే వరకూ, పై పరిస్థితి కారణంగా రాష్ట్ర ప్రభుత్వం ఋణంగా తీసుకున్న నిధులలో కొంత భాగాన్ని లోటు ఫైనాన్సింగ్ కోసం, పేరుకుపోయిన ఇతర బాకీలను తీర్చడం కోసం ఉపయోగించాల్సిన ఒత్తిడి ఉందని తెలిపింది.*

2015-16 నుండి 2022-23 వరకు వికేంద్రీకరణ రెవెన్యూ లోటు గ్రాంట్ ₹ 55,815 కోట్లు మరియు 2014-15 సంవత్సరానికి రెవెన్యూ లోటు గ్రాంట్‌గా ₹3,615[4] కోట్లు పొందినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ లోటును తగ్గించలేక పోయిందన్న వాస్తవాన్ని ఇక్కడ ప్రస్తావించడం సముచితం.

వైఎస్ఆర్ ఆసరా, అమ్మ ఒడి, వైఎస్ఆర్ చేయూత మొదలైన సంక్షేమ పథకాలకు వ్యయం, నిబద్ధ వ్యయం పెరగడం వల్ల గత ఐదేళ్లలో రెవెన్యూ వ్యయం సగటున 10.67 శాతం పెరిగింది. ఇంకా, 2022-23 సంవత్సరంలో రెవెన్యూ రాబడులు, రెవెన్యూ వ్యయాల మధ్య అంతరం ఎక్కువగా ఉండడం వల్ల రెవెన్యూ లోటు గత సంవత్సరం కంటే 405 శాతం ఎక్కువగా పెరుగుదల ఉంది.

పైన పేర్కొన్న వాటికి అదనంగా, రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రాయోజిత సంక్షేమ పథకాలైన వైఎస్ఆర్ ఆసరా, అమ్మ ఒడి, వైఎస్ఆర్ చేయూత, వైఎస్ఆర్ పింఛన్ (పాక్షికంగా)ల అమలును ఏపీ రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్‌కి బదిలీ చేసింది. ఈ ఖర్చును కూడా పరిగణనలోకి తీసుకుంటే రెవెన్యూ లోటు ₹ 18,596 కోట్లు ఎక్కువగా ఉంటుంది. అందువల్ల, రాష్ట్ర ప్రభుత్వం, విభజనకు సంబంధించిన సమస్యలను మాత్రమే దీనికి ఆపాదించరాదు, దీనికి కారణం భారీ రెవెన్యూ వ్యయాన్ని, పెరిగిన నిబద్ధ వ్యయాన్ని అదుపులో ఉంచలేకపోవడం.

---

4 2016-17 సంవత్సరంలో ₹ 1,976.50 కోట్లు, 2021-22 సంవత్సరంలో ₹ 1,638.39 కోట్లు రావడం జరిగింది

### 1.6.5 తప్పుగా వర్గీకరించడం, ఇతర అంశాల కారణంగా రెవెన్యూ, ద్రవ్య లోటులపై ప్రభావం

ఎఫ్ఆర్‌బీఎమ్ చట్టం ప్రకారం, రాష్ట్ర ప్రభుత్వం లోటులు, ఋణాలపై పరిమితి, హామీలు మొదలైన ఆర్థిక సూచికల కోసం నిర్ణయించిన లక్ష్యాలకు అనుగుణంగా ఉండే విధిగా చూసుకోవాలి. రాబడి వ్యయాన్ని మూలధనం వ్యయంగా తప్పుగా వర్గీకరించడం, బడ్జెటేతర ఆర్థిక కార్యకలాపాలు వంటి వివిధ పరిస్థితులు రాష్ట్ర రెవెన్యూ, ద్రవ్య లోటులను ప్రభావితం చేస్తాయి. వాస్తవ లోటు గణనకు రెవెన్యూ వ్యయం/మూలధన వ్యయాల తప్పుడు వర్గీకరణల ప్రభావం మరియు/లేదా అలాంటి ఏదైనా తప్పుడు వర్గీకరణను చేర్చడం ద్వారా అసలు లోటులను కనుగొని, ఆయా తప్పు వర్గీకరణలను సరిదిద్దవలసి ఉంటుంది. 2022-23 సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ వ్యయాన్ని మూలధన విభాగం క్రింద తప్పుగా వర్గీకరించడం, వడ్డీ చెల్లింపులకు కేటాయింపు చేయకపోవడం, జాతీయ ఫించను విధానం (ఎన్‌పీఎస్)కు తక్కువ జమ మరియు సెస్సును తక్కువగా బదిలీ చేయడం కారణంగా రెవెన్యూ లోటు ₹ 3,118.38 కోట్ల మేర, ద్రవ్య లోటు ₹ 2,405.21 కోట్ల మేర **పట్టిక 1.8** ప్రకారం తక్కువగా చూపడం జరిగింది.

**పట్టిక 1.8: తక్కువగా చూపిన రెవెన్యూ లోటు, మరియు ద్రవ్య లోటు**

(₹ కోట్లలో)

| వివరాలు | రెవెన్యూ లోటుపై ప్రభావం (తగ్గించి చూపినవి (+)/ పెంచి చూపినవి (-) | ద్రవ్య లోటుపై ప్రభావం (తగ్గించి చూపినవి (+)/ పెంచి చూపినవి (-) |
|---|---|---|
| రెవెన్యూ వ్యయాన్ని మూలధన వ్యయంగా వర్గీకరించడం | (+) 713.14 | --- |
| రిజర్వ్ నిధులు మరియు డిపాజిట్ల క్రింద వడ్డీని కేటాయించకపోవడం | (+) 151.51 | (+) 151.51 |
| ఎన్‌పీఎస్ పట్ల ప్రభుత్వం యొక్క స్వల్ప సహకారం | (+) 539.94 | (+) 539.94 |
| ఏపీ రహదారి అభివృద్ధి సంస్థ (ఏపీఆర్‌డీసీ)కి రహదారి అభివృద్ధి సెస్ తక్కువగా విడుదలచేయడం | (+) 27.59 | (+) 27.59 |
| కేంద్ర ప్రాయోజిత పథకాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం అందుకున్న కేంద్ర వాటా మరియు సరిపడ రాష్ట్ర వాటా ఏకీకృత నోడల్ ఖాతాలకు సంక్షిప్త విడుదల | (+)1,686.17 | (+)1,686.17 |
| **మొత్తం** | **(+) 3,118.35** | **(+) 2,405.21** |

*మూలం: ఆర్థిక పద్దులు 2022-23 మరియు పీఏజీ(ఏ&ఈ)కార్యాలయం యొక్క వీఎల్‌సీ సమాచారం.*

పైన పేర్కొన్న వాస్తవ స్థితి కంటే తక్కువగా చూపిన వాటిని పరిగణనలోకి తీసుకున్న తర్వాత, రెవెన్యూ లోటు, ద్రవ్య లోటులు వరుసగా ₹ 46,605.84 కోట్లు (₹ 43,487.49 కోట్లు + ₹ 3,118.35 కోట్లు), మరియు ₹54,913.55 కోట్లు (₹ 52,508.34 కోట్లు + ₹ 2,405.21 కోట్లు)గా ఉన్నాయి. జీఎస్‌డీపీలో రెవెన్యూ లోటు, ద్రవ్య లోటులు కూడా వరుసగా 3.30 శాతం నుండి 3.54 శాతానికి , 3.98 శాతం నుండి 4.17 శాతానికి పెరగడమైనది.

## 1.7 తనిఖీ అనంతరం మొత్తం బకాయి ఉన్న ఋణాలు/అప్పులు

ఏపీఎఫ్ఆర్‌బీఎమ్ చట్టం, 2012 లోని సెక్షన్ 2 (l) ప్రకారం, 'మొత్తం చెల్లింపులు' అంటే రాష్ట సంచిత నిధి, రాష్ట్ర ప్రజా పద్దు క్రింద బాధ్యతలు, ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రత్యేక ప్రయోజన వాహనాల ద్వారా ఋణాలు, రాష్ట్ర వ్యయాల నుండి అసలు /లేదా వడ్డీని చెల్లించే హామీలతో సహా ఇతర సమానమైన సాధనాలు కూడా ఉంటాయి.

రాష్ట్ర ప్రభుత్వం ఎఫ్ఆర్‌బీఎమ్ చట్టాన్ని 2021 డిసెంబర్‌లో సవరించింది. 2023 మార్చి 31తో ముగిసిన సంవత్సరానికి

చెల్లించాల్సిన మొత్తం ఋణ చెల్లింపు బాధ్యతల లక్ష్యాన్ని జీఎస్‌డీపీలో 36.30 శాతానికి పరిమితం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించింది. అయితే, ఈ లక్ష్యాన్ని నిర్దేశించే సమయంలో ఎఫ్ఆర్‌బీఎమ్‌లో బాకీ ఉన్న మొత్తం బాధ్యతలు-../జీఎస్‌డీపీ నిష్పత్తి నుండి ఇచ్చిన హామీల ఋణ చెల్లింపు బాధ్యతలను మినహాయించడం జరిగింది.

వివిధ భాగాల యొక్క మొత్తం బకాయి ఉన్న ఋణం/అప్పులు **పట్టిక 1.9** లో వివరించడమైనది.

**పట్టిక 1.9: 2023 మార్చి 31 నాటికి మొత్తం బకాయి ఉన్న ఋణం/అప్పులు భాగాలు**

| ఆర్థిక ఖాతాల ప్రకారం ఋణాలు మరియు ఇతర బాధ్యతలు | మొత్తం (₹ కోట్లలో) |
|---|---|
| **అంతర్గత ఋణం (ఎ)** | **3,37,530** |
| వడ్డీతో కూడిన మార్కెట్ ఋణాలు | 3,11,235 |
| పరిహారం, ఇతర బాండ్లు | 9,756 |
| ఇతర సంస్థల నుండి ఋణాలు | 8,727 |
| కేంద్ర ప్రభుత్వపు జాతీయ చిన్న మొత్తాల పొదుపు నిధికి జారీ చేసిన ప్రత్యేక సెక్యూరిటీలు | 7,812 |
| **కేంద్ర ప్రభుత్వం నుండి ఋణాలు, అడ్వాన్సులు (బి)** | **18,925** |
| ప్రణాళికేతర ఋణాలు | 13 |
| రాష్ట్ర ప్రణాళికా పథకాల కోసం ఋణాలు | 1,646 |
| ఇతరాలు | 17,266[5] |
| **ప్రజా పద్దులపై ఋణ బాధ్యతలు (సి)** | **67,488** |
| చిన్న పొదుపులు, భవిష్య నిధి మొదలైనవి | 28,277 |
| డిపాజిట్లు | 32,764 |
| రిజర్వు నిధులు | 6,447 |
| **బడ్జెటేతర ఋణాలు (డి)** | **1,28,048** |
| **రాష్ట్ర ప్రభుత్వం మొత్తం తిరిగి చెల్లించే సొంత ఆదాయం లేని పీఎస్‌యూల ఋణాలు** | **63,718** |
| **రాష్ట్ర ప్రభుత్వం ద్వారా తిరిగి చెల్లించే సొంత ఆదాయం కలిగి ఉన్న పీఎస్‌యూల ఋణాలు** | 64,330 |
| **మొత్తం (ఏ+బీ+సీ+డీ)** | **5,51,991** |

2023 మార్చి చివరి నాటికి రాష్ట్ర ప్రభుత్వం యొక్క బడ్జెటేతర ఋణాలు ₹ 1,28,048 కోట్లు (జీఎస్‌డీపీలో 9.72 శాతం).

ఏపీఎఫ్ఆర్‌బీఎమ్ నియమాలు, 2006 లోని నియమం 6 (i) ప్రకారం ముఖ్యమైన పనులు, ఒప్పందాలకు సంబంధించిన బకాయిలు, భూ సేకరణ ఛార్జీలకు సంబంధించిన నిబద్ధ చెల్లింపు బాధ్యతలు, రాష్ట్ర ప్రభుత్వం పనులు, సరఫరాలు మొదలైన వాటిపై చెల్లించని బిల్లులకు సంబంధించి బకాయి పడ్డ క్లెయిములు స్థూల ఆర్థికాంశాల నిర్మాణంలోని ఫారమ్ డీ-9 ద్వారా బడ్జెట్‌లో బహిర్గతం చేయాలి. 2022-23 సంవత్సరానికి డిస్కమ్‌లకు (విద్యుత్, సబ్సిడీ బకాయిలు), నీటిపారుదల ప్రాజెక్టులు, నీటి సరఫరా పథకాలకు పెండింగ్‌లో ఉన్న చెల్లింపులు ₹ 27,630 కోట్ల నిబద్ధ చెల్లింపులకు సంబంధించిన వివరాలను రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించలేదని ఆడిట్ గమనించడమైనది. (*ఈ నివేదికలోని **4.3** పేరా చూడండి*).

---

[5] రాష్ట్ర వనరులపై ఎలాంటి తిరిగి చెల్లించాల్సిన బాధ్యత లేకుండా పరిహార నిధిలో సేకరించిన సెస్ నుండి సేవలందించాల్సిన జీఎస్‌టీ పరిహారం కొరతకు బదులుగా బ్యాక్-టు-బ్యాక్ లోన్ కోసం స్వీకరించిన ₹ 5,583.19 కోట్ల మొత్తాన్ని మినహాయించింది.

2022-23 సంవత్సరంలో రాష్ట్రం మొత్తం ఋణ బాకాయిలు 32.17 శాతం ఉండి, ఏపీఎఫ్ఆర్‌బీఎమ్ నిర్దేశించిన లక్ష్యం 36.30 శాతం లోపలే ఉన్నాయి. రాష్ట్ర బడ్జేటేతర ఋణాలను (ఓబిబిలు) (₹ 1,28,048 కోట్లు), బకాయిల చెల్లింపు బాధ్యతలను కూడా పరిగణనలోకి తీసుకుంటే, రాష్ట్ర మొత్తం బకాయి ఋణ బాధ్యతలు ₹ 5,79,621 కోట్లుగా ఉండి, జీఎస్‌డిపిలో 43.99 శాతంగానూ, ఏపీఎఫ్ఆర్‌బీఎమ్ నిర్దేశించిన లక్ష్యం కన్నా 7.69 శాతం ఎక్కువగా ఉన్నది.

## 1.8 సారాంశం

*2022-23 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అత్యధికంగా 16.22 శాతం జీఎస్‌డీపీ వృద్ధి రేటును నమోదు చేసింది.*

*2021-22 నుండి 2025-26 సంవత్సరాలకుగాను ద్రవ్య పరామితుల లక్ష్యాలను/పరిమితులను నిర్దేశిస్తూ జీఎస్‌డీపీలో మొత్తం బకాయిల లక్ష్యాలను/పరిమితులను లెక్కించడంలో ప్రభుత్వ హామీలు మినహాయించబడినవి. ఇందువల్ల, రాష్ట్ర ప్రభుత్వ అసలు ఋణ బాధ్యతలను తక్కువగా చూపడం జరిగినది .*

*2018-23 మొత్తం ఐదేళ్ళ కాలావధికిగాను రాష్ట్ర ఆర్థిక పరామితులకు సంబంధించిన రెవెన్యూ, ద్రవ్య , ప్రాథమిక లోటులు ఋణాత్మకంగానే ఉన్నాయి.*

*రెవెన్యూ ఖర్చులను మూలధన ఖర్చులుగా చూపడం, ప్రభుత్వ పద్దులలో ఇతర ఋణాలను లెక్కించకపోవడం వంటి సందర్భాలు ఉన్నాయి. ఫలితంగా, ఈ నివేదికలోనే కాకుండా రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై గత కొన్ని సంవత్సరాలకు సంబంధించి సీఏజీ రాష్ట్ర ఆర్థిక ఆడిట్ నివేదికలలో పేర్కొన్న విధంగా, ఈ లోటులు మరింత పెరిగి ఉండేవి.*

*మొత్తం బకాయిలు సవరించిన ఏపీఎఫ్ఆర్‌బీఎమ్ చట్టంలో నిర్దేశించిన లక్ష్యాలకు లోబడి ఉన్నప్పటికీ, బడ్జేటేతర ఋణాలను, పెండింగ్‌లో ఉన్న చెల్లింపులను పరిగణలోకి తీసుకున్నట్లైతే, మొత్తం బకాయిలు లక్ష్యాలకంటే అధికంగా ఉన్నాయి.*

*రాష్ట్ర ప్రభుత్వపు అప్పులు ప్రతి సంవత్సరం పెరుగుతూనే ఉన్నాయి. 2022-23 సంవత్సరంలో తీసుకున్న ఋణాల్లో ఎక్కువ భాగం రెవెన్యూ ఖాతాను భర్తీ చేసేందుకు వినియోగించడం మూలాన, రాష్ట్రంలో ఆస్తుల కల్పనపై ప్రభావాన్ని చూపడం జరిగింది.*

## 2.1 పరిచయం

ఈ అధ్యాయం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆర్థిక పద్దుల ఆధారంగా రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై విస్తృత దృక్పథాన్ని అందిస్తుంది. గత సంవత్సరంతో పోలిస్తే కీలకమైన ఆర్థిక సూచికల్లో వచ్చిన నిశితమైన మార్పులు, 2018-19 నుండి 2022-23 వరకు గత అయిదేళ్లలోని స్థూలమైన సరళి, అప్పులను చెల్లించే విషయంలో రాష్ట్రానికి గల సామర్థ్యం, కీలకమైన ప్రజా పద్దుల లావాదేవీలను విశ్లేషించడం జరిగింది.

## 2.2 2021-22తో పోలిస్తే 2022-23 సంవత్సరంలో కీలకమైన ఆర్థిక సూచికలలో వచ్చిన ముఖ్యమైన మార్పులు

ఈ విభాగం అంతకుముందు సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరంలో రాష్ట్రానికి సంబంధించిన కీలకమైన ఆర్థిక సూచికలలో వచ్చిన ప్రధానమైన మార్పులపై స్థూల దృక్కోణాన్ని అందిస్తుంది. ఈ సూచికలలో ప్రతి ఒక్కటి తదుపరి పేరాల్లో విశ్లేషించబడతాయి.

**పట్టిక 2.1: 2021-22 తో పోలిస్తే 2022-23 లో కీలకమైన ఆర్థిక మార్పులు**

| | |
|---|---|
| **రెవెన్యూ రాబడులు** | రాష్ట్ర రెవెన్యూ రాబడి 4.79 శాతం పెరిగింది<br>రాష్ట్ర సొంత పన్నుల రాబడి 9.93 శాతం పెరిగింది<br>సొంత పన్నేతర రాబడి 7.96 శాతం పెరిగింది<br>కేంద్ర పన్నుల్లో, సుంకాలలో రాష్ట్ర వాటా 7.89 శాతం పెరిగింది<br>భారత ప్రభుత్వం నుండి పొందే సహాయక గ్రాంట్లు 7.71 తగ్గాయి |
| **రెవెన్యూ వ్యయం** | రెవెన్యూ వ్యయం 26.45 శాతం పెరిగింది<br>సాధారణ సేవలపై రెవెన్యూ వ్యయం 13.68 శాతం పెరిగింది<br>సామాజిక సేవలపై రెవెన్యూ వ్యయం 28.02 శాతం పెరిగింది<br>ఆర్థిక సేవలపై మూలధన వ్యయం 44.45 శాతం పెరిగింది |
| **మూలధన రాబడులు** | ఋణ మూలధన వసూళ్లు 16.55 శాతం పెరిగాయి<br>ఋణేతర మూలధన వసూళ్లు 100.19 శాతం తగ్గాయి |
| **మూలధన వ్యయం** | మూలధన వ్యయం 55.75 శాతం తగ్గింది<br>సాధారణ సేవలపై మూలధన వ్యయం 95.51 శాతం తగ్గింది<br>సామాజిక సేవలపై మూలధన వ్యయం 92.97 శాతం తగ్గింది<br>ఆర్థిక సేవలపై మూలధన వ్యయం 16.35 శాతం తగ్గింది |
| **ఋణాలు మరియు అడ్వాన్సులు** | ఇచ్చిన ఋణాలు, అడ్వాన్సులు 17.09 శాతం తగ్గాయి<br>ఇచ్చిన ఋణాలు, అడ్వాన్సుల రికవరీ 100.19 శాతం తగ్గింది |
| **ప్రజా ఋణం** | సేకరించిన ప్రజా ఋణాల ద్వారా రాబడులు 16.55 శాతం పెరిగాయి<br>తిరిగి చెల్లించిన ప్రజా ఋణాల వసూలు 11.11 శాతం పెరిగింది |
| **పబ్లిక్ ఖాతా** | పబ్లిక్ ఖాతా జమలు 67.70 శాతం పెరిగాయి<br>పబ్లిక్ ఖాతా నుండి చెల్లింపులు 60.98 శాతం పెరిగాయి |
| **నగదు నిల్వ** | గత సంవత్సరంతో పోల్చగా 2022-23 లో నగదు నిల్వ ₹ 0.62 కోట్లు (0.01 శాతం) తగ్గింది |

***మూలం:*** *2022-23 మరియు 2021-22 ఆర్థిక పద్దులు*

## 2.3 వనరులు లభ్యత, వినియోగం

2022-23 సంవత్సరంలోని రాష్ట్ర ఆదాయ వనరులు, వాటి వినియోగానికి సంబంధించిన గణాంకాలను 2021-22 తో పోలుస్తూ **పట్టిక 2.2** లో చూపడమైనది.

**పట్టిక 2.2: 2021-22, 2022-23 సంవత్సరాలలో ఆదాయ వనరులు, వాటి వినియోగం**

(₹ కోట్లలో)

| | వివరాలు | 2021-22 | 2022-23 | పెరుగుదల (+)/తగ్గుదల (-) (శాతంలో) |
|---|---|---|---|---|
| వనరులు | భారతీయ రిజర్వు బ్యాంకులో ప్రారంభ నగదు నిల్వ | 10,491 | 12,326 | 17.49 |
| | రెవెన్యూ రాబడులు | 1,50,552 | 1,57,768 | 4.79 |
| | మూలధన రాబడులు | (-) 1 | 0 | 100.00 |
| | ఇచ్చిన ఋణాలు, అడ్వాన్సుల తిరిగి వసూలు | 2,110 | (-)4 | (-) 100.19 |
| | ప్రజాఋణం రాక (నికరం) | 39,364 | 52,414 | 33.15 |
| | ప్రజాపద్దు రాక (నికరం) | (-) 12,515 | 92 | 100.74 |
| | ఆగంతుక నిధి | 0 | 1 | అందుబాటులో లేదు |
| | **మొత్తం** | **1,90,001** | **2,22,597** | **17.16** |
| వినియోగం | రెవెన్యూ ఖర్చులు | 1,59,163 | 2,01,255 | 26.45 |
| | మూలధన వ్యయం | 16,373 | 7,244 | (-) 55.76 |
| | ఇచ్చిన ఋణాలు, అడ్వాన్సులు | 2,138 | 1,773 | (-) 17.12 |
| | రాష్ట్రాల మధ్య సర్దుబాటు | 0 | 0 | అందుబాటులో లేదు |
| | ఆగంతుక నిధి | 1 | 0 | (-) 100.00 |
| | భారతీయ రిజర్వు బ్యాంకులో ముగింపు నగదు నిల్వ | 12,326 | 12,325 | 0.00 |
| | **మొత్తం** | **1,90,001** | **2,22,597** | **17.16** |

***మూలం:*** *2022-23 ఆర్థిక పద్దులు*

రాష్ట్ర నిధుల వనరులు, వాటి వినియోగానికి సంబంధించిన అంశాలను ***పటం 2.1*** మరియు ***2.2*** లో శాతంలో చూపించడమైనది.

**పటం 2.1: ఆదాయ వనరులకు మూలం**




**పటం 2.2: ఆదాయ వనరుల వినియోగం**




***మూలం:*** *2022-23 సంవత్సరపు ఆర్థిక పద్దులు;* ***గమనిక:*** *ఋణాలు , అడ్వాన్సులు రికవరీల ప్రతికూల గణాంకాల కారణంగా పై పటంలో చేర్చబడలేదు*

## 2.4 రాష్ట్ర ఆదాయ వనరులు

2022-23 సంవత్సరంలో రాష్ట్రానికి సంబంధించిన వనరుల కూర్పును ***పటం 2.3***లో చూపడమైంది.

**పటం 2.3: 2022-23 సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వ రాబడుల కూర్పు**




***మూలం:*** *ఆర్థిక పద్దులు 2022-23; *ఎమ్ హెచ్ 6801 క్రింద ఏ పి ట్రాన్స్కో ద్వారా జరిగిన అదనపు చెల్లింపుల వల్ల ఏర్పడిన ఋణాత్మక నిల్వను సరిదిద్దడానికి ఎమ్ హెచ్ 0075 కి ₹ 35.82 కోట్ల మేరకు సర్దుబాటు చేయడం వలన ఋణాత్మక సంఖ్య నమోదైంది*

2022-23 లో రాష్ట్ర ప్రభుత్వానికి సమకూరిన ఆదాయ వనరులలో రెవెన్యూ రాబడులు, మూలధన రాబడులు, నికర పబ్లిక్ ఖాతా రాబడులు వరుసగా 45.88 శాతం, 54.09 శాతం మరియు 0.03 శాతంగా ఉన్నాయి.

గత సంవత్సరంతో పోలిస్తే రాష్ట్ర వనరుల యొక్క ప్రతి భాగం పెరుగుదల వివరాలు దిగువ **పట్టిక 2.3** లో ఇవ్వడమైనది.

**పట్టిక 2.3: గత సంవత్సరంతో పోలిస్తే రాష్ట్ర ఆదాయ వనరులు**

| క్రమ సంఖ్య | రాష్ట్ర వనరుల లోని భాగాలు | 2021-22 | 2022-23 | గత సంవత్సరంతో పోలిస్తే పెరుగుదల(+)/తగ్గుదల (-) (శాతంలో) |
|---|---|---|---|---|
| | | (₹ కోట్లలో) | | |
| 1 | **రెవెన్యూ రాబడి** | **1,50,552** | **1,57,768** | **4.79** |
| (ఎ) | సొంత పన్నుల రాబడి | 70,979 | 78,026 | 9.93 |
| i | రాష్ట్ర వస్తు సేవల పన్ను (ఎస్‌జీఎస్‌టీ) | 23,809 | 27,981 | 17.52 |
| ii | అమ్మకాలు, వర్తకం మొదలైన వాటిపై పన్నులు | 20,808 | 18,004 | (-)13.48 |

| క్రమ సంఖ్య | రాష్ట్ర వనరుల లోని భాగాలు | 2021-22 | 2022-23 | గత సంవత్సరంతో పోలిస్తే పెరుగుదల(+)/తగ్గుదల (-) (శాతంలో) |
|---|---|---|---|---|
| | | (₹ కోట్లలో) | | |
| iii | రాష్ట్ర ఆబ్కారీ | 14,703 | 14,798 | 0.65 |
| iv | స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషను రుసుములు | 7,635 | 8,022 | 5.07 |
| v | వాహనాలపై పన్నులు | 3,433 | 4,320 | 25.84 |
| vi | భూమి శిస్తు | 50 | 110 | 120 |
| vii | ఇతర పన్నులు | 541 | 4791 | 785.58 |
| (బి) | పన్నేతర రాబడి | 5,017 | 5,417 | 7.97 |
| (సి) | కేంద్ర పన్నులలో రాష్ట్ర వాటా | 35,386 | 38,177 | 7.89 |
| (డి) | భారత ప్రభుత్వం నుండి సహాయక గ్రాంట్లు | 39,170 | 36,149 | (-)7.71 |
| 2 | మూలధన రాబడులు | **1,61,720** | **1,86,020** | **15.03** |
| (ఎ) | ఋణ రాబడులు | 1,59,610 | 1,86,024 | 16.55 |
| i | అంతర్గత ఋణం | 48,388 | 59,574 | 23.12 |
| ii | వేస్ అండ్ మీన్స్ అడ్వాన్సులు | 1,06,326 | 1,18,039 | 11.02 |
| iii | భారత ప్రభుత్వం నుండి తీసుకున్న ఋణాలు, అడ్వాన్సులు | 4,896 | 8,411 | 71.79 |
| (బి) | ఋణేతర మూలధన రాబడులు | **2,110** | **(-)4** | (-)100.19 |
| i | ఋణాలు, అడ్వాన్సుల వసూలు | 2,110 | (-)4 | (-)100.19 |
| 3 | **ప్రజా పద్దు ఋణాలు (నికరము)** | **(-)12,515** | **92** | **100.74** |
| (ఎ) | చిన్న పొదుపులు, పీఎఫ్ మొదలైనవి | 3,714 | 1,287 | (-)65.35 |
| (బి) | రిజర్వు నిధులు | 1,699 | 2,655 | 56.27 |
| (సి) | డిపాజిట్లు/అడ్వాన్సులు | (-)16,478 | (-)4,092 | 75.17 |
| (డి) | అనామతు, ఇతరాలు | (-)1,446 | 262 | (-)118.12 |
| (ఈ) | రెమిటెన్సులు | (-)4 | (-)20 | (-)400.00 |
| | **మొత్తం వనరులు** | **2,99,757** | **3,43,880** | **14.72** |

రెవెన్యూ రాబడుల పోకడల, పెరుగుదల తదుపరి పేరాల్లో చర్చించడం జరిగింది.

## 2.4.1 రెవెన్యూ రాబడులు

### *2.4.1.1 రెవెన్యూ రాబడి సరళి, పెరుగుదల*

2018-19 నుండి 2022-23 మధ్య కాలంలో రెవెన్యూ రాబడి సరళి, పెరుగుదల, జీఎస్‌డీపీతో పోలిస్తే రెవెన్యూ మార్పును సూచించే చలన గుణాలను **పట్టిక 2.4**లో చూపడం జరిగింది. ఇంకా, రెవెన్యూ రాబడుల కూర్పు, రాష్ట్ర జీఎస్‌డీపీలో పోలిస్తే రెవెన్యూ రాబడుల సరళి ***పటాలు 2.4*** మరియు ***2.5***లో వరుసగా చూపడమైనది.

**పట్టిక 2.4: రెవెన్యూ రాబడి సరళి**

| కొలమానాలు | 2018-19 | 2019-20 | 2020-21 | 2021-22 | 2022-23 |
|---|---|---|---|---|---|
| **రెవెన్యూ రాబడులు (ఆర్‌ఆర్) (₹ కోట్లలో)** | 1,14,671 | 1,11,034 | 1,17,136 | 1,50,552 | 1,57,768 |
| **రెవెన్యూ రాబడుల వృద్ధి రేటు (*శాతం*)** | 9.15 | -3.17 | 5.50 | 28.53 | 4.79 |
| **సొంత పన్నుల రాబడి (₹ కోట్లలో)** | 58,031 | 57,601 | 57,409 | 70,979 | 78,026 |
| **పన్నేతర రాబడి** | 4,396 | 3,315 | 3,395 | 5,017 | 5,417 |

| కొలమానాలు | 2018-19 | 2019-20 | 2020-21 | 2021-22 | 2022-23 |
|---|---|---|---|---|---|
| సొంత రాబడి వృద్ధి రేటు (సొంత పన్నులు, పన్నేతర రాబడి) (*శాతం*) | 17.12 | -2.42 | -0.18 | 24.99 | 9.80 |
| భారత ప్రభుత్వం నుండి సహాయక గ్రాంట్లు | 19,457 | 21,876 | 31,872 | 39,170 | 36,149 |
| రాష్ట్ర స్థూల జాతీయోత్పత్తి (₹ కోట్లలో) (2011-12 ధరల ప్రకారం) | 8,73,721 | 9,25,839 | 9,56,788 | 11,33,837 | 13,17,728 |
| జీఎస్‌డీపీ వృద్ధి రేటు (*శాతం*) | 11.14 | 5.97 | 3.34 | 18.50 | 16.22 |
| ఆర్ఆర్/జీఎస్‌డీపీ (*శాతం*) | 13.12 | 11.99 | 12.24 | 13.28 | 11.97 |
| చలన గుణ నిష్పత్తులు[6] | | | | | |
| జీఎస్‌డీపీతో పోలిస్తే రెవెన్యూ చలన గుణం | 0.82 | ---* | 1.65 | 1.54 | 0.30 |
| జీఎస్‌డీపీతో పోలిస్తే అంచనా వేయబడిన రెవెన్యూ రాబడి చలన గుణం | 2.15 | 2.50 | -2.80 | 0.51 | 0.49 |
| జీఎస్‌డీపీతో పోలిస్తే రాష్ట్రం సొంత రెవెన్యూ రాబడి చలన గుణం | 1.55 | ---* | ---* | 1.28 | 0.61 |
| జీఎస్‌డీపీతో పోలిస్తే సహాయక గ్రాంట్ల చలనగుణం | 1.97 | 2.53 | -1.89 | 1.12 | -0.42 |

***మూలం:*** *ఆయా సంవత్సరాల ఆర్థిక పద్దులు* * రెవెన్యూ రాబడులు మరియు స్వంత రాబడిల ప్రతికూల వృద్ధి రేటు కారణంగా తేలిక నిష్పత్తి లెక్కించలేదు

**పటం 2.4: జీఎస్‌డీపీలో రెవెన్యూ రాబడుల శాతం యొక్క సరళి**




***మూలం:*** *ఆయా సంవత్సరాల ఆర్థిక పద్దులు*

2022-23 సంవత్సరంలో రాష్ట్ర రెవెన్యూ రాబడులు మునుపటి సంవత్సరం కంటే ₹ 7,216 కోట్లు (4.79 శాతం) ఎక్కువ పెరుగుదల నమోదు చేసి జీఎస్‌డీపీ (₹ 13,17,728 కోట్లు) లో 11.97 శాతంగా ఉన్నాయి. 2019-20 లో స్వల్పంగా తగ్గింది, ఇది మినహాయించి 2018-19 నుండి 2022-23 మధ్య కాలంలో రెవెన్యూ రాబడులు స్థిరమైన పెరుగుదలని నమోదు చేయడం జరిగింది. అయితే, జీఎస్‌డీపీతో పోలిస్తే రాష్ట్ర రెవెన్యూ రాబడులు 2018-19, 2020-21 మరియు 2021-22 సంవత్సరాలలో పెరుగుదల సరళిని మరియు 2019-20 మరియు 2022-23 సంవత్సరాలలో తగ్గుదలను నమోదు నమోదు చేయడం జరిగింది.

[6] మూలాధార ద్రవ్య పరామితిలోని నిర్దిష్ట మార్పునకు సంబంధించి ఏదైనా ద్రవ్య పరామితికి చెందిన స్థితిస్థాపకత లేదా ప్రతిస్పందన స్థాయిని చలన గుణ నిష్పత్తులు సూచిస్తాయి. ఉదాహరణకు, జీఎస్‌డీపీతో రెవెన్యూ ప్రభావ నిష్పత్తి 1.85 వద్ద జీఎస్‌డీపీ ఒక శాతం పెరిగితే రెవెన్యూ రాబడులు 1.85 శాతం పెరుగుతాయని సూచిస్తుంది

పటం 2.5: 2018-23 కాలంలో రెవెన్యూ రాబడుల సరళి




*మూలం: ఆయా సంవత్సరాల ఆర్థిక పద్దులు*

**రాష్ట్ర రెవెన్యూ రాబడులకు సంబంధించి సాధారణ సరళి ఈ క్రింది విధంగా ఉంది:**

1. 2018-19 నుండి 2022-23 మధ్య కాలంలో, రాష్ట్ర రెవెన్యూ రాబడులు ₹ 43,097 కోట్లు (37.58 శాతం) పెరిగి, 2018-19 లో ₹ 1,14,671 కోట్ల నుండి 2022-23 లో ₹ 1,57,768 కోట్లకు పెరిగాయి. పన్ను రాబదులు, భారత ప్రభుత్వం నుండి సహాయక గ్రాంట్లు పెరగడం వలన రెవెన్యూ రాబడులు పెరిగాయి.

2. రాష్ట్ర ప్రభుత్వ సొంత పన్ను రాబడులు (ఓటీఆర్) 2018-19 నుండి 2022-23 మధ్య కాలంలో 49 శాతం పెరిగి రెవెన్యూ రాబడుల వృద్ధికి దోహదపడింది. అయితే, రెవెన్యూ రాబడులలో ఓటీఆర్ వాటా 2018-19 లో ఉన్న 51 శాతం నుండి 2022-23 లో 49 శాతానికి క్షీణించింది.

3. 2018-19 నుండి 2021-22 మధ్య కాలంలో భారత ప్రభుత్వం నుండి సహాయక గ్రాంట్లు పెరిగాయి. అయితే, గత సంవత్సరంతో పోలిస్తే 2022-23 సంవత్సరంలో భారత ప్రభుత్వం నుండి సహాయక గ్రాంట్లు ₹ 3,021 కోట్లు (7.71 శాతం) తగ్గాయి.

4. 2020-21 సంవత్సరంలో రెవెన్యూ రాబడులలో అత్యధిక చలనగుణం నమోదైంది.

5. 2022-23 సంవత్సరానికి అంచనా వేసిన ఓటిఆర్ కి సంబంధించి అత్యధిక చలనగుణం ఉంది. అయితే రెవెన్యూ రాబడుల చలనగుణం, అంచనా వేసిన రెవెన్యూ రాబడుల చలన గుణం కంటే తక్కువగా ఉంది.

6. గత సంవత్సరం కంటే ప్రస్తుత సంవత్సరం 2022-23లో సహాయక గ్రాంట్లలో తగ్గుదల ప్రధానంగా వికేంద్రీకరణ అనంతర రెవెన్యూ లోటు గ్రాంటులో తగ్గుదల కారణంగా ఉంది.

7. సొంత పన్ను రాబడితో పోలిస్తే సహాయక గ్రాంట్ల పెరుగుదల ధోరణి, వాటిపై మరింత ఆధారపడటాన్ని సూచిస్తుంది, తగ్గుతున్న ధోరణి భారత ప్రభుత్వ మద్దతుపై తక్కువ ఆధారపడటాన్ని సూచిస్తుంది. నిరంతరమైన ఆర్థిక స్థిరత్వం, అభివృద్ధికి వివిధ ఆదాయ వనరులను సమీకరించడం, మరియు స్థానిక పన్ను మూలాలను బలోపేతం చేయడం చాలా అవసరం.

గత సంవత్సరంతో పోలిస్తే , 2022-23 సంవత్సరంలో వివిధ రెవెన్యూ పద్దులలోని ముఖ్యమైన హెచ్చు తగ్గులను **పట్టిక 2.5** లో చూపించడమైనది.

**పట్టిక 2.5: 2021-22 పోలిస్తే 2022-23 సంవత్సరంలో రెవెన్యూ రాబడులు**

| ప్రధాన పద్దు | 2021-22 | 2022-23 | పెరుగుదల (+)/ తగ్గుదల (-) (శాతంలో) |
|---|---|---|---|
| | (₹ కోట్లలో) | | |
| **0043** - విద్యుత్తుపై పన్నులు, సుంకాలు | 11.66 | 4,242.55 | (+) 36,285.51 |
| **1055** - రోడ్డు రవాణా | 0.00 | 978.17 | - |
| **0075** - ఇతర సాధారణ సేవలు | 141.13 | 308.02 | (+) 118.26 |
| **0029** - భూమి శిస్తు | 49.97 | 109.76 | (+) 119.65 |
| **0042** – వస్తువులు, ప్రయాణీకులపై పన్నులు | 0.61 | 12.20 | (+) 1,892.07 |
| **0403** - జంతు సంరక్షణ | 0.34 | 4.53 | (+) 1,214.74 |
| **1601** - కేంద్ర ప్రభుత్వం నుండి సహాయక గ్రాంట్లు | 39,169.65 | 36,148.59 | (-) 7.71 |
| **0700** - భారీ నీటి పారుదల | 380.78 | 36.50 | (-) 90.41 |
| **0040** - అమ్మకాలు, వర్తకం మొదలైన వాటిపై పన్నులు | 20,808.08 | 18,004.36 | (-) 13.47 |

**ఏ.** 2022-23లో, 'విద్యుత్తుపై పన్నులు మరియు సుంకాలు (ఎమ్‌హెచ్ 0043)' క్రింద మునుపటి సంవత్సరం కంటే ₹4,230.89 కోట్ల పెరుగుదల ఉంది. రాష్ట్ర ప్రభుత్వం[7] అన్ని వాణిజ్య, పారిశ్రామిక వినియోగదారులకు విద్యుత్ సుంకం రేటు ₹0.06/కేడబ్ల్యూహెచ్ నుండి ₹ 1/కేడబ్ల్యూహెచ్‌కి సవరించడం మరియు గత సంవత్సరాల విద్యుత్ బకాయిల వసూళ్ళలో పెరుగుదల దీనికి ప్రధాన కారణం.

**బి.** ఏపీఎస్ఆర్‌టీసీ ద్వారా రవాణా ఆదాయంలో రాష్ట్ర ప్రభుత్వ వాటా ₹ 978.17 కోట్లను పంపడం వల్ల రోడ్డు రవాణా (ఎమ్‌హెచ్ 1055) క్రింద రాబడులు పెరిగాయి.

**సి.** ఇతర సాధారణ సేవలలో (ఎమ్‌హెచ్-0075) పెరుగుదలకు, 2022-23లో క్లెయిమ్ చేయని డిపాజిట్లను జమ చేయడం ప్రధాన కారణం.

**డి.** భూమి శిస్తు (ఎమ్‌హెచ్ 0029) క్రింద రాబడులు పెరగడానికి ప్రధానంగా సౌరశక్తి కంపెనీలకు పూర్తి అమ్మకం ప్రాతిపదికన భూముల బదిలీపై పొందిన మొత్తం కారణంగా ఉంది.

**ఇ.** 2022-23లో వస్తువులు, ప్రయాణీకులపై పన్నులు (ఎమ్‌హెచ్ 0042) క్రింద వచ్చే వసూళ్లు మునుపటి సంవత్సరంతో పోలిస్తే ₹ 11.58 కోట్లు పెరిగాయి. ఈ రాబడుల్లో ఎక్కువ భాగం (₹ 8.44 కోట్లు) ఒకే సంస్థ[8] నుండి వచ్చినవి.

**ఎఫ్.** పశుసంవర్థకం (ఎమ్‌హెచ్ 0403) క్రింద రాబడులు పెరగడానికి ప్రధానంగా పశుగ్రాస చట్టం కింద వసూళ్లు పెరగడం కారణం.

**జి.** 2022-23లో, భారత ప్రభుత్వం (ఎమ్‌హెచ్ 1601) నుండి సహాయక గ్రాంట్ల రాబడుల ₹ 3,021 కోట్లు తగ్గాయి. సంక్రమణానంతర రెవెన్యూ లోటు గ్రాంట్లు మునుపటి సంవత్సరం కంటే ₹ 6,708 కోట్లు తగ్గడం వల్ల ఈ తగ్గుదల ప్రధానంగా ఉంది. ఈ తగ్గుదలను పెరిగిన ఇతర సహాయక గ్రాంట్లు పాక్షికంగా తగ్గించాయి.

**హెచ్.** 2021-22 సంవత్సరంలో, కాంట్రాక్టు బాధ్యతలను నెరవేర్చని కారణంగా కాంట్రాక్టర్ల బ్యాంక్ గ్యారెంటీ(ల)ని నగదు

---

[7] 2022 ఏప్రిల్ 08 తేదీన ఎనర్జీ (శక్తి-III) శాఖ జారీ చేసిన జీఓఎమ్ఎస్.సంఖ్య.7

[8] మెస్సర్స్. అజూర్ పవర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్

రూపంలో వసూలు చేయడం వల్ల ఎమ్‌హెచ్ 0700 క్రింద రాబడులు ఎక్కువగా ఉన్నాయి. అయితే, 2022-23లో అలాంటి లావాదేవీలు ఏవీ లేని కారణంగా ఈ పద్దు క్రింద రాబడులు తగ్గాయి.

**ఐ.** "విదేశీ మద్యం మరియు స్పిరిట్స్‌పై వ్యాట్" క్రింద ₹ 3,583.23 కోట్ల మేర రాబడులు తగ్గిన కారణంగా విక్రయాలు, వాణిజ్యం మొదలైన వాటిపై పన్నులు (ఎమ్‌హెచ్ 0040) క్రింద రాబడులు తగ్గాయి. రాష్ట్ర ప్రభుత్వం[9] మద్యంపై వ్యాట్‌ని హేతుబద్ధీకరించడం వల్ల ఇది జరిగింది. ఈ విషయం **బాక్స్ 2.1**లో చర్చించబడింది.

### *2.4.1.2 రాష్ట్ర సొంత వనరులు*

అదనపు వనరుల సమీకరణలో రాష్ట్ర ప్రభుత్వం పని తీరును తన సొంత వనరులైన సొంత పన్నులు, పన్నేతర వనరుల ఆధారంగా అంచనా వేయాల్సి ఉంటుంది.

### ఎ. సొంత పన్నుల రాబడి

రాష్ట్ర సొంత పన్ను రాబడుల్లో రాష్ట్ర వస్తు సేవల పన్ను (జీఎస్‌టీ), రాష్ట్ర ఆబ్కారీ, వాహనాలపై పన్నులు, స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ రుసుములు, భూమి శిస్తు, వస్తువులు, ప్రయాణికులపై పన్నులు వంటివి ఉంటాయి. 2022-23 సంవత్సరంలో సొంత పన్నుల రాబడి ₹ 78,026 కోట్లు. మొత్తం రాష్ట్ర రెవెన్యూ రాబడుల (₹ 1,57,768 కోట్లు)లో ఇది 49.46 శాతం. 2022-23 సంవత్సరంలో సొంత పన్నుల రాబడిలో రాష్ట్ర వస్తు, సేవల పై పన్ను 35.86 శాతం వాటాతో ప్రధాన దోహదకారిగా ఉంది. 2018-19 నుండి 2022-23 మధ్య కాలంలో సొంత పన్నుల రాబడుల వృద్ధి సరళి ***పటం 2.6*** లో వివరించబడింది. 2018-19 నుండి 2022-23 మధ్య కాలంలో సొంత పన్నుల రాబడిలోని ప్రధాన పన్నులు, సుంకాల వివరాలు **పట్టిక 2.6** లో ఇవ్వడమైనది.

**పటం 2.6: సొంత పన్ను రాబడుల సరళి**




*మూలం: ఆయా సంవత్సరాల ఆర్థిక పద్దులు*

**పట్టిక 2.6: రాష్ట్ర సొంత పన్నుల రాబడిలోని అంశాలు**

**(₹ కోట్లలో)**

| | 2018-19 | 2019-20 | 2020-21 | 2021-22 | 2022-23 (బడ్జెట్ అంచనాలు) | 2022-23 (వాస్తవ రాబడులు) |
|---|---|---|---|---|---|---|
| రాష్ట్ర వస్తు సేవల పై పన్ను (ఎస్‌జీఎస్‌టీ) | 20,611 | 20,227 | 18,872 | 23,809 | 29,025 | 27,981 |
| అమ్మకాలు, వర్తకం మొదలైన వాటిపై పన్నులు | 21,914 | 21,410 | 17,800 | 20,808 | 28,481 | 18,004 |
| రాష్ట్ర ఆబ్కారీ | 6,220 | 6,915 | 11,575 | 14,703 | 16,500 | 14,798 |
| వాహనాలపై పన్నులు | 3,341 | 3,279 | 2,966 | 3,433 | 6,000 | 4,320 |
| స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషను రుసుములు | 5,428 | 5,318 | 5,603 | 7,635 | 9,500 | 8,022 |

9 2021 నవంబర్ 09 తేదీన రాబడి (సీటీ-II) శాఖ జారీ చేసిన జీఓఎమ్ఎస్.సంఖ్య.312

| | 2018-19 | 2019-20 | 2020-21 | 2021-22 | 2022-23 (బడ్జెట్ అంచనాలు) | 2022-23 (వాస్తవ రాబడులు) |
|---|---|---|---|---|---|---|
| భూమి శిస్తు | 57 | 21 | 143 | 50 | 48 | 110 |
| వస్తువులు, ప్రయాణీకులపై పన్నులు | 26 | 36 | 25 | 1 | 5 | 12 |
| ఇతర పన్నులు[10] | 434 | 395 | 425 | 540 | 1,491 | 4,779 |
| **మొత్తం** | **58,031** | **57,601** | **57,409** | **70,979** | **91,050** | **78,026** |

*మూలం: ఆయా సంవత్సరాల ఆర్థిక పద్దులు*

2018-19 నుండి 2022-23 మధ్య కాలంలో రాష్ట్ర వస్తు సేవల పన్నులు (ఎస్‌జీఎస్‌టీ), అమ్మకాలు, వర్తకంపై పన్నులు, రాష్ట్ర అబ్కారీ ఆదాయం 77 శాతం కంటే ఎక్కువ వాటాతో రాష్ట్ర సొంత పన్నుల రాబడిలో ప్రధాన వాటాను కలిగి ఉన్నాయి.

గడిచిన సంవత్సరంతో పోలిస్తే 2022-23 సంవత్సరంలో సొంత పన్నుల రాబడి ₹ 7,047 కోట్ల (9.93 శాతం) మేర పెరిగింది. ఈ పెరుగుదల ప్రధానంగా (ఎ) రాష్ట్ర వస్తు సేవల పన్నులు (ఎస్ జీఎస్‌టీ) ₹ 4,172 కోట్లు (17.52 శాతం), (బి) ఇతర పన్నులు పై ₹ 4,231 కోట్లు (36,285.51 శాతం), (సి) వాహనాలపై పన్నులు ₹ 887 కోట్లు (25.84 శాతం)గా ఉన్నాయి.

### (i) రాష్ట్ర వస్తు, సేవల పన్ను (ఎస్‌జీఎస్‌టీ)

2022-23 సంవత్సరానికి ఎస్‌జీఎస్‌టీ ₹ 27,981 కోట్లు. ఇది బడ్జెట్ అంచనాల (₹ 29,025 కోట్లు) కంటే 3.60 శాతం తక్కువ. భారత రిజర్వు బ్యాంకు పుస్తకాల ప్రకారం, రాష్ట్ర వస్తు సేవల పన్నులు (ఎస్‌జీఎస్‌టీ) మొత్తం ₹27,981 కోట్లు, ఆర్థిక పద్దులు ప్రకారం ఎస్‌జీఎస్‌టీ మొత్తం ₹ 27,981 కోట్లు.

### (ii) జీఎస్‌టీ రాబడుల ఆడిట్

జీఎస్‌టీఎన్ అంశంలో పాన్-ఇండియా సమాచారమునకు ప్రాప్యతను అందించాలనే భారత ప్రభుత్వ నిర్ణయం 2020 జూన్ 22న తెలియజేయబడింది. మోడల్-II రాష్ట్రంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ విషయంలో, 2020 నవంబర్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రధాన మహాగణకులు (తనిఖీ) కార్యాలయానికి బ్యాక్-ఎండ్ అప్లికేషనుకు రోల్ బేస్డ్ సౌలభ్యం అందించడం జరిగింది. అయితే, యాక్సెస్ ఆ అంశానికి మాత్రమే పరిమితం చేయబడింది మరియు రిమోట్ యాక్సెస్‌ను అందించే విషయం పరిశీలనలో ఉంది. 2022-23 సంవత్సరానికి సంబంధించిన ఖాతాలు, జీఎస్‌టీఎన్ డేటాకు ఆడిట్ యాక్సెస్‌ను అందించాలనే భారత ప్రభుత్వ నిర్ణయాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయడం పెండింగ్‌లో ఉన్నందున, రికార్డులను మాన్యువల్‌గా మచ్చుకు తనిఖీ చేసిన విధంగానే పద్దులను ధ్రువీకరించడం జరిగింది .

### (iii) రాబడి బకాయిల విశ్లేషణ

ప్రభుత్వానికి రావాల్సిన రెవెన్యూ బకాయిలు రాబడుల వసూలులో జాప్యాన్ని సూచిస్తోంది. ఇది రాష్ట్ర రెవెన్యూను వసూలుకాకుండా చేసి అంతిమంగా రెవెన్యూ లోటును ప్రభావితం చేస్తుంది.

---

10 ఇతర పన్నుల్లో వ్యవసాయ భూమి కాని స్థిరాస్తులపై పన్నులు, విద్యుత్తు మరియు వ్యవసాయ ఆదాయంపై పన్నులు/సుంకాలు, ఇతర పన్నులు మరియు వస్తువులు మరియు సేవలపై సుంకాలు ఉన్నాయి

*రెవెన్యూ బకాయిలు*

2023 మార్చి 31 నాటికి, ప్రధాన రెవెన్యూ పద్దుల రాబడులకు సంబంధించి ఐదు సంవత్సరాలకు పైగా రాబడి, బకాయిలు ₹ 18,079.03 కోట్లు, వీటిలో ₹ 12,152.67 కోట్లు **పట్టిక 2.7**లో చూపిన విధంగా ఉన్నాయి.

**పట్టిక 2.7 రెవెన్యూ బకాయిలు**

**(₹ కోట్లలో)**

| క్రమ సంఖ్య | రెవెన్యూ పద్దు | 2023 మార్చి 31 నాటికి బకాయి ఉన్న మొత్తం | 2023 మార్చి 31 నాటికి ఐదేళ్లకు పైగా బకాయి ఉన్న మొత్తం |
|---|---|---|---|
| 1 | వస్తువులు & సేవలపై పన్నులు | 8,168.04 | 3,869.19 |
| 2 | విద్యుత్తు పై పన్నులు & సుంకాలు | 6,270.92 | 5,996.83 |
| 3 | వాహనాలపై పన్నులు | 3,350.32 | 1,998.00 |
| 4 | భూమి రెవెన్యూ | 286.69 | 286.69 |
| 5 | ఆదాయం & ఇతర వ్యయంపై పన్నులు | 3.06 | 1.96 |
| మొత్తం | | **18,079.03** | **12,152.67** |

*మూలం: 2023 మార్చిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభకు సమర్పించిన ఆర్థిక విధాన ప్రకటన ఫారం డీ-8, సంబంధిత శాఖలు అందించిన సమాచారం*

**(iv) ఎస్క్రో చేసిన రాష్ట్ర ఆదాయం**

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి సంస్థ**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి సంస్థ (ఏపీఎస్‌డీసీ)ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సామాజిక, ఆర్థిక అభివృద్ధి ప్రాజెక్టులు, కార్యాకలాపాలకు ప్రణాళిక, నిధులు, పెట్టుబడి సాయం చేసే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేయడం జరిగినది. ప్రస్తుత, కొత్త ఆదాయ మార్గాలతో కూడిన అవసరమైన వనరులను గుర్తించి మద్యంపై రిటైల్ అదనపు ఎక్సైజ్ పన్ను (ఏఆర్ఈటీ) విధించి ఈ ఆదాయాలను ఏపీఎస్‌డీసీకి విధిగా కేటాయించి, ఏపీఎస్‌డీసీ ప్రయోజనం కోసం ఋణాలను సేకరించడం కొరకు ఎస్క్రో ఖాతాలో డిపాజిట్ చేయడం జరిగింది. కార్పోరేషన్ ఒక పీడీ ఖాతా[11]ను నిర్వహిస్తోంది. దీనిలో కార్పోరేషన్ ద్వారా సేకరించిన ఋణాలు జమ చేసి రాష్ట్ర సంక్షేమ కార్యక్రమాల కోసం ఋణాల ద్వారా సేకరించిన నిధులు ఉపయోగించడం జరిగింది. అలాగే ఋణాల చెల్లింపునకై అదనపు రిటైల్ అబ్కారీ పన్ను ఆదాయాలు ఎస్క్రో ఖాతాకు జమ చేయడం కోసం రెవెన్యూ వ్యయ పద్దు(హెచ్ఓఏ: 2052-00-090-11-31)లో బడ్జెట్ కేటాయించబడి, ఆ మొత్తం సంస్థ ఎస్క్రో ఖాతాకు సర్దుబాటు చేయబడింది. 2022-23లో, అప్పులను తీర్చేందుకు గాను ₹ 3,740.61 కోట్ల మొత్తాన్ని సంస్థ ఎస్క్రో ఖాతాకు బదిలీ చేయడం జరిగింది.

**ఆంధ్రప్రదేశ్ రహదారి అభివృద్ధి సంస్థ**

ఆంధ్రప్రదేశ్ రహదారి అభివృద్ధి సంస్థ (ఏపీఆర్‌డీసీ) రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే సార్వభౌమత్వ హామీ ద్వారా ఋణాలను సేకరించి, రాష్ట్రంలోని రహదార్ల అభివృద్ధి, నిర్వహణ చేసే బాధ్యత కలిగి ఉంది. కొత్త ఋణాల సేకరణ, తిరిగి చెల్లింపులు, ఇప్పటికే ఉన్న ఋణాల తిరిగి చెల్లింపుల కోసం మరియు పేవర్ ప్యాచ్‌లతో దెబ్బతిన్న రహదారి విస్తరణల నిర్వహణ & మరమ్మతులు కోసం రాష్ట్రంలో రోడ్ల అభివృద్ధి సుంకం ద్వారా వచ్చే ఆదాయాన్ని ఆంధ్రప్రదేశ్ రహదారి అభివృద్ధి సంస్థకు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు[12] జారీ చేసింది. ఋణ చెల్లింపు బాధ్యతలను నెరవేర్చడం కోసం, సేకరించిన రోడ్డు అభివృద్ధి సుంకం ఏపీఆర్‌డీసీ ఎస్క్రో ఖాతాకు జమ చేయబడింది. 2022-23లో, ప్రభుత్వం

11 పీడీ ఖాతా సంఖ్య : 8443001060220021001

12 2021 జనవరి 25 తేదీన ఆర్థిక (ఎఫ్ఎమ్‌యూ-టీఆర్&బీ) శాఖ జారీ చేసిన జీఓఆర్‌టీ 120

రోడ్డు అభివృద్ధి సుంకం ₹ 608.60 కోట్లు వసూలు చేసి ఆ మొత్తాన్ని రాష్ట్ర సంచిత నిధికు జమ చేసింది. అయితే, రాష్ట్ర ప్రభుత్వం కేవలం ₹ 581.01 కోట్ల మొత్తాన్ని ఆంధ్రప్రదేశ్ రోడ్డు అభివృద్ధి సంస్థ (ఏపీఆర్‌డీసీ) ఎస్క్రో ఖాతాకు బదిలీ చేసింది. మిగిలిన ₹ 27.59 కోట్లను ఏపీఆర్‌డీసీ యొక్క ఎస్క్రో ఖాతాకు బదిలీ చేయాల్సి ఉంది. రోడ్డు అభివృద్ధి సంస్థ సుంకం అంశాన్ని పేరా 2.6.1.2 లో విపులంగా చర్చించడం జరిగింది.

పైన పేర్కొన్న రెండు కార్పొరేషన్లు ఎటువంటి ఆదాయం సృష్టించే కార్యకలాపాలు కొనసాగించడం లేదు. పైగా ఆర్థిక సహాయం కోసం, రాష్ట్ర నికర ఋణ పరిమితిని ప్రభావితం చేసే కార్పొరేషన్లు తీసుకున్న అప్పును తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వంపై ఆధారపడి ఉన్నాయని ప్రస్తావించడం ఇక్కడ సముచితం.

### బి. కేంద్ర పన్నులలో రాష్ట్ర వాటా

2021-22 సంవత్సరానికిగానూ పదిహేనవ ఆర్థిక సంఘం తన నివేదికలో 42 శాతం స్థాయిలోనే కేంద్ర పన్నుల నికర ఆదాయాన్ని రాష్ట్రాలకు (అంటే విభజించదగిన పూల్) పంపిణీ చేయడానికి సిఫార్సు చేసింది. అయితే, పాత జమ్మూ కాశ్మీర్ రాష్ట్రాన్ని లడఖ్, జమ్మూ & కేంద్రపాలిత ప్రాంతాలుగా పునర్వ్యవస్థీకరించడాన్ని పరిగణనలోకి తీసుకుని పదిహేనవ ఆర్థిక సంఘం రాష్ట్రాల మొత్తం వాటాను విభజించదగిన పూల్ లో ఒక శాతం తగ్గించి 41 శాతానికి తగ్గించాలని మిగిలిన ఒక శాతాన్ని పై కేంద్రపాలిత ప్రాంతాలకి కేటాయించాలని సిఫార్సు చేసింది. పన్నుల నికర ఆదాయాల పంపిణీకి జనాభా, వైశాల్యం, అడవులు, జీవావరణం, ఆదాయ అంతర ప్రమాణాలు, జనాభా పనితీరు, రాష్ట్రం పన్ను వసూళ్ల తీరు వంటి అనేక ఇతర అంశాలను కూడా పరిగణనలోకి తీసుకుంది.

కేంద్ర ప్రభుత్వం అంచనా వేసిన పన్ను రాబడి, సమాంతర వికేంద్రీకరణ సూత్రం నుండి పొందిన వాటాల ఆధారంగా 15వ ఆర్థిక సంఘం ప్రతీ రాష్ట్ర వాటాను పూర్ణ సంఖ్యలో నిర్ణయించింది. అన్ని రాష్ట్రాలకూ కలిపి 2021-26 ల్లో ఐదేళ్ళ కాలానికి ₹ 42,24,760 కోట్లుగా పదిహేనవ ఆర్థిక సంఘం పన్ను పంపిణీని అంచనా వేసింది. అంచనా వేసిన పన్నుల పంపిణీలో ఆంధ్ర ప్రదేశ్ కు 4.047 శాతాన్ని పదిహేనవ ఆర్థిక సంఘం సిఫార్సు చేసింది. ఆ విధంగా 2021-26ల ఐదేళ్ళ కాలానికి అంచనా వేసిన పన్నుల పంపిణీలో 4.047 శాతంతో ₹ 1,70,976 కోట్లు ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించడం జరిగింది.

2022-23 సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వ మొత్తం రెవెన్యూ రాబడిలో 24.20 శాతంగా ఉన్న ₹ 38,177 కోట్ల కేంద్ర ప్రభుత్వ పన్నుల బదలాయింపులు గడిచిన ఏడాదితో పోల్చితే ₹ 2,791 కోట్లు పెరిగాయి.

2018-19 నుండి 2022-23 మధ్య సంవత్సరాలలో కేంద్ర పన్నులలో రాష్ట్ర వాటాగా సంక్రమించిన వివిధ అంశాలను **పట్టిక 2.8** లో ఇవ్వడమైనది.

**పట్టిక 2.8: కేంద్ర పన్నులలో రాష్ట్ర వాటాలోని వివిధ అంశాలు**

**(₹ కోట్లలో)**

| కేంద్ర పన్నులలో రాష్ట్ర వాటా | పద్నాల్గవ ఆర్థిక సంఘం అవార్డు కాలం | | పదిహేనవ ఆర్థిక సంఘం అవార్డు కాలం | | |
|---|---|---|---|---|---|
| | **2018-19** | **2019-20** | **2020-21** | **2021-22** | **2022-23** |
| **కార్పొరేషన్ పన్ను** | 11,401 | 9,630 | 7,413 | 9,437 | 12,630 |
| **సుంకాలు** | 2,324 | 1,790 | 1,270 | 2,764 | 1,511 |
| **ఆదాయపు పన్ను** | 8,397 | 7,545 | 7,603 | 10,666 | 12,579 |
| **వస్తువులు, సేవలపై ఇతర పన్నులు, సుంకాలు** | 17 | 18 | 19 | 39 | 63 |
| **సేవా పన్ను** | 303 | 0 | 113 | 415 | 60 |
| **సంపద పన్ను** | 4 | 0 | 0 | 2 | 0 |
| **కేంద్ర ఉత్పత్తి సుంకాలు** | 1,544 | 1,245 | 818 | 1,610 | 474 |
| **సీజీఎస్టీ** | 8,092 | 8,014 | 7,224 | 10,453 | 10860 |
| **ఐజీఎస్టీ** | 646 | 0 | 0 | 0 | 0 |
| **ఆదాయం మరియు ఖర్చులపై ఇతర పన్నులు** | 59 | 0 | 0 | 0 | 0 |
| **పూర్తి మొత్తం** | **32,787** | **28,242** | **24,460** | **35,386** | **38,177** |
| **రాష్ట్ర రెవెన్యూ రాబడిలోకి కేంద్ర పన్నుల బదలాయింపు శాతం** | **28.59** | **25.44** | **20.88** | **23.50** | **24.20** |

***మూలం:** ఆయా సంవత్సరాల ఆర్థిక పద్దులు;*

వికేంద్రీకరణలో పెరుగుదల ప్రధానంగా కార్పొరేషన్ పన్ను (₹ 3,193 కోట్లు – 33.83 శాతం మేర), ఆదాయపు పన్ను (₹ 1,913 కోట్లు – 17.94 శాతం మేర), సీజీఎస్టీ (₹ 407 కోట్లు – 3.89 శాతం మేర) సంక్రమించిన నిధులలో ప్రధానంగా పెరుగుదల ఉంది.

### సి. పన్నేతర రాబడులు

పన్నేతర రాబడుల్లో వివిధ ప్రభుత్వ శాఖలు అందించిన సేవలు, చేసిన సరఫరాల ద్వారా సమకూరిన రాబడులు, వడ్డీల ద్వారా వచ్చిన రాబడులు ఉంటాయి. 2022-23 సంవత్సరంలో వచ్చిన ₹ 5,417 కోట్ల పన్నేతర రాబడి మొత్తం రెవెన్యూ రాబడులలో (₹ 1,57,768 కోట్లు) 3.43 శాతంగా ఉంది. 2022-23 సంవత్సరపు పన్నేతర రాబడిలోని వివిధ అంశాల కూర్పును **పట్టిక 2.9** లో వివరించడమైనది.

**పట్టిక 2.9: పన్నేతర రాబడి కూర్పు**

**(₹ కోట్లలో)**

| రెవెన్యూ పద్దు | 2018-19 | 2019-20 | 2020-21 | 2021-22 | 2022-23 | స్పార్క్ లైన్ |
|---|---|---|---|---|---|---|
| వడ్డీ రాబడులు | 50 | 37 | 24 | 20 | 9 |  |
| డివిడెండ్లు, లాభాలు | 1 | 4 | 0 | 6 | 2 |  |
| ఇతర పన్నేతర రాబడులు | 4,345.00 | 3,274.00 | 3,371.00 | 4,991.00 | 5,406.00 |  |
| a)రోడ్డు రవాణా | 0 | 0 | 0 | 0 | 978 |  |
| b)ఇతర సాధారణ సేవలు | 138 | 158 | 236 | 141 | 308 |  |
| c)పోలీసు | 225 | 212 | 206 | 190 | 241 |  |
| d)ఇనుము కాకుండా ఇతర ఖనిజాల తవ్వకం, ఖనిజ పరిశ్రమలు | 2,211.00 | 1,897.00 | 2,256.00 | 2,983.00 | 3,024.00 |  |
| **మొత్తము** | 4,396.00 | 3,315.00 | 3,395.00 | 5,017.00 | 5,417.00 |  |

***మూలం:** ఆయా సంవత్సరాల ఆర్థిక పద్దులు*

**(i) వడ్డీ రాబడులు**

బడ్జెటు అంచనా ₹ 80 కోట్లకుగాను 2022-23 సంవత్సరంలో వడ్డీ రాబడులు ₹ 9 కోట్ల (ఎమ్‌హెచ్ 0049) గా ఉన్నాయి. ఇతర వడ్డీ రాబడులే (₹ 6 కోట్లు) వడ్డీ రాబడులకు ప్రధాన వనరుగా ఉన్నాయి.

**(ii) డివిడెండ్ల ద్వారా రాబడులు**

2022-23 సంవత్సరంలో డివిడెండు రాబడులు ₹ 28 కోట్లు (ఎమ్‌హెచ్- 0050) గా అంచనా వేయగా, ₹ 2 కోట్లు రావడం జరిగింది. ఈ రాబడులు బడ్జెట్ లో అంచనా వేసిన మొత్తంలో కేవలం ఏడు శాతం మాత్రమే.

**(iii) ఇతర పన్నేతర రాబడులు**

2022-23 సంవత్సరంలో, పన్నేతర రాబడి ప్రధానంగా, ఇనుము మినహా ఇతర ఖనిజాల తవ్వకం, ఖనిజ పరిశ్రమలు (₹3,024 కోట్లు), రోడ్డు రవాణా (₹ 978 కోట్లు), ఇతర సాధారణ సేవలు (₹ 308 కోట్లు), పోలీసు (₹ 241 కోట్లు) నుండి రావడం జరిగినది.

### *2.4.1.3 కేంద్ర ప్రభుత్వం నుండి సహాయక గ్రాంట్లు*

2018-19 నుండి 2022-23 మధ్య కాలంలో కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన సహాయక గ్రాంట్ల వివరాలను క్రింది ***పట్టిక 2.10*** లో చూపడం జరిగింది.

**పట్టిక 2.10: భారత ప్రభుత్వం నుండి సహాయక గ్రాంట్లు**

**(₹ కోట్లలో)**

| వివరాలు | 2018-19 | 2019-20 | 2020-21 | 2021-22 | 2022-23 |
|---|---|---|---|---|---|
| ఏ.ప్రణాళికేతర గ్రాంట్లు / ఆర్థిక సంఘం గ్రాంట్లు | 5,548 | 5,881 | 11,576 | 20,991 | 13,175 |
| (i) గ్రామీణ స్థానిక సంస్థలకు గ్రాంట్లు | 859 | 2,039 | 3,793 | 970 | 948 |
| (ii) పట్టణ స్థానిక సంస్థలకు గ్రాంట్లు | 587 | 1,019 | 767 | 1,157 | 736 |
| (iii) వికేంద్రీకరణ తర్వాత రెవెన్యూ లోటు మంజూరు | 3,644 | 2,499 | 5,897 | 17,257 | 10,549 |
| (iv) రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన నిధికి మంజూరు | 458 | 324 | 1,119 | 895 | 940 |
| బి. రాష్ట్ర ప్రణాళికా పథకాలకు గ్రాంట్లు* | 327 | 1 | 0 | 0 | 0 |
| సి. కేంద్ర ప్రణాళికా పథకాలకు గ్రాంట్లు* | 0 | 0 | 0 | 0 | 0 |
| డి. కేంద్ర ప్రాయోజిత పథకాలకు గ్రాంట్లు | 12,510 | 13,562 | 14,836 | 12,751 | 18,037 |
| ఇ. ఇతర బదిలీలు/రాష్ట్రాలకు గ్రాంట్లు | 1,072 | 2,432 | 5,460 | 5,428 | 4,937 |
| (i) జీఎస్ టీ అమలు వలన తగ్గిన రాబడికి నష్టపరిహారం | 0 | 1,841 | 3,528 | 3,117 | 4,570 |
| (ii) ఇతర రాబడులు [13] | 67 | 20 | 14 | 1,960 | 367 |
| (iii) మునుపటి సంవత్సరాల విభజించబడని సమగ్ర వస్తు, సేవల పన్నులో రాష్ట్రాల భాగాన్ని బదిలీ చేయడం | 0 | 0 | 1,261 | 0 | 0 |
| (iv) జాతీయ విపత్తుల ప్రతిస్పందన నిధి | 1,005 | 571 | 657 | 351 | 0 |
| **మొత్తం** | **19,457** | **21,876** | **31,872** | **39,170** | **36,149** |

[13] వామ పక్ష తీవ్రవాద (ఎల్ డబ్ల్యూఈ) పీడిత జిల్లాలకు అదనపు కేంద్ర సహాయం, 2014-15 సంవత్సరానికి రెవెన్యూ లోటు గ్రాంటు, కేంద్ర అమ్మకపు పన్ను (సీఎస్‌టీ) తొలగించడం వల్ల వచ్చే ఆదాయ నష్టానికి పరిహారం

| వివరాలు | 2018-19 | 2019-20 | 2020-21 | 2021-22 | 2022-23 |
|---|---|---|---|---|---|
| గత ఏడాదితో పోలిస్తే పెరుగుదల(+)/తగ్గుదల(-) శాతం | (-)14.52 | 12.43 | 45.69 | 22.90 | (-)7.71 |
| రెవెన్యూ రాబడులలో మొత్తం గ్రాంట్ల శాతం | 16.97 | 19.70 | 27.21 | 26.02 | 22.91 |

***మూలం:*** *ఆయా సంవత్సరాల ఆర్థిక పద్దులు.*

**రాష్ట్ర, కేంద్ర ప్రణాళికా పథకాల గ్రాంట్లకు బదులు 2017-18 నుండి కేంద్ర ప్రాయోజిత పథకాల క్రింద ఇవ్వడం జరుగుతోంది.*

2022-23 సంవత్సరంలో కేంద్ర ప్రాయోజిత పథకాల అమలు కోసం ఇచ్చిన గ్రాంట్లలో ఈ క్రింది పథకాలకు పెద్ద మొత్తంలో నిధులు రావడం జరిగింది.

- ప్రధాన మంత్రి ఆవాస్ యోజన- పీఎమ్ఏవై అర్బన్ (₹ 5,955 కోట్లు- గత సంవత్సరంతో పోలిస్తే 168.51 శాతం పెరిగింది).
- మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (₹ 3,129 కోట్లు - గత సంవత్సరంతో పోలిస్తే 2.19 శాతం తగ్గింది).
- పోలవరం ప్రాజెక్టు (₹ 1,671 కోట్లు - గత సంవత్సరంతో పోలిస్తే 11.96 శాతం తగ్గింది).
- జాతీయ ఆరోగ్య మిషన్ (₹ 1,484 కోట్లు - గత సంవత్సరంతో పోలిస్తే 0.20 శాతం తగ్గింది).

### ఏ. ఏకీకృత నోడల్ ఏజెన్సీ

2021 మార్చి 23 నాటి భారత ప్రభుత్వం, ఆర్థిక మంత్రిత్వ శాఖ, లేఖ నెం. 1(13) పీఎఫ్ఎమ్ఎస్/ఎఫ్‌సీడీ/2020 ద్వారా కేంద్ర ప్రాయోజిత పథకం (సీఎస్ఎస్) క్రింద నిధుల విడుదల, ఏకీకృత నోడల్ ఏజెన్సీ (సింగిల్ నోడల్ ఏజెన్సీ) (ఎస్ఎన్ఏ) ద్వారా విడుదల చేసిన నిధుల వినియోగాన్ని పర్యవేక్షించే విధానాన్ని ప్రకటించింది. ప్రతి సీఎస్ఎస్ కోసం, రాష్ట్ర ప్రభుత్వంచే ప్రభుత్వ కార్యకలాపాలను నిర్వహించడానికి అధికారం కలిగిన షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్‌లో సొంత బ్యాంక్ ఖాతాతో ఎస్ఎన్ఏ ఏర్పాటు చేయడం జరిగినది. పై లేఖలో పేర్కొన్న విధానం ప్రకారం, ప్రభుత్వ ఖాతాలలో వచ్చిన కేంద్ర వాటాను రాష్ట్ర వాటాతో పాటుగా సంబంధిత ఎస్ఎన్ఏ ఖాతాకు బదిలీ చేయాలి.

2022-23లో, రాష్ట్ర ప్రభుత్వం తన ఖజానా ఖాతాలలో కేంద్ర వాటాగా ₹ 15,666.70 కోట్లు పొందింది. పీఎఫ్ఎమ్ఎస్ పోర్టల్ ఎస్ఎన్ఏ నివేదిక ప్రకారం 2022 మార్చి 31న భారత ప్రభుత్వం విడుదల చేసిన ₹ 15,426.18 కోట్లతో పాటు 2022 ఏప్రిల్ లో అందుకున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎమ్‌జీఎన్ఆర్ఈజీఏ) పథకం కోసం ₹ 240 కోట్లు మరియు దీనదయాళ్ అంత్యోదయ యోజన-జాతీయ పట్టణ జీవనోపాధి పథకం కోసం ₹ 0.52 కోట్లు ఉన్నాయి.

2023 మార్చి 31 నాటికి, రాష్ట్ర ప్రభుత్వం, ఖజానా ఖాతాల్లో అందుకున్న కేంద్ర వాటా ₹ 14,755.53 కోట్లు, ₹ 6,247.71 కోట్ల రాష్ట్ర వాటాను ఎస్ఎన్ఏ ఖాతాలకు బదిలీ చేసింది. మొత్తం ₹ 21,003.24 కోట్ల సహాయక గ్రాంట్ల బిల్లుల ద్వారా మాత్రమే ఎస్ఎన్ఏఎస్‌కి బదిలీ చేయబడింది. వివరణాత్మక ఓచర్లు, వాస్తవ వ్యయానికి సంబంధించిన ధృవపత్రాలు ఎస్ఎన్ఏల నుండి ఏజీ కార్యాలయానికి అందలేదు. రాష్ట్ర ప్రభుత్వం అందించిన సమాచారం ప్రకారం, పీఎఫ్ఎమ్ఎస్ పోర్టల్ ఎస్ఎన్ఏ నివేదిక నుండి ధ్రువీకరించబడినట్లుగా, 2023 మార్చి 31 నాటికి ₹ 2,040.16 కోట్లు వినియోగించకుండా ఇంకా ఎస్ఎన్ఏల బ్యాంక్ ఖాతాల్లో ఉన్నాయి.

ఎస్ఎన్ఏలలో ఉన్న ₹ 2,040.16 కోట్ల ఖర్చు చేయని నిల్వలలో, **పట్టిక 2.11** లో వివరించిన విధంగా ఐదు పథకాలలో ఎక్కువ మొత్తంలో మిగులు ఉంది. ₹ 50 కోట్లు, అంతకంటే ఎక్కువ ఖర్చు చేయని పథకాలు **అనుబంధం 2.1** లో చూపడమైనది.

**పట్టిక 2.11: 2023 మార్చి 31 నాటికి ఎస్ఎన్ఏలో ఉన్న మిగులు మొత్తం**

| క్రమ.సంఖ్య | పథకం పేరు | మొత్తం (₹ కోట్లలో) |
|---|---|---|
| 1 | ప్రధానమంత్రి ఆవాస్ యోజన (అర్బన్) | 393.81 |
| 2 | స్వచ్ఛ భారత్ మిషన్ (అర్బన్) | 149.76 |
| 3 | రాష్ట్రీయ కృషి వికాస్ యోజన(అర్బన్) | 148.34 |
| 4 | సాక్షం అంగన్ వాడీ2.0 | 122.97 |
| 5 | పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్‌లు (గిరిజన) | 100.14 |
| **మొత్తం** | | **915.02** |

## బీ. ఆర్థిక సంఘం (ఎఫ్‌సీ) గ్రాంట్లు

రాష్ట్ర ప్రభుత్వానికి మూడు రకాల సహాయక గ్రాంట్లు, స్థానిక సంస్థలకు, రాష్ట్ర విపత్తుల ప్రతిస్పందన నిధికి, సంక్రమణానంతర రెవెన్యూ లోటులకు నిధులు విడుదల చేయాలని ఆర్థిక సంఘం సిఫార్సు చేసింది. 2021-22 మరియు 2022-23 సంవత్సరాలలో 15 వ ఆర్థిక సంఘం కేటాయించిన నిధులు, రాష్ట్ర ప్రభుత్వం పొందిన నిధులు, స్థానిక సంస్థలకు విడుదల చేసిన మొత్తాల వివరాలు **పట్టిక 2.12** లో చూపడమైనది.

**పట్టిక 2.12: ఆర్థిక సంఘం గ్రాంట్లు**

**(₹ కోట్లలో)**

| బదిలీలు | 2021-22 | 2021-22 | | 2022-23 | 2022-23 | |
|---|---|---|---|---|---|---|
| | XVవ ఆర్థిక సంఘం సిఫార్సు చేసిన మొత్తం | వాస్తవంగా కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులు | రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులు | XVవ ఆర్థిక సంఘం సిఫార్సు చేసిన మొత్తం | వాస్తవంగా కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులు | రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులు |
| **స్థానిక సంస్థలు** | | | | | | |
| **(i) పంచాయతీ రాజ్ సంస్థలకు గ్రాంట్లు** | 1,939.00 | 969.50 | 1,343.53 | 2,010.00 | 948.35 | 951.01 |
| **ii) పట్టణ స్థానిక సంస్థలకు గ్రాంట్లు** | 956.00 | 1,157.35 | 1,008.60 | 990.00 | 735.75 | 630.76 |
| **మొత్తం స్థానిక సంస్థలు** | **2,895.00** | **2,126.85** | **2,352.13** | **3,000.00** | **1,684.10** | **1581.77** |
| **విపత్తుల నిర్వహణ** | | | | | | |
| **రాష్ట్ర విపత్తుల ప్రతిస్పందన నిధి*** | **1,119.00** | **1,119.00** | **1,491.00** | **1,175.00** | **940.00** | **1,253.34** |
| **రెవెన్యూ లోటు గ్రాంటు** | | | | | | |
| **పీడీఆర్‌డీజీ** | **17,257.00** | **17,257.00** | - | **10,549.00** | **10,549.00** | - |
| **మొత్తం** | **21,271.00** | **20,502.85** | | **14,724.00** | **13,173.10** | |

***మూలం:*** *ఆర్థిక పద్దులు మరియు XVవ ఆర్థిక సంఘాల నివేదిక* * *రాష్ట్ర ప్రతిస్పందన నిధిలో రాష్ట్ర విపత్తుల నిర్వాహణా నిధి కూడా కలిపి చూపడమైనది.*

### 2.4.2 మూలధన రాబడులు

2018-19 నుండి 2022-23 మధ్య కాలంలో రాష్ట్ర ప్రభుత్వ మూలధన రాబడుల వృద్ధి, కూర్పులను **పట్టిక 2.13**లో చూపడమైనది.

**పట్టిక 2.13: మూలధన రాబడుల కూర్పు**

**(₹ కోట్లలో)**

| రాష్ట్ర రాబడి వనరులు | 2018-19 | 2019-20 | 2020-21 | 2021-22 | 2022-23 |
|---|---|---|---|---|---|
| **మూలధన రాబడులు (సీఆర్)*** | **98,257** | **1,16,783** | **1,63,038** | **1,61,719** | **1,86,020** |
| **ఋణేతర మూలధన రాబడులు** | **277** | **4,355** | **1,063** | **2,109** | **(-)4** |
| ***ఇతర మూలధన రాబడులు*** | 0 | 0 | 0 | (-)1 | 0 |
| ***ఋణాలు మరియు అడ్వాన్సుల వసూలు*** | 277 | 4,355 | 1,063 | 2,110 | (-)4 |
| **ప్రభుత్వం తీసుకున్న ఋణాలు*** | **97,980** | **1,12,428** | **1,61,975** | **1,59,610** | **1,86,024** |
| **అంతర్గత ఋణం** | 95,990 | 1,10,398 | 1,57,412 | 1,54,714 | 1,77,613 |
| **వృద్ధి రేటు** | 31.28 | 15.01 | 42.59 | (-)1.71 | 14.80 |
| **భారత ప్రభుత్వం నుండి తీసుకున్న ఋణాలు, అడ్వాన్సులు** | 1,990 | 2,030 | 4,563 | 4,896 | 8,411 |
| **వృద్ధి రేటు** | 110.36 | 2.01 | 124.78 | 7.30 | 71.79 |
| **మూలధన ఋణ వృద్ధి రేటు** | 32.29 | 14.75 | 44.07 | (-)1.46 | 16.55 |
| **ఋణేతర మూలధన రాబడుల వృద్ధి రేటు** | 443.14 | 1,472.20 | (-)75.59 | 98.40 | (-)100.19 |
| **జీఎస్‌డీపీ వృద్ధి రేటు** | 11.14 | 5.97 | 3.34 | 18.50 | 16.22 |
| **మూలధన రాబడుల వృద్ధి రేటు (*శాతం*)** | 32.58 | 18.85 | 39.61 | (-) 0.81 | 15.03 |

***మూలం:*** *సంబంధిత సంవత్సరాల ఆర్థిక పద్దులు. *ప్రభుత్వం తీసుకున్న వేస్ అండ్ మీన్స్ అడ్వాన్సులు, ఓవర్‌డ్రాఫ్ట్ సౌకర్యం కలుపుకొని.*

***గమనిక:*** *కేంద్ర ప్రభుత్వం నుండి పొందిన ఋణాలు, అడ్వాన్సులలో రాష్ట్ర వనరులపై ఎలాంటి చెల్లింపు భాద్యత లేకుండా పరిహార నిధిలో సేకరించిన సెస్ నుండి చెల్లింపబడుతుండడం వలన, జీఎస్‌టీ పరిహారానికి బదులుగా చెల్లించాల్సిన బ్యాక్ టు బ్యాక్ ఋణంగా స్వీకరించిన ₹5,583.19కోట్లు (2020-21: ₹2,311కోట్లు మరియు 2021-22: ₹ 3,272.19 కోట్లు)మొత్తం కలసి ఉంది*

2022-23 సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం మూలధన రాబడులు రూపంలో ₹ 1,86,020 కోట్లు పొందింది. ఇది రాష్ట్ర మొత్తం రాబడుల ₹ 3,43,788 కోట్లలో 54.11 శాతంగా ఉంది. మొత్తం మూలధన రాబడులలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఋణాలు (₹ 1,86,020 కోట్లు) ఉన్నాయి. 2022-23 సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం బహిరంగ మార్కెటు, ఇతర ఆర్థిక సంస్థల నుండి ₹ 59,574 కోట్ల ఋణాలు తీసుకోగా, కేంద్ర ప్రభుత్వం నుండి ₹ 8,411 కోట్ల ఋణాలు, అడ్వాన్సులుగా పొందింది. ఈ ఋణాలకు అదనంగా, భారతీయ రిజర్వు బ్యాంకు నుండి వేస్ అండ్ మీన్స్ అడ్వాన్సులు, ఓవర్ డ్రాఫ్టుల రూపంలో ₹ 1,18,039 కోట్ల[14] మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం వినియోగించుకుంది.

### 2.4.3 వనరుల సమీకరణలో రాష్ట్ర పనితీరు

సొంత పన్నులు, పన్నేతర వనరులతో సహా తన సొంత వనరుల ఆధారంగా వనరుల సమీకరణలో రాష్ట్రం పని తీరును అంచనా వేయడం జరిగింది. 2022-23 సంవత్సరంలో రాష్ట్ర సొంత పన్నులు, పన్నేతర వనరుల సమీకరణ XV ఆర్థిక సంఘం అంచనాలు, బడ్జెటు అంచనాలు, వాస్తవ వసూళ్లు **పట్టిక 2.14** లో చూపడమైనది.

---

14 ప్రత్యేక డ్రాయింగు సౌకర్యం (₹ 10,420.58 కోట్లు), వేస్ అండ్ మీన్స్ అడ్వాన్సులు (₹ 50,552.28 కోట్లు), ఓవర్ డ్రాఫ్టు (₹ 57,006.32కోట్లు)

**పట్టిక 2.14: సొంత పన్నులు, పన్నేతర రాబడి అంచనాలు – వాస్తవంగా వసూలు అయినవి**

| | పదిహేనవ ఆర్థిక సంఘం అంచనాలు | బడ్జెట్ అంచనాలు | వాస్తవాలు | వాస్తవాలతో పోలిస్తే తేడాలు (శాతంలో) | |
|---|---|---|---|---|---|
| | (₹ కోట్లలో) | | | పదిహేనవ ఆర్థిక సంఘం అంచనాలు | బడ్జెట్ అంచనాలు |
| సొంత పన్నుల రాబడి | 82,961 | 91,050 | 78,026 | -5.95 | -14.30 |
| పన్నేతర రాబడి | 6,240 | 11,093 | 5,417 | -13.19 | -51.17 |

***మూలం:*** *ఆర్థిక పద్దులు 2022-23; బడ్జెటు అంచనాలు 2022-23; XV ఆర్థిక సంఘం నివేదిక*

**పట్టిక 2.14** నుండి 2022-23 సంవత్సరంలో మొత్తం రాష్ట్ర రెవెన్యూ రాబడులు (సొంత పన్నుల రాబడులు మరియు పన్నేతర రాబడులు), XVవ ఆర్థిక సంఘం అంచనాలు, బడ్జెట్ అంచనాలు మధ్య గమనించదగ్గ వ్యత్యాసం ఉన్నట్లు రూఢి అవుతోంది.

2022-23 సంవత్సరంలో XVవ ఆర్థిక సంఘం అంచనాలతో వాస్తవ రాబడులను పోల్చినపుడు పన్నేతర రాబడి తక్కువగా ఉంది; కానీ రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ అంచనాలతో పోల్చినప్పుడు, పన్నేతర రాబడులు బడ్జెట్ అంచనాలలో 50 శాతానికి పైగా తగ్గాయి.

*గతంలో కూడా ఆర్థిక సంఘాలు చేసే ఆదాయ అంచనాలు ఎప్పుడూ ఎక్కువగానే ఉన్నాయి అని రాష్ట్ర ప్రభుత్వం బదులిచ్చింది. ఇంకా, 2021-22లో ఉన్న ఆర్థిక పరిస్థితి ఆధారంగా అధిక వృద్ధి రేటును అంచనా వేస్తూ 2022-23లో రెవెన్యూ రాబడుల కోసం బడ్జెట్ అంచనాలు రూపొందించడం జరిగింది. అయితే, 2022-23 లో సొంత పన్ను రాబళ్లలో రాష్ట్రం 9.8 శాతం వృద్ధి రేటును సాధించింది.*

రాష్ట్ర అంచనాలు పదిహేనవ ఆర్థిక సంఘం అంచనాల కంటే ఎక్కువగా ఉండటం, రాష్ట్ర అంచనాలు వాస్తవాలు రాష్ట్ర బడ్జెట్ అంచనాల కంటే ఆర్థిక సంఘం అంచనాలకు దగ్గరగా ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వ సమాధానం ఆమోదయోగ్యం కాదు. సమర్థవంతమైన పన్నుల నిర్వహణ, వివిధ రంగాల్లో సరైన వనరుల కేటాయింపు, మూలధన వ్యయం ద్వారా మౌలిక సదుపాయాల కల్పనతో రాష్ట్రం తన ఆదాయాన్ని పెంపొందించుకోవాలి.

## 2.5 వనరుల వినియోగం

ఆర్థిక బాధ్యతల చట్టాల నిబంధనలకు అనుగుణంగా ఖర్చు చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం మీద ఉండడంతో పాటు మూలధన రూపంలో మౌలిక సదుపాయాలు అభివృద్ధి, సామాజిక రంగం అభివృద్ధి కొరకు చేయాల్సిన ఖర్చును పణంగా పెట్టకుండా ప్రస్తుతం కొనసాగుతున్న ద్రవ్య సంస్కరణల పథాన్ని, రాష్ట్ర సుస్థిరత ప్రక్రియను ధ్రువీకరించుకోవాల్సిన అవసరం ఉంది.

### 2.5.1 ఖర్చులలో పెరుగుదల, కూర్పు

2022-23 సంవత్సరంలో మొత్తం వ్యయం ₹ 2,10,272 కోట్లు. 2018 నుండి 2023 మధ్య కాలంలో ఖర్చుల సరళి, వాటి కూర్పులను ***పటం 2.7*** *మరియు* ***పట్టిక 2.15***లో చూపడమైనది.

పట్టిక 2.15: మొత్తం వ్యయం, వ్యయం యొక్క కూర్పు

| పారామితులు | 2018-19 | 2019-20 | 2020-21 | 2021-22 | 2022-23 (₹ కోట్లలో) |
|---|---|---|---|---|---|
| మొత్తం వ్యయం (టీఇ) | 1,50,415 | 1,55,076 | 1,73,367 | 1,77,674 | 2,10,272 |
| రెవెన్యూ ఖర్చులు(ఆర్ఇ) | 1,28,570 | 1,37,475 | 1,52,677 | 1,59,163 | 2,01,255 |
| మూలధన ఖర్చులు (సీఇ) | 19,976 | 12,242 | 18,975 | 16,373 | 7,244 |
| ఋణాలు, అడ్వాన్సులు | 1,843 | 5,356 | 1,715 | 2,138 | 1,773 |
| అంతర్రాష్ట్ర సర్దుబాటు | 26 | 3 | 0 | 0 | 0 |
| జీఎస్‌డీపీలో శాతంగా | | | | | |
| టీఇ/జీఎస్‌డీపీ | 17.22 | 16.75 | 18.12 | 15.67 | 15.96 |
| ఆర్ఇ/జీఎస్‌డీపీ | 14.72 | 14.85 | 15.96 | 14.04 | 15.27 |
| సీఇ/జీఎస్‌డీపీ | 2.29 | 1.32 | 1.98 | 1.44 | 0.55 |
| ఋణాలు మరియు అడ్వాన్సులు/జీఎస్‌డీపీ | 0.21 | 0.58 | 0.18 | 0.19 | 0.13 |

పటం 2.7: మొత్తం వ్యయం - వ్యయ భాగాలలో వాటాల సరళి




***మూలం:*** *ఆయా సంవత్సరాల ఆర్థిక పద్దులు.*

2018-19 నుండి 2022-23 మధ్య కాలంలో రాష్ట్ర వ్యయము ₹ 59,857 కోట్లు పెరిగి ₹ 1,50,415 కోట్ల నుండి ₹ 2,10,272 కోట్లకు 39.79 శాతంతో పెరిగిందని **పట్టిక 2.14**, ***పటం 2.7*** ల నుండి గమనించవచ్చు. 2018-19 నుండి 2022-23 మధ్య కాలంలో మొత్తం వ్యయం ₹ 8,66,804 కోట్లలో ₹ 7,79,140 కోట్ల రెవెన్యూ వ్యయం (89.89 శాతం), మూలధన వ్యయం ₹ 74,810 కోట్ల (8.63 శాతం) ఉన్నాయి.

ముఖ్యంగా జీత భత్యాలు, పింఛన్లు, వడ్డీ చెల్లింపులు, సహాయక గ్రాంట్లు మొదలగు వాటిల్లో పెరుగుదల వల్ల 2018-19 నుండి 2022-23 వరకూ గల ఐదేళ్ళలో రెవెన్యూ వ్యయం, పెరుగుదల సరళిని నమోదు చేసింది. రెవెన్యూ వ్యయం 2021-22 సంవత్సరంతో పోల్చినప్పుడు ₹ 42,092 కోట్లు పెరిగింది.

2018-19 నుండి 2022-23 మధ్య కాలంలో రాష్ట్ర మూలధన వ్యయం ₹ 74,810 కోట్లుగా ఉంది. 2018-19లో గరిష్టంగా (₹ 19,976 కోట్లు) మరియు 2022-23లో కనిష్టంగా(₹ 7,244 కోట్లు) మూలధన వ్యయం అస్థిరత్వ సరళిని సూచిస్తోంది. గత సంవత్సరంతో పోల్చి చూసినట్లైన మూలధన వ్యయం ₹ 9,129 కోట్లు తగ్గింది.

ఆ విధంగా, రెవెన్యూ వ్యయం అధికమౌతూ కనిష్ట స్థాయిలో మూలధన ఆస్తుల కల్పన వల్ల రాష్ట్రంలో మౌలిక సదుపాయాలు, పరిశ్రమల అభివృద్ధి, డిమాండు సృష్టి, ఉపాధి అవకాశాల కల్పన, సంపద సృష్టి వంటి వాటిపై దీర్ఘకాల ప్రభావం చూపుతుంది.

*మూలధన వ్యయం ఆస్తుల ఉత్పత్తికి దారితీస్తుందనే వాస్తవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అంగీకరిస్తూనే, రెవెన్యూ వ్యయంలో గ్రామీణాభివృద్ధి, బలహీన వర్గాల ఆర్థిక సాధికారత, ఆదాయం, వ్యాపార కార్యకలాపాలకు తోడ్పడే విద్యుత్, రవాణా మొదలైన వాటిపై కూడా ఖర్చులు ఇమిడి ఉన్నాయని పేర్కొంది. ఇంకా, ఆంధ్రప్రదేశ్‌లో ప్రైవేటు పారిశ్రామిక పెట్టుబడులు కోవిడ్-19 తర్వాత ఊపందుకుంటున్నాయని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. రానున్న సంవత్సరాలలో ఉపాధి కల్పన, ఆదాయ సృష్టి ల ద్వారా ఈ పెట్టుబడుల మల్టీప్లయర్ ప్రభావం ఉండబోతుందని భావించడమైంది.*

రెవెన్యూ వ్యయం గ్రామీణాభివృద్ధి, బలహీనవర్గాల ఆర్థిక సాధికారత, ఆదాయ, వ్యాపార కార్యకలాపాలకు తోడ్పడే విద్యుత్, రవాణా మొదలైన వాటిపై చేసే ఖర్చులు ఉంటాయి. ఇది అంగీకారయోగ్యం అయినప్పటికీ, "క్యాపెక్స్‌పై ఖర్చు చేసే ప్రతి రూపాయికి ఆర్థిక వ్యవస్థలో సంచిత మల్టీప్లయర్ ప్రభావం ₹ 4.8 కి దారి తీస్తుందనే వాస్తవాన్ని ప్రస్తావించడం సముచితం. అయితే రెవెన్యూ వ్యయానికి, సంబంధించి ప్రతి రూపాయి ఖర్చు 0.96 సంచిత మల్టీప్లయర్ కు దారి తీస్తుంది. (మూలం: భారత ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖ, వ్యయ శాఖ, వార్షిక నివేదిక).

మూలధన ఆస్తులపై రాష్ట్ర ప్రభుత్వ పెట్టుబడి ఆదాయ సృష్టికి, ఆర్థిక వ్యవస్థ సమగ్రాభివృద్ధికి ఉత్ప్రేరకంగా పనిచేస్తుంది. 2022-23 సంవత్సరంలో, బడ్జెట్ లో అంచనా వేసిన ₹ 30,680 కోట్ల మొత్తంలో ₹ 7,244 కోట్లు మాత్రమే మూలధన వ్యయం కోసం ఖర్చు చేయడం జరిగినది. ఇది అంచనా వేసిన మొత్తంలో 23.61 శాతంగా ఉంది. 2022-23 మధ్యకాలంలో మూలధన వ్యయం జీఎస్‌డీపీలో 0.55 శాతంగా ఉంది. అందువల్ల, రెవెన్యూ వ్యయం నుండి పొందే ప్రయోజనాలు స్వల్పకాలికంగా ఉంటాయి. మూలధన వ్యయం ద్వారా మౌలిక సదుపాయాల కల్పన, ఉపాధి కల్పన, డిమాండ్ పెంపుదల, రాబడి పెంపుదల, దీర్ఘకాలంలో ఆర్థిక వ్యవస్థ సుస్థిరతకు మార్గం సుగమం చేస్తుందని ఆడిట్ అభిప్రాయపడింది. మూలధన వ్యయం కోసం బడ్జెట్ కేటాయింపులకు ప్రాధాన్యత ఇవ్వాలని సిఫార్సు చేయడమైంది.

కార్యకలాపాల విషయంలో, రాష్ట్ర మొత్తం వ్యయం ₹2,10,272 కోట్లలో సామాన్య సేవల (వడ్డీ చెల్లింపులతో సహా) సాంఘిక సేవలు, ఆర్థిక సేవలు పై వ్యయం మరియు ఇతరాలు కలిసి ఉన్నాయి. 2018-19 నుండి 2022-23 సంవత్సరాలలో వివిధ రంగాల సాపేక్ష వాటాలను **పట్టిక 2.16** లో చూపడమైనది.

**పట్టిక 2.16: రాష్ట్ర వ్యయంలో వివిధ రంగాల సాపేక్ష వాటాలు**

**(*శాతంలో*)**

| పరామితులు | 2018-19 | 2019-20 | 2020-21 | 2021-22 | 2022-23 |
|---|---|---|---|---|---|
| సాధారణ సేవలు | 27.3 | 31.58 | 32.58 | 33.27 | 30.38 |
| సామాజిక సేవలు | 44.64 | 45.24 | 41.15 | 42.64 | 42.37 |
| ఆర్థిక సేవలు | 26.79 | 19.71 | 26.23 | 24.07 | 26.39 |
| ఇతరాలు (స్థానిక సంస్థలకు గ్రాంట్లు, అంతర్రాష్ట్ర సర్దుబాట్లు, ఋణాలు, అడ్వాన్సులు) | 1.27 | 3.47 | 0.04 | 0.02 | 0.86 |

***మూలం:** ఆయా సంవత్సరాల ఆర్థిక పద్దులు*

**పట్టిక 2.16** లో వివిధ రంగాలకు జరిగిన కేటాయింపులను చూడగా, విద్య, ఆరోగ్యం, సాంఘిక సంక్షేమాలతో కూడిన సామాజిక రంగానికి ప్రధాన కేటాయింపులు జరిగాయి. **పట్టిక 2.17** లో ఎక్కడైతే గణనీయమైన కేటాయింపులు, ఖర్చు సామాజిక సేవల రంగం పరిధిలోని ప్రధానాంశాలను చూపడమైంది.

**పట్టిక 2.17: సామాజిక సేవల రంగంలో ప్రధానంగా జరిగిన వ్యయం**

(₹ కోట్లలో)

| ఖర్చు జరిగిన అంశాలు | 2018-19 | 2019-20 | 2020-21 | 2021-22 | 2022-23 |
|---|---|---|---|---|---|
| విద్య, క్రీడలు, కళలు మరియు సంస్కృతి | 19,587 | 26,643 | 24,205 | 25,796 | 26,158 |
| ఎస్‌సీ, ఎస్‌టీ, మరియు ఇతర బీసీల సంక్షేమము, సాంఘిక సంక్షేమము మరియు పోషణ | 28,334 | 28,146 | 30,314 | 29,304 | 34.964 |
| ఆరోగ్యము మరియు కుటుంబ సంక్షేమము | 7,400 | 7,538 | 9,511 | 11,271 | 11,488 |

*మూలం: ఆయా సంవత్సరాల ఆర్థిక పద్దులు*

2022-23 లో మొత్తం వ్యయంలో ఎస్‌సీ, ఎస్‌టీ మరియు ఇతర బీసీల సంక్షేమం, సాంఘిక సంక్షేమం, పోషణ 17 శాతం ఉండగా, ఆరోగ్యం మరియు కుటుంబ సంక్షేమం పై ఖర్చు ఐదు శాతం విద్య, క్రీడలు, కళలు, సంస్కృతి పై 12 శాతం ఉన్నట్లు పై పట్టిక సూచిస్తోంది.

## 2.5.2 2022-23 లో వ్యయంలో తగ్గుదల

### *2.5.2.1 రాష్ట్ర వాటాతో పాటుగా ల్యాప్స్ అయిన భారత ప్రభుత్వం నుండి పొందిన గ్రాంట్లు*

రాష్ట్ర అభివృద్ధి పథకాలకు (ప్రత్యక్ష బదిలీలు కాకుండా) కేంద్ర సహాయానికి సంబంధించిన నిధులను రాష్ట్ర సంచిత నిధికి భారత ప్రభుత్వం విడుదల చేస్తుంది. ఆ తర్వాత, రాష్ట్ర వాటాతో పాటు మొత్తం (పథకాల కోసం భాగస్వామ్య వాటా సరళి సాధారణంగా 60:40 లేదా 75:25 లేదా 90:10) ఏక నోడల్ ఏజెన్సీ ఖాతాలకు బదిలీ చేయడం జరుగుతుంది.

2022-23 లో రాష్ట్ర ప్రభుత్వం ₹ 1,741.36 కోట్లు మొత్తాన్ని (భారత ప్రభుత్వం వాటా ₹ 905.69 కోట్లు మరియు రాష్ట్ర వాటా ₹ 835.67 కోట్లు) ల్యాప్స్ చేసింది, పెద్ద మొత్తంలో లాప్స్ అయిన పథకాల వివరాలు (₹ 100 కోట్ల పైబడి)ను **పట్టిక 2.18** లో ఇవ్వడం జరిగింది.

**పట్టిక 2.18: రాష్ట్ర వాటాతో భారత ప్రభుత్వం విడుదల చేసిన గ్రాంట్లు ల్యాప్స్ చేయుటం**

(₹ కోట్లలో)

| క్రమ సంఖ్య | పథకం పేరు | మొత్తం |
|---|---|---|
| *భారత ప్రభుత్వ వాటా (ప్రతి సందర్భంలో ₹ 100 కోట్లు అంతకన్నా ఎక్కువ)* | | |
| 1 | జాతీయ గ్రామీణ తాగు నీటి కార్యక్రమం / జల్ జీవన్ మిషన్ | 430.68 |
| 2 | రాష్ట్రీయ ఉచ్చతర్ శిక్షా అభియాన్ | 162.41 |
| *రాష్ట్ర వాటా (ప్రతి సందర్భంలో ₹ 100 కోట్లు అంతకన్నా ఎక్కువ) సరిపోలుతుంది* | | |
| 3 | జాతీయ గ్రామీణ తాగు నీటి కార్యక్రమం / జల్ జీవన్ మిషన్ | 453.67 |
| 4 | ఆంధ్రప్రదేశ్ గిరిజన కులాల సంస్థ | 110.81 |

*బదిలీ చేయవలసిన కేంద్ర ప్రాయోజిత పథకాలకు సంబంధించిన నిధులలో ల్యాప్స్ అయిన మొత్తాలలో చాలా వరకు రీకన్సిలియేషన్ తర్వాత ఎస్ఎన్ఏ ఖాతాలకు బదిలీ చేయబడిందని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది (2023 జూలైలో).*

### *2.5.2.2 రాష్ట్ర ప్రాయోజిత పథకాల నిధులు ల్యాప్స్ చేయుటం*

రాష్ట్ర ప్రాయోజిత పథకాలకు సంబంధించిన నిధులలో రాష్ట్ర ప్రభుత్వం తన సొంత వనరుల నుండి 100 శాతం నిధులను సమకూరుస్తుంది. పథకాల నిధులు వినియోగించటానికి వితరణ కోసం బ్యాంక్ ఖాతాలకు లేదా పీడీ ఖాతాలకు బదిలీ చేయడం జరుగుతోంది.

2022-23 సంవత్సరంలో, రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రాయోజిత పథకాల క్రింద ₹ 7,346.35 కోట్ల మొత్తాన్ని ల్యాప్స్ చేసినట్లు గమనించడమైంది. అధిక మొత్తాల్లో (ప్రతి సందర్భంలో ₹ 100 కోట్లు లేదా అంతకంటే ఎక్కువ) ల్యాప్స్ అయిన పథకాల వివరాలు **పట్టిక 2.19**లో ఇవ్వబడ్డాయి.

**పట్టిక 2.19: రాష్ట్ర పథకం యొక్క నిధులు ల్యాప్స్ చేయటం**

**(₹ కోట్లలో)**

| రాష్ట్ర వాటాతో (ప్రతి సందర్భంలో ₹ 100 కోట్లు అంతకన్నా ఎక్కువ) | | |
|---|---|---|
| 1. | నాడు నేడు - పాఠశాలల్లో మౌలిక సదుపాయాల సౌకర్యాలు | 1000.00 |
| 2. | వైఎస్ఆర్ ఫించన్ కానుక | 901.69 |
| 3. | డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్య శ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ | 651.33 |
| 4. | సూక్ష్మ చిన్న, మధ్య తరహా పారిశ్రామిక అభివృద్ధి కోసం ప్రోత్సాహకాలు (ఎమ్ఎస్ఎమ్ఈఎస్) | 450.00 |
| 5. | కేంద్రీకృత ఔషధాలు, డ్రగ్స్ కొనుగోలు | 391.36 |
| 6. | ఎస్‌యూ - బీసీ- డీ సంస్థలు | 364.04 |
| 7. | పారిశ్రామికాభివృద్ధికి ప్రోత్సాహకాలు | 354.88 |
| 8. | వెనుకబడిన తరగతుల వారికి వై ఎస్ఆర్ ఫించన్ కానుక | 304.74 |
| 9. | ధరల స్థిరీకరణ నిధి రూ. 3,000 కోట్లు తిరిగి భర్తీ చేయడం | 301.46 |
| 10. | ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి సహాయం | 300.51 |
| 11. | ఎస్‌యూ - బీసీ-బీ సంస్థలు | 271.53 |
| 12. | రాజమండ్రి, ఏలూరు, నంద్యాలలో కొత్త వైద్య కళాశాలలు | 226.82 |
| 13. | ఎస్‌యూ - బీసీ-ఏ సంస్థలు | 215.59 |
| 14. | ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాల సంస్థలు | 206.45 |
| 15. | ఆంధ్రప్రదేశ్ పట్టణాభివృద్ధి, మౌలిక సదుపాయాల సంస్థ లిమిటెడ్‌కు సహాయం | 200.00 |
| 16. | ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపు సంక్షేమ, అభివృద్ధి సంస్థ లిమిటెడ్ | 195.07 |
| 17. | పారిశ్రామిక అభివృద్ధి కోసం ఎస్‌సీ పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహకాలు | 175.00 |
| 18. | ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక వసతుల సంస్థ | 100.00 |

పై పథకాలకు సంబంధించిన నిధులను ఖర్చు చేయకుండా ల్యాప్స్ చేయడం వల్ల పథకాల అమలులో జాప్యం అవుతుంది. ఇంకా, సంవత్సరాలు గడిచేకొద్దీ కొత్త పథకాలను ప్రవేశపెట్టడం లేదా విలీనం చేయడం లేదా ఇప్పటికే ఉన్న పథకాలు/విధానాలను సవరించడం వల్ల నిధుల వినియోగంపై పరిశీలన సాధ్యం కాకపోవచ్చు.

## 2.5.3 రెవెన్యూ వ్యయం

ప్రస్తుత స్థాయిలో సేవలను నిర్వహించడం కొరకు, పాత బకాయిలు తీర్చడం కోసం రెవెన్యూ ఖర్చులను చేస్తారు. కాబట్టి, ఈ ఖర్చుల వల్ల రాష్ట్ర మౌలిక సదుపాయాలకు గానీ, సేవల పరిధికి గానీ అదనపు ప్రయోజనం ఏమి ఉండదు.

2022-23 సంవత్సరంలో రెవెన్యూ వ్యయం జీఎస్‌డీపీలో 15.27 శాతంగా ఉంది. ఇది కేటాయించిన బడ్జెట్ (₹ 2,08,261 కోట్లు) లోపునే ఉంది. గత సంవత్సరం రెవెన్యూ వ్యయంతో పోలిస్తే ఈ సంవత్సరం 26.45 శాతం పెరిగింది.

**పట్టిక 2.20: రెవెన్యూ వ్యయం - ప్రాథమిక పరామితులు**

| పరామితులు | 2018-19 | 2019-20 | 2020-21 | 2021-22 | 2022-23 |
|---|---|---|---|---|---|
| మొత్తం వ్యయం (టిఈ) (₹ కోట్లలో) | 1,50,415 | 1,55,076 | 1,73,367 | 1,77,674 | 2,10,272 |
| రెవెన్యూ ఖర్చు (ఆర్ఈ) (₹ కోట్లలో) | 1,28,570 | 1,37,475 | 1,52,677 | 1,59,163 | 2,01,255 |
| రెవెన్యూ ఖర్చు వృద్ధి రేటు (శాతంలో) | 6.07 | 6.93 | 11.06 | 4.25 | 26.45 |
| మొత్తం వ్యయంలో రెవెన్యూ ఖర్చు శాతం | 85.48 | 88.65 | 88.07 | 89.58 | 95.71 |
| ఆర్ఈ/జీఎస్‌డీపీ (శాతంలో) | 14.72 | 14.85 | 15.96 | 14.04 | 15.27 |
| రెవెన్యూ రాబడులలో రెవెన్యూ ఖర్చు శాతం | 112.12 | 123.81 | 130.34 | 105.72 | 127.56 |
| రెవెన్యూ వ్యయ చలన గుణం | | | | | |
| జీఎస్‌డీపీతో (నిష్పత్తి) | 0.54 | 1.16 | 3.31 | 0.23 | 1.63 |
| రెవెన్యూ రాబడులతో (నిష్పత్తి) | 0.66 | -2.18 | 2.01 | 0.15 | 5.52 |

*మూలం: ఆయా సంవత్సరాల ఆర్థిక పద్దులు*

జీఎస్‌డీపీ ఒక శాతం పెరుగుదలతో పోలిస్తే రెవెన్యూ వ్యయాలు 1.63 శాతం పెరుగుదల జీఎస్‌డీపీలో రెవెన్యూ వ్యయ చలన గుణాన్ని సూచిస్తుంది. ఆ పైన, గత ఐదేళ్లలో రెవెన్యూ వసూళ్లతో పోలిస్తే రెవెన్యూ ఖర్చులు అధికంగా ఉన్నాయి, రెవెన్యూ రాబడులలో ఒక శాతం పెరుగుదల ఉంటే రెవెన్యూ వ్యయం 5.52 శాతం పెరిగింది. ఇది మూలధన వ్యయం కంటే రెవెన్యూ వ్యయానికి ప్రభుత్వం ఋణంపై రాష్ట్రం ఆధారపడటాన్ని సూచిస్తోంది.

**పటం 2.8: రెవెన్యూ ఖర్చుల కూర్పు (శాతంలో)**




2022-23 సంవత్సరంలో, రాష్ట్ర ప్రభుత్వ మొత్తం వ్యయంలో ప్రస్తుత అవసరాల కోసం చేసే రెవెన్యూ వ్యయమే 95.71 శాతం ఉంది. ఇక మౌలిక వసతులు, ఆస్తుల కల్పన కోసం ఖర్చు చేయడానికి కేవలం 4.29 శాతం మాత్రమే మిగిలింది. ఇంకా, 2022-23 సంవత్సరంలో రెవెన్యూ వ్యయాన్ని 78.39 శాతం రెవెన్యూ రాబడుల (₹ 1,57,768 కోట్లు) నుండి ఖర్చు చేయడం జరిగింది. మిగతా ₹43,487 కోట్లు (21.61 శాతం) ఋణంగా పొందిన నిధుల నుండి ఖర్చు చేయడం జరిగింది.

గత సంవత్సరంతో పోలిస్తే 2022-23 సంవత్సరంలో వివిధ రెవెన్యూ పద్దులలో హెచ్చుతగ్గులు **పట్టిక 2.21** లో చూపడమైనది.

**పట్టిక 2.21: 2021-22 తో పోలిస్తే 2022-23లో జరిగిన రెవెన్యూ ఖర్చు**

| పెద్ద పద్దులు | 2021-22 | 2022-23 | వ్యత్యాసం (శాతంలో) | కారణాలు |
|---|---|---|---|---|
| | (₹ కోట్లలో) | | | |
| **2236 – పోషణ** | 1,766.09 | 9,108.04 | 415.72 | బియ్యంపై రాయితీ పెరగడం వల్ల వ్యయం పెరిగింది |
| **2801 – విద్యుత్తు** | 10,850.73 | 18,007.97 | 65.96 | విద్యుత్ సరఫరా కొరకు సరఫరా చేసే సంస్థలకు ఋణాలు, విద్యుత్ రాయితీల చెల్లింపులో పెరిగిన ఆర్థిక సహాయం |
| **2216 - గృహ వసతి** | 2,177.41 | 8,358.63 | 283.88 | ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పట్టణ (పీఎమ్ఏవై--యూ) పై వ్యయం పెరగడం వలన |
| **2401 – పంటల నిర్వహణ** | 1,755.29 | 4,585.40 | 161.23 | "వైఎస్ఆర్ పీఎమ్ ఫసల్ భీమా యోజన, రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకం క్రింద వ్యయం పెరగడం వలన(ఆర్‌కేవీవై) |
| **3451 – సచివాలయ ఆర్థిక సేవలు** | -286.63 | 2,504.90 | 973.91 | మన బడి-నాడు నేడులో ఇప్పటికే ఖర్చు చేసిన మూలధన వ్యయాన్ని బదిలీ చేయడం వల్ల, ఏపీఆర్‌డీసీ, ఏసీడబ్ల్యూఆర్‌డీసీకి ఫైబర్ నెట్ లిమిటెడ్‌కు మొదలైన వాటికి విడుదల చేసిన ఆర్థిక సహాయం వల్ల ప్రధానంగా వ్యయం పెరిగింది. |
| **2217 – పట్టణాభివృద్ధి** | 4,414.85 | 5,836.19 | 32.19 | ఏపీటీఐడీసీఓకి ఆర్థిక సహాయం పెరగడం వలన |
| **2230 – కార్మిక, ఉపాధి మరియు నైపుణ్యాభివృద్ధి** | 172.39 | 474.56 | 175.28 | జాతీయ జీవనోపాధి మిషన్ (ఎన్ యూఎల్ ఎమ్), వైఎస్ఆర్ భీమా కోసం వ్యయం పెరగడం వలన |
| **2501 – గ్రామీణాభివృద్ధికి ప్రత్యేక కార్యక్రమాలు** | -59.12 | 133.76 | 326.25 | పీఎమ్‌కేఎస్‌వై క్రింద సమీకృత పరీవాహక ప్రాంత అభివృద్ధి కార్యక్రమానికి ఆంధ్ర ప్రదేశ్ త్రాగు నీటి సరఫరా కార్పొరేషన్ కు ఆర్థిక సహాయం నిమిత్తం వ్యయం పెరిగింది |
| **3456 – పౌరసరఫరాలు** | 219.81 | 403.15 | 83.41 | ఆహార సబ్సిడీకి సంబంధించి రాష్ట్ర పౌరసరఫరాల సంస్థకు ఆర్థిక సహాయం చేయడం వల్ల వ్యయం పెరిగింది |
| **2405 – మత్స్య సంపద** | 17.69 | 200.59 | 1033.92 | ప్రధానమంత్రి మత్స్య సంపద యోజనకు సంబంధించిన నిధులను ఎస్ఎన్ఏకి బదిలీ చేయడం వలన వ్యయం పెరిగింది |
| **2408 – ఆహార నిల్వ మరియు గిడ్డంగులు** | 63.30 | 205.63 | 224.85 | ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల కోసం వ్యయం పెరగడం వలన |
| **2851 – గ్రామ మరియు చిన్న తరహా పరిశ్రమలు** | 498.71 | 98.02 | -80.35 | సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల (ఎమ్ఎస్ఎమ్ఈలు) కోసం పారిశ్రామిక అభివృద్ధికి ఇచ్చే ప్రోత్సాహకాల ఖర్చు తగ్గడం వల్ల వ్యయం తగ్గింది. |
| **2700 – భారీ నీటి పారుదల** | 990.56 | 619.53 | -37.46 | ఏపీడబ్ల్యూఆర్ డీసీకి ఆర్థిక సహాయం తగ్గించడం వల్ల వ్యయం తగ్గింది |
| **2015 – ఎన్నికలు** | 188.39 | -91.49 | -148.56 | అధిక చెల్లింపుల రీకవరీలు తగ్గించడం వల్ల వ్యయం తగ్గింది |
| **2852 – పరిశ్రమలు** | 307.03 | 98.42 | -67.94 | పారిశ్రామికాభివృద్ధి ప్రోత్సాహకాల వ్యయం తగ్గడం వలన వ్యయం తగ్గింది. |

### 2.5.3.1 తప్పనిసరి ఖర్చులు

రెవెన్యూ పద్దు క్రింద ప్రభుత్వం చేసే తప్పనిసరి ఖర్చుల్లో ప్రధానంగా వడ్డీ చెల్లింపులు, జీతాలు, వేతనాలు, పింఛన్లు ఉంటాయి. ఇది ప్రభుత్వ వనరులపై మొదటిగా ఛార్జ్ చేయబడతాయి.

పైన పేర్కొన్నవి కాకుండా, మూలధన వ్యయం మొదలైన వెసులుబాటుతో కూడిన లావాదేవీల మాదిరిగా కాకుండా, సాధారణ రీతిలో మార్చలేని లేదా పరివర్తన చెందని లేదా వార్షిక ప్రాతిపదికన చట్టబద్ధంగా చేయవలసిన వెసులుబాటు లేని స్థిర వ్యయంలో కొన్ని అంశాలు ఉన్నాయి. ఉదాహరణకు, క్రింది అంశాలను వెసులుబాటు లేని స్థిర వ్యయంగా పరిగణించవచ్చు:

(i) స్థానిక సంస్థలకు బదిలీలు - జీతభత్యాల కోసం స్థానిక సంస్థలకు చట్టబద్ధమైన సంక్రమణ (మూలధన వ్యయం కోసం బదిలీ).

(ii) రిజర్వు నిధులకు చట్ట బద్ధంగా చేయాల్సిన బదిలీలు రాష్ట్ర విపత్తు నిర్మూలన/ప్రతిస్పందన నిధి (ఎస్‌డీఎమ్ఎఫ్/ఎస్‌డీఆర్ఎఫ్) మొదలైనవి.

(iii) అగంతుక నిధిని తిరిగి భర్తీచేయడం - సంవత్సరంలోపు తిరిగి భర్తీ చేయాల్సిన మొత్తం.

(iv) చట్టబద్ధంగా రిజర్వ్ ఫండ్‌కు / ఇతర సంస్థకు బదిలీ చేయాల్సిన సుంకం.

(v) కేంద్ర నిధికిగాను సీఎస్ఎస్ వాటాకు జోడించి - ఎస్ఎన్ఏలకు బదిలీ చేయాల్సిన రాష్ట్ర వాటా/రాష్ట్రం ఖర్చు చేసింది.

(vi) పెట్టుబడిగా భావించి, వడ్డీ చెల్లించాల్సిన నిధుల నిల్వలపై చెల్లించే వడ్డీ, ప్రజా ఋణాలపై చెల్లించే వడ్డీ -"ఛార్జ్‌డ్ వ్యయం – వడ్డీ చెల్లింపు."

తప్పనిసరి ఖర్చులు పెరుగుతూ ఉంటే ఇతర ముఖ్య రంగాలైన పరిశ్రమలు, మౌలిక వసతులు, వైద్య, ప్రజారోగ్యం వంటి వాటికి కేటాయింపులలో రాష్ట్ర ప్రభుత్వానికి వెసులుబాటు తగ్గిపోతుంది. 2018-19 నుండి 2022-23 మధ్య కాలంలో ఈ అంశాలపై చేసిన ఖర్చుల వివరాలను **పట్టిక 2.22** లో పేర్కొనడమైనది.

**పట్టిక 2.22: నిబద్ధ, స్థిర వ్యయంలోని భాగాలు**

**(₹ కోట్లలో)**

| నిబద్ధ వ్యయం లోని అంశాలు | 2018-19 | 2019-20 | 2020-21 | 2021-22 | 2022-23 |
|---|---|---|---|---|---|
| **జీతాలు, వేతనాలు** | 35,240 | 38,449 | 43,052 | 44,000 | 53,867 |
| **పింఛన్లు** | 15,291 | 17,385 | 17,470 | 20,327 | 22,584 |
| **వడ్డీ చెల్లింపులు** | 15,342 | 17,653 | 20,018 | 22,165 | 25,492 |
| **మొత్తం** | **65,873** | **73,487** | **80,540** | **86,492** | **1,01,943** |
| **వెసులుబాటు కాని/స్థిర వ్యయం యొక్క అంశాలు** | **2018-19** | **2019-20** | **2020-21** | **2021-22** | **2022-23** |
| స్థానిక సంస్థలకు చట్టబద్ధమైన బదిలీలు | 1,446 | 3,058 | 3,712 | 2,352 | 1,582 |
| రిజర్వు నిధులకు సహకారం | 401 | 210 | 372 | 298 | 313 |
| అత్యవసర నిధిని తిరిగి భర్తీ చేయడం | 0 | 9 | 0 | 0 | 1 |
| రిజర్వు నిధి/ఇతర సంస్థకు బదిలీ చేసిన సుంకం | 0 | 0 | 244 | 421 | 581 |
| వచ్చిన కేంద్ర నిధికి ప్రతిగా సీఎస్ఎస్ వాటాకు జోడింపు | 6,013 | 5,024 | 5,619 | 5,261 | 6,321 |

| నిబద్ధ వ్యయం లోని అంశాలు | 2018-19 | 2019-20 | 2020-21 | 2021-22 | 2022-23 |
|---|---|---|---|---|---|
| పెట్టుబడిగా భావించి వడ్డీ చెల్లించాల్సిన నిధులపై వడ్డీ చెల్లింపు | 0 | 0 | 0 | 0 | 0 |
| **మొత్తం** | **7,860** | **8,301** | **9,974** | **8,332** | **8,798** |
| **రెవెన్యూ రాబడులలో వాటా శాతంలో (ఆర్ఆర్)** | **2018-19** | **2019-20** | **2020-21** | **2021-22** | **2022-23** |
| **జీతాలు, వేతనాలు** | 30.73 | 34.63 | 36.75 | 29.23 | 34.14 |
| **పింఛన్లు** | 13.33 | 15.66 | 14.91 | 13.50 | 14.31 |
| **వడ్డీ చెల్లింపులు** | 13.38 | 15.90 | 17.09 | 14.72 | 16.16 |
| **మొత్తం** | **57.44** | **66.18** | **68.76** | **57.45** | **64.62** |
| **వెసలుబాటు కాని/స్థిర వ్యయం** | **6.85** | **7.48** | **8.49** | **5.53** | **5.58** |
| **రెవెన్యూ ఖర్చులో వాటా శాతం (ఆర్ఈ)** | **2018-19** | **2019-20** | **2020-21** | **2021-22** | **2022-23** |
| **జీతాలు, వేతనాలు** | 27.41 | 27.97 | 28.20 | 27.64 | 26.77 |
| **పింఛన్లు** | 11.89 | 12.65 | 11.44 | 12.77 | 11.22 |
| **వడ్డీ చెల్లింపులు** | 11.93 | 12.84 | 13.11 | 13.93 | 12.67 |
| **మొత్తం** | **51.24** | **53.45** | **52.75** | **54.34** | **50.65** |
| **వెసలుబాటు కాని/స్థిర వ్యయం** | **6.11** | **6.04** | **6.52** | **5.23** | **4.37** |

***మూలం:*** *ఆయా సంవత్సరాల ఆర్థిక పద్దులు మరియు ప్రిన్సిపల్ ఏజీ (ఎ & ఈ) కార్యాలయము, ఆంధ్రప్రదేశ్ యొక్క సమాచారం.;*

***గమనిక:*** జీతాలు, వేతనాలలో సహాయక గ్రాంట్లు నుండి చెల్లించిన జీతాలు, వర్క్ ఛార్జ్ చేసే సిబ్బంది ఖర్చు, ఉద్యోగుల ఆరోగ్య పథకానికి యాజమాని జమ చేసిన చందా కలిపి ఉన్నాయి.; ఎస్‌డీహెచ్-060 – "జీఐఏ- జీతాలు", ఎస్‌డీహెచ్– 070 "వర్క్ ఛార్జ్డ్ సిబ్బంది" మొదలైన అదనపు జీతం వంటి అంశాలను చేర్చడం వల్ల మునుపటి నివేదికలతో జీతాలు & వేతనాల క్రింద ఉన్న గణాంకాలలో వ్యత్యాసం ఏర్పడింది.

**పటం 2.9: రెవెన్యూ ఖర్చులో తప్పనిసరి ఖర్చుల వాటా (శాతంలో)**




### జీతాలు, వేతనాలు

2022-23 సంవత్సరంలో జీతాలు, వేతనాలపై వ్యయం (₹ 53,867 కోట్లు) ఖర్చు గత ఏడాది కంటే 22.43 శాతం (₹ 9,867 కోట్లు) పెరిగింది. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సవరించిన వేతన స్కేళ్లు అమలు చేయడం వల్ల ప్రధానంగా ఈ పెరుగుదల ఉంది.

### పింఛన్లు

2022-23 సంవత్సరంలో, రాష్ట్ర ప్రభుత్వ పింఛనుదారులకు పింఛను, ఇతర పదవీ విరమణ ప్రయోజనాలపై ఖర్చు (₹ 22,584 కోట్లు) గత సంవత్సరం కంటే 11.10 శాతం (₹ 2,257 కోట్లు) పెరిగింది. మునుపటి సంవత్సరంతో పోల్చినప్పుడు, ప్రధానంగా వార్ధక్య పదవీ విరమణ, ఇతర పదవీ విరమణ భత్యాలు (₹ 12,658 కోట్లు), ₹ 1,683 కోట్ల మేర పెరిగాయి; కుటుంబ పింఛన్లు (₹ 5,009 కోట్లు), ₹ 848 కోట్లు పెరిగాయి. ఫించన్ల కమ్యూటెడ్ విలువ చెల్లింపుల వ్యయం (₹ 2,058 కోట్లు), ₹ 984 కోట్లు పెరిగింది.

### వడ్డీ చెల్లింపులు

2022-23 లో, వడ్డీ చెల్లింపులు (₹ 25,492 కోట్లు) గత సంవత్సరం కంటే 15.01 శాతం (₹ 3,327 కోట్లు) పెరిగాయి. వడ్డీ చెల్లింపుల ఖర్చుల్లో ప్రధానంగా మార్కెట్టు ఋణాలపై వడ్డీ (₹ 21,510 కోట్లు), ఇతర అంతర్గత ఋణాలపై వడ్డీ (₹ 1,077 కోట్లు) కేంద్ర ప్రభుత్వ జాతీయ చిన్న మొత్తాల పొదుపు నిధి (ఎన్ఎస్ఎస్ఎఫ్)కి జారీ చేసిన ప్రత్యేక సెక్యూరిటీలపై వడ్డీ (₹ 863 కోట్లు) ఉన్నాయి.

### వెసులుబాటు లేని వ్యయం

2018-19 నుండి 2022-23 మధ్య కాలంలో వెసులుబాటు లేని వ్యయం హెచ్చుతగ్గుల ధోరణిని కనపరిచింది. రెవెన్యూ వ్యయంలో శాతంగా చూసినపుడు, ఈ స్థిర వ్యయం 2018-19లో 6.11 శాతం నుండి 2022-23లో 4.37 శాతానికి తగ్గింది. 2022-23లో, గత సంవత్సరం (₹ 8,798 కోట్లు) కంటే స్థిర వ్యయం (₹ 8,332 కోట్లు) 5.59 శాతం పెరిగింది.

### *2.5.3.2 జాతీయ పింఛను వ్యవస్థ*

2004 సెప్టెంబర్ 01 నాడు, ఆ తరువాత నియమించబడిన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు జాతీయ పింఛను వ్యవస్థ (ఎన్ పీ ఎస్) వర్తిస్తుంది. ఇది భాగస్వామ్య పింఛను పథకము. ప్రతి ఉద్యోగి తప్పనిసరిగా మూల వేతనం, కరువు భత్యాల్లో 10 శాతం చందాగా జమ చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఎన్‌పీఎస్ కొరకు దీనికి జతగా తన వాటా ఇస్తుంది. ప్రభుత్వం ఈ మొత్తాన్ని, ఎన్‌పీఎస్/సీపీఎస్ సభ్యుల వివరాలతో ఎన్‌పీఎస్ ట్రస్టు నియమించిన నిధి నిర్వాహకులైన జాతీయ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ (ఎన్ఎస్‌డీఎల్)కు బదలాయించాల్సి ఉంటుంది.

2014 సంవత్సరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన జరిగిన తరువాత నుండి ఇరు రాష్ట్రాలకూ కేటాయించాల్సిన ఎన్‌పీఎస్ నిల్వ ఉంది. కొద్ది సంవత్సరాలుగా కేటాయింపులు జరిగిన దరిమిలా 2022-23 సంవత్సరాంతానికి ₹ 365.43 కోట్ల ఇంకనూ కేటాయించాల్సిన నిల్వ మిగిలి ఉన్నది. 2022-23 సంవత్సరంలో ఎటువంటి కేటాయింపూ జరగలేదు.

ఉద్యోగుల, ప్రభుత్వ చందాలు, ఎన్ఎస్‌డీఎల్ కు వాటి బదలాయింపుల వివరాలు **పట్టిక 2.23** లో చూపడమైంది.

### పట్టిక 2.23: ఎన్‌పీఎస్ డిపాజిట్ ఖాతాలలో వాటాలు, ఎన్ఎస్‌డీఎల్ కు బదలాయింపుల వివరాలు

**(₹ కోట్లలో)**

| సంవత్సరం | చందా వివరాలు | | | | బదిలీ చేయబడిన నిధుల వివరాలు | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | ఉద్యోగుల వాటా | ప్రభుత్వ వాటా | ప్రభుత్వం తన వాటాగా బదిలీ చేసినది అదనం (+) / లోటు (-) చందా (2-3) | మొత్తం చందా (2+3) | ఖజానా కరెంటు ఖాతాకు బదిలీ చేయబడిన నిధులు (ఎన్ఎస్‌డీఎల్ కు బదిలీ చేసే నిమిత్తం) | లబ్ధిదారులకు చెల్లించిన నిధులు | నికర వాపసులు (+) మరియు తిరిగి బదలాయింపు (-) | బదిలీ చేసిన మొత్తంలో లోటు {(5+8)-(6+7) } |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 2014-15 | 276.48 | 300.58 | -24.1 | 577.06 | 830.45 | అందుబాటులో లేదు | | |
| 2015-16 | 491.46 | 494.84 | -3.38 | 986.3 | 1056.66 | | | |
| 2016-17 | 580.39 | 529.78 | 50.61 | 1,110.17 | 1,076.47 | | | |
| 2017-18 | 668.42 | 696.72 | -28.3 | 1,365.14 | 1,397.58 | | | |
| 2018-19 | 765.02 | 320.58 | 444.44 | 1,085.60 | 652.89 | | | |
| 2019-20 | 782.05 | 969.93 | -187.88 | 1,751.98 | 1,694.11 | | | |
| 2020-21 | 798.73 | 864.33 | -65.6 | 1,663.06 | 1,961.65 | | | |
| 2021-22 | 968.34 | 1,018.46 | -50.12 | 1,986.80 | 2,052.06 | | | |
| 2022-23 | 1,512.55 | 972.61 | 539.94 | 2,485.16 | 2,324.26 | | | |

***మూలం**: పీఏజీ (ఏ&ఈ) కార్యాలయం అందించిన సమాచారం;*

2022-23 సంవత్సరంలో, డిఫైన్డ్ కాంట్రిబ్యూటరీ ఫించన్ పథకం(ఎన్‌పీఎస్)కి మొత్తం సహకారం ₹ 2,485.16 కోట్లు (ఉద్యోగుల చందా ₹ 1,512.55 కోట్లు, ప్రభుత్వ చందా ₹ 972.61 కోట్లతో సహా ఫారిన్ సర్వీసులో ఉన్న ఉద్యోగుల ఖాతా ప్రజా పద్దులో ₹ 8.06 కోట్లు చెల్లించడం జరిగింది). రాష్ట్ర ప్రభుత్వం ఎన్ పీఎస్ నిమిత్తంగా జమ అయిన మొత్తాలను బ్యాంకు కరెంట్ ఖాతాలో ఉంచుతుంది, ఆ మొత్తాన్ని బ్యాంకు కరెంట్ ఖాతా నుండి ఎన్ఎస్‌డీఎల్ /ట్రస్టీ బ్యాంక్‌కి బదిలీ చేస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన పద్దు 8342-117 డిఫైన్డ్ కాంట్రిబ్యూటరీ ఫించన్ పథకం కింద ₹ 2,930.97 కోట్ల మొత్తాన్ని ప్రజా పద్దుకు బదిలీ చేసింది, ₹ 2,770.07 కోట్లను కరెంట్ ఖాతాకు బదిలీ చేసింది.

బదిలీ చేయబడిన ₹ 2,770.07 కోట్లలో, ₹ 445.81 కోట్లను ప్రభుత్వం (ఖజానాలు) వివిధ చలాన్‌ల ద్వారా ఎమ్‌హెచ్ 2071కి తిరిగి జమ చేసింది. ఫలితంగా ఎన్ఎస్‌డీఎల్ కి ప్రభుత్వం బదలాయించిన మొత్తంలో లోటు ఉంది. ఈ విధంగా, రాష్ట్ర ప్రభుత్వం ఎన్ఎస్‌డీఎల్ కి బదిలీ చేసిన మొత్తం కేవలం ₹ 2,324.26 కోట్లు(₹ 2,770.07 కోట్లు - ₹ 445.81 కోట్లు). ప్రధాన పద్దు: 8342-117 కింద ₹ 511.34 కోట్ల ముగింపు నిల్వ (విభజన చేయని బ్యాలెన్స్ మినహాయించి) ఇంకా ఎన్ఎస్ డీఎల్ కి బదిలీ చేయలేదు. సరిపోలని, బదిలీ చేయని మొత్తాలు, చెల్లించాల్సిన వడ్డీ, ఈ పథకం కింద ప్రభుత్వం బకాయిలను సూచిస్తాయి. ఎన్‌పీఎస్‌కి రాష్ట్ర ప్రభుత్వ చందాలో ₹ 539.94 కోట్లు (₹ 1,512.55 కోట్లు-₹ 972.61 కోట్లు) లోటు ఉంది. దీని ఫలితంగా ఆ మేరకు వ్యయం తక్కువగా చూపడం జరిగింది.

### *2.5.3.3 రాయితీలు*

2018-19 నుండి 2022-23 వరకు ప్రభుత్వ శాఖల వారీగా రాయితీల వివరాలను **పట్టిక 2.24** లో ఇవ్వడమైనది.

**పట్టిక 2.24: 2018-19 నుండి 2022-23 వరకు ప్రభుత్వ శాఖల వారీగా ఇచ్చిన రాయితీలు**

**(₹ కోట్లలో)**

| ప్రభుత్వ శాఖలు | 2018-19 | 2019-20 | 2020-21 | 2021-22 | 2022-23 |
|---|---|---|---|---|---|
| **పౌర సరఫరాలు** | 340 | 396 | 0.23 | 503 | 7,404 |
| **విద్యుచ్ఛక్తి** | 1,250 | 5,248 | 4,370 | 8,504 | 9,966 |
| **వ్యవసాయ ఇతర అనుబంధ కార్యకలాపాలు** | 408 | 381 | 214 | 4,161 | 4,325 |
| **ఇతరాలు** [15] | 354 | 318 | 364 | 1,521 | 1,399 |
| **మొత్తం రాయితీ** | **2,352** | **6,343** | **4,948** | **14,689** | **23,004** |
| **మొత్తం రెవెన్యూ వ్యయం (ఆర్ఇ)** | 1,28,570 | 1,37,475 | 1,52,677 | 1,59,163 | 2,01,255 |
| **రెవెన్యూ వ్యయంలో రాయితీల శాతం** | 1.83 | 4.61 | 3.24 | 9.23 | 11.43 |

***మూలం:*** *సంబంధిత సంవత్సరాల ఆర్థిక పద్దులు*

పై పట్టికను పరిశీలించగా, గత ఏడాది (₹ 14,689 కోట్లు) తో పోలిస్తే రాయితీలపై ఈ ఏడాది చేసిన మొత్తం ఖర్చు ₹ 23,004 కోట్లు (అంతర్నిహిత రాయితీలు మినహాయించి) ₹ 8,315 కోట్లు (56.61 శాతం) మేర పెరిగింది. బియ్యంపై సబ్సిడీ (పౌర సరఫరాల శాఖ) గత ఏడాది కంటే ₹ 6,896 కోట్లు పెరగడం ఈ పెరుగుదలకు ప్రధాన కారణం. 2022-23లో ఇంధన శాఖకు విడుదల చేసిన మొత్తం సబ్సిడిలో ₹ 9,351 కోట్లు (93.83 శాతం), వైఎస్ఆర్ తొమ్మిది గంటల ఉచిత విద్యుత్తు సరఫరా పథకాన్ని అమలుకై ఉద్దేశించడమైంది. పైన పేర్కొన్న మొత్తం సబ్సిడీలలో పౌరసరఫరాలు, ఇంధనం మరియు వ్యవసాయ శాఖ కలిపి 94.31 శాతం వాటాను కలిగి ఉన్నాయి.

**అంతర్నిహిత (ఇంప్లిసిట్) రాయితీలు**

ప్రభుత్వం వస్తువులు మరియు సేవల ఖర్చు మొత్తం ధర కంటే తక్కువ ధరకు సామాజిక, ఆర్థిక వస్తువులు/సేవలను ప్రభుత్వం అందించినప్పుడు అంతర్నిహిత రాయితీలు ఏర్పడతాయి. ఇది పరోక్షంగా లేదా వస్తు రూపేణా ఉండవచ్చు లేదా రాయితీలుగా ఇవ్వవచ్చు.

2022-23 లో అంతర్నిహిత రాయితీల వివరాలు **పట్టిక 2.25** లో చూపడమైంది.

**పట్టిక 2.25: 2022-23 లో అంతర్నిహిత రాయితీల వివరాలు**

**(₹ కోట్లలో)**

| క్రమ.సంఖ్య | పథకం | మొత్తం |
|---|---|---|
| 1 | మత్స్యకారుల పడవలకు డీజిల్ రాయితీలు | 3.31 |

**పట్టిక 2.22**లో చూపిన ₹ 23,004 కోట్ల మొత్తానికి అదనంగా, అంతర్నిహిత రాయితీ ₹ 3.31 కోట్ల మొత్తాన్ని పరిగణనలోకి తీసుకుంటే, ప్రభుత్వం మొత్తం రాయితీలకుగాను ₹ 23,007 కోట్లు ఖర్చు చేసింది. ఇది మొత్తం వ్యయంలో 11.43 శాతం.

### *2.5.3.4 స్థానిక సంస్థలు, ఇతర సంస్థలకు ఆర్థిక సాయం*

రాష్ట్ర ప్రభుత్వం 2018-19 నుండి 2022-23 మధ్య కాలంలో స్థానిక సంస్థలకు, ఇతర సంస్థలకు గ్రాంట్ల రూపంలో ఇచ్చిన ఆర్థిక సాయం (కేంద్ర ప్రభుత్వం నుండి పొందిన సహాయక గ్రాంట్లతో సహా) వివరాలను **పట్టిక 2.26** లో ఇవ్వడమైనది.

15 పరిశ్రమలు మరియు వాణిజ్యం, మైనారిటీ సంక్షేమం, సమాచార సాంకేతిక పరిజ్ఞానం మరియు కమ్యూనికేషన్, పంచాయతీ రాజ్, సాంఘిక సంక్షేమం, మహిళలు, పిల్లల మరియు వికలాంగుల సంక్షేమం, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖలు

**పట్టిక 2.26: స్థానిక సంస్థలు , ఇతర సంస్థలకు ఆర్థిక సాయం**

(₹ కోట్లలో)

| | 2018-19 | 2019-20 | 2020-21 | 2021-22 | 2022-23 |
|---|---|---|---|---|---|
| **(ఎ) స్థానిక సంస్థలు** | **12,132** | **14,566** | **16,830** | **17,011** | **25,664** |
| నగరపాలక సంస్థలు, పురపాలక సంఘాలు | 3,775 | 4,157 | 3,552 | 4,996 | 11,757 |
| జిల్లా పరిషత్తులు, ఇతర పంచాయతీరాజ్ సంస్థలు | 8,357 | 10,409 | 13,278 | 12,015 | 13,907 |
| **(బి) ఇతరులు** | **48,663** | **45,349** | **56,837** | **49,071** | **54,626** |
| విద్యాసంస్థలు (ఎయిడెడ్ పాఠశాలలు, ఎయిడెడ్ కళాశాలలు, విశ్వవిద్యాలయాలు, మొదలైనవి) | 9,613 | 10,048 | 10,967 | 10,987 | 12,302 |
| ఆసుపత్రులు, ఇతర ధార్మిక సంస్థలు | 3,411 | 3,224 | 4,293 | 5,894 | 5,338 |
| అభివృద్ధి సంస్థలు | 6 | 5 | 12 | 6 | 6 |
| సహకార సంస్థలు | 543 | 9,487 | 981 | 11 | 1,707 |
| ఇతరాలు/ఇతర సంస్థలు [16] | 35,090 | 22,585 | 40,854 | 32,173 | 35,273 |
| **మొత్తం*** | **60,795** | **59,915** | **73,667** | **66,082** | **80,290** |
| **జీతాల కోరకు సహాయ గ్రాంట్లు** | 9,952 | 11,637 | 13,354 | 13,108 | 17,065 |
| **మూలధన ఆస్తుల సృష్టి కోసం సహాయ గ్రాంట్లు** | 3,301 | 655 | 509 | 844 | 1,171 |
| **వేతనేతర అవసరాలకు సహాయ గ్రాంట్లు** | 47,542 | 47,623 | 59,804 | 52,130 | 62,054 |
| **వస్తు రూపంలో ఇవ్వబడిన సహాయ గ్రాంట్లు** | రాష్ట్ర ప్రభుత్వం సమాచారం అందించలేదు | | | | |
| **రెవెన్యూ వ్యయంలో ఈ ఆర్థిక సాయం శాతం** | **47.29** | **43.58** | **48.25** | **41.52** | **39.89** |

*మూలం: సంబంధిత సంవత్సరాల ఆర్థిక పద్దులు ; * ఇందులో సహాయక గ్రాంట్ల నుండి చెల్లించిన జీతాలు కూడా ఉన్నాయి..*

2022-23 లో స్థానిక సంస్థలు, ఇతర సంస్థలకు ఇచ్చిన ఆర్థిక సాయం గత సంవత్సరంతో పోలిస్తే ఈ క్రింది కారణాల వలన 21.50 శాతం (₹ 14,208 కోట్లు) పెరిగింది.

(i) నగర పాలక సంస్థలు, పురపాలక సంఘాలకు ఆర్థిక సాయం 135.33 శాతం (₹ 6,761 కోట్లు) మేర పెరగడం.

(ii) ఏపీ టీడ్కో ఋణాన్ని తీర్చడం, మూలధన ఆస్తుల పెరుగుదల కోసం ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (పట్టణాల)కు ఆర్థిక సహాయం 199.48 శాతం (₹ 4,987 కోట్లు) పెరగడం.

(iii) రెవెన్యూ పరిహారం గ్రాంట్ (విద్యుత్ రంగ సంస్కరణల క్రింద నష్టాల) క్రింద డిస్కమ్‌లకు ఇచ్చిన ₹ 3,876 కోట్ల ఆర్థిక సహాయం.

(iv) ఆంధ్రప్రదేశ్ కాపు సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్‌కు ఆర్థిక సహాయం 280.10 శాతం (₹ 2,557 కోట్లు) పెరగడం.

(v) విద్యుత్ బాండ్ల చెల్లింపుల నిమిత్తం ఆంధ్రప్రదేశ్ ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ లిమిటెడ్‌కు ఆర్థిక సహాయం 282.00 శాతం (₹1,788 కోట్లు) పెరగడం.

(vi) జిల్లా ప్రజా పరిషత్తులకు బోధన గ్రాంట్లు 22.04 శాతం (₹ 1,366 కోట్లు) పెరగడం.

(vii) ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాల కార్పొరేషన్‌కు ఆర్థిక సహాయం 147.02 శాతం (₹ 1,012 కోట్లు) పెరగడం.

ఈ ఏడాది గ్రాంట్లు పొందిన ప్రధాన పథకాలు/ లబ్ధిదారులు (₹ 1,000 కోట్లు ఆపైన) **పట్టిక 2.27** లో ఇవ్వడమైనది.

[16] ఇందులో ఒకసారి గ్రాంటు పొందిన అభివృద్ధి సంస్థలు, స్వయం ప్రతిపత్తి సంస్థలు, ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రభుత్వేతర సంస్థలు ఉన్నాయి

**పట్టిక 2.27: ప్రధాన పథకాలు/లబ్ధిదారులు (₹ 1,000 కోట్లు ఆపైన)**

(₹ కోట్లలో)

| ప్రధాన పథకాలు/లబ్ధిదారులు | మొత్తం |
|---|---|
| జిల్లా ప్రజా పరిషత్తులకు బోధన గ్రాంట్లు | 7,565.62 |
| ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (అర్బన్) | 7,487.05 |
| రెవెన్యూ పరిహారం మంజూరు క్రింద డిస్కమ్‌లకు సహాయం (విద్యుత్ రంగ సంస్కరణల క్రింద నష్టాలు) | 3,875.92 |
| ఏపీఎస్‌డీసీ లిమిటెడ్‌కు ఏఆర్ఈటీ రాబడి కేటాయింపు | 3,740.61 |
| ఆంధ్రప్రదేశ్ కాపు సంక్షేమ, అభివృద్ధి సంస్థ | 3,470.13 |
| మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం | 3,377.47 |
| ఆంధ్రప్రదేశ్ ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ లిమిటెడ్‌కు విద్యుత్ బాండ్ల పై చెల్లింపుల నిమిత్తం సాయం | 2,421.54 |
| గ్రామ సచివాలయం | 2,331.73 |
| వెనుకబడిన తరగతుల వారికి వైఎస్ఆర్ పింఛను కానుక | 1,961.04 |
| వైఎస్ఆర్ పింఛను కానుక | 1,820.65 |
| ఎస్‌యూ - బీసీ-ఏ కార్పొరేషన్ | 1,800.65 |
| ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాల కార్పొరేషన్లు | 1,700.10 |
| ఎస్‌యూ - బీసీ-డీ కార్పొరేషన్ | 1,697.86 |
| ఏ పి డిస్కంలకు సాయం | 1,670.65 |
| ఎస్‌యూ - బీసీ-బీ కార్పొరేషన్ | 1,578.08 |
| డా . వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ | 1,548.67 |
| ఆంధ్రప్రదేశ్ పట్టణ & మౌలిక సదుపాయల అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపీటీఐడీసీఓ)కి సహాయం | 1,361.87 |
| సమగ్ర శిక్షా | 1,348.02 |
| ఎన్‌హెచ్‌ఎమ్ (ఎన్‌యూహెచ్‌ఎమ్ & ఎన్‌ఆర్‌హెచ్‌ఎమ్) | 1,232.67 |
| గ్రామ వాలంటీర్లు | 1,183.80 |
| ఆంధ్రప్రదేశ్ నీటి వనరుల అభివృద్ధి సంస్థకు సహాయం (ఏపీడబ్ల్యూఆర్‌డీసీ) | 1,177.09 |
| ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంక్షేమ, అభివృద్ధి సంస్థ | 1,109.12 |
| ఆంధ్రప్రదేశ్ కమ్మ సంక్షేమ, అభివృద్ధి సంస్థ | 1,012.11 |

***మూలం:*** 2022-23 సంవత్సరపు *ఆర్థిక పద్దులు మరియు ప్రిన్సిపల్ ఏజీ (ఎ & ఈ) కార్యాలయము, ఆంధ్రప్రదేశ్ యొక్క సమాచారం.;*

## 2.5.4 మూలధన వ్యయం

మూలధన వ్యయం ప్రాథమికంగా రోడ్లు, భవనాలు మొదలైన స్థిర మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడానికి చేసే ఖర్చు, దానికి రెవెన్యూ మిగులు/ఋణాలను వినియోగించడం జరుగుతుంది.

2018 -19 నుండి 2022-23 కాలంలో మూలధన వ్యయం సరళిని ***పటం 2.10***లో చూపడమైనది.

పటం 2.10: 2018-19 నుండి 2022-23 వరకు జరిగిన మూలధన వ్యయం సరళి




***మూలం:*** *సంబంధిత సంవత్సరాల ఆర్థిక పద్దులు, సంక్షిప్త బడ్జెటు*

2022-23లో, రాష్ట్ర ప్రభుత్వం యొక్క మూలధన వ్యయం (₹ 7,244 కోట్లు),రాష్ట్ర మొత్తం వ్యయం(₹ 2,10,272 కోట్లు) లో 3.45 శాతంగా ఉంది. 2022-23లో జీఎస్‌డీపీ నిష్పత్తిలో మూలధన వ్యయం 0.55 శాతంతో చాలా తక్కువగా ఉంది. 2022-23 లో బడ్జెట్ అంచనాల (₹ 36,080 కోట్లు) తో పోల్చినప్పుడు, మూలధన వ్యయం బడ్జెట్ కేటాయింపుల్లో 23.61 శాతం మాత్రమే ఉంది. మొత్తం మీద గత ఏడాదితో పోలిస్తే మూల ధన వ్యయంలో 55.76 శాతం తగ్గింది. 2018-19 నుండి 2022-23 సంవత్సరానికి 63.74 శాతం తగ్గింది.

### *2.5.4.1 మూలధన పెట్టుబడుల కోసం రాష్ట్రాలకు ప్రత్యేక పథకం*

భారత ప్రభుత్వం 2020-21లో అన్ని రాష్ట్రాల్లో మూలధన వ్యయం పెంపు కోసం "మూలధన పెట్టుబడి కోసం రాష్ట్రాలకు ప్రత్యేక సహాయ పథకం" ప్రారంభించింది. భారత ప్రభుత్వం పథకంలో భాగంగా, అన్ని రాష్ట్రాలకు 50 సంవత్సరాల వడ్డీ లేని ఋణం రూపంలో ఆర్థిక సహాయం అందిస్తుంది.

2022-23 లో, భారత ప్రభుత్వం ₹ 6,105.56 కోట్ల మొత్తాన్ని విడుదల చేసింది. 2022 ఏప్రిల్ 06 తేదీన ఎఫ్.నెం.44/పీఎఫ్-ఎస్/2022-23 (కేపెక్స్) ద్వారా మార్గదర్శకాలను జారీ చేసింది. పై మార్గదర్శకాల ప్రకారం పథకంలో ఏడు భాగాలు ఉన్నాయి. భాగాల వారీగా నిధుల విడుదల వివరాలను **పట్టిక 2.28**లో చూపడమైనది.

**పట్టిక 2.28: భాగాల వారీగా నిధులు విడుదల**

| భాగం | స్వభావం | భారత ప్రభుత్వం నుండి అందిన మొత్తం (కోట్లలో) |
|---|---|---|
| I | భారత ప్రభుత్వం ఆమోదించిన ప్రాజెక్టులు | 3,238.00 |
| II | పీఎమ్ గతి శక్తి నిర్మాణ్ | 202.00 |
| III | ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన | 229.75 |
| IV | డిజిటలైజేషన్ కోసం ప్రోత్సాహకాలు | 65.63 |
| V | ఆప్టికల్ ఫైబర్ కేబుల్ | 126.00 |
| VI | పట్టణ సంస్కరణలు | 643.07 |
| VII | పెట్టుబడుల ఉపసంహరణ మరియు మానిటైజేషన్ | 0.00 |
| VIII | ఇతరాలు | 1,601.11 |
| **మొత్తం** | | **6,105.56** |

పథక మార్గదర్శకాల ప్రకారం, రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి ఈ పథకం క్రింద ఆమోదించబడిన ప్రాజెక్ట్‌లకు భారత ప్రభుత్వానికి వినియోగ ధ్రువపత్రాలను సమర్పించాలి.

ఇంకా, 2022-23 సంవత్సరంలో, రాష్ట్ర మూలధన వ్యయం కొరకు రాష్ట్రాలకు ప్రత్యేక సహకారం క్రిందే కాకుండా రాష్ట్ర రహదారులు (సెంట్రల్ రోడ్ ఫండ్ నుండి), ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన కోసం ₹ 1,000.68 కోట్లు కూడా విడుదలయ్యాయి.

2022-23లో, రాష్ట్ర ప్రభుత్వం మౌలిక సదుపాయాల కల్పన కోసం ₹ 7,244.13 కోట్లు ఖర్చు చేసింది. మచ్చుకు తనిఖీలో, దిగువ **పట్టిక 2.29** లో వివరించిన విధంగా మొత్తం మూలధన వ్యయంలో, "మూలధన పెట్టుబడి కోసం రాష్ట్రాలకు ప్రత్యేక సహాయం కోసం పథకం" నుండి ఈ క్రింది వ్యయాన్ని చేయలేదని గుర్తించడమైనది:

**పట్టిక 2.29: మూలధన పెట్టుబడుల కోసం రాష్ట్రాలకు ప్రత్యేక పథకం నుండి చేయకూడని వ్యయం**

| మూలధన వ్యయంలో రకాలు | మొత్తం (₹ కోట్లలో) | కారణాలు |
|---|---|---|
| **విదేశీ ఋణ సహాయం పొందే ప్రాజెక్టులు (జీఎస్‌హెచ్ 03)** | 774.54 | తిరిగి చెల్లించాల్సిన బ్యాక్-టు-బ్యాక్ ఋణాలు |
| **గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధుల క్రింద పనులు/ప్రాజెక్టులు (జీఎస్‌హెచ్ 07)** | 596.22 | గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధులు నుండి ఖర్చు చేయడం |
| **పోలవరం ప్రాజెక్టు** | 930.42 | భారత ప్రభుత్వం నుండి రీయింబర్స్మెంట్ కావలసిన మొత్తం |
| **రహదారి పనులు** | 70.17 | కేంద్ర రహదారి నిధి నుండి వినియోగించిన మొత్తం |
| **భారత ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయబడిన పనులు** | 251.04 | ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి ఇప్పటికే అందిన గ్రాంట్లు |
| **మొత్తం** | **2,622.39** | |

రాష్ట్ర ప్రభుత్వం, భారత ప్రభుత్వం విడుదల చేసిన మొత్తం ₹ 6,105.56 కోట్లను మూలధన వ్యయం కోసం ఖర్చు చేయలేదని పైవాటి ద్వారా తెలుస్తోంది.

పైన పేర్కొన్న పథకంలో భాగంగా భారత ప్రభుత్వం ఆమోదించిన ప్రాజెక్ట్‌ల జాబితాను రాష్ట్ర ప్రభుత్వం అందించలేదు, అనేక సార్లు అభ్యర్థించినప్పటికీ పై పథక నిధుల నుండి ఖర్చు చేసిన మొత్తం వినియోగ ధ్రువప్రతాల నకళ్లను ఆడిట్‌కు సమర్పించలేదు.

*2023 నవంబరులో విడుదలైన మొత్తాలను శాఖలు/ప్రాజెక్ట్ అమలు చేసే ఏజెన్సీలకు ఉద్దేశించిన ప్రయోజనం కోసం విడుదల చేశామని, ఆర్థిక శాఖ భారత ప్రభుత్వానికి సమర్పించడానికి వివిధ ఏజెన్సీల నుండి వినియోగ ధ్రువప్రతాలను పొందే ప్రక్రియలో ఉందని (నవంబర్ 2023) రాష్ట్ర ప్రభుత్వం సమాధానం ఇచ్చింది. ఇంకా, వినియోగ ధ్రువప్రతాల నకలును భారతప్రభుత్వానికి సమర్పించిన వెంటనే ప్రధాన మహాగణకులు (తనిఖీ) కార్యాలయానికి అందజేస్తామని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది.*

రాష్ట్ర ప్రభుత్వం తన ప్రత్యుత్తరంలో "మూలధన పెట్టుబడి కోసం రాష్ట్రాలకు ప్రత్యేక సహాయం కోసం పథకం"కు సంబంధించి అందిన మొత్తాలను ఉద్దేశించిన ప్రయోజనం కోసం విభాగాలు/ప్రాజెక్ట్ అమలు చేసే ఏజెన్సీలకు విడుదల చేసినట్లు పేర్కొన్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం పైన పేర్కొన్న వాటికి సంబంధించిన ధృవ పత్రాలను అనేకసార్లు అభ్యర్థించినప్పటికీ అందించలేదు. పైన పేర్కొన్న **పట్టిక 2.28**లో చూపిన విధంగా ఈ పథకం కాకుండా ఇతర వనరుల నుండి వచ్చిన ఖర్చులను మినహాయించిన తర్వాత, మూలధన వ్యయం భారత ప్రభుత్వం నుండి విడుదలైన మొత్తం

కంటే తక్కువగా ఉందని పేర్కొనడం ఇక్కడ సముచితం. రాష్ట్ర ప్రభుత్వం మూలధన వ్యయం కోసం భారత ప్రభుత్వం నుండి స్వీకరించిన మొత్తం ₹ 6,105.56 కోట్లను ఖర్చు చేయలేదని పైవాటి ద్వారా తెలుస్తోంది.

ఇంకా, వ్యయ విభాగం[17], ఆర్థిక మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం, మూలధన వ్యయం కోసం ప్రత్యేక పథకం కోసం రెండవ, అదనపు విడత నిధులను మంజూరు చేస్తున్నప్పుడు, ఆర్థిక శాఖ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం[18] డీఓఈ ఆమోదించిన పథకాలకు ఖర్చు వివరాలతో పాటు ఏకీకృత వినియోగ ధృవీకరణ పత్రాలను సమర్పించిందని స్పష్టంగా పేర్కొంది. అందువల్ల, "భారత ప్రభుత్వానికి తదుపరి సమర్పణ కోసం సంబంధిత ఎగ్జిక్యూటింగ్ ఏజెన్సీల నుండి వినియోగ ధ్రువపత్రాలు పొందబడుతున్నాయి" అని పేర్కొన్న ఆర్థిక శాఖ సమాధానం ఆమోదయోగ్యం కాదు.

సమాచారం, రికార్డులు లేనందున, పై నిధుల వినియోగ ఖచ్చితత్వాన్ని ఆడిట్ ధృవీకరించలేదు పైన పేర్కొన్న నిధుల మళ్లింపు/దుర్వినియోగమయ్యే ఆస్కారం లేకపోలేదు.

### *2.5.4.2 రెవెన్యూ వ్యయాన్ని మూలధన వ్యయంగా తప్పుగా వర్గీకరించడం:*

ప్రభుత్వ అకౌంటింగ్ నియమం 30(1), దాని క్రింద ఉన్న వివరణ ప్రకారం, ఏదైనా ప్రాముఖ్యమైన, శాశ్వతమైన ఆస్తులు పెంచే ఉద్దేశ్యంతో చేసే ఖర్చును మూలధన వ్యయంగా పరిగణిస్తారు. తాత్కాలిక ఆస్తుల కల్పనపై వ్యయం, స్థానిక సంస్థలకు గ్రాంటు రూపంలో (స్థానిక సంస్థలకు చెందిన ఆస్తులను సృష్టించటంలో) అయ్యే వ్యయం సాధారణంగా మూలధన వ్యయంగా పరిగణించరు. ఆస్తుల సముపార్జనకు అయ్యే ఖర్చు మూలధన వ్యయంగా పరిగణించడానికి ఆయా ఆస్తుల యాజమాన్యం కూడా ఒక కీలకమైన అంశం.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2019-20 నుండి 2023-24 సంవత్సరాలలో "నవరత్నాలు"[19] పథకం క్రింద ₹ 61,000 కోట్ల అంచనాతో అర్హత కలిగిన లబ్దిదారులకు 25 లక్షల పక్కా గృహాలను (పట్టణ అభివృద్ధి సంస్థలతో కలిపి గ్రామీణ ప్రాంతాలలో 14 లక్షల ఇళ్లు మరియు పట్టణ ప్రాంతాలలో 11 లక్షల ఇళ్లు) నిర్మించడానికి ప్రణాళిక వేసింది. ఈ పథకం క్రింద, రాష్ట్ర ప్రభుత్వం స్థలాలను సేకరించి 25 లక్షల లబ్దిదారులకు పంపిణీకి 2020 జులై 08న ఉత్తర్వులు జారీ చేసింది. ఇందుకుగాను, ₹100.48 కోట్లు వైఎస్ఆర్ గృహ వసతి పథకం క్రింద మూలధన వ్యయంగా 2022-23 పద్దులలో చూపించింది.

పథకం మార్గదర్శకాల ప్రకారం, ఈ పథకం క్రింద నిరుపేదలకు మరియు అవసరమైన వారికి ఇళ్ల స్థలాలు ఇస్తూ గృహిణిల పేరుమీద ఆ ఇంటితో పాటు స్థలాలను రిజిస్టరు చేయడానికి ప్రణాళిక చేసింది.

స్థలంతో బాటు ఇళ్ళను కూడా లబ్ధిదారు పేరుమీద రిజిష్టరు చేయబడుతుంది కనుక ఆ ఆస్థి రాష్ట్ర ప్రభుత్వానికి కాకుండా లబ్ధిదారుకి చెందుతుంది. అందువల్ల ఈ పథకం యొక్క ఖర్చును రెవెన్యూ వ్యయంగా చూపాలి.

అంతేకాక, 2022-23 సంవత్సరంలో ₹ 713.14 కోట్ల ఆస్తుల కల్పన, చిన్న పనులు, గ్రాంట్లను మూలధన వ్యయంగా తప్పుగా వర్గీకరించడం వలన ఆ మేరకు మూలధన వ్యయం ఎక్కువగా చూపడం జరిగింది.

---

17 ఎఫ్.నెం.44 (1)/పీఎఫ్-S/2022-23 (కాపెక్స్)-ఆంధ్రప్రదేశ్ – ఎస్ఏఎస్‌సీఈ 42 & 48 ఉత్తరం ద్వారా

18 ఫిన్01-ఎఫ్ ఎమ్ యు 0 ఇతరాలు/91/2021- ఎఫ్ ఎమ్ యు -డబ్ల్యూ -I (1361559) తేది 16.12.2022 మరియు ఫిన్ 01/2/2023- సీఏఎస్‌పీ-ఎఫ్‌సీ తేది 15.02.2023 ఉత్తరం ద్వారా

19 ఎన్నికల సమయంలో వాగ్దానం చేయబడిన తొమ్మిది సంక్షేమ పథకాలు. ఇది వ్యవసాయం, ఆరోగ్యం, విద్యా, గృహ నిర్మాణం, సంక్షేమం మరియు ఇతర రంగాల వంటి తొమ్మిది అంశాలను కలుపుకుని అమలు పరిచారు.

### 2.5.4.3 మూలధన వ్యయంలో ప్రధాన మార్పులు

గత సంవత్సరంతో పోలిస్తే 2022-23 లో మూలధన వ్యయం క్రింద వివిధ పద్దులలో గణనీయమైన హెచ్చుతగ్గులను **పట్టిక 2.30** చూపుతుంది.

**పట్టిక 2.30: 2021-22 తో పోల్చిన 2022-23లోని మూలధన వ్యయం**

| ప్రధాన పద్దులు | 2021-22 | 2022-23 | వ్యత్యాసం (శాతంలో) | కారణాలు |
|---|---|---|---|---|
| | (₹కోట్లలో) | | | |
| **4515 – ఇతర గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల పై మూలధన వ్యయం** | 699.27 | 1,217.99 | 74.18 | పీఎమ్‌జీఎస్‌వై పథకం పై వ్యయం పెరగడం వలన. |
| **4702 – చిన్న నీటిపారుదలపై మూలధన వ్యయం** | 326.60 | 667.99 | 104.53 | చిన్న నీటిపారుదల వనరుల నిర్మాణం, పునరుద్ధరణ కారణంగా వ్యయం పెరిగింది. |
| **4405 – మత్స్య సంపదపై మూలధన వ్యయం** | 4.67 | 94.08 | 1,914.56 | పీఎమ్ఎమ్ఎస్‌వై క్రింద మత్స్య రేవులు/జెట్టీల నిర్మాణం కారణంగా వ్యయం పెరిగింది. |
| **5053 – పౌర విమానయానంపై మూలధన వ్యయం** | 35.19 | 117.37 | 233.53 | విమానాశ్రయాల నిర్మాణానికి రాష్ట్రం విడుదల చేసిన నిధులు విడుదలలు పెరగడం వల్ల వ్యయం పెరిగింది. |
| **4059 – ప్రజా పనులపై మూలధన వ్యయం** | 48.77 | 112.73 | 131.15 | కోర్టు, కార్యాలయ భవనాల నిర్మాణ వ్యయం పెరగడం వల్ల. |
| **4202 – విద్య, క్రీడలు, కళలు, సంస్కృతిపై మూలధన వ్యయం** | 3,175.65 | 64.08 | -97.98 | "మన బడి – నాడు నేడు"కి సంబంధించిన వ్యయాన్ని రెవెన్యూ ఖాతాకు బదిలీ చేయడం వల్ల వ్యయం తగ్గింది. |
| **4215 - నీటి సరఫరా మరియు పారిశుద్ధ్యంపై మూలధన వ్యయం** | 1,274.78 | -786.83 | -161.72 | జాతీయ గ్రామీణ త్రాగునీటి పథకం/ఎన్ఆర్ డీడబ్ల్యూపీ సంబంధించిన బిల్లుల ల్యాప్స్ అవడం వల్ల వ్యయం తగ్గింది. |
| **4700 - భారీ నీటిపారుదలపై మూలధన వ్యయం** | 5,401.64 | 3,518.80 | -34.86 | తెలుగు గంగ, పోలవరం ప్రాజెక్టులకు ఖర్చు చేసిన మొత్తాలు తగ్గడం వల్ల ఖర్చు తగ్గింది. |
| **4070 – ఇతర పరిపాలనా సేవలపై మూలధన వ్యయం** | 1,671.09 | 75.10 | -95.51 | ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అభివృద్ది సంస్థ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సేవల కార్పొరేషన్ లిమిటెడ్ లో పెట్టుబడులకై వ్యయం తగ్గడం |
| **4210 – వైద్యం, ప్రజారోగ్యంపై మూలధన వ్యయం** | 1,033.18 | 512.26 | -50.42 | ప్రధానంగా వైద్య భవనాల (నాడు-నేడు) కొత్త వైద్య కళాశాలల స్థాపనకై ఖర్చులు తగ్గించడం, డిడక్ట్-రికవరీల పెరుగుదల కారణంగా ఖర్చులు తగ్గాయి. |
| **4425 – సహకారం సంస్థలపై మూలధన వ్యయం** | 340.85 | -51.71 | -115.17 | ప్రధానంగా సహకార సంఘాలకు ఇచ్చిన నిధులను వెనక్కి తీసుకోవడం వల్ల వ్యయం తగ్గు ముఖం పట్టింది. |
| **4055 – పోలీసు శాఖ పై మూలధన వ్యయం** | 268.55 | -98.60 | -136.72 | ప్రధానంగా పోలీసు బలగాల ఆధునీకరణ పథకానికి సంబంధించిన బిల్లులు ల్యాప్స్ అవడం వల్ల వ్యయం తగ్గింది. |
| **4401 – పంటల పెంపకంపై మూలధన వ్యయం** | 184.54 | 17.59 | -90.47 | వైఎస్ఆర్ - అగ్రి పరీక్షా ప్రయోగశాలలు, కేఎఫ్ డబ్ల్యూ జర్మనీ-జీరో ఆధారిత సహజ వ్యవసాయ పథకాలకు వెచ్చించిన మొత్తాన్ని తగ్గించడం వల్ల వ్యయం తగ్గింది. |

| ప్రధాన పద్దులు | 2021-22 | 2022-23 | వ్యత్యాసం | కారణాలు |
|---|---|---|---|---|
| | (₹కోట్లలో) | | (శాతంలో) | |
| **4250 – ఇతర సామాజిక సేవలపై మూలధన వ్యయం** | 204.13 | 92.54 | -54.77 | ఏపీఈపీడీసీఎల్, డబ్ల్యూబీ (ప్రపంచ బ్యాంక్) చేపట్టిన రిసైలియంట్ ఎలక్ట్రిక్ నెట్‌వర్క్ - ఆంధ్రప్రదేశ్ విపత్తు పునరుద్ధరణ ప్రాజెక్ట్ - రిస్క్ మదింపు & ప్రతిస్పందన సన్నద్ధత కోసం సాంకేతిక మద్దతు పథకాల కోసం వెచ్చించే మొత్తాన్ని తగ్గించడం వల్ల వ్యయం తగ్గింది. |

## 2.5.5 మూలధన వ్యయం నాణ్యత

### *2.5.5.1 పెట్టుబడులు, రాబడులు*

2023 మార్చి 31 నాటికి, రాష్ట్ర ప్రభుత్వం చట్టబద్ధమైన కార్పొరేషన్లు (₹ 205.57 కోట్లు), గ్రామీణ బ్యాంకులు (₹ 26.96 కోట్లు), ప్రభుత్వ కంపెనీలు (₹ 8,293.40 కోట్లు), జాయింట్ స్టాక్ కంపెనీలు (₹ 57.77 కోట్లు), సహకార సంస్థల (₹2,783.38 కోట్లు) లో ₹ 11,369 కోట్లు, పెట్టుబడులు పెట్టింది. ఈ మొత్తం పెట్టుబడుల్లో, 2014 జూన్ 02 తర్వాత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెట్టిన పెట్టుబడులు ₹ 2,963.94 కోట్లు, ప్రత్యేక నిధుల నుండి ₹ 3.93 కోట్ల పెట్టుబడి పెట్టడం జరిగింది, మొత్తం పెట్టుబడులలో (73.90 శాతం), అంటే ₹ 8,401.21 కోట్ల పెట్టుబడులు విభజనానంతరం ఏర్పడిన ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రెండు రాష్ట్రాల మధ్య పంపకం కావాల్సి ఉన్నది.

2022-23 లో, రాష్ట్ర ప్రభుత్వం పెట్టుబడుల కోసం ఎలాంటి మొత్తాన్ని వెచ్చించలేదు. ఈ కార్పొరేషన్లు/కంపెనీలలో పెట్టిన పెట్టుబడులపై పొందిన రాబడుల స్థితిని **పట్టిక 2.31** లో ఇవ్వడమైనది.

**పట్టిక 2.31: పెట్టుబడులపై రాబడి**

| పెట్టుబడులు/రాబడి /అప్పులపై వడ్డీ | 2018-19 | 2019-20 | 2020-21 | 2021-22 | 2022-23 |
|---|---|---|---|---|---|
| సంవత్సరాంతానికి మొత్తం పెట్టుబడులు (₹ కోట్లలో) | 9,501 | 9,501 | 9,534 | 11,369 | 11,369 |
| డివిడెండు రూపంలో రాబడి (₹కోట్లలో) | 1 | 4 | 0.01 | 5.73 | 1.59 |
| ప్రతిఫలం రేటు (శాతం) | 0.01 | 0.04 | 0.0001 | 0.05 | 0.014 |
| ప్రభుత్వ ఋణాలపై సగటు వడ్డీ రేటు (శాతం) | 6.37 | 6.31 | 6.16 | 6.15 | 6.40 |
| రాబడి రేటు, వడ్డీ రేటుల మధ్య వ్యత్యాసం (శాతం) | (-) 6.36 | (-) 6.27 | (-)6.16 | (-)6.10 | (-)6.39 |
| ప్రభుత్వ ఋణాలపై వడ్డీకి, పెట్టుబడుల మీద రాబడి మధ్య వ్యత్యాసం (₹కోట్లలో) | 15,341 | 17,649 | 20,018 | 22,159 | 25,490 |

***మూలం:** సంబంధిత సంవత్సరాల ఆర్థిక పద్దులు*

2022-23 లో వివిధ కార్పొరేషన్లు/కంపెనీలలో పెట్టిన ₹ 11,369 కోట్ల పెట్టుబడులపై ప్రభుత్వం ₹ 1.59 కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది. 2022-23లో ప్రభుత్వ పెట్టుబడులపై వచ్చిన ఆదాయం అత్యల్పంగా 0.014 శాతం ఉంది. ప్రభుత్వం తన ఋణాలపై చెల్లించిన సగటు వడ్డీ రేటు 6.40 శాతం కన్నా చాలా తక్కువగా ఉంది. దీని వలన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై భారం పడుతోందని తెలుస్తోంది.

### *2.5.5.2 రాష్ట్ర ప్రభుత్వ ఇచ్చిన ఋణాలు, అడ్వాన్సులు*

సహకార సంఘాలు, కార్పొరేషన్లు, కంపెనీలలో పెట్టిన పెట్టుబడులే కాకుండా విశ్వవిద్యాలయాలు/విద్యాసంస్థలు, పంచాయతీరాజ్ సంస్థలు, పట్టణ స్థానిక సంస్థలు, పట్టణాభివృద్ధి సంస్థలు వంటి మొదలైన సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం

ఋణాలు, అడ్వాన్సులు కూడా ఇచ్చింది. గడచిన ఐదేళ్లలో వసూలు కావలసిన ఋణాలు, అడ్వాన్సుల వివరాలు **పట్టిక 2.32** లో వివరంగా ఇవ్వబడింది.

**పట్టిక 2.32: రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఋణాల వివరాలు**

**(₹ కోట్లలో)**

| ఇచ్చిన ఋణాల పరిమాణం వడ్డీ రాబడులు | 2018-19 | 2019-20 | 2020-21 | 2021-22 | 2022-23 |
|---|---|---|---|---|---|
| ప్రారంభ నిల్వ (₹ కోట్లలో) | 30,202 | 31,768 | 32,769 | 33,421 | 33,449 |
| ఈ సంవత్సరంలో ఇచ్చిన మొత్తం (₹ కోట్లలో) | 1,843 | 5,356 | 1,715 | 2,138 | 1,773 |
| ఈ సంవత్సరం వసూలైన అయిన మొత్తం (₹ కోట్లలో) | 277 | 4,355 | 1,063 | 2,110 | (-)4[20] |
| ముగింపు నిల్వ (₹ కోట్లలో) | 31,768 | 32,769 | 33,421 | 33,449 | 35,226 |
| నికరంగా పెరిగిన మొత్తం (₹ కోట్లలో) | 1,566 | 1,001 | 652 | 28 | 1,777 |
| ఋణాలు, అడ్వాన్సులపై వడ్డీ రాబడులు (₹ కోట్లలో) | 12 | 13 | 12 | 6 | 6 |
| రావలసి ఉన్న ఋణాలు, అడ్వాన్సులలో వడ్డీ రాబడి శాతం (ఎ) | 0.04 | 0.04 | 0.04 | 0.02 | 0.02 |
| వడ్డీ చెల్లింపులు (₹ కోట్లలో) | 15,342 | 17,653 | 20,018 | 22,165 | 25,492 |
| రాష్ట్రం చెల్లించవలసిన మొత్తం అప్పులు (₹ కోట్లలో) | 2,57,510 | 3,01,802 | 3,48,246* | 3,72,503* | 4,23,943* |
| చెల్లించవలసిన అప్పులలో వడ్డీ చెల్లింపుల శాతం (బి) | 5.96 | 5.85 | 5.75 | 5.95 | 6.01 |
| (ఎ) మరియు (బి) మధ్య వ్యత్యాసం (శాతంలో) | (-) 5.92 | (-) 5.81 | (-) 5.71 | (-) 5.93 | (-) 5.99 |

***మూలం**: సంబంధిత సంవత్సరాల ఆర్థిక పద్దులు; * 2020-21 సంవత్సరంలో ₹ 2,311 కోట్లు మొండి బకాయిలు, 2021-22 సంవత్సరంలో జీఎస్‌టీ రూపంలో పొందిన పరిహారంగా ₹ 3,272.19 కోట్లు వీటిని పరిహార నిధి నుండి రాష్ట్ర ప్రభుత్వం వనరుల నుండి తిరిగి చెల్లించాల్సిన అవసరంలేని విధంగా ఏర్పాటు. ; ^2019-20 నుండి 2022-23 సంవత్సరాలకు మొత్తం ఋణ బకాయిల నుండి మొత్తం రాష్ట్ర ప్రభుత్వం ద్వారా తిరిగి చెల్లించే పీఎస్‌యూల ఋణాలను మినహాయించడం జరిగింది.*

2022-23 లో ₹ 1,773 కోట్ల మొత్తాన్ని ఋణాలు, అడ్వాన్సులుగా వివిధ కంపెనీలకు పంపిణీ చేయడం జరిగింది. ఈ విధంగా రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసిన ఋణాలలో ఆంధ్రప్రదేశ్ బేవరేజెస్ సంస్థ (₹ 1,412.62 కోట్లు), ఆంధ్రప్రదేశ్ విమానాశ్రయాభివృద్ధి సంస్థ లిమిటెడ్ (₹ 171.45 కోట్లు)లు ప్రధాన ఋణ గ్రహీతలుగా ఉన్నాయి. ఏపీఎస్‌బీసీఎల్, ఏపీడీసీఎల్‌లకు ఋణాలు తిరిగి చెల్లించడానికి వర్తించే వడ్డీ రేటు, వాయిదాల సంఖ్య, చెల్లింపులపై తాత్కాలిక వెసులుబాటు వంటి ఎటువంటి నిబంధనలు, షరతులను విధించకుండా విడుదల చేయడం జరిగింది.

2023 మార్చి 31 నాటికి వివిధ సంస్థలలో 35,225.97 కోట్ల మేర ఋణ బకాయిలున్నాయి. బకాయిల్లో బాగా పాత బకాయి 2002 సంవత్సరముకు చెందినది.

### *2.5.5.3 అసంపూర్ణ ప్రాజెక్టుల పై వెచ్చించిన ఉన్న మూలధనం*

అసంపూర్ణ ప్రాజెక్టులు/పనుల పై వెచ్చించిన నిధుల వల్ల రాష్ట్రానికి దీర్ఘకాలంగా ఆశించిన ప్రయోజనాలు చేకూరవు. ద్రవ్యోల్బణం, స్టాండర్డ్ షెడ్యూల్ ధరలు (ఎస్ఎస్ఆర్) మొదలైన వాటిల్లో మార్పులు, ప్రాజెక్టు వ్యయాల మార్పుకు, తద్వారా మొత్తం ఖర్చు పెరుగుదలకు దారి తీసే అవకాశం ఉంది. ప్రధానంగా నీటిపారుదల పథకాలు, అప్పు తెచ్చిన మొత్తాలతో నిర్మిస్తూండడం వల్ల, అప్పులు పెరిగి తద్వారా రాష్ట్ర ఖజానాపై అదనపు ఆర్థిక భారం పడుతుంది.

సంవత్సరాల వారి, శాఖలలో నడుస్తున్న అసంపూర్ణ ప్రాజెక్టుల వివరాలు **పట్టిక 2.33** మరియు **2.34** లో

---

20 ఎమ్ హెచ్ 6801 క్రింద కనిపించిన ప్రతికూల నిల్వలను క్లియర్ చేయడానికి ₹ 35.82 కోట్ల మేరకు రద్దు చేయబడిన మొత్తం కారణంగా ఋణాత్మక సంఖ్య నమోదైంది, ఇది విభజన తర్వాత ఏపీట్రాన్స్కో ద్వారా నగదులను తిరిగి చెల్లించడం వల్ల జరిగింది.

చూపించడమైనది.

పట్టిక 2.33: సంవత్సరాల వారీగా 2023 మార్చి 31 నాటికి పనులు కొనసాగుతూ ఉన్న ప్రాజెక్టుల వివరాలు (₹ కోట్లలో)

| ప్రాజెక్టు/పని ప్రారంభించిన సంవత్సరం | కొనసాగుతున్న ప్రాజెక్టులు/ పనుల సంఖ్య | అంచనా వ్యయం | అయిన ఖర్చు (2023 మార్చి 31 నాటికి) |
|---|---|---|---|
| **2014-15 వరకు** | 96 | 52,856 | 65,038 |
| **2015-16** | 6 | 561 | 212 |
| **2016-17** | 17 | 802 | 579 |
| **2017-18** | 54 | 24,106 | 2,006 |
| **2018-19** | 71 | 10,847 | 2,218 |
| **2019-20** | 51 | 10,440 | 1,852 |
| **2020-21** | 33 | 1,516 | 257 |
| **2021-22** | 95 | 32,668 | 2,201 |
| **2022-23** | 86 | 3,601 | 629 |
| **మొత్తం** | **509** | **1,37,397** | **74,992** |

పట్టిక 2.34: శాఖల వారీగా 2023 మార్చి 31 నాటికి పనులు కొనసాగుతూ ఉన్న ప్రాజెక్టుల వివరాలు (₹ కోట్లలో)

| ప్రభుత్వ శాఖ | కొనసాగుతున్న ప్రాజెక్టులు/ పనుల సంఖ్య | అంచనా వ్యయం | అయిన ఖర్చు (2023 మార్చి 31 నాటికి) |
|---|---|---|---|
| రోడ్లు | 120 | 4,011 | 321 |
| వంతెనలు | 21 | 412 | 84 |
| సాగునీటి పారుదల | 266 | 1,23,505 | 72,584 |
| నీటిసరఫరా పథకాలు, ఇతరాలు | 102 | 9,469 | 2,003 |
| **మొత్తం** | **509** | **1,37,397** | **74,992** |

***మూలం:*** *ఆర్థిక ఖాతాల అనుబంధం-IX 2022-23; 2023 సెప్టెంబర్ నాటికి రాష్ట్ర ప్రభుత్వ శాఖలు అందించిన సమాచారం*

ఇంకా, 2022-23 సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి నీటి పారుదల ప్రాజెక్టుల ఆర్థిక ఫలితాలను వెల్లడించలేదు. దానివలన సాగునీటి పారుదల, వరదల నియంత్రణ రంగంలో పెట్టిన ప్రభుత్వ పెట్టుబడుల నుంచి రావలసిన ప్రతిఫలాలకు భరోసా లేదు.

*రాష్ట్ర విభజన తర్వాత, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ మరింత వ్యవసాయాధారితమైందని, జీఎస్‌వీఏలో ఈ ప్రాథమిక రంగం వాటా 2014-15లో 33 శాతం నుంచి 2022-23లో 38.80 శాతానికి పెరిగిందని రాష్ట్ర ప్రభుత్వం సమాధానం ఇచ్చింది. నీటిపారుదల, వరద నియంత్రణ ప్రాజెక్టులలో ప్రభుత్వ పెట్టుబడుల ద్వారా ప్రాథమిక రంగాన్ని బలోపేతం చేయడంపై రాష్ట్రం దృష్టి పెట్టాలని, మూలధనంపై రాబడి పరంగా అనిశ్చితి వలన ప్రాథమిక రంగంలో పెట్టుబడులు పెట్టడంలో ప్రైవేట్ రంగం పాల్గొనలేదని రాష్ట్ర ప్రభుత్వం సమాధానమిచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం నీటిపారుదల ప్రాజెక్టుల అభివృద్ధిపై నిబద్ధతతో ఉందని, పౌరులు ఈ పెట్టుబడుల నుండి రాబడిని పొందేలా కొనసాగుతున్న ప్రాజెక్టులను పూర్తి చేయడానికి అన్ని ప్రయత్నాలు జరుగుతున్నాయని రాష్ట్ర ప్రభుత్వం సమాధానం ఇచ్చింది.*

2023 మార్చి 31 నాటికి, కొనసాగుతున్న ప్రాజెక్టులకు పూర్తి చేసేందుకు కృషి చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం సమాధానాన్ని పరిగణనలోకి తీసుకుంటే, ఆంధ్రప్రదేశ్ రోడ్డు అభివృద్ధి సంస్థ, ఆంధ్రప్రదేశ్ జల వనరుల అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ ద్వారా రోడ్లు & వంతెనలు మరియు నీటిపారుదల ప్రాజెక్టుల కోసం రాష్ట్రం ₹ 15,226.36 కోట్ల బడ్జెటేతర ఋణాలను పొందింది.

2018-19 నుండి 2022-23 వరకు భారత ప్రభుత్వం విడుదల చేసిన మొత్తం ₹ 19,082.16 కోట్లలో సెంట్రల్ రోడ్ ఫండ్, ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన, నీటిపారుదల ప్రయోజన కార్యక్రమం, పోలవరం ప్రాజెక్ట్ మరియు

మూలధన వ్యయం కోసం ప్రత్యేక పథకం కింద రోడ్డు పనుల అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం ₹ 14,914.19 కోట్లు ఖర్చు చేసింది.

ఇంకా, గత ఐదేళ్లలో భారత ప్రభుత్వం నుండి గణనీయమైన విడుదలలు ఉన్నప్పటికీ, మూలధన వ్యయంలో ప్రధానంగా తగ్గుదల ధోరణి ఉంది.

పైన పేర్కొన్న విధంగా, రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యత మూలధన వ్యయం నుండి రెవెన్యూ వ్యయానికి మారిందని స్పష్టంగా తెలుస్తుంది. ఋణంగా తీసుకున్న నిధులను మూలధన ఆస్తుల కల్పన/పూర్తిచేయడం వాటి పై పెట్టిన ఖర్చును నిరుపయోగంగా ఉంచకుండా, అనవసరంగా ప్రాజెక్టుల వ్యయాలను పెంచడం కాకుండా నివారించడం వంటి వాటికి వినియోగించాలని సిఫార్సు చేయడం జరిగింది.

### 2.5.6 వ్యయ ప్రాధాన్యతలు

మానవాభివృద్ధి స్థాయిలను పెంచాలంటే రాష్ట్ర ప్రభుత్వాలు విద్య, ఆరోగ్యం, మొదలైన కీలక సామాజిక సేవలపై చేసే ఖర్చు పెంచవలసి ఉంటుంది. రాష్ట్రానికి సంబంధించి ఆయా రంగాలపై, చేసిన ఖర్చులకూ రాష్ట్రం మొత్తం ఖర్చుకూ మధ్య ఉన్న నిష్పత్తులు జాతీయ సగటుల కన్నా బాగా తక్కువగా ఉంటే ఆ రంగాలపై రాష్ట్ర ఆర్థిక ప్రాధాన్యత తక్కువగా ఉన్నట్లు భావించాలి. 2022-23 సంవత్సరంలో సాధారణ కేటగిరీ రాష్ట్రాల సగటులతో పోలిస్తే అభివృద్ధి వ్యయం, సామాజిక రంగం వ్యయం, మూలధన వ్యయాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక ప్రాధాన్యతను **పటం 2.11** లో విశ్లేషించడమైనది.

**పటం 2.11 : ప్రభుత్వ ఖర్చులలో ప్రాధాన్యత (శాతంలో)**




***మూలం:*** *ఆర్థిక పద్దులు 2022-23 మరియు ఆర్థిక సలహాదారు అందించిన సమాచారం*

ఆడిట్ పరిశీలనలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

- ➢ సాధారణ కేటగిరి రాష్ట్రాల సగటుతో పోలిస్తే, రాష్ట్ర మొత్తం ఖర్చులో అభివృద్ధి వ్యయం[21], సామాజిక సేవల నిష్పత్తి ఎక్కువగా ఉంది. మొత్తం ఖర్చులో ఆర్థిక సేవల ఖర్చు శాతం సాధారణ కేటగిరీ రాష్ట్రాల సగటు కన్నా తక్కువగా ఉంది.

[21] సామాజిక మరియు ఆర్థిక సేవలపై చేసే వ్యయం, అభివృద్ధి వ్యయంలో మిళితమై ఉంది

- సాధారణ కేటగిరీ రాష్ట్రాల సగటుతో పోలిస్తే, రాష్ట్ర మొత్తం ఖర్చులో విద్య, ఆరోగ్యం & కుటుంబ సంక్షేమంపై చేసిన వ్యయం సంబంధిత జీఎస్ సగటు కంటే మొత్తం వ్యయం నిష్పత్తిలో తక్కువగా ఉంది. ఇది రాష్ట్రంలో మానవ వనరుల అభివృద్ధిపై ప్రభావం చూపే అవకాశం ఉంది.

- ఈ సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం మూలధన వ్యయం కోసం భారత ప్రభుత్వం నుండి గణనీయమైన మొత్తాలను పొందినప్పటికీ, భౌతిక ఆస్తుల కల్పనపై ప్రభావం చూపే మూలధన వ్యయం జీఎస్ సగటుతో పోలిస్తే, రాష్ట్రంలో గణనీయంగా తక్కువగా ఉంది. ఫలితంగా దీర్ఘకాలంలో ఆర్థికాభివృద్ధి ప్రభావితమౌతుంది.

**బాక్స్ 2.1: రాష్ట్ర ప్రభుత్వ హామీతో ఏపీబీసీఎల్ ద్వారా నాన్ కన్వర్టిబుల్ డిబెంచర్లను (ఎన్‌సీడీ) జారీ, రాష్ట్ర సంక్షేమ పథకాల అమలు కోసం ఎన్‌సీడీల ద్వారా వచ్చే నిధులను ఉపయోగించడం**

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బేవరేజస్ సంస్థ లిమిటెడ్**

2015 జూలైలో[22] ఆంధ్రప్రదేశ్ స్టేట్ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ కంపెనీల చట్టం ప్రకారం లాభాపేక్ష ప్రాతిపదికన ఏర్పడింది. మానవ వినియోగానికి అనువైన అన్ని రకాల మద్యాలు, అన్ని ఇతర పానీయాలు, మినరల్ వాటర్‌లతో అలాగే పారిశ్రామిక వినియోగానికి అనువైన అన్ని రకాల స్పిరిట్స్, ఆల్కహాల్, ఇతర స్పిరిట్స్‌తో పంపిణీ చేసే లక్ష్యాలతో ఏర్పాటు చేయడం జరిగింది.

2019 అక్టోబరు 01 నుండి అమల్లోకి వచ్చేలా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొత్తంలోని దుకాణాల ద్వారా దేశంలో తయారైన విదేశీ మద్యం (ఐఎమ్‌ఎఫ్ఎల్), విదేశీ మద్యంను (ఎఫ్ఎల్) రిటైల్‌గా అమ్మడానికి ఏపీఎస్‌బీసీఎల్‌కి ప్రత్యేక అధికారాన్ని మంజూరు చేస్తూ 2019 ఆగష్టు లో రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు[23] జారీ చేసింది. 2019 సెప్టెంబర్ లో రాష్ట్ర ప్రభుత్వం[24], ఐఎమ్‌ఎఫ్ఎల్, ఎఫ్ఎల్‌ను రిటైల్‌గా అమ్మటానికయ్యే వ్యయాన్ని భరించడానికి ఐఎమ్‌ఎఫ్ఎల్, ఎఫ్ఎల్ యొక్క అమ్మకం ధరపై నాలుగు శాతం ప్రత్యేక మార్జిన్‌ను సేకరించేందుకు ఏపీబీసీఎల్‌కు అనుమతినిచ్చింది. తదనంతరం, 2020 అక్టోబర్ లో ప్రత్యేక మార్జిన్ మనీ రేటును ఆరు శాతానికి పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు[25] జారీ చేసింది.

2020 అక్టోబర్ లో జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల[26] ప్రకారం, చిల్లర దుకాణాలలో ఐఎమ్‌ఎఫ్ఎల్, ఎఫ్ఎల్, బీర్ అమ్మకం ద్వారా వచ్చిన ఆదాయాన్ని ఈ క్రింది విధంగా విభజించాలి:

| క్రమ. సంఖ్య | భాగం | బదిలీ/ నిలుపుదల | వ్యాఖ్యలు |
|---|---|---|---|
| 1. | ఉత్పత్తులపై సుంకాలు/ కౌంటర్ వైలింగ్ డ్యూటీ (ఈడీ/సీడీ) | రాష్ట్ర సంచిత నిధికి బదిలీ | - |
| 2. | విలువ ఆధారిత పన్ను (వ్యాట్) | | - |
| 3. | అదనపు ఉత్పత్తులపై /సుంకం (ఏఈడీ) | | - |

22 2015 జూలై 16న జారీ చేసిన రెవెన్యూ (ఎక్సైజ్.III) జీఓఎమ్ఎస్ నెం. 272

23 2019 ఆగష్టు 17 నాటికి ఆంధ్రప్రదేశ్ అదనపు ఆర్డనరీ గెజిట్ ద్వారా 2019 యొక్క చట్టం సంఖ్య 23

24 2019 సెప్టెంబర్ 30 న జారీ చేసిన రెవెన్యూ (ఎక్సైజ్.II) శాఖ జీఓఎమ్ఎస్ నెం. 423

25 2020 అక్టోబర్ 1 న జారీ చేసిన రెవెన్యూ (ఎక్సైజ్) శాఖ జీఓఎమ్ఎస్ నెం. 294

26 2020 అక్టోబర్ 1 న జారీ చేసిన రెవెన్యూ (ఎక్సైజ్) శాఖ జీఓఎమ్ఎస్ నెం. 294

| | | | |
|---|---|---|---|
| 4. | రిటైల్ ఎక్సైజ్ పన్ను (ఆర్ఈటీ) @ 4% జారీ ధరలో | | - |
| 5. | అదనపు పన్ను/సుంకం (ఏఆర్ఈటీ) | | - |
| 6. | మూల్యాంకనం ఫీజు | | - |
| 7. | ప్రాథమిక ధర | ఏపీఎస్ బీసీఎల్ తనవద్ద ఉంచుకోబడినది | తదనంతరం డిస్టిలరీలకు/ బ్రూవరీస్‌కు చెల్లించింది |
| 8. | అదనపు విశేషాధికార ఫీజు | | 5 శాతం మొత్తాన్ని ఆంధ్రప్రదేశ్ క్రీడా సాధికార సంస్థకు, 95 శాతం ముఖ్యమంత్రి సహాయ నిధికి బదిలీ చేయాలి. |
| 9. | ప్రత్యేక విశేషాధికార ఫీజు | | |
| 10. | ఏపీఎస్‌బీసీఎల్ రిటైల్ మార్జిన్ | | - |
| 11. | ఏపీఎస్‌బీసీఎల్ హోల్ సేల్ పారితోషకం | | - |
| 12. | ప్రత్యేక మార్జిన్ | | రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై ఖర్చులు, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను అమలు చేయడానికి కంపెనీ సేకరించిన ఋణాల చెల్లింపు కోసం ఉపయోగించబడింది |

2021 డిసంబరులో అమ్మఒడి, వైఎస్ఆర్ ఆసరా, వైఎస్ఆర్ చేయూత, వైఎస్ఆర్ ఫించన్ కానుక మొదలైన సంక్షేమ పథకాలను అమలు చేయడం ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతుల ప్రయోజనాలకై ఏపీఎస్‌బీసీఎల్ యొక్క ఆదాయాన్ని ఉపయోగించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం సవరణ[27] ద్వారా ఒక కొత్త లక్ష్యాన్ని చేర్చింది.

ఆ తరువాత, 2022-23లో సంక్షేమ పథకాల అమలు కోసం లిస్టడ్/అన్ లిస్టడ్ నాన్ కన్వర్టిబల్ డిబెంచర్ల (ఎన్‌సీడీ) జారీ ద్వారా ఏపీఎస్‌బీసీఎల్ సేకరించిన ₹12,000 కోట్లు ఋణ మొత్తానికి హామీనిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు[28] జారీ చేసింది. ఇంకా 2021 నవంబర్[29] లో, రాష్ట్రంలో మద్యపానాన్ని తగ్గించే ఉద్దేశ్యంతో, రాష్ట్ర ప్రభుత్వం ఎమ్ఆర్‌పిని మార్చకుండా మద్యంపై వ్యాట్‌ని తగ్గించి ప్రత్యేక మార్జిన్ విధించింది. దీని ఫలితంగా ఎక్సైజ్/సుంకాల ద్వారా రాష్ట్ర ఖజానాకు వచ్చే ఆదాయం తగ్గింది, ఏపీఎస్‌బీసీఎల్ కి ఆదాయం పెరిగింది. ప్రత్యేక మార్జిన్ రుసుం సరిపోని పక్షంలో రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన సహాయాన్ని అందజేస్తుందని కూడా ఉత్తర్వులు[30] జారీ చేసింది. ఈ విధంగా, ఏపీఎస్‌బీసీఎల్ యొక్క ఋణాలు రాష్ట్ర ప్రభుత్వానికి ఒక ఋణ బాధ్యతగా పరిగణమించాయి.

2021-22 మరియు 2022-23 సంవత్సరాలలో, ఏపీఎస్‌బీసీఎల్ సంక్షేమ పథకాల కోసం వరుసగా ₹ 2,588.68 కోట్లు మరియు ₹18,595.99 కోట్లు ఖర్చు చేసింది, వివరాలు అధ్యాయం 3లోని పేరా 3.5.1లో చర్చించడం జరిగింది.

భారత రాజ్యాంగంలోని అధికరణం 293(3) ప్రకారం, రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ అనుమతితో మాత్రమే రాష్ట్ర సంచిత నిధి హామీపై ఋణం తీసుకోవచ్చు. ఇంకా, ప్రభుత్వ అకౌంటింగ్ నిబంధనల ప్రకారం, అప్పు తీసుకున్న నిధులను మూలధన ఆస్తుల కల్పనకి సముచితంగా ఉపయోగించాలి.

పేరా 3.5.1లో చర్చించినట్లుగా, రాష్ట్ర ప్రభుత్వం 2020-21 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి సంస్థను స్థాపించి ₹25,000 కోట్ల ఋణ మొత్తాన్ని సమీకరించడానికి హామీలను జారీ చేసింది. ఏపీఎస్‌డీసీ ఋణాల తిరిగి చెల్లింపులు రాష్ట్ర

27 2021 డిసెంబర్ 29 తేదిన చేసిన చట్టం 31 యొక్క 2021 ప్రకారం

28 2002 మే 27 న జారీ చేసిన రెవెన్యూ (ఎక్సైజ్) శాఖ జీఓఎమ్ఎస్ నెం.415

29 2021 నవంబరు 9 న జారీ చేసిన రెవెన్యూ (ఎక్సైజ్) శాఖ జీఓఎమ్ఎస్ నెం.313

30 2022 మే 27 న జారీ చేసిన రెవెన్యూ(ఎక్సైజ్)శాఖ జీఓఎమ్ఎస్ నెం.415

ఆదాయాల నుండి భర్తీ చేయడం జరుగుతుంది. అదేవిధంగా, 2022-23లో, సంక్షేమ పథకాల అమలు కోసం ఏపీఎస్‌బీసీఎల్ ద్వారా తేబడిన ఎన్‌సీడీలకు రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఈ ఋణాలు రాజ్యాంగంలోని అధికరణం 293(3)[31] పరిధి దాటి మరియు ఎఫ్ఆర్‌బీఎమ్ చట్టం క్రింద నిర్ణయించిన ఋణ బకాయిల పరిధి కూడా దాటి ఉన్నాయి.

నిరుపేదలు, అణగారిన వర్గాల సంక్షేమ కోసం పథకాలను అమలు చేయడం వివాదాస్పదం కానప్పటికీ, అటువంటి పథకాలపై ఖర్చు రాష్ట్ర వనరులకు అనుగుణంగా ఉండాలని ఆడిట్ అభిప్రాయపడింది. రాష్ట్ర ప్రభుత్వం 2018-19 నుంచి 2022-23 వరకు గత ఐదేళ్లుగా నిరంతరం రెవెన్యూ లోటును చవిచూస్తుంది. ప్రజా ఋణాలు అలాగే బడ్జేటేతర ఋణాలు కూడా సంవత్సర సంవత్సరానికి పెరిగాయి. అందువల్ల, నిధుల సమీకరణకు కార్పొరేషన్లను ఉపయోగించడం వల్ల రాష్ట్ర ఖజానాపై అనవసరమైన ఒత్తిడి ఏర్పడి మౌలిక సదుపాయాల కల్పన కోసం రాష్ట్ర ప్రభుత్వం వనరులు తగ్గిపోతూ ఉంటాయి.

ఈ పద్ధతుల కారణంగా, ఒకవైపు, కార్పొరేషన్ల ఆదాయం ద్వారా అమలు చేసే పథకాల ఖర్చు పై రాష్ట్ర శాసనసభ అధికార నియంత్రణ దాటి, మరోవైపు భారత ప్రభుత్వ నిబంధనల ప్రకారం నికర ఋణాల గరిష్ట పరిమితి (ఎన్‌బీసీ) కోసం రాష్ట్రం ఋణాలను తక్కువగా చూపడం జరిగింది.

ఇంకా, ఆడిట్ అభిప్రాయం ప్రకారం, ప్రత్యేక మార్జిన్ మనీ కార్పొరేషన్ యొక్క 'ఆదాయం'గా పరిగణించకుండా. రాష్ట్ర ఆదాయంలో భాగంగా పరిగణించి, రాష్ట్ర సంచిత నిధికి జమ చేయాలి; రాష్ట్ర శాసనసభ, ద్రవ్య వినిమయ చట్టం ద్వారా ఆమోదం పొందిన గ్రాంట్లు/అప్రోప్రియేషన్‌లపై రాష్ట్ర శాసనసభ ఓటింగ్ చేసిన ఆమోదంతో మాత్రమే; అంటే పైన పేర్కొన్న సంక్షేమ పథకాలను అమలు చేయడానికి అయ్యే ఖర్చు రాష్ట్ర సంచిత నిధి నుండి మంజూరు చేయాలి.

## 2.6 ప్రజా పద్దు

సంచిత నిధిలో భాగం కాకుండా ఉన్న చిన్న మొత్తాల పొదుపు, భవిష్య నిధులు, రిజర్వు నిధులు, డిపాజిట్లు, అనామతు, జమలు వంటి కొన్ని లావాదేవీలకు సంబంధించిన రాబడులు, చెల్లింపులను రాజ్యాంగంలోని ఆధికరణం 266(2) క్రింద రూపొందించిన ప్రజా పద్దులో ఉంచుతారు. రాష్ట్ర శాసన సభలలో దీనిపై ఓటింగ్ ఉండదు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పద్దుకు బ్యాంకర్‌గా వ్యవహరిస్తుంది. చెల్లింపులు చేయగా మిగిలిన నిల్వ వివిధ ప్రయోజనాలకై ప్రభుత్వానికి అందుబాటులో ఉంటుంది.

### 2.6.1 ప్రజా పద్దులు నికర నిల్వలు

2018-19 నుండి 2022-23 వరకు గల ఐదేళ్లలో మార్చి 31 నాటికి ప్రజా పద్దులో అంశాల వారీగా ఉన్న నికర నిల్వలను క్రింద చూపడమైనది:

31 భారత ప్రభుత్వం లేదా దాని ముందున్న ప్రభుత్వం రాష్ట్రానికి ఇచ్చిన ఋణంలో ఏదైనా భాగం ఇంకా బకాయి ఉంటే లేదా దానికి సంబంధించి భారత ప్రభుత్వం లేదా దాని ముందున్న ప్రభుత్వం ద్వారా ఇవ్వబడిన హామీ ఉన్నట్లయితే, భారత ప్రభుత్వ అనుమతి లేకుండా రాష్ట్రం ఏదైనా ఋణాన్ని సేకరించకూడదు.

**పట్టిక 2.35: ప్రజా పద్దు నిల్వలు (సంవత్సరపు మార్చి 31 నాటికి)**

**(₹ కోట్లలో)**

| విభాగం | ఉప విభాగం | 2018-19 | 2019-20 | 2020-21 | 2021-22 | 2022-23 |
|---|---|---|---|---|---|---|
| ఐ. చిన్న మొత్తాల పొదుపు, భవిష్య నిధి వగైరా. | చిన్న మొత్తాల పొదుపు, భవిష్య నిధి వగైరా.. | -15,730 | -16,745 | -23,276 | -26,990 | -28,277 |
| జే. రిజర్వు నిధులు | (ఏ)వడ్డీతో కూడిన రిజర్వు నిధులు | -576 | -1,863 | -1,685 | -2,629 | -4,457 |
| | బి) వడ్డీ లేని రిజర్వు నిధులు | -2,107 | -2,065 | -2,002 | -1,988 | -1,990 |
| కే. డిపాజిట్లు, అడ్వాన్సులు | ఏ) వడ్డీతో కూడిన డిపాజిట్లు | -7,275 | -7,662 | -708 | -622 | -865 |
| | బి) వడ్డీ లేని డిపాజిట్లు | -38,325 | -46,907 | -52,626 | -36,234 | -31,898 |
| | సి) అడ్వాన్సులు | 31 | 31 | 31 | 31 | 31 |
| ఎల్. అనామతు, వివిధాలు | బి) అనామతు | 105 | -938 | -2,422 | -976 | -1,238 |
| | సి) ఇతర పద్దులు | 166 | 5,298 | 912 | 1,939 | 1,102 |
| | డీ) ఇతర దేశాల ప్రభుత్వాలకు సంబంధించిన పద్దులు | 0 | 0 | 0 | 0 | 0 |
| | ఈ) ఇతరాలు | 0 | 0 | 0 | 0 | 0 |
| ఎమ్.జమలు | ఏ) మనీ ఆర్డర్లు, ఇతర జమలు | 500 | 510 | 511 | 516 | 516 |
| | బి) ప్రభుత్వాల మధ్య సర్దుబాటు పద్దు | 53 | 100 | 108 | 107 | 127 |
| **మొత్తం** | | **-63,158** | **-70,241** | **-81,157** | **-66,846** | **-66,949** |

***మూలం** : 2021-22 ఆర్థిక పద్దులు; **గమనిక** : (+) అంకెలు డెబిట్ నిల్వను (-) అంకెలు క్రెడిట్ నిల్వను సూచిస్తాయి;*

### *2.6.1.1 రిజర్వు నిధులు*

నిర్దిష్టమైన లేదా నిర్ధారిత ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వ ప్రజా పద్దు క్రింద రిజర్వు నిధులను ఏర్పాటు చేస్తారు. ఈ నిధులలోకి రాష్ట్ర సంచిత నిధుల నుండి గ్రాంట్లు, చందాల రూపంలో నిధులు వస్తాయి. 2023 మార్చి 31 నాటికి ఈ నిధులలో స్థూలంగా ₹ 17,852.20 కోట్ల మొత్తం సమకూరింది. అందులో ₹ 11,405.26 కోట్లను కేంద్ర ప్రభుత్వ సెక్యూరిటీలలో పెట్టుబడి పెట్టగా, 2023 మార్చి 31 నాటికి నికరంగా ₹ 6,446.94 కోట్ల నిల్వ ఉంది. 2022-23 సంవత్సరంలో ప్రధానమైన రిజర్వు నిధులలో జరిగిన లావాదేవీలను ఈ క్రింద వివరించడమైంది:

***సంచిత ఋణ విమోచన నిధి***

1999-2000లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ఋణాలను తీర్చడానికి సంచిత ఋణ విమోచన నిధిని ఏర్పాటు చేసినది. ఈ మార్గదర్శకాల ప్రకారం, రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా అంతకు ముందు ఆర్థిక సంవత్సరం చివరినాటికి చెల్లించవలసి ఉన్న మొత్తం నికర ఋణబాధ్యతల (అంతర్గత ఋణం + ప్రజాపద్దు) మీద 0.5 శాతం చొప్పున ఈ నిధికి జమ చెయ్యాలి. జమ చేయాల్సిన ₹ 1,802.07 కోట్లలో, గత సంవత్సరపు నిధి నిల్వల పై వచ్చిన నికర వడ్డీకి ₹ 752.01 కోట్ల మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం తిరిగి పెట్టుబడి పెట్టింది. ఆ విధంగా, ₹ 1,050.06 కోట్ల మేర తక్కువగా జమ చేయడమైంది. 2023 మార్చి 31 నాటికి మొత్తం జమ అయిన నిధి ₹ 10,439.53 కోట్లు దానిలో నుండి ₹ 10,382.90 కోట్లను పెట్టుబడిగా పెట్టడం జరిగింది (2022 మార్చి 31 నాటికి ₹ 9,687.52 కోట్లు).

### హామీల విమోచన నిధి

2018 ఏప్రిల్ లో ఇచ్చిన భారతీయ రిజర్వ్ బ్యాంకు మార్గదర్శకాల[32] ప్రకారం, విభజనానంతరం ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రత్యేక ప్రయోజనార్థం ఏర్పాటైన సంస్థలు మొదలగు సంస్థలు తీసుకున్న, రాష్ట్ర బడ్జెట్ పరిధిలో లేని ఋణాలపై ప్రభుత్వం ఇచ్చిన పూచీకత్తుల విషయంలో తన బాధ్యతలను నెరవేర్చే నిమిత్తం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హామీల విమోచన నిధిని (గ్యారంటీస్ రిడెంప్షన్ ఫండ్ - జీఆర్ఎఫ్) ఏర్పాటు చేసింది ఋణం తీసుకున్న సంస్థలు తిరిగి చెల్లించకపోతే ఈ హామీలు రాష్ట్ర ప్రభుత్వ ఋణబాధ్యతలుగా మారతాయి. కనుక, ఈ హామీలు సాధారణంగా, ఆకస్మిక ఋణబాధ్యతల వంటివి. నిబంధనల ప్రకారం, గత సంవత్సరానికి మిగిలి ఉన్న హామీలలో ఒక శాతాన్ని ఆ నిధికి బదలాయించి ఏర్పాటు చేయాలి. మార్గదర్శకాల ప్రకారం, ప్రభుత్వం ఇచ్చిన మొత్తం హామీల విలువలో కనీసం 0.5 శాతం చొప్పున ప్రతి ఏటా జమచేస్తూ పూచీకత్తుల విమోచన నిధిని రానున్న ఐదేళ్లలో మూడు శాతానికీ, ఆ తర్వాత ఐదు శాతానికీ క్రమంగా పెంచాలని నిర్ణయించడం జరిగింది.

2022 ఏప్రిల్ 01 నాటికి ప్రభుత్వం ఇచ్చిన మొత్తం హామీల విలువ ₹ 1,18,003 కోట్లు కాగా, సంవత్సరం చివరి నాటికి నిధిలో ఉన్న నిల్వ ₹ 1,017.10 కోట్లు. ఈ విధంగా, నిధిలో నిల్వ ఉన్న సొమ్ము మొత్తం హామీల విలువలో 0.86 శాతంగా ఉంది. అయితే, హామీల విమోచన నిధికి 2022-23 లో ఎటువంటి జమలు చేయలేదు.

### రాష్ట్ర విపత్తు నివారణ నిధి

భారత ప్రభుత్వం XV ఆర్థిక సంఘం సిఫార్సుల ప్రకారం రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన నిధి, జాతీయ విపత్తు ప్రతిస్పందన నిధి క్రింద చేపట్టే విపత్తు నివారణ ప్రాజెక్టుల కోసం రిజర్వ్ ఫండ్స్ (8121-00-130) క్రింద రాష్ట్ర విపత్తు నివారణ నిధిని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నిధి స్థానిక స్థాయిలో, విపత్తులను తగ్గించి, పర్యావరణహిత ఆవాసాలను ప్రోత్సహిస్తూ జీవన సమాజ ప్రమేయ విధానాలకు ఉపయోగించడం జరుగుతుంది.

భారత ప్రభుత్వం (జీఓఐ) 75 శాతం నిధులను, రాష్ట్ర ప్రభుత్వం 25 శాతం నిధులను ఎస్‌డీఎమ్ఎఫ్ నిధి కొరకు కేటాయిస్తాయి. 2022-23 ఆర్థిక సంవత్సరములో రాష్ట్ర ప్రభుత్వం ఎస్‌డీఎమ్ఎఫ్ క్రింద భారత ప్రభుత్వం నుండి ఎటువంటి మొత్తాలను అందుకోలేదు. 2023 మార్చి 31 నాటికి నిధిలో ఉన్న నిల్వ ₹ 297.82 కోట్లు.

### రాష్ట్ర విపత్తుల ప్రతిస్పందన నిధి

2010 ఏప్రిల్ 1 నుండి గతంలో ఉన్న విపత్తు సహాయ నిధి స్థానంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన నిధి ఏర్పాటు చేసింది. ఈ నిధి మార్గదర్శకాల ప్రకారం, భారత ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు 75:25 నిష్పత్తిలో (సాధారణ శ్రేణి రాష్ట్రాలు) ఈ నిధికి జమ చేయాలి. జమ చేసిన మొత్తాలను ప్రజాపద్దు క్రింద ఉన్న 'ప్రధాన పద్దు 8121 – సాధారణ, ఇతర రిజర్వు ఫండ్లు'కి బదిలీ చేయాలి. ఈ సంవత్సరంలో 2245- ప్రకృతి విపత్తులకు సంబంధించి సహాయం అనే పెద్ద పద్దు ద్వారా ఖర్చు పెట్టడం జరిగింది.

రిజర్వు బ్యాంకు ఓవర్‌డ్రాఫ్టు నియమావళి ప్రకారం ఓవర్‌డ్రాఫ్టుకు వర్తించే వడ్డీ రేటు ప్రకారం ప్రతీ ఆరు నెలలకు రాష్ట్ర ప్రభుత్వం (ఎస్‌డీఆర్ఎఫ్) రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన నిధులకు వడ్డీ చెల్లించాలి. రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన నిధిలో (ఎస్‌డీఆర్ఎఫ్)కి వచ్చిన జమలు, వాటి పెట్టుబడుల మీద వచ్చిన ఆదాయాన్ని కేంద్ర ప్రభుత్వ సెక్యూరిటీలలో, వేలం వేసే ట్రెజరీ బిల్లులలో, వాణిజ్య బ్యాంకులలో వడ్డీ వచ్చే డిపాజిట్లలో పెట్టుబడులు పెట్టాలి.

---

[32] 2018 ఏప్రిల్ 17న ఆర్థిక శాఖ (సీఎమ్) జారీ చేసిన జీఓ.ఎమ్ఎస్.సంఖ్య.46

విపత్తు భాదితులకు తక్షణ సహాయార్థం, విపత్తు సంసిద్ధత, పునరుద్ధరణ, పునర్నిర్మాణం అయ్యే ఖర్చును భరించడం కొరకు రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన నిధి (ఎస్‌డీఆర్ఎఫ్) నుంచి ఖర్చు చేయడం జరగాలి. అంతే కానీ విపత్తు తీవ్రతను తగ్గించే ప్రయత్నాల కోసం చేసే ఖర్చును రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన నిధి (ఎస్‌డీఆర్ఎఫ్) నుంచి ఖర్చు చేయకూడదు. ఇటువంటి ఖర్చును సాధారణ బడ్జెట్ పద్దులు/రాష్ట్ర ప్రణాళిక నిధుల నుండి భరించాలి.

2022 ఏప్రిల్ 01 నాటికి ఎస్‌డీఆర్ఎఫ్ బ్యాలెన్స్ ₹ 661.86 కోట్లు (ఇందులో ఎన్‌డీఆర్ఎఫ్‌కి అందిన ₹ 351.43 కోట్లు కూడా ఉన్నాయి).

2022-23 లో, కేంద్ర ప్రభుత్వం తన వాటా ₹ 940 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా ఇచ్చిన ₹ 313.34 కోట్లను రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన నిధి (ఎస్‌డీఆర్ఎఫ్)కి విడుదల చేసింది. 2022 జూలైలో ఇచ్చిన గౌరవనీయ సుప్రీం కోర్టు ఆదేశాల[33] మేరకు 2019-20 లో రాష్ట్ర ప్రభుత్వం ఎస్‌డీఆర్ఎఫ్ నుండి వ్యవసాయ శాఖ సంచాలకుల వారి వ్యక్తిగత ఖాతాలకు బదిలీ చేసిన ₹ 1,100 కోట్లను ఎస్‌డీఆర్ఎఫ్‌కి బదిలీ చేసింది.

ఈ విధంగా, ఎస్‌డీఆర్ఎఫ్‌కి జమైన మొత్తం నిల్వ ₹ 3,015.20 కోట్లు, ఆర్థిక పద్దులు ప్రకారం ప్రకృతి విపత్తు నిర్వహణ[34] సహాయం కోసం మొత్తం ₹ 445.35 కోట్లు వెచ్చించబడ్డాయి. 2023 మార్చి 31 సంవత్సరాంతానికి ₹2,569.85 కోట్ల నిల్వ మిగిలి ఉన్నది.

రాష్ట్ర విపత్తుల సహాయ నిధి నుండి అయిన ఖర్చుల వివరాలు **పట్టిక 2.36** లో ఇవ్వడమైనది.

**పట్టిక 2.36: రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన నిధికి ఛార్జ్ చేసిన ఖర్చువివరాలు**

(₹ కోట్లలో)

| ప్రధాన పద్దు యొక్క ఖాతా | చిన్న పద్దు యొక్క ఖాతా | 2021-22లో జరిగిన ఖర్చు | 2021-22లో జరిగిన ఖర్చు |
|---|---|---|---|
| **2245- ప్రకృతి వైపరీత్యములు సంభవించినపుడు సహాయము 01-కరువు** | 101- ఉచిత సహాయము | 0.52 | 0.00 |
| | 102- తాగు నీటి సహాయము | 0.55 | 0.00 |
| | 104- పశుగ్రాసము సరఫరా | 6.02 | 0.00 |
| | 282- ప్రజారోగ్యము | 74.57 | 28.47 |
| | 911- అధిక చెల్లింపుల తగ్గింపు – వసూళ్లు | 0.00 | -3.72 |
| | మొత్తము | 81.66 | 24.75 |
| **2245- ప్రకృతి వైపరీత్యాల ఖాతాపై ఉపశమనం 02-వరదలు, తుఫానులు మొదలైనవి.** | 101- ఉచిత సహాయము | 672.65 | 415.05 |
| | 104-పశుగ్రాస సరఫరా | 0.00 | 2.52 |
| | 106- దెబ్బతిన్న రోడ్లు, వంతెనల మరమ్మతులు, పునరుద్ధరణ | 0.00 | 55.33 |
| | 122- దెబ్బతిన్న నీటిపారుదల, వరద నియంత్రణ పనుల మరమ్మతులు, పునరుద్ధరణ | 0.00 | 42.24 |
| | 282- ప్రజారోగ్యము | 212.94 | 0.81 |
| | 911- అధిక చెల్లింపుల తగ్గింపు – వసూళ్లు | -57.20 | -95.36 |
| | మొత్తము | 828.39 | 420.59 |

33 2022 జూలై 18 తేది 2021 లో రిట్ పిటిషన్ (సి) నెం. 539 లో 2022 యొక్క ఎమ్ఏనెం. 647

34 కరువు ప్రభావిత ప్రాంతాల్లో ఉచిత ఉపశమనం, దెబ్బతిన్న రోడ్లు, వంతెనల మరమ్మతులు, పునరుద్ధరణ, వ్యవసాయ ఇన్‌పుట్‌ల కొనుగోలు కోసం రైతులకు సహాయం మొదలైనవి (ఆర్థిక ఖాతాల ప్రకారం)

| ప్రధాన పద్దు యొక్క ఖాతా | చిన్న పద్దు యొక్క ఖాతా | 2021-22లో జరిగిన ఖర్చు | 2021-22లో జరిగిన ఖర్చు |
|---|---|---|---|
| 2245- ప్రకృతి వైపరీత్యాల ఖాతాపై ఉపశమనం 80- సాధారణ | 001 నిర్ధేశ మరియు నిర్వహణలు | 2.07 | 2.31 |
| | 102- ప్రకృతి విపత్తర నిర్వహణకు, విపత్తుకు అవకాశం ఉన్న ప్రదేశాలలో అకస్మిక ప్రణాళికలు | 6.03 | 7.01 |
| | 911- అధిక చెల్లింపుల తగ్గింపు – వసూళ్లు | 0 | -1.30 |
| | మొత్తము | 8.10 | 8.02 |
| | **పూర్తి మొత్తము** | **918.15** | **453.36** |
| **2245-05-రాష్ట్ర విపత్తు ప్రతి స్పందన నిధి** | 101- రాష్ట్ర విపత్తు ప్రతి స్పందన నిధి నుండి రిజర్వు నిధి, డిపాజిట్ ఖాతాలకు బదిలీ చేసింది. | 0.00 | 1,253.34 |
| | 901- రాష్ట్ర విపత్తు ప్రతి స్పందన నిధి నుండి ఖర్చు చేసిన మొత్తాన్ని తగ్గింపు | 883.17 | 445.35 |

**మూలం:** 2022-23 ఆర్థిక పద్దులు

ఎస్ డీఆర్ఎఫ్ (₹ 661.86 కోట్లు), ఎస్‌డీఎమ్ఎఫ్ (₹ 298.20 కోట్లు)కి సంబంధించిన నిధి నిల్వ పై మిగిలిన ₹ 960.06 కోట్లపై రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి వడ్డీని చెల్లించలేదు. ఎస్‌డీఆర్ఎఫ్ మార్గదర్శకాల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వంపై నిల్వల కోసం ₹ 71.91 కోట్ల వడ్డీని చెల్లించాలి. వివరాలు **అధ్యాయం 4** లోని **పట్టిక 4.1**లో ఇవ్వడం జరిగింది.

### *2.6.1.2 రాష్ట్ర సంచిత నిధికి/ప్రజా ఖాతాలకు, వెలుపల ఉన్న నిధులు, నిర్దిష్ట నిధులు*

భారత రాజ్యాంగంలోని అధికరణం 267లోని నిబంధనలకు లోబడి అధికరణం 266 (1), ఒక రాష్ట్ర ప్రభుత్వానికి అందే అన్ని ఆదాయాలు, ట్రెజరీ బిల్లులు, ఋణాలు లేదా ఆర్‌బీఐ నుండి చేబదుళ్ళు ద్వారా ఆ ప్రభుత్వం సేకరించిన అన్ని ఋణాలు, ఋణాల చెల్లింపులో ఆ ప్రభుత్వం స్వీకరించిన మొత్తం డబ్బు "రాష్ట్ర సంచిత నిధి " పేరుతో ఒక నిధిని ఏర్పరుస్తుంది. ఆర్టికల్ 266 (2) ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ద్వారా లేదా రాష్ట్ర ప్రభుత్వం తరపున స్వీకరించబడిన అన్ని ఇతర ప్రజా సొమ్ములు సందర్భానుసారంగా రాష్ట్ర ప్రజా ఖాతాకు జమ చేయడం జరుగుతుంది.

### *ఏ. బిల్డింగ్, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ రుసుము*

భవనాలు, ఇతర నిర్మాణ కార్మికుల ప్రయోజనాల కోసం వారి భద్రత, ఆరోగ్యం, సంక్షేమ కార్యక్రమాలను అందించడం లక్ష్యంగా భారత ప్రభుత్వం భవన ఇతర నిర్మాణ కార్మికులు (ఉపాధి సేవా నిబంధనల నియంత్రణ) చట్టం, 1996ను రూపొందించింది. భవన ఇతర నిర్మాణ కార్మికుల చట్టం నిర్దేశించిన విధంగా, కార్మికులు పనిచేసే చోట స్థితిగతులను మెరుగు పర్చడం, ఆర్థిక సహాయం అందించే లక్ష్యంతో నిర్మాణ వ్యయంలో ఒక శాతం చొప్పున రుసుమును వసూలు చేయడానికి భవన ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ సెస్ చట్టం, 1996 (సెస్ చట్టం)ని కూడా భారత ప్రభుత్వం రూపొందించింది. భారత ప్రభుత్వం పై చట్టాలననుసరించి సంబంధిత నియమాలను కూడా రూపొందించింది. ఈ చట్టం, భవన ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటును, ఈ చట్టం ద్వారా సంక్రమించిన అధికారాలను వినియోగించడానికి అన్ని రాష్ట్ర ప్రభుత్వాల నియమాలను రూపొందించడాన్ని తప్పనిసరి చేసింది.

దీని ప్రకారం, రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ భవన ఇతర నిర్మాణ కార్మికుల(ఉపాధి సేవా నిబంధనల నియంత్రణ), చట్టం 1999ని రూపొందించింది. 2007 ఏప్రిల్ 30న ఆంధ్రప్రదేశ్ భవన ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు (ఏపీబీఓసీడబ్ల్యూడబ్ల్యూబీ) ని కూడా ఏర్పాటు చేసింది. లెబరు సెస్ డిపాజిట్ల నిమిత్తం ప్రభుత్వం జమచేసిన మొత్తాన్ని వినియోగం, నిర్వహణకు బోర్డు బాధ్యత వహిస్తుంది.

బోర్డు స్వయంప్రతిపత్తి కలిగిన ఒక సంస్థ. కాబట్టి, మొత్తం సెస్ వివరాలు ప్రభుత్వ పద్దులలో సూచించబడవు. అయితే, నీటిపారుదల, ప్రజా పనుల శాఖలు అమలు చేసే ప్రభుత్వ పనుల బిల్లుల నుండి వసూలు చేసిన లేబర్ సెస్ ను సంబంధిత పే మరియు అకౌంట్ అధికారులు (పనులు) ద్వారా లేబర్ బోర్డు యొక్క పబ్లిక్ డిపాజిట్ ఖాతాలోకి జమ చేస్తారు. ఏప్రిల్ 2007, డిసెంబరు 2009ల మధ్య లెబర్ సెస్‌ను బ్యాంక్ ఖాతాలోకి జమ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం[35] ఆదేశాలను జారీ చేసింది.

2018-19 వరకు లేబర్ సెస్‌ను 8342-00-120-00-09-000 -ఆంధ్రప్రదేశ్ భవన ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు డిపాజిట్లు పద్దులలో చూపించడం జరిగింది. ఈ ఖాతాలలో ₹ 13.97 కోట్ల మొత్తంలో ఉంది. ఈ డిపాజిట్ ఖాతాతో పాటు, 2019-20 నుండి లేబర్ సెస్ లావాదేవీలు నిర్వహించడానికి కొత్త పద్దును (8443-00-116-01-09-001) భవన ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు డిపాజిట్లను' తెరవడం జరిగింది. అయితే, రాష్ట్ర ప్రభుత్వం పాత డిపాజిట్ ఖాతాలో ఉన్న ₹ 13.97 కోట్ల మొత్తాన్ని కొత్తగా తెరిచిన డిపాజిట్ ఖాతాకు బదిలీ చేయలేదు. డిపాజిట్ ఖాతాలను ఒకే అడ్మినిస్ట్రేటర్ నిర్వహించడం వలన, లావాదేవీల స్వభావం ఒకేలా ఉన్నందున, రెండు డిపాజిట్ ఖాతాలకు బదులుగా ఒకే డిపాజిట్ ఖాతాని నిర్వహించడం వలన రాష్ట్ర ప్రభుత్వ పద్దులపై తులనాత్మక అభిప్రాయాన్ని అందించడంతో పాటు లావాదేవీల మధ్య తప్పొప్పులను సరిచూసే ప్రక్రియను సులభతరం చేస్తుంది.

2022 ఏప్రిల్ 01 నాటికి కొత్తగా తెరిచిన డిపాజిట్ ఖాతాలో (హెచ్ఓఏ: 8443-00-116-01-09-001) ₹ 465.77 కోట్లు ప్రారంభ నిల్వగా అందుబాటులో ఉన్నట్లు కూడా గమనించడమైంది. 2022-23లో, రాష్ట్ర ప్రభుత్వం ₹ 73.77 కోట్ల లేబర్ సెస్ మొత్తాన్ని వసూలు చేసింది మరియు ₹ 1.35 కోట్ల మొత్తాన్ని బదిలీ/ఖర్చు చేసిన తరువాత 2023 మార్చి 31 నాటికి ₹ 538.19 కోట్లు మిగులు ఉంది.

ఈ విధంగా 2023 మార్చి 31 నాటికి, పైన పేర్కొన్న రెండు డిపాజిట్ ఖాతాలలో అందుబాటులో ఉన్న మొత్తం నిల్వ ₹ 552.16 కోట్లు (8443-00-116-01-09-001 క్రింద ₹ 538.19 కోట్లు మరియు 8342-00-120-00-09-000 క్రింద ₹ 13.97 కోట్లు). ఏపీబీఓసీడబ్ల్యూడబ్ల్యూబీ బ్యాంక్ ఖాతాకు లెబర్ సెస్సును బదిలీ చేయకపోవడం వల్ల, 2023 మార్చి 31 చివరి నాటికి రాష్ట్ర ప్రభుత్వానికి ₹ 552.16 కోట్ల చెల్లింపు బాధ్యత ఉంది.

2018-19 నుండి 2022-23 మధ్య కాలంలో వసూలు చేసిన లేబర్ సెస్ మొత్తం వివరాలు **పట్టిక 2.37లో** చూపబడ్డాయి.

**పట్టిక 2.37: 2018-19 నుండి 2022-23 మధ్య కాలంలో సేకరించిన లేబర్ సెస్ మొత్తం**

**(₹ కోట్లలో)**

| సంవత్సరం | రాష్ట్ర ప్రభుత్వం సేకరించిన రుసుం మొత్తం (ఆర్థిక పద్దుల ప్రకారం) | నేరుగా బోర్డు ద్వారా వసూలు చేసిన రుసుం మొత్తం | వసూలు చేసిన మొత్తం రుసుం |
|---|---|---|---|
| **2018-19** | 155.28 | 317.71 | 472.99 |
| **2019-20** | 62.49 | 342.99 | 405.48 |
| **2020-21** | 72.98 | 294.82 | 367.8 |
| **2021-22** | 108.96 | 359.69 | 468.65 |
| **2022-23** | 73.77 | 417.71 | 491.48 |
| **మొత్తం** | **473.48** | **1,732.92** | **2,206.40** |

---

[35] 2009 డిసెంబర్ 15 నాటి కార్మిక, ఉపాధి, శిక్షణ, ఫ్యాక్టరీలు (ల్యాబ్ II) శాఖ జీఓఎమ్ఎస్ సంఖ్య III 2007 ఏప్రిల్ 30 న జారీ చేసిన కార్మిక, ఉపాధి, శిక్షణ, ఫ్యాక్టరీలు (ల్యాబ్ II) శాఖ జీఓఎమ్ఎస్ సంఖ్య 42 తో కలిపి చదవాలి.

2018-19 నుండి 2022-23 వరకు ఐదు సంవత్సరాల కాలంలో నిర్మాణ కార్మికుల కోసం వివిధ సంక్షేమ కార్యక్రమాలపై బోర్డు చేసిన ఖర్చుల వివరాలు **పట్టిక 2.38**లో చూపబడ్డాయి.

**పట్టిక 2.38: 2018-19 నుండి 2022-23 మధ్య కాలంలో ఏపీబీఓసీడబ్ల్యూడబ్ల్యూ బోర్డు చేసిన వ్యయం**

**(₹ కోట్లలో)**

| సంవత్సరం | సంక్షేమ కార్యకలాపాలు[36] | పరిపాలనాపరమైన ఖర్చులు | ప్రచారం | ఋణాలు, అడ్వాన్సులు | మొత్తం |
|---|---|---|---|---|---|
| **2018-19** | 70.04 | 6.47 | 52.40 | 209.63 | 338.54 |
| **2019-20** | 20.53 | 3.71 | 0.08 | 208.30 | 232.62 |
| **2020-21** | 0.63 | 6.99 | 0.48 | 804.84 | 812.94 |
| **2021-22** | 4.91 | 6.29 | 0.01 | 280.87 | 292.08 |
| **2022-23** | 0.02 | 7.26 | 0 | 329.53 | 336.81 |
| **Total** | **96.13** | **30.72** | **52.97** | **1833.17** | **2012.99** |

2018-19 నుండి 2022-23 మధ్య కాలంలో, ఏపీబీఓసీడబ్ల్యూడబ్ల్యూ బోర్డు ₹ 2,206.40 కోట్లు లేబర్ సెస్సును వసూలు చేసింది, పైన వివరించిన విధంగా వివిధ సంక్షేమ పథకాలు, ప్రచారం, ఋణాలు & అడ్వాన్సులు మొదలైన వాటిపై ₹ 2,012.99 కోట్లు ఖర్చు చేసింది.

### *బీ. రహదారి అభివృద్ధి రుసుము*

2020 డిసెంబరులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏపీ విలువ ఆధారిత పన్ను (ఏపీవీఏటీ) చట్టం, 2005 సవరించిన సెక్షన్ 4(బీ)(1)[37] ప్రకారం, పెట్రోల్, హై-స్పీడు డీజిల్ పై లీటరుకు@రూ.1/-(ఒక రూపాయి మాత్రమే) "రహదారి అభివృద్ధి రుసుం" ప్రతి డీలర్ నుండి ప్రథమ స్థాయి విక్రయ కేంద్రాలలో విధించి వసూలు చేయడం జరుగుతుంది.

రహదారి అభివృద్ధి సెస్ ద్వారా వచ్చే ఆదాయం మొదటగా రాష్ట్ర సంచిత నిధికి జమ చేయడం జరుగుతుంది (హెచ్ఏఓ: 0040-00-102-00-10-001(పెట్రోలు), 0040-00-102-00-10-002 (హై స్పీడ్ డీజిలు)) తరువాత హెచ్ఏఓ 3054-04-105-00-35-310-312 క్రింద ఖర్చును డెబిట్ చేయడం ద్వారా ఆంధ్రప్రదేశ్ రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీఆర్డీసీ) ఎస్క్రో ఖాతాకు[38] బదిలీ చేయడం జరుగుతుంది.

2022-23లో, ప్రభుత్వం ₹ 608.60 కోట్లు రహదారి అభివృద్ధి సెస్‌ను వసూలు చేసి, ఆ మొత్తాన్ని సంచిత నిధికు జమ చేసింది. అయితే, అందులో కేవలం ₹ 581.01 కోట్ల మొత్తాన్ని మాత్రమే ఆంధ్రప్రదేశ్ రహదారి అభివృద్ధి కార్పొరేషన్ (ఏపీఆర్డీసీ) ఎస్క్రో ఖాతాకు బదిలీ చేసింది, మిగిలిన ₹ 27.59 కోట్లను ఏపీఆర్డీసీ ఎస్క్రో ఖాతాకు బదిలీ చేయాల్సి ఉంది. ఆర్డీ సుంకం చట్టం అమలులోకి వచ్చినప్పటి నుండి, 2023 మార్చి 31 వరకు ఏపీఆర్డీసీ ఎస్క్రో ఖాతాకు బదిలీ చేయవలసిన సెస్ మొత్తం ₹ 1,440.58 కోట్లలో రాష్ట్ర ప్రభుత్వం ₹ 1,245.84 కోట్ల మొత్తాన్ని బదిలీ చేసింది. ఇంకా, ₹ 194.74 కోట్లు బదిలీ చేయాల్సి ఉంది.

---

36 పెళ్ళి కానుక, ప్రసూతి కానుక, ప్రాణాంతక ప్రమాద ఉపశమనం, అంత్యక్రియల ఖర్చులు, నమోదు కాని కార్మికులకు ఉపశమనం, కార్మికులకు వృత్తి శిక్షణ, అటల్ ఫించన్ యోజన, బీడీ కార్మికులకు పిల్లలకు ఉపకార వేతనాలు మొదలైనవి.

37 2020 డిసెంబర్ 29 తేదీ 2020 చట్టం నెం.40 , చట్టం నిబంధనలు 2020 సెప్టెంబర్ 18 నుండి అమల్లోకి వచ్చినట్లు భావించబడింది.

38 జీ.ఓ.ఆర్ టీ.నెం. 14, ఆర్థిక (ఎఫ్ఎమ్ యూ-టీఆర్&బీ) శాఖ 2022 జనవరి 24, 'రోడ్ డెవలప్‌మెంట్ సెస్' కింద సేకరించబడిన 100 శాతం ఆదాయాలు పీడీ ఖాతాకు బదులుగా ఆంధ్రప్రదేశ్ రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీఆర్డీసీ) ఎస్క్రో ఖాతాకు బదిలీ చేయడం జరుగుతుంది.

### సి. కేంద్ర రహదారి మౌలిక సదుపాయాల నిధి

జాతీయ రహదారుల, రైల్వే ప్రాజెక్టుల అభివృద్ధి, నిర్వహణ, రాష్ట్ర మరియు గ్రామీణ రహదారులు, ఇతర మౌలిక సదుపాయాలు రైల్వేలలో భద్రతను మెరుగుపరచడం కోసం భారత ప్రభుత్వం కేంద్ర రహదారి, మౌలికసదుపాయాల నిధి చట్టాన్ని[39] రూపొందించింది. సాధారణంగా పెట్రోలు మరియు హై-స్పీడ్ డీజిలు ఆయిల్ అని పిలువబడే మోటారు స్పిరిట్‌పై, దానితో అనుసంధానించబడిన ఇతర వాటితో ఎక్సైజ్ సుంకం, కస్టమ్స్ సుంకం విధించడం, వసూలు చేయడం ద్వారా ఈ నిధి నిర్వహించడం జరుగుతుంది.

2018 మార్చి 31 నాటి భారత ప్రభుత్వ గెజిట్ నోటిఫికేషన్ ద్వారా మునుపటి కేంద్ర రహదారి నిధి (సీఆర్ఎఫ్) కేంద్ర రహదారి, మౌలిక సదుపాయాల నిధి (సీఆర్ఐఎఫ్)గా పేరు మార్చడం జరిగినది. సీఆర్ఐఎఫ్ జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టుల అభివృద్ధి, నిర్వహణ, రైల్వేలలో భద్రత, మెరుగుదల రాష్ట్ర, గ్రామీణ రహదారులు, ఇతర మౌలిక సదుపాయాలు మొదలైన వాటి కోసం ఉపయోగించడం జరుగుతుంది.

ఎల్‌ఎమ్ఎమ్‌హెచ్ ప్రకారం, కేంద్రం నుండి రాష్ట్రం అందుకున్న గ్రాంట్‌లను ప్రాథమికంగా పెద్ద పద్దులు 1601 క్రింద రెవెన్యూ రాబడులుగా రాసుకోవాలి. ఆ తర్వాత, అలా స్వీకరించిన మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పద్దులు నుండి 8449 ఇతర డిపాజిట్లు కేంద్ర రహదారి మరియు మౌలిక సదుపాయాల నిధి ప్రధాన పద్దు(లు) ద్వారా ప్రజా ఖాతాకు బదిలీ చేయాలి. రాష్ట్ర ప్రభుత్వ ఖాతాలలో, సీఆర్ఐఎఫ్ నిర్వహణ ఒక కోసం ఖాతా తెరవడం జరిగినది.

2022-23లో, రాష్ట్ర ప్రభుత్వం సీఆర్ఐఎఫ్‌కి ₹ 356.55 కోట్ల గ్రాంట్‌లు అందగా, 2023 మార్చి 31నాటికి ప్రధాన పద్దులు 8449-ఇతర డిపాజిట్ల క్రింద వచ్చిన మొత్తాన్ని కేంద్ర రహదారి మౌలిక సదుపాయాల నిధి ఖాతాకు బదిలీ చేసింది. 2023 మార్చి 31 నాటికి, మొత్తం ₹ 636.66 కోట్లు నిధి క్రింద నిల్వగా అందుబాటులో ఉన్నాయి.

### డీ. రాష్ట్ర అటవీ పెంపక పరిహార నిధి

అటవీ పెంపక పరిహార నిధి చట్టం, 2016, అటవీ పెంపక పరిహార నిధి నియమాలు, 2018 "రాష్ట్ర అటవీ పెంపక పరిహార నిధి నిర్వహణ, ''ప్రణాళికా అధికారి'' అనే రాష్ట్ర స్థాయి ప్రాధికార సంస్థను ఏర్పాటు చేయడానికి వీలుకల్పిస్తుంది. ఈ అధికార సంస్థ అందుకున్న మొత్తాన్ని పరిహార అటవీకరణ కార్యకలాపాలను చేపట్టడానికి ఉపయోగించాలి.

**అకౌంటింగ్ ఏర్పాట్లు:**

పరిహార అటవీ పెంపక కార్యకలాపాల కోసం వినియోగదారు ఏజెన్సీల నుండి వచ్చిన మొత్తాలను పెద్ద పద్దుల 8336 -103 (సివిల్ డిపాజిట్లు) లో వడ్డీని కలిగి ఉన్న డిపాజిట్ల క్రింద "రాష్ట్ర అటవీ పెంపక పరిహార డిపాజిట్లలో జమ చేయాల్సి ఉంటుంది. చట్టంలోని నిబంధనల ప్రకారం, వసూలు చేసిన మొత్తంలో 90 శాతం పెద్ద పద్దు 8121-129 క్రింద "రాష్ట్ర అటవీ పెంపక పరిహార నిధి (ఎస్‌సీఏఎఫ్)"కి బదిలీ చేయాల్సి ఉంటుంది. మిగిలిన 10 శాతం జాతీయ నిధిలోకి అంటే, ఎమ్‌హెచ్ 8336-102 క్రింద జాతీయ అటవీ పెంపక పరిహార డిపాజిట్లు జమ చేయాల్సి ఉంటుంది. రాష్ట్ర అటవీ పెంపక పరిహార డిపాజిట్లు, 'రాష్ట్ర అటవీ పెంపక పరిహార నిధి' క్రింద అందుబాటులో ఉన్న నిల్వలపై వర్తించే వడ్డీ రేటు కేంద్ర ప్రభుత్వం ఏ ఏడాదికా ఏడాది ప్రకటించే రేటు ప్రకారం ఉంటుంది. చట్టంలో పేర్కొన్న విధంగా వివిధ కార్యకలాపాలపై వ్యయం ప్రాథమికంగా ప్రధాన పద్దు 2406 క్రింద చేయడం జరుగుతుంది. క్రియాత్మక పద్దు నుంచి రికవరీల తగ్గించడం ద్వారా ఖర్చును ఎస్‌సీఏఎఫ్ కు డెబిట్ చేయబడుతుంది.

---

39 2000 డిసెంబర్ 27 తేదీన చేసిన చట్టం నెం. 54

**రాష్ట్ర అటవీ పెంపక పరిహార నిధి స్థితిగతులు:**

పరిహార అటవీ పెంపక చట్టం, 2016 అనుగుణంగా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రధాన పద్దు 8121-సాధారణ, ఇతర రిజర్వు నిధులు – చిన్న పద్దు 129 రాష్ట్ర పరిహార అటవీ పెంపక నిధి క్రింద ప్రజా పద్దుల విభాగంలో (ప్రభుత్వ పద్దుల విభాగం III) రాష్ట్ర అటవీ పెంపక పరిహార నిధిని ఏర్పాటు చేసింది. 2022-23లో, రాష్ట్ర ప్రభుత్వం అటవీ పెంపక పరిహార కార్యకలాపాలకు ఎటువంటి మొత్తాన్ని అందుకోలేనందున ఏ మొత్తాన్ని నిధికి బదిలీ చేయలేదు. 2022-23లో రాష్ట్ర ప్రభుత్వం ₹ 1,552.37 కోట్ల నిల్వల పై వడ్డీ నిమిత్తం ఎలాంటి మొత్తాన్ని జమచేయలేదని గమనించడమైనది.

## 2.7 ఋణాల నిర్వహణ

రాష్ట్ర ఋణ బాధ్యత నిర్వహణ అనేది అవసరమైన మొత్తంలో నిధులను సమీకరించడానికి, దాని నష్ట భయం, వ్యయ లక్ష్యాలను సాధించడానికి చట్టం లేదా మరేదైనా ఇతర సార్వభౌమ ఋణ నిర్వహణ లక్ష్యాలను సాధించడానికి ప్రభుత్వ బాధ్యతలను నిర్వహించడానికి ఒక వ్యూహాన్ని అమలు చేసే ప్రక్రియ.

2022-23 సంవత్సరాంతానికి రాష్ట్ర ప్రభుత్వ మొత్తం అప్పులు ₹ 4,23,943 కోట్లు[40]గా ఉంది. 2018-19 నుండి 2022-23 మధ్య కాలంలో చెల్లించవలసిన ఋణాలు, జీఎస్‌డీపీలో ఋణాల నిష్పత్తుల సరళి ***పటం 2.12***లో చూపడమైనది.

**పటం 2.12: ఋణ బకాయిల సరళి**




*__మూలం__: ఆయా సంవత్సరపు ఆర్థిక పద్దులు: __గమనిక:__ రాష్ట్ర వనరులపై ఎలాంటి చెల్లింపు భాధ్యత లేకుండా పరిహార నిధిలో సేకరించిన రుసుము నుండి చెల్లింపబడుతుండడం వలన, జీఎస్టీ పరిహారానికి బదులుగా చెల్లించాల్సిన బ్యాక్ టు బ్యాక్ ఋణంగా స్వీకరించిన ₹ 5,583 కోట్ల మొత్తం బకాయిల నుండి మినహాయించడమైంది. 2021-22 సంవత్సరాల్లో మొత్తం బకాయి ఉన్న ప్రజా ఋణాలను, ప్రజా ఋణాలలో రాష్ట్ర ప్రభుత్వం మొత్తం తిరిగి చెల్లింపులు చేస్తున్న పీఎస్‌యూల ఋణాలను చేర్చడం వలన ఆయా సంవత్సరాల ప్రజా ఋణాలను సవరించడం జరిగింది.*

### 2.7.1 అప్పుల స్థితిగతులు

రాష్ట్ర ప్రభుత్వం మొత్తం అప్పులలో, రాష్ట్ర అంతర్గత ఋణం (మార్కెట్ ఋణాలు, ఆర్‌బీఐ నుంచి చేబదుళ్లు అంటే వేస్ అండ్ మీన్స్ అడ్వాన్సులు, జాతీయ చిన్న మొత్తాల పొదుపు నిధికి జారీ చేసిన ప్రత్యేక సెక్యూరిటీలు, ఆర్థిక సంస్థల నుంచి ఋణాలు మొదలైనవి), కేంద్ర ప్రభుత్వం నుంచి తీసుకున్న ఋణాలు, అడ్వాన్సులు, ప్రజాపద్దుకు సంబంధించిన చెల్లింపు బాధ్యతలు ఉంటాయి.

---

[40] రాష్ట్ర వనరులపై ఎలాంటి చెల్లింపు భాధ్యత లేకుండా పరిహార నిధిలో సేకరించిన సెస్ నుండి చెల్లింపబడుతుండడం వలన, జీఎస్టీ పరిహారానికి బదులుగా చెల్లించాల్సిన బ్యాక్ టు బ్యాక్ ఋణంగా స్వీకరించిన ₹ 5,583.19 కోట్లు (2020-21: ₹ 2,311 కోట్లు మరియు 2021-22: ₹3,272.19 కోట్లు) మొత్తం బకాయిల నుండి మినహాయించబడింది

2018-19 నుండి 2022-23 మధ్య కాలంలో మొత్తం అప్పుల విభజన **పట్టిక 2.39** మరియు **పటం** ***2.13లో*** *చూపబడింది.*

**పట్టిక 2.39: అంశాల వారీగా అప్పుల సరళి**

| | | 2018-19 | 2019-20 | 2020-21 | 2021-22 | 2022-23 |
|---|---|---|---|---|---|---|
| **రాష్ట్రం ఋణ బకాయిలు (₹ కోట్లలో) (ఏ)+(బీ)** | | 2,57,510 | 3,01,802 | 3,48,246* | 3,72,503* | 4,23,943* |
| **ప్రజా ఋణం (₹ కోట్లలో) (ఏ)** | *అంతర్గత ఋణం* | 1,83,274 | 2,15,617 | 2,56,088 | 2,91,951 | 3,37,530 |
| | *కేంద్ర ప్రభుత్వం నుండి తీసుకున్న ఋణాలు* | 10,223 | 10,942 | 11,860 | 12,089 | 18,925 |
| **ప్రజా పద్దులలో చెల్లించవలసిన బకాయిలు (₹ కోట్లలో) (బీ)** | | 64,013 | 75,243 | 80,298 | 68,463 | 67,488 |
| **బడ్జేటేతర ఋణాలు (ఓబిబి)** | | అందుబాటులో లేదు | 77,586 | 1,12,115 | 1,18,393 | 1,28,048 |
| **ఋణ బకాయిల వృద్ధి సరళి (శాతంలో)** | | 15.11 | 17.20 | 15.39 | 6.97 | 13.81 |
| **స్థూల రాష్ట్ర దేశీయ ఉత్పత్తి (జీఎస్‌డీపీ) (₹ కోట్లలో)** | | 8,73,721 | 9,25,839 | 9,56,788 | 11,33,837 | 13,17,728 |
| **అప్పులు బకాయిలు/జీఎస్‌డీపీ (శాతంలో)** | | 29.47 | 32.60 | 36.40 | 32.85 | 32.17 |
| **ఓబీబితో సహా అప్పులు/జీఎస్‌డీపీ(శాతంలో)** | | అందుబాటులో లేదు | 40.98 | 48.12 | 43.30 | 41.89 |
| **ఋణాలు మరియు ఇతర అప్పులు (ఆర్థిక ఖాతాల చూపించే 6 ప్రకారం)** | | | | | | |
| **మొత్తం రాబడులు (₹ కోట్లలో) (ఏ)** | | 1,36,084 | 1,57,859 | 2,13,050 | 1,65,877 | 1,63,370 |
| **మొత్తం చెల్లింపుల (₹ కోట్లలో) (బీ)** | | 97,940 | 1,13,197 | 1,64,296 | 1,38,347 | 1,11,931 |
| **అందుబాటులో నికర నిధులు (₹ కోట్లలో) (ఏ-బీ)** | | 38,144 | 44,662 | 48,754 | 27,530 | 51,439 |
| **తిరిగి చెల్లింపులు/రాబడులు (శాతంలో)** | | 71.97 | 71.71 | 77.12 | 83.40 | 68.51 |

*__మూలం:__: సంబంధిత సంవత్సరాల ఆర్థిక పద్దులు; * __గమనిక:__ మొత్తం అప్పుల నుండి జీఎస్‌టీ పరిహారానికి బదులుగా బ్యాక్-టు-బ్యాక్ లోన్ గా స్వీకరించి 2020-21 లో ₹ 2,311 కోట్లు, 2021-22 లో ₹ 3,272.19 కోట్ల ఋణం మినహాయించడమైంది. ఎందుకంటే రాష్ట్ర వనరులపై తిరిగి చెల్లించే బాధ్యత లేకుండా పరిహార నిధిలో సేకరించిన రుసుము నుండి దీనిని చెల్లించడం జరుగుతోంది.*

2018-19 నుండి 2022-23 వరకు రాష్ట్రం మొత్తం ఋణ బకాయిలు 64.63 శాతం (₹ 1,66,433 కోట్లు) పెరిగాయి. 2018-19 నుండి 2022-23 మధ్య కాలంలో రాష్ట్ర ప్రభుత్వ ఋణం 84.22 శాతం పెరిగింది (₹1,62,958 కోట్లు). అందులో అంతర్గత ఋణాలు 84.17 శాతం (₹ 1,54,256 కోట్లు) పెరిగాయి. భారత ప్రభుత్వం నుండి ఋణాలు 85.12 శాతం (₹ 8,702 కోట్లు) పెరిగాయి.

అంశాల వారీగా బాకీ ఉన్న మొత్తం అప్పుల విభజన **పటం** ***2.13లో*** *చూపడమైనది.*

పటం 2.13: 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఋణ బకాయిల విభజన (₹ కోట్లలో)




***మూలం***: *2022-23 ఆర్థిక పద్దులు;* ***గమనిక:*** *రాష్ట్ర వనరులపై ఎలాంటి తిరిగి చెల్లింపు భాద్యత లేకుండా పరిహార నిధిలో సేకరించిన సెస్ నుండి చెల్లించే జీఎస్టీ పరిహారానికి బదులుగా బ్యాక్-టు-బ్యాక్ లోన్ కోసం స్వీకరించబడిన ₹5,583.19 కోట్ల మొత్తాన్ని ఋణం బకాయిల వడ్డీ మినహాయించింది.*

### *2.7.1.1 అంతర్గత ఋణం*

అంతర్గత ఋణాలలో ప్రధానంగా రాష్ట్ర అభివృద్ధి ఋణాలను జారీ చేయడం ద్వారా సేకరించిన మార్కెట్ ఋణాలు, ఆర్థిక సంస్థలు ద్వారా సేకరించిన ఋణాలు, ఎన్ఎస్ఎస్ఎఫ్‌కు జారీ చేసిన ప్రత్యేక సెక్యూరిటీలు ఉన్నాయి. రాష్ట్రం చెల్లించవలసిన మొత్తం ఋణాలలో అంతర్గత ఋణాలు 80 శాతంగా ఉన్నాయి.

2018-19 నుండి 2022-23 మధ్య కాలంలో తీసుకున్న, తిరిగి చెల్లించిన అంతర్గత ఋణాల వివరాలు ***పటం 2.14*** లో చూపడమైనది.

పటం 2.14: తీసుకున్న, తిరిగి చెల్లించిన అంతర్గత ఋణం




***మూలం:*** *ఆయా సంవత్సరపు ఆర్థిక పద్దులు*

2023 మార్చి 31 నాటికి, బకాయిలుగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వ అంతర్గత ఋణాలలో (₹ 3,37,530 కోట్లు)లో ప్రధాన భాగం (92.21 శాతం) 5.00 నుండి 13.99 శాతం వడ్డీ రేట్లతో తీసుకున్న బహిరంగ మార్కెట్ ఋణాలు (₹ 3,11,235 కోట్లు) ఉన్నాయి. అంతర్గత ఋణాల మీద రాష్ట్ర ప్రభుత్వం ₹ 23,670.21 కోట్ల వడ్డీ చెల్లించింది. 2018-19 నుండి 2022-23 మధ్య కాలంలో తీసుకున్న అంతర్గత ఋణాలు ₹ 1,54,256 కోట్ల (84.17 శాతం) మేర పెరిగాయి.

**జాతీయ సహకార అభివృద్ధి సంస్థ (ఎన్‌సీడీసీ) విడుదల చేసిన ఋణం మరియు ఆర్థిక సహాయ మొత్తాలను ఉంచివేయుట**

2017-18 నుండి 2022-23 మధ్య కాలంలో జాతీయ సహకార అభివృద్ధి సంస్థ ఏకీకృత సహకార అభివృద్ధి ప్రాజెక్ట్ (ఐసీడీపీ), స్మాల్ రూమినెంట్ అభివృద్ధి అమలు కోసం ₹ 385.71 కోట్లు[41]ను విడుదల చేసింది.

మొత్తం ₹ 385.71 కోట్లలో, ₹ 38.58 కోట్లు మాత్రమే సహకార సంస్థలకు (అమలు చేసే ఏజెన్సీలు) బదిలీ చేయడం జరిగిందని, మిగిలిన ₹ 347.13 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం నిలిపి ఉంచడం గమనించడం జరిగినది. ఋణం, ఆర్థిక సహాయ మొత్తాలను బదిలీ చేయకుండా ఉంచుకోవడం వల్ల పథకాల అమలు పురోగతి ఆలస్యం అవుతుంది.

### *2.7.1.2 భారత ప్రభుత్వం నుండి పొందిన ఋణాలు*

2023 మార్చి 31 నాటికి భారత ప్రభుత్వం నుండి పొందిన ఋణాలు (₹ 24,508.31 కోట్లు) మొత్తం ఋణ బకాయిలలో 5.71 శాతం ఉన్నాయి. 2022-23 సంవత్సరంలో భారత ప్రభుత్వం నుండి రాష్ట్ర ప్రభుత్వం ₹8,410.67 కోట్లు ఋణాలు పొంది ₹ 493.82 కోట్లు వడ్డీ రూపేణా చెల్లించింది. వీటిపై వడ్డీ రేట్లు 7.00 నుండి 13.99 శాతం మధ్య ఉన్నాయి.

మొత్తం తీసుకున్న ఋణాలలో, భారత ప్రభుత్వం ఆర్థిక మంత్రిత్వ శాఖ[42] సమన్వయంతో ప్రత్యేక గవాక్ష పద్ధతి క్రింద జీఎస్‌టీ అమలుతో ఉత్పన్నమయ్యే లోటును భర్తీ చేయుటకు ₹ 5,583.19 కోట్లు (2020-21 సంవత్సరానికి ₹ 2,311 కోట్లు, 2021-22 సంవత్సరానికి ₹ 3,272.19 కోట్లు) అందించిన ఋణం కూడా ఉంది. భారత ప్రభుత్వం ఋణ రాబడుల క్రింద రాష్ట్రానికి జీఎస్‌టీ పరిహారం కొరకు బ్యాక్-టు-బ్యాక్ ఋణాల రూపంలో అందించిన ₹ 5,583.19 కోట్లు, ఆర్థిక సంఘం నిర్దేశించిన ఎటువంటి నిబంధనలు క్రింద రాష్ట్ర ఋణముగా పరిగణించకూడదని నిర్ణయించడం జరిగింది.

## 2.7.2 తలసరి ఋణ బాధ్యత

2018-19 నుండి 2022-23 వ్యవధిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తలసరి ఋణ బాధ్యతలు క్రింద చూపిన విధముగా ఉన్నాయి.

**పట్టిక 2.40: తలసరి ఋణ బాధ్యత**

| క్ర. సం | వివరాలు | 2018-19 | 2019-20 | 2020-21 | 2021-22 | 2022-23 |
|---|---|---|---|---|---|---|
| 1 | మొత్తం చెల్లించాల్సిన అప్పులు (₹ కోట్లలో) | 2,57,510 | 3,01,802 | 3,48,246 | 3,72,503 | 4,23,943 |
| 2 | బడ్జెటేతర ఋణాలు (ఓబిబి) (₹ కోట్లలో) | అందుబాటులో లేదు | 77,586 | 1,12,115 | 1,18,393 | 1,28,048 |
| 3 | జనాభా (₹ కోట్లలో) | 5.13 | 5.16 | 5.19 | 5.23 | 5.32 |
| 4 | తలసరి ఋణ బాధ్యత (₹ కోట్లలో) | 50,157 | 58,441 | 67,485 | 71,224 | 79,689 |
| 5 = (1+2)/3 | ఓబిబి కూడా పరిగణించిన తర్వాత తలసరి ఋణ బాధ్యత (₹ కోట్లలో) | అందుబాటులో లేదు | 73,525 | 88,702 | 93,862 | 1,03,758 |

*మూలం: సంబంధిత సంవత్సరాల ఆర్థిక పద్దులు. ఆర్థిక సలహాదారు నుండి సంగ్రహించిన సమాచారం, బడ్జెటేతర ఋణాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం 2022 -23 సంవత్సరానికి ఆర్థిక శాఖ అందించిన సమాచారం, రాష్ట్ర పీఎస్ యూలు, సీఎఫ్ఎమ్ఎస్ నుండి ఓచర్లు అందించిన సమాచారం; గమనిక: 2020-21 లో బాకీ ఉన్న ఋణం ₹ 2,311 కోట్లు, 2021-22లో ₹ 3,272.19 కోట్ల మొత్తాన్ని రాష్ట్ర వనరులపై ఎలాంటి తిరిగి చెల్లింపు బాధ్యత లేకుండా పరిహార నిధిలో సేకరించిన రుసుము నుండి చెల్లించాల్సిన కారణంగా ఈ మొత్తాన్ని ఋణ బకాయిల నుండి మినహాయించడం జరిగింది.*

---

41 లోన్ మొత్తం: ₹ 332.335 కోట్లు, రాయితీ: ₹ 53.56 కోట్లు.

42 2021 డిసెంబర్ 10 తేదీన జారీ చేసిన భారత ప్రభుత్వ లేఖ సం. 40(1). పి ఎఫ్-ఎస్/2021-22

పై పట్టికలో చూపిన విధముగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తలసరి ఋణ బాధ్యత స్థిరంగా 2018-19 నుండి 2022-23 మధ్యకాలంలో పెరుగుతూ ₹ 79,689 గా ఉంది. 2023 మార్చి 31 నాటికి ₹ 1,28,048 కోట్లు (ఓబిబి) బడ్జెటేతర ఋణాలను కూడా పరిగణనలోకి తీసుకుంటే తలసరి ఋణ బాధ్యత ₹ 1,03,758 కు పెరిగింది.

### 2.7.3 ఋణ భరణ సామర్థ్యం విశ్లేషణ

ఆర్థిక మరియు ఋణ పారామితులు డోమర్ విధానం మరియు సంబంధిత ఎఫ్ఆర్‌బీఎమ్ లక్ష్యాలకు స్థూల-ఆర్థిక పరామితుల ఆధారంగా ఋణ చెల్లింపు సామర్థ్య విశ్లేషణ చేయడం జరిగింది. విశ్లేషణ ఫలితాలు క్రింది పేరాల్లో ఇవ్వబడ్డాయి:

**(ఏ)** ప్రస్తుతమూ, భవిష్యత్తులోనూ ఉన్న అప్పులను చెల్లించే విషయమై రాష్ట్రానికి ఉన్న సామర్థ్యాన్ని అప్పులను చెల్లించే సామర్థ్యంగా నిర్వచించవచ్చు. అందుచేత, ప్రస్తుతం ఉన్న లేదా కట్టుబడి ఉన్న బాధ్యతలను తీర్చడం కోసం తగిన స్థాయిలో ద్రవ్యరూప ఆస్తులు ఉన్నదీ లేనిదీ కాలవధిలో అసలు, వడ్డీ చెల్లింపులను కూడా అప్పులను భరించే సామర్థ్యం సూచిస్తుంది

జీఎస్‌డీపీలో ఋణాల నిష్పత్తి, ద్రవ్య లోటు, వడ్డీ భారం (రెవెన్యూ రాబడులలో వడ్డీ చెల్లింపుల నిష్పత్తితో కొలుస్తారు) మరియు రాష్ట్ర ప్రభుత్వ ఋణాల చెల్లింపుల సమయసూచిక వంటి అంశాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ఋణ భరణ సామర్థ్యాన్ని ఈ విభాగంలో విశ్లేషించడం జరిగింది.

2018-19 నుండి 2022-23 మధ్య అయిదేళ్ళ కాలంలో ఋణ భరణ సామర్థ్యానికి సంబంధించిన అంశాలను **పట్టిక 2.41** లో చూపించడం జరిగింది.

**పట్టిక 2.41: ఋణ భరణ సామర్థ్యం సూచికల సరళి**

**(₹ కోట్లలో)**

| అప్పులను భరించే సామర్థ్యపు సూచికలు | 2018-19 | 2019-20 | 2020-21 | 2021-22 | 2022-23 |
|---|---|---|---|---|---|
| చెల్లించాల్సి ఉన్న ప్రజాఋణం* (సంవత్సరం 31 మార్చి నాటికి) | 1,93,497 | 2,26,559 | 2,67,948 | 3,04,040 | 3,56,455 |
| చెల్లించాల్సిన ప్రజా ఋణ వృద్ధి సరళి | 14.64 | 17.09 | 18.27 | 13.47 | 17.24 |
| జీఎస్ డీపీ | 8,73,721 | 9,25,839 | 9,56,788 | 11,33,837 | 13,17,728 |
| జీఎస్ డీపీ పెరుగుదల రేటు | 11.14 | 5.97 | 3.34 | 18.50 | 16.22 |
| ప్రజా ఋణం/ జీఎస్ డీపీ | 22.15 | 24.47 | 28.00 | 26.82 | 27.05 |
| ప్రజా ఋణ చెల్లింపు | 13,545 | 18,625 | 13,735 | 13,920 | 15,570 |
| ప్రజా ఋణంపై సగటు వడ్డీ రేటు # | 7.91 | 7.86 | 7.62 | 7.32 | 7.32 |
| ప్రజా ఋణంపై వడ్డీ చెల్లింపు ^ | 14,326 | 16,498 | 18,839 | 20,928 | 24,164 |
| రెవెన్యూ లోటు (-)/మిగులు (+) ప్రజా ఋణంపై వడ్డీ చెల్లింపు లేకుండా | 427 | -9,943 | -16,702 | 12,317 | -19,323 |
| ప్రజా ఋణంపై వడ్డీ చెల్లింపుల కారణంగా రెవెన్యూ లోటు(శాతంలో) | 103.07 | 62.40 | 53.01 | 243.04 | 55.57 |
| రెవెన్యూ రాబడితో ప్రజా ఋణం పై చెల్లింపుల *శాతం* | 12.49 | 14.86 | 16.08 | 13.90 | 15.32 |
| ప్రజా ఋణ రాబడులకు చెల్లించిన ప్రజా ఋణం *శాతం* | 35.54 | 35.78 | 23.91 | 26.12 | 22.90 |
| రాష్ట్రానికి నికరంగా అందుబాటులో ఉన్న ప్రజా ఋణం @ | 10,241 | 16,934 | 24,861 | 18,436 | 28,251 |
| తీసుకున్న ప్రజాఋణంతో పోలిస్తే నికరంగా అందుబాటులో ఉన్న ప్రజా ఋణం *శాతం* | 26.87 | 32.53 | 43.29 | 34.60 | 41.55 |

| అప్పులను భరించే సామర్థ్యపు సూచికలు | 2018-19 | 2019-20 | 2020-21 | 2021-22 | 2022-23 |
|---|---|---|---|---|---|
| ప్రాథమిక లోటు (-)/ ప్రాథమిక మిగులు (+) | -20,125 | -22,034 | -35,150 | -2,848 | -27,016 |
| పరిమాణ వ్యాప్తి | 6,250 | -4,282 | -11,468 | 33,992 | 31,724 |
| ఋణ స్థిరీకరణ (పరిమాణ వ్యాప్తి$ + ప్రాథమిక లోటు) | -13,875 | -26,316 | -46,618 | 31,144 | 4,708 |

***మూలం:*** *ఆయా సంవత్సరపు ఆర్థిక పద్దులు; ఋణ చెల్లింపు సామర్థ్య విశ్లేషణ ఎమ్ హెచ్-6003 మరియు ఎమ్ హెచ్-6004 క్రింద లావాదేవీలు ఉంటాయి. *6003 - అంతర్గత ఋణం, 6004-కేంద్ర ప్రభుత్వం నుండి తీసుకున్న ఋణాలు, అడ్వాన్సులలో ఇంకా తీర్చాల్సి ఉన్న నిల్వల మొత్తాన్ని చెల్లించాల్సి ఉన్న ప్రజా ఋణంగా పరిగణించడం జరిగింది;*

*# తీసుకున్న ప్రజా ఋణంలో ప్రజా ఋణం తిరిగి చెల్లింపులు, ప్రజా ఋణం మీద వడ్డీ చెల్లింపులు పోగా ఇంకా అధికంగా మిగిలి ఉన్న మొత్తాన్ని నికరంగా అందుబాటులో ఉన్న ప్రజాఋణంగా లెక్కిస్తారు;*

*$ పరిమాణము వ్యాప్తి = (బాకీ ఉన్న ప్రజా ఋణం * (జీఎస్‌డీపీ వృద్ధి రేటు – ప్రజా ఋణంపై సగటు వడ్డీ రేటు)*

***గమనిక:*** *రాష్ట్ర వనరులపై ఎలాంటి చెల్లింపు బాధ్యత లేకుండా పరిహార నిధిలో సేకరించిన సెస్ నుండి చెల్లించబడుతుండడం వలన, 2020-21 లో జీఎస్‌టీ పరిహారానికి బదులుగా చెల్లించాల్సిన బ్యాక్ టు బ్యాక్ ఋణంగా స్వీకరించిన 2020-21 లో ₹2,311 కోట్లు, 2021-22 లో ₹ 3,272.19 కోట్లు మొత్తం బకాయిల నుండి మినహాయించడమైంది.*

*^ఎమ్ హెచ్ 2049-01 లో అంతర్గత ఋణం పై, 2049-04 లో కేంద్ర ప్రభుత్వ ఋణాల పై చెల్లించిన వడ్డీ ఇమిడి ఉంటాయి.*

2018-19 నుండి 2022-23 మధ్య కాలంలో, ప్రజా ఋణాలపై వడ్డీ చెల్లింపులు రెవెన్యూ లోటులో 53.01 శాతం (2020-21) నుండి 243.04 శాతం (2021-22) మేర ఉన్నాయి. ఇది గణనీయంగా ఉంది, రెవెన్యూ లోటుకు ఋణ చెల్లింపులు ప్రధాన కారణమని సూచిస్తోంది.

రెవెన్యూ రాబడులలో వడ్డీ చెల్లింపుల నిష్పత్తి కూడా ఋణ చెల్లింపు సామర్థ్యానికి మంచి కొలమానం. ఈ నిష్పత్తి 2018-19 నుండి 2022-23 మధ్య కాలంలో గణనీయంగా 12.49 శాతం మరియు 16.08 శాతంల మధ్య ఉంది.

ప్రభుత్వ ఋణ సేకరణలో ప్రభుత్వ ఋణ చెల్లింపుల నిష్పత్తి, ఎక్కువగా ఉంటే, ఉత్పాదక వ్యయం కంటే ఋణ చెల్లింపుల కోసం వినియోగించడం జరుగుతుంది. 2018-23 కాలంలో ప్రభుత్వ ఋణ సేకరణలో ప్రభుత్వ ఋణ చెల్లింపుల నిష్పత్తి 22.90 శాతం, 35.78 శాతం మధ్య ఉంది. మునుపటి ఋణాన్ని తిరిగి చెల్లించడానికి ప్రభుత్వ ఋణంలో గణనీయమైన మొత్తం ఉపయోగించడం జరిగినది. అందువల్ల మూలధన సృష్టిపై ఖర్చు చేయడానికి అవకాశం తక్కువగా ఉంది.

2018-19 నుండి 2022-23 వరకు ఐదేళ్ల కాలంలో, ఋణ-జీఎస్‌డీపీ నిష్పత్తి 2018-19 లో 22.15 శాతం, 2020-21 లో 28.00 శాతం మధ్య ఉంది. 2021-22 మినహా ఎక్కువగా పెరుగుతున్న ధోరణిని చూపించింది. ఐదేళ్ల కాలంలో ప్రాథమిక లోటు ప్రతికూలంగా ఉంది. 2021-22లో తప్ప ప్రాథమిక లోటు పెరుగుతున్న ధోరణి కనబరిచింది. దీనికి నిధులను సంచిత నిధికి ల్యాప్స్ చేయడం ప్రధాన కారణం.

**(బీ)** 1944 లో ఈ.డీ డోమర్[43] చేసిన అధ్యయనం ఆధారంగా ఋణ స్థిరత్వంపై విశ్లేషణ ప్రభుత్వ ఋణాల వడ్డీ రేటు జీడీపీ వృద్ధి రేటు కంటే ఎక్కువగా ఉండకూడదనేది ప్రజా ఋణాల స్థిరత్వాన్ని నిర్ధారించడానికి ఆధారమైన ప్రతిపాదన అని డోమర్ మోడల్ పేర్కొంది.

వడ్డీ రేటు, జీఎస్‌డీపీ వృద్ధి రేటు, ప్రాథమిక బడ్జెట్ మిగులు ఆధారంగా ప్రజా ఋణం గమనశీలత క్రింది విధంగా ఉన్నాయి.

---

43 డోమర్ మోడల్ ఋణాల నిల్వ కాలవ్యవధి సూచిక, కూర్పు, ఖర్చు మరియు నష్టం లక్షణాలను పరిగణనలోకి తీసుకోదు

| జీ-ఆర్<br>(జీ- వాస్తవ ఆర్థిక వృద్ధి)<br>రేటు: ఆర్-వాస్తవ వడ్డీ రేటు) | ఎస్ < 0 (ప్రాథమిక లోటు) | ఎస్ > 0 ( ప్రాథమిక మిగులు) |
|---|---|---|
| జీ-ఆర్ > 0 (బలమైన ఆర్థిక వృద్ధి) | జీఎస్‌డీపీ శాతంగా ప్రజా ఋణం సున్నా కంటే ఎక్కువ స్థిరమైన స్థాయికి కలుస్తుంది | జీఎస్‌డీపీ శాతంగా ప్రజా ఋణం సున్నా కంటే తక్కువ స్థిరమైన స్థాయికి కలుస్తుంది. |
| జీ-ఆర్ < 0 (బలహీనమైన ఆర్థిక వృద్ధి) | జీఎస్‌డీపీ శాతంగా స్థిరమైన స్థాయికి చేరుకోకుండా ప్రభుత్వ ఋణం నిరవధికంగా పెరగాలి, | ఇది నిర్వచించలేని పరిస్థితికి దారి తీస్తుంది |

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విషయంలో పై పరామితులను వర్తింపజేయగా వచ్చిన ఫలితాలు **పట్టిక 2.42** లో చూపబడ్డాయి.

**పట్టిక 2.42: డోమర్ మోడల్ ఆధారంగా ఋణ స్థిరత్వ విశ్లేషణ**

| సంవత్సరం | నిజమైన వద్ధి (జీ) | నిజమైన వడ్డీ (ఆర్) | జీ-ఆర్ (డోమర్ గ్యాప్) | ప్రాథమిక లోటు (-)/ మిగులు (+) (కోట్లలో | వ్యాఖ్యలు |
|---|---|---|---|---|---|
| **2018-19** | 5.36 | 6.81 | -1.45 | -20,125 | జీ-ఆర్<0, ఎస్<0 వలె, స్థిరమైన స్థాయికి చేరుకోకుండా జీఎస్‌డీపీ లో శాతంగా ప్రజా ఋణం నిరవధికంగా పెరగాలి. |
| **2019-20** | 3.7 | 4.36 | -0.66 | -22,034 | |
| **2020-21** | -2.48 | -1.38 | -1.1 | -35,150 | |
| **2021-22** | 11.23 | 2.12 | 9.11 | -2,848 | జీ-ఆర్>0, ఎస్<0 వలె, జీఎస్‌డీపీలో శాతంగా ప్రజా ఋణం సున్నా కంటే ఎక్కువ స్థిరమైన స్థాయికి చేరుకుంటుంది.. |
| **2022-23** | 7.02 | -0.79 | 7.81 | -27,016 | |

***గమనిక:*** *స్థిర ధరల వద్ద జీఎస్‌డీపీ కోసం గణించబడిన వాస్తవ వృద్ధి రేటు; వాస్తవ వడ్డీ రేటు అనేది ద్రవ్యోల్బణం కోసం సర్దుబాటు చేయబడిన ఎంచుకున్న వడ్డీ రేటు*

ఎమ్ హెచ్ 6003 మరియు ఎమ్ హెచ్ 6004 ప్రజా ఋణం కింద లావాదేవీని పరిగణనలోకి తీసుకుని డోమర్ మోడల్ ని ఉపయోగించి ఋణ స్థిరత్వ విశ్లేషణ జరిగింది. 2018-19 నుండి 2022-23 మధ్యకాలంలో, రాష్ట్రం ప్రాథమిక లోటును కలిగి ఉంది. ఇది ₹ 2,848 కోట్ల నుండి ₹ 35,150 కోట్ల వరకు ఉంది.

2018-19 నుండి 2020-21 మధ్య కాలంలో డోమర్ గ్యాప్ (జీ మైనస్ ఆర్) ప్రతికూలంగా ఉంది, 2021-22, 2022-23 సంవత్సరాలలో సానుకూలంగా ఉంది. అందువల్ల ఋణ స్థిరత్వం డోమర్ మోడల్ విశ్లేషణ ప్రకారం, ప్రజా ఋణం సున్నా కంటే స్థిరమైన స్థాయికి చేరుకుంటుంది అని అర్థం చేసుకోవచ్చు.

కోవిడ్ సంవత్సరాలలో (2019-20, 2020-21) డోమర్ గ్యాప్ (జీ-ఆర్) ప్రతికూలంగా ఉంది. అయితే, కోవిడ్ తర్వాత సంవత్సరాల్లో, జీఎస్ డీపీలో అధిక వృద్ధి రేటు కారణంగా డోమర్ గ్యాప్ సానుకూలంగా మారింది. కోవిడ్ ఆనంతర సంవత్సరాల్లో అధిక వృద్ధి రేటు కారణంగా సానుకూల డోమర్ గ్యాప్ కూడా కోవిడ్ కారణంగా గత సంవత్సరంలో పోల్చడానికి తక్కువ ఆధారపడడం సూచించవచ్చు. ఇంకా, 2022-23 లో, డోమర్ గ్యాప్ గత సంవత్సరం కంటే 9.11 నుండి 7.81 కి సంకోచం చూపించింది.

ఇంకా, 2018-19 నుండి 2020-21 వరకు ప్రాథమిక లోటు పెరుగుతున్న ధోరణిని కూడా నమోదు చేసింది. 2021-22లో, ప్రాథమిక లోటు తక్కువగానే ఉంది కానీ 2022-23లో బాగా పెరిగింది. కాబట్టి, 2021-22, 2022-23లో డోమర్ గ్యాప్‌ను మాత్రమే గమనించడం ద్వారా బలమైన ఆర్థిక వృద్ధి (జీ – ఆర్>0 వ్యక్తీకరించబడిన) ధోరణులను నిశ్చయంగా

సాధారణీకరించడం సాధ్యం కాదు.

అయినప్పటికీ, ప్రస్తుత ఋణ స్థితితో అందోళన చెందే అవకాశం ఉంది. సేకరించిన ఋణం దాని మూలధన ఆస్తుల కల్పనకు ఉపయోగించలేదు కానీ ప్రధానంగా ఋణాలను తిరిగి చెల్లించడానికి (68.51 శాతం), రెవెన్యూ లోటును (25.96 శాతం) భర్తీ చేయడానికి ఉపయోగించడం జరుగుతోంది. మూలధన వ్యయాన్ని కుదించడం ద్వారా ద్రవ్య లోటు అదుపు చేయడం జరిగింది. మూలధన రంగంపై తక్కువ వ్యయం చేయడం వలన సమీప భవిష్యత్తులో వాస్తవ వృద్ధి రేటులో క్షీణతకు దారితీయవచ్చు. ఆ సందర్భంలో, డోమర్ నమూనా ప్రకారం, స్థిరమైన స్థాయికి చేరకుండా అప్పులు నిరవధికంగా పెరగవచ్చు.

అంతేకాకుండా, ప్రజా పద్దు ఋణాలు, బడ్జేటేతర ఋణాలు, ఏవైనా ఇతర మదింపు చేయని రెవెన్యూ నష్టాలు వంటి ఇతర అంశాలు కూడా రాష్ట్రం యొక్క ఋణ స్థిరత్వం/స్థిరత్వాన్ని అంచనా వేయడంలో లెక్కించాలి. ఎందుకంటే వీటిని గణాంక పరంగా నిర్ణయించడం సాధ్యం కాదు. అవి ఈ విశ్లేషణలో వినియోగించడం జరుగదు.

**(సి)** ఎఫ్ఆర్‌బీఎమ్ చట్టంలో నిర్దేశించబడిన లక్ష్య ఛేదనకు సంబంధించిన వివరాలు **పట్టిక2.43** లో చూపడమైనది.

**పట్టిక 2.43: ఎఫ్ఆర్‌బీఎమ్ చట్టంలో నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా విజయాలు**

| ఆర్థిక పారామితులు | | 2018-19 | 2019-20 | 2020-21 | 2021-22 | 2022-23 |
|---|---|---|---|---|---|---|
| రెవెన్యూ లోటు (-) / మిగులు(+) (జీఎస్‌డీపీ శాతంగా) | లక్ష్యం | (-) 2.5 | (-) 2.5 | (-) 4.5 | (-) 3.6 | (-) 3.3 |
| | సాఫల్యత | (-) 1.59 | (-) 2.86 | (-) 3.71 | (-) 0.76 | (-) 3.3 |
| ద్రవ్య లోటు (-) / మిగులు(+) (జీఎస్‌డీపీ శాతంగా) | లక్ష్యం | (-) 5 | (-) 5 | (-) 5 | (-) 5 | (-) 4.5 |
| | ప్రగతి | (-) 4.06 | (-) 4.29 | (-) 5.77 | (-) 2.21 | (-) 3.98 |
| జీఎస్‌డీపీకి మొత్తం బాకీ ఉన్న అప్పుల నిష్పత్తి (శాతంలో) | లక్ష్యం | 35.00 | 35.00 | 35.00 | 35.60 | 36.30 |
| | ప్రగతి | 29.47 | 32.60 | 36.40 | 32.85 | 32.17 |
| గత సంవత్సరం రెవెన్యూ రాబడుల శాతం పరంగా వార్షిక పెరుగుతున్న ప్రమాదం భారపు హామీలు | లక్ష్యం | 90 | 90 | 90 | 180 | 180 |
| | ప్రగతి | 47.06 | 58.58 | 82.25 | 100.74 | 92.24 |

రెవెన్యూ లోటు జీఎస్‌డీపీలో 1.59 శాతం నుండి 3.30 శాతానికి పెరిగింది. అయితే, తీర్చాల్సిన అప్పులు జీఎస్‌డీపీలో 29.47 శాతం నుండి 32.17 శాతానికి పెరిగాయి. ఎఫ్ఆర్‌బీఎమ్ చట్టంలో నిర్దేశించిన లక్ష్యాల పరిధిలోనే తీర్చాల్సిన అప్పులు/జీఎస్‌డీపీ నిష్పత్తి ఉన్నప్పటికీ, బడ్జేటేతర ఋణాలు, చెల్లించాల్సిన ఇతర బాకీలను పరిగణనలోకి తీసుకుంటే, అది 2022-23 సంవత్సరానికి నిర్దేశించిన లక్ష్యాన్ని మించిపోతుంది. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు 2018-19 నుండి 2022-23 మధ్య కాలంలో ఎఫ్ఆర్‌బీఎమ్ చట్టంలో నిర్దేశించిన పరిమితుల్లో ఉన్నాయి.

ఇంకా, రెవెన్యూ రాబడుల శాతంగా నిబద్ధ వ్యయం 2018-19లో 57.45 శాతం నుండి 2022-23లో 64.62 శాతానికి పెరిగింది, ఫలితంగా ఇతర ప్రయోజనాల కోసం ఆదాయ వనరుల లోటు ఏర్పడింది.

**సంశయాస్పదమైన ఆర్థిక స్థిరత్వం:**

జీఎస్‌డీపీ వృద్ధి సరళి ప్రభుత్వ ఋణం పై వడ్డీ రేటును మించి ఉంటే, ఋణ-జీఎస్‌డీపీ నిష్పత్తి చివరికి పడిపోయే అవకాశం ఉంది. ఇది ఋణ స్థిరత్వానికి ఒక అవశ్య నిబంధన, ప్రాథమిక నిల్వలు సున్నా లేదా సానుకూలంగా లేదా మధ్యస్తంగా ప్రతికూలంగా ఉంటే స్థిరంగా ఉంటాయి. అందువల్ల, పరిమాణం వ్యాప్తితో పాటు ప్రాథమిక లోటు

ప్రతికూలంగా మారినట్లయితే, ఋణ-జీఎస్‌డీపీ నిష్పత్తి అంతిమంగా పెరుగుతుంది. అది సానుకూలంగా ఉంటే, ఋణ-జీఎస్‌డీపీ నిష్పత్తి తగ్గుతుంది.

**పటం 2.15: ఋణ స్థిరత్వ విశ్లేషణ**




పై పటం నుండి చూపిన విధంగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కోవిడ్ తర్వాత ఆర్థిక వ్యవస్థలో అధిక వృద్ధిని సాధించినప్పటికీ, అప్పులు కూడా అదే వేగంతో పెరిగాయి, ఫలితంగా ఋణం-జీఎస్‌డీపీ నిష్పత్తి పెరుగుతోంది. ఋణ-జీఎస్‌డీపీ నిష్పత్తి ఎక్కువగా పెరుగుతున్న ధోరణితో ప్రతికూల ప్రాథమిక నిల్వలతో, ఋణ స్థిరత్వం అసంభవం.

ఇంకా, రాష్ట్ర వనరుల ద్వారా ఋణాలలో గణనీయమైన భాగాన్ని తిరిగి చెల్లించడం, ఖర్చులు, లోటును తక్కువగా చూపించడం వల్ల బడ్జేటేతర ఋణాలు రాష్ట్ర భవిష్యత్తు రాబడులపై అనవసరమైన ఒత్తిడికి దారితీస్తాయి, ఋణ స్థిరత్వం ప్రశ్నార్థకమౌతుంది.

రాష్ట్ర ఆదాయాల ద్వారా విడుదల చేయబడిన పబ్లిక్ ఖాతా బాధ్యతలు, బడ్జెటేతర ఋణాలను చేర్చిన తర్వాత ఆర్థిక స్థితిగతులను **పటం 2.16**లో చూపడమైనది.

**పటం 2.16: ఋణ స్థిరీకరణ విశ్లేషణ--బడ్జెటేతర ఋణాలతో సహా పబ్లిక్ ఖాతాలు మరియు బాధ్యతలు**




***గమనిక:*** *2018-19 సంవత్సరానికి ఈ కార్యాలయంలో బడ్జెటేతర ఋణాలు సమాచారం అందుబాటులో లేదు*

### *2.7.3.1 ఋణాల చెల్లింపుల సమయసూచిక*

ఋణాల చెల్లింపులు లేక భవిష్యత్తు సంవత్సరాలలో ఋణాలను తీర్చడానికి రాష్ట్ర ప్రభుత్వ నిబద్ధతను ఋణాల చెల్లింపుల సమయసూచిక తెలియజేస్తుంది.

**పట్టిక 2.44: రాష్ట్ర ఋణాల చెల్లింపుల సమయసూచిక**

| చెల్లించాల్సిన కాల పరిమితి (సంవత్సరాలు) | చెల్లించవలసిన మొత్తం (₹ కోట్లలో) | శాతంలో (ప్రజా ఋణంతో) |
|---|---|---|
| 0 – 1 | 16,266.33 | 4.56 |
| 2 – 3 | 46,798.07 | 13.13 |
| 4 – 5 | 37,650.53 | 10.56 |
| 6 – 7 | 38,852.21 | 10.90 |
| 8 సంవత్సరాలు మరియు ఆపైన | 1,98,600.96 | 55.70 |
| ఇతరులు[44] | 18,364.85 | 5.15 |
| **మొత్తం** | **3,56,532.94** | |

*మూలం: 2022-23 సంవత్సరపు ఆర్థిక పద్దులు*

పటం 2.17 ఋణాల చెల్లింపు సమయసూచిక




2023 మార్చి 31 నాటికి రాష్ట్ర ఋణాల చెల్లింపుల సమయసూచికను పరిశీలిస్తే రాబోయే ఏడు సంవత్సరాలలో రాష్ట్రం 39.15 శాతానికి పైగా (₹ 1,39,567.14 కోట్లు) ఋణాలను తీర్చాల్సి ఉంటుందన్న విషయం తెలుస్తోంది. ఈ ఋణ భారాన్ని అధిగమించడానికి రాష్ట్ర ప్రభుత్వం అదనపు రెవెన్యూ వనరులను సమకూర్చుకొనేలా చూడడంతో పాటు, ఒక వివేచనాత్మక ఋణ వ్యూహాన్ని రూపొందించుకోవాల్సి ఉంటుంది. ఈ ఋణ బాధ్యతను నిర్వర్తించడానికి ఒక నిర్దిష్ట ప్రణాళిక లేకపోతే అభివృద్ధి కార్యకలాపాల కోసం మిగిలే వనరులు మరింత తగ్గిపోయే అవకాశముంది. రాష్ట్ర ఋణ భరణ సామర్థ్యం వంటి అంశాలను తరువాయి పేరాలలో చర్చించడం జరిగింది.

2023 మార్చి 31 నాటికి ప్రజా ఋణ విమోచన నిమిత్తం తదుపరి 10 సంవత్సరాలలో తీర్చ వలసిన అసలు, వడ్డీ వివరాలు సంవత్సరాల వారీగా తిరిగి చెల్లింపుల జాబితాను **పట్టిక 2.45** మరియు ***పటం 2.18***లో చూపడం జరిగింది.

---

[44] ఈ మొత్తానికి చెల్లింపు షెడ్యూల్ మహాగణకులు (ఎ&ఈ) నిర్వహించడం లేదు, క్రెడిట్స్ లేకుండా ప్రధాన పద్దు క్రింద చెల్లింపులు లెక్కించబడటం వలన సమస్యలు తలెత్తాయి. దీని కోసం రాష్ట్రం ఋణాన్ని చెల్లించాల్సిన అవసరం లేదు లేదా ఏదైనా ఇతర మూలం నుండి తిరిగి చెల్లించాల్సిన అవసరం లేదు.

## పట్టిక 2.45: ఋణం, వడ్డీలు తిరిగి చెల్లింపుల వివరాలు

(₹ కోట్లలో)

| సంవత్సరము | తిరిగి చెల్లించాల్సిన ఋణం | చెల్లించవలసిన వడ్డీ | మొత్తము |
|---|---|---|---|
| పెద్ద పద్దు 6003 తిరిగి చెల్లించాల్సిన అసలుతో పాటుగా వడ్డీ మొత్తం | | | |
| **2022-23** | 13,985.53 | 22,697.86 | 36,683.39 |
| **2023-24** | 16,043.36 | 24,246.77 | 40,290.12 |
| **2024-25** | 23,885.88 | 22,625.30 | 46,511.18 |
| **2025-26** | 22,852.06 | 21,001.93 | 43,853.99 |
| **2026-27** | 20,424.27 | 19,359.27 | 39,783.54 |
| **2027-28** | 17,219.91 | 18,011.42 | 35,231.33 |
| **2028-29** | 20,654.34 | 16,680.50 | 37,334.83 |
| **2029-30** | 18,209.95 | 15,455.55 | 33,665.50 |
| **2030-31** | 21,513.54 | 14,154.44 | 35,667.99 |
| **2031-32** | 20,119.88 | 12,634.76 | 32,754.64 |
| **మొత్తం (పెద్ద పద్దు 6003)** | **1,94,908.72** | **1,86,867.79** | **3,81,776.51** |
| పెద్ద పద్దు 6004 తిరిగి చెల్లించిన అసలుతో పాటుగా వడ్డీ మొత్తం | | | |
| **2022-23** | 514.85 | 78.57 | 593.41 |
| **2023-24** | 252.22 | 38.30 | 290.51 |
| **2024-25** | 104.56 | 17.72 | 122.28 |
| **2025-26** | 42.33 | 8.22 | 50.55 |
| **2026-27** | 24.24 | 4.33 | 28.58 |
| **2027-28** | 13.72 | 2.10 | 15.83 |
| **2028-29** | 5.56 | 0.84 | 6.40 |
| **2029-30** | 2.90 | 0.34 | 3.24 |
| **2030-31** | 0.45 | 0.08 | 0.53 |
| **2031-32** | 0.27 | 0.04 | 0.31 |
| **బ్యాక్ టు బ్యాక్ లోన్లు** | 11,169.25 | # | 11,169.25 |
| **మొత్తం (పెద్ద పద్దు 6004)** | **12,130.36** | **150.54** | **12,280.90** |
| **మొత్తం** | **2,07,039.08** | **1,87,018.33** | **3,94,057.41** |

**మూలం:** పీఏజీ (ఏ&ఈ) ద్వారా అందించబడిన సమాచారం); # బ్యాక్-టు-బ్యాక్ లోన్ లకు సంబంధించి వడ్డీ వివరాలతో పాటు ఋణాల చెల్లింపులు ఆర్థిక శాఖ ద్వారా నిర్వహించబడతాయి మరియు తదనంతరం, ఈ కార్యాలయంలో సర్దుబాట్లు చేయబడతాయి.

**పటం 2.18: ప్రధాన పద్దులు 6003 మరియు 6004 క్రింద ఋణాలు, వడ్డీల తిరిగి చెల్లింపుల సరళి**




**మూలం:** పిఏజీ (ఏ&ఈ) ద్వారా అందించబడిన సమాచారం:

పై పటాన్ని చూస్తే, 2023 మార్చి 31 వరకు బకాయి ఉన్న ప్రజా ఋణము తిరిగి చెల్లించే బాధ్యత 2024-25 సంవత్సరములో పతాక స్థాయికి చేరి ఆ సంవత్సరంలో ₹ 46,633 కోట్లు చెల్లించాల్సి ఉంటుంది. ఈ ఋణ బాధ్యతల సరళి 2024-25 నుండి (2028-29 మరియు 2030-31 మినహా) క్రమంగా తగ్గుదల నమోదు చేసినప్పటికీ ఆదాయాలను పెంపొందించుకోకుండా, ప్రతి సంవత్సరం ప్రస్తుత ఖర్చుల నిమిత్తం బహిరంగ మార్కెట్ ఋణాలపై, ప్రధాన పద్దు 6004లో భారత ప్రభుత్వపు బ్యాక్-టు-బ్యాక్ ఋణాలపై ఆధారపడటం వల్ల ఋణ బాధ్యత సరళి స్థిరంగా ఉండక మళ్లీ పెరిగే అవకాశం లేకపోలేదు.

### *2.7.3.2 ఋణ నిధుల వినియోగ సరళి*

తీసుకున్న ఋణాల వినియోగ సరళి **పట్టిక 2.46** మరియు ***పటం 2.19***లో చూపించడమైనది.

**పట్టిక 2.46: తీసుకున్న ఋణ నిధుల వినియోగ సరళి**

**(₹ కోట్లలో)**

| సంవత్సరము | 2018-19 | 2019-20 | 2020-21 | 2021-22 | 2022-23 |
|---|---|---|---|---|---|
| **మొత్తము ఋణాలు** | **1,36,084** | **1,57,859** | **2,13,050** | **1,65,877** | **1,63,370** |
| **పాత ఋణాలు తిరిగి చెల్లించుట (అసలు)(శాతం)** | 97,940 (71.97) | 1,13,197 (71.71) | 1,64,296 (77.12) | 1,38,347 (83.40) | 1,11,931 (68.51) |
| **నికర మూలధన వ్యయం (శాతం)** | 19,976 (14.68) | 12,242 (7.76) | 18,975 (8.91) | 16,373 (9.87) | 7,244 (4.43) |
| **నికర అప్పులు మరియు అడ్వాన్సులు** | 1,566 | 1,001 | 652 | 28 | 1,777 |
| **నికర ఋణ లభ్యతలో రెవెన్యూ ఖర్చులకు వినియోగించిన మొత్తం** | 16,602 | 31,419 | 29,127 | 11,129 | 42,418 |
| **వడ్డీ చెల్లింపులు** | 15,342 (11.27) | 17,653 (11.18) | 20,068 (9.40) | 22,165 (13.36) | 25,492 (15.60) |

పటం 2.19 : తీసుకున్న రుణాల వినియోగ సరళి




*మూలం: సంబంధిత సంవత్సరాల ఆర్థిక పద్దులు*




2018-19 నుండి 2022-23 మధ్య కాలంలో, తీసుకున్న ఋణాలలో ఎక్కువ భాగం ఋణాల చెల్లింపు, రెవెన్యూ పద్దులలో లోటును భర్తీ చేయడానికి వినియోగించడం వలన రాష్ట్రం సేకరించిన ఋణాల ఉత్పాదక సామర్థ్యం తగ్గుతుంది. ఇది ఋణం తీసుకున్న నిధుల ఉత్పాదకతను తగ్గిస్తుంది.

బడ్జెటేతర ఋణాలను కూడా పరిగణిస్తే ఋణాన్ని తిరిగి చెల్లించడం కోసం రాష్ట్ర ఋణ చెల్లింపుల భారం విస్ఫోటక పథంలో పయనిస్తూ ఒత్తిడి గణనీయంగా ఉంటుంది. భవిష్యత్ సంవత్సరాలలో ఋణ భరణ సామర్థ్యం ఉండే అవకాశం ఉండదు.

**ఎ)** 2022-23 సంవత్సరాంతానికి మొత్తం ఋణ బకాయిలు జీఎస్‌డీపీలో 36.30 శాతానికి మించకూడదని ఏపీఎఫ్ఆర్‌బీఎమ్ చట్టం నిర్దేశించింది. జీఎస్‌డీపీలో మొత్తం ఋణ బకాయిల నిష్పత్తి 2023 మార్చి 31 నాటికి 32.17 శాతంతో నిర్దేశించిన లక్ష్యం పరిధిలోనే ఉంది.

**బి)** జీఎస్‌డీపీలో ఋణ నిష్పత్తి 2018-19 నుండి 2022-23 సంవత్సరాల ఐదేళ్ళ కాలంలో హెచ్చుతగ్గుల సరళిని నమోదు చేసింది. రాష్ట్ర ప్రభుత్వం కార్పోరేషన్లు/పీఎస్‌యూలు/ఎస్‌పీవీల ద్వారా తెచ్చిన ఋణాల పై ఆధారపడినట్టు ఆడిట్ గమనించింది. చాలా సందర్భాలలో ఇలా తెచ్చిన ఋణాలను రాష్ట్ర బడ్జెట్ ద్వారా కానీ, ఎస్క్రో చేసిన రెవెన్యూ రాబడులతో కానీ తిరిగి చెల్లించడం జరుగుతుంది. బడ్జెటేతర ఋణాలకు సంబంధించిన అంశాలను పేరా 2.7.5 లో చర్చించడం జరిగింది. బడ్జెటేతర ఋణాలను (జీఎస్‌డీపీలో 9.72 శాతం), ఇతర నిబద్ధ ఋణాలను కూడా లెక్కలోకి తీసుకుంటే జీఎస్‌డీపీలో ఋణ నిష్పత్తి 43.99 శాతంగా ఉంటూ 2022-23 సంవత్సరానికి నిర్దేశించిన లక్ష్యం కంటే 7.69 శాతం అధికంగా ఉంది.

**సి)** 2018-19 నుండి 2022-23 మధ్య రెవెన్యూ రాబడుల్లో వడ్డీ చెల్లింపుల నిష్పత్తి పెరుగుదల సరళిని సూచిస్తూ (2021-22

సంవత్సరం మినహా) స్వల్పంగా తగ్గడం జరిగింది. అప్పుగా సేకరించిన మొత్తాల్లో అధిక భాగాన్ని వడ్డీ చెల్లింపులకై ఉపయోగించడం వల్ల, ఆ మేరకు అభివృద్ధికై ఉద్దేశించిన మొత్తాల్లో కోత పడింది.

**డి)** 2018-19 నుండి 2022-23 వరకూ అప్పు తెచ్చిన మొత్తాల్లో, దాదాపుగా 75 శాతం ఋణాల చెల్లింపులకై ఉపయోగించడం అనేది మూలధన ఆస్థుల సృష్టికై కాకుండా ప్రధానంగా ఋణాల చెల్లింపులకు ఋణాలపైనే రాష్ట్రం ఆధారపడటం పెరిగినట్టు సూచిస్తోంది. సేకరించిన ఋణాలను, మూలధన/సిరాస్థుల సృష్టికై వినియోగించి రాబడి వనరులను పెంపొందించుకోడానికి కాకుండా, ఋణాల చెల్లింపులకై వినియోగించడం వల్ల ప్రభుత్వ ఖజానా పై భారం పెరిగి, ప్రభుత్వ ఋణం భరించలేనిదిగా మారి, రాష్ట్రం అప్పుల వలయంలో చిక్కుకునే అవకాశాన్ని కొట్టి పారేయలేము.

ఆర్థిక సంఘం ప్రకారం, రెవెన్యూ లోటును తగ్గించడానికి, అంతిమంగా తొలగించడానికి, అన్ని ఋణాలను మూలధన వ్యయం కోసం ఉపయోగించేందుకు వీలుగా రాష్ట్రాలకు రెవెన్యూ లోటు గ్రాంట్లు ఇవ్వడం జరుగుతోంది. సాధారణంగా, తీసుకున్న ఋణాలు మూలధన సృష్టికి, అభివృద్ధి కార్యక్రమాలకు ఉపయోగించాలి. ప్రస్తుత అవసరాలకు చెల్లించవలసిన ఋణాలు మీద వడ్డీ చెల్లింపుల కోసం ఋణాలను పొందడం ఆర్థిక అస్థిరతకు దారితీస్తుంది.

XV ఆర్థిక సంఘం వ్యవధిలో రెండవ సంవత్సరం 2022-23లో, అయిన రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ లోటును తగ్గించలేకపోయింది, ప్రస్తుత వ్యయాన్ని సహకరించడానికి అప్పు తెచ్చుకున్న నిధులపై ఆధారపడింది.

ఋణాలను సేకరించడంతో పాటు రాష్ట్ర పథకాలను అమలు చేసేందుకు ఎఫ్ఆర్బీఎమ్ చట్ట పరిధి వెలుపల బహిరంగ మార్కెట్ నుండి బడ్జెటేతర ఋణాల రూపంలో నిధులను సమీకరించడానికి రాష్ట్ర ప్రభుత్వం సంఘాలు/ పీఎస్‌యూలను/ప్రత్యేక ప్రయోజన వాహకాలను నెలకొల్పుతోంది. ఇది రాష్ట్ర ప్రభుత్వంపై వడ్డీ భారాన్ని మరింత పెంచుతోంది. వీటిని తరువాయి పేరాలలో చర్చించడమైనది.

*ఊహించని కోవిడ్-19 మహమ్మారి ప్రభావంతో పాటు, రాష్ట్ర విభజన సమయంలో రాష్ట్రానికి కేటాయించిన అధిక ఋణాలను, రాబడులు తక్కువైన క్లిష్టతర సమయాల్లోనూ రాష్ట్ర ప్రభుత్వం ఋణాల చెల్లింపులను చేయగలిగినదని రాష్ట్ర ప్రభుత్వం సమాధనమిచ్చింది.*

*అంతేకాకుండా, 2022-23లో జీఎస్‌డీపీ 16.22 శాతం, సొంత ఆదాయాలు 9.8 శాతం మేర వృద్ధి చెందాయని కూడా సమాధానం ఇచ్చింది. అందువల్ల, భవిష్యత్తులో కూడా ఋణాన్ని తీర్చడం కష్టం కాదని పేర్కొంది.*

ఋణ స్థిరత్వాన్ని అంచనా వేసేటప్పుడు కింది వాస్తవాలను పరిగణనలోకి తీసుకోవాలి.

రెవెన్యూ వ్యయం 26.45 శాతం పెరగగా, రెవెన్యూ రాబడులు 4.79 శాతం మేర పెరిగాయి. రెవెన్యూ ఖాతాలోని అంతరాన్ని రాష్ట్రం తీసుకున్న ఋణాల నుండి తీర్చారు. రెవెన్యూ వ్యయం కంటే ఆదాయ ఉత్పత్తిలో అధిక గుణకార ప్రభావాన్ని కలిగి ఉన్న మూలధన వ్యయం, గత సంవత్సరం కంటే 55.75 శాతం తగ్గింది. రెవెన్యూ లోటు 405.02 శాతం పెరిగింది. దీనికి ప్రజా ఋణం ద్వారా పెద్ద మొత్తంలో నిధులు సమకూరాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కొన్ని కార్పొరేషన్లకు బడ్జెట్ తోడ్పాటుతో హామీలను పొడిగించింది, ఏపీడబ్ల్యూఆర్‌డీసీ, ఏపీఆర్‌డీసీ మొదలైన కార్పొరేషన్ల ఋణాల ద్వారా చేసిన మూలధన వ్యయం తిరిగి చెల్లించే బాధ్యత కారణంగా రాష్ట్ర ఖజానాపై అదనపు భారం పడింది. రాష్ట్ర ప్రభుత్వం ఏపీఎస్‌డీసీ, ఏపీఎస్‌బీసీఎల్ ద్వారా సేకరించిన ఋణాల ద్వారా సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది, 2023 మార్చి 31 చివరి నాటికి ₹ 37,000 కోట్ల మొత్తానికి హామీని ఇచ్చింది. ఎస్క్రోయింగ్/అసైన్‌మెంట్ (ఏపీఎస్‌డీసీకి సంబంధించి), ఆదాయం (ఎపిఎస్‌బిసిఎల్‌కి సంబంధించి ప్రత్యేక మార్జిన్ మనీ మరియు ఇతరాలు) ద్వారా తిరిగి చెల్లింపులు జరుగడం వల్ల వచ్చే రాబడిని కోల్పోవడం జరిగినది.

**పట్టిక 2.45**లో చూపిన విధంగా ప్రజా ఋణం, ప్రజా పద్దు బకాయిల అసలు మరియు వడ్డీ చెల్లింపులతో పాటు, రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ మద్దతు ద్వారా బేషరతుగా ఉపసంహరణకు వీలు లేని హామీలను ఇచ్చిన పీఎస్‌యూల ఋణాల తిరిగి చెల్లింపు కారణంగా రాష్ట్ర ఖజానాపై అదనపు భారం పడింది. పై దృష్టాంతం కారణంగా వడ్డీ చెల్లింపులు (ఐపీ), రెవెన్యూ రాబడుల (ఆర్ఆర్) నిష్పత్తిలో పెరుగుదల ఉంది. నిబద్ధ వ్యయం[45] మొత్తం రెవెన్యూ రాబడిలో 50.66 శాతంగా ఉండి, ప్రతి సంవత్సరం సగటున 11 శాతం పెరుగుతోంది.

అందువల్ల, సొంత ఆదాయాలు తొమ్మిది శాతం పెరుగుతున్నప్పటికీ, వడ్డీ చెల్లింపులు, ఇతర నిబద్ధ వ్యయాలు బడ్జెటేతర ఋణాల కారణంగా రాష్ట్ర ఆదాయాలపై ఏర్పడిన అదనపు ఒత్తిడితో రెవెన్యూ రాబడుల వృద్ధి రేటు కంటే త్వరితంగా పెరుగుతున్నాయని ఆడిట్ అభిప్రాయపడింది. ఇది మూలధన వ్యయం కోసం నిధుల కేటాయింపుపై ప్రతికూల ప్రభావాన్ని చూపి భవిష్యత్తులో అధిక రెవెన్యూ లోటుకు దారితీయవచ్చు. 2022-23లో, అప్పు తీసుకున్న నిధులలో 68.51 శాతం మునుపటి ఋణాన్ని తిరిగి చెల్లించడానికి వినియోగించడం జరిగినది. అందువల్ల, పైన పేర్కొన్న అన్ని ఉదంతాలు రాష్ట్ర ఋణం భరించలేనిదిగా సూచిస్తున్నాయి.

## 2.7.4 బడ్జెటేతర ఋణాలు

కాలానుగుణంగా సవరించబడిన ఏపీఎఫ్ఆర్ బీఎమ్ చట్టంలోని సెక్షన్ 2(l) ప్రకారం రాష్ట్ర ఋణాలలో ఈ క్రిందవి మిళితమై ఉంటాయి:

(i) రాష్ట్ర సంచిత నిధిపై ఋణం అంటే, రాష్ట్ర అంతర్గత ఋణం (మార్కెట్ ఋణాలు, ఆర్‌బీఐ నుండి చేబదుళ్ళ అంటే వేస్ & మీన్స్ అడ్వాన్స్‌లు, ఎన్ఎస్ఎస్ఎఫ్‌కి జారీ చేయబడిన ప్రత్యేక సెక్యూరిటీలు, ఆర్థిక సంస్థల నుండి ఋణాలు మొదలైనవి), కేంద్ర ప్రభుత్వం నుండి ఋణాలు, అడ్వాన్సులు

(ii) రాష్ట్రం ప్రజా పద్దులలో ఋణాలు.

(iii) ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రత్యేక ప్రయోజన సంస్థలపై, ఇతర తత్సమాన సాధనాల ద్వారా తీసుకున్న ఋణాల, రాష్ట్ర బడ్జెట్‌ల నుండి అసలు మరియు/లేదా వడ్డీని అందించే హామీలతో సహా.

ఎఫ్ఆర్‌బీఎమ్ చట్టంలోని సెక్షన్ 10(3) (ఆర్థిక పారదర్శకత కోసం చర్యలు) ప్రకారం, రాష్ట్ర ప్రభుత్వం బేషరతుగా ఏదైనా ప్రత్యేక చట్టపరమైన సంస్థ ఋణాలు అసలును తిరిగి చెల్లించడానికి మరియు/లేదా వడ్డీని చెల్లించడానికి హామీ ఇచ్చినపుడు, అటువంటి వాటిని రాష్ట్ర ప్రభుత్వ ఋణాలుగా పరిగణించాలి.

ఈ బడ్జెటేతర ఋణాల తిరిగి చెల్లింపులకై 2022-23 సంవత్సరంలో ₹ 15,499.41 కోట్లు ఖర్చు చేసింది. రాష్ట్ర ప్రభుత్వం 2023 మార్చి 31 సంవత్సరాంతానికి చెల్లించాల్సిన బడ్జెటేతర ఋణ బకాయిలు ₹ 1,28,047.52 కోట్లు ఉన్నాయి. వాటి వివరాలను **పట్టిక 2.47**లో ఇవ్వడం జరిగింది.

[45] జీతాలు మరియు వేతనాలు, వడ్డీ చెల్లింపులు, పింఛన్లు

**పట్టిక 2.47: మార్చి 2023 నాటికి బడ్జెటేతర ఋణాలు**

(₹ కోట్లలో)

| క్ర సం | సంస్థలు | 2023 మార్చి నాటికి సంస్థలు పొందిన ఋణం | 2022 డిసెంబర్ నాటికి ప్రభుత్వం ద్వారా పొంది హామిలపై ఋణం | 2022-23 లో ఋణాల అసలు, వడ్డీ తిరిగి చెల్లింపు నిమిత్తం ప్రభుత్వం కేటాయించిన (గ్రాంట్ల రూపేణ) నిధులు | 2023 మార్చి నాటికి ఓబిబిలు గా పరిగణించిన ఋణం |
|---|---|---|---|---|---|
| ఆదాయ వనరులు లేని సంస్థలు, ఇవి తీసుకున్న ఋణాలను బడ్జెట్ మద్దతు ద్వారా రాష్ట్ర ప్రభుత్వం తిరిగి చెల్లిస్తోంది | | | | | |
| 1 | ఏపీ పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ | 5,263.50 | 7,277.20 | 861.87 | 5,263.50 |
| 2 | ఏపీ రాష్ట్ర గృహ వసతి సంస్థ | 3,547.25 | 4,133.21 | 474.69 | 3,547.25 |
| 3 | ఏపీ విమానాశ్రయ అభివృద్ధి సంస్థ (భోగాపురం విమానాశ్రయం మరియు ఒర్వకల్లు దగదర్తి విమానాశ్రయం) | 844.61 | 1,054.00 | 171.45 | 844.61 |
| 4 | ఏపీ రాష్ట్ర అభివృద్ధి సంస్థ | 21,450.00 | 25,000.00 | 3,740.61 | 21,450.00 |
| 5 | ఏపీ రాజధాని ప్రాంత అభివృద్ది సంస్థ | 3,955.00 | 16,600.00 | 200.00 | 3,955.00 |
| 6 | ఏపీ రాష్ట్ర రోడ్డు అభివృద్ధి సంస్థ | 5,266.37 | 6,158.53 | 856.88 | 5,266.37 |
| **7** | రైతు సాధికార సంస్థ | 805.59 | 2,000.00 | 147.08 | 805.59 |
| 8 | ఏపీ జల వనరుల అభివృద్ధి సంస్థ | 8,684.09 | 19,677.00 | 1,171.41 | 8,684.09 |
| 9 | ఏపీ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ | 13,901.19 | 18,126.33 | 2,421.54 | 13,901.19 |
| ఆదాయ వనరులను కలిగి ఉన్న సంస్థలు, కానీ తీసుకున్న ఋణాలను బడ్జెట్ మద్దతు ద్వారా రాష్ట్ర ప్రభుత్వం తిరిగి చెల్లిస్తోంది | | | | | |
| 10 | ఏపీ త్రాగు నీటి సరఫరా సంస్థ | 640.00 | 640.00 | 48.75 | 640.00 |
| 11 | ఏపీ ఫైబర్ నెట్ | 191.58 | 300.00 | 125.54 | 191.58 |
| 12 | ఏపిపిసిసి సహా ఏపీ డిస్కమ్‌లు | 26,466.24 | 31,194.92 | 1,670.65 | 26,466.24 |
| 13 | ఏపీ పరిశ్రమలు మౌలిక సదుపాయాల సంస్థ | 1,664.48 | 2,000.00 | 0.00 | 1,664.48 |
| 14 | ఏపీ పౌర సరఫరాల సంస్థ లిమిటెడ్ (రాయితీ) | 35,100.00 | 32,000.00 | 3568.93 | 35,100.00 |
| 15 | మార్క్ ఫెడ్ | 267.62 | 850.00 | 40.00 | 267.62 |
| | మొత్తం | **1,28,047.52** | **1,67,011.69** | **15,499.41** | **1,28,047.52** |

*మూలం: 2022-23 సంవత్సరంలో రాష్ట్రాల పీఎస్‌యూలు, ఓచర్ (చెల్లింపు రశీదులు) సమాచారం మేరకు ఆంధ్రప్రదేశ్ ఆర్థిక శాఖ అందించిన సమాచారం మేరకు సంవత్సరం. జీఏపీ (2023 సెప్టెంబర్) ద్వారా అందించబడిన సమాచారం.*

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బడ్జెటేతర ఋణాలను బడ్జెట్ పత్రాలలో వెల్లడించలేదు. బడ్జెటేతర ఋణాలను పరిగణనలోకి తీసుకొంటే 2023 మార్చి 31 నాటికి రాష్ట్ర ప్రభుత్వం చెల్లించవలసిన మొత్తం ఋణాలు ₹ 5,51,991 కోట్లు (₹ 4,23,943[46] కోట్లు మరియు ₹ 1,28,048 కోట్లు). ఇవి జీఎస్‌డీపీలో 41.89 శాతంగా ఉన్నాయి.

రాష్ట్ర ప్రభుత్వ బడ్జెటేతర ఋణాల వలన రాష్ట్ర నికర ఋణాల గరిష్ట పరిమితి (ఎన్‌బీసీ) ని అధిగమించే ప్రమాదముంది.

46 రాష్ట్ర వనరులపై ఎలాంటి చెల్లింపు భాధ్యత లేకుండా పరిహార నిధిలో సేకరించిన సెస్ నుండి చెల్లింపబడుతుండడం వలన, జీఎస్‌టీ పరిహారానికి బదులుగా చెల్లించాల్సిన బ్యాక్ టు బ్యాక్ ఋణంగా స్వీకరించిన ₹ 5,583.19 కోట్లు (2020-21:₹ 2,311 కోట్లు, 2021-22:₹3,272.19 కోట్లు) కలిపి

ఇంకా, రాష్ట్ర ప్రభుత్వం 2023-24 సంవత్సరానికి నికర ఋణాల గరిష్ట పరిమితిని లెక్కించడం కోసం భారత ప్రభుత్వానికి ₹ 35,114 కోట్లుగా బడ్జెటేతర ఋణాలను నివేదించింది[47]. ఆడిట్ తర్వాత, వాస్తవ బడ్జెటేతర ఋణాలు ₹ 1,28,048 కోట్లు కాగా, రాష్ట్ర బడ్జెటేతర ఋణాలను పరిగణనలోకి తీసుకుంటే, ఋణాలు ఏపీఎఫ్ఆర్బీఎమ్ చట్టం నిర్దేశించిన లక్ష్యాలను మించిపోయాయి.

బడ్జెట్‌లో వెల్లడించని ఋణబాధ్యతల వలన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అపారదర్శకంగా ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వ వ్యయాలకు నిధుల సమీకరణకు బడ్జెటేతర మార్గాన్ని ఎక్కువగా ఆశ్రయిస్తే, రాష్ట్ర ఋణ బాధ్యతలు కొంత కాలానికి గణనీయంగా పెరిగి, రాష్ట్రంలో స్థిరాస్థుల సృష్టి/మౌలిక వసతుల అభివృద్ధికై రెవెన్యూ లోటు మరియు ఆర్థిక లోటును అధిగమించడానికి నిధుల కేటాయింపులు చేసే సామర్థ్యం రాష్ట్ర ప్రభుత్వానికి పరిమితం చేయవచ్చు.

*బడ్జెట్ పత్రాల వాల్యూమ్ V/2లో భాగంగా ప్రభుత్వ హామీలతో సంస్థలు చేసిన అన్ని ఋణాలను వెల్లడించినట్లు రాష్ట్ర ప్రభుత్వం బదులిచ్చారు.*

ఏపీఎఫ్ఆర్బీఎమ్ చట్టంలోని సెక్షన్ 10(3) ప్రకారం, రాష్ట్ర ప్రభుత్వం బేషరతుగా, గణనీయంగా అసలు మొత్తాన్ని తిరిగి చెల్లించడానికి మరియు/లేదా ఏదైనా ప్రత్యేక చట్టపరమైన సంస్థ వడ్డీని చెల్లించడానికి పూనుకున్నప్పుడు, ఇది రాష్ట్ర ఋణాల మొత్తం బాధ్యతను ప్రతిబింబించాలి కావున, రాష్ట్ర ప్రభుత్వ సమాధానం ఆమోదయోగ్యం కాదు.

బడ్జెట్ పత్రం వాల్యూమ్ V/2 జనవరి నుండి డిసెంబర్ వరకు క్యాలెండర్ ఇయర్ ప్రాతిపదికన వివిధ పీఎస్‌యూలు/ఇతర సంస్థలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జారీ చేసిన హామీలకు సంబంధించిన స్థితి, సమాచారాన్ని విశిదీకరిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం పీఎస్‌యూలు, ఇతర సంస్థల (సంస్థ వారీ సమాచారం) ఋణాల హామీలను బహిర్గతం చేయలేదు, దీని కోసం రాష్ట్ర ప్రభుత్వం అసలు, వడ్డీని తిరిగి చెల్లించడంతో షరతులు లేని హామీని అందించింది. ఇది రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక స్థితిని అపారదర్శకంగా ఉంచుతుంది.

## 2.8 హామీలు – ఆకస్మిక చెల్లింపు బాధ్యతలు

ప్రభుత్వం ఇచ్చిన హామీపై ఋణాలు తీసుకున్న ఋణగ్రహీతలు వాటిని తిరిగి చెల్లించకపోతే ఈ హామీలు (గ్యారంటీలు) రాష్ట్ర ప్రభుత్వ సంచిత నిధిపై ఆకస్మిక చెల్లింపు బాధ్యతలుగా మారతాయి. 2018-19 నుండి 2022-23 మధ్య సంవత్సరాలలో మొత్తం ఉన్న హామీల సరళి ***పటం 2.20***లో చూపబడ్డింది.

**పటం 2.20: హామీల బకాయి మొత్తం**




***మూలం**: ఆయా సంవత్సరాల ఆర్థిక పద్దులు*

ప్రభుత్వ వార్షిక ఇంక్రిమెంటల్ రిస్క్-వెయిటెడ్ హామీల మొత్తాన్ని గత ఏడాది రెవెన్యూ రాబడులలో 180 శాతానికి మించకుండా పరిమితం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ఎఫ్ఆర్బీఎమ్ చట్టంలో పేర్కొంది ఇవి ఆయా పరిమితుల్లోనే ఉన్నాయి.

---

[47] 2023 ఏప్రిల్ 17 ఉత్తరం నెం.ఫిన్01-బియుజిటి0డిఎస్ఎమ్/2/2023-సీడీఎమ్ (సి.నెం.2035604)

**పట్టిక 2.48: హామీల పరిమితులు, వాస్తవ స్థితి**

**(₹ కోట్లలో)**

| పూచీకత్తులు | 2018-19 | 2019-20 | 2020-21 | 2021-22 | 2022-23 |
|---|---|---|---|---|---|
| వడ్డీ చెల్లింపుతో సహా ఇచ్చిన హామీల విలువ విషయంలో పరిమితి (ముందటి ఏడాది రెవెన్యూ రాబడులలో 90 శాతం) 2020-21 వరకూ, ఐతే 2021-22 కి సంబంధించి మునుపటి సంవత్సరం రెవెన్యూ రాబడిలో 180 శాతం వర్తిస్తుంది. | 94,556 | 1,03,204 | 99,931 | 2,10,845 | 2,70,994 |
| **వాస్తవంగా యిచ్చిన హామీలు** | 49,442 | 67,171 | 91,330 | 1,18,003 | 1,38,875 |

***మూలం:*** *సంబంధిత సంవత్సరాల ఆర్థిక ఖాతాలు, ఏపీఎఫ్ఆర్‌బీఎమ్ చట్టం; గమనిక; రాష్ట్ర హామీల స్థానం ఆ సంవత్సరం డిసెంబర్ చివరి వరకు ప్రాతినిధ్యం వహిస్తుంది.*

2022-23 చివరి నాటికి బకాయి ఉన్న హామీలు మునపటి సంవత్సరం కంటే ₹ 20,872 కోట్ల మేర పెరిగాయి. రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ సమన్వయ కమిటీకి ఇచ్చిన హామీలు (₹ 9,382.38 కోట్లు), ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బేవరేజ్ సంస్థ (₹ 8,189.75 కోట్ల)తో సహా ఏపి డిస్కమ్‌లకు ఇచ్చిన హామీల వల్ల మొత్తం హామీలు పెరిగాయి.

2003 సెప్టెంబర్ లోని రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల[48] ప్రకారం హామీలపై కమీషను సంవత్సరానికి 0.5 శాతం లేదా ఏకీకృతంగా మొత్తం హామీలపై రెండు శాతం వసూలు చేయాల్సి ఉంది. అయితే, 2022-23 సంవత్సరానికి హామీల ద్వారా రావాల్సిన ₹ 2,015.42 కోట్ల హామీ, కమీషనుకుగాను ఎలాంటి కమీషనూ అందుకోలేదు.

## 2.9 నగదు నిల్వల నిర్వహణ

ఆర్‌బీఐతో ఉన్న ఒప్పందం ప్రకారం, రాష్ట్ర ప్రభుత్వం ఆర్‌బీఐ వద్ద కనీసం ₹ 1.94 కోట్ల రోజువారీ నగదు నిల్వను ఉంచవలసి ఉంటుంది. అంగీకరించిన కనీస నిల్వ కన్నా ఏ రోజునైనా నగదు నిల్వ తగ్గితే ఆ కొరతను వేస్ అండ్ మీన్స్ అడ్వాన్సులు (డబ్ల్యూఎమ్ఏ), ప్రత్యేక వేస్ అండ్ మీన్స్ అడ్వాన్సులు (ఎస్‌డబ్ల్యూఎమ్ఏ), ఓవర్ డ్రాఫ్టు (ఓడీ)ల ద్వారా ఎప్పటికప్పుడు లోటును సరిచేస్తారు. రాష్ట్ర ప్రభుత్వానికి సాధారణ డబ్ల్యూఎమ్ఏ పరిమితిని ఆర్‌బీఐ ఎప్పటికప్పుడు సవరిస్తుంది.

ప్రస్తుత సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వ నగదు నిల్వలు, వాటి పెట్టుబడుల వివరాలను **పట్టిక 2.49** లో ఇవ్వడమైనది.

**పట్టిక 2.49: నగదు నిల్వలు, వాటి పెట్టుబడి**

**(₹ కోట్లలో)**

| | ప్రారంభ నిల్వ 01/04/2022 నాటికి | ముగింపు నిల్వ 31/03/2023 నాటికి |
|---|---|---|
| **(ఏ) సాధారణ నగదు నిల్వ** | | |
| ట్రెజరీలలోని నగదు | -- | -- |
| భారతీయ రిజర్వు బ్యాంకు వద్ద ఉన్న డిపాజిట్లు | (-) 31.72 | (-) 20.47 |
| ఇతర బ్యాంకుల వద్ద ఉన్న డిపాజిట్లు | 1.34 | 1.34 |
| తుది పద్దుల్లోకి సర్దుబాటు కావలసి ఉన్న జమలు-స్థానికం | -- | -- |

[48] 2003 సెప్టెంబరు 29 తేదీన ఆర్థిక (సీడీఎంఏ) శాఖ జారీ చేసిన జిఓఎమ్ఎస్ .446

| | ప్రారంభ నిల్వ 01/04/2022 నాటికి | ముగింపు నిల్వ 31/03/2023 నాటికి |
|---|---|---|
| **మొత్తం** | (-) 30.38 | (-) 19.12 |
| నగదు నిల్వల పెట్టుబడి పద్దులో ఉంచిన పెట్టుబడులు | 1,773.12 | 936.50 |
| **మొత్తం (ఎ)** | **1,742.74** | **917.38** |
| **(బి) ఇతర నగదు నిల్వలు, పెట్టుబడులు** | | |
| శాఖాధికారులు, అనగా ప్రజాపనుల శాఖ అధికారులు, అటవీ శాఖ అధికారులు, జిల్లా కలెక్టర్ల వద్ద ఉన్న నగదు | 1.03 | 1.03 |
| కంటింజెంటు వ్యయం కోసం శాఖాధికారుల వద్ద ఉన్న శాశ్వత అడ్వాన్సులు | 1.64 | 1.66 |
| ప్రత్యేకంగా పక్కకు పెట్టిన నిధుల నుండి చేసిన పెట్టుబడులు | 10,580.54 | 11,405.26 |
| **మొత్తం (బి)** | **10,583.21** | **11,407.95** |
| **మొత్తం (ఎ)+ (బి)** | **12,325.95** | **12,325.33** |

***మూలం:** 2022-23 సంవత్సరపు ఆర్థిక పద్దులు;*

2022-23 లో 365 రోజులకు గాను 24 రోజులలో రాష్ట్ర ప్రభుత్వం ఆర్‌బీఐ వద్ద రోజువారీ కనీస నగదు నిల్వ ₹1.94 కోట్లను ఉంచగలిగింది.

2022-23 సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం వివిధ ప్రయోజనాల కోసం, ఆర్‌బీఐ వద్ద రోజువారీ కనీస నగదు నిల్వను (₹1.94 కోట్లు) నిర్వహించడం కోసం 341 రోజులలో ₹1,18,039.18 కోట్ల మేర డబ్ల్యూఎమ్ఎ, ఎస్‌డీఎఫ్, ఓవర్‌డ్రాఫ్టులను వినియోగించుకుంది. అందులో ₹1,18,039.18 కోట్ల మొత్తాన్ని ₹ 148.60 కోట్ల వడ్డీతో కలిపి తిరిగి చెల్లించింది. పైన పేర్కొన్న విషయాల దృష్ట్యా, తరచుగా డబ్ల్యూఎమ్ఎ/ఎస్‌డీఎఫ్/ఓడిలను వినియోగించే ఆగత్యాన్ని నివారించడంతో పాటు, వాటి ద్వారా ఏర్పడు వడ్డీ వ్యయాన్ని తగ్గించే విధంగా తమ నగదు నిర్వహణ వ్యవస్థను పటిష్టం చేసే అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం పరిశీలించాలి.

2021-22 సంవత్సరం నాటికి నగదు నిల్వ ₹ 12,325.95 కోట్ల నుండి ₹ 0.62 కోట్లు తగ్గి 2022-23 సంవత్సరం నాటికి ఉన్న నిల్వ ₹12,325.33 కోట్లకు తగ్గింది.

రాష్ట్ర ప్రభుత్వం మిగులు నగదు నిల్వలను స్వల్ప, దీర్ఘకాలిక కేంద్ర ప్రభుత్వ సెక్యూరిటీలలో, ఖజానా బిల్లులలో పెట్టుబడి పెడుతుంది. ఈ పెట్టుబడుల నుండి వచ్చిన రాబడులు 0049 పద్దు – వడ్డీ రాబడులు క్రింద జమ చేయబడుతుంది. రాష్ట్ర ప్రభుత్వం 2022-23 సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వ సెక్యూరిటీలలో, ఖజానా బిల్లులలో పెట్టిన పెట్టుబడుల ద్వారా ₹ (-) 0.11 కోట్ల వడ్డీ నమోదైంది. ఖజానా బిల్లులను ముందుగా డిస్కౌంటు చేయడం వల్ల ఇది జరిగింది.

ప్రత్యేకంగా కేటాయించిన (ఇయర్ మార్క్‌డ్) నిధులలో పెట్టుబడి పెట్టిన ₹ 11,405.27 కోట్ల నిధులలో 2023 మార్చి 31 నాటికి ₹ 10,382.90 కోట్లు రాష్ట్ర సంచిత నిధిలో, ₹ 1,017.10 కోట్లు పూచీకత్తు విరమణ నిధిలో పెట్టుబడి పెట్టడం జరిగింది.

### 2.9.1 నగదు నిల్వ పెట్టుబడుల పద్దు

2018-19 నుండి 2022-23 మధ్య కాలంలో నగదు నిల్వ పెట్టుబడుల పద్దు వివరాలు **పట్టిక 2.50**లో ఇవ్వడమైనది.

**పట్టిక 2.50: నగదు నిల్వ పెట్టుబడుల పద్దు (ప్రధాన పద్దు-8673)**

**(₹ కోట్లలో)**

| సంవత్సరం | ప్రారంభ నిల్వ | ముగింపు నిల్వ | పెరుగుదల (+) / తగ్గుదల (-) | ఆర్జించిన వడ్డీ |
|---|---|---|---|---|
| **2018-19** | 0 | 0 | 0 | 15.30 |
| **2019-20** | 0 | 5,132.71 | 5,132.71 | 21.65 |
| **2020-21** | 5,132.71 | 745.82 | (-) 4,386.89 | 3.61 |
| **2021-22** | 745.82 | 1,773.11 | 1,027.22 | (-) 1.17 |
| **2022-23** | 1,773.11 | 936.50 | (-) 836.61 | (-) 0.11 |

***మూలం:*** *2022-23 సంవత్సరపు ఆర్థిక పద్దులు;*

2022-23 సంవత్సరంలో రాష్ట్రంలో రోజు వారీ నగదు నిల్వను ***పటం 2.21****లో చూపించడమైనది.*

**పటం 2.21: 2022-23 సంవత్సరంలో నగదు నిల్వలు**




**పటం 2.22: 2022-23 లో నెల వారీగా మార్కెట్ ఋణాల సరళి**




***మూలం:*** *మహాగణకాధికారి (అకౌంట్స్ అండ్ ఎన్టైటిల్మెంట్స్) అందించిన సమాచారం*

***పటం 2.22*** లో చూపిన విధముగా ఋణాత్మక నగదు నిల్వలు కారణంగా రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరం పొడవునా వివిధ సందర్భాలలో బహిరంగ ఋణాలకు వెళ్ళిందని తెలుస్తోంది. 2022 ఆక్టోబర్‌లో ₹ 2,500 కోట్లు నుండి 2022 జూన్ లో ₹ 10,500 కోట్లు ఋణాలు, చేబదుళ్లు తీసుకున్నది. 2022 జూన్ నగదు నిల్వలో పెరుగుదల 2022 జూన్ 16వ ఏపీబీసీఎల్ మార్కెట్ పీడీ ఖాతాకు డిబెంచర్ల జారీపై (₹ 8,305 కోట్లు) జమ చేయడం వలన నగదు నిల్వలు పెరిగాయి.

## 2.10 ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య నిల్వల విభజన

ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం-2014 ప్రకారం, ఆనాటి వరకు అయిన మొత్తం మూలధన వ్యయం, ఋణాలు-అడ్వాన్సులు, ప్రజాఋణం, ప్రజాపద్దులో ఉన్న మొత్తాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాల మధ్య విభజించాలి. 2023 మార్చి 31 నాటికి విభజన జరిగిన, ఇంకా విభజన కాని నిల్వల వివరాలను ***అనుబంధం 2.2*** లో ఇవ్వడమైనది:

- 2023 మార్చి 31 నాటికి రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ జరిగి తొమ్మిదేళ్లు పూర్తైనా, మూలధన పద్దుల క్రింద ఉన్న ₹ 1,51,349.67 కోట్లు, ఋణాలు-అడ్వాన్సుల పద్దుల క్రింద ఉన్న ₹ 28,099.69 కోట్లు, డిపాజిట్లు, అడ్వాన్సుల క్రింద ₹ 4,474.04 కోట్లు, అనామతు, వివిధ పద్దుల క్రింద ఉన్న ₹ 238 కోట్లు, జమల పద్దు క్రింద ఉన్న ₹ 310.24 కోట్ల పంపకం ఇంకా జరగాల్సి ఉంది. మూలధన పద్దుల్లో పంపకం కాని పెద్ద మొత్తాలు భారీ నీటిపారుదల (₹ 87,707.44 కోట్లు), రోడ్లు-వంతెనల (₹ 17,182.87 కోట్లు)కు సంబంధించినవి. పంపకం కాని ఋణాలు-అడ్వాన్సుల పద్దుల్లో పెద్ద మొత్తం గృహ నిర్మాణం ఋణాలకు (₹13,182.17 కోట్లు) సంబంధించినది.

ఈ విధంగా ఆర్థిక పద్దులలో చూపించిన రాష్ట్ర ప్రభుత్వ ఆస్తులు మరియు ఋణ బాధ్యతలు ప్రభావితమవుతాయి.

## 2.11 సారాంశం

*గత సంవత్సరంతో పోలిస్తే 2022-23 సంవత్సరంలో, ప్రధానంగా సొంత పన్ను రాబడి 9.93 శాతం, కేంద్ర పన్నులలో రాష్ట్ర వాటా 7.89 శాతం పెరగడం వలన రెవెన్యూ రాబడులలో 4.79 శాతం మేర పెరుగుదలను సాధించింది.*

*2022-23 సంవత్సరంలో రెవెన్యూ ఖర్చులు 26.45 శాతం మేర పెరిగాయి. జీతాలు & వేతనాలు (22.43 శాతం), రాయితీలు (56.61 శాతం), స్థానిక సంస్థలకు గ్రాంట్లు, పథకాల అమలు (21.50 శాతం) లో పెరుగుదల మొత్తం రాబడి వ్యయంలో పెరుగుదలకు దారి తీసింది.*

*రాష్ట్ర ప్రభుత్వ మూలధన వ్యయం మొత్తం వ్యయంలో 3.45 శాతం. జీఎస్‌డీపీ నిష్పత్తిలో, 2022-23 లో మూలధన వ్యయం ఐదేళ్ల కనిష్టానికి 0.55 శాతానికి చేరుకుంది. 2022-23 బడ్జెట్ అంచనాలతో (₹ 36,080 కోట్లు) పోల్చినప్పుడు, వాస్తవ మూలధన వ్యయం అంచనా మొత్తంలో కేవలం 23.61 శాతం ఉంది. గత సంవత్సరంతో పోల్చితే మూలధన వ్యయం 55.76 శాతం తగ్గింది, 2018-19 నుండి 2022-23 సంవత్సరానికి 63.74 శాతం వరకూ తగ్గింది.*

*2023 మార్చి 31న ఆమోదించబడిన ప్రాజెక్టుల కోసం లేదా అంతకు ముందు విడుదల చేసిన నిధులను వినియోగించుకోవాలనే షరతుతో భారత ప్రభుత్వం ₹ 6,105.56 కోట్ల మొత్తాన్ని వడ్డీ రహిత ఋణం రూపంలో విడుదల చేసింది. ఏదేమైనప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం ఆడిట్‌కు వినియోగ వివరాలను అందించనందున, ఆ వ్యయాన్ని ధృవీకరించలేకపోయింది లేదా ఉద్దేశించిన ప్రయోజనాల కోసం నిధుల వినియోగాన్ని నిర్ధారించలేకపోయింది.*

*మూలధన వ్యయం సాధారణ రాష్ట్రాల సగటుతో (మొత్తం వ్యయంలో 13.48 శాతం) పోలిస్తే రాష్ట్ర ప్రభుత్వ మూలధన వ్యయం వాటా (మొత్తం వ్యయంలో 3.45 శాతం) తక్కువగా ఉంది. అయినప్పటికీ, భారత ప్రభుత్వం నుండి మూలధన వ్యయం కోసం గణనీయమైన మొత్తాలు అందాయి. ఇది రాష్ట్రంలో భౌతిక ఆస్తుల కల్పనను ప్రభావితం చేస్తూ దీర్ఘ కాలంలో ఆర్థికాభివృద్ధిపై ప్రభావం చూపుతుంది.*

సంవత్సరం చివరి నాటికి రాష్ట్ర ఋణాలు, ₹ 4,23,943 కోట్లు గత సంవత్సరంతో పోలిస్తే చెల్లించవలసిన ఋణాలు 13.81 శాతం (₹ 51,440 కోట్లు) పెరిగింది, జీఎస్‌డీపీలో ఇవి 32.17 శాతంగా ఉన్నాయి. ఇది ఎఫ్ఆర్‌బీఎమ్ లక్ష్యం 36.30 శాతంకి లోబడి ఉంది.

ఏదేమైనప్పటికీ, 2022-23 సంవత్సరాంతానికి రాష్ట్ర ప్రభుత్వానికి బడ్జెటేతర ఋణాల రూపేణా ₹ 1,28,048 కోట్ల బకాయి ఉంది, ₹ 27,630 కోట్లు పెండింగులో ఉన్న చెల్లింపులు ఉన్నాయి. ఇవి బడ్జెట్ పత్రాలలో బహిర్గతం చేయలేదు. ఈ బాధ్యతలను పరిగణనలోకి తీసుకుంటే, మొత్తం బాధ్యతలు జీఎస్ డీపీలో 7.69 శాతం ఎఫ్ఆర్ బీఎమ్ లక్ష్యాన్ని అధిగమించడం జరిగినది. ఇది ప్రభుత్వ ఆర్థిక నిర్వహణను, శాసనసభ పర్యవేక్షణాధికారాన్ని నిర్వీర్యం చేయడమే కాకుండా, కీలకమైన ప్రభుత్వ మౌలిక సదుపాయాల కల్పన పథకాలకు నిధుల సమీకరణ మీద శాసనసభ నియంత్రణ దాటిపోయే విధంగా ప్రభావము చూపుతుంది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కోవిడ్ అనంతరం ఆర్థిక వ్యవస్థలో అధిక వృద్ధిని సాధించినప్పటికీ, అప్పులు కూడా అంతే వేగంతో పెరిగాయి. ఫలితంగా ఋణ- జీఎస్‌డీపీ నిష్పత్తి పెరుగుతోంది.

ఋణ – జీఎస్‌డీపీ నిష్పత్తి ఎక్కువగా పెరుగుతున్న ధోరణిలో, ప్రతికూల ప్రాథమిక నిల్వలతో, ఋణ స్థిరత్వం అసంభవం. ఇంకా, బడ్జెటేతర ఋణాలు, ఖర్చులు, లోటులను తక్కువగా నివేదించడం రాష్ట్ర భవిష్యత్తు ఆదాయాలపై అనవసరమైన ఒత్తిడికి దారి తీస్తుంది, అప్పుల స్థిరత్వంపై కూడా ప్రశ్నలను లేవనెత్తుతుంది.

## 2.12 సిఫార్సులు

1. రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ ఖర్చుల కోసం అప్పులు, బడ్జెటేతర ఋణాల పై ఆధార పడకుండా, తన వివిధ సామాజిక – ఆర్థిక అభివృద్ధి పథకాల నిధుల కోసం అదనపు రెవెన్యూ వనరులను సమకూర్చుకొనేందుకు ముమ్మర ప్రయత్నాలు చేయాల్సిన అవసరం ఉంది.
2. ఆస్తుల కల్పన కోసం, ఆర్థికాభివృద్ధి త్వరితం చేయడం కోసం మూలధన వ్యయాన్ని గణనీయంగా పెంచాల్సిన అవసరం ఉంది.
3. రాష్ట్ర ప్రభుత్వం హామీలు ఋణాలు ఇచ్చే ముందు సంస్థల ఋణాలు తీర్చే సామర్థ్యాన్ని నిర్ధారించాలి. హామీలు ఇచ్చిన సంస్థల ఆడిట్ నిర్వహించిన పద్దులను సమర్పించిన సంస్థల హామీలను/అప్పులను అంచనా వేయవలెను.
4. ఎఫ్ఆర్‌బీఎమ్ ప్రమాణాల పాటింపును, నిధుల నిర్వహణలో పారదర్శకతను, జవాబుదారీతనాన్ని ధ్రువీకరించడం కోసం ప్రభుత్వ పథకాల అమలుకై ప్రత్యేక ప్రయోజన సంస్థలు/ప్రభుత్వ రంగ సంస్థలు/స్వయం ప్రతిపత్తి గల సంస్థల ద్వారా తీసుకున్న ఋణాల రూపంలోని బడ్జెటేతర ఋణాలను రాష్ట్ర ప్రభుత్వం సరియైన రీతిలో వెల్లడించాల్సిన అవసరం ఉంది.

## 3.1 పరిచయం

విధానస్థాయిలో తీసుకున్న నిర్ణయాలను, నిధుల వృథాగానీ, మళ్లింపుగానీ లేకుండా పాలనాపరమైన స్థాయిలో విజయవంతంగా అమలు అయ్యేట్లు నిర్ధారించుకునేందుకు ప్రభావవంతమైన ఆర్థిక నిర్వహణ ఉపకరిస్తుంది. ఈ అధ్యాయంలో రాష్ట్ర ప్రభుత్వ కేటాయింపు ప్రాధాన్యతలను సమీక్షించి, బడ్జెటు రూపకల్పనలో పారదర్శకత మీద, దానిని అమలు చేయడంలో ప్రభావశీలత మీద వ్యాఖ్యానించడం జరిగింది.

## 3.2 బడ్జెటు తయారీ ప్రక్రియ

వార్షిక బడ్జెటు తయారీ అంటే ప్రభుత్వ వనరులను సమర్థంగా ఉపయోగించుకునేందుకు ఒక మార్గసూచీని అందించే ప్రక్రియ. ఆర్థిక శాఖ, బడ్జెట్ అంచనాల తయారీకి సమగ్ర సూచనలు జారీ చేయడంతో ఈ బడ్జెటు తయారీ ప్రక్రియ మొదలవుతుంది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బడ్జెట్ తయారీలో బాటమ్-అప్ విధానాన్ని అనుసరిస్తుంది. బడ్జెట్ తయారీలో రాష్ట్రం అనుసరించే విధానం స్థూలంగా ఈ క్రింది విధంగా ఉంది:

- ప్రస్తుతం ఉన్న పన్నులు, సుంకాలు, రుసుములు మొదలైన వాటి ఆధారంగా రాబడులకు సంబంధించిన బడ్జెట్ అంచనాలు తయారు చేస్తారు. ప్రస్తుత సంవత్సరంలో వసూలు చేసే అవకాశం ఉన్న బకాయిలను కూడా అంచనా వేయడం జరుగుతుంది .
- ఖర్చులకు సంబంధించిన అంచనాలలో పరిపాలనా వ్యయం (కార్యాలయ ఖర్చులు, వాహన అద్దె ఛార్జీలు మొదలైనవి), కేంద్ర సహాయ రాష్ట్ర ప్రణాళిక పథకాలు, నాబార్డ్, సాధారణ రాష్ట్ర ప్రణాళిక పథకాలు, పనుల వ్యయాల వంటి పథకాల వ్యయం ఉంటాయి.
- అంచనాలు తయారు చేసే అధికారులు ప్రస్తుత సంవత్సరానికి బడ్జెట్ అంచనాలకు, సవరించిన అంచనాలకు మధ్య ప్రధాన వ్యత్యాసాలకు గల కారణాలను సమర్పిస్తారు. రాబోయే సంవత్సరానికి రాబడి, ఖర్చులు రెండింటి క్రింద బడ్జెటు అంచనాలు సమర్పిస్తారు.
- సచివాలయంలోని పరిపాలనా విభాగాలు తమ నియంత్రణలో ఉన్న శాఖల అంచనాలను క్షుణ్ణంగా పరిశీలించి, రాష్ట్ర శాసనసభకు సమర్పించడానికి ఆర్థిక శాఖకు ప్రతిపాదనలు పంపడం జరుగుతుంది.

రాష్ట్ర ప్రభుత్వం తన వార్షిక బడ్జెట్, గ్రాంట్స్/అప్రోప్రియేషన్‌ల కోసం డిమాండ్‌లను సమర్పించడం ద్వారా రాష్ట్ర సంచిత నిధి నుండి ఖర్చు కోసం శాసన ఆమోదాన్ని పొందుతుంది. సాధారణంగా, విధాన నిర్ణయాలను అమలు చేయడానికి, ఉద్దేశించిన ప్రయోజనాల కోసం ప్రజా నిధులను ఖర్చు చేయడానికి శాఖాధికారి బాధ్యత వహించేలా ప్రతి శాఖకు ఒక గ్రాంట్ కోసం ఒక డిమాండ్ ఉంటుంది.

అనుబంధ లేదా అదనపు గ్రాంట్/అప్రోప్రియేషన్ ఆర్థిక సంవత్సరంలో బడ్జెట్ మొత్తానికి మించి ఎక్కువ ఖర్చు చేయడానికి అందించడం జరుగుతుంది. ఇంకా, రాష్ట్ర ప్రభుత్వం మిగుళ్ళను అంచనా వేసిన వివిధ అప్రోప్రియషన్ యూనిట్ల నుండి ఆ

సంవత్సరంలో అదే విభాగం[49] క్రింద అదనపు వ్యయం (గ్రాంట్[50]/అప్రోప్రియేషన్ లోపు) అంచనా వేసిన యూనిట్లకు నిధులను తిరిగి కేటాయించడం జరుగుతుంది.

రాష్ట్ర ప్రభుత్వ బడ్జెటు తయారీ ప్రక్రియను ఈ క్రింది పటంలో చూపడమైనది:




2022-23 సంవత్సరానికి గాను, రాష్ట్ర శాసనసభ అనుబంధ పద్దులతో సహా ఆమోదించిన బడ్జెట్, వ్యయం, మిగులు మొత్తాలను ***పటం 3.1***లో చూపడమైనది.

---

49 మూలధన, రెవెన్యూ లేదా ఋణాలు

50 గ్రాంట్ అంటే గ్రాంట్ కోసం డిమాండ్‌కు సంబంధించి శాసనసభ ఓటు చేసిన మొత్తం

**పటం 3.1: 2022-23 సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బడ్జెట్ మరియు వ్యయాల సారాంశం**




***మూలం**: బడ్జెట్ నియమావళిలో నిర్దేశించిన ప్రక్రియ, వినిమయ పద్దుల ఆధారంగా;* గమనిక: అనుబంధ కేటాయింపులో ₹ 1,30,000.00 కోట్ల వేస్ అండ్ మీన్స్ అడ్వాన్సుల యొక్క తిరిగి చెల్లింపులున్నాయి.

## 3.3 ఆర్థిక జవాబుదారీతనం, బడ్జెట్ సమీక్ష

ఆర్థిక బిల్లు, వార్షిక ఆర్థిక నివేదిక (బడ్జెట్), గ్రాంట్ల కోసం డిమాండ్లు వరుసగా భారత రాజ్యాంగంలోని అధికరణాలు 199, 202 మరియు 203 ప్రకారం సమర్పించాల్సి ఉంటుంది.

భారత రాజ్యాంగంలోని అధికరణం 199 ద్రవ్య బిల్లులకు సంబంధించినది. భారత రాజ్యాంగంలోని అధికరణం 202 ప్రకారం, గవర్నర్ ప్రతీ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రాష్ట్ర రాబడులు, వ్యయాల అంచనాలకు సంబంధించి ఒక వివరణాత్మక పట్టిక అయిన "వార్షిక ఆర్థిక నివేదిక" ను రాష్ట్ర శాసన సభ లేక సభలు ముందుంచేలా ఏర్పాటు చేయడం జరుగుతుంది. రాజ్యాంగంలోని అధికరణం 150 క్రింద పద్దుల వర్గీకరణ ప్రకారం వార్షిక ఆర్థిక నివేదికలోని ఆదాయాల, చెల్లింపుల అంచనాలు, గ్రాంట్ల డిమాండ్‌లో ఖర్చులు చూపడం జరుగుతుంది.

భారత రాజ్యాంగంలోని అధికరణాలు 203 మరియు 204 ప్రకారం, శాసనసభ గ్రాంట్లు మంజూరు చేసిన వెంటనే, రాష్ట్ర సంచిత నిధి నుండి అ) శాసనసభ మంజూరు చేసిన గ్రాంట్లు;

ఆ) రాష్ట్ర సంచిత నిధికి ఛార్జ్ చేయబడిన వ్యయం, అయితే గతంలో సభ లేదా సభల ముందు ఉంచిన నివేదికలో చూపిన మొత్తానికి మించనివి వంటి అన్నీ ఖర్చుల నిమిత్తం ఒక బిల్లును ప్రవేశ పెడతారు. రాష్ట్ర సంచిత నిధికి ఛార్జ్ చేసిన వ్యయం రాష్ట్ర శాసనసభ ఓటుకు లోబడి ఉండదు.

రాష్ట్ర ప్రభుత్వం వ్యయం చేయడానికి శాసన సభ అనుమతి అనేది తప్పనిసరి. వినిమయ బిల్లు అనేది ఒక ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం తన ఖర్చులను భరించేందుకు భారత సంచిత నిధి నుండి నిధులను వినియోగించుకోవడానికి అనుమతించే ద్రవ్య వినిమయ బిల్లు. రాజ్యాంగంలోని అధికరణం 204 ప్రకారం, శాసనసభ ఆమోదం పొందిన తర్వాత మాత్రమే ప్రభుత్వం సంచిత నిధి నుండి నగదును వినియోగించగలదు. రాజ్యాంగంలోని అధికరణం 205 ని అనుసరించి అనుబంధ ఖర్చుల నివేదిక, శాసనసభ ఆమోదం కోసం ప్రభుత్వం మంజూరు చేసిన ఈ క్రింది ఖర్చుల కోసం అప్రోప్రియేషన్

ను కలిగి ఉంటుంది. (i) శాసనసభ ఆమోదం పొందే తలంపుతో ప్రభుత్వ మంజూరీ ఉన్న వ్యయం చేయడానికి ఆగంతుక నిధి నుండి అడ్వాన్సులు తీసుకున్నందున దానికి తిరిగి చెల్లింపు; (ii) ప్రస్తుత సంవత్సరం బడ్జెట్ అంచనాలలో ఇప్పటికే పొందుపరచిన అంశాలకు అవసరమైన అదనపు కేటాయింపు, (iii) శాసనసభ నిర్దిష్ట ఆమోదం అవసరమయ్యే 'నూతన వ్యయం', (iv) కేటాయింపులు అవసరమైన ఖాతాలో సర్దుబాటు. శాసనసభ ఆమోదం పొందిన తర్వాత, అనుబంధ ఖర్చుల నివేదిక అనుబంధ గ్రాంట్ అవుతుంది.

అనుబంధ గ్రాంట్‌తో పాటు, గ్రాంట్‌లోనే నిధులను పునః కేటాయింపులకు కూడా రీ-అప్రోప్రియేషన్‌ను ఉపయోగించవచ్చు. రీ-అప్రోప్రియేషన్ అనేది గ్రాంట్ లేదా ఛార్జ్డ్ వినియోగం యొక్క అదే విభాగంలోనే (రెవెన్యూ-ఓటెడ్, రెవెన్యూ- ఛార్జ్డ్, మూలధన-ఓటెడ్, మూలధన- ఛార్జ్డ్) ఒక వినియోగ యూనిట్లోని మిగులును నుండి మరొక యూనిట్ క్రింద అదనపు వ్యయాన్ని చేయడానికి అధీకృత అధికారి ద్వారా బదిలీ చేయడం.

### 3.3.1 జెండర్ బడ్జెట్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తన ప్రణాళిక, బడ్జెట్ ప్రక్రియలో జెండర్ కు ప్రాధాన్యత కల్పించేందుకు జెండర్ బడ్జెట్ విధానాన్ని అనుసరించింది. జెండర్ బడ్జెట్ ప్రకటన పార్ట్ ఏ, పార్ట్ బీ అనే రెండు భాగాలుగా వర్గీకరించడమైంది. 2022-23 సంవత్సరంలో, రాష్ట్ర ప్రభుత్వం పార్ట్ ఏ మరియు పార్ట్ బీ క్రింద ₹ 55,015.20 కోట్ల మొత్తాన్ని కేటాయించింది.

పార్ట్ ఏ-మహిళలు, బాలికల లబ్ధిదారులకు బడ్జెట్ కేటాయింపు 100 శాతం ఉన్న పథకాలను ప్రతిబింబిస్తుంది. పార్ట్ ఏ క్రింద, రాష్ట్ర ప్రభుత్వం ₹ 27,697.57 కోట్లు (50.35 శాతం) కేటాయించింది, గృహనిర్మాణం, పాఠశాల విద్య, సాంఘిక సంక్షేమం, బీసీ సంక్షేమ శాఖలు, గ్రామీణ ఉపాధి మరియు పేదరిక నిర్మూలన సంస్థ (ఎస్ఈఆర్పీ) మునిసిపల్ ప్రాంతాలలో పేదరిక నిర్మూలన మిషన్ (ఎమ్ఈపీఎమ్ఏ)లు అమలు చేసే పథకాలకు ఎక్కువ కేటాయింపులు జరిగాయి.

పార్ట్ బి కాంపోజిట్ పథకాలను ప్రతిబింబిస్తుంది. ఇక్కడ బడ్జెట్‌లో 30 నుండి 99 శాతం మహిళలు, బాలికల లబ్ధిదారులకు కేటాయించడమైంది. జెండర్ బడ్జెట్ క్రింద చేర్చబడిన మొత్తం పథకాల సంఖ్య 49, అందులో 17 పథకాలు పార్ట్ ఏ క్రింద, 32 పథకాలు పార్ట్ బీ క్రింద ఉన్నాయి. పార్ట్ బీ క్రింద, రాష్ట్ర ప్రభుత్వం ₹ 27,317.63 కోట్లు (49.65 శాతం) కేటాయించింది, మెజారిటీ పథకాలు వ్యవసాయం, ఆరోగ్యం, వైద్యం & కుటుంబ సంక్షేమం, శాఖ, మహిళలు, పిల్లలు, వికలాంగులు & వయోజనులు మరియు పంచాయతీ రాజ్ & గ్రామీణాభివృద్ధి శాఖలు క్రింద ఉన్నాయి.

జెండర్ బడ్జెట్ క్రింద ఉన్న 49 పథకాలలో, 'వైఎస్ఆర్ ఫించను కానుక' పథకానికి అత్యధికంగా ₹ 10,620.00 కోట్లు కేటాయించడం జరిగింది.

### 3.3.2 పిల్లల బడ్జెట్

పిల్లల బడ్జెటింగ్ అనేది విధాన పరమైన ప్రణాళిక, బడ్జెట్ ఫ్రేమ్‌వర్క్‌లలో పిల్లలకు సంబంధించిన అంశాలను ఏకీకృతం చేయడానికి ప్రత్యేకంగా లక్ష్యంగా చేసుకున్న ప్రజా ఆర్థిక నిర్వహణ (పీఎఫ్ఎమ్) సాధనం. రాష్ట్ర ప్రభుత్వం పిల్లలపై వివిధ పథకాలు, కార్యక్రమాల క్రింద చేసే కేటాయింపులు, ఖర్చులు ప్రత్యక్షంగా గానీ పరోక్షంగా కానీ చేరతాయి.

పిల్లల బడ్జెట్ వివరాలు రెండు భాగాలుగా వర్గీకరించదమైనది. అవి పార్ట్ ఏ (100 శాతం బాలల లబ్ధిదారులను లక్ష్యంగా చేసుకుంది), పార్ట్ బీ (బడ్జెట్‌లో 30 నుండి 99 శాతం వరకు పిల్లల లబ్ధిదారులకు కేటాయించబడింది). పిల్లల బడ్జెట్ లో

చేర్చబడిన మొత్తం పథకాల సంఖ్య 33 వాటిలో 15 పథకాలు పార్ట్ ఏ క్రింద, 18 పథకాలు పార్ట్ బీ క్రింద ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం 2022-23, ఆర్థిక సంవత్సరంలో పిల్లల బడ్జెట్ క్రింద ₹ 16,903.17 కోట్ల మొత్తాన్ని కేటాయించింది.

రాష్ట్ర ప్రభుత్వం పార్ట్ ఏ క్రింద మొత్తం ₹ 13,117.69 కోట్లు (పిల్లల బడ్జెట్‌లో 77.60 శాతం) కేటాయించింది. వీటిలో మహిళలు, పిల్లలు, వికలాంగులు & వయోజనులు, పాఠశాల విద్య, ఉన్నత విద్య, సాంఘిక సంక్షేమ శాఖలకు ప్రధాన కేటాయింపులు జరిగాయి.

రాష్ట్ర ప్రభుత్వం పార్ట్ బీ క్రింద ₹ 3,785.48 కోట్లు (22.40 శాతం పిల్లల బడ్జెట్) కేటాయించింది మరియు ఆరోగ్యం, వైద్య & కుటుంబ సంక్షేమం, మహిళలు, పిల్లలు, వికలాంగులు & సీనియర్ సిటిజన్లు మరియు ఆహారం & పౌర సరఫరాల శాఖలకు ప్రధాన కేటాయింపులు చేశారు.

పిల్లల బడ్జెట్‌లోని 33 పథకాలలో, మన బడి- నాడు నేడు పథకాలకు అత్యధికంగా ₹ 3,500.00 కోట్లు కేటాయించారు.

### 3.3.3 ఫలితాల బడ్జెట్

2005-06 సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం ఫలితాల బడ్జెటును ప్రవేశపెట్టినప్పటి నుంచి, పలు రాష్ట్ర ప్రభుత్వాలు తమ పరి వ్యయ్యాన్ని లక్ష్యసాధనలతో, ఫలితాలతో కలిపి చూసే విధానాన్ని అనుసరించాయి. ఖర్చు అయ్యే స్థాయిలో అవుట్ కం బడ్జెటును తయారు చేసి దానిని ప్రభుత్వంలో సంబంధిత స్థాయిలో పరిగణనలోకి తీసుకోవాలని పదమూడో ఆర్థిక సంఘం సూచించింది. రాష్ట్ర ప్రభుత్వాలు నేరుగా చేసిన ఖర్చుకు సంబంధించి కూడా ఫలితాల నివేదిక బడ్జెటు (అవుట్ కమ్)ను తయారు చేయవచ్చని ఆర్థిక సంఘం సూచించింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పరివ్యయానికి సంబంధించి ఆశించిన లక్ష్యాలను సూచిస్తూ ప్రతి సంవత్సరం ఫలితాలను బడ్జెటును రూపొందిస్తుంది. ఐతే, 2022-23 సంవత్సరం బడ్జెట్ ప్రవేశపెట్టే సమయంలో గత ఏడాది బడ్జెట్‌లో తెలిపిన ఏ ఒక్క నిర్వహణ పరామితుల సాధనకు సంబంధించిన వివరాలను సమర్పించలేదు.

## 3.4 వినిమయ పద్దులు

భారత రాజ్యాంగంలోని అధికరణాలు 204, 205ల క్రింద ఆమోదించిన వినిమయ చట్టంలో ఆమోదం పొందిన మొత్తాలతో పోలుస్తూ రూపొందే వినిమయ పద్దులు ప్రతి ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వ ఖర్చుల వివరాలను తెలియజేస్తాయి. ఈ పద్దులలో బడ్జెటు తొలి కేటాయింపులు, అనుబంధ గ్రాంట్లు, సరెండరు చేసినవి, రీ-అప్రోప్రియేషన్లను విడివిడిగా చూపడం జరుగుతుంది. నిర్దిష్టమైన వివిధ సేవలకు సంబంధించి వాస్తవంగా అయిన మూలధన, రెవెన్యూ ఖర్చులను, అలాగే వినిమయ చట్టం ద్వారా బడ్జెట్‌లో వాటికి సంబంధించి ఆమోదం పొందిన ఛార్జ్‌డ్, ఓటెడ్ అంశాలను కూడా ఈ పద్దులు సూచిస్తాయి. ఆ విధంగా, వినిమయ పద్దులు నిధుల వినియోగాన్ని, ఆర్థిక వనరుల నిర్వహణను, బడ్జెటరీ కేటాయింపుల పర్యవేక్షణలను ప్రతిబింబిస్తాయి. అందుచేత ఈ వినిమయ పద్దులు ఆర్థిక పద్దులతో పరస్పర సంబంధం కలిగి ఉంటాయి.

### 3.4.1 వినిమయ పద్దుల తనిఖీ

వివిధ గ్రాంట్ల క్రింద వాస్తవంగా చేసిన ఖర్చు వినిమయ చట్టం క్రింద ఇచ్చిన ఆమోదాలకు లోబడే ఉన్నదా, రాజ్యాంగంలోని నిబంధనలు ప్రకారం ఆయా మొత్తాలను ఖర్చు చేయాల్సిన అంశాలకే ఖర్చు చేశారా అనే విషయాలను నిర్ధారించుకునేందుకు భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ వినిమయ పద్దుల తనిఖీని నిర్వహిస్తారు. చట్టాలు,

సంబంధిత నియమాలు, నిబంధనలు మరియు ఆదేశాలకు అనుగుణంగానే ఖర్చు ఉన్నదా అన్న అంశాన్ని కూడా నిర్ధారించుకోవడం జరుగుతుంది.

2022-23 సంవత్సరంలో అసలు, అనుబంధ బడ్జెట్‌లు, ఖర్చులు, మిగుళ్ళతో కలిపి రాష్ట్ర శాసనసభ ఆమోదించిన మొత్తం క్రింద చూపడమైనది:

### 3.4.2 2022-23 లో మొత్తం కేటాయింపులు, వాస్తవ ఖర్చుల సారాంశం

2022-23 లో 40 డిమాండ్లకు (97 గ్రాంట్లు/అప్రోప్రియేషన్లు) గాను, వాస్తవ ఖర్చు వివరాలు సంక్షిప్తంగా **పట్టిక 3.1** లో ఇవ్వడమైనది.

**పట్టిక 3.1: 2022-23 సంవత్సరానికి చేసిన కేటాయింపులు, వాస్తవ ఖర్చుల సారాంశం**

**(₹ కోట్లలో)**

| విభాగం | ఖర్చు స్వభావం | తొలి గ్రాంటు/ అప్రోప్రియేషన్ | అనుబంధ గ్రాంటు/ అప్రోప్రియేషన్ | మొత్తం కేటాయింపు | వాస్తవంగా అయిన ఖర్చు | మిగులు (-)/ అదనం (+) | మార్చిలో సరెండరు చేసిన నిధుల శాతం | |
|---|---|---|---|---|---|---|---|---|
| | 1 | 2 | 3 | 4= (2+3) | 5 | 6 = (5-4) | మొత్తం | *శాతం* |
| ఓటు చేసినది | రెవెన్యూ | 1,97,061.93 | 37,709.83 | 2,34,771.76 | 1,85,054.10 | (-) 49,717.66 | 49,807.31 | 99.77 |
| | మూలధన | 30,995.49 | 7,169.70 | 38,165.19 | 9,327.48 | (-) 28,837.71 | 28,739.24 | 99.65 |
| | అప్పులు, అడ్వాన్సులు | 1,045.55 | 1,824.89 | 2,870.44 | 1,772.63 | (-) 1,097.81 | 1,040.02 | 100 |
| **మొత్తం ఓటు చేసినవి** | | **2,29,102.97** | **46,704.42** | **2,75,807.39** | **1,96,154.21** | **(-) 79,653.18** | **79,586.57** | **99.73** |
| ఛార్జి చేసినది | రెవెన్యూ | 21,732.73 | 106.76 | 21,839.49 | 25,700.87 | (+) 3,861.38 | 104.61 | 100 |
| | మూలధన | 84.11 | 36.77 | 120.88 | 38.04 | (-) 82.84 | 82.84 | 100 |
| | ప్రభుత్వ ఋణ తిరిగి చెల్లింపు | 16,270.18 | 1,30,003.76 | 1,46,273.94 | 1,33,609.23 | (-) 12,664.71 | 12,664.82 | 100 |
| **మొత్తం ఛార్జి చేసినవి** | | **38,087.02** | **1,30,147.29** | **1,68,234.31** | **1,59,348.14** | **(-) 8,886.17** | **12,852.27** | **100** |
| **పూర్తి మొత్తం** | | **2,67,189.99** | **1,76,851.71** | **4,44,041.70** | **3,55,502.35** | **(-) 88,539.35** | **92,438.84** | **99.77** |

**మూలం**: *2022-23 సంవత్సరపు వినిమయ పద్దులు.* **గమనిక:** *అనుబంధ కేటాయింపులలో ₹ 1,30,000.00 కోట్ల వేస్ అండ్ మీన్స్ అడ్వాన్సుల తిరిగి చెల్లింపులు కూడా ఉన్నాయి.*

పై **పట్టిక 3.1** నుండి చూసినట్లయితే, 2022-23 సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వం యొక్క మొత్తం బడ్జెట్ ₹ 4,44,041.70 కోట్లు కాగా, ఆ సంవత్సరపు వాస్తవ స్థూల వ్యయం ₹ 3,55,502.35 కోట్లుగా ఉంది. దీని ఫలితంగా ₹ 92,400.73 కోట్ల మొత్తం స్థూల మిగులు నమోదైంది. అన్నీ గ్రాంట్లలో స్థూల అదనం ₹ 3,861.38 కోట్ల ఫలితంగా ₹ 88,539.35 కోట్ల నికర మిగులు నమోదైనదని తెలుస్తోంది.

రెవెన్యూ 'చార్జ్‌డ్' విభాగం మినహా ప్రతి పద్దులోనూ మిగులు ఉంది. రెవెన్యూ 'చార్జ్‌డ్' విభాగం కాకుండా అన్ని ప్రధాన పద్దులలో మొత్తం పొదుపు ₹ 92,400.73 కోట్లు మరియు ఆ పద్దుల క్రింద ₹ 4,22,202.21 కోట్ల కేటాయింపులో ఇది 21.89 శాతంగా ఉన్నది.

ప్రభుత్వ ఋణ చెల్లింపుల్లో 2022-23 లో తీసుకున్న ₹ 1,18,039.18 కోట్ల వేస్ అండ్ మీన్స్ అడ్వాన్సుల తిరిగి చెల్లింపు ఉంది.

2022-23 సంవత్సరంలో, రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి బడ్జెట్ కేటాయింపు లేకుండా 26 కేసులలో (ప్రతి సందర్భంలో ₹ ఒక కోటి మరియు అంతకంటే ఎక్కువ) ₹ 3,278.98 కోట్లను వెచ్చించింది, వీటికి సంబంధించిన వివరాలు **పట్టిక 3.8** లో

ఇవ్వబడ్డాయి.

వివిధ ద్రవ్య సూచీల లక్ష్యాలను సాధించడంలో సమర్థమైన పన్నుల/ఇతర రాబడుల నిర్వహణ, ప్రభుత్వ వ్యయం కీలక పాత్ర పోషిస్తాయి. వాస్తవికంగా లేని ప్రతిపాదనల ఆధారంగా బడ్జెట్ కేటాయింపులు, పేలవమైన వ్యయ పర్యవేక్షణ వ్యవస్థ, పథకాలను అమలు పరచే సామర్థ్యంలో బలహీనత/బలహీనమైన అంతర్గత నియంత్రణలు వివిధ అభివృద్ధి కారక అంశాలకు అవసరమైన దానికంటే తక్కువ కేటాయింపులు చేసేందుకు దారితీస్తాయి.

### 3.4.3 మొత్తం కేటాయింపులు, వాస్తవ చెల్లింపులు, మిగులు నిధుల సంగ్రహం

2022-23 సంవత్సరానికి బడ్జెట్ కేటాయింపు, చెల్లింపు, మిగులు/అదనపు వ్యయానికి సంబంధించి ఓటెడ్/ ఛార్జ్డ్ అంశాల వారీగా సంక్షిప్త రూపం క్రింద **పట్టిక 3.2** లో ఇవ్వడమైనది.

**పట్టిక 3.2: ఆర్థిక సంవత్సరంలో బడ్జెట్ కేటాయింపు, చెల్లింపు, మిగులు/అదనపు వ్యయం**

**(₹ కోట్లలో)**

| మొత్తం బడ్జెట్ కేటాయింపు | | చెల్లింపులు | | మిగులు (-) / అధిక వ్యయం (+) | |
|---|---|---|---|---|---|
| ఓటెడ్ | ఛార్జ్డ్ | ఓటెడ్ | ఛార్జ్డ్ | ఓటెడ్ | ఛార్జ్డ్ |
| 2,75,807.39 | 1,68,234.31 | 1,96,154.21 | 1,59,348.14 | (-)79,653.18 | (-)8,886.17 |

***మూలం**: 2022-23 సంవత్సరపు వినిమయ పద్దులు*

### 3.4.4 ఛార్జ్డ్, ఓటెడ్ చెల్లింపులు

మిగులు/అదనపు వ్యయానికి సంబంధించి ఓటెడ్/ ఛార్జ్డ్ అంశాల వారీగా గత ఐదు సంవత్సరాల వివరాలు **పట్టిక 3.3** లో ఇవ్వడమైనది.

**పట్టిక 3.3: గత ఐదు సంవత్సరాల కాలంలో చెల్లింపు, మిగులు/అదనపు వ్యయాల వివరాలు**

**(₹ కోట్లలో)**

| సంవత్సరం | చెల్లింపులు | | మిగులు (-) /అధిక వ్యయం (+) | |
|---|---|---|---|---|
| | ఓటెడ్ | ఛార్జ్డ్ | ఓటెడ్ | ఛార్జ్డ్ |
| **2018-19** | 1,42,964.84 | 88,697.50 | (-)73,951.20 | 62,566.03 |
| **2019-20** | 1,51,423.04 | 97,213.02 | (-)66,725.06 | 67,082.27 |
| **2020-21** | 1,65,857.11 | 1,38,416.87 | (-)56,003.14 | 1,04,760.28 |
| **2021-22** | 1,75,750.73 | 1,42,701.30 | (-)50,525.87 | (-)3,467.97 |
| **2022-23** | 1,96,154.21 | 1,59,348.14 | (-)79,653.18 | (-)8,886.17 |

***మూలం**: ఆయా సంవత్సరాల వినిమయ పద్దులు.*

పై పట్టిక 3.3 ప్రకారం ఓటెడ్ విభాగంలో ఐదేళ్ల కాలంలో 2018-19 నుండి 2022-23 సంవత్సరాలలో మిగుళ్ళు పునరావృతమవుతున్నాయని ఋజువవుతున్నది. ఛార్జ్డ్ విభాగంలో వరసగా రెండో ఆర్థిక సంవత్సరంలో కూడా మిగులు ఉంది.

### 3.4.5 బడ్జెట్ లక్ష్య సాధన

#### *3.4.5.1 మొత్తం బడ్జెట్ అవుట్ టర్న్*

ఎక్కువైన, తక్కువైన సందర్భాల ప్రాతిపతికగా, ఆమోదించిన మొత్తానికి మొత్తం బడ్జెట్ చేసిన వ్యయం/వాస్తవ వ్యయాన్ని ప్రతిబింబిస్తుంది. ఇది మొత్తం బడ్జెట్ అవుట్ టర్న్ ను సూచిస్తుంది.

**పట్టిక 3.4: మొత్తం బడ్జెట్ అవుట్ టర్న్**

(₹ కోట్లలో)

| వివరాలు | అమోదించబడిన అసలు బడ్జెట్ (బీఈ) | అవుట్ టర్న్ | వాస్తవ మరియు బీఈ మధ్య వ్యత్యాసం* |
|---|---|---|---|
| రెవెన్యూ | 2,18,794.66 | 2,10,754.97 | (-) 8,039.69 |
| మూలధనం | 31,079.60 | 9,365.52 | (-) 21,714.08 |
| **మొత్తం** | **2,49,874.26** | **2,20,120.49** | **(-) 29,753.77** |

*అసలు కేటాయింపు కంటే వాస్తవాలు ఎక్కువైతే (+)గా సూచించబడతాయి, అసలు కేటాయింపు కంటే వాస్తవాలు తక్కువైతే (-)గా చూపబడుతుంది.

రెవెన్యూ విభాగంలో, బడ్జెట్ అంచనాల(బీఈ)తో పోలిస్తే అవుట్‌టర్న్‌లో విచలనం (-) 3.67 శాతంగా ఉంది. ఇది 26 గ్రాంట్లలో 0 మరియు ± 25 శాతం మధ్య, ఏడు గ్రాంట్లలో ±25 శాతం నుండి ± 50 శాతం మధ్య, ఆరు గ్రాంట్‌లలో ± 50 శాతం నుండి ± 100 శాతం మధ్య మరియు 100కి సమానం లేదా అంతకంటే ఎక్కువ శాతం ఒక గ్రాంట్‌లో ఉంది.

మూలధన విభాగంలో, బడ్జెట్ అంచనాల(బీఈ)తో పోలిస్తే అవుట్‌టర్న్‌లో విచలనం (-) 69.87 శాతం. ఇది రెండు గ్రాంట్లలో 0 మరియు ± 25 శాతం మధ్య, మూడు గ్రాంట్లలో ±25 శాతం నుండి ± 50 శాతం మధ్య, 23 గ్రాంట్లలో ± 50 శాతం నుండి ± 100 శాతం మధ్య మరియు 100కి సమానం లేదా అంతకంటే ఎక్కువ శాతం ఆరు గ్రాంట్లలో విచలనం కారణంగా జరిగింది. ఏదేమైనప్పటికీ, క్యాపిటల్ విభాగం యొక్క ఒక గ్రాంటుకు సంబంధించి ఎటువంటి కేటాయింపులు చేయలేదు.

### *3.4.5.2 వ్యయ కూర్పు అవుట్‌టర్న్*

వ్యయ కూర్పు అవుట్‌టర్న్ అనేది అమలు సమయంలో ప్రధాన బడ్జెట్ వర్గాల మధ్య తిరిగి కేటాయింపులు ఎంత మేరకు వ్యయ కూర్పులో వ్యత్యాసానికి దోహదపడిందో లేదో లెక్కిస్తుంది.

**పట్టిక 3.5: అవుట్ టర్న్**

(₹ కోట్లలో)

| వివరాలు | అమోదించబడిన అసలు బడ్జెట్ (బీఈ) | సవరించిన (ఆర్ఈ) | వాస్తవ అవుట్ టర్న్ | ఆర్ఈ & బీఈ మధ్య వ్యత్యాసం | వాస్తవ మరియు ఆర్ఈ మధ్య వ్యత్యాసం* |
|---|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5)= (3)-(2) | (6) = (4)-(3) |
| రెవెన్యూ/రాబడి | 2,18,794.66 | 2,18,989.80 | 2,10,754.97 | 195.14 | (-) 8,234.83 |
| మూలధనం | 31,079.60 | 36,559.34 | 9,365.52 | 5,479.74 | (-) 27,193.82 |
| **మొత్తం** | **2,49,874.26** | **2,55,549.14** | **2,20,120.49** | **5,674.88** | **(-) 35,428.65** |

* సవరించిన అంచనా కంటే ఎక్కువ వాస్తవాలు (+) సంఖ్యగా సూచించబడతాయి మరియు అసలు కేటాయింపు కంటే వాస్తవాల కొరత (-) సంఖ్యగా సూచించబడుతుంది.

రెవెన్యూ విభాగంలో, (ఆర్ఈ) సవరించిన అంచనాతో పోలిస్తే అవుట్‌టర్న్ (ఉత్పాదన)లో విచలనం (-) 3.76 శాతంగా ఉంది. ఇది 31 గ్రాంట్‌లలో 0 మరియు ± 25 శాతం మధ్య, ఆరు గ్రాంట్‌లలో ±25 శాతం నుండి ± 50 శాతం మధ్య, ఒక గ్రాంట్‌లో ± 50 శాతం నుండి ± 100 శాతం మధ్య, 100కి సమానం లేదా అంతకంటే ఎక్కువ శాతం రెండు గ్రాంట్లలో విచలనం దీనికి కారణం.

మూలధన విభాగంలో, (ఆర్ఈ) సవరించిన అంచనాతో పోలిస్తే అవుట్‌టర్న్ (ఉత్పాదన)లో విచలనం (-) 74.38 శాతం. 14 గ్రాంట్‌లలో 0 మరియు ± 25 శాతం మధ్య, ఏడు గ్రాంట్‌లలో ±25 శాతం నుండి ± 50 శాతం మధ్య, ఎనిమిది

గ్రాంట్‌లలో ± 50 శాతం నుండి ± 100 శాతం మధ్య మరియు 100కి సమానం లేదా అంతకంటే ఎక్కువ శాతం మూడు గ్రాంట్లలో విచలనం దీనికి కారణం.

## 3.5 బడ్జెటులో కేటాయించిన నిధుల వినియోగం

2018-19 సంవత్సరం నుంచి 2022-23 వరకు గల ఐదు సంవత్సరాల కాలానికి రాష్ట్ర ప్రభుత్వం యొక్క బడ్జెట్ నిధుల వినియోగం ***పటం 3.2***లో ఇవ్వడమైనది.




పటం 3.2: 2018-19 నుండి 2022-23 వరకు బడ్జెటు వినియోగం

*మూలం: ఆయా సంవత్సరాల వినిమయ పద్దులు*

***పటం 3.2*** చూసినట్లయితే, బడ్జెట్ కేటాయింపు వినియోగం 2018-19 నుండి 2022-23 వరకు ఐదేళ్ల కాలంలో హెచ్చుతగ్గుల ధోరణిని కనపరిచింది. 2018-19 నుండి 2020-21 సంవత్సరాలకు సంబంధించి నిధుల వినియోగ శాతం పెరుగుదల ధోరణిని చూపించగా, 2021-22 నుండి 2022-23 సంవత్సరాలలో క్షీణతను నమోదు చేసింది. బడ్జెట్, వాస్తవ వినియోగం మధ్య 14 నుండి 19 శాతం కంటే ఎక్కువ విచలనం 2021-22 నుండి 2022-23 సంవత్సరాలలో బడ్జెట్ అంచనాలలో చేసిన అంచనాలు అవాస్తవికమైన లేదా పెంచడం జరిగిందని సూచిస్తుంది. పైన చూపిన గణాంకాలను **పేరా 3.5.1** లో ఇచ్చిన విశ్లేషణతో పాటు చదవాల్సి ఉంటుంది.

2019-20 మరియు 2020-21 సంవత్సరాల్లో వేస్ అండ్ మీన్స్ అడ్వాన్స్‌ల (డబ్ల్యూఎమ్ఏ) తిరిగి చెల్లింపుల క్రింద బడ్జెట్ కేటాయింపులు అధికంగా జరిగాయి. దీని ఫలితంగా ఆ సంవత్సరాల్లో మొత్తం మీద అదనపు వ్యయం జరిగింది. 2018-19, 2021-22 మరియు 2022-23 సంవత్సరాలలో, రాష్ట్ర ప్రభుత్వం డబ్ల్యూఎమ్ఏ తిరిగి చెల్లించడానికి అనుబంధ కేటాయింపును చేసింది. దీని ఫలితంగా ఆ సంవత్సరాల్లో అదనపు వ్యయం తగ్గడం జరిగినది.

2018-23 సంవత్సరానికి వాస్తవ బడ్జెట్, సవరించిన అంచనా, వాస్తవ వ్యయాల ధోరణులు **పట్టిక 3.6**లో ఇవ్వబడ్డాయి.

**పట్టిక 3.6: 2018-23లో వాస్తవ బడ్జెట్, సవరించిన అంచనా మరియు వాస్తవ వ్యయం**

**(₹ కోట్లలో)**

| | 2018-19 | 2019-20 | 2020-21 | 2021-22 | 2022-23 |
|---|---|---|---|---|---|
| **వాస్తవ బడ్జెట్** | 1,93,924.00 | 2,32,387.00 | 2,28734.45 | 2,34,657.40 | 2,67,189.99 |
| **అనుబంధ బడ్జెట్** | 49,123.51 | 15,991.85 | 26,782.39 | 1,37,788.47 | 1,76,851.71 |
| **మొత్తం బడ్జెట్ (టీబీ)** | 2,43,047.51 | 2,48,278.85 | 2,55,516.84 | 3,72,445.87 | 4,44,041.70 |
| **సవరించిన అంచనా (ఆర్ఇ)** | 1,68,713.43 | 1,86,515.07 | 1,97,803.61 | 2,23,768.52 | 2,55,549.14 |
| **వాస్తవ వ్యయం(ఏఈ)** | 2,31,662.34 | 2,48,636.06 | 3,04,273.98 | 3,18,452.03 | 3,55,502.35 |
| **పొదుపులు (-)/అదనపు (+)** | (-)11,385.17 | (+)357.21 | (+)48,757.15 | (-)53,993.84 | (-)88,539.35 |

| | 2018-19 | 2019-20 | 2020-21 | 2021-22 | 2022-23 |
|---|---|---|---|---|---|
| **వాస్తవ కేటాయింపులకు అనుబంధ కేటాయింపుల శాతం** | 25.33 | 6.88 | 11.71 | 58.72 | 66.19 |
| **మొత్తం మిగులు శాతం/మొత్తం కేటాయింపు కంటే అదనం** | -4.68 | 0.14 | 19.08 | -14.50 | -19.94 |
| **టీబీ-ఆర్ఈ** | 74,334.08 | 61,763.78 | 57,713.23 | 1,48,677.35 | 1,88,492.56 |
| **ఆర్ఈ--ఏఈ** | (-)62,948.91 | (-)62,120.99 | (-)1,06,470.37 | (-)94,683.51 | (-)99,953.21 |
| **(టీబీ-ఆర్ఈ) లో % యొక్క టీబీ** | 30.58 | 24.88 | 22.59 | 39.92 | 42.45 |
| **(ఆర్ఈ--ఏఈ) లో % యొక్క టీబీ** | -25.90 | -25.02 | -41.67 | -25.42 | -22.51 |

*మూలం: సంబంధిత సంవత్సరాల వార్షిక ఆర్థిక పత్రం , వినిమయ పద్దులు.*

2022-23లో అనుబంధ కేటాయింపు ₹ 1,76,851.71 కోట్లు, అసలు కేటాయింపులో 66.19 శాతాన్ని కలిగి ఉందని **పట్టిక 3.6** నుండి చూడవచ్చు. ఇది 2018-19 నుండి 2022-23 మధ్య కాలంలో అత్యధికం. **పేరా 3.8.1**లో చర్చించిన విధంగా ప్రజా ఋణం ఛార్జ్డ్ సెక్షన్ క్రింద వేస్ అండ్ మీన్స్ తిరిగి చెల్లింపుల క్రింద భారీ అనుబంధ కేటాయింపుల కారణంగా ఇది జరిగింది.




**పటం 3.3 : బిఇ, ఆర్ఇ, ఏఇ ల సరళి**

**పటం 3.3** చూసినట్లయితే 2018-19 నుండి 2022-23 వరకు, సవరించిన అంచనా (ఆర్ఈ) రాష్ట్ర మొత్తం బడ్జెట్ (టీబీ) కంటే కనిష్ఠంగా ఉంది. 2018-19 నుండి 2020-21 మధ్య కాలంలో ఆర్ఈ మరియు టీబీ మధ్య అంతరం తక్కువగా ఉంది; కానీ, 2021-22, 2022-23 సంవత్సరాలలో ఈ అంతరం పెరిగింది. ప్రధానంగా అనుబంధ అంచనాలలో వేస్ అండ్ మీన్స్ అడ్వాన్స్‌ల తిరిగి చెల్లింపునకు సంబంధించిన కేటాయింపుల కారణంగా ఈ పెరుగుదల ఉంది.

2018-23 ఐదు సంవత్సరాల కాలంలో వాస్తవ వ్యయం కంటే సవరించిన అంచనాలు తక్కువగా ఉండగా, సవరించిన అంచనాలు, వాస్తవ వ్యయం మధ్య వ్యత్యాసం 2020-21 సంవత్సరంలో ఎక్కువగా ఉంది.

2018-19 మరియు 2019-20 సంవత్సరాలలో మొత్తం బడ్జెట్, వాస్తవ వ్యయం మధ్య వ్యత్యాసం కనిష్ఠంగా ఉందని **పట్టిక 3.6** నుండి చూడవచ్చు. అయితే, 2020-21 నుండి 2022-23 మధ్య కాలంలో, మొత్తం బడ్జెట్, వాస్తవ వ్యయం మధ్య ఎక్కువ వ్యత్యాసం ఉంది. రాష్ట్ర ప్రాయోజిత పథకాల కోసం బడ్జెట్ అంచనాలలో భారీగా నిధులు కేటాయించడం, కార్పొరేషన్లు/రాష్ట్ర పీఎస్‌యూల వద్ద అందుబాటులో ఉన్న నిధుల వినియోగం కారణంగా బడ్జెటు అంచనాలు పెరిగాయి. ఇది తదుపరి పేరాల్లో చర్చించడమైంది. అంచనా చేసే అధికారులు వాస్తవిక ప్రాతిపదికన బీఈలను తయారు చేయలేదని, అలాగే హెచ్ఓడీల స్థాయిలో తగిన పరిశీలన లేదని కూడా ఇది సూచిస్తోంది.

*బడ్జెట్ అంచనాల తయారీకి ఆర్థిక శాఖ గట్టి కృషి చేస్తోందని రాష్ట్ర ప్రభుత్వం సమాధానం ఇచ్చింది. అన్ని శాఖలు తాము ప్రతిపాదించిన ప్రతి బడ్జెట్ ప్రతిపాదనను సమర్థించవలసి ఉంటుంది. ఆర్థిక శాఖ ప్రతి బడ్జెట్ ప్రతిపాదనను అదే ప్రధాన పద్దు ఖాతా కింద గత ఐదేళ్లలో వాస్తవ ఖర్చుల సందర్భంలో పరిశీలిస్తుంది. అందువల్ల, సంబంధిత శాఖల ద్వారా అధిక కేటాయింపులకు సరైన వివరణ అందించబడిన చోట తప్ప బడ్జెట్ అంచనాలు మునుపటి సంవత్సరాల వాస్తవాలకు దగ్గరగా ఉంచడం జరుగుతుంది. ఇంకా, బీఈ, వాస్తవాల మధ్య వ్యత్యాసం కూడా ఉత్పన్నమవుతుంది ఎందుకంటే రాబడుల ఒరవడి ఖర్చులకు అనుగుణంగా ఉండదు. తత్ఫలితంగా, వనరుల కొరత కారణంగా ప్రతిపాదిత వ్యయంలో కొంత ఖర్చు చేయకపోవచ్చని సమాధానమిచ్చింది.*

**పేరా 3.5.1.2**లో వివరించిన విధంగా 2022-23లో రాష్ట్ర పీఎస్ యూలు/కార్పొరేషన్ల ఋణాల ద్వారా రాష్ట్ర వ్యయాన్ని చేయడం వలన మెజారిటీగా మిగులు ఉంది, ఈ కారణంగా రాష్ట్ర ప్రభుత్వం యొక్క సమాధానం ఆమోదయోగ్యం కాదు.

## 3.5.1 వివిధ రంగాలలో బడ్జెట్ వినియోగం

2018-19 నుండి 2022-23 వరకు ఐదేళ్ల కాలానికి వివిధ రంగాలలో బడ్జెట్ వినియోగం **పటం *3.4*లో** వర్ణించబడింది.

పటం 3.4: రంగాల వారీ బడ్జెటు వినియోగం




**పటం 3.4** చూసినట్లయితే రెవెన్యూ సెక్టార్ క్రింద, 2018-19 నుండి 2021-22 మధ్య బడ్జెట్ వినియోగం పెరుగుదల ధోరణిని చూపిస్తూ, 2022-23లో స్వల్పంగా క్షీణించింది. మూలధనం రంగంలో, 2018-19 నుండి 2022-23 మధ్య కాలంలో బడ్జెట్ కేటాయింపులో 24-55 శాతం వరకు బడ్జెట్‌లో తక్కువ వినియోగం ఉంది. ఆస్తుల సృష్టి కోసం మూలధన రంగం క్రింద బడ్జెట్ కేటాయింపుల వినియోగం ప్రోత్సాహకరంగా లేదు, 2018-23 ఐదేళ్ల కాలంలో మూలధన రంగం క్రింద కేటాయింపులు పెంచడం జరిగింది. 2022-23 సంవత్సరంలో, బడ్జెట్ కేటాయింపులతో పోలిస్తే మూలధన రంగంలో ఖర్చు అయిదేళ్లల్లో కనిష్టంగా 24.46 శాతంగా నమోదైంది.

### *3.5.1.1 మూలధన రంగం కింద గణనీయమైన మిగుళ్ళు*

భారీ మరియు మధ్యతరగతి నీటిపారుదల (₹ 9,034 కోట్ల మిగుళ్ళు), పాఠశాల విద్య (₹ 3,541 కోట్ల మిగుళ్ళు) వైద్య & ఆరోగ్యం (₹ 3,383 కోట్ల మిగుళ్ళు) రోడ్లు & భవనాలు (₹ 2,737 కోట్ల మిగుళ్ళు) వంటి నాలుగు గ్రాంట్లలో మూలధన రంగం క్రింద బడ్జెట్ వినియోగంలో తగ్గింపు ప్రధానంగా గుర్తించబడింది. 2018-23 కాలానికి ఈ గ్రాంట్ల క్రింద వినియోగ సరళి ***పటం 3.5***లో చూపడమైనది.

పటం 3.5: బడ్జెటు తక్కువగా వినియోగించిన గ్రాంట్లు




| | 2018-19 | 2019-20 | 2020-21 | 2021-22 | 2022-23 |
|---|---|---|---|---|---|
| రోడ్లు మరియు భవనాలు | 24.89 | 33.78 | 37.86 | 31.63 | 14.37 |
| వైద్యం మరియు ఆరోగ్యం | 30.10 | 7.65 | 21.17 | 42.72 | 17.91 |
| భారీ, మధ్య తరహా నీటిపారుదల | 51.73 | 32.69 | 35.61 | 48.78 | 28.66 |
| పాఠశాల విద్య | 28.18 | 8.96 | 90.30 | 76.04 | 11.91 |

2022-23 సంవత్సరంలో, పైన పేర్కొన్న గ్రాంట్లలో బడ్జెట్ వినియోగం చాలా తక్కువగా ఉంది; ప్రత్యేకించి, ప్రధానంగా ప్రధాన పద్దు 4202 నుండి ప్రధాన పద్దు 3451 కి భారత ప్రభుత్వం నుండి ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ నిధులు (రెవెన్యూ వ్యయం)కు వ్యయాన్ని బదిలీ చేసిన కారణంగా పాఠశాల విద్య గ్రాంట్ల క్రింద బడ్జెట్ వినియోగం మునుపటి సంవత్సరంతో పోల్చినప్పుడు బాగా క్షీణించడం జరిగింది.

### *3.5.1.2 రాష్ట్ర కార్పోరేషన్ల ద్వారా రాష్ట్ర పథకాల అమలు కారణంగా బడ్జెట్‌ను తక్కువగా వినియోగించడం మరియు పెంచి చూపిన బడ్జెట్ అంచనాలు*

రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర రంగంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా నిధులు సమాకూర్చే వివిధ పథకాలను అమలు చేస్తోంది, ప్రభుత్వ ఖాతాలలోని వివిధ ప్రధాన పద్దుల ద్వారా వ్యయాలు (రెవెన్యూ ఖాతా) విభాగం క్రింద ఖర్చులను వర్గీకరించడం జరుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం అమ్మ ఒడి, వైఎస్ఆర్ ఆసరా, వైఎస్ఆర్ చేయూత, వైఎస్ఆర్ ఫించను కానుక వంటి పథకాలకునిధులను బడ్జెట్‌లో ప్రతిపాదించి, వాటి అమలును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి సంస్థ (ఏపీఎస్‌డీసీ), ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బేవరేజెస్ సంస్థ (ఏపీఎస్‌బీసీఎల్)కు అప్పగించింది. ఇది బడ్జెట్ అంచనాల పెరుగుదలకు దారి తీయగా, ఆయా విషయాలు ఈ క్రింద వివరంగా చర్చించడమైంది.

2019-20 నుండి 2022-23 మధ్య కాలంలో అమ్మ ఒడి, వైఎస్ఆర్ ఆసరా, వైఎస్ఆర్ చేయూత మరియు వైఎస్ఆర్ ఫించను కానుక పథకాలకు రాష్ట్ర సంచిత నిధి (సీఎఫ్ఎస్)/ఏపీఎస్‌డీసీ/ఏపీఎస్‌బీసీఎల్ నుండి వచ్చిన బడ్జెట్‌తో పోలుస్తూ మొత్తం కేటాయింపు క్రింద సూచించడమైంది.

**ఏ. 2019-20 సంవత్సరంలో:**

**(₹ కోట్లలో)**

| పథకం పేరు | రాష్ట్ర సంచిత నిధిలో ప్రతిపాదించిన కేటాయింపు | రాష్ట్ర సంచిత నిధి నుండి చేసిన ఖర్చు | ఏపీఎస్ డీసీ/ఏపీఎస్‌బీసీఎల్ ద్వారా చేసిన ఖర్చు |
|---|---|---|---|
| అమ్మ ఒడి | 6,455.80 | 6,349.48 | 0 |
| వైఎస్ఆర్ ఫించన్ కానుక | 15,858.71 | 14,689.46 | 0 |
| మొత్తం | **22,314.51** | **21,038.94** | 0 |

2019-20 లో, రాష్ట్ర ప్రభుత్వం అమ్మఒడి మరియు వైఎస్ఆర్ ఫించను కానుక పథకాలకు బడ్జెట్ అంచనాలలో ₹ 22,314.51 కోట్లు ప్రతిపాదించి రాష్ట్ర సంచిత నిధి నుండి ఈ పథకాల కోసం ₹ 21,038.94 కోట్లు వెచ్చించింది.

**బి. 2020-21 సంవత్సరంలో:**

(₹ కోట్లలో)

| పథకం పేరు | రాష్ట్ర సంచిత నిధిలో ప్రతిపాదించిన బడ్జెట్ | రాష్ట్రం సంచిత నిధి నుండి చేసిన ఖర్చు | ఏపీఎస్‌డీసీ నుండి చేసిన ఖర్చు |
|---|---|---|---|
| అమ్మ ఒడి | 5,975.04 | 0 | 6,228.41 |
| వైఎస్ఆర్ ఆసరా | 6,284.39 | 0 | 6,227.88 |
| వైఎస్ఆర్ చేయూత | 3,000.50 | 0 | 4,667.79 |
| వైఎస్ఆర్ ఫించన్ కానుక | 15,924.60 | 16,711.34 | 0 |
| మొత్తం | **31,184.53** | **16,711.34** | **17,124.08** |

2020-21 సంవత్సరంలో, పేర్కొన్న నాలుగు పథకాల[51] అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం ₹ 31,184.53 కోట్ల మొత్తాన్ని కేటాయించి, మరియు " వైఎస్ఆర్ ఫించన్ కానుక" పథకం పై ₹ 16,711.34 కోట్లు (53.58 శాతం) వెచ్చించి. దీని ఫలితంగా 46.42 శాతం బడ్జెట్ కేటాయింపులు మిగులు ఉంది.

2020-21లో, రాష్ట్ర ప్రభుత్వం ఏపీఎస్‌డీసీకి ఆర్థిక సంస్థల నుండి ₹ 25,000 కోట్ల ఋణం మొత్తాన్ని సమీకరించడానికి హామీ[52]లను ఇచ్చింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి సంస్థ ఋణాల నుండి మిగిలిన మూడు పథకాల అమ్మ ఒడి", "వైఎస్ఆర్ ఆసరా", "వైఎస్ఆర్ చేయూత" అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం ₹ 17,124.08 కోట్లు వెచ్చించింది. ఈ ఏపీఎస్‌డీసీ ఋణాలు రాష్ట్ర ఆదాయాన్ని ఆ సంస్థకు బదిలీ చేయడం ద్వారా తిరిగి చెల్లించడం జరుగుతుంది.

**సి. 2021-22 సంవత్సరంలో:**

(₹ కోట్లలో)

| పథకం పేరు | రాష్ట్ర సంచిత నిధిలో ప్రతిపాదించిన బడ్జెట్ | రాష్ట్రం సంచిత నిధి నుండి చేసిన ఖర్చు | ఏపీఎస్ డీసీ/ఏపీఎస్ బీసీఎల్ నుండి చేసిన ఖర్చు |
|---|---|---|---|
| అమ్మ ఒడి | 0 | 0 | 266.10 |
| వైఎస్ఆర్ ఆసరా | 0 | 0 | 6,732.89 |
| వైఎస్ఆర్ చేయూత | 0 | 0 | 4,102.49 |
| వైఎస్ఆర్ ఫించన్ కానుక | 16,624.56 | 14,681.45 | 2,228.44 |
| మొత్తం | **16,624.56** | **14,681.45** | **13,329.92** |

2021-22 సంవత్సరంలో, రాష్ట్ర ప్రభుత్వం 'వైఎస్ఆర్ ఫించను కానుక' పథకం కోసం ₹ 16,624.56 కోట్లను కేటాయించి రాష్ట్ర సంచిత నిధి నుండి ₹ 14,681.45 కోట్ల మొత్తాన్ని వెచ్చించింది.

51 నాలుగు పథకాలలో, రాష్ట్ర ప్రభుత్వం 2020-21 సంవత్సరం నుండి వైఎస్ఆర్ ఆసరా, వైఎస్ఆర్ చేయూత అనే రెండు పథకాలను ప్రారంభించింది. 2020 ఆగష్టు 21, 2020 జూన్ 12 తేదీలలో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధికి సంబంధించిన జీఓఎమ్ఎస్.నెం. 654 మరియు 636 ద్వారా ప్రారంభించింది

52 2020 నవంబరు 2 తేదీన జారీ చేసిన ఫైనాన్స్ (సీఅండీఎమ్) శాఖ జీఓఎమ్ఎస్ సంఖ్య.89,

పై మొత్తానికి అదనంగా, వైఎస్ఆర్ ఫించను కానుక పథకం అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏపీఎస్ బీసీఎల్[53] ద్వారా ₹2,288.44 కోట్లు మరియు ఏపీఎస్ డీసీ నుండి అమ్మఒడి, వైఎస్ఆర్ ఆసరా మరియు వైఎస్ఆర్ చేయూత కోసం ₹11,101.48 కోట్లు వెచ్చించింది.

**డి. 2022-23 సంవత్సరంలో:**

**(₹ కోట్లలో)**

| పథకం పేరు | రాష్ట్ర సంచిత నిధిలో ప్రతిపాదించిన బడ్జెట్ | రాష్ట్రం సంచిత నిధి నుండి చేసిన ఖర్చు | ఏపీఎస్ డీసీ/ఏపీఎస్ బీసీఎల్ నుండి చేసిన ఖర్చు |
|---|---:|---:|---:|
| అమ్మ ఒడి | 6,600.35 | 2,060.53 | 4,509.89 |
| వైఎస్ఆర్ ఆసరా | 6,400.00 | 0 | 3,596.79 |
| వైఎస్ఆర్ చేయూత | 4,100.00 | 4,535.03 | 21.38 |
| వైఎస్ఆర్ ఫించన్ కానుక | 13,117.31 | 3,811.69 | 10,467.93 |
| మొత్తం | **30,217.66** | **10,407.25** | **18,595.99** |

2022-23 సంవత్సరంలో, రాష్ట్ర ప్రభుత్వం పై పథకాల అమలు కోసం బడ్జెట్ అంచనాలలో ₹ 30,217.66 కోట్లను రాష్ట్ర సంచిత నిధి నుండి వైఎస్ఆర్ ఫించను కానుక, అమ్మ ఒడి మరియు వైఎస్ఆర్ చేయూత కోసం ₹ 10,407.25 కోట్లు (బడ్జెట్ కేటాయింపులో 34.44 శాతం) వెచ్చించింది.

2022 మే లో రాష్ట్ర ప్రభుత్వం ₹ 12,000 కోట్లకు నాన్-కన్వర్టబుల్ డిబెంచర్ల (పరివర్తనీయ కానీ ఋణపత్రములు) (ఎన్‌సీడీలు) జారీ చేయడానికి ఉత్తర్వులు[54] జారీ చేసింది. ఎన్‌సీడీల ద్వారా వచ్చే నిధులను రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలకు వినియోగించాలని ప్రతిపాదించింది.

2022 మే[55] లో రాష్ట్ర ప్రభుత్వం సంస్థ ద్వారా పొందే ఋణాల తిరిగి చెల్లింపు కోసం ఏపీఎస్‌బీసీఎల్ ఖాతాకు ముందస్తుగా జమచేసిన నగదు రాయితీలను, ఎక్సైజ్ సుంకంపై వచ్చే వడ్డీని తమతో ఉంచుకోవడానికి కూడా ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీఎస్‌బీసీఎల్ రిటైల్ వినియోగదారులకు, ఇతర లైసెన్సుదారులకు మద్యం విక్రయించే క్రమంలో ప్రత్యేక మార్జిన్ (అధ్యాయం 2లోని బాక్స్ 2.1లో వివరించబడిన విధంగా) నగదుగా వసూలు చేసిన మొత్తాలను ఏపీఎస్‌బీసీఎల్ సొంత ఆదాయంగా ఉంచుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ఏపీఎస్‌బీసీఎల్ ని పై ఉత్తర్వుల ద్వారా అనుమతించింది.

2022-23లో, ఏపీబీఎస్ఎల్ వైఎస్ఆర్ ఫించను కానుక, అమ్మ ఒడి కోసం ₹ 18,595.99 కోట్లు వెచ్చించింది; వైఎస్ఆర్ చేయూత, వైఎస్ఆర్ ఆసరా. రాష్ట్ర శాసన సభ ఆమోదంతో అనగా, వోటు చేసి గ్రాంట్లను/అప్రాప్రియేషన్లను వినిమయ చట్టం ద్వారా ఆమోదించిన తర్వాత, ఈ పథకాలకు అయ్యే ఖర్చును రాష్ట్ర సంచిత నిధి నుండి చేయవలసి ఉంది.

---

53 దేశంలో తయారు చేసిన విదేశీ మద్యం మరియు విదేశీ మద్యం అమ్మకాలతో వ్యవహరించే రాష్ట్ర పీఎస్‌యూలు; రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్(ఇండియన్ మేడ్ ఫారిన్ లిక్కర్, ఫారిన్ లిక్కర్‌లో వాణిజ్య నియంత్రణ) చట్టం, 1993 చట్టం నెం. 31 ఆఫ్ 2021 తేదీ 29 డిసెంబర్ 2021 మరియు వెనుకబడిన తరగతులు, షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగల లబ్ధిదారుల కోసం ఏపీఎస్ బీసీఎల్‌కి "అమ్మ ఒడి", "వైఎస్ఆర్ ఆసరా",వైఎస్ఆర్ చేయూత" వంటి పథకాల అమలును అప్పగించారు

54 2022 మే 27 తేదీ నాటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రెవెన్యూ (ఎక్సైజ్) శాఖ జీ.ఓ.ఎమ్ఎస్.సంఖ్య.415, జారీ చేసేవారు (ఏపీఎస్ బీసీఎల్) మరియు డిబెంచర్ ట్రస్టీ అనగా మెస్సర్స్. బీకాన్ ట్రస్టీషిప్ లిమిటెడ్ మధ్య త్రైపాక్షిక ఒప్పందాన్ని అమలు చేయడం కోసం

55 2022 మే 27న జారీ చేసిన రెవెన్యూ (ఎక్సైజ్) శాఖ జీఓఎమ్ఎస్.సంఖ్య.414.

భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 202 ప్రకారం, బడ్జెట్ పత్రాలు లేదా వార్షిక ఆర్థిక నివేదిక రాష్ట్ర సంచిత నిధి నుండి చెల్లించడానికి ప్రతిపాదించబడిన మొత్తాల్ని సూచిస్తాయి. రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేషన్ల ద్వారా పథకాలను అమలు చేస్తున్నట్లయితే (రాష్ట్ర సంచిత నిధి కాకుండా), పథకాల కోసం ప్రతిపాదిత వ్యయాన్ని బడ్జెట్ అంచనాలలో చేర్చకూడదు.

అమ్మ ఒడి, వైఎస్ఆర్ ఆసరా, వైఎస్ఆర్ చేయూత మరియు వైఎస్ఆర్ ఫించను కానుక (పాక్షికంగా) వ్యయ అంచనాలను బడ్జెట్ అంచనాలలో చేర్చి, రాష్ట్ర సంచిత నిధి నుండి కాకుండా ఇతర వనరుల నుండి మొత్తాలను ఖర్చు చేయడం వలన రాష్ట్ర బడ్జెట్ అంచనాలను ఎక్కువగా చూపడమైనది.

అంతేకాకుండా, అటువంటి వాటివల్ల:

ఏ. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక పద్దుల్లో ప్రతిఫలించని కార్పోరేషన్ల నిధుల నుండి ఖర్చు చేస్తున్నందున, రాష్ట్ర పథకాల ఖర్చులు (రెవెన్యూ వ్యయం) వ్యయాన్ని తీర్చడానికి తీసుకున్న ఋణాలు ఆ మేరకు తక్కువగా నివేదించబడ్డాయి.

బీ. రాష్ట్ర ప్రభుత్వ వ్యయంలో పారదర్శకత లేకపోవడం;

సీ. బడ్జెట్ అంచనాలలో నిధుల కేటాయింపులో లోపాలు;

డీ. ఎందుకంటే మద్యం అమ్మకాల నుండి వచ్చే ఆదాయాలు పీఎస్యూల ఋణాలను తిరిగి చెల్లించడానికి ఉపయోగిస్తున్నందున రాష్ట్ర ప్రభుత్వం భవిష్యత్తులో మద్యం అమ్మకాలపై అధికంగా ఆధారపడటానికి ఇది దారి తీస్తుంది. అంతేకాకుండా, మద్యం విక్రయాల ద్వారా వచ్చే ఆదాయం రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక విధానాలకు లోబడి ఉన్నందున, ఈ ఆదాయాన్ని ఖచ్చితంగా అంచనా వేయలేము.

### 3.5.2 గ్రాంట్స్/అప్రొప్రియేషన్లలో అధిక, నిరంతర మిగుళ్ళు

2022-23 సంవత్సరంలో, 97 గ్రాంట్‌లు/అప్రొప్రియేషన్లలో, 46 బడ్జెట్ కేటాయింపులో 50 శాతం కంటే తక్కువ లేదా తత్సమానమైన వినియోగం ఉంది. ఫలితంగా ఆ గ్రాంట్లలో మిగులు ఉంది. బడ్జెట్ వినియోగం మేరకు వర్గీకరించిన గ్రాంట్లు/కేటాయింపుల సంఖ్య క్రింది విధంగా ఉంది.

**పటం 3.6: బడ్జెట్ కేటాయింపుల వినియోగం**




*మూలం: 2022-23 యొక్క వినిమయ పద్దులు.*

97 గ్రాంట్లు/కేటాయింపులలో, 74 గ్రాంట్లు/అప్రొప్రియేషన్లలో, బడ్జెట్ కేటాయింపులు 10 శాతం కంటే ఎక్కువ మిగుళ్ళు ఉన్నట్లు **పటం 3.6** నుండి కూడా నిర్ధారణమౌతుంది. ఇంకా, 12 గ్రాంట్లు/అప్రొప్రియేషన్లలో కేటాయించిన బడ్జెట్‌లో ఖర్చు శూన్యం.

97 గ్రాంట్లు/అప్రొప్రియేషన్లలో, 46 గ్రాంట్లు/అప్రోప్రియేషన్‌లలో 2022-23లో 50 శాతం కంటే తక్కువ లేదా సమానమైన బడ్జెట్ వినియోగం ఉంది. 46 గ్రాంట్లు/అప్రొప్రియేషన్లలో 12 గ్రాంట్లు/అప్రొప్రియేషన్లలో 50 శాతం కంటే తక్కువ వినియోగం ఉంది. ఇది గత ఐదేళ్లలో (2018-19 నుండి 2022-23 వరకు) బడ్జెట్ వినియోగంలో వ్యవస్థాగత లోపాలను సూచిస్తోంది. అలాగే బడ్జెట్ అంచనాల తయారీని నిశితంగా సమీక్షించి, రాష్ట్ర ప్రభుత్వం త్వరితగతిన దిద్దుబాటు చర్యలను ప్రారంభించాల్సిన అవసరం ఉన్నది. 2018-19 నుండి 2022-23 వరకు ఐదు సంవత్సరాల కాలానికి 46 గ్రాంట్లు/అప్రొప్రియేషన్లలో బడ్జెట్ కేటాయింపుల వినియోగం **పట్టిక 3.7**లో చూపడమైనది.

**పట్టిక 3.7: బడ్జెట్ కేటాయింపులో 50 శాతం లేదా అంతకన్నా తక్కువగా ఉపయోగించిన గ్రాంట్లు/అప్రోప్రియేషన్లు**

**(₹ కోట్లలో)**

| | గ్రాంట్ల వివరాలు | | | బడ్జెట్ కేటాయింపు వినియోగం (శాతంలో) | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| క్రమ సంఖ్య | గ్రాంట్ సంఖ్య | గ్రాంటు పేరు | విభాగము | 2018-19 | 2019-20 | 2020-21 | 2021-22 | 2022-23 | సంవత్సరాల సంఖ్య | బడ్జెట్ 2022-23 | 2022-23లో అయిన ఖర్చు |
| 1 | VII | వాణిజ్య పన్నుల పాలన | సీవీ | 5.18 | 1.08 | 7.80 | 0.00 | 0.00 | 5 | 1.00 | 0.00 |
| 2 | VIII | రవాణా పాలన | సీవీ | 2.58 | 13.50 | 32.00 | 4.95 | 0.00 | 5 | 127.70 | 0.00 |
| 3 | XI | రోడ్లు మరియు భవనములు | ఆర్‌సీ | 0.00 | 17.34 | 10.96 | 18.80 | 22.92 | 5 | 5.06 | 1.16 |
| 4 | XI | రోడ్లు మరియు భవనములు | సీవీ | 24.89 | 33.78 | 37.86 | 31.63 | 14.37 | 5 | 3196.33 | 459.24 |
| 5 | XIV | నైపుణ్యాభివృద్ధి శిక్షణ | సీవీ | 13.54 | 28.17 | 22.44 | 44.23 | 33.80 | 5 | 167.01 | 56.45 |
| 6 | XVI | వైద్యం మరియు ఆరోగ్యం | సీవీ | 30.10 | 7.65 | 21.17 | 42.72 | 17.91 | 5 | 4121.56 | 738.12 |
| 7 | XIX | సమాచారము మరియు పౌర సంబంధాలు | సీవీ | 0.00 | 0.00 | 32.00 | 27.00 | 14.00 | 5 | 1.00 | 0.14 |
| 8 | XXV | స్త్రీ, శిశు మరియు వికలాంగుల సంక్షేమం | సీవీ | 22.52 | 10.76 | 7.12 | 4.05 | 6.05 | 5 | 277.35 | 16.77 |
| 9 | XXVII | వ్యవసాయం | సీవీ | 46.87 | 22.02 | 11.59 | 47.73 | 12.58 | 5 | 350.48 | 44.10 |
| 10 | XXVIII | పశు సంవర్ధన మరియు మత్స్య పరిశ్రమ | సీవీ | 43.46 | 14.94 | 21.44 | 14.26 | 45.96 | 5 | 243.32 | 111.83 |
| 11 | XXXIV | చిన్న తరహా నీటి పారుదల | సీసీ | 0.00 | 22.45 | 0.00 | 6.25 | 0.00 | 5 | 0.16 | 0.00 |
| 12 | XXXVIII | పౌరసరఫరాల పాలన | సీవీ | 0.00 | 50.00 | 0.00 | 13.91 | 2.35 | 5 | 1.70 | 0.04 |
| 13 | IV | సాధారణ పరిపాలన మరియు ఎన్నికలు | సీవీ | 39.60 | 26.98 | 52.04 | 13.45 | 22.84 | 4 | 20.58 | 4.70 |
| 14 | X | ఆంతరంగిక పాలన | సీవీ | 21.61 | 59.62 | 27.29 | 47.07 | 32.97 | 4 | 372.25 | 122.73 |
| 15 | XI | రోడ్లు మరియు | సీసీ | 50.68 | 44.36 | 0.00 | 40.80 | 0.00 | 4 | 2.50 | 0.00 |

| | గ్రాంట్ల వివరాలు | | | బడ్జెట్ కేటాయింపు వినియోగం (శాతంలో) | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| క్రమ సంఖ్య | గ్రాంట్ సంఖ్య | గ్రాంటు పేరు | విభాగము | 2018-19 | 2019-20 | 2020-21 | 2021-22 | 2022-23 | సంవత్సరాల సంఖ్య | బడ్జెట్ 2022-23 | 2022-23లో అయిన ఖర్చు |
| | | భవనములు | | | | | | | | | |
| 16 | XIII | ఉన్నత విద్య | సీవీ | 27.01 | 60.27 | 16.40 | 47.23 | 14.41 | 4 | 510.05 | 73.52 |
| 17 | XV | క్రీడలు మరియు యువజన సర్వీసులు | సీవీ | 18.88 | 47.62 | 93.33 | 27.68 | 25.19 | 4 | 44.42 | 11.19 |
| 18 | XVI | వైద్యం మరియు ఆరోగ్యం | ఆర్‌సీ | 0.00 | 47.37 | - | 9.09 | 0.00 | 4 | 0.10 | 0.00 |
| 19 | XVII | మునిసిపల్ పాలన మరియు పట్టణ అభివృద్ధి | సీవీ | 62.36 | 31.93 | 21.88 | 35.38 | 21.79 | 4 | 1761.14 | 383.69 |
| 20 | XX | కార్మిక కర్మాగారాలు, బాయిలర్లు మరియు భీమా వైద్య సేవలు | ఆర్‌వీ | 81.69 | 45.61 | 37.12 | 43.20 | 36.06 | 4 | 773.15 | 278.80 |
| 21 | XXI | సాంఘిక సంక్షేమం | సీవీ | 21.15 | 31.89 | 57.76 | 22.22 | 34.28 | 4 | 295.00 | 101.12 |
| 22 | XXII | జనజాతి సంక్షేమం | సీవీ | 40.88 | 47.87 | 68.78 | 40.40 | 42.67 | 4 | 93.14 | 39.74 |
| 23 | XXIX | అడవులు, విజ్ఞానము, సాంకేతిక నైపుణ్యము మరియు పరిసరములు | సీవీ | 42.85 | 70.54 | 25.95 | 34.74 | 39.78 | 4 | 50.81 | 20.21 |
| 24 | XXX | సహకారం | సీవీ | 2.85 | 0.00 | 14.59 | 96.48 | 0.00 | 4 | 61.50 | 0.00 |
| 25 | XXXII | గ్రామీణాభివృద్ధి | సీవీ | 25.00 | - | 0.00 | 0.00 | 0.38 | 4 | 50.00 | 0.19 |
| 26 | XXXIII | భారీ మరియు మధ్య తరహా నీటి పారుదల | సీవీ | 51.73 | 32.69 | 35.61 | 48.78 | 28.66 | 4 | 12663.40 | 3629.56 |
| 27 | XXXVI | పరిశ్రమలు & వాణిజ్యము, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడులు | ఆర్‌వీ | 21.51 | 32.92 | 67.05 | 43.67 | 29.95 | 4 | 2021.67 | 605.43 |
| 28 | XXXVI | పరిశ్రమలు & వాణిజ్యము, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడులు | సీవీ | 40.52 | 32.98 | 556.68 | 12.22 | 10.13 | 4 | 2203.31 | 223.14 |
| 29 | XXXVII | పర్యటన, కళలు మరియు సంస్కృతి | సీవీ | 23.52 | 41.91 | 16.63 | 50.26 | 20.52 | 4 | 289.34 | 59.38 |
| 30 | V | రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు సహాయము | సీవీ | 38.15 | 67.07 | 91.48 | 21.67 | 27.42 | 3 | 873.73 | 239.54 |
| 31 | IX | ఆర్థిక పాలన, ప్రణాళిక, సర్వేలు మరియు గణాంక వివరములు | సీవీ | 56.40 | 4.65 | 9.65 | 91.29 | 30.59 | 3 | 1380.00 | 422.13 |
| 32 | IX | ఆర్థిక పాలన, ప్రణాళిక, సర్వేలు మరియు గణాంక వివరములు | ఎల్ వీ | 161.70 | 7.90 | 494.66 | 24.27 | 20.54 | 3 | 75.55 | 15.52 |

| | గ్రాంట్ల వివరాలు | | | బడ్జెట్ కేటాయింపు వినియోగం (శాతంలో) | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| క్రమ సంఖ్య | గ్రాంట్ సంఖ్య | గ్రాంటు పేరు | విభాగము | 2018-19 | 2019-20 | 2020-21 | 2021-22 | 2022-23 | సంవత్సరాల సంఖ్య | బడ్జెట్ 2022-23 | 2022-23లో అయిన ఖర్చు |
| 33 | XII | పాఠశాల విద్య | సీవీ | 28.18 | 8.96 | 90.30 | 76.04 | 11.91 | 3 | 4020.17 | 478.92 |
| 34 | XX | కార్మిక కర్మాగారాలు, బాయిలర్లు మరియు భీమా వైద్య సేవలు | సీవీ | 0.03 | 8.74 | - | - | 0.00 | 3 | 20.00 | 0.00 |
| 35 | XXIII | వెనుకబడిన తరగతుల సంక్షేమం | సీవీ | 19.03 | 51.16 | 50.08 | 17.18 | 31.50 | 3 | 145.00 | 45.67 |
| 36 | XXX | సహకారము | ఎల్‌వీ | 0.00 | 57.88 | 100.00 | 35.16 | 0.00 | 3 | 59.70 | -18.09 |
| 37 | XXXIII | భారీ మరియు మధ్య తరహా నీటి పారుదల | సీసీ | 25.94 | 67.13 | 23.82 | 83.00 | 32.18 | 3 | 118.22 | 38.04 |
| 38 | XXXV | ఇంధనము | ఎల్‌వీ | 31.63 | 98.45 | 10.53 | 73.04 | 0.00 | 3 | 700.00 | 0.00 |
| 39 | XXXIX | ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్లు | సీవీ | 61.58 | 0.00 | 65.48 | 23.06 | 21.49 | 3 | 70.14 | 15.07 |
| 40 | XIII | ఉన్నత విద్య | ఎల్‌వీ | - | - | - | 0.00 | 0.00 | 2 | 2.00 | 0.00 |
| 41 | XXI | సాంఘిక సంక్షేమం | ఆర్‌వీ | 50.24 | 104.14 | 45.09 | 77.25 | 44.10 | 2 | 9053.50 | 3992.86 |
| 42 | XXIII | వెనుకబడిన తరగతుల సంక్షేమం | ఆర్‌వీ | 44.67 | 111.09 | 51.97 | 84.14 | 48.17 | 2 | 31373.99 | 15113.08 |
| 43 | XXVIII | పశు సంవర్ధన మరియు మత్స్య పరిశ్రమ | ఎల్‌వీ | 100.00 | - | 62.00 | 30.21 | 1.63 | 2 | 13.52 | 0.22 |
| 44 | XXXV | ఇంధనము | సీవీ | 63.66 | - | 0.00 | 92.73 | 0.00 | 2 | 100.00 | 0.00 |
| 45 | I | రాజ్య శాసన మండలి | సీవీ | - | - | - | - | 0.00 | 1 | 1.00 | 0.00 |
| 46 | XXXI | పంచాయతీ రాజ్ | సీవీ | 54.96 | 71.14 | 72.82 | 57.72 | 40.17 | 1 | 3226.95 | 1296.24 |

***మూలం**: సంబంధిత సంవత్సరాల వినిమయ పద్దులు;* (సీవీ: క్యాపిటల్-ఓటు చేసినది, ఆర్‌వీ: రెవెన్యూ-ఓటు చేసినది, ఎల్‌వీ: లోను-ఓటు చేసినది, ఆర్‌సీ: రెవెన్యూ-చార్జి చేసినది; సీసీ: క్యాపిటల్ చార్జి చేసినది)

రాష్ట్ర అభివృద్ధిలో, శాశ్వత ఆస్తులు మరియు ఉపాధి అవకాశాలను సృష్టించడం ద్వారా మూలధన వ్యయం కీలక పాత్ర పోషిస్తుంది. 2022-23 ఏడాదిలో నాలుగు మూలధన గ్రాంట్లు అనగా భారీ, మధ్య తరహా నీటి పారుదల (XXXIII), వ్యవసాయం (XXVII), గ్రామీణాభివృద్ధి (XXXII), రోడ్లు మరియు భవనాలు (XI) గ్రాంట్లలో తక్కువ బడ్జెట్ వినియోగించడం జరిగింది. ఈ గ్రాంట్ల క్రింద మిగుళ్ళు, సరెండర్ల శాతం 52 నుండి 100 శాతం వరకు ఉంది.

అదేవిధంగా, 2022-23 సంవత్సరంలో, రెవెన్యూ విభాగంలో ప్రాథమికంగా కార్మిక & ఉపాధి (XX) (64 శాతం), పరిశ్రమలు మరియు వాణిజ్యం (70 శాతం), వెనుకబడిన తరగతుల సంక్షేమం (XXIII) (52 శాతం) క్రింద మిగుళ్ళు గమనించడమైంది.

పైన పేర్కొన్న రంగాలలో, రెవెన్యూ/మూలధన గ్రాంట్‌లను తక్కువగా ఉపయోగించడం వలన ఉపాధి కల్పన అవకాశాలు, మానవాభివృద్ధి, వెనుకబడిన తరగతుల అభ్యున్నతి, పురోగతి మందగించే అవకాశం ఉంది.

## 3.6 బడ్జెటులోని వ్యత్యాసానికి అసంపూర్తి వివరణ/వివరణ ఇవ్వకపోవడం/పాక్షిక వివరణ ఇవ్వడం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ పీఏసీ, 2013 జనవరిలో ఆమోదించిన ఈ కింది ప్రమాణాలనే వినిమయ పద్దుల మీద వ్యాఖ్యల కోసం పరిగణించడమైంది.

ప్రజా పద్దుల సంఘం (పీఏసీ) నిర్దేశించిన పరిమితులు దాటి ఉప-పద్దు స్థాయిలో ఉన్న అధిక వ్యయం లేదా మిగుళ్ల మీద వ్యాఖ్యలను వినిమయ పద్దుల్లో చేర్చడం జరుగుతుంది.

| | |
|---|---|
| **మిగుళ్లు** | (ఏ) ఒకగ్రాంటు/అప్రోప్రియేషను క్రింద మొత్తంగా ఉన్న మిగులు మొత్తం కేటాయింపులో 5 శాతం కన్నా తక్కువగా ఉంటే ఏమీ వ్యాఖ్యానించాల్సిన అవసరం లేదు. అయితే, గ్రాంటు/అప్రోప్రియేషనుకు మొత్తం కేటాయింపు ₹ 500 కోట్ల అంత కన్నా ఎక్కువగా ఉన్న సందర్భాలలో, ఆ గ్రాంటు క్రింది ఉప పద్దులలో వేటిలో అయితే కేటాయింపులో 10 శాతం లేదా ₹ 100 లక్షలు ఈ రెండింటిలో అధికమైన దానిని మించి మిగులు/ అధిక వ్యయం ఉందో వాటిపై వ్యాఖ్యలను పొందుపరచాల్సి ఉంటుంది.<br>(బి) ఒకగ్రాంటు/అప్రోప్రియేషను క్రింద మొత్తంగా ఉన్న మిగులు, మొత్తం కేటాయింపులో అయిదు శాతం కన్నా ఎక్కువగా ఉన్నట్లైతే, ఆ గ్రాంటు క్రింది ఉపపద్దులలో వేటిలో అయితే కేటాయింపులో 10 శాతం లేదా ₹ 50 లక్షలు ఈ రెండింటిలో అధికమైన దానిని మించి మిగులు/అధిక వ్యయం ఉందో వాటిపై వ్యాఖ్యలను పొందుపరచాల్సి ఉంటుంది. |
| **అదనపు వ్యయం** | (ఏ) ఏదైనా ఒక గ్రాంటు/అప్రోప్రియేషను క్రింద ఒక్క రూపాయి అదనపు వ్యయం అయినా దానికి శాసనసభ క్రమబద్ధీకరణ అవసరం ఉంటుంది<br>(బి) విడిగా ఒక ఉపపద్దు క్రింద అధిక వ్యయం ₹ 25 లక్షలు, అంత కన్నా ఎక్కువ ఉన్నప్పుడు మాత్రమే ఆ ఉపపద్దు అధిక వ్యయం మీద వ్యాఖ్యలను పొందుపర్చడం జరుగుతుంది.<br>(సి) విడిగా ఒక ఉప పద్దు క్రింద మిగులు (అదనపు వ్యయం గ్రాంటు క్రింద), కేటాయింపులో 10 శాతం లేదా ₹ 50 లక్షలు ఈ రెండింటిలో అధికమైన దానిని మించి మిగులు ఉందో ఆ ఉపపద్దులో మిగులు మీద వ్యాఖ్యలను పొందుపరచాల్సి ఉంటుంది. |

ప్రధాన మహాగణకులు (ఏ & ఈ) ముసాయిదా వినిమయ పద్దులను శాఖలకు అందజేసి, ఉప పద్దు స్థాయిలో ఏర్పడిన అదనపు వ్యయం/మిగుళ్లకు కారణాలను/వివరణలను కోరడం జరిగింది. 2022-23 సంవత్సరానికి సంబంధించిన వినిమయ పద్దులను తనిఖీ చేసి అంతర్లీనంగా ఉన్న లెక్కల సమాచారాన్ని విశ్లేషించగా, బడ్జెట్ కేటాయింపులకు, ఖర్చుకు మధ్య ఉన్న తేడా విషయంలో నియంత్రణాధికారులు 94.50 శాతం కేసుల్లో వివరణలు అందజేయలేదని వెల్లడైంది. మొత్తం 97 గ్రాంట్లు/అప్రోప్రియేషన్లకుగాను, 69 గ్రాంట్లు/అప్రోప్రియేషన్లకు సంబంధించి ప్రభుత్వ శాఖలకు చెందిన నియంత్రణాధికారులు వివరణలను సమర్పించలేదు. పద్దులలో ఉన్న మొత్తం ఉప పద్దుల సంఖ్య, కేటాయింపులతో పోలిస్తే ఖర్చులో తేడాలకు వివరణలు అవసరమైన ఉప పద్దుల సంఖ్య, తేడాలకు వివరణలు అందిన ఉప పద్దుల సంఖ్యలను ***పటం 3.7*** లో చూపడమైనది.




*మూలం: 2022-23 సంవత్సరానికి సంబంధించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వినిమయ పద్దులు.*

బడ్జెట్ కేటాయింపులు, వాటి వినియోగానికి మధ్య అంతరాలకు వివరణ లేకపోవడం, రాష్ట్ర బడ్జెట్‌పై శాసనసభకున్న నియంత్రణను నీరుగారుస్తోంది.

## 3.7 బడ్జెటు, అకౌంటింగు ప్రక్రియ సమగ్రతపై వాఖ్యలు

### 3.7.1 చట్టపరమైన అధికారం లేకుండానే చేసిన ఖర్చులు.

రాజ్యాంగంలోని అధికరణం 205(1) (ఏ) ప్రకారం, 'నూతన పథకం' అంటే నూతన కార్యకలాపం లేదా కొత్త తరహా పెట్టుబడితో పాటు కలుపుకొని, ఇంతకు ముందెప్పుడు రాష్ట్ర శాసన సభ దృష్టికి తీసుకురానటువంటి, నూతన విధాన నిర్ణయం వల్ల వచ్చే ఖర్చు. 'న్యూ ఇన్‌స్ట్రుమెంట్ ఆఫ్ సర్వీస్' అంటే ఇప్పటికే ఉన్న కార్యకలాపాన్ని విస్తరించడం వలన పెద్ద మొత్తంలో అయ్యే వ్యయం. ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ మాన్యువల్ 2011 లోని పేరా 17.3.1, 17.6.1 (సి) ప్రకారం, సాధారణంగా పునర్వినియమం (రీ - అప్రోప్రియేషన్) ద్వారా నిధుల కేటాయింపు లేకుండా, ఎలాంటి పథకం/సేవపై ఖర్చు చేయకూడదు.

రాజ్యాంగంలోని అధికరణం 204 లోని నిబంధనలకు అనుగుణంగా ఆమోదించబడిన వినిమయ చట్టాన్ని అనుసరించి తప్ప ఇతరత్రా రాష్ట్ర సంచిత నిధి నుంచి నిధులను ఉపసంహరించుకొనరాదు. పునర్వినియమం (రీ - అప్రోప్రియేషన్), అనుబంధ గ్రాంట్ లేదా అప్రోప్రియేషన్ లేదా రాష్ట్ర ఆకస్మిక నిధి నుండి అడ్వాన్స్ ద్వారా అదనపు నిధులను పొంది నిధులను కేటాయింపు చేసిన తర్వాత మినహా కొత్త పథకం/సేవపై ఖర్చులు చేయరాదు.

2022-23 సంవత్సరంలో బడ్జెట్ కేటాయింపులు, శాసన సభ ఆమోదం లేకుండానే 26 సందర్భాలలో (ఒక్కో సందర్భంలో ₹ ఒక కోటి, అంతకు మించి) ₹ 3,278.98 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. గ్రాంట్ల వారీగా, బడ్జెట్ కేటాయింపులు (అసలు లేదా అనుబంధ కేటాయింపు) లేకుండానే ₹ ఒక కోటి, అంతకు మించి ఖర్చు జరిగిన కేసుల వివరాలు **పట్టిక 3.8** లో ఇవ్వడమైంది.

**పట్టిక 3.8: బడ్జెట్ కేటాయింపు లేకుండా (₹ ఒక కోటి అంతకు మించి) ఖర్చు చేసిన సందర్భాలు**

(₹ కోట్లలో)

| క్రమ సంఖ్య | గ్రాంటు సంఖ్య మరియు గ్రాంటు పేరు | కేసుల సంఖ్య | వ్యయం |
|---|---|---|---|
| 1 | V - రెవెన్యూ రిజిస్ట్రేషన్ మరియు సహాయము | 8 | 545.46 |
| 2 | IX - ఆర్థిక పరిపాలన, ప్రణాళిక, సర్వేలు మరియు గణాంక వివరాలు | 11 | 2,573.79 |
| 3 | XVII- మునిసిపల్ పాలన మరియు పట్టణ అభివృద్ధి | 1 | 5.00 |

| క్రమ సంఖ్య | గ్రాంటు సంఖ్య మరియు గ్రాంటు పేరు | కేసుల సంఖ్య | వ్యయం |
|---|---|---|---|
| 4 | XXIII- వెనుకబడిన తరగతుల సంక్షేమం | 1 | 65.56 |
| 5 | XXVI- మత ధర్మాదాయ సంస్థల పరిపాలన | 1 | 1.64 |
| 6 | XXVII-వ్యవసాయం | 3 | 76.89 |
| 7 | XXXV – ఇంధనము | 1 | 10.64 |
| **మొత్తం** | | **26** | **3,278.98** |

***మూలం:*** *2022-23 సంవత్సరపు వినిమయ పద్దులు, 2022-23 సంవత్సరానికి పీఏజీ (ఏ & ఈ) ఏపీ కార్యాలయం సంకలనం చేసిన గ్రాంట్ తనిఖీ రిజిష్టర్లు.*

### 3.7.2 రెవెన్యూ వ్యయాన్ని మూలధన వ్యయంగా తప్పుగా వర్గీకరించడం

రాబడులు, వ్యయాలను తప్పుగా వర్గీకరించడం అనేది ఆర్థిక నివేదికల సమగ్రత మీద ఎంతో ప్రభావాన్ని చూపుతుంది. రాష్ట్ర ఆర్థిక నియమావళిలో కేటాయింపులకు సంబంధించి ప్రాథమిక యూనిట్లను వర్గీకరించడమైంది. మూలధన ఆస్తుల సేకరణకు, ఇతర మూలధన వ్యయానికి నిర్దేశితమైన వివరణాత్మక పద్దులు అందులో ఉన్నాయి. వ్యయ ఉద్దేశ్యం మూలధన స్వభావం కలిగి ఉన్నట్లైతే దానిని సంబంధిత మూలధన పెద్ద పద్దుకు చెందిన వివరణాత్మక పద్దు క్రిందే వర్గీకరించాలి. అయితే, రెవెన్యూ స్వభావం గల ఖర్చు ₹ 713.14 కోట్ల (చిన్న తరహా పనులు - 710.49 కోట్లు మరియు గ్రాంట్స్-ఇన్-ఎయిడ్ - ₹ 2.70 కోట్లు) కు సంబంధించిన కేసులలో వాటిని మూలధన వివరణాత్మక పద్దుల క్రింద తప్పుగా వర్గీకరించడం జరిగింది.

రెవెన్యూ స్వభావం గల వ్యయాన్ని మూలధన వ్యయంగా వర్గీకరించడం వలన రెవెన్యూ వ్యయం/రెవెన్యూ లోటు తక్కువ చేసి చూపడం జరిగింది.

గ్రాంటు వారీగా ఖర్చుల వివరాలు, రెవెన్యూ వ్యయాన్ని మూలధన వ్యయంగా (ప్రతీ సందర్భంలో ₹ ఒక కోటి అంతకంటే ఎక్కువ) తప్పుగా వర్గీకరించిన కేసుల వివరాలను గ్రాంట్ల వారీగా **పట్టిక 3.9** లో వివరించడమైంది.

**పట్టిక 3.9: 2022-23 సంవత్సరంలో రెవెన్యూ వ్యయాన్ని మూలధన వ్యయం (ప్రతీ సందర్భంలో ₹ ఒక కోటి అంతకన్నా ఎక్కువ) గా పరిగణించి వర్గీకరించిన కేసుల వివరాలు గ్రాంట్ల వారీగా**

**(₹ కోట్లలో)**

| క్రమ సంఖ్య | గ్రాంటు సంఖ్య, గ్రాంటు పేరు | వ్యయం |
|---|---|---|
| 1 | **XVII- మునిసిపల్ పాలన మరియు పట్టణ అభివృద్ధి** | |
| | a. 4217-60-051-03-10-310 | 2.16 |
| 2 | **XXXIII - భారీ మరియు మధ్య తరహా నీటి పారుదల** | |
| | a. 4700-01-135-11-26-270 | 1.98 |
| | b. 4700-01-137-11-26-270 | 674.80 |
| | c. 4700-01-147-11-28-270 | 5.05 |
| | d. 4700-01-158-11-26-270 | 18.27 |
| | e. 4700-01-161-11-26-270 | 1.71 |
| | f. 4701-03-173-11-26-270 | 3.98 |

***మూలం:*** *పీఏజీ (ఏ &ఈ) ఆంధ్రప్రదేశ్ కార్యాలయం సంకలనం చేసిన 2022-23 సంవత్సరపు వినిమయ పద్దులు మరియు గ్రాంట్ ఆడిట్ రిజిస్టర్లు*

**పట్టిక 3.9**లో చూపినట్లుగా రెవెన్యూ వ్యయాన్ని, మూలధన వ్యయంగా తప్పుగా వర్గీకరించిన కేసులు మొత్తం కలిపి ₹705.79 కోట్లు, గ్రాంటు XXXIII - భారీ, మధ్య తరహా నీటి పారుదల నందు చోటు చేసుకున్నాయి. 2022-23 సంవత్సరంలో, రెవెన్యూ వ్యయాన్ని, మూలధన వ్యయంగా గత ఏడాది (₹ 685.81 కోట్లు)తో పోల్చినప్పుడు ₹ 22.14 కోట్లు మేర అధికంగా తప్పుగా వర్గీకరించడం జరిగింది.

*ఈ ఖర్చు కొనసాగుతున్న ప్రాజెక్ట్‌కు సంబంధించినది కావున మూలధనం వ్యయంగా వర్గీకరించబడింది, ప్రభుత్వం ఏ రకమైన తప్పు వర్గీకరణలు లేవని రాష్ట్ర ప్రభుత్వం సమాధానంలో పేర్కొంది.*

## 3.8 అనుబంధ బడ్జెటు, అవకాశ వ్యయం

రాజ్యాంగంలోని అధికరణం 205 ప్రకారం, వినిమయ చట్టం ద్వారా కల్పించబడిన సంవత్సరానికి సంబంధించిన అనుబంధ లేదా అదనపు గ్రాంట్ లేదా అప్రోప్రియేషన్‌ను ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో (i) ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనే ఖర్చు పెట్టాల్సిన నూతన పథకాలపై వ్యయం; (ii) చాలని కేటాయింపులు; (iii) నూతన వ్యయం కానీ సాంకేతికంగా "నూతన పథకాలపై వ్యయం" కానివి మరియు (iv) కేటాయింపుల తొలగించిన వాటికి చేయవచ్చు కానీ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం గడువు ముగిసిన తర్వాత చేయరాదు.

అటువంటి అదనపు వ్యయం తప్పనిసరి అని గుర్తించినప్పుడు, పునః కేటాయింపుల ద్వారా అదనపు మొత్తాన్ని పొందడానికి గ్రాంట్‌లోని పొదుపులను మిగుళ్ళను చేసే అవకాశం లేనప్పుడు, సంబంధిత శాఖలోని కార్యదర్శి అనుబంధ లేదా అదనపు గ్రాంట్ లేదా అప్రోప్రియేషన్ కోసం ఆర్థిక శాఖకు ప్రతిపాదిస్తారు. ముందుగా ఊహించని అనుబంధ లేదా అదనపు గ్రాంట్ లేదా అప్రోప్రియేషన్ ద్వారా కేటాయింపు కోసం ఎదురుచూడలేని కేసులలో, రాజ్యాంగం, సంబంధిత నిబంధనల ప్రకారం ఆగంతుక నిధి నుండి అడ్వాన్స్‌లు మంజూరు చేయవచ్చు. అలా మంజూరు చేసిన అడ్వాన్స్‌లను అనుబంధ గ్రాంట్ లేదా కేటాయింపు ద్వారా క్రమబద్ధీకరించి ఆకస్మిక నిధికి తిరిగి చెల్లించాలి. గ్రాంట్ల వినియోగానికి సంబంధించిన వ్యాఖ్యలు తరువాతి పేరాలలో చర్చించడమైనది.

### 3.8.1 అవాస్తవిక బడ్జెట్ అంచనాల కారణంగా పెద్ద మొత్తంలో అనుబంధ గ్రాంట్

వేస్, మీన్స్, అడ్వాన్సులు (డబ్ల్యూఎమ్ఏ) అనేది రాబడి ఖర్చుల మధ్య తాత్కాలిక అసమతుల్యతను తీర్చే సదుపాయంగా రాబడి అంతరాన్ని తీర్చడానికి రాష్ట్రానికి సహాయపడుతుందని భావన. 2022-23 సంవత్సరంలో, రాష్ట్ర ప్రభుత్వం 166 రోజుల పాటు వేస్, మీన్స్ మరియు అడ్వాన్సులను, 152 రోజుల పాటు ఓవర్ డ్రాఫ్ట్‌ను నిరంతరంగా వినియోగించడం జరరిగింది. ఇది నగదు నిర్వహణలో పేలవమైన సామర్థ్యాన్ని అలాగే రాబడుల, వ్యయాల అవాస్తవ అంచనాను సూచిస్తుంది.

ఇంకా, రాష్ట్ర ప్రభుత్వం ₹ 2,67,189.99 కోట్ల అసలు కేటాయింపులకు అదనంగా ₹ 1,76,851.71 కోట్ల అనుబంధ కేటాయింపులు చేసింది. అనుబంధ కేటాయింపులలో వేస్ అండ్ మీన్స్ అడ్వాన్స్‌ల (డబ్ల్యూఎమ్ఏ) తిరిగి చెల్లింపుల కోసం ₹ 1,30,000.00 కోట్లు (మొత్తం అనుబంధ కేటాయింపులో 73.51 శాతం) ఉన్నాయి.

వేస్, మీన్స్ మరియు అడ్వాన్సు (డబ్ల్యూఎమ్ఏ)ల తిరిగి చెల్లింపు వివరాలు మరియు 2018-19 నుండి 2022-23 వరకు (డబ్ల్యూఎమ్ఏ)ని తిరిగి చెల్లించడానికి అసలు, అనుబంధ అంచనాలలో కేటాయించిన మొత్తం **పట్టిక 3.10**లో ఇవ్వబడింది.

**పట్టిక 3.10: వేస్ మరియు మీన్స్ అడ్వాన్సుల తిరిగి చెల్లింపులు ఆధారంగా**

(₹ కోట్లలో)

| సంవత్సరం | డబ్ల్యూఎమ్ఏ తిరిగి చెల్లింపులు (% పెరుగుదల) | మొత్తం బడ్జెట్ కేటాయింపు | | | డబ్ల్యూఎమ్ఏ తిరిగి చెల్లించడానికి మొత్తం కేటాయింపు | |
|---|---|---|---|---|---|---|
| | | అసలు (O) | అనుబంధం (S) | (ఓ) లో (ఎస్) వరకు % | అసలు | అనుబంధం |
| **2018-19** | 59,729.01 (30.90) | 1,93,924.00 | 49,123.51 | 25.33 | 1,500 | 0 |
| **2019-20** | 60,740.83 (1.69) | 2,32,287.00 | 15,991.85 | 6.88 | 0 | 0 |
| **2020-21** | 1,04,539.24 (72.11) | 2,28,734.15 | 26,782.39 | 11.71 | 0 | 0 |
| **2021-22** | 1,06,325.66 (1.71) | 2,34,657.40 | 1,37,788.47 | 58.72 | 0 | 1,06,205.59 |
| **2022-23** | 1,18,039.18 (11.02) | 2,67,189.99 | 1,76,851.71 | 66.19 | 0 | 1,30,000.00 |

*గమనిక: బ్రాకెట్లోని శాతాలు మునుపటి సంవత్సరం కంటే పెరుగుదలను చూపుతున్నాయి.*

2018-19 నుండి 2022-23 మధ్యకాలంలో డబ్ల్యూఎమ్ఏ తిరిగి చెల్లించడంలో పెరుగుదల ధోరణి ఉందని **పట్టిక 3.10** నుండి చూడవచ్చు. దీని ప్రకారం, సంవత్సరాలుగా పొందబడిన డబ్ల్యూఎమ్ఏ ధోరణి ఆధారంగా అనుబంధ అంచనాలలో కాకుండా అసలు అంచనాలలోనే డబ్ల్యూఎమ్ఏ తిరిగి చెల్లించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసి ఉండాలి. అయితే, రాష్ట్ర ప్రభుత్వం, డబ్ల్యూఎమ్ఏ కోసం 2019-20 నుండి 2022-23 వరకు అసలు అంచనాలో ఎలాంటి మొత్తాన్ని కేటాయించలేదు.

శాఖలు వాస్తవిక ప్రాతిపదికన అంచనాలను రూపొందించలేదని పెద్ద మొత్తంలో ఉన్న అనుబంధ కేటాయింపులు సూచిస్తున్నాయి. ఇంకా, ప్రధాన బడ్జెట్‌తో పాటు డబ్ల్యూఎమ్ఏ వంటి ఎరుకలో ఉన్న వ్యయం కోసం ఆర్థిక సంవత్సరంలో అనుబంధ కేటాయింపులను చేయడం బడ్జెట్ కేటాయింపుల ప్రాముఖ్యతను తగ్గిస్తుంది.

### 3.8.2 వినియోగించని అనుబంధ కేటాయింపు

వినియోగించకుండా మిగిలిపోయిన అనుబంధ కేటాయింపులకు సంబంధించిన గ్రాంట్ల వివరాలు **పట్టిక 3.11**లో ఇవ్వడమైనది. అటువంటి అనుబంధ కేటాయింపులు వినియోగించని సందర్భాలు వివరాలు **అనుబంధం 3.1**లో ఇవ్వడమైనది.

**పట్టిక 3.11: వినియోగించని అనుబంధ కేటాయింపులకు (₹ ఒక కోటి అంతకు మించి) సంబంధించిన గ్రాంట్ల వివరాలు**

(₹ కోట్లలో)

| క్రమ సంఖ్య | గ్రాంటు స్వభావం | కేసుల సంఖ్య | తొలి బడ్జెట్ | అనుబంధ బడ్జెట్ | మొత్తం గ్రాంటు | వ్యయం | వినియోగించని అనుబంధ గ్రాంటు |
|---|---|---|---|---|---|---|---|
| **1** | రెవెన్యూ (ఓటెడ్) | 32 | 1,59,941.69 | 31,643.47 | 1,91,585.16 | 1,43,764.55 | 14,828.48 |
| **2** | రెవెన్యూ (ఛార్జ్డ్) | 1 | 40.96 | 22.93 | 63.89 | 60.50 | 3.39 |
| **3** | మూలధన (ఓటెడ్) | 24 | 29,580.01 | 7,169.70 | 36,749.71 | 8,991.99 | 7,069.68 |
| **4** | మూలధన (ఛార్జ్డ్) | 1 | 81.45 | 36.77 | 118.22 | 38.04 | 36.77 |
| **5** | ఋణాలు (ఓటెడ్) | 4 | 270.00 | 412.27 | 682.27 | 344.49 | 299.69 |
| **6** | ప్రజా ఋణం ఛార్జ్డ్ (పిడీపీ) | 1 | 16,270.18 | 1,30,003.76 | 1,46,273.94 | 1,33,609.23 | 12,664.71 |
| **మొత్తం** | | **63** | **2,06,184.29** | **1,69,288.90** | **3,75,473.19** | **2,86,808.80** | **34,902.72** |

***మూలం:*** *2022-23 సంవత్సరపు వినిమయ పద్దులు*

2022-23 సంవత్సరంలో ₹ 1,69,288.90 కోట్ల అనుబంధ కేటాయింపునకు గాను, ₹ 34,902.72 కోట్లను అనగా 20.62 శాతం అనుబంధ గ్రాంట్లను వినియోగించలేదని **పట్టిక 3.11** నుండి చూడవచ్చు. రాష్ట్ర ప్రభుత్వం, కేటాయించిన నిధులను సరైన రీతిలో వినియోగించలేకపోవడానికి గల కారణాలను పరిశీలించి తగిన దిద్దుబాటు చర్యలు తీసుకోవలసి ఉంది.

### 3.8.3 అనవసరంగా చేసిన/సరిపోని అనుబంధ గ్రాంట్లు

₹ ఒక కోటి అంతకు మించి అనవసరంగా చేసిన/సరిపోని అనుబంధ కేటాయింపుల వివరాలను ***పటం 3.8*** లో వివరించడమైంది.

**పటం 3.8: అనవసరమైన/సరిపోని అనుబంధ కేటాయింపులు (₹ ఒక కోటి అంతకు మించి)**




***మూలం**: 2022-23 సంవత్సరపు వినిమయ పద్దులు*

అనవసరంగా చేసిన/సరిపోని అనుబంధ కేటాయింపుల వివరాలను వరుసగా ***అనుబంధం 3.2*** మరియు ***అనుబంధం 3.3*** లో చూపడమైనది.

**పటం 3.8** నుండి చూచినట్లయితే అయిదు కేసులలో మొత్తం కేటాయింపు ₹ 59,070.57 కోట్లు ఉండగా వాస్తవ వ్యయం ₹ 63,089.23 కోట్లు వాస్తవ, అనుబంధ కేటాయింపుల కంటే అదనంగా ఉండడం వలన అనుబంధ గ్రాంటు ₹ 6,149.33 కోట్లు చాలినంతగా లేదని తెలుస్తోంది.

*అనవసరమైన అనుబంధ అంచనాలకు దూరంగా ఉండేలా సంబంధిత అధికారులకు అవగాహన కల్పిస్తామని రాష్ట్ర ప్రభుత్వం సమాధానం ఇచ్చింది.*

## 3.9 పునః కేటాయింపులు

పునఃకేటాయింపులు అంటే అదే గ్రాంటులో అదే విభాగం (అనగా మూలధన, రెవెన్యూ లేదా లోన్లు) క్రింద మిగుళ్లను ఒక పథకం/యూనిట్ నుండి మరొక దానికి బదిలీ చేయడం కోసం ఉద్దేశించినవి.

2022-23 సంవత్సరానికి సంబంధించి పునః కేటాయింపుల వివరాలను ***పటం 3.9***లో చూపడమైనది.

**పటం 3.9: బడ్జెట్ మొత్తంలో పునః కేటాయింపులు**




*మూలం: 2022-23 సంవత్సరపు వినిమయ పద్దులు, పీఏజీ (ఏ &ఈ) ఆంధ్రప్రదేశ్ కార్యాలయం 2022-23 సంవత్సరానికి సంకలనం చేసిన గ్రాంట్ ఆడిట్ రిజిస్టర్స్ మరియు ఆర్థిక శాఖ జారీ చేసిన పునః కేటాయింపులు ఉత్తర్వులు.*

## 3.9.1 అనవసరమైన/అదనపు/సరిపోని పునః కేటాయింపులు

2022-23 సంవత్సరంలో అనవసరమైన/అదనపు/సరిపోని పునః కేటాయింపులు సందర్భాల వివరాలను వరుసగా ***అనుబంధం 3.4, అనుబంధం 3.5*** మరియు ***అనుబంధం 3.6*** లలో చూపడమైనది.

**అనవసరమైన/అదనపు పునః కేటాయింపులు**

వినిమయ పద్దుల నుండి రెండు ఉప పద్దులతో కూడిన రెండు గ్రాంట్‌లలో వాస్తవానికి ₹ 34.33 కోట్ల మొత్తం కేటాయించదమైంది, అదనంగా నిధుల పునః కేటాయింపు ద్వారా అదనంగా ₹ 7.60 కోట్లు అందించబడింది. కానీ ఈ పద్దులలో అసలు కేటాయింపు పూర్తిగా వినియోగించలేదు. ఇది నిధుల పునః కేటాయింపులను అనవసరంగా చేయడమైంది. మొత్తం మీద, ఈ గ్రాంట్ల లో ₹7.88 కోట్ల మేర మిగులు ఉంది; వివరాలు **అనుబంధం 3.4** మరియు **అనుబంధం 3.5**లో చూపడమైనది.

**సరిపోని పునః కేటాయింపులు**

ఇంకా, ఆరు సందర్భాలలో(₹ ఒక కోటికి మించి) ఖర్చుకు తగ్గ నికర కేటాయింపు (₹ 7,637.31 కోట్లు) లేనందున, ₹ 3,352.56 కోట్ల పునః కేటాయింపు (₹ 7,814.26 కోట్లు) సరిపోలేదు. వివరాలు **అనుబంధం 3.6** లో ఇవ్వడమైనది.

## 3.9.2 మిగుళ్ళ కన్నా అధిక మొత్తాన్ని సరెండరు చేయడం

నాలుగు గ్రాంట్లలో, ప్రతి సందర్భంలో ₹ ఒక కోటి లేదా అంతకు మించి ₹ 3,077.41 కోట్ల మిగుళ్ళకు గాను, ₹3,197.44 కోట్ల మొత్తం సరెండరు చేయడమైనది. ఫలితంగా ₹ 120.03 కోట్ల అదనంగా సరెండరు చేయడమైనదని **పట్టిక 3.12**లో వివరించడమైనది. వాస్తవ వ్యయానికి బడ్జెట్ కేటాయింపులను, అయిన ఖర్చును సరిపోల్చవలసిన అవసరం ఉంది.

### పట్టిక 3.12: 2022-23 సంవత్సరంలో మిగుళ్ళ కన్నా ఎక్కువ మొత్తాన్ని సరెండరు చేయడం

(₹ కోట్లలో)

| క్రమ సంఖ్య | గ్రాంటు/అప్రోప్రియేషన్ సంఖ్య, పేరు | మొత్తం గ్రాంటు/ అప్రోప్రియేషన్ | మిగుళ్ళు | సరెండరు చేసిన మొత్తము | అదనంగా సరెండరు చేసిన మొత్తము |
|---|---|---|---|---|---|
| రెవెన్యూ – ఓటు చేసినది | | | | | |
| 1 | X – హోమ్ పరిపాలన | 7,423.17 | 193.25 | 195.63 | 2.38 |
| 2 | XIII – ఉన్నత విద్య | 2,131.23 | 0.00 | 21.02 | 21.02 |
| 3 | XXVII - వ్యవసాయం | 12,610.23 | 2,884.16 | 2,888.70 | 4.54 |
| రెవెన్యూ ఛార్జ్ చేసినది | | | | | |
| 4 | IX – ఆర్థిక పరిపాలన, ప్రణాళిక, సర్వేలు మరియు గణాంకాలు | 21,655.18 | 0.00 | 92.09 | 92.09 |
| **మొత్తం** | | **43,819.81** | **3,077.41** | **3,197.44** | **120.03** |

*మూలం: 2022-23 సంవత్సర వినిమయ పద్దులు.*

'హోమ్ పరిపాలనలో (గ్రాంట్ నెం. X)పొదుపుకు మించిన గ్రాంట్లు వరుసగా రెండవ సంవత్సరం కూడా సరెండర్ చేయడమైనది.

### 3.9.3 ముందుగా ఊహించిన మిగుళ్ళను అప్పగించకపోవడం

ఆంధ్రప్రదేశ్ బడ్జెటు మాన్యువల్ లోని పేరా 17.2.2 ప్రకారం, డిస్బర్సింగ్ లేదా నియంత్రణాధికారులు తమ ఆధీనంలో ఉన్న గ్రాంట్లలో ఏర్పడే మిగుళ్లను ఇతర పద్దులలో ఊహించని అదనపు ఖర్చుల కోసం గాని సాధారణంగా వచ్చే ఏడాది అంచనాలలో పొందుపరిచే నూతనంగా చేయు ఖర్చుల కోసం గాని వారి వద్ద రిజర్వులో ఉంచరాదు. అట్టి మిగుళ్ల మొత్తాలను వెంటనే ఆర్థిక శాఖకు సంబంధిత పరిపాలన శాఖ ద్వారా పొదుపులు ఎలా ఏర్పడ్డాయో పూర్తి వివరణతో సహా అప్పగించవలసి ఉంటుంది. గ్రాంట్లు మరియు కేటాయింపులలో మిగుళ్లు, వాటిని అప్పగించడంపై చేపట్టిన సమీక్షలో 32 సందర్భాలలో మొత్తం ₹ 49,607.50 కోట్ల మిగుళ్ళకు గాను ₹ 49,358.36 కోట్లు మాత్రమే సరెండరు చేశారని, ₹ 249.14 కోట్ల మిగుళ్ళు సరెండరు చేయలేదని వెల్లడైంది. సరెండరు చేయని మిగుళ్ళ వివరాలను గ్రాంట్ల స్వభావాన్ని **పట్టిక 3.13** లో వివరించడమైనది.

### పట్టిక 3.13: మిగుళ్ళను సరెండరు చేయని గ్రాంట్లు/కేటాయింపుల సంఖ్య

(₹ కోట్లలో)

| క్రమ సంఖ్య | గ్రాంటు స్వభావం | కేసుల సంఖ్య | మొత్తం గ్రాంటు/ అప్రోప్రియేషన్ | మిగుళ్లు | సరెండరు చేసిన మిగుళ్ళు | సరెండరు చేయని మిగుళ్ళు |
|---|---|---|---|---|---|---|
| 1 | మూలధన (ఓటెడ్) | 11 | 12,381.49 | 9,868.85 | 9,761.74 | 107.11 |
| 2 | ఋణాలు (ఓటెడ్) | 1 | 59.70 | 77.79 | 20.00 | 57.79 |
| 3 | రెవెన్యూ (చార్జెడ్) | 2 | 63.96 | 3.40 | 3.38 | 0.02 |
| 4 | రెవెన్యూ (ఓటెడ్) | 18 | 1,38,753.63 | 39,657.46 | 39,573.24 | 84.22 |
| **మొత్తం** | | **32** | **1,51,258.78** | **49,607.50** | **49,358.36** | **249.14** |

*మూలం: 2022-23 సంవత్సరపు వినిమయ పద్దులు*

సరెండరు చేయని మిగుళ్ళు ₹ 249.14 కోట్లలో, తిరిగి మొత్తంతో సరెండరు చేయని మిగుళ్ళు₹ 245.66 కోట్లు (ఒక కోటి కంటే ఎక్కువ) కేసుల వివరాలు **అనుబంధం 3.7** లో ఇవ్వడమైనది.

## 3.10 అధిక వ్యయం, వాటి క్రమబద్ధీకరణ

భారత రాజ్యాంగంలోని 204 (3)వ అధికరణం ప్రకారం ఈ అధికారణంలోని నిబంధనలకు అనుగుణంగా ఆమోదించిన వినిమయ చట్టం ద్వారా చేసిన కేటాయింపులు మినహా, రాష్ట్ర సంచిత నిధి నుండి ఏ విధమైన సొమ్మునూ విత్ డ్రా చేయకూడదు.

### 3.10.1 ప్రస్తుత సంవత్సరంలో అదనపు వ్యయం

బడ్జెట్ కేటాయింపుకు మించి 2022-23 ఏడాదిలో నాలుగు గ్రాంట్లు, మూడు అప్రాప్రియేషన్‌లలో ₹ 4,027.42 కోట్ల అదనపు వ్యయం వివరాలు ***అనుబంధం 3.8*** లో ఇవ్వడమైనది.

### 3.10.2 గడిచిన ఆర్థిక సంవత్సరాల్లో క్రమబద్ధీకరించాల్సిన అదనపు వ్యయాలు

భారత రాజ్యాంగంలోని 205వ అధికరణం ప్రకారం, ఏదైనా గ్రాంటు/అప్రాప్రియేషన్ కు మించి చేసిన అదనపు వ్యయాన్ని రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర శాసనసభ ద్వారా క్రమబద్ధీకరించడం తప్పనిసరి. ప్రజాపద్దుల కమిటీ (పీఏసీ) వినిమయ పద్దులను చర్చించిన మీదట ఈ అదనపు వ్యయాన్ని క్రమబద్ధీకరించవలసి ఉంటుంది. దీనికోసం, సంబంధిత విభాగాలు ఆర్థిక శాఖ ద్వారా ఈ అదనపు వ్యయాలపై పీఏసీకి వివరణాత్మక నివేదికలు సమర్పించవలసి ఉంటుంది.

**పట్టిక 3.14** లో చూపినట్లుగా, 2004-05 నుండి 2021-22 మధ్య సంవత్సరాలలో కేటాయింపులకు మించి చేసిన ₹ 3,55,554.43 కోట్ల అదనపు వ్యయాన్ని ఇంకా క్రమబద్ధీకరించాల్సి ఉంది. ఈ వివరాలను గ్రాంట్ల వారీగా ***అనుబంధం 3.9*** లో ఇవ్వడమైనది.

**పట్టిక 3.14: గత సంవత్సరాలకి సంబంధించి క్రమబద్ధీకరించాల్సిన అదనపు వ్యయం వివరాలు**

| సంవత్సరం | సంఖ్య యొక్క | | కేటాయింపుల కన్నా అధిక వ్యయం (కోట్లలో) |
|---|---|---|---|
| | గ్రాంట్లు | కేటాయింపులు | |
| **2004-05** | 5 | 1 | 14.83 |
| **2005-06** | 10 | 3 | 585.82 |
| **2006-07** | 7 | 1 | 198.72 |
| **2007-08** | 7 | 3 | 201.30 |
| **2008-09** | 11 | 3 | 709.24 |
| **2009-10** | 10 | 2 | 109.74 |
| **2010-11** | 11 | 5 | 867.54 |
| **2011-12** | 5 | 2 | 188.59 |
| **2012-13** | 5 | 1 | 275.63 |
| **2013-14** | 4 | 1 | 530.12 |
| **2014-15** | 26 | 2 | 13,134.68 |
| **2015-16** | 15 | 2 | 36,856.98 |
| **2016-17** | 4 | 1 | 1,686.83 |
| **2017-18** | 3 | 2 | 47,144.53 |
| **2018-19** | 2 | 2 | 64,005.68 |
| **2019-20** | 5 | 4 | 73,983.26 |
| **2020-21** | 5 | 3 | 1,10,509.12 |
| **2021-22** | 4 | 1 | 4,551.82 |
| **మొత్తం** | **130** | **35** | **3,55,554.43** |

***మూలం:*** *ఆయా సంవత్సరాలకు చెందిన వినిమయ పద్దులు*

రాష్ట్ర విభజన తర్వాత, 2014-15 నుండి 2021-22 సంవత్సరాలకు సంబంధించిన ₹ 3,51,872.90 కోట్ల అదనపు వ్యయాన్ని ఇంకా క్రమబద్ధీకరించవలసి ఉన్నది. ***అనుబంధం 3.10*** వివరించినట్లుగా 2014-15 నుండి 2021-22 సంవత్సరాలకు సంబంధించి, క్రమబద్ధీకరించాల్సి ఉన్న అదనపు వ్యయం ₹ 3,51,872.90 కోట్లకు గాను, ₹ 2,15,242.54 కోట్లకు మాత్రమే సంబంధిత పరిపాలనా విభాగాలు/ ఆర్థిక శాఖ వివరణాత్మక నివేదికలను (ఈఎన్‌లు) ఆడిట్‌కు సమర్పించాయి.

2019 ఫిబ్రవరిలో ప్రజా పద్దుల సంఘం, 2014-15 మరియు 2015-16 సంవత్సరాలకు సంబంధించి వరుసగా ₹ 272.91 కోట్లు, ₹55.98 కోట్ల అధిక వ్యయాన్ని పాక్షికంగా క్రమబద్ధీకరించే విధంగా చర్చించి సిఫార్సు చేయడం జరిగింది.

*2014-15, 2015-16 మరియు 2016-17 ఆర్థిక సంవత్సరానికి ₹ 51,678.49 కోట్ల అదనపు వ్యయాన్ని పరిపాలనా శాఖలు అందించిన వివరణాత్మక నివేదికలు, ప్రజా పద్దు కమిటీ సిఫార్సును పొందిన తర్వాత క్రమబద్ధీకరణ కోసం కోసం పీఏజీ ద్వారా ధ్రువీకరించబడినవి క్రమబద్ధీకరించడానికి శాసనసభ ముందు ఉంచడం కోసం శాసనసభ కార్యదర్శికి పంపబడ్డాయని రాష్ట్ర ప్రభుత్వం సమాధానం ఇచ్చింది. 2017-18, 2018-19, 2019-20 & 2020-21 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వివరణాత్మక నివేదికలను 2014-15, 2015-16 మరియు 2016-17 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన అదనపు ఖర్చుల ప్రజా పద్దుల సంఘం క్రమబద్ధీకరించిన వెంటనే సమర్పిస్తామని ప్రభుత్వం సమాధానం ఇచ్చింది. 2021-22 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వివరణాత్మక నివేదికలు సంబంధిత పరిపాలనా విభాగాలకు వారి వ్యాఖ్యల కోసం పంపడం జరిగినది, సమాధానం రావలసి ఉన్నది.*

## 3.11 ఎంచుకున్న గ్రాంట్ల సమీక్ష

2022-23లో, బడ్జెట్ ప్రక్రియలు, నిధుల వినియోగం, వ్యయాల నియంత్రణా యంత్రాంగాలు, ఈ గ్రాంట్లలో పథకాలు/కార్యక్రమాల అమలు నిబంధనలకు అనుగుణంగా ఉన్నట్లు నిర్ధారించడానికి వివరణాత్మక తనిఖీ కోసం (i) వెనుకబడిన తరగతుల సంక్షేమం (గ్రాంట్ సంఖ్య.XXIII) మరియు (ii) ఇంధనము (గ్రాంట్ సంఖ్య.XXXV) అనే రెండు గ్రాంట్లు ఎంపిక చేయడం జరిగింది. ఈ గ్రాంట్‌లపై తనిఖీ ఫలితాలను క్రింద చర్చించడమైనది:

### 3.11.1 బడ్జెట్, వ్యయ సరళి

2022-23 సంవత్సరంలో బడ్జెట్ కేటాయింపులు, వాస్తవ వ్యయం మరియు మిగుళ్ళు/అదనపు వ్యయ వివరాలు **పట్టిక 3.15లో** చూపడమైనది.

**పట్టిక 3.15: 2022-23 'వెనుకబడిన తరగతుల సంక్షేమం'' మరియు 'విద్యుత్' గ్రాంట్ల క్రింద బడ్జెట్‌తో పోల్చినపుడు వ్యయం**

**(₹ కోట్లలో)**

| విభాగం | మొత్తం బడ్జెట్ | వ్యయం | పొదుపులు (-)/ మిగుళ్ళు (+) | పొదుపు/అదనపు యొక్క శాతం |
|---|---|---|---|---|
| వెనుకబడిన తరగతుల సంక్షేమం | | | | |
| రెవెన్యూ | 31,373.99 | 15,113.08 | (-)16,260.91 | (-) 51.83 |
| మూలధనం | 145.00 | 45.67 | (-) 99.33 | (-) 68.50 |
| విద్యుత్ | | | | |
| రెవెన్యూ | 20,488.51 | 17,989.99 | (-) 2,498.51 | (-) 12.19 |
| మూలధనం | 100.00 | 0 | (-) 100.00 | (-) 100.00 |
| ఋణాలు | 700.00 | 0 | (-) 700.00 | (-) 100.00 |

***మూలం:** 2022-23 సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యొక్క వినిమయ పద్దులు,* మొత్తం బడ్జెట్ = బడ్జెట్ {తొలి (+) అనుబంధం}ఈ వ్యయం

2022-23 సంవత్సరంలో మొత్తం బడ్జెట్ కేటాయింపునకు, సరెండరు చేయడం, కేటాయింపుల కంటే 50 శాతం ఖర్చు చేయడం మొదలైనవన్నీ తదుపరి పేరాగ్రాఫ్‌లలో చర్చించినట్లు పైన పేర్కొన్న గ్రాంట్ల క్రింద ఉన్న పథకాలు/కార్యక్రమాల మచ్చుకు తనిఖీ చేసినపుడు వెల్లడైంది.

## 3.11.2 వెనుకబడిన తరగతుల సంక్షేమం

### (i) మొత్తం కేటాయింపులను సరెండరు చేయడం

**పట్టిక 3.16**లో చూపబడిన ఆరు పథకాలకు సంబంధించి, 2022-23 సంవత్సరంలో ₹ 48.66 కోట్ల మొత్తాన్ని దిగువనీయబడిన ఆరు పద్దులలో బడ్జెట్ కేటాయింపులు సరెండరు చేయడం/పునః కేటాయించడం జరిగింది.

**పట్టిక 3.16: మొత్తం కేటాయింపుని వినియోగించని కేసులు**

**(₹ కోట్లలో)**

| | ఖాతా మరియు వివరణ హెడ్ | మొత్తం బడ్జెట్ | పునః కేటాయింపు/ సరెండరు | శాఖ అందించిన విధంగా సరెండరు అవ్వడానికి గల కారణాలు |
|---|---|---|---|---|
| 1 | ప్రధాన కార్యాలయం | | | డిమాండ్ లేని కారణంగా, మొత్తం కేటాయింపు సరెండర్ చేయడమైంది, |
| | 2225-03-001-00-01 | 0.01 | 0.01 | |
| 2 | ప్రభుత్వ వసతి గృహాలు | | | పీఏఓకి బిల్లు సమర్పించడమైంది మరియు చెల్లింపుల కోసం 2023-24 సంవత్సరంకు మైగ్రేట్ చేయడం జరిగింది. |
| | 2225-03-277-00-07 | 13.40 | 13.40 | |
| 3 | బాలురు, బాలికల కళాశాల హాస్టళ్లు | | | డిమాండ్ లేని కారణంగా, మొత్తం కేటాయింపు సరెండర్ చేయడం జరిగింది |
| | 2225-03-277-11-22 | 0.03 | 0.03 | |
| 4 | (ఓబీసీ) ఇతర వెనుకబడిన తరగతులు, డీనోటిఫైడ్ సంచార, పాక్షిక సంచార జాతుల అభివృద్ధి కోసం పథకం | | | కొత్త పద్దుకు మొత్తం తిరిగి కేటాయించబడింది. |
| | 2225-03-277-12-10 | 21.12 | 21.12 | |
| | 2225-03-277-06-10 | 3.88 | 3.88 | |
| 5 | బీసీ సంక్షేమ శాఖ (సెక్రటేరియేట్) | | | హార్డ్ వేర్ & పెరిఫెరల్స్ కొనుగోలు చేయకపోవడం, శాఖలో న్యాయాధికారులను నియమించకపోవడం వల్ల బడ్జెట్ ఉపయోగించలేదు, అందువలన సరెండర్ అయ్యింది. |
| | 2251-00-90-00-17 | 0.01 | 0.01 | |
| 6 | ఆర్థిక బలహీన వర్గాల (ఈడబ్ల్యూఎస్) సంక్షేమ శాఖ | | | 2023 జనవరి లో మాత్రమే ఈడబ్ల్యూఎస్ శాఖ క్రింద మొత్తం సిబ్బందిని నియమించడం వల్ల మరియు ప్రతిపాదనలు అందకపోవడంతో, మొత్తం బడ్జెట్ సరెండర్ చేయడమైంది. |
| | 2251-00-90-00-48 | 10.20 | 10.20 | |
| | **మొత్తం** | **48.66** | **48.66** | |

*మూలం: పీఏజీ (ఏ &ఈ) ఆంధ్రప్రదేశ్ కార్యాలయం 2022-23 సంవత్సరానికి సంకలనం చేసిన గ్రాంట్ తనిఖీ రిజిష్టర్లు మరియు శాఖ అందించిన సమాచారం*

### (ii) బడ్జెట్ కేటాయింపులో 50 శాతం కంటే తక్కువ వ్యయం

2022-23 సంవత్సరంలో, **అనుబంధం 3.11**లో చూపిన 15 పథకాలలో 50 శాతం మొత్తం కంటే ఎక్కువ మిగుళ్ళు గుర్తించడం జరిగింది. ఈ పథకాలకు సంబంధించి, బడ్జెట్ కేటాయింపులో 50 శాతం కంటే ఎక్కువ నిర్దిష్ట కారణాలు లేకుండా పునః కేటాయింపులు/సరెండరు చేయడం జరిగింది. పై పథకాలకు ₹ 20,602.77 కోట్ల కేటాయింపులకు గాను, కేవలం ఖర్చు ₹ 7,159.87 కోట్లు మాత్రమే వెచ్చించడం జరిగింది. ₹ 13,442.90 కోట్లు మిగులు ఉంది. ఈ పథకాలలో మిగుళ్ళ శాతం 51 నుండి 96 శాతం వరకు ఉంది.

బడ్జెట్ అంచనాల్లో కేటాయింపులు చేస్తున్నప్పుడు (ఇది పేరా **3.5.1.1** లో వివరంగా చర్చించబడింది). గ్రాంటులలో మిగుళ్ళు ప్రధానంగా కార్పొరేషన్ ఋణాల నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బేవరేజెస్ సంస్థ లిమిటెడ్ ద్వారా పథకాలను అమలు చేయుటం వలన నమోదయ్యాయి.

### 3.11.3 విద్యుత్

#### (i) మొత్తం కేటాయింపులు అప్పగించడం

**పట్టిక 3.17**లో చూపిన ఆరు పథకాలకు సంబంధించి, 2022-23 సంవత్సరంలో ₹ 1,894.14 కోట్ల మొత్తం బడ్జెట్ కేటాయింపులు సరెండరు చేయడం/పునః కేటాయించడం జరిగింది. అయితే, పునః కేటాయింపుల ఉత్తర్వులలో రాష్ట్ర ప్రభుత్వం మొత్తం బడ్జెట్ కేటాయింపుల సరెండర్లకు/పునః కేటాయింపులకు నిర్దిష్ట కారణాలను సమర్పించలేదని గమనించడమైనది.

**పట్టిక 3.17: మొత్తం కేటాయింపును వినియోగించని కేసులు**

**(₹ కోట్లలో)**

| | ప్రధాన ఖాతా మరియు వివరణ | మొత్తం బడ్జెట్ | పునః కేటాయింపులు/ సరెండరు |
|---|---|---|---|
| 1 | 2801-05-800-00-12: ఎఫ్ఆర్‌పీ బాండ్లను స్వాధీనం చేసుకునేందుకు డిస్కమ్‌లకు సహాయం | 636.54 | -636.54 |
| 2 | 2801-80-800-00-05: ఆంధ్రప్రదేశ్ విద్యుత్తు నియంత్రణ సంస్థ | 4.75 | -4.75 |
| 3 | 3451-00-090-00-11: ఇంధన శాఖ సెక్రటేరియట్ | 402.85 | -402.85 |
| 4 | 3451-00-092-00-39: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫైబర్ నెట్ లిమిటెడ్ | 50.00 | -50.00 |
| 5 | 5475-00-115-11-05: ఆంధ్రప్రదేశ్ ఫైబర్ గ్రిడ్ | 100.00 | -100.00 |
| 6 | డబ్ల్యూ & ఏIIబీ (ప్రపంచ బ్యాంక్ & ఆసియా మౌలిక సదుపాయాల పెట్టుబడి బ్యాంకు) – అన్ని ప్రాజెక్ట్ లకు 24X7 పవర్ కోసం ఏపీటీఆర్ ఏఎన్ఎస్‌సీఓ కోసం ఋణాలు | | |
| | 6801-00-205-03-11 | 543.13 | -543.13 |
| | 6801-00-789-03-11 | 119.56 | -119.56 |
| | 6801-00-796-03-11 | 37.31 | -37.31 |
| | **మొత్తం** | **1,894.14** | **1,894.14** |

*మూలం: పీఏజీ (ఏ & ఈ)లోని, 2022-23 సంవత్సరపు గ్రాంట్ ఆడిట్ రిజిస్టరు.*

## 3.12 ముఖ్యమైన విధాన కార్యక్రమాలు

రాష్ట్ర ప్రభుత్వం తన బడ్జెట్‌లో రాష్ట్రంలో అమలవుతున్న ముఖ్యమైన పథకాలు/కార్యక్రమాల జాబితాను వెలువరించింది. ₹1,000 కోట్ల కంటే ఎక్కువ బడ్జెట్ కేటాయింపులు ఉన్న పథకాలకు సంబంధించి బడ్జెట్ కేటాయింపుకు సంబంధించిన వ్యయం వివరాలను **పట్టిక 3.18**లో ఇవ్వడమైనది.

**పట్టిక 3.18: ముఖ్యమైన పథకాల బడ్జెట్ కేటాయింపులకు సంబంధించిన వ్యయం**

**(₹ కోట్లలో)**

| క్రమ సంఖ్య | పథకం పేరు | బడ్జెట్ | వ్యయం | మిగుళ్ళు/అధికం | % యొక్క మిగుళ్ళు/అధికం |
|---|---|---|---|---|---|
| 1 | వైఎస్ఆర్ ఫించను కానుక | 13,117.31 | 3,811.69 | -9,305.62 | -70.94 |
| 2 | వైఎస్ఆర్ తొమ్మిది గంటల ఉచిత సరఫరా | 10,470.28 | 9,351.13 | -1,119.15 | -10.68 |
| 3 | బియ్యం పై ఆర్థిక సహాయం | 7,468.85 | 7,398.39 | -70.46 | -0.94 |
| 4 | ఆమ్మ ఒడి | 6,600.35 | 2,060.53 | -4,539.82 | -68.78 |
| 5 | వైఎస్ఆర్ ఆసరా | 6,400.00 | 0 | -6,400.00 | -100 |

| క్రమ సంఖ్య | పథకం పేరు | బడ్జెట్ | వ్యయం | మిగుళ్ళు/అధికం | % యొక్క మిగుళ్ళు/అధికం |
|---|---|---|---|---|---|
| 6 | మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కార్యక్రమం | 5,553.01 | 3,377.47 | -2,175.54 | -39.17 |
| 7 | వైఎస్ఆర్ చేయూత | 4,100.00 | 4,535.03 | 435.03 | 10.61 |
| 8 | వైఎస్ఆర్ రైతు భరోసా | 3,998.52 | 3,998.51 | -0.01 | 0.00 |
| 9 | మనబడి నాడు నేడు | 3,500.00 | 0 | -3,500.00 | -100 |
| 10 | వైఎస్ఆర్ ఫసల్ బీమా యోజన | 2,979.85 | 2,848.18 | -131.67 | -4.41 |
| 11 | సమగ్ర శిక్ష | 2,588.25 | 1,799.30 | -788.95 | -30.48 |
| 12 | జల్ జీవన్ మిషన్ | 1,363.33 | 41.76 | -1,321.57 | -96.93 |

12 మచ్చుకు తనిఖీ చేసిన పథకాల్లో, 10 పథకాల్లో ఒక శాతం నుండి 100 శాతం వరకు బడ్జెట్ కేటాయింపులను వినియోగించకపోవడం వల్ల బడ్జెట్ ప్రక్రియ అవాస్తవికంగా మారిందని పై పట్టిక నుండి స్పష్టంగా తెలుస్తుంది.

50 శాతం కంటే ఎక్కువ మిగుళ్ళు ఉన్న పథకాలను తనిఖీ చేసినపుడు అత్యధిక మిగుళ్ళు ఈ క్రింద వాటిలో గమనించడమైనది:

ఎ. మనబడి నాడు నేడు[56] (100 శాతం మిగులు) ప్రధాన పద్దు 4202 నుండి వ్యయాన్ని ప్రధాన పద్దు 3451- భారత ప్రభుత్వం ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ నిధులు (రాబడి వ్యయం)కు బదిలీ చేయడం వల్ల ప్రధానంగా జరిగింది.

బి. జల్ జీవన్ మిషన్ (96.93 శాతం మిగులు) ప్రధానంగా నిధులు ల్యాప్స్ కారణంగా జరిగింది.

సి. వైఎస్ఆర్ ఆసరా (100 శాతం మిగులు), వైఎస్ఆర్ ఫించను కానుక (70.94 శాతం మిగులు) మరియు అమ్మ ఒడి (68.78 శాతం మిగులు) పథకాల్లో మిగులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ నిధుల నుండి పథకాలను అమలు చేయడం వలన జరిగింది.

## 3.13 సారాంశం

*రాష్ట్ర ప్రభుత్వం 2022-23లో మొత్తం గ్రాంట్లు/అప్రోప్రియేషన్లలో కేవలం 80.06 శాతాన్ని మాత్రమే వినియోగించడం జరిగింది . ఇది బడ్జెట్ ప్రతిపాదనలను అంచనా వేసే అధికారులు, సంబంధిత విభాగాల అధిపతుల బడ్జెట్ ప్రతిపాదనల పరిశీలన, బడ్జెట్ తయారీలోని లోటుపాట్లను సూచించింది.*

*2022-23 సంవత్సరంలో భారీగా మిగుళ్లు ఉన్నాయి. ప్రధానంగా రాష్ట్ర కార్పొరేషన్ ద్వారా రాష్ట్ర వ్యయాన్ని చేయటం వలన ఈ సంవత్సరానికి సంబంధించి 97 గ్రాంట్లు/అప్రోప్రియేషన్లకుగాను, 46 గ్రాంట్లు/ అప్రోప్రియేషన్లలో బడ్జెట్ కేటాయింపులో 50 శాతం లేదా తక్కువ వినియోగించడమైనది.*

*97 గ్రాంట్లు/అప్రోప్రియేషన్‌లలో 48 సందర్భాలలో (ఒక్కో సందర్భంలో ₹ ఒక కోటి అంతకు మించి) ₹ 18,198.66 కోట్లు అనుబంధ కేటాయింపు అవసరాలకు అనుగుణంగా లేదు. 5 సందర్భాలలో మొత్తం ₹ 4,018.66 కోట్ల మరియు అనుబంధ కేటాయింపు (పతి సందర్భంలో కోటి మరియు అంతకుమించి) చాలినంతగా లేదని తెలుస్తోంది.*

[56] పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరిచే పథకం

2022-23 సంవత్సరంలో 26 సందర్భాలలో వాస్తవ అంచనాలు లేదా అనుబంధ డిమాండ్ లలో (₹ ఒక కోటి మరియు అంతకు మించి) ₹ 3,278.98 కోట్లను ఎలాంటి బడ్జెట్ కేటాయింపులు లేకుండా, పునః కేటాయింపుల ఉత్తర్వులు జారీ చేయకుండానే వెచ్చించడం జరిగింది.

రాష్ట్ర ప్రభుత్వం 2004-05 నుండి 2021-22 సంవత్సరాలకు సంబంధించిన ₹ 3,55,554.43 కోట్లు, 2022-23 సంవత్సరానికి ₹ 4,027.42 కోట్ల అదనపు వ్యయాన్ని రాష్ట్ర శాసన సభ నుండి క్రమబద్ధీకరించుకోవలసి ఉన్నది.

## 3.14 సిఫార్సులు

1 ప్రభుత్వం పెద్ద మొత్తంలో పొదుపు, అనుబంధ కేటాయింపులను నివారించడానికి వనరుల లభ్యత, ఖర్చు చేయగల సామర్థ్యం కోసం సరైన అంచనాతో వాస్తవికమైన బడ్జెట్ అంచనాలను రూపొందించుకోవాల్సిన అవసరముంది.

2 కేటాయింపులలో మిగుళ్లను తగ్గించుకొనేలా, గ్రాంటు/అప్రోప్రియేషన్‌లలో పెద్ద మొత్తంలో మిగుళ్లు ఏర్పడకుండా నియంత్రించేలా, ముందుగా ఊహించిన మిగుళ్లను గుర్తించి నిర్ధారిత సమయంలోగా సరెండరు చేసేలా చూడడం కోసం, బడ్జెట్‌ను సరిగ్గా అమలు చేసి పర్యవేక్షించడానికి ప్రభుత్వం తగిన నియంత్రణా యంత్రాంగాన్ని ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరముంది తద్వారా నిధులను ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించుకోవచ్చు.

3 అనవసరమైన అనుబంధ కేటాయింపులను నివారించేందుకు, వాటిని నిర్ధారించేందుకు ప్రభుత్వం సమన్వయంతో పనులు చేయాల్సి ఉంది.

4 శాసన సభ ఆమోదానికి మించి జరిగిన అదనపు వ్యయాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణించి, సంబంధిత అధికారుల్ని బాధ్యులుగా చేసి, తగిన ప్రక్రియ ద్వారా అటువంటి అదనపు ఖర్చులనంటతినీ తగు విధంగా క్రమబద్ధీకరించాలి.

## 4.1 పరిచయం

విశ్వసనీయమైన ఆర్థిక నివేదన వ్యవస్థ, నియమాలు, విధానాలకు అనుగుణంగా ఉండటం సుపరిపాలనకు గణనీయంగా దోహదం చేస్తుంది. తద్వారా వ్యూహాత్మక ప్రణాళిక, తగిన నిర్ణయం తీసుకోవడంతో సహా ప్రాథమిక పర్యవేక్షణా బాధ్యతలను నెరవేర్చడంలో రాష్ట్ర ప్రభుత్వానికి సహాయపడతాయి. ఇవి సంబంధిత, నమ్మకమైన, సమయానుసారమైన ఆర్థిక నివేదనను కూడా నిర్ధారిస్తాయి. ప్రస్తుత సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం యొక్క వివిధ ఆర్థిక నియమాలు, విధానాలు, ఆదేశాల నియమపాలన స్థితిని ఈ అధ్యాయం సమీక్షిస్తుంది.

## 4.2 వడ్డీ చెల్లించాల్సిన డిపాజిట్లు/రిజర్వు నిధులకు వడ్డీ విడుదల చేయకపోవడం

కేటగిరీ జె-రిజర్వ్ నిధులు (ఎ. వడ్డీని కలిగి ఉన్న రిజర్వు నిధులు), కె-డిపాజిట్, అడ్వాన్సుల (ఎ.వడ్డీని చెల్లించాల్సిన డిపాజిట్లు) నిల్వలకు సంబంధించిన వడ్డీని చెల్లించడానికి/సర్దుబాటు చేయడానికి ప్రభుత్వానికి బాధ్యత ఉంటుంది. దీని కొరకు, పెద్ద, చిన్న పద్దుల జాబితాలో నిర్దిష్ట పద్దులు కేటాయించడం జరిగింది.

2022-23 సంవత్సరానికి ప్రభుత్వ నిధులు/డిపాజిట్లకు చెల్లించిన వడ్డీల వివరాలు **పట్టిక 4.1**లో ఇవ్వడమైనది.

**పట్టిక 4.1: వడ్డీ చెల్లించాల్సిన డిపాజిట్లు/రిజర్వు నిధులకు వడ్డీ విడుదల చేయని వాటి వివరాలు**

(₹ కోట్లలో)

| నిధులు/డిపాజిట్లు | 2022 ఏప్రిల్ 01 నాటికి నిల్వ | వడ్డీ లెక్కించడానికి ప్రాతిపాదిక | చెల్లించాల్సిన వడ్డీ | చెల్లించిన వడ్డీ | తక్కువగా చెల్లించిన వడ్డీ |
|---|---|---|---|---|---|
| ప్రభుత్వ ఉద్యోగుల కోసం నిర్దేశించిన కాంట్రిబ్యూటరీ ఫించను పథకం | ₹ 715.87 | ప్రభుత్వం ప్రకటించిన వడ్డీ రేటు ప్రకారం లెక్కించబడుతుంది/సాధారణ భవిష్య నిధికి చెల్లించాల్సిన వడ్డీ 7.1 శాతం | ₹ 24.88 | లేదు | ₹ 24.88 |
| రాష్ట్ర పరిహార అటవీ నిక్షేపణ | ₹ 1,633.30 | 2022 జనవరి 11 న జారీ చేసిన పర్యావరణం, అటవీ & వాతావరణ మంత్రిత్వ శాఖ మార్పుల ఉత్తర్వుల జారీ సంఖ్య 4-28/2019-ఎన్‌పిపిటీ.2 ప్రకారం వడ్డీ రేటు సంవత్సరానికి 3.35 శాతం. | ₹ 54.72 | లేదు | ₹ 54.72 |
| రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన నిధి | ₹ 661.86 | హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ (డీఎమ్ డివిజన్) జారీ చేసిన సర్క్యులర్‌ల ప్రకారం (నెం.32-3/2010-ఎన్ డీఎమ్-I) (ఆర్‌బీఐ ఓవర్‌డ్రాఫ్ట్ నియంత్రణ మార్గదర్శకాల ప్రకారం ఓవర్ డ్రాఫ్ట్‌కి వర్తించే రేటు ప్రకారం ఎస్‌డీఎమ్‌ఎఫ్‌కు 2023 మార్చి 31 నాటికి వడ్డీ రేటు 7.49 శాతంగా స్వీకరించబడింది) | ₹ 49.57 | లేదు | ₹ 49.57 |

| నిధులు/డిపాజిట్లు | 2022 ఏప్రిల్ 01 నాటికి నిల్వ | వడ్డీ లెక్కించడానికి ప్రాతిపదిక | చెల్లించాల్సిన వడ్డీ | చెల్లించిన వడ్డీ | తక్కువగా చెల్లించిన వడ్డీ |
|---|---|---|---|---|---|
| రాష్ట్ర విపత్తు ఉపశమన నిధి | ₹ 298.20 | హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ (డీఎమ్ డివిజన్) జారీ చేసిన సర్క్యులర్‌ల ప్రకారం (నెం.33-02/2020-ఎన్ డీఎమ్-I) (ఆర్‌బీఐ ఓవర్‌డ్రాఫ్ట్ నియంత్రణ మార్గదర్శకాల ప్రకారం ఓవర్‌డ్రాఫ్ట్‌కి వర్తించే రేటు ప్రకారం ఎస్‌డీఎమ్‌ఎఫ్‌కి 2023 మార్చి 31 నాటికి వడ్డీ రేటు 7.49 శాతంగా స్వీకరించబడింది) | ₹ 22.34 | లేదు | ₹ 22.34 |
| మొత్తం | | | **₹ 151.51** | **లేదు** | **₹ 151.51** |

₹ 151.51 కోట్ల వడ్డీని చెల్లించకపోవడం/తక్కువగా చెల్లించిన ఫలితంగా ₹ 151.51 కోట్ల మేర వ్యయం తక్కువగా చూపడం జరిగింది.

### *(ఏ) జిల్లా పరిషత్ ప్రావిడెంట్ నిధిపై వడ్డీ కేటాయింపు లేకపోవడం*

జిల్లా పరిషత్ ఉద్యోగుల జిల్లా పరిషత్ ప్రావిడెంట్ నిధి (జెడ్‌పీపీఎఫ్) చందాలు, 2019-20 సంవత్సరం వరకు ప్రధాన పద్దు 8338 క్రింద జమ చేయబడ్డాయి. 2020-21 సంవత్సరం నుండి, ప్రభుత్వ ఉత్తర్వుల[57] ప్రకారం, జిల్లా పరిషత్ ఉద్యోగుల జీపీఎఫ్ లావాదేవీలు వడ్డీ చెల్లించాల్సిన డిపాజిట్ ఖాతా ప్రధాన పద్దు 8009 క్రింద వర్గీకరించడం జరుగుతుంది.

వ్యక్తిగత ప్రావిడెంట్ ఫండ్ ఖాతాలను సంబంధిత జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి నిర్వహిస్తారు. పదవీ విరమణ/మరణం/రాజీనామా చేసిన జిల్లా పరిషత్ ఉద్యోగులకు వారి క్రెడిట్‌లో బకాయి ఉన్న పీఎఫ్ నిల్వలను తుది చెల్లింపులుగా సేకరించిన వడ్డీతో పాటు చెల్లిస్తున్నారు. జెడ్‌పీపీఎఫ్ ఖాతాలోని చందాలు వడ్డీని కలిగి ఉన్న డిపాజిట్ ఖాతాలలో జమ చేయబడినందున, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు జీపీఎఫ్ చందాలు ప్రధాన పద్దు 8009 కింద జమ చేసిన విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ చందాలపై వడ్డీని చెల్లించవలసి ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల కోసం ప్రధాన పద్దు 2049 క్రింద కేటాయింపులు చేయబడుతున్న వార్షిక కాలానుగుణ సర్దుబాట్ల ద్వారా ప్రతి ఆర్థిక సంవత్సరం చివరిలో వడ్డీ జమ చేయడమవుతుంది.

అయితే, రాష్ట్ర ప్రభుత్వం 2022-23 సంవత్సరం వరకు వార్షిక సర్దుబాట్ల ద్వారా లేదా వార్షిక ప్రాతిపదికన ఇతరాల ద్వారా జెడ్‌పీపీఎఫ్ చందా ఖాతాల క్రెడిట్‌కు బకాయి ఉన్న నిల్వలపై వడ్డీని జమ చేయలేదని గమనించడమైంది.

ఏపీఎఫ్‌సీ సంపుటి I, అధికరణం 303 ప్రకారం, రాష్ట్ర ప్రభుత్వం జెడ్‌పీపీఎఫ్ నిధుల కోసం బ్యాంకరుగా వ్యవహరిస్తుందని పేర్కొనడం గమనార్హం. జెడ్‌పీపీఎఫ్/చందాదారుల పీఎఫ్ ఖాతాలకు వార్షిక ప్రాతిపదికన వడ్డీని కేటాయించకపోవడం, జమ చేయకపోవడం వల్ల ఈ ఖాతాపై చెల్లింపు బాధ్యతలు పేరుకుపోతాయి. వడ్డీకి సంబంధించిన పూర్తి సమాచారాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందించనందున, 2023 మార్చి చివరివరకు జరిగిన తనిఖీలో జెడ్‌పీపీఎఫ్ ఖాతాలకు సంబంధించిన వడ్డీకి సంబంధించిన చెల్లించాల్సిన మొత్తాన్ని నిర్ధారించడం సాధ్యం కాలేదు.

[57] 2019 ఆగస్టు 14 న ఆర్థిక (నగదు & ఋణ నిర్వహణ) శాఖ జారీ చేసిన జీ.ఓ.ఎమ్ఎ.99

జెడ్‌పీపీఎఫ్‌ల ఖాతాలపై వడ్డీకి సంబంధించిన బాధ్యతను ప్రభుత్వం కాలానుగుణంగా లేదా బడ్జెట్ అంచనాలలో తగిన కేటాయింపులు చేయడం ద్వారా విడుదల చేయనందున, రాబోయే సంవత్సరాల్లో రెవెన్యూ వ్యయం/రెవెన్యూ లోటుతో పాటు నిబద్ధ చెల్లింపు బాధ్యత పేరుకుపోవడం కూడా ఉంది.

## 4.3 చెల్లించవలసిన రాష్ట్ర బకాయిలు

రాష్ట్ర ప్రభుత్వం చెల్లించవలసిన మొత్తాలు, అసంపూర్తిగా ఉన్న మూలధన పనుల జాబితాతో పాటు 2023 మార్చి చివరి వరకు చెల్లించవలసిన మొత్తాల వివరాలు ఆర్థిక పద్దులలో అనుబంధం - IXలో చూపించడం జరుగుతుంది. 2023 మార్చి చివరి నాటికి వివిధ పనులు మరియు ప్రాజెక్టుల క్రింద ₹ 27,630.30 కోట్ల మొత్తం రాష్ట్ర ప్రభుత్వం చెల్లించవలసి ఉందని గమనించడమైనది. వివరాల **పట్టిక 4.2** లో చూపడమైనది.

**పట్టిక 4.2: 2023 మార్చి నాటికి చెల్లించవలసిన మొత్తాలు**

| క్ర. సం | వివరాలు | పనులు/ప్రాజెక్టులు/సంస్థల సంఖ్య | చెల్లించవలసిన మొత్తం (₹ కోట్లలో) |
|---|---|---|---|
| 1 | విద్యుత్ రంగం[58] | 03 | 22,817.05 |
| 2 | నీటిపారుదల & పారుదల ప్రాంతాభివృద్ధి, వరద నియంత్రణ | 266 | 4,054.99 |
| 3 | నీటి సరఫరా పథకాలు | 102 | 310.61 |
| 4 | రోడ్లు | 120 | 240.17 |
| 5 | ఏపీఎస్ఆర్‌టీసీ | 01 | 181.33 |
| 6 | వంతెనలు | 21 | 26.15 |
| | **మొత్తం** | | **27,630.30** |

*మూలం : ఆర్థిక పద్దులు మరియు 2022-23 సంవత్సరానికి వివిధ సంస్థలు, పీఎస్‌యూల ఖాతాల నుండి సమాకూర్చిన సమాచారం. **గమనిక**:పై సమాచారం రాష్ట్ర శాఖలు, సంస్థలు మొదలైన వాటి ద్వారా రూపొందించబడిన సమాచారం ఆధారంగా తయారు చేయబడింది మరియు ఇది సమగ్రమైనది కాదు.*

## 4.4 పథకాల అమలు సంస్థలకు నేరుగా నిధులు బదలాయించడం

వివిధ పథకాలు, కార్యక్రమాల అమలు కోసం భారత ప్రభుత్వం గణనీయమైన మొత్తంలో నిధులను నేరుగా రాష్ట్ర స్థాయిలో అమలు చేసే సంస్థలకు/ప్రభుత్వేతర సంస్థలకు బదిలీ చేస్తుంది. ఈ బదిలీల వివరాలు ఆర్థిక పద్దులలోని సంపుటి II, అనుబంధం VI లో చూపించడం జరుగుతుంది. ఈ నిధులను రాష్ట్ర బడ్జెట్/రాష్ట్ర ఖజానా వ్యవస్థ ద్వారా బదిలీ చేయని కారణంగా ఈ నిధుల విడుదల లేదా సంబంధిత ఖర్చులు ఆర్థిక పద్దులలో నమోదు కావు.

2022-23 సంవత్సరంలో, భారత ప్రభుత్వం ₹ 15,962.92 కోట్లను వివిధ కేంద్ర పథకాలు/కార్యక్రమాలకు సంబంధించి రాష్ట్ర బడ్జెట్ ద్వారా కాకుండా నేరుగా రాష్ట్ర స్థాయిలో పథకాలు అమలు చేసే సంస్థలు/ప్రభుత్వేతర సంస్థలకు బదిలీ చేసింది.

2018-23 మధ్య కాలంలో అమలు చేస్తున్న సంస్థలకు నేరుగా బదిలీ చేసిన నిధుల వివరాలు ***పటం 4.1***లో ఇవ్వడమైనది.

---

[58] ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ - ₹ 14,352.97 కోట్లు; ఆంధ్రప్రదేశ్ మధ్య ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ - ₹ 4,047.76 కోట్లు; ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ - ₹ 4,416.32 కోట్లు




ప్రధానంగా ఎమ్ఎన్ఆర్ఈజీఏ (₹5,173.34 కోట్లు), ఆయుష్మాన్ భారత్-ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య యోజన (పీఎమ్‌జెఏవై) (₹ 480.89 కోట్లు), భారీ ఔషద పార్కుల ప్రమోషన్ (₹ 225కోట్లు), క్రింద ప్రత్యక్ష బదిలీలు పెరిగాయి.

***మూలం***: *ఆర్థిక పద్దులు 2022-23*

2022-23 సంవత్సరంలో వివిధ అభివృద్ధి పథకాల అమలుకు భారత ప్రభుత్వం నుండి నేరుగా ₹100 కోట్లకు పైగా నిధులను పొందిన సంస్థల వివరాలు **పట్టిక 4.3** లో చూపడమైనది.

**పట్టిక 4.3: 2022-23 సంవత్సరంలో భారత ప్రభుత్వం నుండి నేరుగా (₹ 100 కోట్లకు పైగా) నిధులు పొందిన సంస్థలు**

**(₹ కోట్లలో)**

| క్రమ సంఖ్య | భారత ప్రభుత్వ పథకాలు | అమలు చేసే సంస్థలు | 2022-23 లో భారత ప్రభుత్వం విడుదలచేసిన నిధులు |
|---|---|---|---|
| 1 | ఆహార సబ్సిడీ | ఆంధ్రప్రదేశ్, రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ | 6,635.97 |
| 2 | మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ హామీ కార్యక్రమం | కమిషనర్, పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి | 5,173.34 |
| 3 | ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పీఎమ్ – కిసాన్) | రియల్ టైమ్ గవర్నెన్స్ శాఖ, ఆంధ్రప్రదేశ్ | 2,953.39 |
| 4 | ఆయుష్మాన్ భారత్ – ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య యోజన (పీఎమ్‌జెఏవై) | డా. వైఎస్ఆర్ ఆరోగ్య శ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ – ఆయుష్మాన్ భారత్ పీఎమ్‌జెఏవై | 480.89 |
| 5 | బల్క్ డ్రగ్ పార్కుల వృద్ధి | ఆంధ్రప్రదేశ్ భారీ ఔషద మౌలికసదుపాయాల సంస్థ లిమిటెడ్ | 225.00 |

***మూలం***: *2022-23 ఆర్థిక పద్దుల ఖాతాలో అనుబంధం VI*

## 4.5 సంక్షిప్త కంటింజెంట్ బిల్లులు

నిర్దిష్ట ప్రయోజనాల కోసం ఆకస్మిక ఖర్చులను భరించే నిమిత్తం సంక్షిప్త కంటింజెంట్ (ఏసీ) బిల్లుల ద్వారా ముందస్తుగా డబ్బును పొందేందుకు ఆర్థిక నియమాలు[59]అనుమతిస్తాయి. ఏసీ బిల్లుల ద్వారా తీసుకున్న అడ్వాన్సులన్నింటినీ 90 రోజుల్లోగా సంబంధిత ఓచర్లతో సహా ధ్రువీకరించిన వివరణాత్మక కంటింజెంట్ (డీసీసీ బిల్లులు) బిల్లులను'సమర్పించడం ద్వారా సర్దుబాటు చేయాల్సి ఉంటుందని ఖజానా నియమాలు[60], ప్రభుత్వ ఉత్తర్వులు[61] నిర్దేశిస్తున్నాయి.

2022-23 సంవత్సరంలో 453 ఏసీ బిల్లుల ద్వారా ₹ 214.04 కోట్లు డ్రా చేయగా, ఒక్క 2023 మార్చిలోనే 279 ఏసీ బిల్లుల ద్వారా ₹ 23.77 కోట్లు (11.10 శాతం) డ్రా చేయడం జరిగింది. 2023 మార్చి 31 నాటికి, మొత్తం 887 ఏసీ

59 ఆంధ్రప్రదేశ్ ఆర్థిక నియమావళి సంపుటి I లోని అధికరణం 102, 108 మరియు అనుబంధం 8

60 ఆంధ్రప్రదేశ్ ఆర్థిక నియమావళి సంపుటి I లోని టిఆర్ 16 క్రింద ఉన్న ఎస్ఆర్ 18(డి)

61 ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్యలు 391, తేది 2002 మార్చి 22; మరియు 2002 ఏప్రిల్ 10న ఆర్థిక (టీఎఫ్ఆర్) శాఖ జారీ చేసిన జీ.ఓ.507

బిల్లులకు సంబంధించి ₹ 1,313.91 కోట్లకు డీసీ బిల్లులు అందలేదు.

డీసీ బిల్లులను సమర్పించని కారణంగా సర్దుబాటు చేయని ఏసీ బిల్లుల వివరాలు **పట్టిక 4.4** లో చూపడమైంది.

**పట్టిక 4.4: డీసీ బిల్లులను సమర్పించడంలో బకాయిలు**

| సంవత్సరం | సర్దుబాటు కాని ఏసీ బిల్లుల సంఖ్య | సర్దుబాటు కాని ఏసీ బిల్లుల సంఖ్య |
|---|---|---|
| **2018-19 వరకు** | 329 | 726.27 |
| **2019-20** | 85 | 51.06 |
| **2020-21** | 65 | 269.92 |
| **2021-22** | 60 | 88.57 |
| **2022-23** | 348 | 178.09 |
| **మొత్తం** | **887** | **1,313.91** |

బకాయిలో ఉన్న డీసీ బిల్లుల కాలానుక్రమన వారీగా విశ్లేషణ దిగువ **పట్టిక 4.5**లో ఇవ్వడమైనది.

**పట్టిక 4.5: బకాయిలో ఉన్న డీసీ బిల్లుల కాలానుక్రమన విశ్లేషణ**

| సంవత్సరం | సర్దుబాటు కాని ఏసీ బిల్లుల సంఖ్య | మొత్తం (₹ కోట్లలో) |
|---|---|---|
| **0 నుండి 1 సంవత్సరం** | 348 | 178.09 |
| **2 నుండి 3 సంవత్సరాలు** | 125 | 358.49 |
| **4 నుండి 6 సంవత్సరాలు** | 246 | 695.04 |
| **6 సంవత్సరాలు ఆపైన** | 168 | 82.29 |
| **మొత్తం** | **887** | **1313.91** |

పైన పేర్కొన్న విధంగా బకాయిలో ఉన్న మొత్తం డీసీ బిల్లులలో, మెజారిటీ బిల్లులు 2022-23 సంవత్సరానికి సంబంధించినవి, అయితే సర్దుబాటు కోసం బకాయిలో ఉన్న డీసీ బిల్లులలో ఎక్కువ భాగం 2018-19 సంవత్సరానికి సంబంధించినవి అని స్పష్టంగా తెలుస్తుంది.

ఇంకా, బకాయిల్లో ఉన్న మొత్తం డీసీ బిల్లులలో, సర్దుబాటు కోసం చెల్లించాల్సిన బిల్లులలో ఎక్కువ భాగం నాలుగు నుండి ఆరు సంవత్సరాల క్రితం డ్రా చేసిన ఏసీ బిల్లులకు సంబంధించినవి.

2023 మార్చి 31 సంవత్సరం చివరిలో ఏసీ బల్లుల ద్వారా చేసిన ఖర్చు పేలవమైన ప్రభుత్వ వ్యయ నిర్వహణను సూచిస్తుంది. అలానే, ఇది ప్రధానంగా బడ్జెట్ కేటాయింపులను పూర్తిగా వినియోగించడానికి ఏసీ బిల్లుల ద్వారా ఖర్చు చేసినట్లు సూచించవచ్చు. దీర్ఘకాలం పాటు అడ్వాన్సులను సర్దుబాటు చేయకపోవడం వలన దుర్వినియోగం అయ్యే ప్రమాదముంది. అందువల్ల డీసీ బిల్లులు సమర్పించేటట్లు సంబంధిత డీడీఓలచే నిశితంగా పర్యవేక్షించడం అవసరం. ఇంకా, డీసీసీ బిల్లులు రాని మేరకు, ఆర్థిక పద్దులలో చూపిన ఖర్చు సరైనదని లేదా అదే అంతిమమని నిర్ధారించలేము.

*ఈ మధ్య కాలంలో బకాయి ఉన్న ఏసీ బిల్లులను తగ్గించేందుకు ప్రత్యేక కృషి చేశామని రాష్ట్ర ప్రభుత్వం సమాధానం ఇచ్చింది. మిగిలిన ఏసీ బిల్లులను కూడా క్లియర్ చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, పేర్కొనినది.*

## 4.6 వినియోగ ధ్రువపత్రాలు

ప్రభుత్వం నిర్దిష్ట ప్రయోజనాల కోసం పలు సంస్థలకు గ్రాంట్లను ఇస్తుంది. నిర్దిష్టమైన ప్రయోజనాల కోసం గ్రాంట్లను ఇచ్చినప్పుడు, సంబంధిత ప్రభుత్వ శాఖాధికారులు గ్రాంట్లను పొందిన సంస్థల నుంచి వినియోగ ధ్రువపత్రాలను

తెప్పించుకోవాలని ఆంధ్రప్రదేశ్ ఆర్థిక నియమాలు[62] నిర్దేశిస్తున్నాయి. వచ్చిన వినియోగ ధ్రువపత్రాలను పరిశీలించిన తరువాత వాటిని ప్రధాన మహాగణకులు (ఏ&ఈ)కి సమర్పించాల్సి ఉంటుంది. ఇలా చేయడం వల్ల ఉద్దేశించిన ప్రయోజనాల కోసమే నిధులను వినియోగించినట్లు ధ్రువీకరించుకోగలిగే వీలుంటుంది.

ఆంధ్రప్రదేశ్ ఆర్థిక నియమావళి సంపుటి Iలోని అధికరణం 211-ఏ ప్రకారం, అందుకున్న గ్రాంట్స్-ఇన్-ఎయిడ్‌కు సంబంధించి వినియోగ ధ్రువపత్రాలు (యూసీలు) నిధులు జమ చేసిన తేదీ నుండి ఒక సంవత్సరం లోపు దానిని మంజూరు చేసిన అధికారికి అందించాలి.

వినియోగ ధ్రువపత్రాలను మహాగణకులకు సమర్పించాల్సిన సంబంధిత ప్రభుత్వ ఆదేశాలు/ఉత్తర్వులు అందని కారణంగా 2023 మార్చి చివరి వరకు ఉన్న యూసీల స్థితిని నిర్ధారించడం సాధ్యం కాలేదు.

సంవత్సరాలుగా గ్రాంట్-ఇన్-ఎయిడ్ ఎలా ఖర్చు చేయబడిందనే సమాచారం అందుబాటులో లేకపోవడం ఆందోళన కలిగించే విషయం, ఇది వివిధ పథకాల అమలు కోసం మంజూరు చేసే సంస్థలకు భారీగా అందించిన నిధులు, గ్రాంట్స్-ఇన్-ఎయిడ్ ద్వారా నిధులు సమకూర్చిన పథకాల ఉద్దేశిత లక్ష్యాలు సాధించబడతాయన్న భరోసా లేదు. ఐదు సంవత్సరాల నుండి అందించబడిన నిధులకు సంబంధించిన వ్యయానికి జవాబుదారీతనం లేనట్లయితే, నిధులను దుర్వినియోగం చేసే అవకాశాన్ని తోసిపుచ్చలేము.

ప్రతి సంవత్సరం సీఏజీ ఆడిట్ నివేదికలలో రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చినప్పటికీ, వినియోగ ధృవపత్రాలకు సంబంధించి మహాగణకులు పర్యవేక్షించాల్సిన సంబంధిత జీఓలు/ఉత్తర్వులను సమర్పించడంలో ఎలాంటి పురోగతి లేదు. భారీ నిధుల ప్రమేయం దృష్ట్యా. గ్రాంట్ల వినియోగం, యూసీల సమర్పణ పర్యవేక్షణకు తగిన యంత్రాంగం అవసరం.

## 4.7 వ్యక్తిగత డిపాజిట్ ఖాతాలు

### 4.7.1 వ్యక్తిగత డిపాజిట్ ఖాతాల స్వరూపం

వ్యక్తిగత డిపాజిట్ (పీడీ) ఖాతాలను రెండు రకాలుగా ఏర్పాటు చేయవచ్చు:

- ప్రభుత్వ చట్ట బద్ధమైన నిబంధనల క్రింద లేదా ఏదైనా చట్టం లేదా నియమం ప్రకారం లేదా ప్రత్యేక శాసనాల ద్వారా కలిగినటువంటి బాధ్యతలను నెరవేర్చడానికి రాష్ట్ర సంచిత నిధి నుండి నిధులను బదలాయించి ఏర్పాటు చేయవచ్చు.
- వివిధ ప్రాజెక్టులు, పథకాల అమలుకు సంబంధించిన బాధ్యతలను నిర్వర్తించడానికి సంచిత నిధి నుండి నిధులను బదలాయించి నిర్దిష్ట ప్రభుత్వ అధికారుల పేరు మీద కూడా వ్యక్తిగత డిపాజిట్ ఖాతాలను ఏర్పాటు చేయవచ్చు.

### 4.7.2 వ్యక్తిగత డిపాజిట్ ఖాతాల నిర్వహణ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక నియమావళి ప్రకారం, ఒక పథకానికి సంబంధించి చేయవలసిన ఖర్చు కోసం సంచిత నిధి నుండి బదలాయించిన నిధులను ప్రభుత్వ అధికారులు వినియోగించుకొనే ఉద్దేశ్యంతో ఈ వ్యక్తిగత డిపాజిట్

[62] 2002 ఏప్రిల్ 10న ఆర్థిక (టీఎఫ్ఆర్)శాఖ జారీ చేసిన జీఓఎమ్ఎస్ నెం. 507

ఖాతాలను ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక నియమావళిలోని అధికరణం 271 (iii) (4)[63] ప్రకారం, ఆర్థిక సంవత్సరం ముగిసేనాటికి ఉన్న వ్యక్తిగత డిపాజిట్ ఖాతాలను, సంచిత నిధి[64]లోని సంబంధిత పద్దుకు మిగులుకు ఋణాత్మక ఖర్చు (మైనస్ డెబిట్) వ్రాయడం ద్వారా మూసివేయాలి. అవసరమైతే, సాధారణ పద్ధతి[65]లో తదుపరి సంవత్సరంలో ఖాతాను తిరిగి ఏర్పాటు చేసుకోవచ్చు.

వ్యక్తిగత డిపాజిట్ ఖాతాలను తెరవడానికీ, వాటి నిర్వహణకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలను[66] జారీ చేసింది. (2019 ఆగష్టు). క్షేత్ర స్థాయిలో పథకాలు సాఫీగా అమలుపరిచే సౌలభ్యం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన వ్యక్తిగత డిపాజిట్ ఖాతాలు వాస్తవ బ్యాంకు ఖాతాలవంటివేనని ఈ ఆదేశాలలో పేర్కొనడమైంది. నిర్దేశిత అవసరాల కోసం వ్యక్తిగత డిపాజిట్ ఖాతాలకు సంచిత నిధిలోని సంబంధిత సేవా పద్దులకు ఖర్చుగా (డెబిట్) వ్రాసి వ్యక్తిగత డిపాజిట్ల'కు జమ (క్రెడిట్) చేయడం ద్వారా నిధులను సర్దుబాటు చేస్తారు. ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి ఈ ఖాతాలలో నిధులు ఏమైనా మిగిలి ఉంటే, సంబంధిత పద్దులకు మైనస్ డెబిట్ వ్రాయడం ద్వారా, వ్యక్తిగత డిపాజిట్ ఖాతాలకు డెబిట్ వ్రాసి వాటిని ల్యాప్స్ చేయాలి. ఈ ఆదేశాల ప్రకారం, ఆర్థిక శాఖ (ఆర్థిక శాఖలోని నగదు-ఋణ నిర్వహణ విభాగం) వ్యక్తిగత డిపాజిట్ ఖాతాను ప్రారంభించేందుకు అనుమతినివ్వాలి. దాని నకలును మహాగణకులు (ఏ&ఈ) కార్యాలయానికి పంపాలి.

### 4.7.3 వ్యక్తిగత డిపాజిట్ ఖాతాల స్థితి

ఆర్థిక పద్దుల ప్రకారం, 2022-23 సంవత్సరంలో నిర్వహించిన పీడీ ఖాతాల వివరాలు **పట్టిక 4.6**లో ఇవ్వడమైనది.

**పట్టిక 4.6: 2022-23 సంవత్సరంలోని నిర్వహించిన పీడీ ఖాతాల వివరాలు**

**(₹ కోట్లలో)**

| 2022 ఏప్రిల్ 1 నాటికి ప్రారంభ నిల్వ | 2022-23 లో పీడీ ఖాతాలకు బదిలీ చేసిన మొత్తం | 2022-23 లో పీడీ ఖాతాల నుండి తీసిన మొత్తం | 2022 మార్చి 31 నాటికి ముగింపు నిల్వ |
|---|---|---|---|
| 13,466.94 | 67,135.25 | 69,377.32 | 11,224.87 |

**మూలం**: *2022-23 సంవత్సరపు ఆర్థిక పద్దులు; గమనిక: ఆర్థిక పద్దులలో నిర్వహకుల వారీగా వివరాలు లభ్యం కాలేదు*

### 4.7.4 వ్యక్తిగత డిపాజిట్ ఖాతాల నిర్వహణ పై పరిశీలనలు

వ్యక్తిగత డిపాజిట్ ఖాతాలలోని క్రెడిట్ నిల్వలు రాష్ట్ర ప్రభుత్వ ఋణ బాధ్యతలను సూచిస్తాయి. వ్యక్తిగత డిపాజిట్ ఖాతాల సమీక్షలో, నిర్దిష్ట సంస్థలు (రాష్ట్ర సంచిత నిధి లేదా ల్యాప్స్‌డ్ నిధి నుండి సర్దుబాటు చేయబడిన మొత్తం కాకుండా) తమ అంతర్గత వనరులు, సేకరించిన ఋణాల నుండి లేదా వేస్ అండ్ మీన్స్ సర్దుబాటు కోసం ప్రభుత్వ ఖాతాలో (పీఎస్‌యూల పీడీ ఖాతాలు) చలాన్ల ద్వారా భారీ మొత్తాలను జమ చేసినట్లు గమనించడమైనది. 2023 మార్చి

63 1959 డిసెంబరు 31న జారీ చేసిన మెమో సంఖ్య 1596/అకౌంట్స్/5వై-4

64 ప్రత్యేక శాసనాల ద్వారా కలిగినటువంటి బాధ్యతలను నెరవేర్చడానికి చట్టం ద్వారా లేదా చట్ట ప్రభావం ఉన్న నియమాల ద్వారా ఏర్పాటు చేసిన వ్యక్తిగత ఖాతాలు మినహా

65 వాణిజ్య, పాక్షిక-వాణిజ్య స్కీమ్‌ల పనికి సంబంధించి వ్యక్తిగత డిపాజిట్ ఖాతాలు, ఒకటి కంటే ఎక్కువ ఆర్థిక సంవత్సరాల్లో లావాదేవీలు జరిపిన పథకాలను ఆర్థిక సంవత్సరం చివరిలో మూసివేయవలసిన అవసరం లేదు. అటువంటి డిపాజిట్ ఖాతాల అవసరం ముగిసినప్పుడు వాటిని మూసివేయాలి

66 2019 ఆగష్టు 14 న ఆర్థిక (నగదు & ఋణ నిర్వహణ) శాఖ జారీ చేసిన జీ.ఓ.ఎమ్ఎ.99

31 నాటికి రాష్ట్ర ప్రభుత్వం సంబంధిత సంస్థలకు ₹ 1,491.81 కోట్ల మొత్తాన్ని తిరిగి చెల్లించాల్సి ఉంది వివరాలు దిగువ **పట్టిక 4.7**లో ఇవ్వబడ్డాయి:

**పట్టిక 4.7: 2023 మార్చి 31 నాటికి బకాయి ఉన్న మొత్తం కార్పొరేషన్లు, ఇతర సంస్థలు పంపిన మొత్తాల వివరాలు**

**(₹ కోట్లలో)**

| సంస్థ పేరు | డిపాజిట్ చేసిన సంవత్సరం | జమ అయిన ప్రధాన ఖాతా | చలాన్ల ద్వారా పీడీ ఖాతాలో జమ చేసిన మొత్తం | ప్రభుత్వం తిరిగి చెల్లించిన మొత్తం (2023 మార్చి 31 నాటికి) | ప్రభుత్వం తిరిగి చెల్లించాల్సిన మొత్తం* |
|---|---|---|---|---|---|
| స్త్రీ నిధి పరపతి సహకార సమాఖ్య లిమిటెడ్ | 2019-20, 2020-21 | 8443-00-106-01-20-179-001 | 950 | 400 | 550 |
| ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ | 2022-23 | 8443-00-106-11-20-059-001 | 1,800 | 1,600 | 200 |
| ఆంధ్రప్రదేశ్ విద్యుత్ అభివృద్ధి కంపెనీ లిమిటెడ్ (ఏపీపీడీసీఎల్) | 2022-23 | 8443-00-106-01-20-164-001 | 100 | 0 | 100 |
| ఏపీ జెన్‌కో | 2022-23 | 8443-00-106-01-20-165-001 | 100 | 0 | 100 |
| ఆంధ్రప్రదేశ్ జల వనరుల అభివృద్ధి సంస్థ – గోదావరి పెన్నార్ ఇంటర్ లింకింగ్ ప్రాజెక్ట్ (ఫేజ్ – I) | 2022-23 | 8443-00-106-02-20-002-012 | 415 | 16* | 399 |
| ఆంధ్రప్రదేశ్ జల వనరుల అభివృద్ధి సంస్థ – చింతలపూడి లిఫ్ట్ నీటిపారుదల పథకం)* | 2021-22 | 8443-00-106-02-20-002-008 | 375.65 | 232.83* | 142.81 |
| **మొత్తం** | | | **6,910.65** | **5,418.84** | **1,491.81** |

*ఋణ మొత్తం నుండి అయ్యే వ్యయాన్ని సూచిస్తుంది.

రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఖాతాలోని డిపాజిట్ల విభాగంలో వడ్డీ చెల్లింపు లేని వ్యక్తిగత డిపాజిట్ ఖాతాలను నిర్వహిస్తుంది. కాబట్టి, ఈ డిపాజిట్ ఖాతాలకు జమ చేసిన పీఎస్‌యూలు/ఇతర కార్పొరేషన్లు/ఇతర సంస్థలు ప్రభుత్వ ఖాతాకు బదిలీ చేసిన నిధులపై వడ్డీని పొందలేకపోతున్నాయి.

## 4.8 ఓమ్నిబస్ చిన్న పద్దు 800 వినియోగం

పద్దులలో పెద్ద పద్దు క్రింద తగిన చిన్న పద్దు అంటూ లేని సందర్భాలలో మాత్రమే ఇతర రాబడులు, ఇతర ఖర్చుల ఓమ్నిబస్ చిన్న పద్దు 800 ను ఉపయోగించాలి. ఇటువంటి సందర్భాలు తరచూ వచ్చినపుడు, ప్రధాన మహాగణకులు (ఏ&ఈ) తో చర్చించి తగు ఆమోదం పొంది కొత్త చిన్న పద్దులను ప్రారంభించడం రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత. చిన్న పద్దు-800 క్రింద రాబడులు, ఖర్చుల వర్గీకరణ, లావాదేవీల పారదర్శకతను ప్రభావితం చేయడమేకాక, పద్దులను అస్పష్టంగా చూపుతుంది.

2022-23 లో, రాష్ట్ర ప్రభుత్వం చిన్న పద్దు 800 క్రింద రెవెన్యూ, మూలధన విభాగాలలో 43 పెద్ద పద్దుల ₹ 24,738.17 కోట్లు (క్రితం సంవత్సరంతో పోలిస్తే 68.37 శాతం పెరుగుదల) ఖర్చు చేయడమైనది. ఇది మొత్తం వ్యయంలో 11.86 శాతంగా ఉంది. 2018-23 మధ్య చేసిన మొత్తం వ్యయంలో చిన్న పద్దు 800-ఇతర ఖర్చులు క్రింద

నమోదు చేసిన వ్యయం, మొత్తం వ్యయంలో శాతంగా **పటం 4.2** లో చూపడమైనది.

**పటం 4.2: ఓమ్నిబస్ చిన్న పద్దు 800 క్రింద వ్యయం**




***మూలం:** ఆయా సంవత్సరాల ఆర్థిక పద్దులు*

2018-19 నుండి 2022-23 మధ్య కాలంలో ఏటికేడాదీ హెచ్చుతగ్గులను నమోదు చేస్తూ చిన్న పద్దు 800–'ఇతర ఖర్చుల' సరళి మొత్తం వ్యయంలో 6.17 శాతం నుండి 11.86 శాతంగా ఉంది.

2022-23 మధ్య కాలంలో ఓమ్నిబస్ చిన్న పద్దు 800–'ఇతర ఖర్చులు' క్రింద వర్గీకరించబడిన గణనీయమైన నిష్పత్తి (50 శాతం మరియు అంతకంటే ఎక్కువ)లో ఉన్న ఖర్చుకు సంబంధించిన సందర్భాలు **పట్టిక 4.8** లో ఇవ్వడమైనది.

**పట్టిక 4.8: 2022-23 సంవత్సరంలో చిన్న పద్దు 800-ఇతర వ్యయాల క్రింద చూపిన ప్రధానమైన ఖర్చులు**

**(₹ కోట్లలో)**

| ప్రధాన పద్దు | చిన్న పద్దు 800 క్రింద వ్యయం | పెద్ద పద్దు క్రింద మొత్తం వ్యయం | మొత్తం పెద్ద పద్దు వ్యయంలో 800 చిన్న పద్దు శాతం |
|---|---|---|---|
| **4875-ఇతర పరిశ్రమలపై మూలధన వ్యయం** | 105.30 | 105.30 | 100.00 |
| **5452-పర్యాటకంపై మూలధన వ్యయం** | 53.56 | 53.56 | 100.00 |
| **2801-విద్యుచ్ఛక్తి** | 15,696.42 | 18,007.97 | 87.16 |
| **2702-చిన్న తరహా నీటిపారుదల** | 60.86 | 96.66 | 62.96 |
| **4070-ఇతర పరిపాలనా సర్వేశసూలపై మూలధన వ్యయం** | 47.03 | 75.10 | 62.62 |
| **2236-పౌష్టికాహారం** | 5,427.12 | 9,108.04 | 59.59 |
| **2852-పరిశ్రమలు** | 55.48 | 98.42 | 56.37 |

***మూలం:** 2022-23 సంవత్సరాల ఆర్థిక పద్దులు*

2022-23 లో రాష్ట్ర ప్రభుత్వం 43 పెద్ద పద్దులకు సంబంధించి 2,269.40 కోట్ల (గత సంవత్సరంతో పోలిస్తే 116.09 శాతం పెరుగుదల) రాబడులను ఓమ్నిబస్ చిన్న పద్దు 800-ఇతర రాబడుల క్రింద నమోదు చేసింది. ఇది మొత్తం రాబడులలో 1.44 శాతంగా ఉన్నాయి. చిన్న పద్దు 800-ఇతర రాబడుల క్రింద గణనీయంగా నమోదు చేయబడిన రాబడులకు (ప్రధాన పద్దు క్రింద వర్గీకరించబడిన రాబడులలో 50 శాతం మరియు అంతకంటే ఎక్కువ) సంబంధించిన వివరాలు **పట్టిక 4.9** లో ఇవ్వడమైనది.

**పట్టిక 4.9: 2022-23 చిన్న పద్దు 800- ఇతర రాబడులు క్రింద చూపించిన గణనీయమైన రాబడులు**

(₹ లక్షలలో)

| పెద్ద పద్దు | చిన్న పద్దు 800 క్రింద రాబడులు | పద్దు పెద్ద క్రింద మొత్తం రాబడులు | పెద్ద పద్దు క్రింద మొత్తం రాబడులలో శాతం |
|---|---|---|---|
| 1456- పౌర సరఫరాలు | 10.00 | 10.00 | 100.00 |
| 0235-సామాజిక భద్రత, సంక్షేమం | 1.05 | 1.05 | 100.00 |
| 0701- మధ్య తరహా నీటిపారుదల | 1.22 | 1.22 | 100.00 |
| 0801- విద్యుచ్ఛక్తి | 3.92 | 3.92 | 100.00 |
| 1055-రోడ్డు రవాణా | 978.17 | 978.17 | 100.00 |
| 1054- రోడ్లు, వంతెనలు | 35.14 | 35.17 | 99.91 |
| 0425- సహకారము | 16.27 | 16.35 | 99.51 |
| 0029-భూ రెవెన్యూ | 106.89 | 109.76 | 97.39 |
| 0059-ప్రభుత్వ పనులు | 6.24 | 6.60 | 94.47 |
| 0215- నీటి సరఫరా, పారిశుధ్యం | 8.59 | 9.60 | 89.47 |
| 0401-పంట సంవర్ధనం | 3.42 | 4.11 | 83.40 |
| 0049-వడ్డీ, రాబడులు | 6.30 | 9.10 | 69.23 |
| 0700-భారీ నీటిపారుదల | 19.75 | 36.50 | 54.11 |

*మూలం: 2022-23 సంవత్సరాల ఆర్థికపద్దులు*

### 4.8.1 నిర్దిష్ట చిన్న పద్దులు అందుబాటులో ఉన్నప్పటికీ చిన్న పద్దు 800 వినియోగం

**పట్టిక 4.10** లో వివరించిన నమూనా తనిఖీ సందర్భాలలో నిర్దిష్ట చిన్న పద్దులు అందుబాటులో ఉన్నప్పటికీ ఓమ్నిబస్ చిన్న పద్దు – 800 వినియోగించడం జరిగింది.

**పట్టిక 4.10: నిర్దిష్ట చిన్న పద్దులు అందుబాటులో ఉన్నప్పటికీ/ తెరవమని ఆదేశం ఉన్నప్పటికీ ఓమ్నిబస్ చిన్న పద్దు 800 ని వినియోగించడం**

| చిన్న పద్దు 800 క్రింద వర్గీకరణ | ఉపయోగించిన ఉప పద్దు వివరణ | ఉపయోగించవలసిన సంబంధిత నిర్ధిష్ట చిన్న పద్దు | సంబంధిత నిర్దిష్ట చిన్న పద్దు వివరణ | మొత్తం (₹ కోట్లలో) |
|---|---|---|---|---|
| **రాబడులు** | | | | |
| 0029-00-800-81 | ఇతర రాబడులు | 0029-00-101 | భూ రెవెన్యూ | 96.89 |
| 0700-01-800-02/03 | ఇతర అవసరాలకు నీటి విక్రయం | 0700-01-103 | ఇతర అవసరాలకు నీటి విక్రయం | 10.78 |
| 0049-04-800-01 | ప్రభుత్వ ఉద్యోగులకు వడ్డీపై ఋణాలు | 0049-04-118 | ప్రభుత్వ ఉద్యోగులకు వడ్డీపై ఋణాలు | 3.25 |
| 0049-04-800-22 | ఇతర వడ్డీ రాబడులు | ప్రతీ పద్దులోని చిన్న పద్దు - 801 | ఖర్చు చేయని బ్యాలెన్స్‌లపై మంజూరుదారు నుండి వడ్డీ లేదా ఇతర ఆదాయాలు | 2.10 |
| 0215-01-800-02 | చీఫ్ ఇంజనీర్ (ప్రజా ఆరోగ్యం) అందించిన సేవలకు వినియోగ రుసుం | 0215-01-104/501 | వినియోగ రుసుము | 3.37 |
| 0701-01-800-81 | ఇతర రాబడులు | 0701-01-101/102/108 | నీటి అమ్మకం/పరోక్ష రాబడులు | 1.22 |
| 0202-04-800-01 | పురావస్తు శాఖ రాబడులు | 0202-04-101 | ప్రాచీన గ్రంథాలయాలు, మ్యూజియమ్‌లు | 0.29 |

| చిన్న పద్దు 800 క్రింద వర్గీకరణ | ఉపయోగించిన ఉప పద్దు వివరణ | ఉపయోగించవలసిన సంబంధిత నిర్దిష్ట చిన్న పద్దు | సంబంధిత నిర్దిష్ట చిన్న పద్దు వివరణ | మొత్తం (₹ కోట్లలో) |
|---|---|---|---|---|
| వ్యయం | | | | |
| 2801-80/05-800-04/05/06/11/16 | ఏపీ ట్రాన్స్‌కో, ఏపీ డిస్కమ్‌లు, ఏపీ విద్యుత్ పెట్టుబడి సంస్థలకు సహాయం | 2801-80-101 | విద్యుత్తు బోర్డులకు సహాయం | 8,583.33 |
| 2801-05-800 | వైఎస్ఆర్ తొమ్మిది గంటల ఉచిత విద్యుత్ సరఫరా | 2801-05 | 2801-05 క్రింద ప్రతి పథకానికి ప్రత్యేక చిన్న పద్దు ఉండాలి | 7,113.09 |
| 2401-00-800 | అన్ని వ్యవసాయ సంబంధిత పథకాలు | 2401-103/104/108/109/114/119 | ఆయా రకాల పంటల క్రింద పథకాలను అమలు చేయుట | 846.20 |
| 2225-01-800 | ఎస్‌సీ కుటుంబాలకు ఉచిత విద్యత్ సరఫరా | 2801-05 | 2801-05 క్రింద: ప్రతి పథకానికి ప్రత్యేక చిన్న పద్దు ఉండాలి | 292.49 |
| 2210-80-800-11-06 | ఔషధ, మందుల కేంద్రీకృత కొనుగోలు | 2210-01-104 | మందుల దుకాణాలు, డిపోలు | 104.33 |
| 2216-03-800 | ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (గ్రామీణ) | 2216-03 | పథకం యొక్క ప్రతి తరగతి సంబంధిత ఉప ప్రధాన పద్దు క్రింద చిన్న పద్దు ఉంటుంది | 80.00 |
| 2250-00-800-11-08 | శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో అభివృద్ధి పనులు | 2250-00-103 | పుణ్యక్షేత్రాలు, దేవాలయాలు మొదలైన వాటి సంరక్షణ | 70.00 |
| 2852-80-800 | పారిశ్రామిక అభివృద్ధి ప్రోత్సాహకాలు | 2852-80-104 | పారిశ్రామికాభివృద్ధి | 55.48 |
| 2701-80-800-07 | బృహత్ ప్రణాళికతో సహా చిన్న తరహా నీటిపారుదల పథకాలపై పరిశోధన | 2701-80-005 | విచారణ | 38.42 |
| 2701-80-800-07 | సాధారణ పరిపాలన, చీఫ్ ఇంజనీర్, చిన్న తరహా నీటిపారుదల | 2701-80-001 | నిర్దేశం మరియు పరిపాలన | 22.44 |
| 4225-02/80-800 | సమీకృత నివాసయోగ్య పాఠశాలల కోసం భవనాల నిర్మాణం, వసతి గృహాలు, నివాసయోగ్య పాఠశాలల కోసం భవనాల నిర్మాణం | 4225-00-277 | విద్య | 18.92 |
| 5475-00-800-11/13/43 | కొత్తగా ఏర్పాటైన జిల్లాల్లో ఐటీ, ఐటీ మౌలిక సదుపాయాల అభివృద్ధి | 5475-00-115 | మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఆర్థిక సహాయం | 13.33 |
| 2700-80-800-30 | ఏపీడబ్ల్యూఆర్‌డీసీకి సహాయం | 2700-80-190 | ప్రభుత్వరంగ సంస్థలకు సహాయం | 5.68 |

చిన్న పద్దు 800 క్రింద ఎక్కువ మొత్తాలను వర్గీకరించడం ఆర్థికాంశాలు నివేదనలో పారదర్శకతను ప్రభావితం చేస్తుంది. ఎందుకంటే, ఇది వివిధ ప్రభుత్వ కార్యకలాపాలపై ఉన్న సమాచారాన్ని విడివిడిగా ప్రత్యేకంగా పద్దులలో చూపించరు. అలాగే, కేటాయింపు ప్రాధాన్యతలు, ఖర్చుల నాణ్యతకు సంబంధించిన సహేతుకమైన విశ్లేషణను వక్రీకరిస్తుంది.

*చిన్న పద్దు-800 కింద ఖర్చుల వర్గీకరణను తగ్గించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ధృడమైన ప్రయత్నాలు చేసిందని మరియు చిన్న పద్దు-800 కింద నమోదు చేసిన వ్యయాన్ని గణనీయంగా తగ్గించిందని రాష్ట్ర ప్రభుత్వం బదులిచ్చింది. చిన్న పద్దు 800 కింద ఖర్చు చేయబడినప్పటికీ, ఖర్చు వివరాలు ఉప పద్దు, వివరణాత్మక పద్దుల ద్వారా సంగ్రహించబడినందున ఎటువంటి సమాచారాన్ని మినహాయించలేదని కూడా పేర్కొంది. 2023-24లో నిర్వహించబడిన చిన్న పద్దు 800 యొక్క మిగిలిన అన్ని అంశాలను గుర్తించడానికి బడ్జెట్ ఉపసంచాలకులు*

*నేతృత్వంలోని ప్రత్యేక బృందం ప్రధాన మహాగణకులు (ఏ&ఈ)తో సంప్రదించి సరైన పద్దు కేటాయించడానికి నామినేట్ చేయబడింది. మరియు అలాంటి అంశాలు2023-24 సంవత్సరంలో 2024 మార్చి చివరి నాటికి ఖాతాలలో ప్రతిబింబించవని పేర్కొంది.*

## 4.9 అనామతు, జమల నిల్వలు

ఏదైనా కారణం వలన లావాదేవీలను వాటి అసలు పద్దులో నమోదు చేయటం వీలుకాని సందర్భాలలో ముందుగా అనామతు పద్దుల్లో నమోదు చేస్తారు. అంతిమంగా వీటిని అసలు పద్దులోకి తీసుకున్నప్పుడు మైనస్ డెబిట్ ద్వారా గానీ మైనస్ క్రెడిట్ ద్వారా గానీ సర్దుబాటు చేస్తారు. అనామతు పద్దులలోని మొత్తాలు సర్దుబాటు కాకుండా ఉండిపోతే వాటి నిల్వలు పేరుకుపోయి, ఆ మేరకు ప్రభుత్వ ఆదాయ, వ్యయాలు తగ్గించి చూపడం జరుగుతుంది.

జమల పద్దులలో సర్దుబాటు చేసేందుకు చేపట్టే అన్ని లావాదేవీలు ఉంటాయి. ఈ పద్దుల క్రింద డెబిట్లను లేదా క్రెడిట్లను అంతిమంగా పద్దులు ఒకే సర్కిల్‌లో గానీ వేరే సర్కిల్‌లో గానీ సంబంధిత క్రెడిట్లు లేదా డెబిట్ల ద్వారా సర్దుబాటు చేయడం జరుగుతుంది.

ఆర్థిక పద్దులు అనామతు, జమలలో నికర నిల్వలను చూపిస్తాయి. డెబిట్, క్రెడిట్ నిల్వలను సమగ్రంగా కూడడంతో ఈ పద్దులలో ఉన్న నికర నిల్వలను లెక్కిస్తారు. గడిచిన మూడు సంవత్సరాలలో ముఖ్యమైన అనామతు, జమల క్రింద ఉన్న నిల్వల స్థితిని **పట్టిక 4.11** లో చూపడమైనది.

**పట్టిక 4.11: అనామతు మరియు జమల పద్దులలో నిల్వలు**

**(₹ కోట్లలో)**

| చిన్న పద్దు | 2020-21 | | 2021-22 | | 2022-23 | |
|---|---|---|---|---|---|---|
| పెద్ద పద్దు 8658 - అనామతు | డెబిట్ | క్రెడిట్ | డెబిట్ | క్రెడిట్ | డెబిట్ | క్రెడిట్ |
| 101- పీఏఓ అనామతు | 103.18 | 23.85 | 87.15 | 52.82 | 92.49 | 4.41 |
| నికర నిల్వ | డెబిట్ 79.33 | | డెబిట్ 34.33 | | డెబిట్ 88.08 | |
| 102 - అనామతు ఖాతా -సివిల్ | 436.71 | 1,862.94 | 797.36 | 339.39 | 275.62 | 173.82 |
| నికర నిల్వ | క్రెడిట్ 1,426.23 | | డెబిట్ 457.97 | | డెబిట్ 101.80 | |
| 107 - నగదు సర్దుబాటు అనామతు పద్దు | 0 | 0.45 | 0 | 0.45 | 0 | 0.45 |
| నికర నిల్వ | క్రెడిట్ 0.45 | | క్రెడిట్ 0.45 | | క్రెడిట్ 0.45 | |
| 109 - రిజర్వు బ్యాంకు అనామతు - ప్రధాన కార్యాలయము | 14.2 | 8.50 | 14.19 | 8.50 | 13.02 | 8.17 |
| నికర నిల్వ | డెబిట్ 5.70 | | డెబిట్ 5.69 | | డెబిట్ 4.85 | |
| 110 - రిజర్వు బ్యాంకు అనామతు- సీఏఓ | 148.54 | 71.18 | 178.94 | 71.38 | 163.54 | 70.34 |
| నికర నిల్వ | డెబిట్ 77.36 | | డెబిట్ 107.56 | | డెబిట్ 93.20 | |
| 112 - మూలం వద్ద మినహాయించిన పన్ను (టీ.డీ.ఎస్) అనామతు | 886.67 | 2,044.16 | 0 | 1,452.69 | 0 | 1,450.49 |
| నికర నిల్వ | క్రెడిట్ 1,157.50 | | క్రెడిట్ 1,452.69 | | క్రెడిట్ 1,450.49 | |
| 123 - ఏ.ఐ.ఎస్. అధికారుల సామూహిక బీమా పథకం | 0 | 0.48 | 0 | 0.42 | 0 | 0.45 |
| నికర నిల్వ | క్రెడిట్ 0.48 | | క్రెడిట్ 0.42 | | క్రెడిట్ 0.45 | |

| చిన్న పద్దు | 2020-21 | | 2021-22 | | 2022-23 | |
|---|---|---|---|---|---|---|
| 139 - జీఎస్‌టీ-మూలం వద్ద మినహాయించిన పన్ను అనామతు | అందుబాటులో లేదు | అందుబాటులో లేదు | 0 | 152.14 | 0 | 74.78 |
| నికర నిల్వ | అందుబాటులో లేదు | | క్రెడిట్ 152.14 | | క్రెడిట్ 74.78 | |
| పెద్దపద్దు 8782-నగదు జమలు | | | | | | |
| 102 – పీడబ్ల్యూ జమలు | 76,007.40 | 75,318.10 | 76,007.40 | 75,313.17 | 75,981.24 | 75,286.95 |
| నికర నిల్వ | డెబిట్ 689.30 | | డెబిట్ 694.23 | | డెబిట్ 694.29 | |
| 103 – అటవీ జమలు | 439.12 | 617.42 | 439.16 | 617.43 | 439.16 | 617.43 |
| నికర నిల్వ | క్రెడిట్ 178.27 | | క్రెడిట్ 178.27 | | క్రెడిట్ 178.27 | |

***మూలం:*** *ఆయా సంవత్సరాల ఆర్థిక పద్దులు*

### 4.9.1 పే & అకౌంట్స్ కార్యాలయ అనామతు

వివిధ ప్రభుత్వాల మధ్య జరిగిన లావాదేవీలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వ పీఏఓ, కేంద్రపాలిత ప్రాంతాల ప్రత్యేక గణకాధికారులు, అకౌంటెంట్స్ జనరల్ పద్దు పుస్తకాలలో ఏదైనా పీఏఓతో నిర్వహించిన లావాదేవీలను తాత్కాలికంగా నమోదు చేయడానికి ఈ చిన్న పద్దును ఉపయోగిస్తారు. లావాదేవీలను పరిష్కరించుకోవలసిన ఉన్న ప్రతి గణకాధికారి కోసం ఈ చిన్నపద్దు క్రింద విడిగా ఉప పద్దులను తెరుస్తారు. భారత రిజర్వ్ బ్యాంకు ద్వారా కేంద్ర మంత్రిత్వ శాఖలు/ఇతర కేంద్ర పాలిత ప్రాంతాల నుండి రాష్ట్రానికి వచ్చే మొత్తాల సర్దుబాటు కోసం ఈ చిన్న పద్దును నిర్వహిస్తారు. ఈ పద్దు క్రింద ఉన్న డెబిట్ నిల్వలు సదరు పీఏఓ ఇతరుల తరపున చేసిన చెల్లింపులు ఇంకా వసూలు కావలసి ఉందనీ, క్రెడిట్ నిల్వలు చెల్లించవలసిన మొత్తాలనూ సూచిస్తాయి.

ఈ పద్దు క్రింద 2023 మార్చి 31 నాటికి, ₹ 92.49 కోట్ల డెబిట్ నిల్వ ఉంది. (గత సంవత్సరం కంటే ₹ 5.34 కోట్లు పెరిగింది) క్రెడిట్ నిల్వ ₹ 4.41 కోట్లు (గత సంవత్సరం కంటే ₹ 48.41 కోట్లు) తగ్గింది. ఈ ఖాతా క్రింద పీఏఓ కేంద్ర పింఛన్లు, ఆర్థిక మంత్రిత్వ శాఖ (₹ 44.83 కోట్లు), ప్రాంతీయ పీఏఓ, నౌకాయాన, రవాణా మంత్రిత్వ శాఖ (₹ 54.11 కోట్లు)ల వంటి ప్రధాన సంస్థల నుండి రాష్ట్ర ప్రభుత్వానికి నగదు రావలసి ఉంది. పీఏఓ గనుల శాఖ, న్యూఢిల్లీ (₹ 4.40 కోట్లు) రాష్ట్ర ప్రభుత్వంకు చెల్లించాల్సి ఉంది.

### 4.9.2 అనామతు పద్దు (సివిల్)

ఖర్చులు, రాబడులకు సంబంధించిన లావాదేవీలను తగిన సమాచారం/ పత్రాలు అనగా చలాన్లు, ఓచర్లు మొదలైనవి లేని కారణంగా సంబంధిత వాస్తవ పద్దుల క్రింద నమోదు చేయలేనప్పుడు, అలాంటి వాటిని తాత్కాలికంగా ఈ అనామతు పద్దు క్రింద చూపడానికి మహాగణకులు ఈ పద్దును నిర్వహిస్తారు. రాబడులను ఈ పద్దుకు క్రెడిట్ చేసి ఖర్చులను డెబిట్ చేస్తారు. అవసరమైన సమాచారం అందిన తరువాత మైనస్ క్రెడిట్, మైనస్ డెబిట్ చేయటం ద్వారా వాటిని సర్దుబాటు చేస్తారు. ఈ పద్దు క్రింద ఉన్న డెబిట్ నిల్వలు, నిర్దిష్ట వివరాలు లేని కారణంగా వాటిని సంబంధిత వాస్తవ పద్దుకు డెబిట్ చేయలేకపోవటాన్ని సూచిస్తాయి. అలాగే కొన్ని రాబడులను తగిన వివరాలు లేని కారణంగా సంబంధిత వాస్తవ రాబడి పద్దుకు జమ చేయలేకపోవటాన్ని క్రెడిట్ నిల్వలు సూచిస్తాయి.

2023 మార్చి 31 నాటికి, ఈ పద్దు క్రింద ప్రధానమైన డెబిట్ నిల్వ ₹ 275.62 కోట్లు మరియు క్రెడిట్ నిల్వ ₹ 173.82 కోట్లు. ఇది వరుసగా ₹ 521.74 కోట్లు, ₹ 165.57 కోట్ల మేర తగ్గింది. 2023 మార్చి 31 వరకు తుంగభద్ర

ప్రాజెక్ట్ వర్గీకరించని అనామతుకు క్రింద ప్రధాన డెబిట్ నిల్వ ₹ 203.40 కోట్లు సంబంధించినవి. ఇతర అంశాల చెల్లింపులకు ప్రధాన క్రెడిట్ నిల్వ ₹ 67.96 కోట్ల, ₹ 64.48 కోట్లు వర్గీకరించని అనామతుకు సంబంధించినవిగా ఉన్నాయి.

### 4.9.3 రిజర్వు బ్యాంకు అనామతు – సెంట్రల్ అకౌంట్స్ కార్యాలయం

ఋణాలు, సహాయక గ్రాంట్లు మొదలైనవాటి మంజూరు కారణంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య గణనీయంగా నిల్వల బదిలీ జరిగినపుడు అటువంటి లావాదేవీలను వాటి వాస్తవ పద్దులోకి తీసుకునే ముందు, ఈ చిన్న పద్దులో నమోదు చేయటం జరుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వానికి ఋణం మంజూరైన సందర్భంలో, సంబంధిత మంత్రిత్వ శాఖలోని పీఏఓ కార్యాలయం నుంచి మంజూరు ఉత్తర్వులు అందగానే రాష్ట్ర మహాగణకులు ఆ మేరకు ఎమ్‌హెచ్ 8658 అనామతు పద్దు 110 ఆర్‌బీఎస్ (సీఏఓ)కు డెబిట్ చేసి ఎమ్‌హెచ్ 6004 - కేంద్ర ప్రభుత్వం నుంచి ఋణాలు, అడ్వాన్సుల పద్దుకు క్రెడిట్ ఇచ్చి, సీఏఎస్, ఆర్‌బీఐ, నాగపూర్ నుండి సర్దుబాటు మెమో కోసం వేచి చూస్తారు. సీఏఎస్, ఆర్‌బీఐ, నాగపూర్ నుండి సర్దుబాటు మెమో అందిన మీదట, ఆ రాష్ట్ర ఎమ్‌హెచ్(మైనర్ పద్దు 110) 8675-ఆర్‌బీడీ-చిన్న పద్దు 106కు మైనస్ డెబిట్ చేయడం ద్వారా అనామతు పద్దును సర్దుబాటు చేస్తారు. ఈ చిన్న పద్దు క్రింద క్రెడిట్ నిల్వ, ఋణం చెల్లింపు దాని వాస్తవ పద్దులో నమోదవ్వలేదని, డెబిట్ నిల్వ కేంద్రం నుంచి అందిన ఋణం సంబంధిత ఋణ పద్దు (ఎమ్‌హెచ్ 6004) క్రింద నమోదు కాలేదని అర్థం.

2023 మార్చి 31 నాటికి ఈ అనామతు పద్దులు డెబిట్, క్రెడిట్ నిల్వలు వరుసగా ₹ 163.54 కోట్లు (గత సంవత్సరం కంటే ₹ 15.40 కోట్లు తగ్గాయి), ₹ 70.34 కోట్లు (₹ 1.24 కోట్లు తగ్గాయి) వీటిని సర్దుబాటు చేయవలసి ఉంది.

### 4.9.4 మూలం వద్ద పన్ను మినహాయింపు (టీడీఎస్) అనామతు

రాష్ట్రప్రభుత్వ పద్దులను సంకలనం చేసి సమర్పించే ఖజానా అధికారులు/రాష్ట్ర చెల్లింపు, ఖాతాల అధికారులు/ఇతర శాఖాధికారులు రాష్ట్ర ప్రభుత్వ సెక్యూరిటీలపై వడ్డీ చెల్లింపులు, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల జీతాల బిల్లులు, ఫించను బిల్లులు మొదలైనవాటి నుండి వసూలు చేసే 'మూలం వద్ద మినహాయించిన ఆదాయపు పన్ను' మొత్తాలను ఉంచడం కోసం ఈ చిన్న పద్దును నిర్వహిస్తారు. అలాగే, రిజర్వు బ్యాంకుకు చెందిన ప్రజా ఋణ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ సెక్యూరిటీలకు సంబంధించి మహాగణకుల కార్యాలయంలో నమోదైన వడ్డీ చెల్లింపులపై మినహాయించిన మూలం వద్ద పన్ను మొత్తాలను కూడా ఈ పద్దులో నమోదు చేస్తారు. ఇది కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు, జోనల్ అక్కౌంట్స్ అధికారులతో చెక్కులు, బ్యాంకు డ్రాఫ్టుల ద్వారా లావాదేవీలను వెసులుబాటును కల్పిస్తుంది.

2023 మార్చి 31 నాటికి 8658-112-టీడీఎస్ అనామతు పద్దు క్రింద రాష్ట్ర ప్రభుత్వం ₹ 1,450.49 కోట్ల క్రెడిట్ నిల్వ ఉంది. ఇది రాష్ట్రం వసూలు చేసిన పన్ను ఇంకా కేంద్ర ప్రభుత్వానికి బదిలీ చేయలేదని సూచిస్తుంది.

### 4.9.5 జీఎస్‌టీ – మూలం వద్ద మినహాయించిన పన్ను (టీడీఎస్) అనామతు

ఈ చిన్నపద్దు కేంద్ర ప్రభుత్వ పీఏఓ, కేంద్రపాలిత ప్రాంతాల ప్రత్యేక పద్దులు, రాష్ట్ర మహాగణకుల పద్దు పుస్తకాలలో మూలం వద్ద మినహాయించబడిన వస్తు, సేవా పన్ను (జీఎస్‌టీ) ఖాతాపై రాబడులను, రెవెన్యూ శాఖ ఎప్పటికప్పుడు జారీ చేసే సూచనల మేరకు, కేంద్రప్రభుత్వ పరోక్ష పన్నులు, సుంకాలు(సీబీఐసీ)లు లావాదేవీలను పరిష్కరించుకునేందుకు ఉద్దేశించబడింది.

2023 మార్చి 31 నాటికి, '8658-139 - టీడీఎస్ అనామతు పద్దు ' క్రింద రాష్ట్ర ప్రభుత్వం ₹ 74.78 కోట్ల క్రెడిట్ నిల్వని

కలిగి ఉంది. ఇది రాష్ట్ర ప్రభుత్వం మూలం వద్ద మినహాయించిన పన్ను ఇంకా సీబీఐసీకి జమ చేయలేదని సూచిస్తుంది.

### 4.9.6 జమలకు సంబంధించిన పద్దులు

రాష్ట్ర ప్రభుత్వ ప్రజా పనులు, అటవీ శాఖలలో శాఖాధికారులు డివిజన్‌లలో రాబడులు, చెల్లింపులను నిర్వహించడానికి అధికారం కలిగి ఉంటారు. ఆ మేరకు, వారు '8782- నగదు జమలు పద్దును నిర్వహిస్తున్నారు. ఈ పద్దు క్రింద నికర డెబిట్ నిల్వ ప్రజా పనులు శాఖ ద్వారా ఖజానా/బ్యాంక్‌లో ఎక్కువ నగదు జమను సూచిస్తుంది. అయితే, ఈ పద్దు క్రింద నికర క్రెడిట్ నిల్వ సొమ్ము చేసుకోని చెక్కులు లేదా ఇతర ఖాతాల అధికారులతో డివిజన్‌లు సర్దుబాట్లు చేయాల్సిన అంశాలను సూచిస్తుంది.

2023 మార్చి 31 నాటికి ప్రజా పనులు డివిజన్ క్రింద ₹ 694.29 కోట్ల డెబిట్ నిల్వ, అటవీ పనుల జమలు క్రింద ₹ 178.27 కోట్ల క్రెడిట్ నిల్వ ఉంది.

## 4.10 భారత ప్రభుత్వ అకౌంటింగ్ ప్రమాణాల అమలు

భారత రాజ్యాంగంలోని 150వ అధికరణం ప్రకారం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పద్దుల రూపాన్ని భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ సలహా మేరకు భారత రాష్ట్రపతి నిర్దేశించవచ్చు. ఈ నిబంధనను అనుసరించి, భారత రాష్ట్రపతి ఇప్పటి వరకు మూడు భారత ప్రభుత్వ అకౌంటింగ్ ప్రామాణికాల (ఐజీఏఎస్) ను నిర్దేశించారు. 2022-23లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ద్వారా ఈ ప్రామాణికాల పాటింపు, అందులోని లోటుపాట్లను **పట్టిక 4.12** లో వివరించడం జరిగింది.

**పట్టిక 4.12: అకౌంటింగ్(ఖాతాల తనిఖీ) ప్రామాణికాల పాటింపు**

| అకౌంటింగ్ ప్రమాణం | ఐజీఏఎస్ సారాంశం | రాష్ట్ర ప్రభుత్వం ప్రమాణాల పాటింపు | ప్రమాణాల పాటింపులో లోటుపాట్లు |
|---|---|---|---|
| ఐజీఏఎస్.1: *ప్రభుత్వం ఇచ్చిన పూచీకత్తులు– వాటి వెల్లడికి అవసరమైన అంశాలు* | ఈ ప్రమాణం ప్రకారం ప్రభుత్వం తన ఆర్థిక నివేదికలలో సంవత్సరంలో కొత్తగా ఇచ్చిన, తొలగించినవి, చేసినవి, విడుదల చేసినవి, సంవత్సరం చివరిలో బాకీ ఉన్న పూచీకత్తుల వివరములతో పాటుగా, పూచీకత్తు ఇచ్చిన గరిష్ట మొత్తం పొందుపరచవలసి ఉంటుంది. | పాటించలేదు (ఆర్థిక పద్దుల్లోని నివేదిక 9, 20) | రంగాల వారీగా వివరాలు వెల్లడించినప్పటికీ, తరగతుల వారీగా వివరాలు పొందుపరచలేదు. ప్రభుత్వం సంవత్సరంలో ఇచ్చిన హామీల గరిష్ట మొత్తాన్ని వెల్లడించింది, అయితే, అమలు చేయబడిన హామీల సంఖ్య వంటి వివరణాత్మక సమాచారం అందించలేదు. కాబట్టి ఆ మేరకు ఈ పట్టికలు అసంపూర్తిగా ఉన్నాయి (పూచీకత్తులపై మరిన్ని ఆడిట్ పరిశీలన కొరకు **పేరా 2.8**ను పరిశీలించండి). |
| ఐజీఏఎస్.2: *సహాయక గ్రాంట్ల అకౌంటింగ్ మరియు వర్గీకరణ* | సహాయక గ్రాంట్లను వాటి తుది వినియోగంతో సంబంధం లేకుండా మంజూరు చేసే వారి ఖాతాలలో రెవెన్యూ వ్యయం చేసినట్టు, తీసుకున్నవారి ఖాతాలలో రెవెన్యూ రాబడి క్రింద జమ చేసుకోవలసి ఉంటుంది. | పాటించలేదు (ఆర్థిక పద్దుల్లోని నివేదిక 10) | రాష్ట్ర ప్రభుత్వం 2022-23లో బడ్జెట్ కేటాయింపు చేసి జీఐఏ మొత్తాన్ని ₹ 2.70 కోట్ల సహాయక గ్రాంట్లను రెవెన్యూ విభాగంలో కాకుండా, మూలధన విభాగంలో వర్గీకరించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం వస్తు రూపేణా ఇచ్చిన సహాయక గ్రాంట్ల సమాచారం ఇవ్వలేదు (సహాయక గ్రాంట్లను మూలధన విభాగంలో వర్గీకరించడంవలన కలిగే ప్రభావంపై మరిన్ని ఆడిట్ పరిశీలనల సమాచారం కొఱకు **పేరా 3.7.2** లో పట్టికను పరిశీలించండి). |

| అకౌంటింగ్ ప్రమాణం | ఐజిఏఎస్ సారాంశం | రాష్ట్ర ప్రభుత్వం ప్రమాణాల పాటింపు | ప్రమాణాల పాటింపులో లోటుపాట్లు |
|---|---|---|---|
| | | | ఈ ప్రమాణాన్ని పాటించకపోవడం వలన రెవెన్యూ లోటు తక్కువగానూ, మూలధన వ్యయం ఎక్కువగానూ నమోదైంది. |
| ఐజిఏఎస్ 3: *ప్రభుత్వం అందజేసిన ఋణాలు మరియు అడ్వాన్సులు* | ఈ ప్రమాణం ఆర్థిక నివేదికల్లో ప్రభుత్వం చేసిన ఋణాలు మరియు అడ్వాన్సుల గుర్తింపు, మూల్యాంకనం, మదింపు, నివేదించడానికి సంబంధించినది. ఆర్థిక నివేదికలు పూర్తిగా, ఖచ్చితత్వం మరియు ఒకే రీతిలో అకౌంటింగ్ ప్రక్రియకు ఉండేందుకు ఇది దోహదపడుతుంది. | పాటించలేదు (ఆర్థిక పద్దుల్లోని నివేదిక 18) | రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రమాణం నిర్దేశించిన ఫార్మాట్‌ను పాటించినప్పటికీ, ఇచ్చిన సమాచారం అసంపూర్తిగా ఉంది. ఎందుకంటే గడువు మించి బాకీ ఉన్న అసలు, వడ్డీ సమాచారాన్ని సమర్పించలేదు. వ్యక్తిగత ఋణగ్రహీత యొక్క నిల్వల నిర్ధారణ వివరాలు సమర్పించలేదు. (లోన్లు, అడ్వాన్సులపై మరిన్ని ఆడిట్ పరిశీలను కొఱకు **పేరా *2.5.5.2*** ను పరిశీలించండి). |

***మూలం:*** *భారత ప్రభుత్వ అకౌంటింగ్ ప్రామాణికాలు, ఆర్థిక పద్దులు*

అకౌంటింగ్ ప్రమాణాలను పాటించకపోవడం వలవ ఆర్థిక పారదర్శకతకు ఆటంకం కలిగించడమే కాకుండా ఆర్థిక నివేదికల లక్ష్యమైన ఆర్థిక స్థితి, నగదు ప్రవాహాల గురించి వాస్తవ, నిష్పక్షపాత దృక్పథాన్ని వెల్లడించడాన్ని ప్రభావితం చేస్తుంది.

## 4.11 స్వయంపాలక సంస్థల వార్షిక పద్దుల సమర్పణ

రాష్ట్ర ప్రభుత్వం నెలకొల్పిన స్వయం ప్రతిపత్తి సంస్థల పద్దుల ధ్రువీకరణను "భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ (విధులు, అధికారాలు, సేవా నిబంధనల) చట్టం, 1971" (సిఏజీ డీపీసీ చట్టం) లోని 19, 20 సెక్షన్ల ప్రకారం నిర్వహించడం జరుగుతుంది.

సిఏజీ డీపీసీ చట్టం సెక్షను 19 లేదా 20 క్రింద సిఏజీ ఆడిట్ పరిధిలో 42 స్వయం ప్రతిపత్తి సంస్థలు ఉన్నాయి. ప్రతి సంవత్సరం జూన్ 30 లోపు వాటి వార్షిక పద్దులను సిఏజీకి సమర్పించవలసి ఉంది. 2023 సెప్టెంబరు 30 నాటికి సిఏజీకి వార్షిక పద్దులను సమర్పించాల్సి ఉన్న 42 స్వయం ప్రతిపత్తి సంస్థలకు సంబంధించి పద్దుల సమర్పణలో ఏడాది నుంచి ఎనిమిదేళ్ల వరకు జాప్యం ఉంది. ఏయే సంవత్సరాలకు పద్దులను సమర్పించాలి. ఎప్పటివరకు సమర్పించాయి వంటి వివరాలు ***అనుబంధం 4.1*** లో ఇవ్వడమైనది. పద్దుల సమర్పణలో అయిన జాప్యం వివరాలు **పట్టిక 4.13** లో చూపడమైనది.

**పట్టిక 4.13: వార్షిక పద్దుల సమర్పణలో జాప్యం - సంవత్సరాల వారీగా**

| క్రమ సంఖ్య | జాప్యం (సంవత్సరాలలో) | సంస్థలు / అథారిటీల సంఖ్య | చెల్లించాల్సిన ఖాతాల సంఖ్య |
|---|---|---|---|
| **1** | సంవత్సరం వరకు | 09 | 09 |
| **2** | 2-3 | 10 | 25 |
| **3** | 4-5 | 09 | 32 |
| **4** | 6-7 | 06 | 37 |
| **5** | 8 అంతకన్నా ఎక్కువ | 08 | 80 |
| **మొత్తం** | | **42** | **183** |

సీఏజీ (డీపీసీ) చట్టం, 1971 లోని సెక్షన్ 14 మరియు 15 క్రింద ఆడిట్ పరిధిలోకి వచ్చే సంస్థల[67]ను గుర్తించడానికి గాను వివిధ సంస్థలకు ఇచ్చిన ఆర్థిక సహాయం, అటువంటి సహాయ ఉద్దేశ్యం, ఆ సంస్థల మొత్తం ఖర్చు గురించి సవివరమైన సమాచారాన్ని ప్రభుత్వం/శాఖాధిపతులు ప్రతి సంవత్సరం తప్పనిసరిగా ఆడిట్‌కు సమర్పించాలని రేగులేషన్స్ ఆఫ్ ఆడిట్ & అక్కౌంట్స్ (2020) లోని నియమం 88 నిర్దేశిస్తుంది. అయితే, రాష్ట్ర ప్రభుత్వం/ శాఖాధిపతులు వీటిని సమర్పించడం లేదు.

2023 ఆగష్టు నాటికి అటువంటి 198 అథారిటీలు/సంస్థల (1,764 ఖాతాలు), వార్షిక పద్దులను ఆడిట్‌కు సమర్పించలేదు. గతంలో సమర్పించిన పద్దుల ఆధారంగా, పద్దులు ఎప్పటివరకు సమర్పించవలసి ఉంది, సమర్పించినవి వంటి వివరాలు **అనుబంధం 4.2**లో ఇవ్వడమైనది.

స్వయంపాలక సంస్థలు, అభివృద్ధి సంస్థలు/అథారిటీలు వీలైనంత త్వరగా పద్దులను సమర్పించాల్సిందిగా సూచిస్తామని రాష్ట్ర ప్రభుత్వం సమాధానం ఇచ్చింది.

## 4.12 ప్రభుత్వ రంగ సంస్థ (పీఎస్‌యూ)ల వార్షిక పద్దుల సమర్పణ

కంపెనీల చట్టం, 2013 లోని సెక్షన్ 395 ప్రకారం, ప్రతి రాష్ట్ర ప్రభుత్వం, ప్రభుత్వ సంస్థ యొక్క పని తీరు, వ్యవహారాలపై వార్షిక నివేదికను దాని వార్షిక సాధారణ సమావేశం నుండి మూడు నెలల్లోపు తయారు చేయాలి. వార్షిక నివేదిక తయారు చేసిన తర్వాత వీలైనంత త్వరగా, ఆడిట్ నివేదిక ప్రతిని ఆడిట్ నివేదికపై భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ చేసిన వ్యాఖ్యలు లేదా అనుబంధంను రాష్ట్ర శాసన సభ లేదా ఉభయ సభల ముందు ఉంచాలి.

2023 సెప్టెంబర్ 30 నాటికి మొత్తం 103 పీఎస్‌యూలలో, 90 పీఎస్‌యూలలో 342 వార్షిక పద్దులు ఆడిట్‌కు సమర్పించలేదు. పద్దులు సమర్పించవలసిన, సమర్పించిన కాలాల వివరాలు ***అనుబంధం 4.3*** లో ఇవ్వడమైనది.

పీఎస్‌యూల వార్షిక పద్దుల సమర్పణలో జాప్యం కారణంగా, ఈ సంస్థలు/అథారిటీలకు విడుదల చేసిన గ్రాంట్లు మరియు ఇచ్చిన ఋణాలు, వాటి నుండి చేసిన ఖర్చులను సకాలంలో నిర్ధారించడం సాధ్యం కాదు. అనేక పీఎస్‌యులు ప్రభుత్వ నిధులతో గణనీయంగా నిధులను పొందుతున్నందున, రాష్ట్ర ప్రభుత్వం పీఎస్‌యూల పద్దులు సకాలంలో ఖరారు చేసి సమర్పించేందుకు చర్యలను ప్రారంభించాలి. అలాగే పద్దుల ఖరారులో బకాయిల పరిష్కారం కోసం కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలి.

*అన్ని పీఎస్‌యూలు త్వరగా పద్దులను సమర్పించాలని సూచిస్తామని రాష్ట్ర ప్రభుత్వం సమాధానం ఇవ్వడం జరిగింది.*

## 4.13 స్థానిక నిధుల డిపాజిట్లు

ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టం 1994 ప్రకారం స్థానిక నిధుల డిపాజిట్లు జిల్లా ప్రజా పరిషత్తులు (జెడ్‌పీపీ), మండల ప్రజా పరిషత్తులు (ఎమ్‌పీపీ), గ్రామ పంచాయితీలు (జీపీ), (ప్రధాన పద్దు 8448-స్థానిక నిధుల డిపాజిట్లు-109-పంచాయతీ సంస్థల ఖాతాలలో నిధులు) క్రింద వరుసగా జెడ్‌పీపీ, ఎమ్‌పీపీ, జీపీ నిధుల నిర్వహిస్తాయి. ఇందులో ఈ చట్టం క్రింద పంచాయితీరాజ్ సంస్థలు అందుకున్న, అందవలసి ఉన్న నిధులు, వేరే విధంగా పంచాయతీరాజ్ సంస్థలు అందుకున్న మొత్తం డబ్బు అనగా కేంద్ర ఆర్థిక సంఘు గ్రాంట్లు, రాష్ట్ర ఆర్థిక సంఘం అవార్డు ద్వారా వచ్చు ఆదాయం, వాటి సొంత ఆదాయం (పన్ను మరియు పన్నేతర రాబడులు) కలిపి ఉంటాయి.

---

[67] విద్యా సంస్థలు, ప్రభుత్వ సంస్థలు, స్వయం ప్రతిపత్తి సంస్థలు మొదలైనవి

ఆంధ్రప్రదేశ్ పురపాలక చట్టం, 1965 ప్రకారం, పురపాలక నిధులను సదరు పురపాలక సంస్థే నిర్వహించవలసి ఉంటుంది. ఈ చట్టం క్రింద పురపాలక సంస్థలు అందుకున్న, అందవలసి ఉన్న నిధులు, వేరు వేరు మార్గాలలో అందుకున్న నిధులు పెద్ద పద్దు 8448-స్థానిక సంస్థ నిధుల డిపాజిట్లు- 102 పురపాలక నిధులు క్రింద జమ చేయబడతాయి. ఈ నిధుల నిల్వలు, రాబడులు చెల్లింపులు **పట్టిక 4.14** లో ఇవ్వబడినవి.

**పట్టిక 4.14: స్థానిక సంస్థల నిధుల డిపాజిట్లు**

**(₹ కోట్లలో)**

| సంవత్సరం | క్రమ సంఖ్య | | 2018-19 | 2019-20 | 2020-21 | 2021-22 | 2022-23 |
|---|---|---|---|---|---|---|---|
| గ్రామ పంచాయతీ/విలేజ్ పంచాయితీ నిధి (8448-109-01) | 1 | ప్రారంభ నిల్వ | 1,825.39 | 1,540.04 | 2,888.32 | 2,650.05 | 1,724.93 |
| | 2 | రాబడులు | 1,764.20 | 2,717.07 | 4,255.93 | 3,444.21 | 1,941.91 |
| | 3 | చెల్లింపులు | 2,049.55 | 1,363.78 | 4,494.21 | 4,369.33 | 2,647.56 |
| | 4 | ముగింపు నిల్వ | 1,540.04 | 2,888.32 | 2,650.05 | 1,724.93 | 1,019.28 |
| మండల ప్రజా పరిషత్ నిధులు (8448-109-02) | 5 | ప్రారంభ నిల్వ | 297.18 | 326.32 | 230.92 | 573.12 | 862.36 |
| | 6 | రాబడులు | 1036.6 | 372.01 | 468.69 | 481.90 | 402.32 |
| | 7 | చెల్లింపులు | 1007.47 | 467.40 | 126.49 | 192.67 | 497.35 |
| | 8 | ముగింపు నిల్వ | 326.32 | 230.92 | 573.12 | 862.36 | 767.33 |
| జిల్లా ప్రజా పరిషత్ నిధులు (8448-109-03) | 9 | ప్రారంభ నిల్వ | 786.09 | 437.69 | 504.95 | 810.30 | 1071.95 |
| | 10 | రాబడులు | 194.63 | 261.53 | 579.87 | 497.71 | 387.24 |
| | 11 | చెల్లింపులు | 543.03 | 194.27 | 274.53 | 236.06 | 521.47 |
| | 12 | ముగింపు నిల్వ | 437.69 | 504.95 | 810.3 | 1071.95 | 937.71 |
| **మొత్తం పంచాయితీ రాజ్ నిధులు** | 13 (4+8+12) | | **2,304.05** | **3,624.25** | **4,033.47** | **3,659.24** | **2,724.32** |
| పురపాలక నిధులు (8448-102) | 14 | ప్రారంభ నిల్వ | 3,434.47 | 2,806.92 | 4,210.06 | 4,761.98 | 3,431.17 |
| | 15 | రాబడులు | 4,431.57 | 4,021.78 | 3,052.20 | 3,893.78 | 3,453.81 |
| | 16 | చెల్లింపులు | 5,059.12 | 2,618.64 | 2,500.28 | 5,224.59 | 2,677.51 |
| | 17 | ముగింపు నిల్వ | 2,806.92 | 4,210.06 | 4,761.98 | 3,431.17 | 4,207.48 |

***మూలం:*** *ఆయా సంవత్సరాల ఆర్థిక పద్దులు*

2022-23 సంవత్సరాంతానికి స్థానిక సంస్థలు అందుకున్న ఆర్థిక సంఘ గ్రాంట్లకు సంబంధించిన నిల్వలు దిగువ పట్టికలో చూపించడం జరిగింది:

**పట్టిక 4.15: స్థానిక నిధుల డిపాజిట్లు – ఎఫ్‌సీ గ్రాంట్లు**

**(₹ కోట్లలో)**

| సంస్థలు | 2022 మార్చి 31 చివరి నాటికి నిల్వ | 2023 మార్చి 31 చివరి నాటికి నిల్వ |
|---|---|---|
| **పంచాయత్ రాజ్ సంస్థలు (పీఆర్ఐలు)** | | |
| గ్రామ/విలేజ్ పంచాయితీ నిధి | 940.16 | 340.68 |
| మండల ప్రజా పరిషత్ నిధులు | 491.30 | 378.80 |
| జిల్లా ప్రజా పరిషత్ నిధులు | 498.24 | 247.34 |
| **మొత్తం పీఆర్ఐలు** | **1,929.70** | **974.82** |

| సంస్థలు | 2022 మార్చి 31 చివరి నాటికి నిల్వ | 2023 మార్చి 31 చివరి నాటికి నిల్వ |
|---|---|---|
| **పట్టణ స్థానిక సంస్థలు (యూఎల్ బీలు)** | | |
| పురపాలక నిధులు | 818.88 | 755.49 |
| నగరపాలక సంస్థ నిధులు | 808.02 | 1,118.22 |
| **మొత్తం యూఎల్ బీలు** | **1,626.90** | **1,873.71** |

పురపాలక నిధుల క్రింద ₹ 974.82 కోట్ల (పీఆర్ఐల వద్ద ఉన్న మొత్తం నిధులలో 35.78 శాతం) ఆర్థిక సంఘం గ్రాంట్లు ఖర్చు చేయకుండా ఉన్నట్లు **పట్టిక 4.14** లో చూడవచ్చు.

2022-23 సంవత్సరంలో, మొత్తం పురపాలక నిధుల (పీఆర్ఐలు+యూఎల్ బీలు) క్రింద ఉన్న ₹ 4,207.48 కోట్ల ముగింపు నిల్వలో ₹ 1,873.71 కోట్ల ఆర్థిక సంఘం గ్రాంట్లు ఉన్నాయి.

## 4.14 పద్దుల నాణ్యత వాటిని సకాలంలో సమర్పించుట

ప్రధాన మహాగణకులు (ఏ&ఈ), 26 జిల్లా ఖజానాలు (డీటీఓ)లు, 13 ఉమ్మడి జిల్లా ఖజానాలు (జిల్లా పునర్ వ్యవస్థీకరణకు ముందు ఉన్న జిల్లాలు), 38 ప్రజా పే & అకౌంట్స్ కార్యాలయం (పీఏఓ(డబ్ల్యూ)) (భవనాలు మరియు రోడ్లు, నీటి సరఫరా, పారిశుధ్యం/ప్రజారోగ్య ఇంజినీరింగ్, పంచాయతీ రాజ్, అటవీ విభాగాలు, నీటిపారుదల/నీటి వనరుల విభాగం) మూడు పే & అకౌంట్స్ కార్యాలయాలు, భారతీయ రిజర్వు బ్యాంకు జమ బదిలీకు సంబంధించిన రాష్ట్ర సంకలన పద్దుల సూచనలు స్వీకరిస్తారు. 2022-23లో ఏ ప్రాథమిక పద్దులు మినహాయించలేదు.

వినియోగ ధ్రువ పత్రముల సమర్పణపై సమాచారం, డేటా అందుబాటులో లేకపోవడం, వివరణాత్మక ఆకస్మిక బిల్లుల సమర్పణలో జాప్యం, చిన్న పద్దు 800 వినియోగం పెరగడం, రాష్ట్ర ప్రభుత్వం, భారత ప్రభుత్వ అకౌంటింగ్ ప్రామాణికాలను పాటించకపోవుట, ప్రభుత్వ పద్దుల సంపూర్ణతను, పారదర్శకతను, పద్దుల వెల్లడిని ప్రభావితం చేయడం జరిగింది .

*సమగ్ర ఆర్థిక నిర్వహణ వ్యవస్థ (సీఎఫ్ఎమ్ఎస్) ప్రవేశపెట్టడంతో అన్ని లావాదేవీలు, వ్యయాల వివరాలు ప్రభుత్వంతో పాటు ప్రధాన మహాగణకుల కార్యాలయానికి గుర్తించవచ్చని రాష్ట్ర ప్రభుత్వం తన సమాధానంలో పేర్కొంది. ఇంకా, ఆకస్మిక బిల్లుల కోసం వివరణాత్మక ఓచర్ల సమర్పణలో గణనీయమైన మెరుగుదల ఉందని, రాష్ట్ర ప్రభుత్వం అన్ని అకౌంటింగ్ ప్రమాణాలను అనుసరిస్తుందని పేర్కొంది.*

ప్రభుత్వంతో పాటు పీఏజీకి కూడా లావాదేవీలను గుర్తించగలిగేలా చేయడంలో వాస్తవాన్ని ఒప్పుకోవాలి. అయితే, లావాదేవీలలో ఇప్పటికీ వినియోగ ధ్రువపత్రాలు వంటి నిర్దిష్ట పత్రాలు లేవు, నిర్దిష్ట చిన్న పద్దులు అందుబాటులో ఉన్నప్పటికీ, చిన్న పద్దు 800 వినియోగం పెరగడం, భారత ప్రభుత్వ అకౌంటింగ్ ప్రామాణికాలను పాటించకపోవుట, పద్దులలో నాణ్యతను, పారదర్శకతను ప్రభావితం చేస్తాయి.

## 4.15 ఆడిట్ నివేదికల మీద తదుపరి చర్యలు

ఆర్థిక, ప్రణాళికా శాఖ 1993 నవంబరులో జారీ చేసిన ఆదేశాల ప్రకారం, ప్రజా పద్దుల సంఘం నుంచి ఎటువంటి నోటీసు గానీ పిలుపు గానీ వచ్చేంత వరకు వేచి చూడకుండా, ఆడిట్ నివేదికలను శాసనసభకు సమర్పించిన మూడు నెలలలోగా సంబంధిత పాలనా శాఖలు తీసుకున్న చర్యలను లేదా ప్రతిపాదిత చర్యలను తెలియజేస్తూ వివరణాత్మక

నివేదికలు సమర్పించాల్సి ఉంటుంది.

2023 సెప్టెంబర్ నాటికి 2016-17 మరియు 2021-22 సంవత్సరాలకు రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై ఆడిట్ నివేదికలకు సంబంధించి ఆర్థిక శాఖ వివరణాత్మక నివేదికల(ఈఎన్)ను సమర్పించలేదు. 2019 ఫిబ్రవరి 6 న, 2014-15 మరియు 2015-16 సంవత్సరాలకు రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై ఆడిట్ నివేదికలకు సంబంధించి ప్రజా పద్దుల సంఘం (పీఏసీ) చేసిన సిఫార్సులను రాష్ట్ర చట్ట సభల ముందు ఉంచడం జరిగింది.

## 4.16 సారాంశం

*వడ్డీని కలిగి ఉన్న రిజర్వు నిధులు/డిపాజిట్లుకు సంబంధించిన వడ్డీ ₹ 151.51 కోట్లను చెల్లించకపోవడం/స్వల్ప చెల్లింపు కారణంగా అంత మేరకు రెవెన్యూ వ్యయం తక్కువగా చూపడమైనది.*

*జెడ్‌పీపీఎఫ్ ఖాతాలపై వడ్డీకి సంబంధించిన బాధ్యతను ప్రభుత్వం కాలానుగుణంగా లేదా బడ్జెట్ అంచనాలలో తగిన కేటాయింపులు చేయడం ద్వారా విడుదల చేయడం లేదు. రాబడి వ్యయం/ఆదాయ లోటుతో పాటు భవిష్యత్ సంవత్సరాల్లో నిబద్ధ చెల్లింపు బాధ్యత పేరుకుపోతుంది.*

*ప్రభుత్వ ఖాతాలోని వడ్డీ లేని డిపాజిట్ల విభాగంలో వ్యక్తిగత డిపాజిట్ ఖాతాల నిర్వహణ వల్ల స్థానిక సంస్థలు/పీఎస్‌యూలు/ఇతర కార్పొరేషన్‌లు/ఇతర సంస్థల ద్వారా ప్రభుత్వ ఖాతాకు జమ చేసిన నిధులపై వడ్డీని కోల్పోవడం జరుగుతుంది.*

*చిన్న పద్దు 800 క్రింద పెద్ద మొత్తాలను వర్గీకరించడం ఆర్థిక నివేదనలో పారదర్శకతను ప్రభావితం చేస్తుంది. ఎందుకంటే ఇది ప్రభుత్వం వివిధ కార్యకలాపాలపై సమాచారాన్ని విడివిడిగా ప్రత్యేకంగా పద్దులలో చూపించరు. అలాగే, కేటాయింపు ప్రాధాన్యతలు, ఖర్చుల నాణ్యతకు సంబంధించిన స హేతుకమైన విశ్లేష ణను వక్రీకరిస్తుంది.*

*అకౌంటింగ్ ప్రమాణాలను పాటించకపోవడం ఆర్థిక పారదర్శకతకు ఆటంకం కలిగించడమే కాకుండా ఆర్థిక నివేదికల లక్ష్యమైన ఆర్థిక స్థితి, నగదు ప్రవాహాల గురించి వాస్తవ, నిష్పక్షపాత అభిప్రాయాన్ని వెల్లడించడాన్ని ప్రభావితం చేస్తుంది.*

*స్వయంపాలక సంస్థలు, అభివృద్ధి సంస్థలు/అథారిటీలు, ప్రభుత్వ రంగ సంస్థలు పద్దులను సమర్పించకపోవడం నిర్దేశిత ఆర్థిక నియమాలను, ఆదేశాలను ఉల్లంఘించడం అవుతుంది. ఇది రాష్ట్ర ప్రభుత్వ శాఖలలో అంతర్గత నియంత్రణలు సరిగా లేకపోవడాన్ని, పర్యవేక్ష ణా యంత్రాంగ లోపాన్ని సూచిస్తోంది.*

*వినియోగ ధ్రువ పత్రముల సమర్పణపై సమాచారం, డేటా అందుబాటులో లేకపోవడం, వివరణాత్మక ఆకస్మిక బిల్లుల సమర్పణలో జాప్యం, చిన్న పద్దు 800 వినియోగం పెరగడం, రాష్ట్ర ప్రభుత్వంచే భారత ప్రభుత్వ అకౌంటింగ్ ప్రామాణికాలను పాటించకపోవుట, ప్రభుత్వ పద్దుల సంపూర్ణతను, పారదర్శకతను, ఖాతాల వెల్లడిని ప్రభావితం చేశాయి.*

## 4.17 సిఫార్సులు

*1. వినియోగ ధ్రువపత్రాలు, వివరణాత్మక ధ్రువీకరించిన ఆకస్మిక బిల్లులను సమర్పించడంలో నిర్దేశిత నియమాలు, విధానాలను శాఖలు పాటించేలా పటిష్ఠ మైన పర్యవేక్ష ణా యంత్రాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సిన అవసరముంది.*

2. స్వయం ప్రతిపత్తి సంస్థలు, ప్రభుత్వ రంగ సంస్థల ఆర్థిక పరిస్థితిని అంచనా వేయడం కోసం వాటి వార్షిక పద్దుల సంకలన ప్రక్రియ త్వరితగతిన పూర్తిచేసి నిర్దేశిత కాలపరిమితిలోగా పద్దులను సమర్పించేలా ఒక వ్యవస్థను ఏర్పాటు చేసే అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం పరిగణించాలి.

3. రాష్ట్ర ప్రభుత్వం ఓమ్నిబస్ చిన్నపద్దు-800' వాడుకను తగ్గించేలా చర్యలు తీసుకోవాలి. ప్రధాన మహాగణకులు (ఏ&ఈ) తో సంప్రదించి ఈ పద్దు క్రింద నమోదు అయిన అన్ని అంశాలను సమగ్రంగా సమీక్షించి, భవిష్యత్తు లో వచ్చే అన్ని రాబడులు, ఖర్చులు సంబంధిత పద్దుల ఖాతాలకు నమోదు అయ్యేలా చూడాలి.

# అధ్యాయం 5 రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల సామాన్య ప్రయోజనాత్మక ఆర్థిక నివేదిక

## 5.1 పరిచయం

ఈ అధ్యాయం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ కంపెనీలు, ప్రభుత్వం ఆధీనంలో ఉన్న ఇతర కంపెనీలు మరియు శాసనబద్ధ సంస్థలు సమర్పించిన ఖాతాల/సమాచారం మరియు భారతీయ కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ (సీఏజీ) పర్యవేక్షణ పాత్ర యొక్క ఫలితాల ఆధారంగా వాటి ఆర్థిక పని తీరును సంక్షిప్తంగా తెలియజేస్తుంది. ప్రస్తుత సంవత్సరంలో, సీఏజీ ఏకైక ఆడిటర్‌గా ఉన్న శాసనబద్ధ సంస్థల నుండి, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ (పీఎస్‌యూ)ల నుండి పొందిన వార్షిక పద్దులపై సీఏజీ నిర్వహించిన అనుబంధ తనిఖీ ఫలితంగా సీఏజీ జారీ చేసిన కొన్ని ప్రధానమైన వ్యాఖ్యలను మరియు ఈ వ్యాఖ్యల ప్రభావం, ఈ అధ్యాయంలో ప్రత్యేకంగా చూపడమైనది.

రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వరంగ సంస్థలను (పీఎస్‌యూలు) వాణిజ్య కార్యకలాపాల ద్వారా రాష్ట్ర అభివృద్ధికి దోహదపడడమే కాకుండా ప్రజల సంక్షేమానికి తోడ్పడే విధంగా ఏర్పాటు చేయడం జరిగినది.

కంపెనీల చట్టం, 2013 లోని సెక్షన్ 2(45) ప్రకారం, ఏదైనా కంపెనీలో చెల్లించిన వాటా మూలధనం 51 శాతానికి తక్కువ కాకుండా కేంద్ర ప్రభుత్వం, లేదా ఏదైనా రాష్ట్ర ప్రభుత్వం లేదా ప్రభుత్వాలు లేదా పాక్షికంగా కేంద్ర ప్రభుత్వంచే మరియు పాక్షికంగా ఒకటి లేదా అంతకన్నా ఎక్కువ రాష్ట్ర ప్రభుత్వాలచే కలిగి యున్న యెడల అటువంటి కంపెనీని "ప్రభుత్వ కంపెనీగా" పరిగణించడం జరుగుతుంది. ప్రభుత్వ కంపెనీ ఆధీనంలో ఉన్న సబ్సిడరీ కంపెనీ కూడా ప్రభుత్వ కంపెనీగా పరిగణించబడుతుంది.

శాసనబద్ధ సంస్థలు రాష్ట్ర ప్రభుత్వంచే ఏర్పాటు చేయబడి వాటి ప్రత్యేక చట్టాల ద్వారా నడుపబడతాయి.

ఇంతేగాక, కేంద్ర ప్రభుత్వంచే లేదా రాష్ట్ర ప్రభుత్వం లేదా ప్రభుత్వాలచే లేదా పాక్షికంగా కేంద్ర ప్రభుత్వంచే మరియు పాక్షికంగా రాష్ట్ర ప్రభుత్వం లేదా ప్రభుత్వాల యాజమాన్యం లేదా నియంత్రణలో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఉన్న ఇతరేతర కంపెనీని[68], ఈ నివేదికలో ప్రభుత్వ నియంత్రణలో ఉన్న ఇతర కంపెనీలుగా ప్రస్తావించడమైనది.

ఈ నివేదికలో, ప్రభుత్వ కంపెనీలు, ప్రభుత్వ నియంత్రణలో ఉన్న ఇతర కంపెనీలు మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వపు శాసనబద్ధ కార్పొరేషన్లను, పీఎస్‌యూలుగా పరిగణించడమైనది.

### 5.1.1 ప్రతిపత్తి

ప్రభుత్వరంగ కంపెనీలు, ప్రభుత్వ నియంత్రణలో ఉన్న ఇతర కంపెనీల తనిఖీ, కంపెనీల చట్టం, 2013 లోని సెక్షన్ 143తో పాటు సీఏజీ (విధులు, అధికారాలు, సేవా నిబంధనలు) చట్టం, 1971 లోని సెక్షన్ 19 మరియు వాటి క్రింద నియంత్రణల ప్రకారం సీఏజీచే నిర్వహించడం జరిగింది. కంపెనీల చట్టం 2013లోని సెక్షన్ 139(5) మరియు (7) ప్రకారం సీఏజీ, ప్రభుత్వ కంపెనీలకు చార్టెడ్ అకౌంటెంట్‌లను శాసనబద్ధ తనిఖీదారులుగా నియమించి వారికి పద్దులను ఏ విధంగా తనిఖీ చేయాలో, ఆదేశాలు జారీ చేస్తారు. కంపెనీల చట్టం, 2013 లోని సెక్షన్ 143 ప్రకారం, శాసనబద్ధ తనిఖీదార్ల నివేదికపై అదనపు తనిఖీ చేసే హక్కు సీఏజీకి కలదు.

శాసనబద్ధ కార్పోరేషన్ల పద్దులను సీఏజీ తనిఖీ చేసి ఒక నివేదిక శాసన సభకు సమర్పించవలసిన అవసరాన్ని ఆయా

---

68 కార్పొరేట్ వ్యవహారాల శాఖ జారీ చేసిన, కంపెనీలు (ప్రతిబంధకాల తొలగింపు) 7వ ఆదేశం, 2014 (2014 సెప్టెంబర్ 04)

చట్టాలు నిర్దేశిస్తున్నాయి.

## 5.2 రాష్ట్ర పీఎస్‌యూల సంఖ్య, వాటి పద్దుల స్థితిగతులు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2023 మార్చి 31 నాటికి 124 రాష్ట్ర పీఎస్‌యూలు (విద్యుత్ రంగంలో 11 ప్రభుత్వ కంపెనీలు, విద్యుతేతర రంగంలో 107 ప్రభుత్వ కంపెనీలు, మూడు ప్రభుత్వ నియంత్రణలో ఉన్న ఇతర కంపెనీలు మరియు మూడు శాసనబద్ధ కార్పొరేషన్లు) సీఏజీ తనిఖీ పరిధిలో ఉన్నాయి. ఈ 124 పీఎస్‌యూలలో, 103 క్రియాశీల మరియు 21 క్రియారహిత[69] పీఎస్‌యూలు ఉన్నాయి. క్రియాశీలకంగా ఉన్న 103 పీఎస్‌యూలలో 11 విద్యుత్ రంగానికి చెందినవి కాగా 92 పీఎస్‌యూలు ఇతర రంగాలకు చెందినవి. 2022-23 సంవత్సరంలో ఆరు[70] ప్రభుత్వ కంపెనీలు సీఏజీ తనిఖీ పరిధిలోకి వచ్చాయి. వాటి వివరాలు **అనుబంధం 5.1** లో ఇవ్వడమైనది. పీఎస్ యూల స్వభావం మరియు 2023 సెప్టెంబర్ 30 నాటికి వాటి స్థితి **పట్టిక 5.1** లో ఇవ్వడమైనది.

**పట్టిక 5.1: ప్రభుత్వ రంగ సంస్థల స్థితి మరియు స్వభావం**

| పీఎస్‌యూల స్వభావం | మొత్తం పీఎస్‌యూల సంఖ్య | 2023 సెప్టెంబర్ 30 నాటికి వార్షిక పద్దులను సమర్పించిన పీఎస్‌యూల సంఖ్య | | | |
|---|---|---|---|---|---|
| | | పద్దులు అందిన సంవత్సరాలు | | | మొత్తం |
| | | 2022-23 | 2021-22 | 2020-21 | |
| ప్రభుత్వ కంపెనీలు | 97 | 12 | 18 | 6 | 36 |
| ప్రభుత్వ నియంత్రణలో ఉన్న ఇతర కంపెనీలు[71] | 3 | 0 | 1 | 1 | 2 |
| శాసనబద్ధ కార్పొరేషన్లు[72] | 3 | 1 | 2 | 0 | 3 |
| **మొత్తం క్రియాశీల పీఎస్‌యూలు** | **103** | **13** | **21** | **7** | **41** |
| క్రియారహిత పీఎస్‌యూలు | 21 | **0** | **1** | **1** | 2 |
| **మొత్తం** | **124** | **13** | **22** | **8** | **43** |

***మూలం:*** *ఆంధ్రప్రదేశ్ పీఏజీ (ఆడిట్)కార్యాలయం ద్వారా సంకలనం చేయబడింది.*

103 క్రియాశీల పీఎస్‌యూలలో, 2023 సెప్టెంబర్ 30 నాటికి 45 పీఎస్‌యూల వార్షిక పద్దులు(నాలుగు[73] పీఎస్‌యూల మొదటి వార్షిక పద్దులతో సహా) మూడేళ్ళ లోపు మరియు 58 పీఎస్‌యూల వార్షిక పద్దులు మూడు లేదా అంతకంటే ఎక్కువ సంవత్సరాలు బకాయిల్లో ఉన్నాయి. 45 పీఎస్‌యూలలో, 41 పీఎస్‌యూలు పైన పట్టికలో పేర్కొన్న విధంగా వివిధ ఆర్థిక సంవత్సరాలకు అంటే 2020-21 నుండి 2022-23 వరకు తమ వార్షిక పద్దులను సమర్పించాయి. ఆడిట్ అవధిలో, 13 పీఎస్‌యూలు 2022-23 సంవత్సరానికి ఖాతాలను సమర్పించాయి మరియు ఏడు పీఎస్‌యూలు వార్షిక ఖాతాల ఖరారు బకాయిలో ఉన్న ఆర్థిక విషయాలకు సంబంధించిన సమాచారాన్ని సమర్పించాయి. కాబట్టి, ఈ అధ్యాయంలో పీఎస్‌యూలు సమర్పించిన వార్షిక పద్దులు (13 పీఎస్‌యూలు) మరియు సమాచారం (ఏడు

---

69 క్రియారహిత పీఎస్‌యూలు అంటే కార్యకలాపాలను నిలిపివేసినవి లేదా మూసివేత ప్రక్రియలో ఉన్నవి

70 ఆంధ్రప్రదేశ్ భారీ ఔషద & మౌలిక సదుపాయాల సంస్థ, భావనపాడు నౌకాశ్రయాభివృద్ధి సంస్థ, మచిలీపట్నం నౌకాశ్రయాభివృద్ధి, మార్క్ అప్ ప్రైవేట్ లిమిటెడ్, ఆంధ్రప్రదేశ్ మాంసాభివృద్ధి సంస్థ & రామాయపట్నం నౌకాశ్రయాభివృద్ధి సంస్థ

71 కాకినాడ స్మార్టు నగర కార్పోరేషన్ లిమిటెడ్, మహా విశాఖపట్నం స్మార్టు నగర కార్పోరేషన్ లిమిటెడ్, అమరావతి స్మార్టు & సుస్థిర నగర కార్పొరేషన్ లిమిటెడ్

72 రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ మరియు ఆంధ్రప్రదేశ్ గిడ్డంగుల సంస్థ

73 ఆంధ్రప్రదేశ్ ఫార్మర్స్ ఇ-విక్రయ కార్పొరేషన్ లిమిటెడ్, ఆంధ్రప్రదేశ్ వైద్య, విద్య మరియు పరిశోధన సంస్థ, మార్క్ అప్ ప్రైవేట్ లిమిటెడ్, కడప స్టీల్ కార్పొరేషన్ లిమిటెడ్

పీఎస్‌యూలు) అధారంగా 20 పీఎస్‌యూలకి సంబంధించిన ఆర్థిక పనితీరు విశ్లేషించడమైనది. ఇంకా, ఈ అధ్యాయం పైన పేర్కొన్న 20 క్రియాశీల పీఎస్‌యూలకు సంబంధించి పెట్టుబడుల విశ్లేషణ, సంబంధిత ఆర్థిక స్థితిగతులను కూడా ఈ అధ్యాయంలో విశ్లేషించడమైనది. 2023 సెప్టెంబర్ 30 నాటికి, 103లో 27 పీఎస్‌యూల నుండి మొదటి పద్దులు అందవలసి ఉంది. ఇంకా, 21 క్రియారహిత పీఎస్‌యూల వివరణాత్మక విశ్లేషణ ఈ అధ్యాయంలో పొందుపరచలేదు. 2023 సెప్టెంబర్ 30 నాటికి పని చేస్తున్న మరియు క్రియారహితంగా ఉన్న మొత్తం 124 పీఎస్‌యూల వార్షిక పద్దుల స్థితిని **అనుబంధం-5.1లో** ఇవ్వడమైనది.

**పట్టిక 5.1** లోని గణాంకాలు వార్షిక పద్దులను ఖరారు చేయవలసిన గడువు తేదీ అనగా 2023 సెప్టెంబర్ 30 **(పేరా 5.6.2.2 లో** వివరించినట్లు) నాటికి వార్షిక పద్దులను సమర్పించిన స్థితిని సూచిస్తాయి.

### 5.2.1 క్రియారహిత ప్రభుత్వ రంగ సంస్థల వివరాలు

2022 మార్చి 31 నాటికి ఉన్న 21 క్రియారహిత పీఎస్‌యూలతో పోల్చగా 2023 మార్చి 31 నాటికి అవి ఇంకా క్రియారహితంగానే ఉన్నాయి. ఈ 21 క్రియారహిత పీఎస్‌యూలలో మొత్తం పెట్టుబడి ₹ 240.51 కోట్లు. ఈ 21 క్రియారహిత పీఎస్‌యూలలో ఎనిమిది పీఎస్‌యూలు, అధికారిక లిక్విడేటర్ ఏప్రిల్ 1988 నుండి జూన్ 2014 వరకు నియమించబడినా కొన్ని దశాబ్దాలుగా మూసివేత ప్రక్రియలో ఉన్నాయి. అయితే, వీటిలో ఒక[74] పీఎస్‌యూ మాత్రమే 2021-22 ఆర్థిక సంవత్సరం వరకు తన ఆర్థిక నివేదికలను అందించింది.

### 5.2.2 ప్రభుత్వ రంగ సంస్థల ఆర్థిక పనితీరు సంగ్రహం

20 క్రియాశీల పీఎస్‌యూల ఆర్థిక పనితీరు సారాంశం **పట్టిక 5.2లో** ఇవ్వడమైనది.

**పట్టిక 5.2: క్రియాశీల పీఎస్‌యూల ఆర్థిక పనితీరు సంగ్రహం**

| వివరాలు | పీఎస్‌యూల సంఖ్య | మొత్తం (₹కోట్లలో) |
|---|---|---|
| పని చేస్తున్న పీఎస్‌యూల సంఖ్య | 103 | -- |
| పరిగణించిన రాష్ట్ర పీఎస్‌యూలు | 20 | -- |
| చెల్లించిన మూలధనం | 20 | 6,032.22 |
| దీర్ఘకాలిక ఋణాలు | 20 | 1,00,728.97 |
| నికర లాభం | 14 | 2,786.83 |
| నికర నష్టం | 5 | 1,251.63 |
| శూన్య నష్టం/లాభం | 1 | 0 |
| చెల్లించిన డివిడెండ్ | 0 | 0 |
| మొత్తం ఆస్తులు | 13[75] | 1,58,747.26 |
| నికర విలువ | 20 | (-)22,882.28 |

***మూలం:*** *పీఎస్‌యూల వార్షిక పద్దులు మరియు అవి అందించిన సమాచారం*

74 ఏబిసీ (నెక్స్ట్) ఇండియా లిమిటెడ్

75 2022-23 తుది పద్దులకు సంబంధించిన సమాచారం

## 5.3 రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు పీఎస్‌యూల తోడ్పాటు

రాష్ట్ర స్థూల జాతీయోత్పత్తి (జీఎస్‌డీపీ) పీఎస్‌యూల టర్నోవర్ నిష్పత్తి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో పీఎస్‌యూల తోడ్పాటును చూపుతుంది.

2023 మార్చి 31 నాటికి గడిచిన గత మూడు సంవత్సరాలకి సంబంధించిన క్రియాశీల పీఎస్‌యూల టర్నోవర్ మరియు స్థూల రాష్ట్ర ఉత్పత్తి వివరాలు **పట్టిక 5.3 లో** ఇవ్వడమైనది.

**పట్టిక 5.3: క్రియాశీల పీఎస్‌యూల టర్నోవర్, ఆంధ్రప్రదేశ్ స్థూల రాష్ట్ర ఉత్పత్తి పోలికల వివరాలు**

**(₹ కోట్లలో)**

| క్రమ సంఖ్య. | రంగం | 2022-23 | | 2021-22 | | 2020-21 | |
|---|---|---|---|---|---|---|---|
| | | పీఎస్‌యూల సంఖ్య | మొత్తం | పీఎస్‌యూల సంఖ్య | మొత్తం | పీఎస్‌యూల సంఖ్య | మొత్తం |
| 1 | విద్యుత్ | 7 | 71,266.97 | 7 | 55,804.99 | 7 | 48,443.31 |
| 2 | ఆర్థిక | 3 | 2,098.92 | 3 | 1,934.34 | 3 | 1,557.55 |
| 3 | సేవా | 2 | 736.00 | 2 | 121.04 | 2 | 152.88 |
| 4 | మౌలిక వసతులు | 1 | 60.20 | 1 | 28.31 | 1 | 10.36 |
| 5 | ఇతరాలు | 7 | 14,014.74 | 7 | 7,565.72 | 7 | 19,059.58 |
| | **మొత్తం టర్నోవర్** | **20** | **88,176.83** | **20** | **65,454.40** | **20** | **69,223.68** |
| | ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థూల జాతీయోత్పత్తి | -- | 13,17,728.00 | -- | 11,33,837.00 | -- | 9,56,788.00 |
| | ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థూల జాతీయోత్పత్తిలో టర్నోవర్ శాతం | -- | **6.69** | -- | **5.77** | -- | **7.24** |

***మూలం:*** *జీఎస్‌డీపీ జాతీయ గణంకాల కార్యాలయం, గణాంకాలు మరియు కార్యక్రమ అమలు మంత్రిత్వ శాఖ (ఎమ్ఓఎస్‌పీఐ) నుండి; టర్నోవరును ఆయా పీఎస్‌యూల వార్షిక పద్దులు, ఇతర సమాచారం నుండి పొందడమైనది.*

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థూల జాతీయోత్పత్తిలో పీఎస్‌యూల వాటా 2020-21లో 7.24 శాతంతో పోలిస్తే 2022-23లో 6.69 శాతానికి తగ్గింది. ఇంకా, ఈ పీఎస్‌యూల టర్నోవర్ 2020-21 తో పోలిస్తే 2022-23లో 27.38 శాతం పెరిగింది. మరియు 2021-22 తో పోలిస్తే 34.71 శాతం పెరిగింది. గత మూడు సంవత్సరాలలో రాష్ట్ర జీఎస్‌డీపీ యొక్క సమ్మిళిత వార్షిక వృద్ధి రేటు (సీఏజీఆర్) 17.36 శాతం కాగా ఈ క్రియాశీల పీఎస్‌యూల టర్నోవర్ యొక్క సీఏజీఆర్ 12.86 శాతంగా ఉంది.

2022-23 సంవత్సరంలో మొత్తం 20 క్రియాశీల పీఎస్‌యూల టర్నోవర్‌లో గరిష్టంగా విద్యుత్ రంగానికి చెందిన పీఎస్‌యూలు 80.82 శాతం తోడ్పడ్డాయి. అయితే 2022-23 సంవత్సరంలో ఇతర రంగాలలోని పీఎస్‌యూలు మొత్తం టర్నోవర్‌లో 20 శాతం కన్నా తక్కువ తోడ్పడ్డాయి.

## 5.4 ప్రభుత్వ కంపెనీలు, శాసనబద్ధ సంస్థలలో పెట్టుబడి, బడ్జెటరి సహాయం

20 పీఎస్‌యూలు సమకూర్చిన వార్షిక పద్దులు, సమాచారము మేరకు 2023 మార్చి 31 ముగింపు నాటికి ఈ 20 క్రియాశీల పీఎస్‌యూల ఈక్విటి మరియు ఋణాల విశ్లేషణ **పట్టిక 5.4 లో** ఇవ్వడమైనది.

**పట్టిక 5.4: క్రియాశీల పీఎస్‌యూలలో ఈక్విటీ మరియు దీర్ఘకాలిక ఋణాలు**

**(₹ కోట్లలో)**

| క్రమ సంఖ్య | పెట్టుబడి వనరులు | 31.03.2023 నాటికి | | | 31.03.2022 నాటికి | | | 31.03.2021 నాటికి | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | ఈక్విటీ | దీర్ఘకాలిక ఋణాలు | మొత్తం | ఈక్విటీ | దీర్ఘకాలిక ఋణాలు | మొత్తం | ఈక్విటీ | దీర్ఘకాలిక ఋణాలు | మొత్తం |
| 1. | రాష్ట్ర ప్రభుత్వం | 3,959.81 | 1,574.61 | **5,534.42** | 3,960.05 | 134.56 | **4,094.61** | 3,360.05 | 95.33 | **3,455.38** |
| 2 | కేంద్ర ప్రభుత్వం | 1.03 | 0.00 | **1.03** | 0.50 | 0.00 | **0.50** | 0.50 | 0.00 | **0.50** |
| 3 | రాష్ట్ర పీఎస్‌యూలు | 1,469.52 | 7,958.61 | **9,428.13** | 1,461.35 | 8,768.30 | **10,229.65** | 1,441.27 | 5,494.49 | **6,935.76** |
| 4 | ఇతరాలు (ఆర్థిక సంస్థలు, బ్యాంకులు మరియు కేంద్ర పీఎస్‌యూలు) | 601.87 | 91,195.75 | **91,797.62** | 599.52 | 68,070.04 | **68,669.56** | 592.47 | 62,728.24 | **63,320.71** |
| 5. | **మొత్తం** | **6,032.23** | **1,00,728.97** | **1,06,761.20** | **6,021.42** | **76,972.90** | **82,994.32** | **5,394.29** | **68,318.06** | **73,712.35** |
| 6. | మొత్తం పెట్టుబడిలో రాష్ట్ర ప్రభుత్వ పెట్టుబడి శాతం | 65.64 | 1.56 | 5.18 | 65.77 | 0.17 | 4.93 | 62.29 | 0.14 | 4.69 |

***మూలం:*** *పీఎస్‌యూల వార్షిక పద్దులు మరియు సమాచారం*

2022-23 ఏడాదికి గాను మొత్తం ఈక్విటీలో రాష్ట్ర ప్రభుత్వ ఈక్విటీ హోల్డింగ్ 65.64 శాతంగా ఉంది. 2020-21 నుండి 2022-23 మధ్య మూడు సంవత్సరాల కాలంలో రంగాల వారీగా పనిచేస్తున్న పీఎస్‌యూలలో రాష్ట్ర ప్రభుత్వ పెట్టుబడి **పట్టిక 5.5లో** ఇవ్వడమైనది.

**పట్టిక 5.5: రంగాల వారీ పీఎస్‌యూలలో రాష్ట్ర ప్రభుత్వ పెట్టుబడి**

**(₹ కోట్లలో)**

| రంగాల వారీ పెట్టుబడి | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| రంగం స్వభావం | 2022-23 | | | | 2021-22 | | | | 2020-21 | | | |
| | పీఎస్‌యూల సంఖ్య | ఈక్విటీ | ఋణాలు | మొత్తం | పీఎస్‌యూల సంఖ్య | ఈక్విటీ | ఋణాలు | మొత్తం | పీఎస్‌యూల సంఖ్య | ఈక్విటీ | ఋణాలు | మొత్తం |
| విద్యుత్ | 7 | 2,687.04 | 34.09 | 2,721.13 | 7 | 2,687.04 | 9.48 | 2,696.52 | 7 | 2,687.04 | 9.48 | 2,696.52 |
| ఆర్థిక | 3 | 1,158.93 | 0.00 | 1,158.93 | 3 | 1,156.38 | 0.00 | 1,156.38 | 3 | 556.38 | 0.00 | 556.38 |
| సేవా | 2 | 3.94 | - | 3.94 | 2 | 6.73 | 0.00 | 6.73 | 2 | 6.73 | 0.00 | 6.73 |
| మౌలిక వసతులు | 1 | 0.00 | 0.00 | 0.00 | 1 | 0.00 | 0.00 | 0.00 | 1 | 0.00 | 0.00 | 0.00 |
| ఇతరాలు | 7 | 109.90 | 1540.52 | 1,650.42 | 7 | 109.90 | 125.08 | 234.98 | 7 | 109.90 | 85.85 | 195.75 |
| **మొత్తం** | **20** | **3,959.81** | **1,574.61** | **5,534.42** | **20** | **3,960.05** | **134.56** | **4,094.61** | **20** | **3,360.05** | **95.33** | **3,455.38** |

*మూలం: పీఎస్‌యూల వార్షిక పద్దులు మరియు సమాచారం*

2023 మార్చి 31 నాటికి ఈ 20 పీఎస్‌యూలలో మొత్తం పెట్టుబడి 71.55 శాతం ఈక్విటీగా, 28.45 శాతం దీర్ఘకాలిక ఋణాలుగా ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వ పెట్టుబడి ప్రధానంగా విద్యుత్ రంగ పీఎస్‌యూలలో ఉంది. ఈ పెట్టుబడి 2022-23 సంవత్సరంలో ఈక్విటీలో 67.86 శాతంగా, దీర్ఘకాలిక ఋణాలలో 2.16 శాతంగా ఉంది.

2023 మార్చి 31 తో ముగిసిన గత మూడు సంవత్సరాలలో క్రియాశీల పీఎస్‌యూలలో రాష్ట్ర ప్రభుత్వం, ఇతరుల (కేంద్ర ప్రభుత్వం, ఆర్థిక సంస్థల, బ్యాంకులు మొదలైనవి) ఈక్విటీ పెట్టుబడి ***పటం 5.1లో*** చూపడమైనది.



**పటం 5.1: ప్రభుత్వ కంపెనీలు చట్టబద్ధ కార్పొరేసన్ ల్లో ఈక్విటీ (₹ కోట్లలో)**

2023 మార్చి చివరి నాటికి రాష్ట్ర పీఎస్‌యూలలో పెయిడ్ – ఆప్ మూలధనంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన మూలధనం పెట్టుబడి (₹ 100 కోట్లు అంతకన్నా ఎక్కువ) వివరాలు **పట్టిక 5.6** లో ఇవ్వడమైనది.

**పట్టిక 5.6: రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన పెట్టుబడి**

| క్రమ సంఖ్య. | రాష్ట్ర పీఎస్‌యూ పేరు | శాఖ పేరు | మొత్తం (₹ కోట్లలో) |
|---|---|---|---|
| | **శాసనబద్ధ కార్పొరేషన్లు** | | |
| 1 | ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ | పరిశ్రమలు మరియు వాణిజ్యం | 206.01 |
| | **ప్రభుత్వ కంపెనీలు** | | |
| 2 | ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఉత్పత్తి సంస్థ | ఇంధనం | 2,106.80 |
| 3 | ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ | ఇంధనం | 121.23 |

| క్రమ సంఖ్య. | రాష్ట్ర పీఎస్‌యూ పేరు | శాఖ పేరు | మొత్తం (₹ కోట్లలో) |
|---|---|---|---|
| 4 | ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ | ఇంధనం | 358.72 |
| 5 | ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఆర్థిక సంస్థ | ఆర్థిక | 350.92 |
| 6 | ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సేవల సంస్థ | ఆర్థిక | 602.00 |
| | **మొత్తం** | | **3,745.68** |

***మూలం:*** *పీఎస్‌యూల వార్షిక పద్దులు మరియు సమాచారం*

20 క్రియాశీల పీఎస్‌యూలలో రాష్ట్ర ప్రభుత్వం యొక్క మొత్తం ఈక్విటీ పెట్టుబడి పేర్కొనదగిన మొత్తంలో అంటే 94.59 శాతం పైన చెప్పిన ఆరు కంపెనీలలో ఉన్నట్లు గమనించడమైనది.

## 5.4.1 ప్రభుత్వ రంగ సంస్థలకు బడ్జెట్ తోడ్పాటు

రాష్ట్ర పీఎస్‌యూలకు ప్రభుత్వం వార్షిక బడ్జెట్ ద్వారా వివిధ రకాలుగా ఆర్థికంగా సాయం చేస్తుంది. 2023 మార్చి 31 నాటికి గత మూడు సంవత్సరాలలో బడ్జెట్‌లో కేటాయించిన ఈక్విటీ, ఋణాలు, గ్రాంట్లు/రాయితీలు, ఈక్విటీగా మార్చబడిన ఋణాలు, వడ్డీ మాఫీ, బకాయిపడ్డ గ్యారంటీల సంగ్రహ వివరాలు **పట్టిక 5.7లో** ఇవ్వడమైనది.

**పట్టిక 5.7: పీఎస్‌యూలకు బడ్జెట్ మద్దతుకు సంబంధించిన వివరాలు చూపే ప్రకటన**

| క్రమ సంఖ్య | వివరాలు | 2022-23 | | 2021-22 | | 2020-21 | |
|---|---|---|---|---|---|---|---|
| | | పీఎస్‌యూల సంఖ్య | మొత్తం (₹ కోట్లలో) | పీఎస్‌యూల సంఖ్య | మొత్తం (₹ కోట్లలో) | పీఎస్‌యూల సంఖ్య | మొత్తం (₹ కోట్లలో) |
| | విద్యుత్ రంగ పీఎస్‌యూలు | | | | | | |
| (i) | ఈక్విటీ మూలధనం | 0 | 0 | 0 | 0 | 0 | 0 |
| (ii) | ఇచ్చిన ఋణాలు[76] | 1 | 5.33 | 0 | 0 | 0 | 0 |
| (iii) | అందించిన గ్రాంట్లు/రాయితీలు[77] | 3 | 9,674.52 | 3 | 8,241.77 | 3 | 7,974.24 |
| (iv) | మొత్తం విడుదల (i+ii+iii) | **4** | **9,679.85** | **3** | **8,241.77** | **3** | **7,974.24** |
| (v) | తిరిగి చెల్లించవలసిన ఋణాల మాఫీ | 0 | 0 | 0 | 0 | 0 | 0 |
| (vi) | ఈక్విటీగా మార్చబడిన ఋణాలు | 0 | 0 | 0 | 0 | 0 | 0 |
| (vii) | జారీ చేసిన హామీలు | 3 | 23,223.47 | 3 | 4,058.46 | 4 | 11,982.00 |
| (viii) | కట్టుబడి ఉన్న హామీలు | 5 | 30,292.39 | 5 | 17,701.85 | 4 | 17,530.21 |
| | విద్యుతేతర రంగ పీఎస్‌యూలు కాకుండా | | | | | | |
| (i) | ఈక్విటి మూలధనం[78] | 1 | 2.55 | 1 | 600.00 | 1 | 42.40 |
| (ii) | ఇచ్చిన ఋణాలు[79] | 2 | 1,415.93 | 1 | 38.75 | 1 | 7.92 |

[76] ప్రభుత్వ ఖాతా ప్రకారం, 2020-23 లో ఇచ్చిన ఋణం శూన్యం

[77] ప్రభుత్వ ఖాతా ప్రకారం, అందించిన గ్రాంట్ మరియు సబ్సిడీ 2020-21: ₹4,274.21 కోట్లు, 2021-22: ₹9,462.03 కోట్లు మరియు 2022 23: ₹15,223.64 కోట్లు

[78] ప్రభుత్వ ఖాతా ప్రకారం, ఈక్విటీ మూలధనం 2020-21: ₹ రెండు కోట్లు, 2022-23: శూన్యం

| క్రమ సంఖ్య | వివరాలు | 2022-23 | | 2021-22 | | 2020-21 | |
|---|---|---|---|---|---|---|---|
| | | పీఎస్‌యూల సంఖ్య | మొత్తం (₹ కోట్లలో) | పీఎస్‌యూల సంఖ్య | మొత్తం (₹ కోట్లలో) | పీఎస్‌యూల సంఖ్య | మొత్తం (₹ కోట్లలో) |
| (iii) | అందించిన గ్రాంట్లు/రాయితీలు[80] | 2 | 8.57 | 2 | 6.52 | 2 | 7.35 |
| (iv) | మొత్తం విడుదల (i+ii+iii) | **5** | **1,427.05** | **4** | **645.27** | **4** | **57.67** |
| (v) | తిరిగి చెల్లించవలసిన ఋణాల మాఫీ | 0 | 0 | 0 | 0 | 0 | 0 |
| (vi) | ఈక్విటీగా మార్చబడిన ఋణాలు | 0 | 0 | 0 | 0 | 0 | 0 |
| (vii) | జారీ చేసిన హామీలు | 1 | 231.69 | 1 | 2,558.00 | 3 | 5,149.20 |
| (viii) | కట్టుబడి ఉన్న హామీలు | 3 | 11,865.66 | 4 | 2,208.57 | 4 | 4,937.76 |

***మూలం:*** *పీఎస్‌యూలు సమకూర్చిన సమాచారం ఆధారంగా సంకలనం చేసిన సమాచారం*

రాష్ట్ర ప్రభుత్వం బ్యాంకులు, ప్రభుత్వ రంగ ఆర్థిక సంస్థల నుండి ఋణాలను పొందడానికీ అసలు, వడ్డీ చెల్లించడానికై పీఎస్‌యూలకు హామీలు ద్వారా సహాయం అందిస్తుంది. పై పట్టిక ప్రకారం, ఈక్విటీ, ఋణాలు, గ్రాంట్లు/రాయితీలకు రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ సాయం విద్యుత్ రంగంలో పీఎస్‌యూలకు ₹ 7,974.24 (2020-21) నుండి ₹9,679.85 కోట్లు (2022-23) మధ్య ఉండగా విద్యుతేతర రంగంలో పీఎస్‌యూలకు ₹ 57.67 కోట్లు (2020-21) నుండి ₹1,427.05 కోట్లు (2022-23) ఉంది. గ్రాంట్లు/రాయితీల సాయం ప్రధానంగా విద్యుత్ రంగంలో ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఎస్‌పీడీసీఎల్)కు ₹ 4,100.40 కోట్లు (2021-22) మరియు ₹ 5,001.86 కోట్లు (2022-23) అందించడం జరిగింది. అలాగే, విద్యుతేతర రంగంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చలనచిత్ర, టెలివిజన్ మరియు సినిమా రంగం అభివృద్ధి సంస్థకు 2022-23లో ₹ 6.57 కోట్లు[81], 2021-22లో ₹ 3.82 కోట్లు అందించడం జరిగింది.

విద్యుత్ రంగంలోని పీఎస్‌యూలకు సంబంధించి కట్టుబడి ఉన్న హామీల బకాయి 2020-21 సంవత్సరంలో ₹ 17,530.21 కోట్ల నుండి 2022-23లో ₹ 30,292.39 కోట్లకు పెరిగాయి. అలాగే, విద్యుతేతర రంగంలోని పీఎస్‌యూలకు సంబంధించి ఇవి 2020-21లో ₹ 4,937.76 కోట్ల నుండి 2022-23 నాటికి ₹ 11,865.66 కోట్లకు పెరిగింది. రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉన్న హామీలలో ప్రధాన వాటా ₹ 15,780.95 కోట్లు విద్యుత్ రంగంలో (2022 - 23)లో ఏపీఎస్‌పీడీసీఎల్ కు, విద్యుతేతర రంగంలో ₹10,939.72 కోట్లు ఆంధ్రప్రదేశ్ విద్యుత్ పెట్టుబడి సంస్థ (ఏపీపీఎఫ్‌సీ)కి చెందినవి.

పీఎస్‌యూలు బ్యాంకులు/ఆర్థిక సంస్థల నుండి పొందిన ఋణాలకు సంబంధించి ఇచ్చిన హామీలపై రాష్ట్ర ప్రభుత్వం హామీ రుసుమును ఏడాదికి 0.50 శాతం చొప్పునగానీ రెండు శాతం గానీ మొత్తం హామీ కాలానికి వసూలు చేస్తుంది. పీఎస్‌యూలు అందించిన సమాచారం మేరకు 2023 మార్చి 31 నాటికి ప్రభుత్వానికి మూడు[82] పీఎస్‌యూలు

---

79 ప్రభుత్వ ఖాతా ప్రకారం, ఇచ్చిన ఋణాలు 2020-21: ₹1,000 కోట్లు, 2021-22: ₹1,000 కోట్లు మరియు 2022-23: ₹1,412.62 కోట్లు

80 ప్రభుత్వ ఖాతా ప్రకారం, అందించిన గ్రాంట్లు మరియు సబ్సిడీ 2020-21:₹558.13 కోట్లు, 2021-22: ₹450.09 కోట్లు మరియు 2022-23: ₹7.42 కోట్లు

81 ప్రభుత్వ ఖాతా ప్రకారం, అందించిన గ్రాంట్లు మరియు సబ్సిడీ 2022-23: ₹5.71 కోట్లు మరియు 2021-22: ₹2.86 కోట్లు

82 ఆంధ్రప్రదేశ్ విద్యుత్ అభివృద్ధి సంస్థ, ఆంధ్రప్రదేశ్ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ & ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ

₹30.21 కోట్ల హామీ రుసుమును చెల్లించాయి/చెల్లించాల్సి ఉంది.

### 5.4.2 ప్రభుత్వ రంగం సంస్థల పునర్నిర్మాణం, పెట్టుబడుల ఉపసంహరణ, ప్రైవేటీకరణ

2022-23 సంవత్సరంలో ఏ రాష్ట్ర పీఎస్‌యూలో కూడా పెట్టుబడుల ఉపసంహరణ లేదా పీఎస్‌యూ ప్రైవేటీకరణ జరగలేదు.

### 5.4.3 ప్రభుత్వ రంగ సంస్థలకు యిచ్చిన ఋణ బకాయిల విశ్లేషణ

#### *5.4.3.1 2023 మార్చి 31 నాటికి దీర్ఘకాలిక ఋణాల బకాయి*

2023 మార్చి 31 నాటికి 20 పీఎస్‌యూలకు సంబంధించి అన్ని వనరుల నుండి మొత్తం దీర్ఘకాలిక ఋణాల బకాయిలు ₹ 1,00,728.97 కోట్లుగా ఉంది. పీఎస్‌యూల దీర్ఘకాలిక ఋణాల బకాయిలు ₹23,756.07 కోట్లు (2022 -23: 1,00,728.97 కోట్లు – 2021-22: ₹ 76,972.90 కోట్లు) పెరిగాయి.

2023 మార్చి 31 నాటికి మొత్తం బకాయిపడ్డ ఋణాలలో ₹ 1,574.61 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం యిచ్చినవి. అందులో ముఖ్య భాగం (₹ 1,412.62 కోట్లు) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బేవారేజస్ కార్పొరేషన్ కి సంబంధించినది. సంవత్సరాల (2020-21 నుండి 2022-23) వారీగా పీఎస్‌యూల దీర్ఘకాలిక ఋణాల బకాయిలు ***పటం 5.2లో*** వివరించడమైనది.

**పటం 5.2: పీఎస్‌యూల దీర్ఘకాలిక ఋణ బకాయిలు**




#### *5.4.3.2 ఋణ బకాయిలను తీర్చుటకు తగిన ఆస్తులు*

ఒక కంపెనీ నడవడానికి తగిన ఆర్థిక స్థోమత ఉన్నదని నిర్ధారించడానికి మొత్తం ఋణాలు, మొత్తం ఆస్తుల యొక్క నిష్పత్తి అనేది ఒక పద్ధతి. ఆ కంపెనీ యొక్క మొత్తం ఋణాల విలువ కన్నా ఆస్తుల విలువ ఎక్కువగా ఉన్నప్పుడే దానిని ఆర్థిక స్థోమత గల కంపెనీగా భావిస్తారు. 2023 మార్చి 31 నాటికి దీర్ఘకాలిక ఋణాల బకాయి ఉన్న మొత్తం 20 పీఎస్‌యూలకు సంబంధించిన ఆస్తులతో పోల్చగా ఋణాల కవరేజీ స్థితిని **పట్టిక 5.8** లో ఇవ్వడమైనది.

**పట్టిక 5.8: మొత్తం ఆస్తులలో దీర్ఘకాలిక ఋణాల కవరేజి**

| రాష్ట్ర పీఎస్‌యూ స్వభావం | సానుకూల కవరేజ్ | | | |
|---|---|---|---|---|
| | పీఎస్‌యూల సంఖ్య | దీర్ఘకాలిక ఋణాలు (₹కోట్లలో) | ఆస్తులు[83] (₹కోట్లలో) | ఋణాలలో ఆస్తుల నిష్పత్తి |
| ప్రభుత్వ కంపెనీలు | 12 | 98,224.29 | 1,56,771.41 | 1.60 |
| శాసనబద్ధ కార్పొరేషన్లు | 1 | 45.01 | 1,975.85 | 43.90 |
| **మొత్తం** | **13** | 98,269.30 | **1,58,747.26** | 1.62 |

***మూలం:*** *పీఎస్‌యూల వార్షిక పద్దులు మరియు సమకూర్చిన సమాచారం*

83 పద్దులు ఖరారు చేయబడిన 13 పీఎస్‌యూల ఆస్తులు మాత్రమే

ఈ నివేదికలో పొందు పరచిన మొత్తం 20 పీఎస్‌యూలకూ సానుకూల కవరేజి ఉన్నది.

### 5.4.3.3 వడ్డీ కవరేజ్

బకాయి ఉన్న ఋణాలపై కంపెనీ యొక్క వడ్డీ చెల్లించే శక్తిని నిర్ధారించడానికి వడ్డీ కవరేజ్ నిష్పత్తిని (ఐసీఆర్) ఉపయోగిస్తారు. కంపెనీ యొక్క వడ్డీ మరియు పన్నులు చెల్లించక ముందు ఉన్న సంపాదనను (ఈబిఐటీ) అదే కాలపు వడ్డీ ఖర్చులతో భాగించడం ద్వారా ఐసీఆర్ లెక్కించడం జరుగుతుంది. ఈ నిష్పత్తి గనుక తక్కువగా ఉంటే ఋణాలపై వడ్డీ చెల్లించే శక్తి ఆ కంపెనీకి తక్కువగా ఉంటుంది. ఐసీఆర్ గనుక ఒకటి కంటే తక్కువ ఉంటే, వడ్డీ ఖర్చులను తీర్చడానికి తగిన ఆదాయంను సంస్థ సమకూర్చుకోలేకపోవడాన్ని సూచిస్తుంది. 2020-21 నుండి 2022-23 మధ్య కాలంలో ఋణ బకాయిలు ఉన్న పీఎస్‌యూల సానుకూల మరియు ప్రతికూల వడ్డీ కవరేజీ నిష్పత్తి **పట్టిక 5.9** లో ఇవ్వడమైనది.

**పట్టిక 5.9: వడ్డీ కవరేజి నిష్పత్తి**

| సంవత్సరం | వడ్డీ (₹ కోట్లలో) | ఈబీఐటీ (₹ కోట్లలో) | ఋణాలు మరియు వడ్డీ బకాయి ఉన్న పీఎస్‌యూల సంఖ్య | ఐసీఆర్>=1 ఉన్న పీఎస్‌యూల సంఖ్య | ఐసీఆర్ <1 ఉన్న పీఎస్‌యూల సంఖ్య |
|---|---|---|---|---|---|
| ప్రభుత్వ కంపెనీలు | | | | | |
| 2020-21 | 7,046.99 | 7,404.67 | 11 | 5 | 6 |
| 2021-22 | 7,811.69 | 4,687.50 | 11 | 6 | 5 |
| 2022-23 | 10,257.77 | 9,820.88 | 11 | 9 | 2 |
| శాసనబద్ధ కార్పొరేషన్లు | | | | | |
| 2020-21 | 74.48 | 189.30 | 2 | 2 | 0 |
| 2021-22 | 48.12 | 274.42 | 2 | 2 | 0 |
| 2022-23 | 22.52 | 309.66 | 2 | 2 | 0 |
| మొత్తం | | | | | |
| 2020-21 | 7,121.47 | 7,593.97 | 13 | 7 | 6 |
| 2021-22 | 7,859.81 | 4,961.92 | 13 | 8 | 5 |
| 2022-23 | 10,280.29 | 10,130.54 | 13 | 11 | 2 |

***మూలం:*** *పీఎస్‌యూల వార్షిక పద్దులు మరియు సమకూర్చిన సమాచారం*

ఐసీఆర్ విలువ ఒకటి అంతకన్నా ఎక్కువ విలువ కలిగి ఉన్న పీఎస్‌యూల సంఖ్య 2020-21 లో ఏడు నుండి 2022-23లో 11 కి పెరిగింది.

## 5.5 ప్రభుత్వ రంగ సంస్థల నుండి రాబడులు

### 5.5.1 ప్రభుత్వ రంగ సంస్థలు ఆర్జించిన లాభాలు

మొత్తం 20 క్రియాశీల పీఎస్‌యూలకు గాను 2022-23 సంవత్సరంలో 14 పీఎస్‌యూలు లాభాన్ని ఆర్జించగా, ఐదు పీఎస్‌యూలు నష్టాలను చవిచూశాయి. ఒకటి మాత్రం లాభ నష్టాలు లేని స్థితిలో ఉంది. ఈ 14 పీఎస్‌యూల మొత్తం లాభం ₹ 2,786.83 కోట్లు. 2022-23 సంవత్సరంలో ₹ 25 కోట్ల కన్నా ఎక్కువ లాభం ఆర్జించిన పీఎస్‌యూల జాబితా, **పట్టిక 5.10** లో ఇవ్వడమైనది.

**పట్టిక 5.10: 2022-23 సంవత్సరంలో అత్యధిక లాభాన్ని ఆర్జించిన కంపెనీల జాబితా**

**(₹ కోట్లలో)**

| క్రమ సంఖ్య. | రాష్ట్ర పీఎస్‌యూ పేరు | నికర లాభం |
|---|---|---|
| 1 | ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ | 1233.80 |
| 2 | ఆంధ్రప్రదేశ్ కేంద్ర విద్యుత్ పంపిణీ సంస్థ | 482.16 |
| 3 | ఆంధ్రప్రదేశ్ స్టేట్ బేవరేజెస్ సంస్థ | 339.72 |
| 4 | ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఉత్పత్తి సంస్థ | 258.05 |
| 5 | ఆంధ్రప్రదేశ్ పవర్ ఫైనాన్స్ సంస్థ | 192.72 |
| 6 | ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ | 186.34 |
| 7 | ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సేవల సంస్థ | 28.86 |
| **మొత్తం** | | **2,721.65** |

*మూలం: పీఎస్‌యూల వార్షిక పద్దులు మరియు సమాకూర్చిన సమాచారం*

2022-23 సంవత్సరంలో, పైన పేర్కొన్న పీఎస్‌యూలు ఆర్జించిన లాభం మొత్తం 14 పీఎస్‌యూల లాభంలో 97.66 శాతం ఉందని తెలుస్తోంది.

2022-23 సంవత్సరంలో గరిష్టంగా లాభం సంపాదించి పెట్టిన మొదటి మూడు రంగాల వివరాలు **పట్టిక 5.11** లో ఇవ్వడమైనది.

**పట్టిక 5.11: 2022-23 సంవత్సరంలో గరిష్టంగా లాభం ఆర్జించిన మొదటి మూడు రంగాలు**

| రంగం | లాభం ఆర్జించిన పీఎస్‌యూల సంఖ్య | నికర లాభం (₹కోట్లలో) | మొత్తం రాష్ట్ర పీఎస్‌యూల లాభంలో రంగం యొక్క లాభ శాతం |
|---|---|---|---|
| విద్యుత్ | 5 | 2,003.06 | 71.88 |
| ఇతర రంగాలు | 4 | 369.29 | 13.25 |
| ఆర్థిక | 3 | 407.92 | 14.64 |
| **మొత్తం** | **12** | **2,780.27** | **99.76** |

***మూలం**: పీఎస్‌యూల వార్షిక పద్దులు మరియు అవి సమకూర్చిన సమాచారం*

### 5.5.2 నష్టాలు చవిచూసిన ప్రభుత్వ రంగ సంస్థలు

2022-23 సంవత్సరంలో ఐదు పీఎస్‌యూలు నష్టాలు చవిచూసినాయి. పీఎస్‌యూలు చవిచూపిన నష్టాలు **పట్టిక 5.12 లో** చూపిన విధంగా 2020-21 సంవత్సరంలో ₹ 151 కోట్ల నుండి 2022-23 సంవత్సరానికి ₹1,251.63 కోట్లకు పెరిగాయి.

**పట్టిక 5.12: నష్టాలు చవిచూసిన రాష్ట్ర పీఎస్‌యూల సంఖ్య**

**(₹ కోట్లలో)**

| సంవత్సరం | నష్టాలు చవిచూసిన రాష్ట్ర పీఎస్‌యూలు | సంవత్సరానికి నికర నష్టం | పేరుకుపోయిన నష్టాలు | నికర విలువ |
|---|---|---|---|---|
| 2020-21 | 9 | (-) 151.00 | 2,263.97 | 122.38 |
| 2021-22 | 9 | (-)3,637.66 | 26,006.34 | (-)18,100.17 |
| 2022-23 | 5 | (-)1,251.63 | 4,039.91 | (-)1,766.53 |

*మూలం: పీఎస్‌యూల వార్షిక పద్దులు మరియు సమకూర్చిన సమాచారం*

2022-23 సంవత్సరంలో ఐదు పీఎస్‌యూలు మొత్తం ₹ 1,251.63 కోట్ల నష్టం చవిచూడగా, అందులో ఒక్క ఆంధ్రప్రదేశ్ విద్యుత్ అభివృద్ధి సంస్థ నష్టమే ₹ 1,227.55 కోట్లుగా ఉంది.

### 5.5.3 ప్రభుత్వ రంగ సంస్థల నికర విలువ హరించుకుపోవుట

చెల్లించిన మూల ధనం, స్వతంత్ర నిల్వలు మరియు మిగులు కూడి పేరుకుపోయిన నష్టాలు, వాయిదా వేసిన రెవెన్యూ వ్యయం తీసివేయగా వచ్చేది నికర విలువ అంటారు. ఇది ఒక సంస్థ యజమానులకు ఎంత విలువైనది అని కొలిచే సాధనం. ప్రతికూల నికర విలువ అనేది పేరుకుపోయిన నష్టాలు మరియు వాయిదా వేసిన రెవెన్యూ వ్యయం వలన యాజమాని పెట్టుబడి మొత్తం హరించుకుపోయింది అని తెలియజేస్తుంది.

ఈ విశ్లేషణ కోసం మొత్తం 103 క్రియాశీల పీఎస్‌యూలలో మొదటి వార్షిక పద్దులు సమర్పించని 27 పీఎస్‌యూలను మినహాయించి 76 పీఎస్‌యూలను పరిగణలోనికి తీసుకోవడమైనది. వాటి చివరి వార్షిక పద్దుల ప్రకారం, 76 పీఎస్‌యూలలో, 44 పీఎస్‌యూలు ₹ 73,786.62 కోట్ల నష్టాలను పొందగా, 26 పీఎస్‌యూలు ₹ 9,908.35 కోట్ల మిగులును కలిగి ఉన్నాయి. ఆరు పీఎస్‌యూలు వాటి తాజా పద్దుల ప్రకారం నష్టాలు లేదా మిగులును పొందలేదు. పేరుకుపోయిన నష్టాల కారణంగా, 76 పీఎస్‌యూల మొత్తం నికర విలువ ప్రతికూలంగా ఉంది. ఇది వాటాదారుల నిధులైన ₹ 12,110.40 కోట్లకు గాను (చెల్లించిన మూలధనం: ₹ 11,228.36 కోట్లు + స్వతంత్ర నిల్వలు: ₹ 882.04 కోట్లు) ₹51,767.87 కోట్లుగా ఉంది.

ఆర్థిక పనితీరు యొక్క వివరణాత్మక విశ్లేషణ పేరా 5.2లో చెప్పబడిన 20 పీఎస్‌యూలలో, వాటి తుది వార్షిక ఖాతాల ప్రకారం తొమ్మిది పీఎస్‌యూలు ₹33,585.23 కోట్ల నష్టాలను చవిచూశాయి, ఆరు పీఎస్‌యూలు ₹ 3,955.37 కోట్ల మిగులును కలిగి ఉన్నాయి మరియు ఐదు పీఎస్‌యూలు మిగులు లేదా నష్టాలను పొందలేదు ఈ సమీకృత నష్టాల కారణంగా, వాటాదారుల నిధులైన ₹ 6,747.58 కోట్ల (చెల్లించిన మూలధనం: ₹ 6,032.22 కోట్లు + ఉచిత నిల్వలు: ₹715.36 కోట్లు) గాను 20 పీఎస్‌యూల మొత్తం నికర విలువ ₹22,882.28 కోట్ల వద్ద ఋణాత్మకంగా ఉంది. నష్టాలను మూటగట్టుకున్న ఈ తొమ్మిది పీఎస్‌యూలలో, ప్రధాన భాగం ₹ 29,544.74 కోట్లు (87.97 శాతం), మూడు పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీలలో (డిస్కామ్‌లు) ఒక పవర్ జనరేషన్ పీఎస్‌యూ ₹ 3,863.65 కోట్లు (11.50 శాతం) నష్టాల కారణంగా ఉంది. ఏది ఏమైనప్పటికీ, ఈ డిస్కమ్‌ల యొక్క దీర్ఘకాలిక సాధ్యత గురించి వ్యాఖ్యానించలేము. ఎందుకంటే అవి ప్రస్తుతం వాటి కార్యకలాపాల రంగాలలో గుత్తాధిపత్యాన్ని కలిగి ఉన్నాయి మరియు ఆదాయ పునరుద్ధరణ వాటి మొత్తం సాంకేతిక మరియు వాణిజ్య నష్టాలను తగ్గించడం, సెక్టార్ రెగ్యులేటర్ అనగా ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ (ఏపీఈఆర్‌సీ), యొక్క నిర్ణయాలు కార్యాచరణ సామర్థ్యాలు వంటి వివిధ అంశాలపై ఆధారపడి ఉంటుంది. అదేవిధంగా, ఆంధ్రప్రదేశ్ పవర్ డెవలప్‌మెంట్ కంపెనీ లిమిటెడ్ మరియు అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ విషయంలో, వాటి సాధ్యత ఏపీఈఆర్‌సీ యొక్క టారిఫ్ ఆర్డర్‌లు, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే వ్యాపారంపై ఆధారపడి ఉంటుంది. జూన్ 2016లో స్థాపించబడిన ఆంధ్రప్రదేశ్ ఎనర్జీ యూనివర్శిటీ (ఏపీఈయూ), స్థాపించిన మొదటి సంవత్సరం నుండి దాని ఆర్థిక నివేదికలను అందించలేదు. ఏపీఈయూ అందించిన సమాచారం ఆధారంగా, ఇది స్థాపించినప్పటి నుండి ఎటువంటి ప్రధాన కార్యకలాపాలను కలిగి లేదు. ఈ నేపథ్యంలో ఏపీఈయూ కొనసాగింపు అవసరాన్ని రాష్ట్ర ప్రభుత్వం పరిశీలించాల్సి ఉంది.

నష్టాలను చవిచూసిన ఈ తొమ్మిది పీఎస్‌యులలో గత మూడేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం చేసిన పెట్టుబడులు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

**పట్టిక 5.13: నష్టాలను చవిచూసిన పీఎస్‌యూలకు బడ్జెట్ మద్దతుకు సంబంధించిన వివరాలను చూపే ప్రకటన**

| క్రమ సంఖ్య | వివరాలు | 2022-23 | | 2021-22 | | 2020-21 | |
|---|---|---|---|---|---|---|---|
| | | పీఎస్‌యూల సంఖ్య | మొత్తం (₹ కోట్లలో) | పీఎస్‌యూల సంఖ్య | మొత్తం (₹ కోట్లలో) | పీఎస్‌యూల సంఖ్య | మొత్తం (₹ కోట్లలో) |
| **విద్యుత్ రంగ పీఎస్‌యూలు** | | | | | | | |
| (i) | ఈక్విటీ మూలధనం | 0 | 0 | 0 | 0 | 0 | 0 |
| (ii) | ఇచ్చిన ఋణాలు [84] | 1 | 5.33 | 0 | 0 | 0 | 0 |
| (iii) | అందించిన గ్రాంట్లు/రాయితీలు [85] | 3 | 9,674.52 | 3 | 8,241.77 | 3 | 7,974.24 |
| (iv) | మొత్తం విడుదల (i+ii+iii) | | **9,679.85** | | **8,241.77** | | **7,974.24** |
| (v) | తిరిగి చెల్లించవలసిన ఋణాల మాఫీ | 0 | 0 | 0 | 0 | 0 | 0 |
| (vi) | ఈక్విటీగా మార్చబడిన ఋణాలు | 0 | 0 | 0 | 0 | 0 | 0 |
| (vii) | జారీ చేసిన హామీలు | 3 | 23,223.47 | 3 | 4,058.46 | 3 | 11,570.00 |
| (viii) | కట్టుబడి ఉన్న హామీలు | 3 | 28,476.94 | 3 | 15,938.76 | 3 | 15,667.40 |
| **విద్యుదేతర రంగ పీఎస్‌యూలు** | | | | | | | |
| (i) | ఈక్విటీ మూలధనం | 0 | 0 | 0 | 0 | 0 | 0 |
| (ii) | ఇచ్చిన ఋణాలు[86] | 1 | 3.31 | 1 | 38.75 | 1 | 7.92 |
| (iii) | అందించిన గ్రాంట్లు/రాయితీలు[87] | 1 | 2.00 | 1 | 2.70 | 1 | 3.60 |
| (iv) | మొత్తం విడుదల (i+ii+iii) | | **5.31** | | **41.45** | | **11.52** |
| (v) | తిరిగి చెల్లించవలసిన ఋణాల మాఫీ | 0 | 0 | 0 | 0 | 0 | 0 |
| (vi) | ఈక్విటీగా మార్చబడిన ఋణాలు | 0 | 0 | 0 | 0 | 0 | 0 |
| (vii) | జారీ చేసిన హామీలు | 0 | 0 | 0 | 0 | 0 | 0 |
| (viii) | కట్టుబడి ఉన్న హామీలు | 0 | 0 | 0 | 0 | 0 | 0 |

***మూలం:*** *పీఎస్‌యూలు సమకూర్చిన సమాచారం ఆధారంగా సంకలనం చేసిన సమాచారం*

**పట్టిక 5.13** ప్రకారం, బడ్జెట్ మద్దతులో ప్రధాన భాగం మూడు డిస్కమ్‌లకు టారిఫ్ సబ్సిడీల రూపంలో గ్రాంట్లుగా అందించబడింది.

76 పీఎస్‌యూలలో 31 వాటిల్లో సమీకృత నష్టాల మూలాన నికర-విలువ సున్నా లేదా ఋణాత్మకంగా ఉన్నందున వాటాదారుల నిధులు పూర్తిగా క్షీణించబడ్డాయి. ఈ 31 పీఎస్‌యూలమొత్తం నికర విలువ ఆ చివరి ఆర్థిక నివేదికల ప్రకారం ఈ పీఎస్‌యూలలో ₹5,420.73 కోట్ల చెల్లింపు మూలధనానికి గాను ₹68,261.11 కోట్ల వద్ద ఋణాత్మకంగా ఉంది.

వాటాదారుల నిధులు పూర్తిగా క్షీణించబడిన ఈ 31 పీఎస్‌యూలలో (సున్నా లేదా ప్రతికూల నికర విలువ), వాటాదారుల నిధుల గరిష్ఠ కోత మూడు డిస్కమ్‌లతో పాటు ఆంధ్రప్రదేశ్ స్టేట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్

84 ప్రభుత్వ ఖాతా ప్రకారం, 2020-23లో ఇచ్చిన ఋణం శూన్యం

85 ప్రభుత్వ ఖాతా ప్రకారం, అందించిన గ్రాంట్ మరియు సబ్సిడీ 2020-21:₹4,274.21 కోట్లు, 2021-22: ₹ 9,462.03 కోట్లు మరియు 2022-23: ₹15,223.64 కోట్లు

86 ప్రభుత్వ ఖాతా ప్రకారం, ఇచ్చిన ఋణాలు 2020-21: ₹1,000 కోట్లు, 2021-22: ₹1,000 కోట్లు మరియు 2022-23: ₹1,412.62 కోట్లు

87 ప్రభుత్వ ఖాతా ప్రకారం, అందించిన గ్రాంట్లు మరియు సబ్సిడీ 2020-21: ₹3.60 కోట్లు, 2021-22: ₹1.24 కోట్లు మరియు 2022-23: ₹1.71 కోట్లు

లిమిటెడ్‌లో ₹23,819.60 కోట్ల ఋణాత్మక నికర విలువను కలిగి ఉంది. 31 మార్చి 2023 నాటికి ఏపీఎస్‌పీడీసీఎల్, ఏపీసీపీడీసీఎల్ మరియు ఏపీఈపీడీసీఎల్ యొక్క ప్రతికూల నికర విలువ వరుసగా ₹12,222.29 కోట్లు, ₹9,725.69 కోట్లు మరియు ₹7,116.71 కోట్లు. ఇంకా, ఈ 31 పీఎస్‌యూలలో తమ చివరి ఆర్థిక నివేదికల ప్రకారం 24 పీఎస్‌యూలు ₹14,603.79 కోట్ల నష్టాన్ని చవిచూశాయి. ఐదు పీఎస్‌యూలు ₹ 1,737.10 కోట్ల లాభాన్ని పొందాయి, మరియు రెండు పీఎస్‌యూలు లాభం లేదా నష్టాన్ని లేకుండా ఉన్నాయి. చివరిగా అందుబాటులో ఉన్న ఖాతాల ప్రకారం/ పీఎస్‌యూలు అందించిన తాజా సమాచారం ప్రకారం 31 పీఎస్‌యూలలో ప్రతికూల నికర విలువ కలిగి ఉన్న ఐదు[88] పీఎస్‌యూలలో రాష్ట్ర ప్రభుత్వ ఋణ బకాయిలు ₹126.53 కోట్లు. 31 మార్చి 2023 నాటికి ప్రతికూల నికర విలువ కలిగిన పీఎస్‌యూల వివరాలు **అనుబంధం 5.2**లో ఇవ్వబడ్డాయి.

మొత్తం 103 పని చేస్తున్న పీఎస్‌యూలు మరియు 31 పీఎస్‌యూల నికర విలువ క్షీణత బకాయిల ఖాతాల వయస్సు వారీగా విశ్లేషణ క్రింది విధంగా ఉంది:

**పట్టిక 5.14: పని చేస్తున్న పీఎస్‌యూలు మరియు నికర విలువ క్షీణించిన అన్ని పీఎస్‌యూల పద్దుల బకాయిలు**

| వర్గం | పీఎస్‌యూల సంఖ్య | పెండింగ్‌లో ఉన్న (సంవత్సరాలు) | | | | |
|---|---|---|---|---|---|---|
| | | శూన్యం | 1-2 | 3-5 | 6-10 | 11 మరియు ఆపైన |
| పని చేస్తున్న పీఎస్‌యూలు | 103 | 13 | 32 | 37 | 19 | 2 |
| పద్దుల బకాయి ఉన్న మొత్తం పని చేస్తున్న పీఎస్ యూల సంఖ్య | | 0 | 43 | 138 | 133 | 28 |
| నికర విలువ క్షీణించిన పీఎస్‌యూల సంఖ్య | 31 | 5 | 12 | 12 | 2 | 0 |
| పద్దుల బకాయి ఉన్న నికర విలువ క్షీణించిన పీఎస్‌యూల మొత్తం సంఖ్య | | 0 | 15 | 43 | 15 | 0 |

***మూలం:*** *చివరిగా అందుబాటులో ఉన్న పీఎస్‌యూల ఆర్థిక నివేదికలు*

**పట్టిక 5.14** లో చూపిన విధంగా, 32 పీఎస్‌యూలకు చెందిన 43 పద్దులు మూడేళ్లలోపు బకాయిలు ఉండగా, 58 పీఎస్‌యూలకు చెందిన 299 పద్దులు మూడు లేదా అంతకంటే ఎక్కువ సంవత్సరాలకు బకాయిలు ఉన్నాయి. ఈ 58 పీఎస్‌యూలలో, రెండు పీఎస్‌యూలు దశాబ్దానికి పైగా మొత్తం 28 పద్దులను బకాయిలు కలిగి ఉన్నాయి. 103 పీఎస్‌యూలలో 13 మాత్రమే పద్దుల బకాయిలు లేకుండా, 2022-23 వరకు వారి పద్దులను ఖరారు చేశాయి.

నికర విలువ క్షీణించిన పీఎస్‌యూల విషయంలో, 31 పీఎస్‌యూలలో 26 పీఎస్‌యూలు తమ పద్దులను క్రమం తప్పకుండా సమర్పించడం లేదు. ఈ 26 పీఎస్‌యూల్లో 12 పీఎస్ యూలకు చెందిన 15 పద్దులు మూడేళ్లలోపు బకాయిలు, 14 పీఎస్ యూలకు చెందిన 58 పద్దులు మూడేళ్లు లేదా అంత కంటే ఎక్కువ కాలం బకాయిలు ఉన్నాయి. ఇది పీఎస్‌యూల సమర్థవంత పనితీరు లేనప్పటికీ, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల పేలవమైన పర్యవేక్షణను ఇది సూచిస్తుంది.

పేరా 5.2 ఆర్థిక పనితీరు యొక్క వివరణాత్మక విశ్లేషణ చేయబడిన 20 పీఎస్‌యూలలో, ఎనిమిది పీఎస్‌యూల వాటాదారుల నిధులు పేరుకుపోయిన నష్టాల కారణంగా క్షీణింపబడి వాటి నికర విలువ ప్రతికూలంగా ఉంది. ఈ ఎనిమిది పీఎస్‌యూలలో చెల్లింపు మూలధనం ₹2,653.48 కోట్లుగా ఉన్నా వారి తాజా ఆర్థిక నివేదికల ప్రకారం,

88 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఏపీఎస్ఆర్‌టీసీ) మినహా సవరించిన ఖాతాలు కటాఫ్ తేది వరకు అంటే 30.092023 ఆడిట్ రద్దు తర్వాత ఇంకా అందలేదు

మొత్తం నికర విలువ ₹30,918.52 కోట్లకు ఋణాత్మకంగా ఉంది. ఇంకా, ఈ ఎనిమిది పీఎస్‌యూలలో, వారి తాజా ఆర్థిక నివేదికల ప్రకారం నాలుగు పీఎస్‌యూలు ₹1,247.82 కోట్ల నష్టాలను, మూడు పీఎస్‌యూలు ₹1,735.66 కోట్ల లాభాన్ని ఆర్జించాయి మరియు ఒక పీఎస్‌యూ లాభం లేదా నష్టాన్ని నివేదించలేదు. ఈ ఎనిమిది పీఎస్‌యూలలో మూడింటికి సంబంధించి చివరిగా అందుబాటులో ఉన్న ఖాతాలు/ పీఎస్‌యూలు అందించిన తాజా సమాచారం ప్రకారం రాష్ట్ర ప్రభుత్వ ఋణ బకాయిలు ₹84.06 కోట్లు.

ఈ ఎనిమిది పీఎస్‌యూల చివరిగా అందుబాటులో ఉన్న పద్దుల ప్రకారం వాటి యొక్క రాబడులు మరియు ఖర్చుల వివరాలు **అనుబంధం 5.3**లో ఇవ్వబడ్డాయి. వాటి ప్రకారం, ఈ ఎనిమిది పీఎస్‌యూలు ఆర్జించిన మొత్తం ఆదాయం తరుగుదల & ఋణ విమోచన మినహా మొత్తం వ్యయానికి సరిపోలేదు. ఏదేమైనా, మూడు డిస్కమ్‌లు రాష్ట్ర ప్రభుత్వం నుండి సంవత్సరంలో వచ్చిన రెవెన్యూ రాయితీలు మరియు గ్రాంట్‌ల నుండి లోటును తీర్చాయి. ఆంధ్రప్రదేశ్ పవర్ డెవలప్‌మెంట్ కంపెనీ లిమిటెడ్ విషయానికి వస్తే, గత సంవత్సరాల వాణిజ్య రాబడుల బకాయిల నుండి పొందిన మొత్తాల ద్వారా కొరత తీర్చబడింది. ఆంధ్రప్రదేశ్ మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ మరియు అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ తమ పెట్టుబడులను విక్రయించడం ద్వారా వచ్చిన ఆదాయం నుండి లోటును తీర్చగా, వైఎస్ఆర్ స్టీల్ కార్పొరేషన్ లిమిటెడ్ బ్యాలెన్స్ షీట్‌లో లోటు కోసం దీర్ఘకాలిక మరియు స్వల్పకాలిక చెల్లింపులను సృష్టించింది.

### 5.5.4 ప్రభుత్వ రంగ సంస్థల చెల్లించిన డివిడెండు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ శాఖ జారీ చేసిన (2002లో) మార్గదర్శకాల ప్రకారం, కంపెనీల చట్ట నిబంధనల మేరకు ఒక సంస్థ ఎటువంటి డివిడెండునైనా ఒక ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన లాభాల నుండి తరుగుదలను పరిగణలోకి తీసుకున్న తరువాత మాత్రమే ప్రకటించాలని లేదా చెల్లించాలని స్పష్టం చేస్తున్నాయి. ఐతే నిర్దిష్టమైన డివిడెండ్ రేటును పీఎస్‌యూలు చెల్లించాలని ఈ మార్గదర్శకాలు తెలియజేయటం లేదు.

2022-23 సంవత్సరంలో, పీఎస్‌యూలు ఎటువంటి డివిడెండును చెల్లించలేదు.

### 5.5.5 వినియోగించిన మూలధనంపై రాబడి

వినియోగించిన మూలధనంపై రాబడి (ఆర్‌ఓసీఈ) అనేది కంపెనీ యొక్క దీర్ఘకాలిక లాభదాయకత, మూలధనాన్ని ఎంత సమర్థవంతంగా వినియోగించుకుంటుందో కొలిచే సాధనం. కంపెనీ యొక్క వడ్డీ ఖర్చులు మరియు పన్నులను తీసివేయక ముందు ఆర్జించిన (ఈబీఐటీ) ఆదాయాన్ని వినియోగించిన మూలధనంతో[89] భాగించడం ద్వారా ఆర్‌ఓసీఈ లెక్కించడం జరుగుతుంది.

2020-21 నుంచి 2022-23 మధ్య కాలానికి సంబంధించి పీఎస్‌యూల వారీగా ఆర్‌ఓసీఈ వివరాలు ***అనుబంధం 5.4***లో ఇవ్వడమైనది. 2020-21 నుంచి 2022-23 మధ్య కాలానికి సంబంధించి క్రియాశీల పీఎస్‌యూలకు సంబంధించిన ఏకీకృత ఆర్‌ఓసీఈను **పట్టిక 5.15** లో ఇవ్వడమైనది.

89 వినియోగించిన మూలధనం = చెల్లించిన వాటా మూలధనం + స్వతంత్ర్య నిల్వలు, మిగులు + దీర్ఘకాలిక ఋణాలు - పేరుకుపోయిన నష్టాలు - వాయిదా పడిన రెవెన్యూ వ్యయం

**పట్టిక 5.15: పీఎస్‌యూలలో వినియోగించిన మూలధనంపై రాబడి**

| సంవత్సరం | పీఎస్‌యూల సంఖ్య | ఈబీఐటీ (₹ కోట్లలో) | వినియోగించిన మూలధనం (₹కోట్లలో) | ఆర్ఓసీఈ (శాతంలో) |
|---|---|---|---|---|
| 2020-21 | 20 | 7,627.45 | 45,272.64 | 16.85 |
| 2021-22 | 20 | 5,119.88 | 53,295.26 | 9.61 |
| 2022-23 | 20 | 10,166.63 | 77,846.35 | 13.06 |

***మూలం**: పీఎస్‌యూల వార్షిక పద్దులు మరియు సమాచారం*

క్రియాశీల రాష్ట్ర పీఎస్‌యూల ఆర్ఓసీఈ 2020-21 సంవత్సరంలో ఉన్న 16.85 శాతంతో పోల్చినపుడు 2022-23 లో 13.06 శాతానికి తగ్గినట్లు గమనించబడింది. అయితే, 2020-21తో పోలిస్తే 2022-23లో వినియోగించిన మూలధనం ₹32,573.71 కోట్లు పెరిగింది.

## 5.5.6 ప్రభుత్వ రంగ సంస్థల ఈక్విటీ పై రాబడి

ఈక్విటీపై రాబడి (ఆర్ఓఈ) అనేది లాభాలను సృష్టించడానికి సంస్థ యొక్క ఆస్తులను యాజమాన్యం ఎంత ప్రభావవంతంగా ఉపయోగిస్తున్నదో అంచనావేయడానికి ఆర్థిక పనితీరును కొలిచే ఒక సాధనం. ఇది నికర లాభాన్ని (అంటే పన్నుల తరువాత నికర లాభం) వాటాదారుల నిధితో భాగించడం ద్వారా లెక్కించడం జరుగుతుంది. నికర ఆదాయం మరియు వాటాదారుల నిధి రెండూ సానుకూలంగా ఉన్న ఏ కంపెనీకైనా దీనిని లెక్కించవచ్చు, దీనిని శాతంలో తెలుపుతారు.

చెల్లించిన మూలధనం మరియు స్వతంత్ర నిల్వలు కూడి, పేరుకుపోయిన నష్టాలు, వాయిదా వేసిన రెవెన్యూ వ్యయం తీసివేయగా ఒక కంపెనీ యొక్క వాటాదారుల నిధి లెక్కించబడుతుంది. ఆస్తులన్నీ అమ్మివేయగా, అప్పులన్నీ తీర్చగా, వాటాదారులకు ఎంత మిగులుబాటు అవుతుంది అని ఇది తెలియజేస్తుంది. సానుకూలంగా ఉన్న వాటాదారుల నిధి అనేది సంస్థకు అప్పులు తీర్చడానికి తగినన్ని ఆస్తులు ఉన్నాయి అని వెల్లడిస్తుంది. ప్రతికూలంగా ఉన్న వాటాదారుల నిధి అనేది సంస్థ యొక్క అప్పులు ఆస్తులుకన్నా ఎక్కువగా ఉన్నాయి అని వెల్లడిస్తుంది.

2020-21 నుండి 2022-23 మధ్య కాలానికి సంబంధించి పీఎస్‌యూల వారీగా ఆర్ఓఈ వివరాలు ***అనుబంధం 5.5*** లో ఇవ్వడమైనది. 2020-21 నుండి 2022-23 మధ్య కాలానికి సంబంధించి క్రియాశీల పీఎస్‌యూల ఏకీకృత ఆర్ఓఈల వివరాలు **పట్టిక** 5.16 లో ఇవ్వడమైనది.

**పట్టిక 5.16: పీఎస్‌యూల ఈక్విటీపై రాబడి**

| సంవత్సరం | పీఎస్‌యూల సంఖ్య | నికర లాభం/నష్టం (₹ కోట్లలో) | ఈక్విటీ (₹కోట్లలో) | ఆర్ఓఈ (శాతంలో) |
|---|---|---|---|---|
| 2020-21 | 20 | 82.25 | 5,391.49 | 1.53 |
| 2021-22 | 20 | (-)2,775.88 | 6,018.62 | (-)46.12 |
| 2022-23 | 20 | 1,535.20 | 6,032.22 | 25.45 |

***మూలం**: పీఎస్‌యూల వార్షిక పద్దులు మరియు సమాచారం*

విద్యుత్ రంగ పీఎస్‌యూలు నివేదించిన లాభాల పెరుగుదల కారణంగా పీఎస్‌యూల ఆర్ఓఈ మునుపటి సంవత్సరం 2021-22తో పోలిస్తే 2022-23లో 25.45 శాతానికి పెరిగింది.

### 5.5.7 పెట్టుబడులపై వాస్తవ రాబడి రేటు

పెట్టుబడిపై వాస్తవ రాబడి రేటు (ఆర్ఓఆర్ఆర్) అనేది ఈక్విటీ, ఇతర వడ్డీ రహిత మూలధనం, వాటి విలువను కాలానుగుణంగా సర్దుబాటు చేసిన తరువాత, ఎంత లాభదాయకంగా, సమర్ధవంతంగా వినియోగించారో కొలుస్తుంది. చారిత్రక ఖరీదు ఆధారంగా తీసుకున్న అన్ని పెట్టుబడులను, పన్నులు మినహాయించిన తరువాత లాభంతో (పీఏటి) భాగించడం ద్వారా లెక్కించే సాంప్రదాయ రాబడి రేటుతో(ఆర్ఓఆర్) పోల్చగా వచ్చిన ఆర్ఓఆర్ఆర్ అనేది చాలా ప్రాముఖ్యతను సంతరించుకుంటుంది.

పీఎస్‌యూలలో ప్రభుత్వంతో పాటుగా ఇతరులు కూడా గణనీయమైన పెట్టుబడి పెట్టినందున అట్టి పెట్టుబడిపై వాస్తవ రాబడి రేటు అవశ్యకత ఉంటుంది. సంప్రదాయక పద్ధతిలో పెట్టుబడులు పెట్టిన చారిత్రక ఖరీదు ఆధారంగా లెక్కించిన పెట్టుబడులపై రాబడి రేటు, పెట్టుబడుల ప్రస్తుత విలువను విస్మరిస్తుంది గనుక వాస్తవ రాబడి రేటు ఆవశ్యకతకు పెట్టుబడులకు సరియైన సూచిక కాకపోవచ్చు. కావున పెట్టుబడులు పెట్టిన చారిత్రక ఖరీదు ఆధారంగా లెక్కించిన వాస్తవ రాబడి రేటును కాకుండా, పీఎస్‌యూలలో ప్రస్తుత విలువ (పివీ) ఆధారంగా లెక్కించిన వాస్తవ రాబడి రేటును అంచనావేయుటకు పెట్టుబడి యొక్క ప్రస్తుత విలువను గణించడమైనది. 2023 మార్చి 31 నాటికి పెట్టుబడుల పెట్టుబడుల చారిత్రక ఖరీదును, దాని ప్రస్తుత విలువకు తేవడానికి, మునుపటి పెట్టుబడులు/సంవత్సరాల వారీగా పీఎస్‌యూలలో పెట్టిన నిధులు, సంవత్సరాల వారీ ప్రభుత్వ ఋణాలపై ఉన్న సగటు వడ్డీ రేటుతో సమ్మేళనం చేయడం జరిగింది. ఎందుకనగా, ఈ వడ్డీ రేట్లు సంబంధిత సంవత్సరానికి కనిష్ట వడ్డీ రేటుగా పరిగణించడమైనది. 2018-19 నుండి 2022-23 వరకు వడ్డీ లేని ఋణాలు లేవు.

పీఎస్‌యూలలో పెట్టుబడుల ప్రస్తుత విలువను ఈ క్రింది భావన ఆధారంగా లెక్కించడమైనది;

- వాస్తవ రాబడి రేటును తెలుసుకోవటానికి ఈక్విటీలో నుంచి పెట్టుబడుల ఉపసంహరణను తీసివేయగా వచ్చిన దానిని పెట్టుబడిగా పరిగణించడమైనది.
- వడ్డీ రహిత ఋణాల రూపంలో అందించిన నిధులను పెట్టుబడిగా పరిగణించడమైనది.
- ప్రభుత్వ ఋణాలపై ఆయా సంవత్సరాల సగటు వడ్డీ రేటును ప్రస్తుత విలువను కనుగొనడానికి సమ్మేళిత రేటుగా ఉపయోగించడమైనది. ఎందుకనగా అవి నిధుల పెట్టుబడి కోసమై ఖర్చును సూచిస్తాయి. కనుక దానిని కనీస వాస్తవ రాబడి రేటుగా పరిగణించడం జరుగుతుంది.

**పట్టిక 5.17: సంవత్సరాల వారీగా 2018-19 నుండి 2022-23 కాలానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వ, రాష్ట్ర ప్రభుత్వ మరియు ఇతరుల పెట్టుబడులు మరియు వాస్తవ రాబడి రేటు వివరాలు**

(₹ కోట్లలో)

| ఆర్థిక సంవత్సరం | సంవత్సర ప్రారంభంలో మొత్తం పెట్టుబడుల ప్రస్తుత విలువ | సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెట్టిన పెట్టుబడి | సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం, ఇతరుల పెట్టుబడి | సంవత్సరం లో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వడ్డీ లేని ఋణాలు | సంవత్సరం లో కేంద్ర ప్రభుత్వం & ఇతరుల & ఇచ్చిన వడ్డీ లేని ఋణాలు | మొత్తం పెట్టుబడి | పెట్టుబడుల సగటు రేటు (శాతం) | సంవత్సర చివరిలో మొత్తం పెట్టుబడుల ప్రస్తుత విలువ | ఆశించదగిన కనీస రాబడి | సంవత్సరంలో మొత్తం లాభాలు / నష్టాలు | పెట్టుబడి యొక్క ప్రస్తుత విలువను అనుసరించి వాస్తవ రాబడి రేటు (శాతం) |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| (ఏ) | (బి) | (సి) | (డి) | (ఇ) | (ఎఫ్) | (జీ)=(బీ+సి+డీ+ఈ+ఎఫ్) | (హెచ్) | (ఐ)=(జీ)+((జీ* హెచ్)/100) | (జె)=(జీ* హెచ్)/100 | (కె) | (ఎల్)=కె*100/ఐ |
| 2018-19 | 5,332.39 | 0.00 | 21.50 | 0.00 | 0.00 | 5,353.89 | 6.37 | 5,694.93 | 341.04 | (-)12,837.73 | (-)225.42 |
| 2019-20 | 5,694.93 | 289.16 | 30.33 | 0.00 | 0.00 | 6,014.42 | 6.31 | 6,393.93 | 379.51 | (-)789.36 | (-)12.35 |

| ఆర్థిక సంవత్సరం | సంవత్సర ప్రారంభంలో మొత్తం పెట్టుబడుల ప్రస్తుత విలువ | సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెట్టిన పెట్టుబడి | సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం, ఇతరుల పెట్టుబడి | సంవత్సరం లో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వడ్డీ లేని ఋణాలు | సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం & ఇతరుల & ఇచ్చిన వడ్డీ లేని ఋణాలు | మొత్తం పెట్టుబడి | పెట్టుబడుల సగటు రేటు (శాతం) | సంవత్సర చివరిలో మొత్తం పెట్టుబడుల ప్రస్తుత విలువ | ఆశించదగిన కనీస రాబడి | సంవత్సరంలో మొత్తం లాభాలు / నష్టాలు | పెట్టుబడి యొక్క ప్రస్తుత విలువను అనుసరించి వాస్తవ రాబడి రేటు (శాతం) |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| (ఏ) | (బి) | (సి) | (డి) | (ఇ) | (ఎఫ్) | (జీ)=(బీ+సి+డీ+ఈ+ఎఫ్) | (హెచ్) | (ఐ)=(జీ)+((జీ*హెచ్)/100) | (జె)=(జీ*హెచ్)/100 | (కె) | (ఎల్)=కె*100/ఐ |
| 2020-21 | 6,393.93 | 44.40 | 0.00 | 7.92 | 0.00 | 6,446.25 | 6.16 | 6,843.34 | 397.09 | 68.08 | 0.99 |
| 2021-22 | 6,843.34 | 600.00 | 27.14 | 38.75 | 0.00 | 7,509.23 | 6.15 | 7,971.05 | 461.82 | (-)2,789.05 | (-)34.99 |
| 2022-23 | 7,971.04 | 2.55 | 11.04 | 3.31 | 0.00 | 7,987.94 | 6.40 | 8,499.17 | 511.23 | 1,535.20 | 18.06 |
| మొత్తం | | **936.11** | **90.01** | **49.98** | **0.00** | **33,311.73** | | **35,402.42** | | **(-)14,812.86** | |

*మూలం: పీఎస్‌యూల వార్షిక పద్దులు మరియు సమాకూర్చిన సమాచారం; గమనిక: సంవత్సరం ప్రారంభంలో పెట్టుబడులు చారిత్రక ఖరీదుతో వాస్తవ ఈక్విటీ మరియు వడ్డీ రహిత ఋణం.*

2018-19 లో ఉన్న (-) 225.42 శాతంతో పోలిస్తే 2022-23లో వాస్తవ రాబడి రేటు 18.06 శాతానికి పెరిగింది. ఇది ప్రధానంగా నాలుగు పీఎస్‌యూలు, వాటిలో మూడు విద్యుత్ రంగంలో, అనగా ఏపీఎస్‌పీడీసీఎల్, ఏపీ జెన్కో మరియు ఏపీసీపీడీసీఎల్, ఒకటి విద్యుతేతర రంగంలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ యొక్క లాభాల పెరుగుదల కారణంగా ఉంది. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ మరియు ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఆర్థిక సంస్థ 2022-23లో లాభాలను కొనసాగించాయి.

**పట్టిక 5.18: 2022-23 సంవత్సరానికి 20 పీఎస్‌యూల పెట్టుబడుల ప్రస్తుత విలువపై ఏకీకృత ఆర్ఓఆర్ఆర్**

| 2022-23లో మొత్తం లాభాలు/నష్టాలు (₹ కోట్లలో) | 2018-19 నుండి 2022-23 వరకు రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం ఇతరుల పెట్టుబడి (₹ కోట్లలో) | పెట్టుబడులు పెట్టిన నాటి విలువ ఆధారంగా పెట్టుబడులపై రాబడి (శాతంలో) | 2022-23 చివరి నాటికి పెట్టుబడి ప్రస్తుత విలువ (₹ కోట్లలో) | పెట్టుబడి యొక్క ప్రస్తుత విలువ ఆధారంగా వాస్తవ రాబడి రేటు (శాతంలో) |
|---|---|---|---|---|
| (ఏ) | (బీ) | (సీ) | (డీ) | (ఇ) |
| పై పట్టికలోని నిలువ వరుస (కె) యొక్క విలువ | పై పట్టికలోని 2018-19+ నిలువ వరుస యొక్క మొత్తం ప్రారంభ విలువ (సీ నుండి ఎఫ్) | (ఏ)*100/(బీ) | పై పట్టికలోని నిలువ వరుస (ఐ) యొక్క విలువ | (ఏ)*100/(డీ) |
| 1,535.20 | **6,408.49 (5,332.39+936.11+90.01+49.98+0)** | 23.96 | 8,499.17 | 18.06 |

***మూలం***: *పీఎస్‌యూల వార్షిక పద్దులు మరియు అవి సమాకూర్చిన సమాచారం*

## 5.5.8 విద్యుత్ ఉత్పత్తి కంపెనీలకు ఏపీ డిస్కామ్‌ల బకాయిలు

2023 మార్చి 31 నాటికి, ***అనుబంధం 5.1*** లో పేర్కొన్నట్లు ఆంధ్రప్రదేశ్‌లో మూడు విద్యుత్ సరఫరా కంపెనీలు (డిస్కామ్‌లు) ఉన్నాయి. దిగువ **పట్టిక 5.19** లో వివరించినట్లు ఆంధ్రప్రదేశ్ డిస్కామ్‌ల నుండి ఏపీజెన్కో, రాష్ట్ర విద్యుత్ ఉత్పత్తి కంపెనీ, నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ (ఎన్‌టీపీసీ), ఎన్‌టీపీసీ యొక్క అనుబంధ సంస్థలు, భారత అణు విద్యుత్ సంస్థ (కైగా ప్లాంట్), నైవేలీ లిగ్నైట్ కార్పొరేషన్ లిమిటెడ్ మొదలైన వివిధ కేంద్ర విద్యుత్ ఉత్పత్తి కంపెనీలకు 2021 మార్చి 31 నాటికి ఉన్న బకాయిలు ₹ 4,575.81 కోట్ల నుండి 2023 మార్చి 31 నాటికి ₹ 3,479.75 కోట్లకు తగ్గాయి.

**పట్టిక 5.19: గత మూడు సంవత్సరాలలో రాష్ట్ర మరియు కేంద్ర విద్యుత్ ఉత్పత్తి కంపెనీలకు ఏపీ డిస్కామ్‌ల బకాయిలను చూపుతున్న సట్టిక**

| | 2021 మార్చి 31 నాటికి | | | 2022 మార్చి 31 నాటికి | | | 2023 మార్చి 31 నాటికి | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| డిస్కామ్ పేరు | బకాయిల మొత్తం | ఎల్ పీఎస్ */ పెనాల్టీలు మొదలైనవి | మొత్తం బకాయిలు | బకాయిల మొత్తం | ఎల్ పీఎస్ */ పెనాల్టీలు మొదలైనవి | మొత్తం బకాయిలు | బకాయిల మొత్తం | ఎల్ పీఎస్ */ పెనాల్టీలు మొదలైనవి | మొత్తం బకాయిలు |
| **ఏ. ఏపీ డిస్కామ్‌ల నుండి రాష్ట్ర విద్యుత్ ఉత్పత్తి కంపెనీకి బకాయిలు (₹ కోట్లలో)** | | | | | | | | | |
| **ఏపీ ఈపీడీసీఎల్** | 1,049.29 | 0.00 | 1,049.29 | 1,599.50 | 0.00 | 1,599.50 | 706.21 | 0.00 | 706.21 |
| **ఏపీ ఎస్‌పీడీసీఎల్** | 1,171.55 | 0.00 | 1,171.55 | 1,785.86 | 0.00 | 1,785.86 | 788.50 | 0.00 | 788.50 |
| **ఏపీ సీపీడీసీఎల్** | 676.16 | 0.00 | 676.16 | 1,030.71 | 0.00 | 1,030.71 | 455.08 | 0.00 | 455.08 |
| **మొత్తం** | 2,897.00 | 0.00 | 2,897.00 | 4,416.07 | 0.00 | 4,416.07 | 1,949.79 | 0.00 | 1,949.79 |
| **బి. ఏపీ డిస్కామ్‌ల నుండి కేంద్ర విద్యుత్ ఉత్పత్తి కంపెనీకి బకాయిలు (₹ కోట్లలో)** | | | | | | | | | |
| ఏపీ ఈపీడీసీఎల్ | 405.64 | 67.58 | 473.22 | 363.07 | 28.25 | 391.32 | 553.32 | 0.00 | 553.32 |
| ఏపీ ఎస్‌పీడీసీఎల్ | 797.12 | 82.03 | 879.15 | 732.23 | 37.50 | 769.73 | 618.86 | 0.00 | 618.86 |
| ఏపీ సీపీడీసీఎల్ | 280.04 | 46.40 | 326.44 | 239.59 | 19.34 | 258.93 | 357.78 | 0.00 | 357.78 |
| **మొత్తం** | 1,482.80 | 196.01 | 1,678.81 | 1,334.89 | 85.09 | 1,419.98 | 1,529.96 | 0.00 | 1,529.96 |
| | **4,379.80** | **196.01** | **4,575.81** | **5,750.96** | **85.09** | **5,836.04** | **3,479.75** | **0.00** | **3,479.75** |

**మూలం**: పీఎస్‌యూలు / ఏపీ విద్యుత్ సమన్వయం కమిటీ సమకూర్చిన సమాచారం *ఆలస్య చెల్లింపు సర్ చార్జ్

ఏపీ డిస్కామ్‌ల నుండి రాష్ట్ర విద్యుత్ ఉత్పత్తి సంస్థ, వివిధ కేంద్ర విద్యుత్ ఉత్పత్తి కంపెనీలకు బకాయిలు గత సంవత్సరంతో పోలిస్తే 2021, 2022 మార్చి 31 తో ముగిసిన ఆర్థిక సంవత్సరాలకు వరుసగా 23.95 శాతం మరియు 40.37 శాతం తగ్గాయని పై పట్టిక నుండి స్పష్టమవుతున్నది.

ఇంకా, సంబంధిత సంవత్సరంలో ఎల్ పీఎస్, జరిమానాలను శూన్యంగా చూపినప్పటికీ, కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ 2022 జూన్ 3న జారీ చేసిన విద్యుత్ (ఆలస్య చెల్లింపు సర్‌చార్జ్ మరియు సంబంధిత విషయాలు) నియమాలు 2022 ప్రకారం, 2023 మార్చి 31 నాటికి చెల్లించవలసిన బాకీలపై ఆలస్య చెల్లింపు సర్‌చార్జ్ (ఏపీపీఎస్)ని పరిగణలోకి తీసుకుంటే భవిష్యత్తులో ఏపీ డిస్కామ్‌లు విద్యుత్ ఉత్పత్తి కంపెనీలకు ఉన్న బకాయిలు పెరిగే అవకాశం ఉంది.

## 5.6 సీఏజీ యొక్క పర్యవేక్షణ పాత్ర

### 5.6.1 సీఏజీచే రాష్ట్ర పీఎస్‌యూల శాసనబద్ధ తనిఖీదార్ల నియామకం

కంపెనీల చట్టం, 2013 లోని సెక్షన్ 139(5)/(7) అనుసరించి ప్రభుత్వ కంపెనీలకు, ప్రభుత్వ నియంత్రణలో ఉన్న కంపెనీలకు శాసనబద్ధ తనిఖీదార్లను సీఏజీ నియమిస్తారు. ఇంతే గాక ప్రభుత్వ కంపెనీలకు లేదా ప్రభుత్వ నియంత్రణలో ఉన్న కంపెనీలకు, ఆర్థిక సంవత్సరం మొదలైన 180 రోజులలోగా శాసనబద్ధ తనిఖీదార్లను నియమించవలసి ఉంటుంది. అలాగే మొట్టమొదటి తనిఖీదార్ల నియామకం అయితే కంపెనీ రిజిస్టర్ అయిన 60 రోజుల లోపు సీఏజీ నియమించవలసి ఉంటుంది. అనుబంధ తనిఖీ నిర్వహించే హక్కును సీఏజీ కలిగి ఉండటమే గాక శాసనబద్ధ తనిఖీదార్లు నిర్వహించిన తనిఖీ నివేదికపై వ్యాఖ్యానించే హక్కును కూడా కలిగి ఉన్నారు. కొన్ని శాసనబద్ధ సంస్థల స్థాపనకు సంబంధించిన చట్టాల ప్రకారం శాసనబద్ధ సంస్థల పద్దుల తనిఖీ సీఏజీ నిర్వహించి రాష్ట్ర చట్ట సభలకు ఒక నివేదికను సమర్పించవలసి ఉంటుంది.

## 5.6.2 ప్రభుత్వ రంగ సంస్థలచే పద్దులు సమర్పణ

### *5.6.2.1 సకాలంలో సమర్పించవలసిన అవసరం*

కంపెనీల చట్టం, 2013 లోని సెక్షన్ 394 ప్రకారం, కంపెనీ యొక్క పనితీరు మరియు వ్యవహారాలపై వార్షిక నివేదిక, వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజీఎమ్) జరిగినప్పటి నుండి మూడు నెలలలోపు తయారు చేయవలసి ఉంది. తయారు చేసిన వార్షిక నివేదికను, తనిఖీ నివేదిక పై సీఏజీ యొక్క వ్యాఖ్యలు లేదా తనిఖీ నివేదికకు అనుబంధంగా శాసన సభ ముందు ప్రవేశ పెట్టాలి. శాసనబద్ధ సంస్థలకు సంబంధించి దాదాపు ఇదే విధమైన నిబంధనలు ఉన్నాయి. ఈ ప్రక్రియ కంపెనీలలో పెట్టిన ప్రజా ధనం పెట్టుబడుల వినియోగంపై అవసరమైన శాసన నియంత్రణను కలిగి ఉంటుంది.

ప్రతి కంపెనీ కేలండర్ సంవత్సరానికి ఒకసారి వాటాదారుల వార్షిక సర్వసభ్య సమావేశం నిర్వహించాలని కంపెనీల చట్టం 2013లోని సెక్షన్ 96 నిర్దేశిస్తోంది. ఇంకా, ఒక వార్షిక సర్వసభ్య సమావేశం నుండి మరొక వార్షిక సర్వసభ్య సమావేశం జరగడానికి మధ్య కాలం 15 మాసములకు మించి ఉండరాదని కూడా నిర్దేశిస్తోంది. అంతేగాక ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన తనిఖీ చేయబడిన వార్షిక పద్దులును వార్షిక సర్వసభ్య సమావేశంలో ఆమోదానికి ప్రవేశపెట్టాలని 2013 కంపెనీల చట్టంలోని సెక్షన్ 129 నిర్దేశిస్తోంది. ఫలితంగా 31 మార్చితో ముగిసిన ఒక ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక పద్దులను 30 సెప్టెంబర్ లోపు వార్షిక సర్వసభ్య సమావేశం ముందు ప్రవేశపెట్టాలి.

కంపెనీల చట్టం 2013లోని సెక్షన్ 129(7) నిర్దేశించిన నిబంధనలను పాటించకపోతే కంపెనీ డైరెక్టర్లతో సహా కంపెనీ నిర్వహణకు బాధ్యులైన వారిపై జరిమానా లేదా జైలు శిక్ష వంటి పెనాల్టీని విధించటానికి కంపెనీల చట్టం, 2013 లోని సెక్షన్ 129 వీలు కల్పిస్తోంది.

### *5.6.2.2 ప్రభుత్వ రంగ సంస్థల పద్దుల సంకలనంలో సమయపాలన*

2023 మార్చి 31 నాటికి ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 124 రాష్ట్ర పీఎస్‌యూలు సీఏజీ తనిఖీ పరిధిలో ఉన్నాయి. అయితే ఈ 124 పీఎస్‌యూలకు గాను 21 క్రియారహితంగా ఉండగా అవి లిక్విడేషన్లో లేదా క్రియా రహితంగా ఉన్నాయి. మిగిలిన 103 క్రియాశీలంగా ఉన్న (మూడు శాసనబద్ధ సంస్థలతో పాటుగా) పీఎస్‌యూలలో 13 రాష్ట్ర ప్రభుత్వ కంపెనీలు 2022-23 సంవత్సరానికి వాటి వార్షిక పద్దులును సీఏజీ తనిఖీ కొరకై 2023 సెప్టెంబర్ 30 లోపు సమర్పించాయి. రెండు శాసనబద్ధ సంస్థలతో పాటుగా 90 పీఎస్‌యూల వార్షిక పద్దులు వివిధ కారణాల వల్ల బకాయిపడి ఉన్నాయి. అయితే రెండు శాసనబద్ధ సంస్థలతో సహా 28 రాష్ట్ర పీఎస్‌యూల గత సంవత్సరాలకు సంబంధించిన 50 వార్షిక పద్దులును 2023 సెప్టెంబర్ 30 లోపు సమర్పించాయి. 2023 సెప్టెంబర్ 30 నాటికి బకాయిపడిన వార్షిక పద్దుల వివరాలు **పట్టిక 5.20** లో ఇవ్వడమైనది.

**పట్టిక 5.20: పీఎస్‌యూల వార్షిక పద్దుల ఖరారు వివరాలు**

| వివరాలు | ప్రభుత్వ కంపెనీలు[90] | శాసనబద్ధ సంస్థలు | మొత్తం పీఎస్‌యూలు |
|---|---|---|---|
| **2023 మార్చి 31 నాటికి మొత్తం పీఎస్‌యూలు** | 100 | 3 | **103** |
| **2022-23 సంవత్సరానికి సీఏజీ తనిఖీ కొరకు 2023 సెప్టెంబర్ 30 లోపు వార్షిక** | 12 | 1 | **13** |

90 ప్రభుత్వ నియంత్రణలో ఉన్న ఇతర కంపెనీలతో సహా

| వివరాలు | | ప్రభుత్వ కంపెనీలు[90] | | శాసనబద్ధ సంస్థలు | | మొత్తం పీఎస్‌యూలు | |
|---|---|---|---|---|---|---|---|
| పద్దులు సమర్పించిన పీఎస్‌యూల సంఖ్య | | | | | | | |
| గత సంవత్సరాలకు సంబంధించిన వార్షిక పద్దులు సమర్పించిన పీఎస్‌యూల సంఖ్య (పద్దుల సంఖ్య) | | 26(40) | | 2(10)[91] | | **28(50)** | |
| పద్దుల బకాయి వివరాలు | | ప్రభుత్వ కంపెనీలు | బకాయి ఉన్న పద్దుల సంఖ్య | శాసనబద్ధ సంస్థలు | బకాయి ఉన్న పద్దుల సంఖ్య | పీఎస్‌యూల సంఖ్య | బకాయి ఉన్న పద్దుల సంఖ్య |
| **ఇతరుల వర్గంలో సంవత్సరాల వారీగా విశ్లేషణ** | ఒక సం॥ (2022-23) | 19 | 19 | 2 | 2 | **21** | **21** |
| | రెండు సం॥లు (2021-22 మరియు 2022-23) | 11 | 22 | -- | -- | **11** | **22** |
| | మూడు సంవత్సరాలు అంతకంటే ఎక్కువ | 58 | 299 | -- | -- | **58** | **299** |
| | **మొత్తం** | **88** | **340** | **2** | **2** | **90** | **342** |

***మూలం:*** *పీఏజీ(ఆడిట్), ఆంధ్రప్రదేశ్ కార్యాలయం ద్వారా సంకలనం చేయబడింది.*

రాష్ట్ర పీఎస్‌యూల జాబితా మరియు వాటి వార్షిక పద్దుల బకాయిల స్థితి ***అనుబంధం 5.1*** లో చూపడమైనది. ఇంకా, 2023 సెప్టెంబర్ 30 నాటికి 58 పీఎస్‌యూలకు చెందిన 299 పద్దులు మూడు సంవత్సరాలకు లేదా అంతకంటే ఎక్కువ కాలానికి బకాయి ఉన్నాయి. ఇది మొత్తం బకాయిల పద్దులలో (342) 87.43 శాతం ఉంది. సదరు పద్దుల బకాయిలను తగ్గించటకు సంబంధిత పీఎస్‌యూలు, చట్టబద్ధ సంస్థల పరిపాలన శాఖ దృష్టికి తీసుకు రావడం జరిగినది. ఈ విషయంలో రాష్ట్ర పీఎస్‌యూను సంబంధిత చట్టాలలో నిబంధనల మేరకు సమన్వయం చేయడానికి మరియు పర్యవేక్షించడానికి నోడల్ అథారిటీ, ఆర్థిక శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో నవంబర్ 2023 లో సమావేశం నిర్వహించబడింది. మూడు శాసనబద్ధ సంస్థలు, అనగా ఆంధ్రపదేశ్ రోడ్డు రవాణా సంస్థ, ఆంధ్రప్రదేశ్ గిడ్డంగుల సంస్థ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ (ఏపీఎస్ఎఫ్‌సీ)ల తనిఖీ వాటి సంబంధిత చట్టాలలో నిబంధనల మేరకు సీఏజీ-ఆడిట్ నిర్వహిస్తారు. మూడు శాసనబద్ధ సంస్థలలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు సీఏజీ ఏకైక ఆడిటర్‌గా ఉన్నారు. ఈ మూడు శాసనబద్ధ సంస్థలలో, ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థకు మాత్రమే వార్షిక పద్దులు బకాయిలో లేవు. అయితే, 2020-21 సంవత్సరానికి సంబంధించిన ఏపీ ఎస్ఎఫ్‌సీ యొక్క చివరి ప్రత్యేక ఆడిట్ నివేదిక (ఎస్ఏఆర్) 2023 సెప్టెంబర్‌లో రాష్ట్ర శాసనసభ ముందు ఉంచడమైనది. ఆ తర్వాత 2021-22కు ఎస్ఏఆర్‌ను రాష్ట్ర శాసనసభ ముందు ఉంచలేదు. 2014-15 సంవత్సరానికి సంబంధించిన ఏపీఎస్‌డబ్ల్యూసీ యొక్క ఎస్ఏఆర్‌ను నవంబర్ 2020లో రాష్ట్ర శాసన సభ ముందుంచారు. 2014-15 నుండి 2018-19 సంవత్సరాలకు సంబంధించిన ఏపీఎస్ఆర్‌టీసీ యొక్క ఎస్ఏఆర్‌లు నవంబర్ 2021లో రాష్ట్ర శాసనసభ ముందు ఉంచబడ్డాయి.ఏపీఎస్ఆర్‌టీసీ, ఏపీఎస్‌డబ్ల్యూసీ యొక్క వార్షిక పద్దులు (2022-23 సంవత్సరమునకు) 2023 సెప్టెంబర్ 30 నాటికి బకాయిలో ఉన్నాయి.

91 25.08.2022న అందిన 2015-16 సంవత్సరానికి సంబంధించిన ఏపీఎస్‌డబ్ల్యూసీ వార్షిక పద్దులు కూడా ఈ నివేదికలో చేర్చబడ్డాయి.

## 5.6.3 సీఏజీ పర్యవేక్షణ-వార్షిక పద్దుల తనిఖీ మరియు అనుబంధ తనిఖీ

### *5.6.3.1 ఆర్థిక నివేదిన విధానం*

కంపెనీల చట్టం 2013లోని షెడ్యూలు 3లో నిర్దేశించిన నమూనా ప్రకారం మరియు భారతీయ చార్టెడ్ అకౌంటెంట్ సంస్థ సిఫార్సుల మేరకు కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన అకౌంటింగ్ ప్రమాణాలను జాతీయ ఆర్థిక నివేదన అధికార సంస్థ పరిశీలించి సిఫార్సులు చేసిన ప్రమాణాల ప్రకారం కంపెనీలు తమ వార్షిక పద్దులను తయారు చేయాలి. శాసనబద్ధ సంస్థలు సీఏజీతో సంప్రదించి జారీ చేసిన నియమాల క్రింద నిర్దేశించిన నమూనా ప్రకారం మరియు అట్టి సంస్థలను స్థాపించిన చట్టంలో పద్దులకు సంబంధించి ఉన్న ఏ ఇతర నిర్దిష్ట నిబంధన ప్రకారమైనా పద్దులను తయారు చేయాలి.

### *5.6.3.2 శాసనబద్ధ ఆడిటర్లచే వార్షిక పద్దుల తనిఖీ*

కంపెనీల చట్టం, 2013 లో సెక్షన్ 139 క్రింద సీఏజీచే నియమించబడ్డ శాసనబద్ధ తనిఖీదార్లు, ప్రభుత్వ కంపెనీల పద్దులను తనిఖీ చేసి కంపెనీల చట్టం, 2013 లో సెక్షన్ 143 ప్రకారం తమ తనిఖీ నివేదికను సమర్పిస్తారు.

శాసనబద్ధ తనిఖీదార్ల, వారికి అప్పగించిన విధులను సక్రమంగా, ప్రభావశీలంగా నిర్వహించేలా చూసే ముఖ్య ఉద్దేశంతో, ప్రభుత్వ రంగ సంస్థల తనిఖీదార్ల పనితీరును పర్యవేక్షించడంలో సీఏజీ ప్రధాన పాత్రను పోషిస్తారు. ఈ క్రింది అధికారాలను ఉపయోగించడం ద్వారా ఈ విధులను నిర్వహించడం జరుగుతుంది.

- శాసనబద్ధ ఆడిటర్లకు కంపెనీల చట్టం 2013, సెక్షన్ 143(5)లో పేర్కొన్న విధంగా వారికి ఆదేశాలు జారీచేయడం.
- కంపెనీల చట్టం 2013లోని సెక్షన్ 143(6)లో పేర్కొన్న విధంగా శాసనబద్ధ తనిఖీదార్ల నివేదికకు అనుబంధంగా తనిఖీ చేయడం లేదా వాటిపై వ్యాఖ్యానించటం.

### *5.6.3.3 ప్రభుత్వ కంపెనీల వార్షిక పద్దుల అనుబంధ తనిఖీ*

కంపెనీల చట్టం, 2013 లేదా సంబంధిత ఇతర చట్టాల క్రింద నిర్దేశించి ఆర్థిక అంశాలను నివేదించే విధానానికి నిబంధనలకు అనుగుణంగా వార్షిక పద్దులను తయారుచేసే ప్రధాన బాధ్యత సంస్థ యొక్క యాజమాన్యంపై ఉన్నది.

కంపెనీల చట్టం, 2013, సెక్షన్ 139 క్రింద సీఏజీచే నియమించబడే శాసనబద్ధ ఆడిటర్లు కంపెనీల చట్టం, 2013 లో సెక్షన్ 143 క్రింద వార్షిక పద్దులపై భారతీయ చార్టెడ్ అకౌంటెంట్ల సంస్థ (ఐసీఏఐ) యొక్క ప్రామాణిక తనిఖీ పద్ధతులు మరియు సీఏజీ ఇచ్చిన ఆదేశాల ప్రకారం స్వతంత్ర తనిఖీ నిర్వహించి తమ స్వంత అభిప్రాయాన్ని తెలియచేయవలసి ఉంటుంది. శాసనబద్ధ తనిఖీదార్లు తమ తనిఖీ నివేదికను కంపెనీల చట్టం, 2013 లోని సెక్షన్ 143 ప్రకారం సీఏజీకి అందచేయవలసి ఉంది.

ఎంపిక చేసిన ప్రభుత్వ కంపెనీల ధ్రువపరచిన వార్షిక పద్దులను శాసనబద్ధ తనిఖీదార్ల నివేదికతో పాటుగా సీఏజీ అనుబంధ తనిఖీను నిర్వహిస్తారు. ఈ అనుబంధ తనిఖీని ఆధారంగా చేసుకుని కంపెనీల చట్టం, 2013, సెక్షన్ 143(6) ప్రకారం ఏవైనా ప్రాముఖ్యత గల ఆడిట్ పరిశీలనలు నివేదించవలసి ఉంటే వాటిని సంబంధిత పీఎస్‌యూ వార్షిక సర్వసభ్య సమావేశంలో ప్రవేశపెట్టాలి.

## 5.7 సీఏజీ పర్యవేక్షణ పాత్ర యొక్క ఫలితాలు

### 5.7.1 కంపెనీ చట్టం, 2013లోని సెక్షన్ 143 ప్రకారం ప్రభుత్వ కంపెనీల పద్దుల తనిఖీ

2023 సెప్టెంబరు 30 నాటికి 2022-23 సంవత్సరానికి 13 పీఎస్‌యూలు వాటి వార్షిక పద్దులను సమర్పించాయి. ఇంకా 2014-15 నుండి 2021-22 మధ్య కాలానికి సంబంధించి గడిచిన సంవత్సరాలకు గాను 50 వార్షిక నివేదిక పద్దులను 28 పీఎస్‌యూలు సమర్పించాయి.

(అక్టోబర్ 2022 నుండి సెప్టెంబర్ 2023 వరకు) సమయంలో అందుకున్న 69[92] ఖాతాలలో, 20 ఖాతాలకు సంబంధించి సప్లిమెంటరీ ఆడిట్ మరియు సీఏజీ కామెంట్‌ల జారీ పూర్తయింది (14 ఖాతాలు-చివరి వ్యాఖ్యలు మరియు ఆరు ఖాతాలు-నిల్ వ్యాఖ్యలు) మరియు నాన్-రివ్యూ సర్టిఫికేట్ (ఎన్ఆర్‌సీ) 11 ఖాతాలకు జారీ చేయబడింది. ఇంకా, అక్టోబర్ 2022 ప్రారంభంలో పెండింగ్‌లో ఉన్న 36[93] ఖాతాలలో, 32 ఖాతాల కోసం సీఏజీ వ్యాఖ్యలు జారీ చేయబడ్డాయి (27 ఖాతాలు-తుది వ్యాఖ్యలు, ఐదు ఖాతాలు- నిల్ కామెంట్‌లు) మరియు రెండు ఖాతాలకు ఎన్ఆర్‌సీ జారీ చేయబడింది. అయితే రెండు ఖాతాల ఆడిట్ సర్టిఫికేట్లు పురోగతిలో ఉన్నాయి. ఈ విధంగా, మొత్తంగా, 40 ఖాతాల కోసం సీఏజీ వ్యాఖ్యల జారీ వివిధ దశల్లో ఉంది, వీటిలో 38 ప్రస్తుత సంవత్సరానివి స్వీకరించబడ్డాయి మరియు రెండు మునుపటి కాలానికి చెందినవి. సమీక్షా ఫలితాలు ఈ క్రింద వివరించబడ్డాయి:

#### *5.7.1.1 వార్షిక పద్దుల సవరణ*

2023 సెప్టెంబర్ 30 నాటికి అందుకున్న వార్షిక పద్దులను సీఏజీ అనుబంధ తనిఖీ నిర్వహించిన ఫలితంగా రాష్ట్ర పీఎస్‌యూలలో మూడు[94] (ఒకటి మినహా[95]) వార్షిక సర్వసభ్య సమావేశంలో ప్రవేశపెట్టే ముందు తమ ఆర్థిక నివేదికలను సవరించాయి.

#### *5.7.1.2 తనిఖీదార్ల నివేదిక సవరణ*

2023 సెప్టెంబర్ 30 నాటికి అందుకున్న వార్షిక పద్దులను సీఏజీ అనుబంధ తనిఖీ నిర్వహించిన ఫలితంగా, **అనుబంధం 5.6**లో వివరించిన విధంగా, 11 రాష్ట్ర పీఎస్‌యూల శాసనబద్ధ తనిఖీదార్లు వారి నివేదికలను కంపెనీల యొక్క వార్షిక సర్వసభ్య సమావేశంలో ప్రవేశపెట్టక ముందు సవరించారు.

#### *5.7.1.3 రాష్ట్ర పీఎస్ యూలపై శాసనబద్ధ ఆడిటర్లు ఇచ్చిన నివేదికలపై సీఏజీ అనుబంధ తనిఖీలో చేసిన పేర్కొనదగిన వ్యాఖ్యలు*

2023 సెప్టెంబర్ 30 నాటికి, 2022-23 సంవత్సరానికి మరియు బకాయి ఉన్న గత సంవత్సరాల వార్షిక పద్దులు శాసనబద్ధ ఆడిటర్లు తనిఖీ నిర్వహించిన పిమ్మట వాటిలో ఎంపిక చేసిన రాష్ట్ర పీఎస్‌యూలకి సంబంధించిన వార్షిక

---

[92] నిష్క్రియ పీఎస్‌యూ యొక్క మూడు ఖాతాలు అంటే ఏబీసీ(తదుపరి) ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మరియు మూడు సంస్థల యొక్క మూడు వరించిన ఖాతాలు ఉన్నాయి, అంటే ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైబర్ నెట్ లిమిటెడ్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ మరియు బయో వ్యాలీ ఇంక్యుబేషన్ కౌన్సిల్

[93] 2021-22 సంవత్సరానికి ఎస్ఎఫ్ఏఆర్ యొక్క పేరా 5.7.1 ని చూడండి

[94] ఏపీఎస్ఎఫ్ఎల్, ఏపీఎస్ఐడీసీఎల్, బీవీఐసీ మునుపటి సంవత్సరాలకు, కానీ ప్రస్తుత సంవత్సరం కాదు

[95] ఏపీఐఐసీ (2021-22 సంవత్సరానికి ఎస్ఎఫ్ఆర్ఏ యొక్క పేరా 5.7.1 ని చూడండి)

పద్దులను 52[96] సీఏజీ అనుబంధ తనిఖీలను నిర్వహించడం జరిగింది. దీనికి సంబంధించి ప్రభుత్వ కంపెనీలపై పేర్కొనదగిన వ్యాఖ్యలు ఈ క్రింద ఇవ్వడమైనది. లాభదాయకతపై వీటి ప్రభావం ₹ 139.32 కోట్లు ఉండగా, ఆస్తులు/అప్పులపై ₹ 1,207.66 కోట్లుగా ఉంది.

| క్రమ సంఖ్య | కంపెనీ పేరు | వ్యాఖ్య |
|---|---|---|
| **లాభదాయకతపై వ్యాఖ్యలు** | | |
| 1 | ఆంధ్రప్రదేశ్ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ | **లాభం మరియు నష్టాల ప్రకటన**<br>**ఖర్చులు**<br>**ఆర్థిక ఆస్తులపై బలహీనత (గమనిక 23): లేదు**<br>2023 మార్చి 31 నాటికి ₹13,901.19 కోట్ల ఋణాల నిల్వ (గమనిక-6)లో వరుసగా ఏపీ జెన్కో మరియు ఏపీపీడీసీఎల్‌కి ఇచ్చిన ₹570.50 కోట్లు మరియు ₹810.75 కోట్ల ఋణాలు ఉన్నాయి. అటువంటి ఋణ మొత్తానికి 0.40 శాతం వద్ద 'ప్రొవిజన్ ఆన్ స్టాండర్డ్స్ అసెట్స్' సృష్టించాలి[97]. మాస్టర్ డైరెక్షన్[98] ప్రకారం గమనిక-32 క్రింద వెల్లడించిన విధంగా ప్రొవిజన్ ఏర్పాటు చేయబడింది. మారటోరియం వ్యవధిని ఒక సంవత్సరం పొడిగించాలని బోర్డు (2023 మార్చి 31న జరిగిన 178వ సమావేశం) తీర్మానించింది మరియు పైన పేర్కొన్న ఋణాలు పునర్వ్యవస్థీకరించబడ్డాయి.<br>ఒత్తిడికి గురైన ఆస్తుల పరిష్కారం[99] కోసం ప్రుడెన్షియల్ ఫ్రేమ్‌వర్క్‌తో చదివిన మాస్టర్ డైరెక్షన్ ప్రకారం 'పునర్నిర్మాణం' చెల్లింపు వ్యవధిలో మార్పును కలిగి ఉంటుంది. అందువల్ల, పేర్కొన్న రెండు ఋణాలను పునర్వ్యవస్థీకరించిన తర్వాత, అటువంటి ఆస్తులను సబ్-స్టాండర్డ్ ఆస్తులుగా తిరిగి వర్గీకరించాలి. భారతీయ రిజర్వు బ్యాంక్ మాస్టర్ డైరెక్షన్‌లోని పారా12 మరియు 13 నిబంధనల ప్రకారం సబ్-స్టాండర్డ్ ఆస్తులపై 10 శాతం ప్రొవిజన్‌ని ఏర్పాటు చేయాలి. దీని ప్రకారం, ఈ రెండు ఋణాలపై సబ్-స్టాండర్డ్ ఆస్తుల కోసం 9.60 శాతం వద్ద ₹132.60 కోట్లకు (0.40 శాతం నికర తర్వాత) మేర తక్కువ చేసి చెప్పబడింది. ఫలితంగా ప్రామాణిక ఆస్తుల కొరకు ప్రోవిజన్‌ను కేటాయింపులో ₹132.60 కోట్లు తక్కువ అంచనా వేయబడింది, ఆ మేరకు సంవత్సరానికి లాభాన్ని ఎక్కువగా చూపబడింది.<br>**కార్యకలాపాల నుండి రాబడి**<br>**ఇతర ఆదాయం (గమనిక 20): ₹4.09 లక్షలు**<br>మెచ్యూరిటీ తేదీకి ముందు ఆంధ్రప్రదేశ్ సోలార్ పవర్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా ఉపసంహరించబడిన ఇంటర్ కార్పొరేట్ డిపాజిట్‌ల (ఐసీడీలు) ₹45.30 కోట్ల పై (మొత్తం ఐసీడీలో ₹500 కోట్లలో) 0.5 శాతం చొప్పున ప్రీ-క్లోజర్ ఛార్జీల కోసం ₹19.19 లక్షలు (జీఎస్టీ మొత్తం ₹3.46 లక్షలు మినహాయించి) చేర్చబడలేదు. రిపోర్టింగ్ తేదీ నాటికి ప్రీ-క్లోజర్ ఛార్జీల మాఫీ కోసం కంపెనీ యొక్క సముచిత అధికారి/డైరెక్టర్ల బోర్డు నుండి |

96 ఆడిట్ నిర్వహించబడిన 52 ఖాతాలలో, 20 ఖాతాలు 01.10.2022 నుండి 30.09.2023 వరకు స్వీకరించబడ్డాయి, మిగిలిన 32 01.10.2022 సంవత్సరానికి ముందు స్వీకరించబడ్డాయి

97 ఆర్‌బీఐ/డీఎన్‌బీఆర్/ 2016-17/45 ప్రకారం

98 డీఎన్‌బీఆర్.పీడీ.008/03.10.119/ 2016-17

99 డీబీఆర్.సంఖ్య.బీపీ.బీసీ.45/ 21.04.048/2018-19 తేది 07.06.2019

| క్రమ సంఖ్య | కంపెనీ పేరు | వ్యాఖ్య |
|---|---|---|
| | | అటువంటి ప్రకటన కాని లేదా మినహాయింపునకు ఆమోదం లేదు. అందువల్ల, ప్రీ-క్లోజర్ ఛార్జీలను పరిగణనలోకి తీసుకోకపోవడం వల్ల స్వీకరించదగిన ₹22.65 లక్షలు (జీఎస్టీ మొత్తం ₹3.46 లక్షలతో సహా) తక్కువగా చూపబడింది మరియు లాభాన్ని సంవత్సరానికి ₹19.19 లక్షలు తక్కువ చూపడం జరిగింది. |
| 2 | ఆంధ్రప్రదేశ్ ట్రాన్స్ మిషన్ కార్పొరేషన్ లిమిటెడ్ | **రాబడులు**<br>**ఇతర ఆదాయం (గమనిక 21 ఏ) – ₹187.25 కోట్లు**<br>**పర్యవేక్షణ ఛార్జీలు – ₹44.73 కోట్లు**<br>గ్రాంట్స్ (ప్రభుత్వేతర వినియోగదారుల విరాళాలు) కింద కాకుండా, నలుగురు వినియోగదారుల నుండి సేకరించిన డెవలప్‌మెంట్ ఛార్జీలను తప్పుగా చేర్చినందున పర్యవేక్షణ ఛార్జీలు ₹6.53 కోట్లు మేర ఎక్కువగా చూపడమైంది. దీని ఫలితంగా ఆ సంవత్సరానికి లాభాన్ని ఎక్కువగా చూపడమైంది మరియు గ్రాంట్‌లు ₹6.53 కోట్లు తక్కువగా చూపడమైంది. |
| **ఆర్థిక స్థితిపై వ్యాఖ్యలు** | | |
| 1 | ఆంధ్రప్రదేశ్ కొత్త & పునరుత్పాదక ఇంధన అభివృద్ధి సంస్థ | **ఆస్థి అప్పుల పట్టిక**<br>**ఆస్తులు**<br>**ప్రస్తుత ఆస్తులు**<br>**వర్తక రాబడులు (గమనిక 16): ₹28.95 కోట్లు**<br>2019-20 మరియు 2020-21 సంవత్సరాల్లో 2021-22 ఆర్థిక నివేదికలకు గమనిక-28(6)లో పంప్‌డ్ స్టోరేజ్ ప్రాజెక్ట్‌లకు (పీఎస్‌పి) సంబంధించి సాధ్యత మరియు డీపీఆర్‌ల కారణంగా కంపెనీ చేసిన ఖర్చుల కోసం ఏపీ డిస్కమ్‌ల నుండి వరుసగా ₹1.35 కోట్లు మరియు ₹1.64 కోట్ల వాణిజ్య రాబడులను కంపెనీ గుర్తించింది.<br>అయితే, దీనికి విరుద్ధంగా, ప్రస్తుత సంవత్సరంలో పీఎస్‌పీలకు సంబంధించి కంపెనీ చేసిన మొత్తం ₹8.27 కోట్లను డిస్కమ్‌ల నుండి స్వీకరించదగినవిగా గుర్తించలేదు. ఇది ప్రభుత్వ ఉత్తర్వులకు కూడా అనుగుణంగా లేదు. అందువల్ల, దీని ఫలితంగా సంవత్సరానికి స్వీకరించదగిన వాణిజ్యం తక్కువగా మరియు ₹8.27 కోట్ల నష్టం ఎక్కువగా ఉంది. |
| 2 | ఆంధ్రప్రదేశ్ ట్రాన్స్ మిషన్ కార్పొరేషన్ లిమిటెడ్ | **ఈక్విటీ మరియు బాధ్యత**<br>**ఈక్విటీ**<br>**ఇతర ఈక్విటీ (గమనిక -11బి): ₹ 3,133.57 కోట్లు**<br>2020 మార్చి 31తో ముగిసిన సంవత్సరానికి సంబంధించిన ఆర్థిక నివేదికలపై వ్యాఖ్య సంఖ్య బీ (2) మరియు 2021 మార్చి 30తో ముగిసిన సంవత్సరానికి సంబంధించిన ఆర్థిక నివేదికలపై వ్యాఖ్య సంఖ్య ఏ(1)కి సూచించబడింది. కంపెనీ అందుకున్న నిధులను చేర్చినప్పటికీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుండి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌ల కోసం విద్యుత్ లైన్లు మరియు సబ్‌స్టేషన్‌ల విస్తరణ కోసం డిపాజిట్ సహకర పనులు (గమనిక 34 మరియు 35లో వివరించిన విధంగా) అందుకున్న ఇతర గ్రాంట్‌లకు అనుగుణంగా (గమనిక 1 (హెచ్) ప్రకారం) "గ్రాంట్స్" (గమనిక12)కి బదులుగా "ఇతర ఈక్విటీ" (గమనిక 11B).చేర్చబడింది. |

| క్రమ సంఖ్య | కంపెనీ పేరు | వ్యాఖ్య |
|---|---|---|
| | | దీని ఫలితంగా "ఇతర ఈక్విటీ" యొక్క అతిగా పేర్కొనబడిన ఖాతాల తప్పు వర్గీకరణ మరియు "గ్రాంట్స్" యొక్క తక్కువ అంచనా ₹1,168.76 కోట్లు.<br>**గ్రాంట్లు (గమనిక 12) - ₹1,287.03 కోట్లు**<br>ఆర్థిక నివేదికల యొక్క గమనిక 1 (హెచ్) సూచన ప్రకారం, విలువ తగ్గే ఆస్తులకు సంబంధించిన గ్రాంట్లు లాభం లేదా నష్టాల ఖాతాలో మరియు ఆ ఆస్తులపై తరుగుదల వ్యయాన్ని గుర్తించే నిష్పత్తిలో గుర్తించబడతాయి.<br>కంపెనీ మార్చి 2022 చివరి నాటికి ఎస్ఈసీఐ (₹120 కోట్లు) మరియు పీఎస్‌డీఎఫ్ (₹34.05 కోట్లు) గ్రాంట్‌ల నుండి పొందిన ₹154.05 కోట్ల మేరకు ఆస్తులను క్యాపిటలైజ్ చేసి ₹30.63 కోట్ల మేరకు తరుగుదలని ఏర్పరిచింది. ఈ కాలంలో పేర్కొన్న ఆస్తుల విలువ తగ్గినప్పటికీ, పేర్కొన్న అకౌంటింగ్ పాలసీకి అనుగుణంగా గ్రాంట్లు సమానమైన తరుగుదలతో ఋణ విమోచన చేయబడలేదు.<br>దీని ఫలితంగా గ్రాంట్స్‌లో ₹30.63 కోట్లు అధికంగా మరియు సంవత్సరానికి ఇతర ఆదాయం మరియు లాభాలు ₹30.63 కోట్లు పెరిగాయి, ఫలితంగా అదే మొత్తంలో "ఇతర ఈక్విటీ" తక్కువగా ఉంది. |
| **ప్రకటనలపై వ్యాఖ్యలు** | | |
| 1 | గోదావరి గ్యాస్ ప్రైవేట్ లిమిటెడ్ | **మూలధన పని పురోగతిలో ఉంది (గమనిక-6): ₹235.45 కోట్లు**<br>షెడ్యూల్ III యొక్క డివిజన్-II (ఇండ్ ఏఎస్) ప్రకారం (2021 మార్చిలో సవరించబడిన) మరియు కంపెనీల చట్టం 2013లోని సెక్షన్ 129 యొక్క నిబంధనల ప్రకారం, క్యాపిటల్ వర్క్-ఇన్-ప్రోగ్రెస్ (సీడబ్ల్యూఐపీ) కాలవధి షెడ్యూల్ (ప్రోగ్రెస్‌లో ఉన్న మరియు తాత్కాలికంగా నిలిపివేయబడ్డ ప్రాజెక్ట్‌లు) నిర్ణీత ఫార్మాట్‌లో ఆర్థిక నివేదికలలో ఇవ్వాలి. ఇంకా, సీడబ్ల్యూఐపీ దాని అసలు ప్లాన్‌తో పోలిస్తే దాని పూర్తి గడువు మీరిన లేదా దాని ఖర్చును మించిపోయినట్లయితే, సీడబ్ల్యూఐపీ పూర్తి షెడ్యూల్ విడిగా ఇవ్వబడాలి. 2023 మార్చి 31 నాటికి, బ్యాలెన్స్ షీట్ మరియు నోట్-6 లో వెల్లడించిన సీడబ్ల్యూఐపీ బ్యాలెన్స్ ₹235.45 కోట్లు (మునుపటి సంవత్సరం: ₹221.56 కోట్లు) రిపోర్టింగ్ ప్రకారం మొత్తం ఆస్తి, ప్లాంట్ & సామగ్రి (పీపీఈ)లో 77.01 శాతంగా ఉంది.<br>ఏదేమైనప్పటికీ, సీడబ్ల్యూఐపీ యొక్క వృద్ధాప్య షెడ్యూల్ సంవత్సరానికి సంబంధించిన ఆర్థిక నివేదికలలో వెల్లడించబడలేదు, ఇది కంపెనీల చట్టం, 2013 యొక్క నిబంధనల అతిక్రమణ వీటికి కారణాలను మేనేజ్‌మెంట్ వెల్లడించవలసి ఉన్నప్పటికీ, అది పాటించబడలేదు.<br>**వర్తక రాబడులు (గమనిక-9): ₹4.48 కోట్లు**<br>షెడ్యూల్ III (2021 మార్చిలో సవరించిన విధంగా) యొక్క డివిజన్-II (ఇండ్ ఏఎస్) మరియు కంపెనీల చట్టం 2013లోని సెక్షన్ 129 యొక్క నిబంధనల ప్రకారం, సూచించిన ఫార్మాట్‌లో ట్రేడ్ రిసీవబుల్స్ కాలావధి షెడ్యూల్ ఆర్థిక నివేదికలలో ఇవ్వబడాలి. ఇంకా, చెల్లింపు గడువు తేదీ పేర్కొనబడనటువంటి వర్తక రాబడుల కోసం ఇలాంటి సమాచారం ఇవ్వబడే, సందర్భంలో నివేదిక లావాదేవీ తేదీ నుండి ఉండి, బిల్ చేయని బకాయిలు విడిగా |

| క్రమ సంఖ్య | కంపెనీ పేరు | వ్యాఖ్య |
|---|---|---|
| | | బహిర్గతం చేయబడతాయి.<br>ఏదేమైనప్పటికీ, సంవత్సరానికి సంబంధించిన ఆర్థిక నివేదికలలో వర్తక రాబడుల యొక్క కాలవధి షెడ్యూల్ బహిర్గతం చేయబడలేదు. ఇది కంపెనీల చట్టం 2013 యొక్క నిబంధనల అతిక్రమణ మరియు ప్రభావానికి గల కారణాలను మేనేజ్‌మెంట్ వెల్లడించవలసి ఉన్నప్పటికీ, అది పాటించబడలేదు. |
| 2 | ఆంధ్రప్రదేశ్ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ | కంపెనీ ₹406.41కోట్ల వడ్డీ ఆదాయాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం (జీఓఏపీ) డెట్ సెక్యూరిటీల కోసం అందించిన వడ్డీగా గుర్తించింది. గమనిక-6 (ఋణాలు) ప్రకారం కంపెనీ రాష్ట్ర ప్రభుత్వం నుండి ఋణం తీసుకోలేదు లేదా ఎటువంటి ఋణం బకాయి లేదు. అందువల్ల, కంపెనీ ప్రభుత్వం నుండి వడ్డీని స్వీకరించడానికి ఆధారాన్ని మరియు గమనిక-37ఏలో చూపని ₹406.41 కోట్ల ఆదాయ పరిధిని బహిర్గతం చేసి ఉండాలి.<br>01.09.2016 నాటి ఆర్‌బీఐ మాస్టర్ డైరెక్షన్ ప్రకారం, ఎన్‌బీఎఫ్‌సీ డిఫాల్ట్‌గా ఉన్న వెంటనే, అసలు లేదా వడ్డీ చెల్లింపు లేదా మరేదైనా ఇతర కాలానికి సంబంధించి వర్గాల వారీగా ప్రత్యేక ప్రస్తావన ఖాతాలు (ఎస్ఎమ్ఏ) వంటి ఆస్తులను వర్గీకరించడం ద్వారా ఋణ ఖాతాలలో ప్రారంభ ఒత్తిడిని గుర్తిస్తుంది. పూర్తిగా లేదా పాక్షికంగా గడువు ముగిసిన మొత్తం. ట్రేడ్ రాబడుల యొక్క వృద్ధాప్య షెడ్యూల్‌ను బహిర్గతం చేసినప్పటికీ, కంపెనీ ఆర్‌బీఐ మాస్టర్ డైరెక్షన్ నిబంధనలకు కట్టుబడి లేదు, ఎందుకంటే గత ఆరు నెలల్లో వడ్డీ మరియు అసలు మొత్తం పొందని ఋణాల ఆస్తులు వెల్లడించలేదు లేదా ఎస్ఎమ్ఏగా వర్గీకరించబడలేదు. |

### *5.7.1.4 యాజమాన్య లేఖలు*

వార్షిక పద్దుల తనిఖీ ద్వారా ఉత్పన్నమయ్యే తనిఖీ వ్యవహారాలపై, తనిఖీదారు, కార్పొరేట్ సంస్థ యొక్క పరిపాలనా బాధ్యతలను నిర్వర్తించు వారి మధ్య సత్సంబంధాన్ని ఏర్పరచుట వార్షిక పద్దుల ఆర్థిక తనిఖీ ముఖ్య ఉద్దేశాలలో ఒకటి.

కంపెనీల చట్టం, 2013 సెక్షన్ 143(6) కింద వార్షిక పద్దులపై పరిశీలనలను వ్యాఖ్యలుగా సీఏజీ నివేదించడమైనది. ఈ వ్యాఖ్యలతో పాటు, వార్షిక పద్దులలో సీఏజీ గమనించిన లోపాలు, తప్పిదాలను యాజమాన్య లేఖల ద్వారా దిద్దుబాటు కొరకు తెలియజేయడమైనది. సాధారణంగా లోటుపాట్లు (ఏ) అకౌంటింగ్ విధానాలను వర్తింపజేయుట, వాటిని అన్వయించుట, (బి) తనిఖీ వలన ఉత్పన్నమైన సర్దుబాట్లు, (సి) తదుపరి సంవత్సరంలో దిద్దుబాటు చర్యలు తీసికుంటున్నట్లుగా పీఎస్‌యూల యాజమాన్యం ఇచ్చిన హామీలకు సంబంధించి సరిపడు లేదా అవసరమైన సమాచారం వెల్లడించకపోవడం వంటి విషయాలకు సంబంధించినవి.

ఈ సంవత్సరంలో 35 పీఎస్‌యూలకు 43 యాజమాన్య లేఖలు జారీ చేయడం జరిగింది. వాటి వివరాలు ***అనుబంధం 5.7***లో ఇవ్వడమైనది.

## 5.8 సారాంశం

*2023 మార్చి 31 నాటికి ఆంధ్రప్రదేశ్‌లో సీఏజీ పరిధిలోకి వచ్చే మొత్తం 124 పీఎస్‌యూలలో 103 క్రియాశీలకంగా, 21 క్రియారహితంగా ఉన్నవి. మొత్తం 103 క్రియాశీలకంగా ఉన్న పీఎస్‌యూలలో విద్యుత్ రంగానికి సంబంధించినవి 11 కాగా ఇతర రంగాలకు సంబంధించినవి 92 పీఎస్‌యూలు. మొత్తం 103 క్రియాశీలకంగా ఉన్న పీఎస్‌యూలలో 45[100] పీఎస్‌యూలు 2023 సెప్టెంబర్ 30 నాటికి మూడు సంవత్సరాల వార్షిక పద్దుల బకాయి కలిగి ఉన్నాయి. పీఎస్‌యూలు సమర్పించిన వార్షిక పద్దులు, సమాచారం ద్వారా, 20 క్రియాశీల పీఎస్‌యూల ఆర్థిక పనితీరు మరియు ఆర్థిక స్థితిని విశ్లేషించడం జరిగింది.*

*2022-23 సంవత్సరంలో 20 పీఎస్‌యూలు ₹ 88,176.83 కోట్ల వార్షిక టర్నోవరును నమోదు చేశాయి. ఇది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థూల జాతీయోత్పత్తిలో 6.69 శాతంతో సమానం.*

*2023 మార్చి 31 నాటికి ఈ 20 పీఎస్‌యూలలో మొత్తం ₹ 1,06,761.19 కోట్ల పెట్టుబడికి గాను, వాటిలో రాష్ట్ర ప్రభుత్వ ఈక్విటీ మరియు దీర్ఘకాలిక ఋణాలు ₹ 5,534.42 కోట్లు. సదరు పీఎస్‌యూలలో రాష్ట్ర ప్రభుత్వానికి బకాయిపడి ఉన్న దీర్ఘకాలిక ఋణాలు, 2023 మార్చి 31 నాటికి ₹ 1,574.61 కోట్లు.*

*మొత్తం 20 పీఎస్‌యూలలో 14 పీఎస్‌యూలు లాభాన్ని ఆర్జించగా (₹ 2,786.83 కోట్లు), ఐదు పీఎస్‌యూలు (₹1,251.63 కోట్లు) నష్టాలను చవిచూశాయి. ఇవి 2023 మార్చి 31 నాటికి ₹4,039.91 కోట్లు నష్టాలను చవిచూశాయి.*

*మొత్తం 103 క్రియాశీల పీఎస్‌యూలకు గాను 13 పీఎస్‌యూల నుండి మాత్రమే 2022-23 సంవత్సరానికి సంబంధించిన 2023 సెప్టెంబర్ 30 వరకు వార్షిక నివేదికలు పొందడం జరిగింది. 58 పీఎస్‌యూలకి సంబంధించిన వార్షిక పద్దులు మూడు లేదా అంతకన్నా ఎక్కువ సంవత్సరాలు బకాయి పడి ఉన్నాయి.*

*2022 అక్టోబర్ నుంచి 2023 సెప్టెంబర్ వరకూ సీఏజీ నిర్వహించిన తనిఖీ ఫలితంగా శాసనబద్ధ ఆడిటర్లు 11[101] పీఎస్‌యూలకి సంబంధించిన తమ తనిఖీ నివేదికలను సవరించారు. వార్షిక పద్దులలో ₹ 139.32 కోట్లు లాభదాయకతను, ఆస్తులు/అప్పులుపై ₹ 1,207.66 కోట్లు ప్రభావితం చేసే వార్షిక నివేదికలో లోపాలను ఎత్తి చూపుతూ ముఖ్యమైన ఆక్షేపణలను జారీ చేయడమైంది.*

## 5.9 సిఫార్సులు

*1 నష్టాన్ని చవిచూస్తున్న, అన్ని పీఎస్‌యూలను సమీక్షించి వాటి ఆర్థిక పనితీరు మెరుగుదలకై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అవసరమైన చర్యలను తీసుకోవాలి.*

*2 వార్షిక పద్దులు సమర్పించడంలో సమయపాలన పాటించేటట్లు ఒక్కో పీఎస్‌యూకి లక్ష్యాలను నిర్దేశించుటకు, వార్షిక పద్దుల బకాయిల పరిష్కారాన్ని పర్యవేక్షించి వాటి బకాయిలను త్వరగా ఖరారు చేయుటకు అత్యవసర చర్యలను తీసుకొనుటకు పీఎస్‌యూల యొక్క పరిపాలనా శాఖలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అవసరమైన సూచనలు జారీ చేయాలి.*

---

[100] 27 పీఎస్‌యూలు, వాటి ప్రారంభం నుండి మొదటి ఖాతాలను సమర్పించలేదు

[101] 3 పీఎస్‌యూలను మినహాయించి, అంటే ఏఎమ్‌టీజెడ్ మెడి వ్యాలీ ఇంక్యుబేషన్ కౌన్సిల్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఆగ్రో ఇండస్ట్రియల్ అభివృద్ధి సంస్థ, ఆంధ్రప్రదేశ్ యొక్క కొత్త మరియు పునరుత్పాదక ఇంధన అభివృద్ధి కార్పొరేషన్, వీటిలో ఖాతాలు కటాఫ్ తేదీకి ముందు అంటే 2022 అక్టోబర్। సంవత్సరానికి ముందు స్వీకరించబడ్డాయి.

*3* *గ్రాంట్లు/రాయితీలు, హామీల రూపంలో రాష్ట్ర పీఎస్‌యూలకు అందించిన బడ్జెటు సాయం, అట్టి పీఎస్‌యూల నుండి రావలసి ఉన్న ప్రభుత్వ హామీల రుసుములకు సంబంధించి వార్షిక పద్దులలో వాటి పారదర్శకత, వెల్లడించాల్సిన అంశాలను మెరుగు పరచవలసియుంది.*

*4* *క్రియారహితంగా ఉన్న ప్రభుత్వ కంపెనీలను సమీక్షించి ప్రభుత్వం వాటి పునరుద్ధరణకు లేదా మూసివేతకు సరైన చర్యలు తీసుకోవాలి.*

**(ఇందు అగ్రవాల్)**

**విజయవాడ**

1 2 JUL 2024

**ప్రధాన మహాగణకులు (తనిఖీ)**

**ఆంధ్రప్రదేశ్**

**ధ్రువీకరించడమైనది**

**(గిరీష్ చంద్ర ముర్ము)**

**కొత్త ఢిల్లీ**

**భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్**

1 5 JUL 2024

# అనుబంధాలు

## అనుబంధం 1.1

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్వరూపం

**(రాష్ట్ర స్వరూపంపై పేరా 1.1, పేజీ 1)**

| ఏ | సాధారణ సమాచారం | | |
|---|---|---|---|
| క్రమ సంఖ్య | వివరాలు | | గణాంకాలు |
| 1 | విస్తీర్ణం | | 1,62,968 చ.కి.మీ |
| 2 | జనాభా | | |
| | ఎ. 2001 జనాభా లెక్కల ప్రకారం (ఉమ్మడి రాష్ట్రం) | | 7.62 కోట్లు |
| | బి. 2011 జనాభా లెక్కల ప్రకారం (2014 జూన్ 2న రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ జరిగిన తరువాత) | | 4.94 కోట్లు |
| 3 | ఎ. జన సాంద్రత *(2001 జనాభా లెక్కల ప్రకారం, ఉమ్మడి రాష్ట్ర గణాంకాలు) (అఖిల భారత స్థాయిలో సాంద్రత = చ.కి.మీ కి325 మంది) | | చ.కి.మీ.కి 277 మంది |
| | బి. జన సాంద్రత (2011 జనాభా లెక్కల ప్రకారం) (2014 జూన్ 2న రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ జరిగిన తరువాత) అఖిల భారత స్థాయిలో జనసాంద్రత = చ.కి.మీ. కి 418 మంది) | | చ.కి.మీ.కి325 మంది |
| 4 | దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న జనాభా** (బీపీఎల్) (అఖిల భారత సగటు = 21.92 శాతం) | | 9.20 శాతం |
| 5 | అక్షరాస్యత (2011 జనాభా లెక్కల ప్రకారం) (అఖిల భారత సగటు = 73.00 శాతం) | | 67.00 శాతం |
| 6 | శిశు మరణాలు** (ప్రతీ 1,000 సజీవ జననాలకు) – (అఖిల భారత సగటు = ప్రతీ 1,000 సజీవ జననాలకు 28) | | 24 |
| 7 | జీవిత కాలం (అఖిల భారత సగటు = 70 సంవత్సరాలు) | | 70.60 |
| 8 | ప్రస్తుత ధరల ప్రకారం 2022-23 రాష్ట్ర స్థూల గృహోత్పత్తి (జీఎస్‌డీపీ) | | ₹ 13,17,728 కోట్లు |
| 9 | తలసరి జీఎస్‌డీపీ సీఏజీఆర్ (2013-14 నుండి 2022-23 వరకు) - శాతంలో | ఆంధ్రప్రదేశ్ | 11.51 |
| | | సాధారణ రాష్ట్రాలు | 9.38 |
| 10 | జీఎస్‌డీపీ సీఏజీఆర్ (2013-14 నుండి 2022-23 వరకు ) – శాతంలో | ఆంధ్రప్రదేశ్ | 12.29 |
| | | సాధారణ రాష్ట్రాలు | 10.57 |
| 11 | జనాభా పెరుగుదల రేటు (2013-23 మధ్య) – శాతంలో | ఆంధ్రప్రదేశ్ | 5.69 |
| | | సాధారణ రాష్ట్రాలు | 11.57 |

| బి. | ఆర్థిక సమాచారం | | |
|---|---|---|---|
| | వివరాలు | | |
| సీఏజీఆర్** | | 2021-22 నుండి 2022-23 వరకు | |
| | | సాధారణ రాష్ట్రాలు | ఆంధ్రప్రదేశ్ |
| | | (శాతంలో) | |
| ఎ. | రెవెన్యూ రాబడులలో | 13.41 | 4.79 |
| బి. | సొంత పన్ను రాబడిలో | 19.78 | 9.93 |
| సి. | పన్నేతర రాబడిలో | 12.94 | 7.96 |
| డి. | మొత్తం వ్యయంలో | 12.53 | 18.35 |
| ఇ. | మూలధన వ్యయంలో | 18.93 | -55.76 |
| ఎఫ్. | విద్యపై రెవెన్యూ వ్యయంలో | 13.21 | 15.40 |
| జి. | ఆరోగ్యంపై రెవెన్యూ వ్యయంలో | 0.88 | 8.19 |
| హెచ్. | జీతాలు, వేతనాలలో | 8.52 | 22.43 |
| ఐ. | పింఛన్లలో | 11.38 | 11.10 |

**మూలం :** ఆంధ్రప్రదేశ్ ఆర్థిక సర్వే 2022-23: గణాంకాలు, కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖ యొక్క వెబ్ సైట్‌లో ఉన్న సమాచారం, భారత సీ & ఏజీ ఆర్థిక సలహాదారు అందించిన సమాచారం.

* సమ్మిళిత వార్షిక వృద్ధిరేటు

## అనుబంధం 1.2

## రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక స్థితిగతులకు సంబంధించిన కాలక్రమానుగత సమాచారం

**(పేరా 1.4, పేజీ 7)**

(₹ కోట్లలో)

| | | 2018-19 | 2019-20 | 2020-21 | 2021-22 | 2022-23 |
|---|---|---|---|---|---|---|
| *పార్ట్ ఎ. రాబడులు* | | | | | | |
| 1 | **రెవెన్యూ రాబడులు** | **114671** | **111034** | **117136** | **150552** | **157768** |
| | **(i) పన్నుల రాబడులు** | **58031** | **57601** | **57409** | **70979** | **78026** |
| | రాష్ట్ర వస్తు, సేవల పన్ను | 20611 | 20227 | 18872 | 23809 | 27981 |
| | అమ్మకం, వాణిజ్యం మొదలైన వాటిపై పన్నులు | 21914 | 21410 | 17800 | 20808 | 18004 |
| | రాష్ట్ర అబ్కారీ | 6220 | 6915 | 11575 | 14703 | 14798 |
| | వాహనాలపై పన్నులు | 3341 | 3279 | 2966 | 3433 | 4320 |
| | స్టాంపులు, రిజిస్ట్రేషన్ రుసుములు | 5428 | 5318 | 5603 | 7635 | 8022 |
| | భూమి శిస్తు | 57 | 21 | 143 | 50 | 110 |
| | ఇతర పన్నులు | 460 | 413 | 450 | 541 | 4791 |
| | **(ii) పన్నేతర రాబడులు** | **4396** | **3315** | **3395** | **5017** | **5417** |
| | **(iii) కేంద్ర పన్నులు, సుంకాలలో రాష్ట్రం వాటా** | **32787** | **28242** | **24460** | **35386** | **38177** |
| | **(iv) భారత ప్రభుత్వం నుండి సహాయక గ్రాంట్లు** | **19457** | **21876** | **31872** | **39170** | **36149** |
| 2 | **ఇతర మూలాధన రాబడులు** | **0** | **0** | **0** | **-1** | **0** |
| 3 | **లోన్లు, అడ్వాన్సుల వసూళ్ళు** | **277** | **4355** | **1063** | **2110** | **-4** |
| 4 | **రెవెన్యూ రాబడి, ఋణేతర వసూళ్ళ మొత్తం (1+2+3)** | **114948** | **115389** | **118199** | **152661** | **157764** |
| 5 | **ఋణాల రూపేణా ప్రభుత్వ రాబడులు** | **97980** | **112428** | **161975** | **159610** | **186024** |
| | అంతర్గత ఋణం (వేస్ అండ్ మీన్స్ అడ్వాన్సులు, ఓవర్ డ్రాఫ్టు మినహా) | 36122 | 50027 | 52873 | 48388 | 59574 |
| | వేస్ అండ్ మీన్స్ అడ్వాన్సులు, ఓవర్ డ్రాఫ్టుల క్రింద లావాదేవీలు | 59868 | 60371 | 104539 | 106326 | 118039 |
| | భారత ప్రభుత్వం నుండి ఋణాలు, అడ్వాన్సులు | 1990 | 2030 | 4563 | 4896 | 8411 |
| 6 | **సంచిత నిధిలోకి మొత్తం రాబడులు (4+5)** | **212928** | **227817** | **280174** | **312271** | **343788** |
| 7 | **ఆకస్మిక ఖర్చుల నిధి రాబడులు** | **0** | **9** | **0** | **0** | **1** |
| 8 | **ప్రజా పద్దు రాబడులు** | **99704** | **195579** | **275595** | **(-)94543** | **(-)95046** |
| 9 | **మొత్తం ప్రభుత్వ రాబడులు (6+7+8)** | **312632** | **423405** | **555769** | **217728** | **248743** |
| *భాగం – 'బి '. ఖర్చు /చెల్లింపులు* | | | | | | |
| 10 | **రెవెన్యూ వ్యయం** | **128570** | **137475** | **152677** | **159163** | **201255** |
| | సాధారణ సేవలు (వడ్డీ చెల్లింపులతో కలిపి) | 40790 | 45222 | 48990 | 56124 | 63800 |
| | సామాజిక సేవలు | 64280 | 68101 | 65988 | 69244 | 88648 |
| | ఆర్థిక సేవలు | 23459 | 24136 | 37679 | 33775 | 48788 |
| | సహాయక గ్రాంట్లు, విరాళాలు | 41 | 16 | 20 | 20 | 20 |

| | | 2018-19 | 2019-20 | 2020-21 | 2021-22 | 2022-23 |
|---|---|---|---|---|---|---|
| 11 | **క్యాపిటల్ వ్యయం** | **19976** | **12242** | **18975** | **16373** | **7244** |
| | సాధారణ సేవలు | 275 | 3752 | 6498 | 1989 | 89 |
| | సామాజిక సేవలు | 2866 | 2056 | 5205 | 6366 | 448 |
| | ఆర్థిక సేవలు | 16835 | 6434 | 7272 | 8018 | 6707 |
| 12 | **లోన్లు, అడ్వాన్సుల వసూళ్ళు** | **1843** | **5356** | **1715** | **2138** | **1773** |
| 13 | **అంతర్రాష్ట్ర సర్దుబాటు** | **26** | **3** | **0** | **0** | **0** |
| 14 | **మొత్తం (10+11+12+13)** | **150415** | **155076** | **173367** | **177674** | **210272** |
| 15 | **ప్రభుత్వం ఋణాల తిరిగి చెల్లింపు** | **73274** | **79366** | **118274** | **120246** | **133609** |
| | అంతర్గత ఋణం (వేస్ అండ్ మీన్స్ అడ్వాన్సులు, ఓవర్ డ్రాఫ్టు మినహా) | 12800 | 17314 | 12401 | 12526 | 13995 |
| | వేస్ అండ్ మీన్స్ అడ్వాన్సులు, ఓవర్ డ్రాఫ్టుల క్రింద లావాదేవీలు | 59729 | 60741 | 104539 | 106326 | 118039 |
| | భారత ప్రభుత్వం నుండి లోన్లు, అడ్వాన్సులు | 745 | 1311 | 1334 | 1394 | 1575 |
| 16 | **ఆకస్మిక ఖర్చుల నిధికి వినియోగార్థం** | **0** | **0** | **0** | **0** | **0** |
| 17 | **సంచిత నిధి నుండి మొత్తం చెల్లింపులు (14+15+16)** | **223689** | **234442** | **291641** | **297920** | **343881** |
| 18 | **ఆకస్మిక ఖర్చుల నిధి నుండి చెల్లింపులు** | **0** | **9** | **0** | **1** | **0** |
| 19 | **ప్రజా పద్దు నుండి చెల్లింపులు** | **87076** | **182650** | **268327** | **(-)82028** | **(-)94954** |
| 20 | **రాష్ట్ర ప్రభుత్వపు మొత్తం చెల్లింపులు (17+18+19)** | **310765** | **417101** | **559968** | **215891** | **248927** |
| ***భాగం – 'సి '. లోట్లు*** | | | | | | |
| 21 | **రెవెన్యూ లోటు (-) / మిగులు (+) (1 - 10)** | **(-)13899** | **(-) 26441** | **(-)35541** | **(-)8611** | **(-)43487** |
| 22 | **ద్రవ్య లోటు (-) / మిగులు (+ ) (4 - 14)** | **(-)35467** | **(-)39687** | **(-)55168** | **(-)25013** | **(-)52508** |
| 23 | **ప్రాథమిక లోటు (-)/మిగులు (+) (22 - 24 )** | **(-)20125** | **(-)22034** | **(-)35150** | **(-)2848** | **(-)27016** |
| ***భాగం – 'డి '. ఇతర సమాచారం*** | | | | | | |
| 24 | **వడ్డీ చెల్లింపులు (రెవెన్యూ వ్యయంలో కలిసి ఉన్నవి)** | 15342 | 17653 | 20018 | 22165 | 25492 |
| 25 | **రెవెన్యూ బకాయిలు** | అందుబాటులో లేదు | అందుబాటులో లేదు | అందుబాటులో లేదు | అందుబాటులో లేదు | 12153 |
| | **పన్నులు, పన్నులు కాని రాబడుల శాతం** | అందుబాటులో లేదు | అందుబాటులో లేదు | అందుబాటులో లేదు | అందుబాటులో లేదు | **14.56** |
| 26 | **స్థానిక సంస్థలు, ఇతర సంస్థలు, వగైరాలకు ఆర్థిక సహాయం** | 60795 | 59915 | 73667 | 66082 | 80290 |
| 27 | **వేస్ అండ్ మీన్స్ అడ్వాన్సులు / ఓవర్ డ్రాఫ్టు వినియోగించుకున్న రోజులు** | 250 | 221 | 331 | 322 | 341 |
| 28 | **వేస్ అండ్ మీన్స్ అడ్వాన్సులు / ఓవర్ డ్రాఫ్టులపై వడ్డీ** | 65 | 66 | 83 | 112 | 149 |
| 29 | **రాష్ట్ర స్థూల జాతీయోత్పత్తి (జీఎస్‌డీపీ)$** | **873721** | **925839** | **956788** | **1133837** | **1317728** |
| 30 | **సంవత్సరాంతానికి మిగిలి ఉన్న బాకీలు** | **257510** | **301802** | **348246@** | **372503@** | **423943@** |

| | | 2018-19 | 2019-20 | 2020-21 | 2021-22 | 2022-23 |
|---|---|---|---|---|---|---|
| 31 | సంవత్సరాంతానికి మిగిలి ఉన్న హామీలు^ (సంవత్సరం ముగింపు) | 49442 | 67171 | 91330 | 118003 | 138875 |
| 32 | పూర్తికాని ప్రాజెక్టుల సంఖ్య& | అందుబాటులో లేదు | 100# | 163& | 138& | 509& |
| 33 | పూర్తికాని ప్రాజెక్టులలో స్తంభించిపోయిన నిధులు& | అందుబాటులో లేదు | 60,910# | 18,303& | 34,687& | 74,992& |
| *భాగం – 'ఇ'. ద్రవ్య పరిపుష్టి సూచికలు (శాతంలో)* | | | | | | |
| I | **వనరుల సమీకరణ** | | | | | |
| | సొంత పన్నుల రాబడి/జీఎస్‌డీపీ | 6.64 | 6.22 | 6.00 | 6.26 | 5.92 |
| | పన్నేతర రాబడి/జీఎస్‌డీపీ | 0.50 | 0.36 | 0.35 | 0.44 | 0.41 |
| | కేంద్ర బదిలీలు/జీఎస్‌డీపీ | 5.98 | 5.41 | 5.89 | 6.58 | 5.64 |
| II | **ఖర్చుల నిర్వహణ** | | | | | |
| | మొత్తం ఖర్చు/జీఎస్‌డీపీ | 17.22 | 16.75 | 18.12 | 15.67 | 15.96 |
| | మొత్తం ఖర్చు/రెవెన్యూ రాబడులు | 131.17 | 139.67 | 148.00 | 118.02 | 133.28 |
| | రెవెన్యూ ఖర్చు/మొత్తం ఖర్చు | 85.48 | 86.39 | 88.07 | 89.58 | 95.71 |
| | సామాజిక సేవలపై రెవెన్యూ ఖర్చు/మొత్తం ఖర్చు | 42.74 | 43.91 | 38.06 | 38.97 | 42.16 |
| | ఆర్థిక సేవలపై మూలధన ఖర్చు/మొత్తం ఖర్చు | 15.60 | 15.56 | 21.73 | 19.01 | 23.20 |
| | మూలధన ఖర్చు/మొత్తం ఖర్చు | 13.28 | 7.89 | 10.94 | 9.22 | 3.45 |
| | సామాజిక, ఆర్థిక సేవలపై మూలధన ఖర్చు/ మొత్తం ఖర్చు | 13.10 | 5.47 | 7.20 | 8.10 | 3.40 |
| III | **ద్రవ్య అసమతుల్యతల నిర్వహణ** | | | | | |
| | రెవెన్యూ లోటు (మిగులు)/జీఎస్‌డీపీ | -1.59 | -2.86 | -3.71 | -0.76 | -3.30 |
| | ద్రవ్య లోటు/జీఎస్‌డీపీ | -4.06 | -4.29 | -5.77 | -2.21 | -3.98 |
| | ప్రాథమిక లోటు/జీఎస్‌డీపీ | -2.30 | -2.38 | -3.67 | -0.25 | -2.05 |
| | రెవెన్యూ లోటు/ద్రవ్య లోటు | 39.19 | 66.62 | 64.42 | 34.43 | 82.82 |
| IV | **చెల్లింపు బాధ్యతల నిర్వహణ** | | | | | |
| | మొత్తం చెల్లింపు బాధ్యతలు/జీఎస్‌డీపీ | 29.47 | 32.60 | 36.40 | 32.85 | 32.17 |
| | మొత్తం చెల్లింపు భాద్యతలు/రెవెన్యూ రాబడులు | 224.56 | 271.81 | 297.30 | 247.42 | 268.71 |
| V | **ఇతర ఆర్థిక ఆరోగ్య సూచికలు** | | | | | |
| | పెట్టుబడుల నుండి వచ్చిన ప్రతిఫలం | 0.01 | 0.04 | 0.00 | 0.05 | 0.01 |
| | ఆర్థికపరమైన ఆస్తులు/అప్పులు | 0.98 | 0.90 | 0.82 | 0.81 | 0.73 |

& సమాచారం సమగ్రమైనది కాదు కానీ సంబంధిత శాఖాధికారులు సమర్పించిన సమాచారం మేరకు.

^ బడ్జెట్ పత్రాలలో వెల్లడించిన విధంగా.

$ జీఎస్‌డీపీ గణాంకాలకు మూలం: గణాంకాలు, కార్యక్రమ అమలు మంత్రిత్వ శాఖ వెబ్ సైట్‌లో లభించే వివరాలు, భారత్ సీఏజీ ఆర్థిక సలహాదారు అందించిన సమాచారం;

ఎన్.ఏ: అసంపూర్తి ప్రాజెక్టులపై రాష్ట్ర ప్రభుత్వం సమాచారం అందించనందున అందుబాటులో లేదు

@ రాష్ట్ర వనరులపై ఎలాంటి చెల్లింపు బాధ్యత లేకుండా పరిహార నిధిలో సేకరించిన రుసుము నుండి చెల్లించడం వలన, జీఎస్‌టీ పరిహారానికి బదులుగా చెల్లించాల్సిన బ్యాక్ టు బ్యాక్ ఋణంగా స్వీకరించిన ₹ 5,583 కోట్ల మొత్తం బకాయిల నుండి మినహాయించడం జరిగింది.

## అనుబంధం 2.1

### ఎస్ఎన్ఏలలో ₹ 50 కోట్లు, అంతకు మించి ఎక్కువ ఖర్చు చేయని నిల్వ ఉన్న పథకాలు

**(పేరా 2.4.1.3 (ఏ), పేజీ 34)**

**(₹ కోట్లలో)**

| క్రమ సంఖ్య | పథకం పేరు | 2023 మార్చి 31 నాటికి ఏస్ఎన్ఏలో ఉన్న మిగులు మొత్తం |
|---|---|---|
| 1 | ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (అర్బన్) | 393.81 |
| 2 | స్వచ్ఛ భారత్ మిషన్ (అర్బన్) | 149.76 |
| 3 | రాష్ట్రీయ కృషి వికాస్ యోజన | 148.34 |
| 4 | సాక్షం అంగన్ వాడీ | 122.97 |
| 5 | పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్ (గిరిజన) | 100.14 |
| 6 | స్వచ్ఛ భారత్ మిషన్(గ్రామీణ) | 87.97 |
| 7 | ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన | 84.09 |
| 8 | పట్టణ పునరుజ్జీవన మిషన్ | 82.14 |
| 9 | జాతీయ ఆయుష్ మిషన్ | 73.39 |
| 10 | ఆర్‌సిహెచ్ & ఆరోగ్య వ్యవస్థ బలోపేతం, జాతీయ ఆరోగ్య కార్యక్రమం మరియు జాతీయ పట్టణ ఆరోగ్య మిషన్ కోసం ఫ్లెక్సిబుల్ పూల్ | 66.82 |
| 11 | రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ యోజన | 64.71 |
| 12 | సమగ్ర శిక్షా అభియాన్ | 56.46 |
| 13 | జాతీయ పట్టణ జీవనోపాధి కార్యక్రమం | 53.33 |
| 14 | ఎస్‌సీలకు ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్ | 53.08 |
| 15 | రాష్ట్రీయ ఉచ్చతర శిక్షా అభియాన్ | 52.48 |

## అనుబంధం 2.2

## 2023 మార్చి 31 నాటికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణా మధ్య నిల్వల పంపకం పరిస్థితి - సంక్షిప్తంగా

(పేరా 2.10, పేజీ 89)

(₹ కోట్లలో)

| క్రమ సంఖ్య | పద్దు వివరం | 2014 జూన్ 1 నాటికి నిల్వ | తెలంగాణకు కేటాయించిన నిల్వ | ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన నిల్వ | 2023 మార్చి 31 నాటికి పంపకం కావలసిన నిల్వ |
|---|---|---|---|---|---|
| 1 | క్యాపిటల్ పద్దులు | 1,51,349.67 | 0 | 0 | 1,51,349.67 |
| 2 | ప్రభుత్వ ఋణాలు | 1,66,522.32 | 69,479.48 | 97,123.93 | (-)81.09 |
| 3 | లోన్లు, అడ్వాన్సులు | 28,099.69 | 0 | 0 | 28,099.69 |
| 4 | చిన్న మొత్తాల పొదుపు, భవిష్య నిధులు | 14,077.84 | 6,097.54 | 7,980.30 | 0 |
| 5 | రిజర్వు నిధులు | 2,459.06 | 1,008.81 | 1,450.25 | 0 |
| 6 | డిపాజిట్లు, అడ్వాన్సులు | 17,082.77 | 4,478.89 | 8,129.84 | 4,474.04 |
| 7 | అనామతు, ఇతరాలు | 6,234.24 | 2,495.81 | 3,500.43 | 238.00 |
| 8 | జమలు | 339.47 | 2.32 | 26.92 | 310.23 |

**మూలం:** సంబంధిత సంవత్సరాల ఆర్థిక పద్దులు

## అనుబంధం 3.1

### అనుబంధ బడ్జెట్ లో వినియోగించని గ్రాంట్ల వివరాలు (₹ ఒక కోటి అంతకు మించి)

### (పేరా 3.8.2, పేజీ 113)

(₹ కోట్లలో)

| క్రమ సంఖ్య | గ్రాంటు సంఖ్య | గ్రాంటు పేరు | తొలి బడ్జెట్ | అనుబంధ బడ్జెట్ | మొత్తం గ్రాంటు | వ్యయం | మిగులు (-) | వినియోగించని అనుబంధ గ్రాంటు |
|---|---|---|---|---|---|---|---|---|
| రెవెన్యూ ఓటు వేసినది | | | | | | | | |
| 1 | I | రాజ్య శాసన మండలి | 104.24 | 4.24 | 108.48 | 106 | 2.48 | 2.48 |
| 2 | III | న్యాయపాలన | 772.32 | 154.07 | 926.39 | 847.43 | 78.96 | 78.96 |
| 3 | IV | సాధారణ పరిపాలన మరియు ఎన్నికలు | 697.37 | 140.28 | 837.65 | 769.47 | 68.18 | 68.18 |
| 4 | VII | వాణిజ్య పన్నుల పాలన | 375.2 | 29.71 | 404.91 | 389.48 | 15.43 | 15.43 |
| 5 | X | అంతరంగిక పాలన | 7320.77 | 102.4 | 7423.17 | 7229.92 | 193.25 | 102.4 |
| 6 | XI | రోడ్లు మరియు భవనములు | 5450.35 | 404.66 | 5855.01 | 5107.99 | 747.02 | 404.66 |
| 7 | XII | పాఠశాల విద్య | 23796.22 | 1519.28 | 25315.5 | 23293.65 | 2021.85 | 1519.28 |
| 8 | XIV | నైపుణ్యాభివృద్ధి మరియు శిక్షణ | 844.32 | 4.45 | 848.77 | 706.31 | 142.46 | 4.45 |
| 9 | XV | క్రీడలు మరియు యువజన సర్వీసులు | 116.46 | 3.94 | 120.4 | 95.77 | 24.63 | 3.94 |
| 10 | XVI | వైద్య మరియు ఆరోగ్యం | 11671.65 | 2428.36 | 14100.01 | 10906.53 | 3193.48 | 2428.36 |
| 11 | XVII | మున్సిపల్ పాలన మరియు పట్టణ అభివృద్ధి | 7113.54 | 2387.83 | 9501.37 | 6222.66 | 3278.71 | 2387.83 |
| 12 | XVIII | గృహ నిర్మాణం | 4791.69 | 3784.48 | 8576.17 | 8355.77 | 220.4 | 220.4 |
| 13 | XIX | సమాచారము మరియు పౌరసంబంధాలు | 253.22 | 39.37 | 292.59 | 207.98 | 84.61 | 39.37 |
| 14 | XX | కార్మిక, కర్మాగారాలు, బాయిలర్లు మరియు భీమా వైద్య సేవలు | 770.04 | 3.11 | 773.15 | 278.8 | 494.35 | 3.11 |
| 15 | XXI | సాంఘిక సంక్షేమం | 8950.28 | 103.22 | 9053.5 | 3992.86 | 5060.64 | 103.22 |
| 16 | XXII | జనజాతి సంక్షేమం | 3409.85 | 75.71 | 3485.56 | 2116.79 | 1368.77 | 75.71 |
| 17 | XXIII | వెనుకబడిన తరగతుల సంక్షేమం | 31018.66 | 355.33 | 31373.99 | 15113.08 | 16260.91 | 355.33 |
| 18 | XXIV | మైనారిటీల సంక్షేమం | 2060.94 | 44.1 | 2105.04 | 1464.33 | 640.71 | 44.1 |
| 19 | XXV | స్త్రీ, శిశు మరియు వికలాంగుల సంక్షేమం | 4110.3 | 368.23 | 4478.53 | 3214.27 | 1264.26 | 368.23 |
| 20 | XXVI | మత, ధర్మాదాయ సంస్థల పాలన | 211.4 | 70 | 281.4 | 166.69 | 114.71 | 70 |
| 21 | XXVII | వ్యవసాయము | 10803.37 | 1806.86 | 12610.23 | 9726.07 | 2884.16 | 1806.86 |
| 22 | XXVIII | పశు సంవర్ధన మరియు మత్స్య పరిశ్రమ | 1372.03 | 129.7 | 1501.73 | 1237.7 | 264.03 | 129.7 |
| 23 | XXIX | అడవులు, విజ్ఞానము, సాంకేతిక నైపుణ్యము మరియు పరిసరములు | 636.66 | 10.18 | 646.84 | 396.13 | 250.71 | 10.18 |
| 24 | XXX | సహకారము | 208.59 | 2.27 | 210.86 | 179.68 | 31.18 | 2.27 |

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| **25** | XXXI | పంచాయతీ రాజ్ | 9298.85 | 870.34 | 10169.19 | 7512.48 | 2656.71 | 870.34 |
| **26** | XXXII | గ్రామీణాభివృద్ధి | 6972.72 | 776.18 | 7748.9 | 5446.17 | 2302.73 | 776.18 |
| **27** | XXXIII | భారీ మరియు మధ్య తరహా నీటి పారుదల | 1592.82 | 352.42 | 1945.24 | 1840.68 | 104.56 | 104.56 |
| **28** | XXXV | ఇంధనము | 9487.72 | 11000.79 | 20488.51 | 17990 | 2498.51 | 2498.51 |
| **29** | XXXVI | పరిశ్రమలు & వాణిజ్యం, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడులు | 1823.2 | 198.47 | 2021.67 | 605.43 | 1416.24 | 198.47 |
| **30** | XXXVII | పర్యటన, కళలు మరియు సంస్కృతి | 41.29 | 36.89 | 78.18 | 50.22 | 27.96 | 27.96 |
| **31** | XXXVIII | పౌరసరఫరాల పాలన | 3717.55 | 4395.25 | 8112.8 | 8027.65 | 85.15 | 85.15 |
| **32** | XXXIX | ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్లు | 148.07 | 41.35 | 189.42 | 166.56 | 22.86 | 22.86 |
| **రెవెన్యూ ఛార్జ్ చేసినది** | | | | | | | | |
| **33** | IV | సాధారణ పరిపాలన మరియు ఎన్నికలు | 40.96 | 22.93 | 63.89 | 60.50 | 3.39 | 3.39 |
| **వసూలు చేయబడిన ప్రజా ఋణం** | | | | | | | | |
| **34** | IX | ఆర్థిక పాలన, ప్రణాళిక, సర్వేలు మరియు గణాంకాలు | 16270.18 | 130003.76 | 146273.94 | 133609.23 | 12664.71 | 12664.71 |
| **లోన్స్ కు ఓటు వేసినది** | | | | | | | | |
| **35** | XIII | పాఠశాల విద్య | 0.00 | 2.00 | 2.00 | 0.00 | 2.00 | 2 |
| **36** | XXVIII | పశు సంవర్ధన మరియు మత్స్య పరిశ్రమ | 0.00 | 13.52 | 13.52 | 0.22 | 13.30 | 13.3 |
| **37** | XXX | సహకారము | 20.00 | 39.70 | 59.70 | -18.09 | 77.79 | 39.7 |
| **38** | XXXVI | పరిశ్రమలు & వాణిజ్యం, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడులు | 250.00 | 357.05 | 607.05 | 362.36 | 244.69 | 244.69 |
| **క్యాపిటల్ - ఓటు వేసినది** | | | | | | | | |
| **39** | I | రాజ్య శాసనసభ | 0.00 | 1.00 | 1.00 | 0.00 | 1.00 | 1 |
| **40** | III | న్యాయపాలన | 77.00 | 25.00 | 102.00 | 55.76 | 46.24 | 25 |
| **41** | IV | సాధారణ పరిపాలన మరియు ఎన్నికలు | 10.58 | 10.00 | 20.58 | 4.70 | 15.88 | 10 |
| **42** | IX | ఆర్థిక పాలన, ప్రణాళిక, సర్వేలు మరియు గణాంక వివరములు | 495.00 | 885.00 | 1380.00 | 422.13 | 957.87 | 885 |
| **43** | X | అంతరంగిక పాలన | 266.05 | 106.20 | 372.25 | 122.73 | 249.52 | 106.2 |
| **44** | XI | రోడ్లు మరియు భవనములు | 3171.44 | 24.89 | 3196.33 | 459.24 | 2737.09 | 24.89 |
| **45** | XII | పాఠశాల విద్య | 3910.43 | 109.74 | 4020.17 | 478.92 | 3541.25 | 109.74 |
| **46** | XIII | ఉన్నత విద్య | 362.44 | 147.61 | 510.05 | 73.52 | 436.53 | 147.61 |
| **47** | XIV | నైపుణ్యాభివృద్ధి మరియు శిక్షణ | 125.59 | 41.42 | 167.01 | 56.45 | 110.56 | 41.42 |
| **48** | XV | క్రీడలు మరియు యువజన సర్వీసులు | 43.23 | 1.19 | 44.42 | 11.19 | 33.23 | 1.19 |

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| **49** | XVI | వైద్య మరియు ఆరోగ్యం | 3712.51 | 409.05 | 4121.56 | 738.12 | 3383.44 | 409.05 |
| **50** | XVII | మున్సిపల్ పాలన మరియు పట్టణ అభివృద్ధి | 1682.79 | 78.35 | 1761.14 | 383.69 | 1377.45 | 78.35 |
| **51** | XXI | సాంఘిక సంక్షేమం | 275.00 | 20.00 | 295.00 | 101.12 | 193.88 | 20 |
| **52** | XXV | స్త్రీ, శిశు మరియు వికలాంగుల సంక్షేమం | 212.57 | 64.78 | 277.35 | 16.77 | 260.58 | 64.78 |
| **53** | XXVII | వ్యవసాయము | 295.74 | 54.74 | 350.48 | 44.10 | 306.38 | 54.74 |
| **54** | XXVIII | పశు సంవర్ధన మరియు మత్స్య పరిశ్రమ | 197.02 | 46.30 | 243.32 | 111.83 | 131.49 | 46.3 |
| **55** | XXIX | అడవులు, విజ్ఞానము, సాంకేతిక నైపుణ్యము మరియు పరిసరములు | 48.70 | 2.11 | 50.81 | 20.21 | 30.60 | 2.11 |
| **56** | XXX | సహకారము | 60.00 | 1.50 | 61.50 | 0.00 | 61.50 | 1.5 |
| **57** | XXXI | పంచాయతీ రాజ్ | 2921.12 | 305.83 | 3226.95 | 1296.24 | 1930.71 | 305.83 |
| **58** | XXXIII | భారీ మరియు మధ్య తరహా నీటి పారుదల | 9166.81 | 3496.59 | 12663.40 | 3629.56 | 9033.84 | 3496.59 |
| **59** | XXXIV | చిన్న తరహా నీటి పారుదల | 568.10 | 753.50 | 1321.60 | 668.12 | 653.48 | 653.48 |
| **60** | XXXVI | పరిశ్రమలు & వాణిజ్యం, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడులు | 1824.49 | 378.82 | 2203.31 | 223.14 | 1980.17 | 378.82 |
| **61** | XXXVII | పర్యటన, కళలు మరియు సంస్కృతి | 89.34 | 200.00 | 289.34 | 59.38 | 229.96 | 200 |
| **62** | XXXIX | ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్లు | 64.06 | 6.08 | 70.14 | 15.07 | 55.07 | 6.08 |
| **క్యాపిటల్ - చార్జి చేసినది** | | | | | | | | |
| **63** | XXXIII | భారీ మరియు మధ్య తరహా నీటి పారుదల | 81.45 | 36.77 | 118.22 | 38.04 | 80.18 | 36.77 |
| | | **మొత్తం** | **2,06,184.30** | **1,69,288.90** | **3,75,473.20** | **2,86,808.80** | **88,664.39** | **34,902.72** |

**మూలం :** 2022-23 వ సంవత్సరపు ఆర్థిక పద్దులు

## అనుబంధం 3.2

### అనుబంధ కేటాయింపులు అనవసరమని తేలిన సందర్భాలు (₹ ఒక కోటి అంతకుమించి)

(పేరా 3.8.3, పేజీ 114)

(₹ కోట్లలో)

| క్రమ సంఖ్య | గ్రాంటు సంఖ్య | గ్రాంటు పేరు | తొలి కేటాయింపు | ఖర్చు | తొలి కేటాయింపులో మిగులు | మిగులు (-) | అనుబంధ కేటాయింపు |
|---|---|---|---|---|---|---|---|
| **రెవెన్యూ-ఓటు చేసినది** | | | | | | | |
| 1 | X | అంతరంగిక పాలన | 7320.77 | 7229.92 | 90.85 | 193.25 | 102.40 |
| 2 | XI | రోడ్లు మరియు భవనములు | 5450.35 | 5107.99 | 342.36 | 747.02 | 404.66 |
| 3 | XII | పాఠశాల విద్య | 23796.22 | 23293.65 | 502.57 | 2021.85 | 1519.28 |
| 4 | XIV | నైపుణ్యాభివృద్ధి మరియు శిక్షణ | 844.32 | 706.31 | 138.01 | 142.46 | 4.45 |
| 5 | XV | క్రీడలు మరియు యువజన సర్వీసులు | 116.46 | 95.77 | 20.69 | 24.63 | 3.94 |
| 6 | XVI | వైద్య మరియు ఆరోగ్యం | 11671.65 | 10906.53 | 765.12 | 3193.48 | 2428.36 |
| 7 | XVII | మున్సిపల్ పాలన మరియు పట్టణ అభివృద్ధి | 7113.54 | 6222.66 | 890.88 | 3278.71 | 2387.83 |
| 8 | XIX | సమాచారము మరియు పౌరసంబంధాలు | 253.22 | 207.98 | 45.24 | 84.61 | 39.37 |
| 9 | XX | కార్మిక, కర్మాగారాలు, బాయిలర్లు మరియు భీమా వైద్య సేవలు | 770.04 | 278.80 | 491.24 | 494.35 | 3.11 |
| 10 | XXI | సాంఘిక సంక్షేమం | 8950.28 | 3992.86 | 4957.42 | 5060.64 | 103.22 |
| 11 | XXII | జనజాతి సంక్షేమం | 3409.85 | 2116.79 | 1293.06 | 1368.77 | 75.71 |
| 12 | XXIII | వెనుకబడిన తరగతుల సంక్షేమం | 31018.66 | 15113.08 | 15905.58 | 16260.91 | 355.33 |
| 13 | XXIV | మైనారిటీల సంక్షేమం | 2060.94 | 1464.33 | 596.61 | 640.71 | 44.10 |
| 14 | XXV | స్త్రీ, శిశు మరియు వికలాంగుల సంక్షేమం | 4110.30 | 3214.27 | 896.03 | 1264.26 | 368.23 |
| 15 | XXVI | మత ధర్మాదాయ సంస్థల పాలన | 211.40 | 166.69 | 44.71 | 114.71 | 70.00 |
| 16 | XXVII | వ్యవసాయము | 10803.37 | 9726.07 | 1077.30 | 2884.16 | 1806.86 |
| 17 | XXVIII | పశు సంవర్ధన మరియు మత్స్య పరిశ్రమ | 1372.03 | 1237.70 | 134.33 | 264.03 | 129.70 |
| 18 | XXIX | అడవులు, విజ్ఞానము, సాంకేతిక నైపుణ్యము మరియు పరిసరములు | 636.66 | 396.13 | 240.53 | 250.71 | 10.18 |
| 19 | XXX | సహకార సంస్థలు | 208.59 | 179.68 | 28.91 | 31.18 | 2.27 |
| 20 | XXXI | పంచాయతీ రాజ్ | 9298.85 | 7512.48 | 1786.37 | 2656.71 | 870.34 |
| 21 | XXXII | గ్రామీణాభివృద్ధి | 6972.72 | 5446.17 | 1526.55 | 2302.73 | 776.18 |
| 22 | XXXVI | పరిశ్రమలు & వాణిజ్యం, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడులు | 1823.20 | 605.43 | 1217.77 | 1416.24 | 198.47 |
| **క్యాపిటల్ - ఓటు చేసినది** | | | | | | | |
| 23 | I | రాజ్య శాసనసభ | 0.00 | 0.00 | 0.00 | 1.00 | 1.00 |
| 24 | III | న్యాయపాలన | 77.00 | 55.76 | 21.24 | 46.24 | 25.00 |
| 25 | IV | సాధారణ పరిపాలన మరియు ఎన్నికలు | 10.58 | 4.70 | 5.88 | 15.88 | 10.00 |
| 26 | IX | ఆర్థిక పాలన, ప్రణాళిక, సర్వేలు మరియు గణాంక వివరములు | 495.00 | 422.13 | 72.87 | 957.87 | 885.00 |

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| **27** | X | అంతరంగిక పాలన | 266.05 | 122.73 | 143.32 | 249.52 | 106.20 |
| **28** | XI | రోడ్లు మరియు భవనములు | 3171.44 | 459.24 | 2712.20 | 2737.09 | 24.89 |
| **29** | XII | పాఠశాల విద్య | 3910.43 | 478.92 | 3431.51 | 3541.25 | 109.74 |
| **30** | XIII | ఉన్నత విద్య | 362.44 | 73.52 | 288.92 | 436.53 | 147.61 |
| **31** | XIV | నైపుణ్యాభివృద్ధి మరియు శిక్షణ | 125.59 | 56.45 | 69.14 | 110.56 | 41.42 |
| **32** | XV | క్రీడలు మరియు యువజన సర్వీసులు | 43.23 | 11.19 | 32.04 | 33.23 | 1.19 |
| **33** | XVI | వైద్య మరియు ఆరోగ్యం | 3712.51 | 738.12 | 2974.39 | 3383.44 | 409.05 |
| **34** | XVII | మున్సిపల్ పాలన మరియు పట్టణ అభివృద్ధి | 1682.79 | 383.69 | 1299.10 | 1377.45 | 78.35 |
| **35** | XXI | సాంఘిక సంక్షేమం | 275.00 | 101.12 | 173.88 | 193.88 | 20.00 |
| **36** | XXV | స్త్రీ, శిశు మరియు వికలాంగుల సంక్షేమం | 212.57 | 16.77 | 195.80 | 260.58 | 64.78 |
| **37** | XXVII | వ్యవసాయము | 295.74 | 44.10 | 251.64 | 306.38 | 54.74 |
| **38** | XXVIII | పశు సంవర్ధనము మరియు మత్స్య పరిశ్రమ | 197.02 | 111.83 | 85.19 | 131.49 | 46.30 |
| **39** | XXIX | అడవులు, విజ్ఞానము, సాంకేతిక నైపుణ్యము మరియు పరిసరములు | 48.70 | 20.21 | 28.49 | 30.60 | 2.11 |
| **40** | XXX | సహకార సంస్థ | 60.00 | 0.00 | 60.00 | 61.50 | 1.50 |
| **41** | XXXI | పంచాయతీ రాజ్ | 2921.12 | 1296.24 | 1624.88 | 1930.71 | 305.83 |
| **42** | XXXIII | భారీ మరియు మధ్య తరహా నీటి పారుదల | 9166.81 | 3629.56 | 5537.25 | 9033.84 | 3496.59 |
| **43** | XXXVI | పరిశ్రమలు & వాణిజ్యం, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడులు | 1824.49 | 223.14 | 1601.35 | 1980.17 | 378.82 |
| **44** | XXXVII | పర్యటన, కళలు మరియు సంస్కృతి | 89.34 | 59.38 | 29.96 | 229.96 | 200.00 |
| **45** | XXXIX | ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్లు | 64.06 | 15.07 | 48.99 | 55.07 | 6.08 |
| **లోను- ఓటు చేసినది** | | | | | | | |
| **46** | XIII | ఉన్నత విద్య | 0.00 | 0.00 | 0.00 | 2.00 | 2.00 |
| **47** | XXX | సహకార సంస్థ | 20.00 | -18.09 | 38.09 | 77.79 | 39.70 |
| **క్యాపిటల్ - చార్జ్ చేసినది** | | | | | | | |
| **48** | XXXIII | భారీ మరియు మధ్య తరహా నీటి పారుదల | 81.45 | 38.04 | 43.41 | 80.18 | 36.77 |
| **మొత్తం** | | | **1,67,326.78** | **1,13,565.11** | **53,761.67** | **71,960.33** | **18,198.66** |

***మూలం :*** *2022-23 వ సంవత్సరపు ఆర్థిక పద్దులు*

## అనుబంధం 3.3

### అనుబంధ కేటాయింపులు సరిపోలేదని తేలిన సందర్భాలు (₹ ఒక కోటి అంతకు మించి)

**(పేరా 3.8.3, పేజీ 114)**

